కాశీమజిలీ కథలు

6



కాశీమజిలీ కథలు

1 వ భాగము	వరప్రసాదుల కథ	20-00
2 వ భాగము	అదృష్టదీపుని కథ	20-00
3 వ భాగము	మందారవల్లి కథ	20-00
4 వ భాగము	విజయభాస్కరుని కథ	20-00
5 వ భాగము	శంకరుని కథ కాదంబరీ మహాశ్వేతల కథ	20-00
6 వ భాగము	భోజుని కథ	20-00
7 వ భాగము	విభీషణుని కథ	20-00
8 వ భాగము	దత్తకాదుల కథ	20-00
9 వ భాగము	విక్రమార్కుని కథ	20-00
10 వ భాగము	నారదుని కథ	20-00
11 వ భాగము	ప్రహ్లాదుని కథ	20-00
12 వ భాగము	పుండరీకుని కథ	20-00

కాశీమజిలీకథలు

ఆఱవ భాగము



ఇది గోదావరీ తీరస్థితంబగు
రాజమహేంద్రవరంబున నివసించియున్న

బ్రహ్మశ్రీ మధిర సుబ్బన్న దీక్షితకవిచే

రచింపబడినది

పుట్టగుంట వీరయ్య చౌదరి
అరండల్ పేట : : విజయవాడ-2
చే ప్రచురింపబడినది

 1983 [వెల : రూ. 20-00



కాశీమజిలీ కథలు

ఆఱవ భాగము

భోజుని కథ

రచన :

బ్రహ్మశ్రీ మధిర సుబ్బన్న దీక్షితకవి

ముఖచిత్రం :

బాపు

ప్రచురణ :

జనవరి : 1983

ముద్రణ :

శ్రీ శోభనాచల ప్రెస్

విజయవాడ - 1.

ప్రతులకు :

డీలక్స్ పబ్లికేషన్స్

విజయవాడ-2

వెల : రూ. 20-00

నా సహాధ్యాయి మధిర సుబ్బన్న దీక్షితకవి సర్వవిధముల ధన్యుఁడని వ్రాయుటకు మిగుల సంతసించుచున్నాను అతఁడు నాతో మును మున్ను కొన్ని గ్రంథములు గౌతమీ మాహాత్మ్యము లోనగునవి. వ్రాసియుండియు నిపుడు కాలానుసారముగాఁ గథలు వ్రాయుటకుఁ బ్రారంభించినాఁడు. చిన్నతనములో నుబుసుపోకకుఁ జెప్పుకొను కథలను బుచ్చుకొని "కాశీమజిలీలు" అను పేరుతోఁ జమత్కరించి కథా సంవిధానముం జతపఱచి మొదటి భాగముఁ బూర్తించి ప్రకటించినాఁడు. అది ప్రజల మదులనాకర్షించినది. ద్వితీయ తృతీయాది భాగములు వ్రాయుటకు ప్రోత్సాహము గలిగించినది. ఇప్పటికి పన్నెండు భాగములైనవి. నేను కథలను పూర్ణముగఁ జదువ లేదు గాని యే భాగములోనో యొకటి రెండు కథలు మాత్రము చదివితిని. అది చదివినప్పుడు నాలో నాకే పరమాశ్చర్యము గలిగినది. నా సహాధ్యాయి విషయము నేను జెప్పుట కొంతవరకు దగదేమోకాని పింగళి సూరనార్యుని కళాపూర్ణోదయ కథకుం బోలె మనోహరత్వముం గలిగించినది. ఇట్లు నాబోట్లు వ్రాయుటకుం బూని కృతకృత్యులుగా లేరనియే నా నిశ్చయాభిప్రాయము. ఒక్కొక్క పురుషున కొక్కొక్క దానిలోఁ బ్రావీణ్యము గలుగుననుట నిశ్చయము. వాని కథ లుపకథలతోఁగూడి యొక పెద్దగొలుసువలె మనోహరములై యుండును. ఆ కథలలో ననేక నీతులు, ధర్మములు, ఆచారములు, శృంగారాదిరసములు, అధ్యాత్మావబోధక ప్రదర్శనములెన్నో యుండును. ఇవి సర్వజనాదర పాత్రములగుటయే నా చెప్పిన మాటలు సత్యములనుటకుఁ దార్కాణమగుచున్నవి. గద్యశైలియు సుబోధమై పండితపామర హృద్యంబగు చున్నయది ఈ కథలు బృహత్కథాదులవలె జగద్విఖ్యాతి గాంచుగాకయని కోరు చున్నాను.

ఇట్లు,

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

బ్రహ్మశ్రీ పండిత మధిర సుబ్బన్న దీక్షిత కవిగారిచే రచియింపబడిన కాశీమజిలీ కథలు చదివి యానందించితిని. మృదుమధుర శైలిగలిగి నీతిబోధకములగు పద్యములతో నొప్పుచు బండితపామరజన మనోహరమై తగు నీ కథల విషయమై యభిప్రాయమీయ మే మసమర్థులమయ్యు దత్కథాపఠన సంజాత హర్షాతిశయమే యిట్లు వ్రాయుటకుఁ బ్రోత్సాహపరచినది.

ఈ కథలు ప్రారంభించిన తరువాత నెంత పనిలోనున్నను చివరవరకు చదివినంగాని విడువకపోవుటయే యిందలి రసాధిక్యము ప్రఖ్యాతమగు చున్నది. ఇందులకు లోకమే ప్రమాణము. వీని కథలని సామాన్యముగాఁ దలంపరాదు. శంకరాచార్యాది మహాపురుషుల చరిత్రములిందు వర్ణింపబడుటచే నిదియొక పురాణగాథా కోశమని చెప్పుట సమంజసము. ఈ కథ లాంధ్రయోషకు నూత్నభూషా విశేషములై యొప్పుచున్నవని రూఢిగా చెప్పుచున్నాను.

ఇట్లు,

కావ్యనిధి శ్రీ చెలికాని లచ్చారావు

కొలఁది దినములనాఁడు దయాపూర్వకముగ నొసంగిన కాశీమజిలీలు అను పేరుగల భవద్విరచిత గ్రంథము నాకొసఁగుచు వీనిని జదివి యభిప్రాయమును దెలుపవలసినదియని సెలవిచ్చియున్నారు. తదేకదృష్టితో దద్గ్రంథము నందలి కొన్ని కథలను జదివితిని. అవి కేవలము కథలవంటివేకాక వ్యాకరణాదిశాస్త్ర సాంప్రదాయము నందేమి యలంకారాదుల యందేమి మన ప్రాచీనకావ్యముల కించుకయుఁ దీసిపోక పాఠకులకు మంచి సాహిత్యజ్ఞాన మలవఱుచుటకుఁగడుంగడుఁ దగియున్నట్లు గ్రహింపఁగల్గితిని

ఇట్లు,

శతావధాని చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి

"కథావినోదమేయని మహర్షులు దాని జతుష్షష్టి విద్యలలో బరిగణించి యనుశాసించి అభివృద్ధి పరచిరి. ఇట్టి కథావినోదము వినోదమాత్ర ఫలజనకముగాఁ ధర్మాదిసాధనోపాయ మహత్తరంబగుట సర్వజనవేద్యమే.

కాశీమజిలీకథా నిబంధనము సర్వజన చిత్తాకర్షకంబగుటకును సందియము లేదు. దీనిలో రసభావ పుష్టియు గథాసంధాన కౌశల మట్లుండ జతుర్విధ పురుషార్థ తంబులగు మహాకవి వాఙ్మయములోని నవరత్నముల సాధారణ కథా కథనధోరణిలో వెదజల్లబడి యుండుటచే నివి పండితులకును, గావ్యకర్తలకును గూడ ప్రతిభాన్వేషణ క్షమంబులని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును. ఇందు పారమార్థికులకు దప్ప సామాన్యులకు రుచింపని శంకరాచార్య చరిత్రము లతిరసవంతములుగా బరమార్థబోధకంబులుగ కథాధోరణిగా గూర్పబడినవి."

విశ్రాంతి చింతావినోదులకు జన్మజీవన తరుణోపాయంబగు తీయనియౌషధంబువలె నుండు నీ గ్రంథరాజమెంత పెద్దదిగానున్నను విసుగులేక యుత్తరోత్తర సంపుటముల కెల్లరును వేచియుందురని నిశ్శంసయముగా జెప్పవచ్చును.

ఇట్లు,

మానవల్లి రామకృష్ణకవి *M.A.*

"శ్రీమత్పండిత మధిర సుబ్బన్న దీక్షితుల వారిచే రచింపఁబడిన "కాశీ మజిలీకథ" లను పేర నొప్పు కథాసమూహ మింత కాంధ్రదేశమంతయుఁ జక్కఁగా నెఱింగినదే కావున నేను ప్రశంసింపవలసిన యావశ్యకత లేదు. ఆ గ్రంథముల కిడిన కేవలనామము సహితము మనకుఁ బవిత్రమైన భావమును హృదయమున నుత్పాదింపఁ జేయుటయేకాక పూర్వకాలమున రాకపోకలకు మనకువలె సౌలభ్యములు లేకుండియుఁ గ్లేశపడియైన మన పెద్దలు కాలినడకతో పుణ్యపట్టణమైన కాశిని దర్శించి వాఁగలంత భక్తిశ్రద్ధలు వహించి యుండిరను నాశ్చర్యము గలిగించుచున్నవి. జనసమూహముల నాహ్లాదింపఁజేయుటకుఁ గథాకథనము మన హిందూదేశములో నతిప్రాచీన విద్యయే. దానికి రెండువిధముల ప్రయోజనము గలదు. ఈ కథలు ధర్మపరాక్రమముల తత్త్వ ప్రభావముల నుపదేశించుటయేకాక అప్పటి దీర్ఘకాల మార్గాయాసమును యాత్రికసంక్లేశమును దొలఁగించుచుండును. మతవిషయమునను ఆధ్యాత్మిక విషయమునను విశ్వాసములేక శంకాకళంకితమగు నేఁటికాలమున స్వభాషలో సులభశైలి వ్రాయఁబడిన యీ కథలు హిందూదేశమున నాదియగు వేదశాస్త్ర పురాణాది విద్యాప్రపంచమున నేడియేది శ్రేష్ఠమో శాశ్వత స్మరణీయమో దానినెల్లఁ దప్పక బునరుజ్జీవనము చేయుచున్నవి. ఇవి యవనయామినీ వినోదకథలలోని చమత్కృతి ప్రభావము చూపుచున్నను శబ్దరచనయందును, భావముల యందును అశ్లీలధర్మసాంకర్యాది దోషములు లేక భాసిల్లుచున్నవి. కథలకిచ్చిన పేరను, సంవిధాన ధోరణియు సమస్తవిషయ సంగ్రాహకమగుటచే యట్లే కొనసాగుచుండిన యెడల నిది తప్పక హిందూపురాణ గాథాకోశమై సర్వవాఙ్మయమున కాదర్శమై యొప్పుననుట యసాధ్యముగాదు.

ఇట్లు,

బ్రహ్మశ్రీ శ్రీమాన్ **యమ్. కృష్ణమాచారి**

M. A. M. L. P. H. D.

సూచిక

ఎజిలీవరకు వచ్చు కథలు

26. వీరసేనుని కథ	176
27. టక్కరిటమారి కథ	183
28. కామందకుని కథ	183
29. రత్నపాదుని కథ	192
30. కౌముదీ కళావతుల కథ	197
31. ఘటదత్తుని కథ	203
32. సరోజిని కథ	209
33. సుమేధుని కథ	217
34. ప్రభావతి కథ	221
35. సుముఖుని కథ	233
36. ఇంద్రదత్త కథ	236
37. మంజరి కథ	250
38. శపితకంఠకౌషేయకుని కథ	257
39. ముంజుని కథ	271
40. జయంతుని కథ	277
41. లీలావతి కథ	282
42. భోజకుమారుని కథ	288
43. సులోచన కథ	292
44. చంద్రముఖి కథ	302
45. కమల కథ	309
46. భోజునిరాజ్యపాలనము కథ	316
47. కాళిదాసు కథ	320
48. యజ్ఞశర్మ కథ	327
49. దుర్గ కథ	334

శ్రీ ర స్తు.

శుభమస్తు అవిఘ్నమస్తు

కా శీ మ జి లీ క థ లు

ఆ ఱ వ భా గ ము

—:o:—

ఏ బ ది యే డ వ మ జి లీ.

క. శ్రీ కాశీనగర వరా
లోకమున సమ్మోద మెదఁదలో బలియస్ సు
శ్లోకుఁడు మణిసిద్ధుం డ
య్యేకాంతవ్రాతుతోడ నేగుచుఁ గడకున్.

ఏబదియేడవ మజిలీయందు సమాచరిత నియతక్రియా కలాపుండై తత్ప్రదేశ విశేషంబులం జూడఁబోయిన గోపకుమారుని యాగమనం బభిలషించుచున్నంత నయ్యంతేవాసి యా ప్రాంతమునందలి వింత లన్నియు నరసినాఁడు తనకేదియుఁ బ్రశ్నావకాశంబునకుఁ దగిన విషయంబు పొడగట్టమి యిట్టట్టు చూచుచువచ్చి తాను వసించిన మఠముకుడ్యమునందలి లిపి విశేషంబుల నన్నియుం జదువుచు.

గీ. పెండ్లిమీఁదననుచు బిగియించుకొనియున్న
ముగుదఁ గోరికొనియె ముగుర మగల
నెలతుకల వ్రతంబు నీటిపైఁ జెవ్రాలు
గాలిఁ గడలు దీపకళిక సూవె.

అని యొకచోట వ్రాయఁబడియున్న పద్యమును జదివి యుత్సాహంగ నంతరంగమునతో నయ్యవారి కత్తెరం గెఱింగించి దాని యర్థంబు జెప్పుమని [illegible] [illegible] వచనంబెవ్వఁడ మహామంబునం [illegible] తెలిసికొను [illegible] [illegible] [illegible] ఘ్నత్తసరంవిష్టుండై యున్న శిష్యుని కాకథ యిట్లని చెప్పఁ దొడంగెను.

స్వయంప్రభకథ

గిరిదుర్గంబను పట్టణంబున సింహవిక్రముండను రాజు మనోహారిణి యను భార్యతోఁ బ్రజలఁ బ్రజలపోలికం జూచుచు ధర్మంబునఁ బొంది నృపతులంతోలి రాజ్యంబు సేయుచుండెను. అమ్మహారాజు ప్రాయంబున నపత్యరహితుండగుట సామ్రాజ్యసుఖంబు సంతోషప్రదంబై క్రమంబున విషసమంబై యొప్పుచుండఁ దత్ప్రాప్తికై పత్నితోఁగూడ నెన్నియేని దానంబులు, వ్రతంబులు, యాగంబులుం గావించియుఁ గృతార్థత వడయఁడయ్యెను. కనబడిన వేల్పు నర్చించుచు, వినంబడిన వ్రతమూ నాచరించుచు, చెప్పిన దానంబులం గావించుచు యాత్రలు వెడలి, నదుల మునింగి, తీర్థములఁ దిరిగియు సార్థకముగాకున్న మనస్తాపంబున చివురకద్ధరణీపతి ధర్మంబున నిందింపఁ దొడంగెను. వ్రతంబుల నేవగింప మొదలుపెట్టెను. యాగంబుల నిరసింపఁ బ్రారంభించెను. పుణ్యకార్యంబులఁ దలపెట్టినవారిం బట్టికొని శిక్షింపఁ దొడంగెను. మఱియు,

ఉ. ఈ నిల నెవ్వఁ డెట్టి నియతక్రియనైనను బూని నాకు సం
తానము గల్గఁజేసి ముదంబున నాతని సర్వనాయకుం గా
నొనరింతుఁ దప్పి యటుగాక వృథా నను ఖేదపెట్టినన్
వాని శిరంబుఁ ద్రెంచి పురివప్రవరంబునఁ గట్టఁ బుచ్చెదన్.

అని యొకశాసనము వ్రాయించి యిదియెల్లరుఁ జూచునట్లు గోపురద్వారంబునం గట్టించెను. ఆ ప్రచురము విని యెవ్వఁడును నప్పనికిఁ బూనికొనఁ డయ్యెను.

కొంతకాల మరిగినంత నొక వసంతకాలంబున రాజపత్ని పుష్కరిణియను పరిచారికం గూడుకొని దేవీపుష్కరిణియను తటాకంబున కరిగి యందు తీర్థం బాడి కొంతదనుక గుహదత్తుంబను మంత్రంబు జపించి యంగల నింటికిం బోవుసమయంబునఁ బరిచారిక యరుదెంచి యిట్లు విన్నవించినది. దేవీ! మనపురి కనతిదూరంబున రత్నకూటంబను గిరివరంబు గలదు. అన్నగశిఖరంబున దేవతలు విహరింతురను నాడుక యున్నది. రామాయణకథయందు హనుమదాది వానరులు ప్రవేశించిన స్వయంప్రభాదేవికందర మందున్నదని పెద్దలు వక్కాణింతురు. అందులకు నిదర్శనముగా నగ్గిరిపాదంబున స్వయంప్రభాదేవి దేవళ మొకటి విరాజిల్లుచుండెనట. అద్దేవి ప్రభావం బాశ్చర్యకరమని వినుకలి గలదు. ఒకరేయి యద్దేవళంబున దంపతు లుపవసించి జాగరము చేసి యర్చించిన నద్దేవి కామిత మీడేర్చునట. అవ్వార్త నే నింతకు మున్నె విని యందలి విశేషంబులం దెలిసికొనఁ దపస్వికులకు సందేశ మంపితిని. వారును వచ్చియున్నారట. ముచలమేసి యెదురకు రప్పింతుననుటయు మనోహారిణి నవ్వుచు నిట్లనియెను.

ఓసీ పుష్కరిణీ! నీకివెఱ్ఱి యింకను బోలేదా? చాలుఁజాలు. నాకీ జన్మమునకు సంతతిఁ గలుగదు. ఇంతకుమున్ను మనమారాధించిన వేల్పులకన్న నీదేవి మిన్న యైనదా? మనపురాకృతము వేరొకరీతి నుండ వేల్పు లేమిచేయగలరు? పోనిమ్ము. అప్రయత్నసులభముఁ జేయఁ దలంచకొనలేదు. నియమముల మాటఁ దలపెట్టిన నయ్యగారి కెట్టికోపము వచ్చుచున్నదో చూచుచుంటలేదా? పాప మాయన యేపాప మెఱుంగక సంతతి గలుగునని మనము చెప్పిన నియమము లన్నియుఁ జేసి శరీరమాయాస పరచికొనిరిగదా! అక్కటా! బ్రాహ్మణపతి నాటి శివరాత్రిఁ గాలకంఠునిగుడిలో నాఁడుదాని వలెఁ బ్రాణాచారమువడిన తెఱంగుఁ దలంచుకొన విషాద మగుచున్నది. అర్చకులకుఁ బారితోషిక మిచ్చి యంపుము. అని చెప్పిన విని పరిచారిక వెండియు నిట్లనియె.

దేవీ! నీ పలినమాట సత్యమే! కాని యేసమయమున కెట్లుజరుగునో యెవరు నిశ్చయింపగలరు. ఒకసారి చేసిన ప్రయత్నంబు నిష్ఫలం బైనను మఱియొకప్పుడు చేసిన సఫలమగుచుండును. దశరథున కెన్నియేండ్లకు సంతతిఁ గలిగినది! కావున నావిషయ మవిచారణీయమైనది దీనమునకు వచ్చినకొదవ లేదు. వారివలనఁ దచ్చరిత్ర మెట్టిదియో విని పిమ్మటఁ గర్తవ్యమేమియో విచారింతముగాక యని చెప్పుటయు నప్పుడతి యత్నాంగీకారముగా నూరకొనియెను. పిమ్మట నాకొమ్మ వేఱొక పరిచారికం బంపి యాయర్చకుల రప్పించినది. వారి వికృతరూపములఁ జూచి నవ్వుచు రాజపత్ని యర్చకురాలితో నిట్లు సంభాషించెను.

రాజపత్ని—ఓసీ! నీ పేరేమి?

అర్చకురాలు—అమ్మా! నాపేరు దురద.

రాజ—(నవ్వుకొనుచు) అది యేమిపేరు?

అర్చ—అమ్మా! సంపబ్బపేరు.

రాజ—వాఁడు నీ కేమి కావలయును?

అర్చ—బగడు.

రాజ—(నవ్వుచు మగవానితో) ఓరీ! నీపేరేమి?

మగ—నాపేరు బరగడు.

రాజ—ఇది నీ కేమగును?

మగ—ఈ దురద నాకు పెండలము.

పుష్క—(నవ్వుచు) దురదకందకుగాని పెండలమునకుండునురా

మగ—అయ్యో! సామీ! ఇది నా బార్యమ్మ.

రాజ—(పుష్కరిణితో) వీరిమాటలు నీకేమైన తెలిసినవియా!

పుష్క—(నవ్వుచు) తెలిసినవి. తెలిసినవి. వీం ప్రాటకులగుట ప్రాకృతభాష యైనను అర్థ్మగా మాట్లాడలేరు. దురదయనఁగా దుర్గ. సంపబ్బపేరన స్వయంప్రభా

దేవి పేరు. బగడనగా మగఁడు. బరగ దన భర్తఁడు. పెండలమన పెండ్లాము. బ్బర యన భార్య. వీని మాటలు విన నెట్టివారికిని నవ్వు రాకమానదు కదా!

రాజు — సరిసరి! ఇదియా! ఈ మాటలకే యింత వ్యాఖ్యానము కావలసి వచ్చినది! ఇఁక సంసముదుగవలసిన విషయము లెట్లు తెలిసికొననగు! నీవే తెలిసికొని నాకుం జెప్పుమని నియోగించుటయు పుష్కరిణి యవ్వికృతభాషతోనే వారినడిగి స్వయంప్రభాదేవి మహత్మ్యమంతయుం దెలిసికొని పారితోషిక మిచ్చి యంపినది. తరువాత రాజపత్నితో నమ్మా! నీవు చెప్పినమాటల నద్దేవిప్రభావమునఁ దెల్లమైనది. అది యసత్యముకాదు. నీవు మగనితో నొకరేయి నాగుడిలో జాగరము సేయుము. తప్పక కామిత మీడేరఁగలదు అని నిర్బంధించెను. వల్లెయని యప్పల్లవపాణియు నింటికిఁబోయి పల్లవునితో సంతతి గురించి ముచ్చటింపుచుండ ప్రసంగవశంబున నతండామెతో కాంతా సంతతివిషయమై నీవు గావించు కృత్యములన్నియు ముగిసినవియా ? ఇంక నేమేనింగలవా? స్త్రీచాపల్యంబునం జేసి వెఱ్ఱిప్రయత్నములఁ జేసితివి అని పరిహసించుటయు నామె మగని కిట్లనియె.

ప్రాణేశ్వరా! నేను మిమ్మిందులకై కడు బవులఁజేసితినని లజ్జించుచుంటి. ఇఁక గడపటి యభిలాష యొక్కటిగలదు. అదియుం దీర్చినఁ నిక మిమ్మెప్పుడును నెపపెట్టఁబోను. అని స్వయంప్రభాదేవి వృత్తాంతమంతయుం జెప్పినది. అతండును. నత్కార్యంబునఁ దనకు విశ్వాసము లేకున్నను భార్య నాశ్వాసించు తలంపుతో వేటనెపంబున నొకరేయి సుచితపరివారములు సేవింప భార్యతో స్వయంప్రభాదేవి యాలయంబున కరిగి భార్యచెప్పినచొప్పున నందు నియమంబులం గావించి యెరుఁగకుండ నింటికింజని యుండి నెపంబున బ్రాహ్మణసంతర్పణ గావించెను.

అమ్మహాశక్తి శక్తియెట్టిదో వెంటనే యవ్వాల్గంటికి గర్భచిహ్నములు పొడచూపినవి సహజలావణ్యపూర్ణంబగు మొగంబున వింతకాంతి యొప్పుచుండ నొండు రెండు దినసంబుల పరిశీలించి మించు బోడులు దౌహృదలక్షణంబులని నిరూపించిరి. అన్నిరూపణము బాలింతపై వు దినదినమునఁ బసనురిపోయెలో న తెలివ మఱిసోయికనాఁడు పేదుసపసి ల సస్సముద్రమునం దేలియాడుచు సత్రాం గెలింగించి మనోహరుని సంతోషసాగరమున మునుంగఁజేసినది.

ఇంద్రమిత్రుఁడు దేవతల నిందించిన నోటితోడనే స్తుతియింపుచు స్వయంప్రభాదేవియాలయ ప్రాకారమంటపాదులఁ గాంచన మయములుగా నిర్మించి చంద్రోదయమునకు సముద్రుండువోలె పుత్రోదయమున కెదురు చూచుచుండెను. అంత నవమాసాంతమున మనోహారిణి యాఁడుశిశువుం గనినది. ఆ వృత్తాంతము విని ధరణీకాంతుం డరసంతోషంబుతో నర్థుల కర్థంబులు బంచిపెట్టించెను. సూతికాగృహంబున రత్నకళికవలె మెఱయుచున్న యబ్బాలికం జూచి పూఁబోడులక్కజం బడఁ జొచ్చిరి. తరువాత నాఁడునేల కూతునకు జాతకర్మానంతరము స్వయంప్రభయను

నామకరణము పెట్టి యద్దేవతయందుఁ దనకుగల భయభక్తివిశ్వాసముల నెల్లరకుఁ దెల్లముఁ జేసెను.

ఆ పాపయు శశిరేఖవలె దినదినప్రవర్ధమానయగుచు నూత్నరుచినిచయ విశేషంబులం బొలుపొందుచుండెను. తల్లిదండ్రులు సంతత మా పుత్రికారత్నముపై ప్రాణములు పెట్టుకొని పోషించుచుఁ జంద్రుమాపాతిశయములకుం దగినవిద్య యుండవలయునను తలంపుతో నుపాధ్యాయు నొక్కండ నియమించి విద్యాభ్యాసము సేయించుచుండిరి. మరియు సంతియప్రాయముగల హేమయను బాలికను స్వయంప్రభకు సఖురాలిగను, సహాధ్యాయినిగను, పరిచారికగను నియమించిరి. ఆబాలిక లిరువురు నేక దేహమున పొలిక నత్యంత స్నేహవాత్సల్యములతో నాహార శయ్యా విహారంబుల మెలంగుచుండిరి.

గురువు గా బాలికలకుఁ గ్రమంబునఁ గావ్యంబులను, నాటకములను, పురాణములను పాఠముచెప్పి శాస్త్రములయందుఁ బ్రవేశముఁ గలుగఁజేసిరి. స్వయంప్రభ యుపాధ్యాయులవలనఁ దాను స్వయంప్రభాదేవివరంబునఁ బుట్టినట్లు తెలిసికొని రామాయణమునందలి యా కథను పలుమారు చదువుచు హేమతో ముచ్చటించుచు స్వయంప్రభాదేవి మహాత్మ్యమును గొనియాడుచు సామర్థ్యము నగ్గించుచు నీమంబుల స్తుతిఁజేయుచుఁ బ్రతికాలములయందును నక్కథయే పారాయణ సేయుచుండెను.

ఒకనాఁడు పూవులు గోయుచున్న సమయంబున హేమకును స్వయంప్రభకు నిట్లు సంవాదము జరిగినది.

హేమ — అక్కా! నీవు సంతతము స్వయంప్రభాదేవి చరిత్రయే చదువుచుండుమని గురువులు కోపము జేయుచున్నారు. చదువవలసినవి పెక్కులున్నవిగదా!

స్వయం — హేమా! ఇంక మనము చదువవలసిన వేమియున్నవి? కావ్య నాటకాలంకార గ్రంథములు చదివి విడచితిమి. శాస్త్రముల నెఱింగితిమి. పురాణ గాథల నాలకించితిమి. ఎన్ని చదివిన నేమి? వైరాగ్యప్రవృత్తి గలుగవలయును గదా?

హేమ — అయ్యౌరే! కావ్యాదులఁ జూచి విడిచితిమని పేర్కొనగాఁ బలుకుచుంటివి! ఎన్ని యేండ్లు చదివినను జదువవలసినదే! వానికి బర్యవసాన మెక్కడ?

స్వయం — సఖీ! కావ్యనాటకాదులయందు నాకభిరుచి యేమియును లేదు.

హేమ — వానిభావము నీకుఁ దెలియక యట్లనుచున్నావు. ఆహా! తద్రస మాధుర్యము సుధను మరపించును గదా!

స్వయం — హేమా! తద్రసము నేను చవిగొననిది కాదు. నాకా రసము విరసముగా నున్నది.

హేమ — అమృతము సేవగించువా రుందురా!

స్వయం — అమృతమో విషమో నాకుఁ దెలియదు. కావ్య నాటకాదుల వారును శృంగారరసము రససార్వభౌమమని కొనియాడుచు, మూత్ర పురీషాదులచే

నిండింపబడిన చర్మభస్త్రికల బంగారు బొమ్మలని పొగడుచు తత్సంగాదులకు లేనిపోని కల్పనలను జేయుచున్నారు. అది నామది కెక్కదు. వినుము.

ఉ. ఆయువు వీచిచంచలము, యౌవన మల్పదినోచితంబు పు
ష్పాయుధకేళిజన్యసుఖ మస్థిర, మర్థము వాంఛవోలె సా
పాయము, [illegible] ల్కబుద్బుదములట్ల [illegible]ధిలంబునో
పాయము బ్రహ్మచింతనము బాయక సేయుఁడు సజ్జనోత్తముల్.

అని మనము చదివిన పద్యము జ్ఞాపకము చేసికొనుము.

మహా——మేలు మేలు. నీ వాచాలత శోచనీయమైయున్నది. ఇప్పుడే నీకీ వేదాంతప్రసంగ మేమిటికి?

స్వయం——సఖీ! నీతో నిక్కము వక్కాణించెద వినుము. ఆ స్వయంప్రభవలె దివ్యాశ్రమ మెందు కల్పించుకొని యోగినీవేషముతో తపముఁ జేసికొనుచుండవలెనని నాకు మిక్కిలి యభిలాష యున్నది సుమీ!

హేమ——బాగుబాగు సఖీ! ఇందుకా నీ వెల్లప్పుడు నాసుందరిచరిత్రమునే చదువుచుందువు? ఇసిరో! నీకిట్టివృద్ధుల యభిలాషగలిగిన దేమి.

స్వయం——ఏమియో చెప్పజాలను. నా కామిత మీడేరునా?

అని వారు సంభాషించుకొనుచున్న సమయంబున నొక పరిచారిక వచ్చి భర్తృదారికా! అయ్యగారును అమ్మగారును వచ్చి తోఁటలోని క్రీడాసౌధంబున వసియించి యున్నవారు. మిమ్ము వడిగాఁ దీసికొనిరమ్మని సెలవిచ్చి రనుటయు రాజపుత్రిక వెంచుచు హేమా ఆ సమయంబున తలిదండ్రు లిక్కడకు రానేల? మన విషయమై గురువు లేవేని నేరములు చెప్పియుండలేదుగదా? అని పలికిన హేమ నవ్వుచు నిట్లనియె. కాంతా! నీవింత యెఱుఁగనిదాన వైతివేమి! నీ తలిదండ్రులకు నీయందెట్టి ప్రేమ మున్నదియో తెలిసికొనలేవు. లేక లేక కలిగినదానవగుటఁ దమప్రాణంబుల నీయం దుంచికొనియున్నవారు. "అత్యంత ప్రేమ. పాపశంకి" యను నార్యోక్తి వినియుండలేదా? నిన్నుఁజూచుటకే వచ్చియుండిరని చెప్పినది.

అప్పుడు సంతసించుచు నమ్మించుఁబోఁడి పూవులఁ గోయుటఁ జాలించి హేమతోఁ గూడ తలిదండ్రులయొద్ద కరిగెను. వారుద్దవిడి నమ్ముద్దియను తొడపై నిడికొని దర్దయుం బ్రీతి ముద్దు వెట్టుకొనుచు పెద్దతడవు గారవించిరి. అటూతి దాపున నిలువంబడిన హేమఁ జూచి బాలికా! మీరు శ్రద్ధగాఁ జదువుకొనుచున్నారా యని యడుగుటయు నాచేడియ ప్రౌఢవలె వినయముఁ గనపరచుచు నయ్యగారూ! మేము శ్రద్ధగానే చదువుకొనుచుంటిమి. మా యుపాధ్యాయుల నడిగి తెలిసికొనుఁడు అని యుత్తరము సెప్పినది. దాసమాటలకు మిక్కిలి సంతసింపుచు నతండు హేమా! నీ సఖురాలికి వివాహముఁ జేయవలసియున్నది. పుడమిగంరాజుపు తుల చిత్రఫలకము లెల్లఁ దెప్పించితిని. వానిని నీవు చక్కగా విమర్శించి నీవచ్చుస్క కే రాజకుమారుం

దనుకూలుండో చేరికొనుము. అని పలుకుచుఁ దాఁ దెచ్చిన చిత్రఫలకముల నూరింటిని దానియెదుర వరుసగా నిలఁబెట్టించెను.

వారివారివృత్తాంతము లన్నియు నాపటముల ప్రక్కనే వ్రాయఁబడియున్నవి. అప్పుడు హేమ వానినెల్ల సాంతముగాఁ బరిశీలించి చరిత్రాంశములనెల్లఁ జదివి తలద్రిప్పుచు చేతితో నిట్లనియె. దేవా! ఈవధూవరసూనులలో నొక్కరుఁడును నావయస్య వరింపఁదగినవాఁడు కాదని నిరూపణపూర్వకముగాఁ దప్పులు పట్టినది. అప్పుడు రాజు మిక్కిలి వెఱఁగుపడుచు భార్యతో రమణీ! ఇదియేమిచిత్రము! ఇప్పుడు రాజ్యము సేయుచున్న చక్రవర్తులపుత్రుల చిత్రఫలకములన్నియుం దెప్పించి చూపితిమి. ఈ హేమ వీరిగందరికిఁ దప్పులు పట్టినది భూమండలమున రాజ్యార్హుఁడైన మరియొక రాజకుమారుం డెవ్వఁడును లేడు ఇంకముందు జనించువారి పెండ్లి జేయుదమాయేమి? అని పలుకుచు మరల హేమతో బోటీ! నీమాటలు గడుచింతలుగా నున్నవి. నీవు చూచిన వారలందరు యువరాజులు. ముందు రాజ్యములు వీరికి సంక్రమింపఁగలవు. ఎవ్వఁడును బనికిరాడని నిరసింపఁదగదు; వీరిలో మంచివాని నేరికొనుము. బ్రహ్మసృష్టిలో లోపములేనివారుందురా! నిదానించి మరలఁజూడుమని పలికిన విని యా కలికి మరలవిమర్శించి చూచి దేవా? తమ రేమనినను జెప్పుయేగాని నావయస్య వీరిలో నొక్కరిని వరింపదని చెప్పినది

అప్పుడు రాజు మిక్కిలి యక్కజంబడుచు ముద్దుపచ్చలారని దాని నిన్నేరికొమ్మనుట మాదియే తప్పు. కానిమ్మని మరికొన్ని పటంబులఁ దెప్పించి చూపుచు వీరింగూడఁ జూడుము. వీరు రాజ్యార్హులు గారు, రాజవంశసంజాతులు. వీరిలో నెవ్వఁడైన నీకునచ్చునేమో చూడుమని పలుకుచు మరికొన్ని పటములిచ్చెను. అప్పుడు హేమ యా ప్రతిమలన్నియు నేరి చూచి చదివి యొకచిత్తరువుపై గురుతువెట్టి యితండే నా సఖురాలు వరింపఁదగిన రాజపుత్రుఁడని పలికినది

ఆ మాట విని సాక్షేపముగా నా క్షితిపతి యవిక్షేపముఁ గావించుచు వీఁడు ఘూర్జరవృద్ధను నృపతికి నాలుగవకుమారుఁడు. వీనికెప్పటికిని రాజ్యాధికారమును గలుగనేరదు. ఇట్టివానిం జేపట్టి నాపట్టి సామాన్యవలెఁ గష్టములఁ బడగలదా? సామ్రాజ్య పట్టభద్రునికిగాని నాముద్దుపట్టిం బెండ్లి సేయను సంపదలేనివాఁ డెట్టిరూపవంతుఁడైనను కురూపియగు ఎట్టి విద్వాంసుఁడైనను యథాజాతుఁ డనిపించుకొనును. ధనవంతుఁడే కులీనుఁడు. భాగ్యవంతుఁడే పండితుఁడని యెన్నియో దృష్టాంతరములు సెప్పి హేమను మాటాడకుండఁ జేసెను. అతని మాటలు తనకుఁ దృప్తికరములుగా లేకున్నను ప్రభువు తలంచి మారు మాటఁ జెప్పినదికాదు. ఆ సంవాదము జరుగునప్పుడు స్వయంప్రభ కన్నులు మూసికొని యెద్దియో ధ్యానించుచుండెను. అప్పుడు రాజు స్వయంప్రభ నవలోకించి కన్నతల్లీ! కన్నులు మూసికొనియుంటి వేమిటికి? నీ సఖురాలి యనుమతి నీయనుమతియా యేమి? చెప్పుమని యెంతయో లాలించి యడిగెనుగాని

యేమియు సమాధానముఁ జెప్పినదికాదు. కన్నులెత్తి యాచిత్రఫలకములం జూచినది కాదు. అతండు మరియుం బుజ్జగించి యడుగుచుండ వారించుచు రాజపత్ని పోసందు. ఇప్పుడు వచ్చిన తొందరయేమి? మనమిప్పుడే పెండ్లి చేసితిమా? దీనికి మొదటినుండియు సిగ్గు మెండు. నాతోనైనను దలయెత్తి మాట్లాడదు. అని పలికిన విని యన్నరపతి, సతీమణీ! అట్లయిన నీవు మెల్లగా బోధించి దీని వాంఛితమెద్దియో తెలిసికొనుము ఆపగిదిఁ గావించువాఁడనని చెప్పి యతండు విహారార్థమై యరిగెను.

పిమ్మట రాజపత్ని పుత్రికను బలుగతుల లాలించియు, బుజ్జగించియు, బోధించియు, బతిమాలియు, మందలించియుఁ గోపించియు నడిగినది. ఆ చిన్నది యేమియు మాటాడినదికాదు. అప్పు డప్పసరు హాక్షి విసిగి హేమతో ఓసీ! నీయభిప్రాయమే నీసఖురాలి యభిలాష కాఁబోలును! దానికిఁ దండ్రి విపరీతముగాఁ బల్కెనని మాటాడకున్నది. దానికింత కోపమేల? అతఁడే యిష్టమైనచో వానినే పెండ్లి సేయుదుమని చెప్పుము. పోనిమ్ము. వానికి రాజ్యములేకున్న మా రాజ్యమే యేలికొనఁగలడు. ఇంతకన్న నింకెవ్వరుండిరి. అనుటయు హేమ సంతసించుచు అమ్మా! ఆమాటయే నిక్కువము. ఆ రాజకుమారునియందు విద్యారూపములు స్తోత్రపాత్రములై యున్నవి. అయ్యగారు వానికి రాజ్యములేదని సంశయించుచున్నారు. పెద్దలకు మేమెదురాడ గలమా? అందులకే నా సఖురాలు మీమాటల కుత్తరము చెప్పినది కాదు. అని పలుకుచుండ విని స్వయంప్రభ కనులెఱ్ఱఁజేసి హేమపై వేఁడిచూడ్కులు నెఱయఁజేయుచు మూఢురాలా! నిన్నిమాట లెవ్వరు చెప్పుమనిరి? పోపొండు. నాకెక్కడి పెండ్లి? అని పలికి యలుకతోఁ జినాలుగ లేచిపోయినది.

అప్పుడు హేమ రాజపత్నితో అమ్మా! స్వయంప్రభకు పెండ్లియందే యిష్టము లేదు. స్వయంప్రభవలె నొకయాశ్రమముఁ గల్పించుకొని యోగినివేషముతోఁ దపస్సు చేసికొనవలయునని యభిలాషగా నున్నదఁట. ఆకోరిక నాతోఁ బలుమారు చెప్పుచుండ తగదని మందలించుచుంటిని. ఇప్పు డయ్యగారు చెప్పినమాటవలన మతియుం గినుకఁ జెందినది. నేను మెల్లగాఁ జెప్పి యడిగి కోరికఁ దెలిసికొనియెద. మీరిప్పుడింటికిం జనుడని నుడువుటయు రాజపత్ని సంతసించుచు పరిచారికలతోఁ గూడ శుద్ధాంతమున కరిగినది.

తరువాత హేమ స్వయంప్రభను గలిసికొని సఖీ! ఆచిత్రఫలకముల నీవు చూచితివి కావేమి? అందు నేనురూపించిన రాకొమరుండు కడు సుందరుఁడుసుమీ! అన్నన్నా! ఏపి వానినే నీకుఁగూర్చిన కడుస్తోత్రపాత్రుఁడుగదా! వానికి బ్రాయమున్న నిద్దు చెప్పెడి. నన్నుం డి నిన్నడిగిన వానినేకాని యితరుని వరింపనని గట్టిగఁ జెప్ప వలయునుగాని రాజ్యవైభవముల కాసపడి విద్యాధికుని గోలుకొనరాదు. అని యేమేమో చెప్పుచుండ వినియు విననట్లు పెద్దలకు పురకొని పేదిసిట్టూర్పు నిగుడింపుచుఁ గొంత తడవునకు హేమ కిట్లనియె.

అబలా! నాయాశయము గ్రహింపక యూరక వాగెదవేమిటికి చర్మాస్థిమయమై హేయంబగు కాయంబునకుఁ జేవఁదెచ్చుచు పొగడుచుంటివి. సౌందర్య మనసేమి? మీఁసిపై తోలు, రంగుఁజూచి భ్రమపడుచుంటివా; అయ్యో! నీపిచ్చిమాటలకు నాకేమియు నుత్తరముతోచదు. నాకు పెండ్లియం దిష్టములేదని నీతోఁ జెప్పిన మాట లన్నియుఁ గంగపాలుఁజేసి మాతల్లిదండ్రులతోఁ బోదవలె నేసేయా ముచ్చటించితివి. నాకు భోగములయం దిచ్చలేదు; కామములయం దభిలాషలేదు. ఇఁకఁ బెండ్లియాడిన ప్రయోజనమేమి? ఏదియో యొక యాశ్రమంబున బ్రహ్మచారిణినై తపముఁ జేసికొనుచుండెద. నీవు మంచి మగనిఁ బెండ్లియాడి సుఖింపుము. అదియే పదివేలు.

చ. కడు వెఱపించుచున్ ముదిమి గద్దరి బెబ్బులి మాటికున్న దె
క్కడు పగదాయలుంబలెఁ దెగుళ్ళు శరీరము నొంచుచున్న ది
ప్పుడుఁజను భిన్నకుంభజలముంబలె నాయువు [illegible] దా
నుడుగక మానవుల్ దురిత [illegible] రహో.

అనుటయు హేమ యంతః నీ [illegible] గల పురుషుఁడు లభింపఁడనుశయే నుమీ నిలుచునది; అనేక [illegible] స్త్రీలు పెళ్లి యాఁడమని నియమము చేసికొనుటకు యెందును [illegible] లేదు. మహాశ్వేత యను గంధర్వపుత్రిక పుండరీకుఁడను [illegible] మున నపుసిన చిర క్లేశంబనుభవించినది [illegible] లేదు. నీయభీష్ట [illegible] స్వయంప్రభమ్మా [illegible] బ్రహ్మచారిణి యనదియా [illegible]మి? ఎందు [illegible] బెండ్లి యాడు తలంపుతో నట్టినీమమం [illegible] తరుషంత మండితంబైన శృంగారవనంబులో [illegible] నసింప వలయును? విరక్తుల కలంకారము లేమిటికి? మఱియు [illegible] సీతయు లోనగు మహాపతివ్రతలకు వచ్చిన ప్రఖ్యాతము [illegible] బోటి? [illegible] వేమిటికి వెఱ్ఱినీమములం దలంచెదవు; నీమాట [illegible] నుదివిన రాజకుమారుని వరింపుము. పతిదేవతా వ్రతంబుల [illegible] వైరాగ్యముఁ జెందుటకుఁ నీకిది సమయము కాదు. అని [illegible] స్వయంప్రభ నవ్వుచు——

చ. ధృతికొని రోగముల్ జరయుదేహముఁ నొంచ [illegible] యింద్రియ
ప్ర [illegible] తన [illegible] పం
డితదినుఁ వాచరింపఁదగు రీవిఁ బ్రయత్నము [illegible] స్మృతో
ద్ధతి శిఖ నిల్లు గాలుతరిఁ దాలిమి నూఁతులు త్రవ్వఁబొప్పునే?

అని చదివిన నీతిపద్యము జ్ఞాపకముండిన నట్లు చెప్పవుగదా: యని యాక్షేపించినది.

అంతటితో నా ప్రసంగము ముగించి హేమ యితర క్రీడావిశేషంబులఁ గాలక్షేపముఁ గావించినది. అని యెఱిగించునంతకు వేళయతిక్రమించుటయు మణిసిద్ధుఁడు తదనంతరోదంతంబవ్వలిమజిలీయందిట్లని చెప్పఁదొడంగెను.

ఏబది యెనిమిదవ మజిలీ.

వీణావతి కథ

శా. వీణాదండమా! నీకతంబునఁగదా విద్వాంసులెల్లన్ ననున్
వాణీతుల్య యటంచు నెల్లసభల న్వర్ణింతు రే నయ్యయో
ప్రాణంబుల్వలెఁ జూచికొంచు నిను నీ హాలింటికి న్వచ్చె న
వ్వేణీలోచన మ్రుత్యువై యకటఁ నాకేదింక దిక్కెయ్యెడన్.

వా: వల్లకీరత్నమా: తరతరంబులనుండి నీవు మాయింటగృహదేవతవలెఁ బూజింపబడుచుంటివిగదా: నీకతంబునఁగాదె మావంగడము వారెల్ల సంగీతవిద్యా విశారదులని బిరుదములఁ బడసిరి. అయ్యో: నేఁటితో నీఋణము గెల్లిపోయినదియా? ఆహా: భవదీయ తంత్రీనాద మాధుర్య మున్న నన్నారదాదులకు సక్యము రాకున్నది. నారదుని మహతికన్న నిన్నెక్కుడుదానిగ మురియుచుంటి. అంగుళీయస్పర్శ మాత్రంబున మొలచినట్లు నీయందు స్వరము లుత్పన్నములగుచుండు. అక్కటా: నిన్ను సతతము విడువకుండుటం బట్టియే నాకు వీణావతియని యభిఖ్య వచ్చినది. ఇప్పుడా పేరెట్లు చెల్లును? నీవంటి సాధనరత్న మెపుడుపలకి మరియొకటి యున్నదియా? ఆ రాజపుత్రిక నిన్నుఁ ద్రొక్కుచ నన్ను గట్టిగఁగొట్టి విడచినను నింతచింత యుండకపోవునే? యని విఱిగిన యొక వీణ ముందిడుకొని వీణావతియను గాయనీమణి యొకతె గిరిదుర్గపట్టణంబున నొకయింటిలో విచారించుచుండెను.

అంతలో దానితల్లి లీలావతి యనునదివచ్చి యచ్చిగురుబోణితో పట్టి: నీవు నిన్నటిరాత్రినుండియు నిట్లు చింతించుచుంటివి. దానం బ్రయోజనమేమి? ఇత్తెఱంగంతయు రాజుగారి కెఱింగించితిని. ఆయన మిక్కిలి పరితపించుచు నిన్నోదార్పుటకిప్పు డిచ్చటికి వచ్చుచున్నాఁడు కన్నీరుఁ దుడిచికొనుము. అలకల ముడిచికొనుము. [illegible] ప్రాణములలోఁ [illegible]. ఇది మన [illegible] నుడువుచుండగనే పుడమిఱేఁడు తత్తడి [illegible] దిగవచ్చెను.

లీలావతి యెదురువోయి లోపలికిఁ దీసికొనివచ్చినది. సంభ్రమముతో లేచి వీణావతి నమస్కరించి యెదుర నిలువంబడినది. పీఠోపవిష్టుండై యా భూపాలుండు వీణావతివి నీవేనా? నీవీణ మాస్వయంప్రభ వెలుఁగఁగొట్టినదఁట? యేమిటికి? అక్కరకుఁ బోయి నీవేమిచేసితివి? జరిగిన విశేషము లన్నియు సాంతముగా నుడువు మనుటయు నక్కుటిలాలక యలకలు సవరించుకొనుచు కన్నీరు దుడిచికొని యిట్లని చెప్పఁదొడంగెను.

దేవా! దేవరయానఁ జూగౌని సంగీతము పాడునిమిత్త మమ్మ తరాళిని చెలికత్తయ హేమయను చిన్నది నన్నాయుద్యానవన సౌధములోనికిఁ దీసికొని పోయినది. నేను భర్తృదారికం గాంచి నమస్కరించి యెదుర నిలువంబడినంత నన్నా నెలంత నేత్రాంతంబులం జూచుచు నీ వెవ్వతె వేమిటికి వచ్చితివి? యని యడిగినది. నే నెట్టియో చెప్పఁబోవుడు నామాట కడ్డమువచ్చి హేమ ఇందుముఖీ! ఈకుందరదన వారసుందరి. దీనిపేరు వీణావతి ఈ గాయనీమణిని గాంధర్వంబులో సరస్వతి యపరావతారమని చెప్పుచున్నారు. దీని సంగీతమువిని మన మానందించు నిమిత్తమయ్యగారు దీని నిచ్చటికిఁ బంపిరి. పాట కనుజ్ఞ యిత్తువే యని యడిగినది.

ఆమాట విని యాపాటలగంధి యించుక యాలోచించి తండ్రిగారి యానతి రిత్తపుచ్చనేల? యట్లె పాడవచ్చునని పల్కుచు నుద్యానవనవిహారార్థమై బయలు వెడలుటయు హేమ నన్నుఁజూచి వీణావతీ! నే మిప్పుడే రాఁగలము. ఇంతలోఁ దంత్రుల మేళగించుకొనుచుండుము. అని చెప్పి యాయువతి ననుగమించి యరిగినది. నేనందు గూర్చుండి విపంచి నాలాపించుచుండ నయ్యంతలయాన తిరువురఁ జక్కంద్రు చెలికత్తియలు పరివేష్టింప వచ్చి యక్కూటంబునంగల పీఠంబులం గూర్చుండిరి.

పిమ్మట రాజపుత్రిక నామొగము చూచుచు నీకుఁ బెండ్లియైనదాయని యడుగుటయు పల్కరించుటయే బహుమానముగాఁ దలంచి మురియుచు వినయముతో దేవీ! నేను పెండ్లియాడలేదు. మాకులంబునఁ జక్కంద్రు గన్యకలుగానే యుందురని యుత్తరము సెప్పితిని. అప్పుడా మగువ మొగంబున సంతోష మభినయించుచు స్త్రీలలోఁ బెండ్లియాడనివారే యుందురఁట! వరుని వరించనిచోఁ గులంబులో వెలి వేయుదురఁట! నాకు లోకానుభవము లేదఁట! ఈ హేమ పెండ్లియాడమని నన్ను నిర్బంధించుచున్నది, నీకథఁ జెప్పి, దాని కొకసారి బుద్ధిసెప్పుము. నీకమంచి పారితోషిక మిప్పింతు ననుటయు హేమ పక్కున నవ్వినది.

అప్పుడా యించుబోణి యించుక యలుక మొగంబున సంటోష హేమమొగంబుఁ జూచి తలయూచుచు రానిమ్ము. నామాటలన్నియు నీకు నెక్కసక్కెములుగా నున్నవియవిలె అని పలికినది. చిరునగవుతో హేమ నాకు పాడుమని సంజ్ఞసేసినది. అప్పుడు నేను వక్కాని రాగమాలాపించి—

*శ్లో॥ [illegible] నా [illegible] నా వ్యాలం
[illegible] నా [illegible]
[illegible]
[illegible]

**శ్లో॥ [illegible]
[illegible] సర్వదా [illegible]
[illegible] సుందరీణాం
[illegible] యౌవనంవా వనంవా॥

అని [illegible] శ్లోకంబులుచదివి మరికొన్ని కృతులు నాలాపింప [illegible] యక్షిణి [illegible] తో నక్షి యుగం [illegible] భక్తిరసావేశములగు కీర్తనలఁ బాడక పాద బూతుకూత లేమిటికి పాడితివి? ఆడుదానవుకావా! పెండ్లికూడ నాడలేదని చెప్పితివే! నిన్నేమి చేసినం దప్పులేదని తిట్టుచు నొక్కపెట్టున నరుదెంచి నావీపుంచి నట్టనడుమ తనకుడి కాలితో నొక్కుత్రొక్కుత్రొక్కి యక్కడనిలువక యవ్వలికిఁబోయినది.

హేమయుఁ బరిచారికలును మారుపలుకనేరక యూరక యా నారీమణివెంట నరిగిరి. స్వామీ! ఏమని మనవిచేయుదును? రామభద్రునిచే విరువంబడిన హరకో దండంబు చందంబున నా వీణాదండంబు పెళుక్కుమని రెండుముక్కలైనది. పూర్వీవలె తీఁగ లల్లాడుచుండెను. తుంబీఫలంబుకొప్పెలవలె తుత్తునియలైనది. చీలలూడినవి మెట్లుకదలినవి. అట్లు శకలములైన వల్లకిం జూచి నా యుల్లము వికలమైనది. ఒడల చెమ్మటలు గ్రమ్మినవి. మూర్ఛవచ్చినది. దేవా! నాతో రహస్య ముగా హేమ శృంగార భంగీతరంగితమై సంగీతము పాడుమని నాకంతకుమున్ను యెఱింగించియున్నది. కావున నట్లు పాడితిని. ఇది నా తప్పా? చెప్పుడు. అప్పుడు నేనాఖండముల నక్కునం జేర్చుకొని బిట్టు వాపోయితిని. నా శిష్యులాలు గాక నన్నోదార్చ వారెవ్వరును లేకపోయిరి. మాకు మేమ యుపశమించుకొని యా ఖండములు [illegible] యిక్కడకు వచ్చితిమి. రాత్రియెల్ల నిద్రపట్టినది కాదు. ఇవ్వల్ల [illegible] లివిగో చూడుఁడు. అని కన్నీరుఁ గార్చుచు నా తునియ లాభూపతికిఁ [illegible].

---

* [illegible] విష్ణు మహేశ్వరులతోఁ బనిలేదు. క్షణక్షణము వృద్ధి పొందుచున్న [illegible] గబ్బిగుబ్బల యున్నన రవికెను జించెడి యువతుల [illegible] ంచుచున్నాము.

** [illegible] మాటలు పెక్కులేల? పురుషులకు సేవింపదగినది. [illegible] యౌవనము. అది లేకున్నచో వనమునకే పోవలయును.

అకథవిని యా భూపతి యపరిమిత పరితాపము నొందుచు, పూఁబోఁడీ! నీ వెలకేమి? పదివేలు సంపాదించుకొనవచ్చు నామచ్ఛకంటి చిత్తము మరలినదికాదు. ఎంతఁజెప్పినను వినదు వైరాగ్యముఁ జెంది యున్నది. అందులకే నిన్నక్కడి కంపినది. కార్యముదీరినదికాదు పోనిమ్ము. నీవీణకుఁ దగినవెల నిప్పింతుసులే! విచారింపకు మని పలుకుచు నా రాజు గుఱ్ఱమెక్కి యింటికిం జనియెను.

పిమ్మట వీణావతి తల్లితో నమ్మా! రాజుగారు మన వీణవంటిని యంగడిలో దొరకుననుచున్నవారలు. దీని గుణదోషములువిమర్శన వారికేలనియవసరము? లక్షయిచ్చినను యిటువంటివీణ సంపాదింపగలమా? గ్రహచారముకాలక యూరూరు వచ్చితిమి. ఈ కానుకచాలును. మరియొక యూరికిం బోవుదము రమ్ము. అని పలుకుచుండగా నొక పరిచారిక అరుదెంచి వాకిట నిలువంబడి వీణావతీ! అని పిలిచినది. ఆమాట విని లీలావతి వాకిటకువచ్చి నీ వెవ్వతెవు? అని యడిగిన నేను స్వయంప్రభాదేవిగారి పరిచారికను. ఆమె వీణావతినిఁ దీసికొని రమ్మని నన్నంపినది. అని పలుకుటయు, వీణావతి చాలుఁజాలు! ఇంతకుఁజరిగిన శిక్షచాలదా? మరి యింక నేమి చేయంగలదు? అని ముదలకించిన నమ్ముదవతి తరుణీ! నీపుణ్యము పండినదిఁ మా రాచపట్టి నీవీణె విఱుగఁ గొట్టినందులకు మిక్కిలి పశ్చాత్తాపము నొందుచున్నది. నీ సమ్మంగ పారితోషిక మీయఁగలదు వడి రారమ్ము. అనుటయు తల్లి వెళ్ళుమని తొందరపెట్ట వీణావతి యాపరిచారికతోఁగూడ బండియెక్కి యుద్యానవన సౌధమున కరిగినది.

అప్పుడు స్వయంప్రభయు హేమయు నెద్దియో మాట్లాడికొనుచుండిరి. హేమ వీణావతిం జూచి యాదరపూర్వకముగా యువతీ! వృద్ధుఁడు గురువునైనం జంపునను సామెత యున్నదిగదా! ఈ బాలిక తత్కాలంబునం బుట్టిన కోపంబున నీ వీణ విఱుగఁగొట్టినది. అందులకు జింతిల్లుచున్నది. దానిని నీవు ప్రాణపదముగాఁ జూచుకొనుచున్న దానవని విని మరియుం బరితపించుచున్నది. దయాశీలుర కారణముచేఁ గ్రౌర్యమును బొందినను సహజగుణంబుల విడువరుగదా? పోయినవీణకు మేమేమియుం జేయఁజాలము. నీవు పెక్కుసభలకుం బోవుచుందువు. ఎక్కడనైనను మా రాజపుత్రిక యిట్టిదని వక్కాణింపకుసుమీ! ఆమె సుగుణములు నీకుఁ బూర్తిగాఁ దెలియకపోవుటచే నింత జెప్పవలసివచ్చినది. అని పలుకుచుండ స్వయంప్రభ చాలుఁజాలు నీ స్తోత్రములతోఁ బనిలేదు. ఊరకుండుమని మందలించుచుఁ దన మెడలోని రత్నహార మొకటితీసి హేమకిచ్చినది. హేమయుదాని జేతుల సవరించుచు వీణావతీ! ఇది యమూల్యమైనది. నీ జీవితములో నిట్టి పారితోషిక మందనేరవు. మా రాజపుత్రిక నీకుఁ జేసినమహోపకారమునకుఁగాను యావజ్జీవము సంతసించు నిమిత్తము నిది నీకిచ్చుచున్నది. మా పెద్దలకుఁ దెలియకుండ సత్వరముగా నీ యూరు [illegible] పొందుము. అని పలుకుచు నా మణిహార మా వాలిమజి మెడలో వైచినది.

వీణావతి యాభూషణంబుఁ దాల్చి వీణావిచ్ఛేదన సంజాతపరితాపంబు కొంత మఱుగుపడ నుబ్బుచు నచ్చింతలోకపతుల యనుమతి వడసి గొబ్బున బస కరిగి యమ్మా! నావీణ తాను విఱిచియు నాకెట్టి పారితోషిక మిప్పించినదో చూచితివా? అని రత్నమాలఁ జూపుచు నావృత్తాంత మంతయుం జెప్పినది. లీలావతి యామె యౌదార్యము మిక్కిలి కొనియాడుచు నాటిరాత్రియే యెరు లెఱుంగకుండ పయనము సాగించి మఱియొకదేశంబున కరిగిరి.

వీణావతి ప్రసిద్ధివడసిన గాయనీమణియగుట నా యా రాజధానులు కరిగి యందుగల వీణం బుచ్చుకొని పాడుచు కానుకల నందుచుండునది. తనకు సరిపడిన వీణ దొరకలేదను చింతమాత్రము విడిచినదికాదు.

ఆ వేశ్యాంగన లట్లు కొన్నిదినములు దేశాటనముచేసి యొకనాఁడు సాయంకాలమునకుఁ గాళీగుప్తమను పట్టణమునకరిగి యందొక సత్రంబున బసఁజేసిరి. ఆ సత్రము మిక్కిలి విశాలముగా నున్నది. నానావర్ణములవారును వేరువేర వండుకొనుటకును బండుకొనుటకును విహరించుటకుందగిన గదు లనేకములు గలవు. అం దొక చిత్రశాలయున్నది. అది రాజకుటుంబంవారి చిత్రఫలకములచే నలంకరింపఁబడి నానాదేశ వస్తువిశేషములచే నొప్పుచు నెంతేని దర్శనీయమైనది.

మఱునాఁ డుదయంబునఁ గాలకృత్యంబుల నిర్వర్తించుకొని వీణావతియుఁ దల్లియు నాచిత్రశాల కరిగి యందుఁగల విశేషములన్నియుం జూచిరి. వారు పలు దేశములు తిరిగి చిత్రశాలలం బెక్కు చూచినవారగుట నందలివింతలు కొన్నిమాత్రమే వారికి సంతసము గలుగఁజేసినవి. ఒకచోట వీణ వాయించుచున్నట్లు వ్రాయఁబడిన యౌవనపురుషుని చిత్రఫలకముం జూచి విస్మయముఁ జెందుచు వీణావతి యందు నిలువంబడి సాతిశయముగా విమర్శించి అమ్మా! ఈ చిత్తరువుఁ జూచితివా? ఈ వీణ నా వీణవలెఁ బెద్దదిసుమీ! ఇట్టివీణ నాకు లభించిన మిక్కిలి యనుమోదింతునుగదా? ఇది చిత్రకారుఁడు వినోదముగా వ్రాసెనని తలంచెద. చూడుమనుటయు లీలావతి పరిశీలించి ఔను. ఇది చమత్కారముగా వ్రాసినదే. కానిచో వీణమీటుచుండ నిమ్ము. ఇట్టి సుందరముగల పురుషుఁడు పుడమియం దెక్కడనైన నుండునా? ఇది కడు విచిత్రమని పలికినది.

పిమ్మట వీణావతి యందున్న రాజభటు నొకని నిర్దేశించి యీ చిత్రఫలక మెవ్వరు వ్రాసినదని యడిగినది. ఆ భటుం డిది మారాజుగారి బాల్యసహచరుఁడు సహదేవుని చిత్రఫలకము. ఎవ్వరు వ్రాసిరో నాకుఁ దెలియదని యుత్తరము చెప్పెను. ఆమాట విని యాబోటి వెఱగుపాటుతో యా నీటుగానిం జూడవలయునని వేడుకపడుచు తల్లితో నమ్మా! నీవరిగి యారాజకుమారుని వృత్తాంతము సాంతముగాఁ దెలిసికొని రమ్ము. అతండు గానప్రియుండని తెల్లమగుచున్నది గానంబున వాని మెప్పించి యావీణ గానుకగా నందుకొనియెదనని యప్పుడే తల్లిం బంపినది.

లీలావతియు నిరుదపత్రములం గైకొని నగరమున కరిగి సహదేవుని గృహ మరిగి యతనిఁగాంచి నమస్కరించినది. అప్పుడా రాజకుమారుం డొకపీఁటయ ముందిడుకొని పాడుకొనుచు లీలావతిం గాంచి నీ వెవ్వతె వేమిటికి వచ్చితివని యడిగెను. అదియుఁ దనకూఁతురు వీణావతి సంగీతము పాడఁగలదనియు సభఁ జేయించవలయు ననియును గోరికొనిన సంతసించుచు నతం డారేయియే వారికిఁ బాడుట కనుజ్ఞ యిచ్చెను. లీలావతి యట్టియుత్తరువుఁ గొని సత్వరముగ బస కరిగి వీణావతిం గాంచి పుత్రీ! మనము చిత్రఫలకములోఁ జూచిన రాజపుత్రుం గనుఁగొంటి. వాని యందము చిత్తరువునం దున్నదానికిన్న మిన్నగా నున్నది. అతండు వీణఁ బాడుటయేగాక విన్నాణముగా వీణలం జేయఁగలఁడట. అతం డాలాపించెడి విపంచి నీవల్లకిం బురడించి యున్నది. ఆసంగీత విద్యావిశారదునియెదుట నీవుపాడి మెప్పువడయఁగలవో లేవో యని సందియమందుచుంటి. ఈ రాత్రియే పాడుటకు సెలవందికొనివచ్చితి. తరువాత నీ యిచ్చవచ్చినట్లు చేయుము. నీకు వీణలేదని చింతయక్కరలే తన వీణమీఁదఁ బాడినవారికిఁ బారితోషిక మిత్తునని యతండు ప్రకటించియున్నవాఁడట. అని వాని వృత్తాంతమంతయుఁ జెప్పుటయు నాలించి యమ్మించుబోఁడి యిట్లనియె.

అమ్మా! పోనిమ్ము. పాడితినా కానుకలందెదను ఓడితినాశిష్యురాలనై విశేషముల గ్రహించెదను. దీన మనకువచ్చినకొదువయేమి యని యుబ్బుచు నాపగలాడి రాత్రి యెప్పుడు వచ్చునని తొందరపడుచుండెను. అంతలోఁ బద్మినీకాంతుం డపరదిగంత నితాంత విశ్రాంతిపరుండై యరిగెనో యనఁ నస్తమించెను. వీణావతియు వస్త్రభూషణమాల్యానులేపనాదివస్తువిశేషముల నలంకరించుకొని యావిపంచీ కంఠమునఁ గట్టుకొని తల్లితోఁ గూడ బండియెక్కి సహదేవుని నివాస సౌధంబున కరిగినది.

రాజకుమారుం డంతకుమున్నే సంగీతసభాభవనము మనోహర దీపమాలికా విశేషములచే నలంకరింపఁజేసి దానిరాక కెదురుచూచుచుండెను. వీణావతియుఁ దల్లితో బరిచారిక నిర్దిష్టమార్గంబున సభాభవనమునకు వచ్చి తదీయ రూప విలాస విభ్రమాదులకు భ్రమఁజెందు డెందముతో నతనికి నమస్కరించి తదాజ్ఞ నుచితస్థానంబునం గూర్చుండి నూతనవీణాదర్శనలాలసయై యుండెను.

అంతలోఁ గింకరు లావల్లకిం దెచ్చి మెల్లగా నవ్వల్లవపాణి ముందలం బెట్టిరి. దానిం జూచి యాపూఁబోఁడి యురమున చేయియిడుకొని యమ్మకచెల్లా! ఈ పురుషపుంగవుఁడు నావిపంచిం గాంచి దీనిం గావించెనా? లేనిచో వాని యందరిగా నీవీణ నెట్లు చేయఁ గలఁడు. ఇది కడు చోద్యము, ఇది విచిత్రమని తలపోయుచు తన వీణాఖండములకుఁ దొలుత నమస్కరించి పిమ్మట నావల్లకిఁబట్టి చక్కఁగా [illegible] బాడినది. రాగసంఘర్షణము, స్వరకల్పనలు, అంగుళీ విన్యాస [illegible], తంత్రీనాదమేళనము, ముఖవిలాసము, నేత్రాభినయము లోనగు విశేషము [illegible] సనూచుకరి మిక్కిలి విస్మయముకలుగఁ జేసినవి గానావసానంబున నా

నృపసూనుండు నిలుపంబడి గాయనీమణీ! వీణావతియను బిరుదము నీకు చెల్లు. నావీణ నీవల మేళగించి పాడినవారి నింతకుమున్ను జూచి యెఱుఁగ. నీగీతము మాకు మిక్కిలి యానందము గలుగఁజేసినది.

అని కొనియాడిన నవ్వేడియ చెలంగుచు లేచి యార్యా! నా గాంధర్వము మనోహరముగా నున్నదని మీరు కొనియాడుటంబట్టి నేను ధన్యురాలనని వేర చెప్ప నేల? అపూర్వవీణానిర్మాణదక్షులైనమీయక్షీణ ప్రభావంబు వేనోళ్ళం గొనియాడఁ దగియున్నదిగదా? నేను భూమండలమంతయుఁ దిరిగి చూచితినిఁగాని యిట్టివీణ నెందునుం జూచి యెఱుంగను. నావీణయే లోకాతీతమైనదని మెచ్చుకొనుదాన. దాని కన్న నిది మనోహరధ్వనుల వెలయింపుచున్నది. అని పెద్దగా నుపన్యసించినది.

అట్టి సమయమున దానికంఠమునందలి రత్నహారమణిప్రభలు పుష్ప గుచ్ఛముల మెఱయుచు నా సభాభవన మంతయుఁ గిమ్మీరకాయల నొనరఁజేసి రాజపుత్రుని నేత్రములకు మిఱుమిట్లు గొల్పినవి. అప్పు డతండు వెఱఁగుపడుచుండ సయ్యంగనాగమన పండితమంతనా! ఎట్టి ప్రజ్ఞావంతులకైనను సాధనములు మంచివి లేనిచో ప్రకాశము కలుగనేరదుగదా? ఏదంతరములనుండి మాయింటఁ బ్రఖ్యాతమై యున్న నా వీణ యీనడుమ భగ్నమైపోయినది. నాటంగోలె నాకేలిం గీలింపందగిన వల్లకి యెందునుం దొరకలేదనుటయు నారాజపుత్రుండు వెండియు నిట్లనియె.

బోటీ! నీవీణ యేమిటికి విరిగినది? నీ వెక్కడిదానవు? నీమెడలో మెఱయుచున్న రత్నహారము నీకెట్లువచ్చినది? నీవృత్తాంతము గొంత వినవలతుం జెప్పుము అని యడిగిన నప్పడఁతి వాని కిట్లనియె.

దేవా! మీరు మావృత్తాంత మడుగకపోయినను చెప్పఁదలచికొనియే యున్నదానను. వినుండు. మాకాపురము ఉజ్జయినీపురంబు మొదటినుండియు మాకులములో సంగీతవిద్య యకపస్థమై యున్నది. విక్రమాదిత్యునికాలమందు హేమవతి యను విద్యారత్నము మహారాజునకుఁ బ్రేమాస్పదయైయుండునది యట. సంగీత సాహిత్యములు రెండును నామెయందగమునకు సొమ్ములైయుండె ననుచు నిప్పటి వృద్ధులు చెప్పుకొనుచుందురు. విక్రమార్కచక్రవర్తి యొకప్పుడు వీణ దేవలోకము నుండి తెచ్చియిచ్చి హేమవతియను గానవిద్యను మెచ్చికొనుచు కానుకగా దాని కిచ్చెను. ఆమె మాతల్లిదల్లికి యమ్మమ్మ. ఆ వీణపై సత్యాద్భుతగానము చేసి యా గానమహిమచే శాశ్వతకీర్తి సంపాదించినది. క్రమంబునం దరువాతివారును నామెవలెనే పిలువంబడుచుండిరి.

రాజపుత్రా! ఇక తమయెదుట దాచనేల? ఆవీణపై నేను వినిపించు గానము సర్వోత్తమమైన దనియే చెప్పగలను. దానంజేసియే హేమవతియను పేరును నాకుఁ బొసంగినది. నేను ప్రఖ్యాతికొఱకే దేశాటనముఁజేయుచుంటిని గాని ధనము కొఱకుఁగాదు, చూచిన యాస్థానమునందెల్ల మంచిపేరే సంపాదించుకొంటిని.

దైవవశముగా నీవడుగు గిరిదుర్గపట్టణంబున కరిగితిని. తత్పట్టణాధిపుండైన యింద్ర మిత్రునకు లేకలేక దుర్గాప్రసాదంబున స్వయంప్రభయను కూఁతురు కలిగినది. అమ్మించుబోణి క్రొత్త విరించిచే సృష్టింపఁబడినది గాని పాతబ్రహ్మ సృష్టిలోనిదిగాదు. అహా! ఆ మోహనాంగి సౌందర్య మెన్నఁడేండ్లు చూచినం దనివి తీరదుగదా! ఆమె కన్నెత్తి చూచిన మాత్రానఁ మానవోత్తములకే బ్రహ్మానందపద మందినంత సంతోషము గలిగినది.

ఉ. సౌకుమార్యము కాంచనపు జంత్రపుఁబుత్తిక వాగ్విలాసముల్
తారక నేర్పురత్నపుశలాక తిరంబగు రూపుఁజెందు తో
ల్కారుబంగరు జీవకళఁ గాంచిన చిత్రపుబొమ్మయాన కెం
గారిజియౌ సుధాసరసిఁగా నుతిఁ జేయఁగవచ్చు నచ్చెలిన్.

ఉ. వింధ్యను మేల్తరంబు ఘనవేణి కనుంబొమ్మలోయి బంగరుం
గిండ్లకు మీదిసాటి తులకించు చనుంగవ లేతతమ్మిపూఁ
దూండ్లకు మిన్నయన్న జిగిబాల్కడు చేతులు లోకమందు పూఁ
బోండ్లను గానమో వినమొ పోలరు తత్సతి చాలిగోరునన్.

క. తొడలందను పటిచందము
నడుగుందమ్ములపెకంగు లాస్యమురంగల్
జడతలుకు న్మెదకులున్
నడవెలుకున్నూద నామమనన్న కిమమస్.

క. కందరమా చెలిపొక్కిలి
కందరమా విలసనంబు కచము రదంబుల్
కుందరమా సమములు నా
కుం దరమా పొగడనలరు కుందరద సుదతిన్.

గీ. చిన్ని చీమల సుసుబారు చెలువపూరు
కదళికాండములమీరు కాంతయూరు
అందములఁ జెందు రతిగేరు నతివసౌరు
దాని కెనయైనవార లిద్దరణి లేరు.

రాజపుత్రా! ధాత్రీతలంబునం బ్రఖ్యాతివడసిన రాచకన్నెల నేనరం గాంచియుంటి. మాటాడితిని. మెచ్చుకొంటి గాని యీ సుందరి కల్పనుబోంగి [illegible] పంటవలంతి నెక్కడను లేదు. లేదు. లేదు. ఫుతమింగాడు [illegible] [illegible] సిద్ధివిద్యాధర గంధర్వ కన్యలకైన లోపము [illegible] లేదు. అవయవములన్నియు [illegible] పోసినట్లు తీర్చినట్లు మరయుచున్నవిగదా! అమ్మకు చెల్లా! అది

లావణ్యమా! కుందనమునకైన నట్టి వన్నెయున్నదియా? అహాహా! ఆ వరారోహ సౌందర్యమున కవసానమని యూరక పొగడుచుండ నాటోటి మాట కిద్దమువచ్చి య చ్చతురుండు పిణాపతీ! అ యువతికి పెండ్లియైనదా? యని యడిగెను.

ఆ జవ్వని నవ్వుచు సుకుమారా! చెప్పెద వినుము. ఇంద్రదత్తుండు పుత్రసంతానరహితుం డగుటం జేసి దౌహిత్రలాభంబున వదయఁగోరి యాపట్టి పుట్టినదిగోలె పరిణయప్రయత్నమేఁ జేయుచుండెను. కాని యామెయేమిటికో తొలిప్రాయంబుననే విరక్తిఁజెంది పెండ్లియాడనని నియమముఁ జేసికొనియున్నది. శృంగారరసమనిన విషసదృశముగా నేవగించుకొనియుండు. ఆ మించుబోడిని రంజింపఁ గొరకే నన్ను సంగీతము పాడుటకై యా చేడియయొద్ద కనిపిరి. శృంగారరస ప్రదీపకములగు శ్లోకములు నే నామెయొద్ద చదివినంత కృతాంతజిహ్వకయుంబోలె నితాంతము లగుచు నప్పుడే నావీణ నూఁగ ద్రొక్కినది. అందుచేఁ బశ్చాత్తాపము నందుచు నీహారము నాపఁ గానుకగా నిచ్చినదని యా వృత్తాంత మంతయు నామూల చూడముగా వక్కాణించి య క్కుమారుని మోహసముద్రములో ముంచివేసినది.

అప్పుడారాజపుత్రిక చరిత్రము వినినయంత యతని స్వాంతతలము భేదించి పంచశరుఁడు లోనం బ్రవేశించెను. ఆ వికారము దెలియనీయక ముదితా! ఏదీ నీవీణ నిటుఁ దెమ్ము. ఎట్లు విరిగినదో చూచెదంగాక యని పలుకుటయు నక్కలికి కులుకుచు తొడుగులూడ్చి యా రెండు ఖండములు నతనికంత నిచ్చినది. ఆ విన్నాణి వానింగలిపి పరీక్షించి విస్మయ మభినయించుచు నగునగు నా పీఠయందు దీనికిం జాలభాగము పోలిక యున్నది. ఇది మంచి విపంచియే యని యిటు నటు త్రిప్పి యాహా! అక్కలికి [illegible] యూరక నిందించితివిగాదా? ఇది విరుగలేదు. నరము సదురుఁ [illegible]యున్నది. దానంజేసి మృదుపదాశ[illegible] విడిపోయినది గాని విరుగలేదు. [illegible] నా కేమి పారితోషిక [illegible]

[illegible] సమర్పించుకొనుటయే గాక జీవితాంతము[illegible] దాసురాలనై మీ పాదసేవ [illegible] చుండెద ననుటయు నతం డాఖండముల రెంటింగైకొని యా [illegible] బంపి వేసెను. మఱియు సహదేవుండా రాత్రియెల్లఁ [illegible] కోటకొత్తులు సం[illegible]ంచి యతుకులుగలిపి చీలలు[illegible]గించి తీగెలనవరించి [illegible] రంగు[illegible] మెరుగుఁడుదిని తెల్ల [illegible] నా వల్లకిని యధాస్థితి సవరించి పరికింపుచుండెను.

అంతలో [illegible] సహదేవుని [illegible] మును [illegible] డెందెను. [illegible] ముదితా! ఇదిగో [illegible] యేది? ఇది నావీణయే? నా ప్రాణమే? నా పుత్రికయే? దీనిం బ్రతికించితివా? ఔరా? ఏగా నీ సామర్థ్యము! అహాహా! ఏమి మీ నైపుణ్యము! అని యనేక ప్రకారంబుల.

స్తుతియించుచు నా విపంచిం గౌఁగిలించుకొని ముద్దుఁబెట్టుకొని సారెలు సవరించి తీగెలు బిగియించి సీలలు ద్రిప్పి పలికించి మేను పులకింప లేచి యా రాజపుత్రుని పాదములకు సాష్టాంగనమస్కారములు గావించి తన మెడలోని మణిహారము దీసి దేవా! నా యావజ్జీవము వీణ పాడినపుడెల్ల తొలుత మీ నామమును స్మరించుచుండెదను. మఱియు నా జ్ఞాపకము మిత్ర మిదిగో యీ హారమును మీ కిచ్చుచున్నదానఁ గైకొనుఁడని పల్కుటయు మందహాసము సేయుచు నా స్వప్నసుందరుం డిట్లనియె.

బోటీ! మాటవరుస కట్లంటినిగాని యిది మాకుఁ గావలయునా క్షత్రియు లొరులయొద్దఁ గానుకలు గొందురా? నీ సాహసమునకు సంతసించితిని. నీవే యుంచుకొనుము. ఆ రాజపుత్రిక ప్రీతిగా నీకిచ్చినది. దీనిని నీ వొరులకిత్తువేని యనాదర సూచనగాదా! యని పలికిన నగణిక యిట్లనియె. ఆర్యా! అడితప్పిన దోషముకంటె పరిగ్రహదోషము పెద్దదికాదు. మీరు దీనిం గొనరేని యిరువురము నసత్యవాదుల మగుదుమని యేమేమో చెప్పి పరిగ్రహింపవలయునని బలవంత పెట్టుచుండెను. అతండు వలదని త్రోసివేయుచుండెను. ఆ సంవాదమంతయు విని యతని సహోదరి సావిత్రియను చిన్నది వారికి మధ్యవర్తినియై యిట్లు చెప్పినది.

వీణావతీ! క్షత్రియుడు వేశ్యలవలనఁ గానుకలఁ బరిగ్రహించిన ధర్మవంచన యగును. వేశ్యయుఁ దగని యీవిఁ గావించిన నింద్యురాలగును. దీనికిఁ దగిన వెల యిచ్చి కొనుట కితనియొద్ద సరిపడిన ధనములేదు. కావున నతనియొద్దనున్న ధనమంతయు నీకిచ్చువాఁడు. నీ వీ హారమతని కీయవలయును. ఉచితము యిచ్చి నట్లు సంతసించి యతండది యందు కొనుగాక. దీని నిరువుర శపథములు కొనసాగఁగలవని చెప్పి వా రిరువురను సంతోషపెట్టినది. సహదేవుఁడు [illegible] తన కావత్సరములో నిచ్చిన పదివేల నిష్కములు నప్పుడే యా గణికారత్నమున కిచ్చి యా హారముఁ గైకొనెను.

వీణావతియు నావీణం గైకొని సహదేవుని యనుమతి వడసి ద్రవిణంబుఁ బట్టించుకొని స్వగృహంబునకుం బోయి తల్లి కావృత్తాంతమంతయుం జెప్పినది. ఆవేశ్యమాత పెనుభూతమువలె బొబ్బలిడుచు నోసి! దుష్టురాలా! నాలోఁ జెప్పక స్వతంత్రురాలవై యామందన మాతని కేమిటికిచ్చితివి? దానివెల యెంతయో నీవెఱుంగుదువా? ఇది యమూల్యమని రాజపుత్రిక చెప్పినమాట జ్ఞాపక మున్నదియా? [illegible] లేక పోయిన కొదువేమి? అయ్యో! నేను నాకపోవుటచే నెంతసుఖ మిచ్చి పెట్టితివి! నీవు భోగముదాని కెల్లపుట్టితివోకాని యొక్క గుణమైన మంటినదికాదు గదా! అతండా వస్తువ వలదని నుడివినతోడనే మెడలో వైకొని రాక గొంకరపుమాట లేమిటి కాడవలయును. నీవు పుట్టినది మొదలు వ్యయమేకాని లాభమేమియు లేదు ధనవంతులఁ గూడి యున్న కంపు వలపులు మరపి నిర్భాగ్యురాలఁ జేయుచు ధనమార్జింపక చేకొటనమని పేరఁజెప్పి యూరకఁ గుంపు చంపి దొరకిన ముల్లెప్రయాణముల కేసు [illegible] చున్నది. వైశికముగా

వచ్చిన నిక్షేపము క్షణములో నిర్మూలముఁజేసితివి. నీవునాకు కూతురవు గావు యతి యాతినివి. నీవిప్పుడు మరల నతనియొద్దకుఁ బోయి నాతల్లి యొప్పుకొనలేదని చెప్పి హారము దీసికొని రమ్ము. లేనిచో నిన్నుఁ జంపి నే నురిఁబోసికొనియెదనని వెక్కి వెక్కి నిష్ఠురము లాడినది.

ఆమాటలు విని నవ్వుచు పీఠాపతి అమ్మా! నీవింత తొందరపడియెదవేల? నే నాలోచింపక చేసితి ననుకొంటివా? నీకడుపునంబుట్టి చేతిలోఁ బెరిగిన నాకు వేశ్యా ధర్మములు బోధింపవలయునా? నే జేసినపని మంచిదని విచారించిన నీకే తెలియఁగలదు, కోట్లకొలది వెలఁగల యా హారము పెద్ద లెఱుంగకుండ నారాజపుత్త్రిక మన కిచ్చినది. గదా? తరువాత నా వార్త తలిదండ్రులకుఁ దెలియక మానదు. కూఁతు మందలింపక మానరు. మనలం బట్టికొనుట కీపాటికిఁ గింకరులం బంపియే యుందురు. అది యంతయుం దెలిసియే మనకు బ్రమాదము వచ్చునని భయముతో నిట్లు చేసితిని. అది తప్పంటివేని యిప్పుడుపోయి యా రవణము దీసికొని వచ్చెద. నతం డీయనివాఁడు కాడు. ఏమనియెదవు? విచారించి నడువు మనుటయు నావేశ్యమాత పోనిమ్ము ఏదియో చేసితివిగదా? దాని మరలఁ దడుగఁ బోవనేల? నీ వాలోచించి నదియుఁ గొంత యుచి తముగా నున్నది. అని సమాధానపడి యావారనారి యూరకొనినది.

అని యెరిగించువరకు వేళ యతిక్రమించుటయు మణిసిద్ధుం డవ్వలికథ తరువాతి మజిలీయందిట్లని చెప్పందొడంగెను.

ఏబది తొమ్మిదవ మజిలీ కథ.

ఆహా? లోకులెట్టి యక్రమ నిందావ్యాపకులోగదా? మాయన్న యేపాప మెఱుఁగనిదే దుర్వ్యాపారియని యపనింద మోపిరి. దుస్సహవాస మెట్టివారికి నపఖ్యాతి మూలకము కాకపోదు. ఈవార్త మాయన్న కెఱింగించెదనని తలంచుచు సావిత్రి యొకనాడు సహదేవుని మందిరమున కరిగినది. అప్పు డతండు మంచముపై శయనించి యేద్దియో ధ్యానించుచుండెను. అతనింజూచి యాచిగురుబోణి వెఱఁగుపడుచు అన్నా! ఇదియేమి? అకారణముగాఁ బండుకొంటివి. తండ్రిగారన్నమాట వింటివా యేమి? అనుటయు నతం డదరిపడి లేచి తండ్రిగారు నన్నేమనిరి చెప్పుము, చెప్పుము. అని యడిగిన నప్పడఁతి యిట్లనియె.

అన్నా! మొన్న నీవు మణిహారము నొకగొని పదివేలనిష్కములు లవ్వేశ్యల కిచ్చితివిగదా? ఆమాటవిని పౌరులెల్ల తెలిసికొనఁ దలంచుచు నిన్ను వేశ్యాలోలుండవని జనులు నిందించుచుండ తండ్రిగారువిని నన్నుఁబిలిచి నీయన్న నిష్కలు వింటివాయని యడిగిరి. ఆపలుకుల కులికిపడి నే నతండేమిచేసెనో చెప్పుడని యడిగితిని. మొన్న పీఠావతియను వేశ్య కొక్కదినమునకే పదివేల నిష్కములిచ్చెనట. చక్కనికన్నలఁ దెచ్చిన పెండ్లి యాడక జితేంద్రియుండువోలె నే మేమొ చెప్పి యిప్పటిట్టి తుచ్ఛపుంబనులఁ జేయ వచ్చునా? ఇంతలో తనకుఁ గలిగిన పరస్త్రీ పరాఙ్ముఖుఁ డనువాడుక చెడఁగొట్టుకొన

వచ్చునా? నీ వతని సుగుణములఁ బెద్దగా నుతియించుచుందువు. గాన నిన్నడుగుచుంటి నని యడిగిన నే నిట్లంటిని.

తండ్రీ! మీరు వినిన కింవదంతి యసత్యమైనది సూర్యచంద్రాదులు గతులు దప్పినను దప్పుదురుగాని సహదేవుం డసహాయగుణంబుల విడుచువాఁడు గాడు. వీణావతికి నిష్కములిచ్చిన కారణము వేఱొకటి కలదని యావృత్తాంతమంతయుఁ జెప్పి యతనిమతి మరలించితిని. అప్పుడు మనతల్లి వల్లభునితో నీకు పెండ్లి చేయక యిన్ని దినము లుపేక్షించుట తప్పని పరిహసించినది. వివాహమును గురించి పెద్దగా వారిద్దరకు సంవాదము జరిగినది. వానికిం దగినకన్య లభించిన నేమిటికిఁ బెండ్లియాడదని నేనుఁ జెప్పితిని. అట్టి ప్రయత్నము లిదివరకు పదిసారులు చేసి విసిగి మానివేసితినని యాయన నిన్ను నిందించెను.

వాని కనురూపయగు బోటి దొరికిన బెండ్లి యాడించుట కేనుపూటయని మాట యిచ్చి వచ్చితిని. మన తల్లిదండ్రులకు నీవు పెండ్లి యాడవలెనని మిక్కిలి చింతగా నున్నది నీయభిప్రాయము నేను వారి కెరిగించితిని గదా! దేశాటనము చేసి యెవ నిష్టము వచ్చిన కన్యనేరికొని పెండ్లియాడరాదా? యూరక నిందల పాల్పర చేసెదవేమిటికి? నీవుకోరిన నే చకోరనయన సమ్మతింపదు. అని పలికిన విని యతండించుక నవ్వు మొగంబుతో నాజవ్వని కిట్లనియె.

సహోదరీ! నాకుఁ గలిగిన యపనింద విషయమై గలిగిన యనుమానము తండ్రిగారితో వాదముఁ జేసి పాయఁ జేసితివి. నీయాదరము కొనియాడఁ దగినదిగదా? అది యట్లుండె నాపెండ్లికి పూటకాపువైతివిగదా! అది చెల్లించుకొనవలయును. వీణావతి యొనరించిన స్వయంవర వృత్తాంతము నీవును వినియుంటివి. ఆ వాల్గంటి యందు నాడెందము దగుల్కొనినది. మొదటి సుందరియు వైరాగ్యవతియు రూపవతియు నగు యువతి సతిగా నుండవలయునని నా కభిలాషయుండును. ఆగుణంబు లా రమణియందున్నటులఁ దెల్లమగుచున్నది కావున నీవోపితివేని యా మానినీరత్నమును నాకుఁ బాణిగ్రహణము గావింపుము. నీకన్న నా కాంతరంగికు లన్యులు లేరు. అని ఆత్మాభిలాష నయ్యోషామణితోఁ జెప్పికొనియెను.

అప్పు డప్పూఁబోడి నవ్వుచు అన్నా? ఈ నీ సంకల్పము మొన్న హారము గొనివచ్చినప్పుడే గ్రహించితిని. ఆ జవరాలే నీ కనుకూలయని తలంచితి. ఆ రాచపట్టి యెట్టివైరాగ్యవతియైన తనంత వచ్చి నిన్ను వరించునట్లు చేసెద. నాబుద్ధిబలముఁ జూచెదవుగాక. ఉపాయంబునకు సాధ్యముగాని పను లుండునా? నీవు తొలుత నప్పీటి కరుగుము, అత్తెఱవ చర్యలెల్లఁ బరిశీలించి నాకుఁ దెలియజేయుము. పిమ్మట కర్తవ్య మాలోచించెదముగాక యని యేమేమో చెప్పినది.

అప్పలుకు లమృతబిందువులవలె చెవులకు సోకుటయు నానందించుచు చెల్లి [illegible] నాగుట్టుఁ జెప్పితిని. స్త్రీలోలుండం గాది పరిహసించువాఁడ.

నాకీస్త్రీలాలసత్వము గలిగినది. ఇది పరిహాసాస్పదము గాకపోదు. విరహసంతాపము క్షణక్షణ మభివృద్ధిఁ బొందుచున్నది. కాలయాపనము సైప. పెండ్లిమాటఁ దలపెట్టినంతనే గర్వాంతశ్చర్యలం గావించు నన్నెలంత తనంత వచ్చి నన్ను వరించునట్లెట్లు గావింతువో తెలియకున్నది. ఇది నన్నోదార్పుట కనినమాట కాదుగదా? నిజము చెప్పుము. చెప్పుమని యడిగినమాటయే యడుగుచు నున్నట్టుండ విశేషముగ ప్రలాపించుచుండ నావేశంతగమన యుగనికిఁ జేయవలసిన కృత్యము లన్నియు బోధించి యోదార్చినది.

అరువదియవ మజిలీ కథ

స్వయంప్రభా విరక్తికథ

సాక్షీ! స్వయంప్రభ చేసినపని వింటివా? వీణాపతియను వేశ్యాంగన సంగీతముపాడునపుడు శృంగారశ్లోకములు పాడెనని కోపముతో దాసిచే విరుఁగ ద్రొక్కించినదఁట. ఇంత కఠినురా లయ్యెనేమి? దానిబుద్ధి యెట్లుమరల్పుదుము. ఈ వైరాగ్య మెవ్వరుపదేశించిరి. దానిచెంతఁ బెండ్లియనినంత నేయివోసిన యగ్నిజ్వాలవోలెఁ బ్రజ్వరిల్లునఁట యేమి చేయుదుము. అని యింద్రమిత్రుఁ డొకనాఁడు భార్యతోఁ బ్రసంగించెను. ఆమెయు మనోహరా! మీరు విచారింపవలదు. దానికిఁ జిన్నతనము వదలలేదని యిన్నిదినము లుపేక్షించితిని. గట్టిగాఁ జెప్పిన వినక యేమి జేయునుఁ రేపువోయి మందలించెదం గాక యని ప్రాణనాథునకు సమాధానముఁ జెప్పి యమ్మరునాఁడు రాజపత్ని స్వయంప్రభయున్న యుద్యానవన సౌధంబున కరిగినది.

అట్టి సమయంబున రాజపుత్రికయు సఖురాలితో నిట్లు సంభాషించుచున్నది.

హేమా! నీ మాటలేమియు నాకు రుచింపవు. పెండ్లి యేమిటికిఁ మన మెంతకాలము బ్రతుకుదుము. మానవశరీరములు జలబుద్బుదములకన్నఁ జంచలములని యెఱుంగవా! బ్రతికియున్న స్వల్పకాలములోఁ దగుక్షేమంబుగలిగి పరము సాధించుకొనవలయుంగదా? పెండ్లియాడిన పిల్లలు కలుగుదురు. వాండ్రవలన మమత్వము పెరుగును. అదియే దుఃఖములకెల్ల మూలకారణము. స్వప్నప్రాయమైన సంసారమునందు నాకేమియు నభిరుచిలేదు. మహాత్ములతోఁగలిసి తపమొనరించి ముక్తిఁబొందవలయునని యున్నది. నన్ను జలుమారు పెండ్లియని బాధింపకుము. నీపాదంబులకు మ్రొక్కెదనని యుపన్యసించుచుండ తలుపుమాటునుండి యంతయు నాలించి యొక్కింతతడవు విచారించి పిదప వారియొద్దకు వచ్చినది.

అప్పుడు పరిజనులందరు తొందరపడుచు పీఠములు సవరించిరి. స్వయంప్రభయు పీఠమును దిగ్గనలేచి నమస్కరింప దివ్యపురుషు నాయమ్మ బాలికల్లఁగూర్చుండ నియమించి తాను గద్దియదాపునకుఁ దనపీఠము లాగికొని కూర్చుండుకొనుచు కన్నుల భాష్పములుగ్రమ్మ నిట్లు వాక్రుచ్చినది. అమ్మా! నేను నీతండ్రియు సంతతి నిమిత్తము పడిన యిడుములు లెక్కలేను వ్రతలేమియుఁ ఉపవాసములుఁ వృథములుగా నుండవగలము తుదకు స్వయంప్రభాదేవి యను గొప్ప సుగుణవతిఁగదా నీవు గలిగితివి. నీపై గొంతంత యాసపెట్టికొనియుంటిమి. నీవు పుట్టినదివోలె మీతండ్రి నీకు మంచిమగని తేవలయుననియుఁ బెండ్లి దినములలో గొప్పవైభవము సేయవలయుననియు నూరక యుబలాటపడుచున్నారు. నీకెప్పుడు ప్రాయమువచ్చును ఎప్పుడు పెండ్లి చేయుదుము. ఎప్పుడు దౌహిత్ర లాభము గలుగునని గడియ యుగముగాగడుపుచున్నారు. నేడిది నీవు యుక్తవయసువచ్చినది కులశీలరూపవైభవముల ననురూపుండైన వరునివరించి యౌవనము సార్థకము చేసికొనుము. సంగీతము పాడిన భోగముదాని పీక పిసుకఁగొట్టితివట. ఇదియేమి యాగడము! పెండ్లిమాట తలపెట్టిన తిట్టుచున్నావట యిదియేమి పాపము ఈ మార్గమెవ్వ రుపదేశించిరి? అని పెద్దితడవు యుక్తియుక్తముగా నుపన్యసించినది.

స్వయంప్రభ యామాటలన్నియు విని యేమియుమాటాడక తలవాల్చుకొని కూర్చుండుటయు హేమ సఖి! ఇప్పుడమ్మగారి మాటల కుత్తరము చెప్పవేమి? మాయొద్ద నేమేమో చదివితివే! నీవేదాంత మిపుడుఁగూడ గొంతెత్తు వినుపింపుము-మందలి మంచి చక్కనియదే విచారింపుము గాకయని పలికిన విని యక్కలికి తలయెత్తి యిట్లనియె.

అమ్మా! మదాంధసక్తులను మన్మథునివోలె విషయాసక్తుల కీ ప్రపంచమంత సొంపు యనిగాఁ గనంబడును విచారించిచూడ నంతయు నసహ్యముసుమీ! మేనంతో నలంగిన యెముకలను రక్తమాంసములు పూసి పైన చర్మముగప్పి యంత్రపుతుళులవలె నిర్మింపఁబడిన యీ శరీరమంత నసహ్యమనుచు విచారింపుము. పంచభూతాత్మకంబైన యీదేహంబునందు సంగా యభిరుచి నిలుతురా? శరీరగుణంబులను మలమూత్రాదులను సుఖేంద్రియార్థములను భ్రాంతులని తత్వవేత్తలు చెప్పుచున్నారు. నానాకర్మంబులనువచు పథికునకు వ్యాఘ్రశార్దూల క్రూరమృగంబు లెట్లుప్రబల విఘ్నంబులో కామక్రోధాదిగుణంబులట్లే మనుష్యులను మోసము చేయునవియని మహర్షులు చెప్పి యున్నారు. పిల్లలకు తల్లిదండ్రులే శత్రువులు. పుట్టినదిగోలె వాండ్రకు జ్ఞాన [illegible] మగనియు నాలిమగఁడు పిల్లలనియు గాపురమనియు సంభోగమనియు [illegible] నమ్ము [illegible] చెప్పుచున్నారు. [illegible] పెండ్లియాని పిల్లలను [illegible] చేయుచున్నారు.

తల్లీ! యింతయేల నా చరిత్రము దలచికొనుఁడు. సామ్రాజ్య సుఖ సంపన్నులయ్యుఁ గొన్నిదినంబులు సంతతిలేక చింతించిరి. నే గలిగిన పిమ్మట నాయందు ప్రాణములుంచుకొని మదీయ క్లేశములన్నియు మీఁదవైచికొని పరితపించు చుంటిరి. నేను పెండ్లియాడితినేని నా మగనివలనను సంతతివలనను గలిగెడి యిడుములకు తుదిమొదలులేదు. ఈరీతి సంసారములో జింతాపరంపరలు బాధించుచునే యుండును. ఇక నిశ్చింతయెప్పుడో చెప్పుము. నీవు పెండ్లియాడి పడిన యిడుమలు చాలక నన్నుఁగూడఁ బెండ్లియాడి కష్టములఁ బడుమని బోధించెదవా? నాయందు గలిగిన యక్కటికమున కిదియా ఫలము? మీరు సంతోషములని తలంచెడు నవి యన్నియు దుఃఖహేతువులసుమీ! తల్లీ! నీకు పదివేల నమస్కారములు. నాకు పెండ్లివద్దు. పిల్లలువద్దు. రాజ్యమువద్దు. ఈ యుద్యానవనమే తపోవనము చేసికొని స్వయంప్రభవోలె తపంబుజేసికొనుచుండెద ననుగ్రహింపుమని మృదు మధుర వేదాంత వాగ్గుంభనలఁ బ్రత్యుత్తర మిచ్చిన పుత్రికం గౌగలించుకొని రాజపత్ని గోలున నేడ్చుచు నిట్లనియె.

హా! తల్లీ! నిన్నూతగాఁ జూచికొని దేహయాత్ర నడుపుకొనదలంచిన తల్లిదండ్రుల శోకసముద్రమునముంచి నీవూనిన వ్రతమేమి సార్థక్యమొందెడిని? అడవిని వసించు తాపసులు మాత్రము పెండ్లియాడరా? సతులకుఁ బతి దేవతావ్రతముకన్న నీమము గలదా? పతివ్రతలై యరుంధతి లోనగువారెట్టి ప్రభావము సంపాదించిరో యెరుంగవా? సంసారము నాటకమువంటిదైయైనను పాత్రలు నవ్వేషానుగుణ్యముగ నభినయించుట యుచితముగదా? పెండ్లియాడి పతివ్రతవై నేమంబుల నెక్కుడు సామర్థ్యము సంపాదించుకొనరాదా? నీమది యొక్కగా విచారించు కొనుము. క్రోధాదులు శత్రువులని చెప్పితివే? నీవా కోపమేమిటికి విడిచితివికావు. వీణాపతి వీణ విరుగఁగొట్టితివఁట. కోపమునరా శాంతమునరా చెప్పుము. కన్ను లింకనుఁ దిన్నఁగఁ దెరువలేదు. పెద్దదెబ్బలు బోవుచుంటివి. ఈ హేమ నీకంటె చిన్నదియేకాని దానిపాటి తెలివితేటలు నీకుగలిగినవికావని పండలించుచు నవలోని [illegible] సవరించుచుఁ దటాలున నేదియో జ్ఞాపకమువచ్చి అమ్మా? నీవలలో పచ్చహారము లేదేమి? అదియు విరక్తిచే తీసిపారవేసితివాయేమి? నీ యందుగల [illegible] శరమయ్యెనంగకుంత ముద్రికాపేటికనుండి సంగ్రహించి [illegible] [illegible] నిక్కారలేనిచో నది యిటు తెమ్ము. తీసికొనిపోయెదనని చెప్పిన విమ్ల హేమ యిట్లనియె.

[illegible] అమ్మగారి హారము ముద్రికాపేటికలోఁ బెట్టుటకుఁ గారణ మేమి? [illegible] నాకు దాఁపు. [illegible] [illegible] చెప్పినదిగాన జ్ఞాపకములేదు. అది [illegible] సుడువుమయ్యె హేమ స్వయంప్రభ మొగము

జూడుము నేదియో కన్ను సన్నఁజేసినది. ఆమెయు హస్తసంజ్ఞచే వారించినది. అప్పుడు వారిచిహ్నము లెఱింగి రాజపత్ని యా హార మెందున్నదో తీసికొని రంభని తొందరపెట్టినది. హేమ తెలతెలఁబోవుచు నేమి? నీయొద్ద దాచనేల? భర్తృదారిక వీణ విరిగినందులకు చింతించుచు నామంజసము వీణావతికిఁ బారితోషికముగా నిచ్చివేసినది. ఈమె యౌదార్యము సామాన్యమనుకొంటిరా యని యాకథ యంతయుఁ జెప్పినది.

ఆ నుడి విని యప్పుడతి యుపతలుంగకఁ బద్ధతర నెదపనదలుచు నత్తొదవు గౌరవ పుదముయొదయని కెఱిగింపనందు వెదలి పడిపడి తన నెలవున కరిగినది. అను వాకవిని యింద్రదమిత్రుడు పద్దాంతమున కరిగి కామినీ! ఏమిచేసికొనివచ్చితివి? అమ్మాయి నెమ్మదిగానున్నదియా? నీమాటలేమనం బాటించినదియా? అని యడిగిన దగ్గుత్తికతో నమ్మత్తకాశిని యమ్మాయియు నామాటయుచక్కఁగానే యున్నవి. అది యటుండనిండు. కొండొకపండువునకు మీముద్రికాపేటికలోనున్న రత్నమండనము మీరెఱుఁగకుండ దీసి యమ్మాయికిచ్చితిని. అది తాను జేసిన యపకృతికి ప్రతీకారముగా వీణావతికి యా హారమిచ్చినదట. ఈ ప్రసంగములో నాగౌరవ బయల్పడినది. దానియం దెద్దియో యద్భుత సామర్థ్యంబున్నదని మీరనినమాట కొంచెము జ్ఞాపకమున్న దదియెట్టిదని యడుగుచుండఁగనే యతం డాహాకారముతో మూర్ఛ మునింగెను.

అప్పు డప్పుడతి గడగడవడంకుచు నొయ్యని సేదదేర్చి ప్రాణేశ్వరా! ఇట్లు మూర్ఛపోయితిరేల? దాన నాఁబోవు ముప్పేమిటిది. చెప్పుడు చెప్పుఁడని యడుగుచుండ నిట్టూర్పు నిగిడించుచు సీ! సీ! ఎప్పటికి నీ యాఁడువారికి వివేకము గలుగదుగదా? అతిరహస్యవస్తువని యెఱింగియు దానిం బైకిఁ దీసిన నీబుద్ధి మాంద్యత కేమనఁదగినది. అయ్యో! మహిమ సామ్రాజ్యం బన్యాధీనంబగు యోగంబు తటస్థించినది. అహా! హా! యని దుఃఖింపుచుండ వారించుచు నమ్మించుబోణి యందలి కారణమేమియో చెప్పుమని ప్రార్థించినది.

ఆ రత్నమాల యెవ్వని యధీనమందుండునో యాత నారుమాసములు మించకుండ నీరాజ్యమున కధీశుండగును దానికట్టివరమున్నది ఇందులకే కాదా యా హారము ప్రాముద్రికాపేటికనుంచి ప్రాణసమంబుగ కాపాడుచుంటిని. అని రసపతి వచియించినంత నక్కాంతయుఁ భయాక్రాంతస్వాంతయై విలపింపఁ దొడంగెను.

కొండొకవడికి నొండొరుల నోదార్చికొనిరి. నృపతియునప్పుడు కొల్వు [illegible] ప్రసంగంబున యా రహస్యంబు చెప్పక నరొకనెపమువన్ని పెద్దవాడునుగ [illegible] వ్యసనంబున క్రమపెట్టి వీణావతి రత్నమాల నెత్తుకొని పోయినపని

మంత్రులకుం జెప్పుచు నా వారకాంతలం బట్టితేర గ్రామములకు కింకరులఁ జక్రాంత్ర నలుదెసలకుం బంపించెను.

అని యెఱింగించువఱకు వేళ యతిక్రమించుటయు మణిసిద్ధుడు తరువాతి కథ యవ్వలి మజిలీయం దిట్లని చెప్పఁదొడంగెను.

అరువది యొకటవ మజిలీ

సఖీ! మిక్కిలి వెలఁగల వస్తువయని యించుకయు నాలోచించితిమి కాము. అప్పుడు నాబుద్ధి మొద్దువోయినది. "బుద్ధిః కర్మానుసారిణీ" అను నార్యోక్తి యేల తప్పును. ఈ మణిహారము మెవ్వరిచేఁ జిక్కెనో వారే మాదేశము నేలింపఁగలరఁట ప్రమాదమైన పనిచేసితిమిగదా? ఈ రాజ్యమిఁక నామమాత్రములకు భోగమునిచ్చి పాలింపఁ గలదని మనపట్టణమున నెల్లరు నద్భుతముగఁ జెప్పుకొనుచున్నారు. శుద్ధాంతములో నేకాంతముగా ననుకొనినమాట యెట్లు వెల్లడియైనదో తెలియదు. ఈ యుపద్రవమునకు వెఱచుచు మీ తలిదండ్రులు నిద్రాహారములుమాని చింతించుచున్నారు. దీనికి బ్రతిక్రియ యేమియుం దోచకున్నది. అని విచారించుచు హేమ చెప్పుటయు విని స్వయంప్రభ యిట్లనియె.

అతివా! కాలగతి నతిక్రమింప బ్రహ్మాదులకు శక్యముగాదన్న మన బోటుల మాటఁజెప్పనేల? పోవుదాని మనమాపఁగలమా? పోనిమ్ము. భాగ్యహీనులమైతిమేని వైరాగ్యమువలని తపంబు జేసికొనియెదము గాక నదియు నుపకారమె యని చెప్పుచుండగనే యొకపరిచారికవచ్చి హేమను రాజపత్ని తీసికొనిరమ్మనెనని చెప్పినది. హేమయు లజ్జాశోకసంభ్రమములతో పరిచారికవెంట రాజపత్ని యంతఃపురమున కరిగి మరలవచ్చినది. స్వయంప్రభ హేమం జూచి అమ్మ నన్నేమిటికి రమ్మన్నది. విశేషము లేమని యడిగిన నమ్మగువకు హేమ యిట్లనియె.

సుందరీ! నీయందు మాతలిదండ్రులకుఁ గల్గు ప్రీతి నేమని చెప్పుదును. నీవలన నీ యుపద్రవము కలిగినది కావున నిందులకై నిష్కృతిగా నుడుపుచుందుమని తలంచి నిన్నోదార్చుటకై నన్ను రప్పించిరి. అహా! ఏమి వారి యక్కటికము. రాజ్యాంతమైనపనిఁజేసినను నీయందు నించుకయు నలుగరుగదా? మఱియు నీపుర ప్రాంత మందలి రత్నగిరి పాదమున వెలసిన స్వయంప్రభాదేవి యాలయమున నెవ్వఁడో యోగివచ్చియున్నవాడఁట. అతండు త్రికాలవేదియనియు సత్యద్యుత్ప్రభావ సంపన్నుఁడనియు విని నిన్న నయ్యగారు కొందఱిగ పరిజనులు సేవింప గూఢముగా నప్పర్వతమున కేగి చూచి కాముఖంబునఁ దమరాక తెలియఁజేసిరఁట. ఆయోగిపుంగవుండును దర్శనమీయకయే వచ్చినపనియంతయుఁ బూసగ్రుచ్చినట్లు చెప్పి నీరాజ్యమున కేమియు భంగములేదు [illegible]. [illegible] భూపతి మిగుల సంతసించుచు నింటికి వచ్చియత్తెఱంగంతయు మీయమ్మకు నెఱింగించెను.

అత్తపస్వి సత్యవచనుండని నమ్మి నీతలిదండ్రు లానందము నొందుచున్నారు. మన రాజ్యమున కేమియు భయములేదని నీకునుం జెప్పుమనిరి. ఇదియే యిప్పటివృత్తాంతమని యా రహస్యమంతయుం జెప్పినది. యోగులనినను తాపసులనినను యపహాసలనినను నామత్తకాశిని చిత్తము సంతోషాయత్తమగుచుండును. కావున నమ్మత్తకాశిని మాటం దలపెట్టినంత మఱియును హేమతో తరుణీ! ఆయోగివరుని చరిత్రము మనము తెలిసికోవలసి యున్నది. ఎంతవాఁడునుగాక యేకాంతోదంతంబుల నెరింగినట్లు చెప్పఁగలఁడా? వానియందద్భుత సామర్థ్యంబు లున్నమాట వాస్తవము. కావున నీవేకాంతముగా నరిగి యగ్గురువరుని కులశీలనామంబు లెట్టివో తెలిసికొని రమ్ము. అని యనేక ప్రకారముల బ్రతిమాలుకొనినది.

హేమ యామాటవిని నవ్వుచు పొలతీ! నీధైర్యముకొనియాడఁదగి యున్నదిగదా రాజ్యముపోవునని యించుకయు విచారింపవు. యోగులచరిత్రములతో మనకేమిపని యడుగవలసిన మాటలయ్యగారే యరిగి వచ్చిరిగదాయని యేమేమో ప్రతికూలవాక్యములు చెప్పుటయు నొప్పుకొనక యప్పడఁతి మహాత్ముల దర్శనంబున ననేక లాభంబులు గలుగును. పోయి చూచి రమ్ము. పోవవేని నాయానయని పలుకుటయుఁ గులుకుచు నప్పొలఁతుక గిరిదుర్గంబున కప్పుడే యరిగి వచ్చినది.

దానిం జూచినతోడనే యా చిగురుఁబోఁడి మోము వికసింప హర్షపులకితగాత్రయై యెంచుబోణీ! అమ్మహాత్ముని దర్శించితివా? ప్రశ్నావకాశ మేమైనం గలిగినదా? అతం డెన్నియేండ్లవాఁడు? తపం బెట్టిది. కులశీల నామంబు లెట్టివి? అంతయు సవిస్తరముగా వక్కాణింపుమని యడిగిన నవ్వుమొగముతో నమ్మగువ యిట్లనియె.

అద్వైత శివానందయోగి కథ

బోఁటీ! నేటియుదయమున నీవిచ్చిన పుష్పోపాయనము లుగొని యా కొండదండ కరిగితిని. అమ్మవారియాలయ ప్రాకారమున నీశాన్యమునందున్న కళ్యాణ మండపము నడుమఁగూర్చుండి యా యోగి జపముఁ జేసికొనుచుండెను. ఆయన ప్రక్కనేఁగూర్చుండి యొకయోగిని లావణ్యముఁ బ్రదీప్పుచున్నది. అమ్మకచెల్లా! అమ్మహాత్ముని సౌందర్యము వర్ణింప సహస్రముఖునికి శక్యముకాదుగదా? అట్టి వానిని సన్యాసిగాఁజేసిన కమలాసనుని నిందింపక మానరు.

సీ. పగటిర హయసిఁగెల్వఁగ వ్రతవ్రతమూని
తపమొనరించు కందర్పుఁ డొక్కొ
మఱి యిందుధరుకంటి మంటసిల్ల విరక్తి
సంచార మొనరించు చైత్రుఁ డొక్కొ

ఘనమెఁ ద్రిపుండ్ర రేఖల్ బొలుపమిన జడదారి
యాక్షలిం దిముగు జయమంతుఁ డొక్కొ
అఖిల మండలములఁ గాధిపత్యము సేయ
నియమమూనిన భోజసిద్ధియొ కాక

గీ. కలుగనేర్చునె యిటువంటి చెలువ మిట్టి
సుందరం బిట్టి లావణ్య మెందునైన
కావిపల్వ జపాకరకములఁ దాల్చి
యుర్విఁ దిరిగెడు సామాన్యయోగి కరయ.

అని వర్ణించుచుండ వారించుచు స్వయంప్రభ ఓసీ! తత్ప్రభావముం గొనియాడక సౌందర్యమును వర్ణించెదవేమిటికి? ఆమాట నిన్నెవ్వరడిగిరి? తరువాత కథఁ జెప్పుమనుటయు నా హేమ మరల నిట్లనియె. తదీయ రూపవిభ్రమవిలాసాదులకు నాశ్చర్యమునొందుచు నేను మెల్లగాఁబోయి యా భావయోగి దాపునఁ గూర్చుంటిని. అప్పుడతని నడుమ నడుమఁ గన్నులందెరచి చూచుచున్నడిగావున నన్నుఁ జూచి పూఁబోడీ! నీవెవ్వతెవు? ఏమిటికి వచ్చితివని యడిగిన నేను నమస్కరించి ప్రత్యుత్తర మీయబోవునంతలో నల్లాపసభామయుండు పుండరీకదళంబులం బోలిన తన చక్కని విశాలనేత్రంబులఁ దెరచి యపాంగ విలోకనంబుల నన్ను బవిత్రురాలిఁ జేయువాడు బోలెఁ జూచుచు బోడీ! నీవు స్వయంప్రభ సఖురాలవుకావా? నీపేరు హేమకాదా? ఆ భృగుమహాముని పంపున నంగాదేశము విచ్చేసి వచ్చితివి? మాకంతయుం దెలిసినదని పలుకుటయు తదీయ దివ్యదృష్టివిశేషంబుల కచ్చెరువందుచు నే నెదుర నిలువంబడి నమస్కరించి స్వామీ! మీరు త్రికాలవేదులు. దూరదృష్టి దూరశ్రవణంబులు మీకు కలవు. మీయొద్ద రహస్యములు దాచనేల? మా సఖురాలి చిత్తవైకల్యము నేను వేర మీకు విశదీకరింప నవసరములేదు. సర్వము మీర లెరుంగుదురని సంభ్రమముతోఁ బలికితిని. అప్పుడాయన శిష్యురాలవని స్వామీ! మీ చింతలోఁ దపోధనున్నము సహించి కాంతాప్రసంగమునకుం బూనుకొంటిరి? ఇది కడువిస్మయము గొలుపుచున్నది. పరమార్థోపదేశమునకైన నాకింత సమయము మీయవలెగదా? ఆ రాజపుత్రి పుణ్యము మంచిది కాఁబోలునని నుడివిన నజ్జడదారి యిట్లనియె

సహోదరీ! ఆ రాజపుత్రిక చిత్తశుద్ధి యెట్టిదనుకొంటివి? ఆ వైరాగ్యము, ఆ వేదాంత వార్తాశ్రవణశక్తి, ఆ విషయపరాఙ్ముఖత, ఆ శాంతము మహర్షులకైన లేవని చెప్పవచ్చును. అంతయు సంకల్పసిద్ధిం బాదుకొనంజేసి యింతవనుఁ బుత్త్ర సంగమున కనుమోదించితిని. ఇఁక నీవు పొమ్మనుమని పలుకుచు నా యతి తల్లజుండు వెండియుం గన్నులు మూసికొనియెను.

పిమ్మట నాయోగిని నాచేయి పట్టుకొని దూరముగాఁ దీసికొనిపోయి బాలా! నీసఖురాలి పుణ్యము మిక్కిలి ప్రోత్సాహితమైయున్నదిగదా! అహా! అమ్మహాత్ముడు

స్వయముగా నా పాలిటి సౌభాగ్యముం గొనియాడెంగదా! ఇల్లును వాకిలినివిడచి బంధువుల వదలి తనతోం గుమ్మరుచున్న నాతో సైత మింతవింతగా మాటాడడు. నిక్క పుక్కలికి యట్టిని కాంపలించెదను. నిన్నే మిటి కత్వెలువం బుత్తెంచినది. ఆ సర్వజ్ఞు డెరింగినను నాకుం జెప్పండుగదా? నాకా మెతో మైత్రిచేయవలయునని యున్నది. సద్గోష్ఠియు సజ్జనసహవాసమును ముక్తికారణములు గదా? యని యడిగిన సంతసించుచు నే నీవృత్తాంతమంతయుం జెప్పి వెండియు నిట్లంటి.

దేవీ! వినయము గౌరవమును నీయౌదార్యము ప్రాగల్భ్యమును గన్పట్టఁజేయుచున్నది. తెలియకడిగినమాటం దప్పుగాగణింపక క్షమింపుము. నీవును నా సఖురాలిపోలిక ప్రాయమునం మిక్కిలి చిన్నదానవు! రూపము జగన్మోహనమైనది. ఇట్టితరి వైరాగ్యవృత్తిని వర్తించుటకుంగతంబేమి? మరియు నీ తాపసకుమారుండు మాయనింబోలియున్నవాఁడు చక్రవర్తి లక్షణములన్నియు వీనియందు వర్తించుచున్నవి. ఇట్టి లేఁబ్రాయమునందీ మహానుభావుండు మునివృత్తింబూనుట చిత్రముకాదా? పూనెబో ఇంతలో నింతమహిమ నెట్లు సంపాదించెను. మహాత్ముల సామర్థ్య మగోచరముగదా! వీరి యభిఖ్యమెట్టిది? కులమెయ్యది? జన్మభూమియేది? నీతలిదండ్రులెవరు? నీవీయోగికెప్పుడు శిష్యురాలవైతివి? మీ వృత్తాంతము వినుటకు నేనష్టరాలకే వివరింపుమని యెంతయో నైపుణ్యముగాఁ బ్రార్థించితిని.

నామాటవిని యాబోటి బాలా? వేరజెప్పనేల? నాకథయంతయు నీ సఖురాలికథపోలిక నడిచియున్నది. ఈగురునిపేరు యద్వైత శివానందయోగి. ఈయన గొప్పకులమువాఁ డగుటకు సందియములేదు. బాల్యమున శంకరుండు ప్రత్యక్షమై మంత్రోపదేశము చేసెనట. దానంజేసి విరక్తుండై లోకోపకారార్థమై క్రుమ్మరుచున్నవాఁడు. రూపసంపన్నుండై యభిజాత్యుండై విద్యాశాలియై ప్రాప్తవార్ధకం దయ్యు విషయ పరాఙ్ముఖుండగుటిగి గర్వమనునది యెఱుంగక వస్తువైరాగ్యముతోఁ దపము గావించుచున్న యామహాత్ముని ప్రభావము లోకులవలన విని నేసంతతమున్న జనించియున్న వైరాగ్యప్రవృత్తితో సత్యాన్వేషకురాలనై గురునన్వేషించుచుంటిం గావున నీతండ సేవ్యుండని నిశ్చయించి బంధువులనెడనాడి యొక్కనాఁడు మావీటిదాపున శివాలయములో నున్నతరి సంసారసాగరమునుండు దరిజేర్చి రక్షింపఁజేయుమని ప్రార్థించుచు నీతని యడుగుదమ్ములంబడి శరణువేడుకొంటి. కరుణాబంధుండగు నిమ్మహాత్ముండు మదీయబుద్ధి పారిశుద్ధ్యమంతయు నంతర్దృష్టిం గనుటంజేసి నాశుశ్రూష నంగీకరించి మంత్రోపదేశముం గావించెను. నాఁటఁగోలె సహోదరుఁగాం దండ్రిగాం జూచుకొనుచు నీయోగి వెనువెంట నరుగుచుంటి. నావెనుక వాల్గంటులు పెక్కండ్రు శిష్యురాండ్రుగాఁ జేరుటకువచ్చిరిగాని వారినెల్ల నిరాకరించెను. ఈతని చెంత కాంతాప్రసక్తి యించుకయుం బనికిరాదు. శ్రీశుకాదులకైన నించుక వంక యున్నదిగాని పరకాంత వైముఖ్యమున నతని కేలోపమునులేదు. ఈతని చిత్తవృత్తి

ననుసరించి నేనొకరితన తిరుగుచుంటి. నాకంటె నీసఖురాలియోగికివచ్చిన మచ్చకంటియని తోచుచున్నది ఇదియే మావృత్తాంతము. ఇంతకన్నఁ జెప్పఁదగినది నీవు వినదగినదియును లేదు. స్వయంప్రభను జాలకాల నడిగితినని చెప్పు మింక బొమ్ము. అయ్యగారు పిలుచువేళయైనది పలుకుచు నయ్యోగిని నాకనుజ్ఞ యిచ్చి వెండియు నామంటపము దాపునకుఁ బోయినది. నేనింటికివచ్చితి నివియే యచ్చటి విశేషములని చెప్పినది.

ఆ వృత్తాంతమ యు విని యక్కాంతారత్నము అమృతహ్రదంబున మునిగినట్లు సంతసించుచు సఖీ! తపఃప్రభావమెట్టిదో తెలిసికొంటివిగదా ? ఎట్టి సార్వభౌముండైన నమ్మహాత్ముని పాద రేణువునకు సాటివచ్చునా? అందులకే నేను దపంబు తపంబని పరితపించుచున్నదాన ఆ గుట్టుతెలియక నన్నూరక మీరు రట్టు సేయుచున్నారు. అయ్యోగిని కడుఁ బుణ్యాత్మురాలుగదా! అమ్మహాభాగుని సేవఁ జేసి కృతార్థురాలగుచున్నది. అయ్యో! ఆ చిన్నది నాతో మైత్రిచేయుదునని చెప్పి యున్నదిగదా! యిచ్చటికేమిటికి రమ్మంటివిగావు. మరియు నాశుశ్రూష నాతండంగీకరించు విషయమై యేమియునడిగితివి కావేమి? ఈ రెండుపనులు కొంత చేసికొనివచ్చితివని యాక్షేపించిన హేమ యిట్లనియె.

సఖీ! నేనంత యెఱుంగనిదాననుగాను. ఆమెను మన యింటికి రమ్మనుట లాఘవముగాదా? మనమే యామెదర్శనమునకుఁ బోవలయును. ఆ యోగివరుండు నిన్నుఁ బెద్దగా మెచ్చికొనుచుండ నీశుశ్రూషకేల యంగీకరింపఁడు. నేనేమియు నడుగకమున్నే నీ సుగుణములన్నియు నెఱిఁగినట్లు వక్కాణించెనే! అతని తపఃప్రభావ మనన్యసామాన్యమైనదని పొగడినది.

అప్పుడు స్వయంప్రభ సంజాతసంభ్రమయై యించుక యాలోచించి హేమా! నేనొకసారి యమ్మహాత్ముని దర్శనముచేసి రావలయు నిందుల కుపాయముఁ జెప్పుము. దేవతాముని దర్శనంబుల కరుగునప్పుడు వాహనంబుల నెక్కి పోరాదు. ఆగిరి యెంతదూరమున్నది మనము పోయిన విని మనవారు మందలింతురా? యేమనియెదరని యడిగిన నప్పరిచారిక విచారించి ముదితా! నీవిదివఱకిల్లు వెడలిన దానవు కావు. పెద్దలయాజ్ఞలేక యందుఁ బోరాదు. అక్కొండ దవ్వుగా నున్నది. నడచిపోవుట కష్టము. అని చెప్పినది.

ఆమాటలు సమ్మతింపక మహాత్ముల దర్శనంబున కరుగునప్పుడు పెద్దల యాజ్ఞ యవసరము లేదు. నడువలేకున్న గూఢముగా యానం బమరింపుము. నేనెట్లయిన నమ్మహాత్మునిఁ జూడకమానను. నీవిందులకు సహకారిణివైనచో మిక్కిలి పుణ్యము రాగలదు. అని బెద్దగా స్తుతిఁజేసి దాని నప్పనికిఁ బూనుకొనునట్లొనరించినది. మఱునాఁ డరుణోదయమున నమ్మహాత్ముని దర్శించుటకు నిశ్చయించుకొని సహాయురాలైన నాఁటి రాత్రియెల్లఁ శయనము సవరించుకొని వేకువజామున స్నానముఁ జేసి పీతాంబర

ములధరించి మనోహర మణిభూషవిశేషముల నలంకరించుకొని ఫలపుష్పోపహారము లం గైకొని హేమ ముందునడుచుచుండ నాంతరంగికసఖులచే వహింపఁబడిన శిబిక నెక్కి యరుణోదయము కాకమున్న స్వయంప్రభ యగ్గిరిప్రాంతమునకుఁ జేరినది

అప్పుడు చిత్రభానుండును బ్రత్యూషానుగుణ్యంబగు వేషంబుఁదాల్చి తఘాను భూషావిశేషంబుల నలకంరించుకొని యుదయగిరికూట సభాకూటంబునకు విచ్చేసెను. అప్పుడల్లంత ప్రాంతబునందు చతురంతయానముదిగి యక్కాంతారత్నము అదే మణికూటము అల్లదే యాశ్రమము. అదిగో మంటపము అని హేమ గురుతుఁ జూపుచుండ నుప్పొంగుచు చూచి మరికొంతదూరము నడచి సఖీ ! నీవు ముందుగ నేగి వారేమి చేయుచున్నారో చూచి సంజ్ఞఁ జేయుము. ఏ నత్తరి వత్తెంతునని దాని నంపినది.

హేమయు నుపాయ నభాజనము లంగైకొని మెల్లఁగా నమ్మంటపము దాపునకుఁ బోయినది. అం దయ్యోగివర్యుఁ డేమే జపముఁ జేసికొనుచున్నది. హేమఁజూచి సంతసించుచు విశేషములేమని యడిగినంత నక్కాంతకు స్వయంప్రభ తమ దర్శనమున కరుదెంచినదని చెప్పినది. అప్పలుకువిని యుబ్బుచు గొబ్బునలేచి యా చిగురుబోణి యేది ! యేది ! ఎందున్నది చూపుమనుటయు హేమ రాజపుత్రికను రమ్మని సంజ్ఞచేసినది. అప్పు డక్కలకంఠి యుత్కంఠతో నడుగులు తడఁబడ వడివడి నడుచుచు యమ్మంటపముకడకు వచ్చినది.

చేతుల ఫలము లుంచుకొని పీపున జారుముడి ప్రేలాడ పీతాంబరధారిణియై మణిభూషావిశేషములచే మిరుమిట్లుఁ గొల్పుచు. యరుదెంచిన యమ్మించుబోడిఁజూచి విస్మయమునుఁజెందుచు యోగిని తత్కారంబుఁ బట్టుకొని ముద్దువెట్టుకొని యామె నమస్కారము లంది దీవించుచు నిట్లనియె రాజపుత్రీ! నీదారితమంతయు మాయయ్యగారు దివ్యదృష్టిం జూచి వక్కాణించిరి. నీవు రాచపట్టి వనుమాటయేగాని నీవైరాగ్యము శౌనకాదులకు లేదు. నీవు శృంగారభాజనమైనను నీహృదయముజ్ఞానపూర్ణమై యున్నది. నీ చెయ్వులు లీలాకలితములైనను నీ సంకల్పములు ముముక్షు మనఃకల్పములుగదా? నిన్నుఁగాంచుటచే నేఁడు నాకన్నులు సాద్గుణ్యము నందినవి. అహా! ఏమినీ సౌందర్యము! ఏమి నీప్రాయము! ఏమి నీయైశ్వర్యము! ఒక్కొక్కటియే లోకాతీతమై యొప్పుచుండ గరుడముఁ జెందక నిరులఁ దృణముగా నెంచి చక్కదనము లెక్కగొనక వరువము విరక్తి పాలఁజేసి కాల్నడకతో మమ్ముఁ జూడవచ్చితివి! నీభక్తికి మేరయున్నదాయని యనేక స్తోత్రములు సేయుచు నమ్మంటపమున నొక దర్భాసనముపైఁ గూర్చుండఁ బెట్టినది.

ఆ స్తుతివచనములు లేమియు రాజపుత్రికకు హృదయరంజకములు కాకుండ ... ములు ... మాహాత్మ్యములను గౌరవముతో ... నప్పుడు శివస్వర ... లంకరణంబు వెలయ నిట్లనియె. తల్లీ! ... నడుమంబును ... రాయని

తొక్కటియునులేవు. నీ యక్కటికపుచూపే నాపై నీకు ప్రీతిఁగలుగఁ జేసినది. సంకల్పములెన్ని యేని యుండవచ్చును. వానివలన బ్రయోజనమేమి? తికరణంబు లనేక మార్గంబున నడపింపలేని నాఁబోటివారు భయలోకంబునకుం జెందుదురుగదా! సంసార పంకమగ్నురాలను నన్నింత పెద్దఁజేసి నుతించుట ఎంతగానున్నది. ఇప్పుడు నీవన్న సద్గుణంబు లన్నియు నీయందు యున్నవి. రూపము ప్రాయము సంపదలు లక్ష్యము సేయక యిమ్మహాత్ముని బాదసేవఁజేయుచున్నావు ధన్యురాలవు. నిన్నుఁగాకయొరులఁ బొగడవలయునా? నాయం దున్నతిభావము విడిచి శిష్యురాలిగా గణించి దుర్గణముల శిక్షించి భవసాగరమునుండి లేవనెత్తుము. నేను బట్టిమూఢురాల, నా కేమియుం దెలియదు. మదీయ పురాకృత సుకృతము నేటికి ఫలించినది. లేనిచో నంతఃపుర కారాగారమున వసించియున్న నాకు మీవంటివారి దర్శనమగునా? నన్ను గురుకటాక్ష పాత్రురాలిగాఁ జేసి రక్షింప నీదే భారము. తొలుత నీ పదమే పట్టుచున్న దాసనని పలుకుచు నామె పాదంబులకు సాష్టాంగ నమస్కారముఁ గావించినది.

అప్పు డాయోగిని యా గజగామినిని గ్రుచ్చియెత్తి కౌఁగలించుచు మించుబోణీ! నిన్నును నన్నును రక్షించువాఁడు వేర యున్నవాఁడు. అతని చరణము పట్టుడువుగాక! ఏనును నీబోటిదాననే సుమీ! అతండు స్త్రీలవొందు బొత్తుగా సహింపకున్నను నీగుణము లగ్గించుట నీసేవకనుమోదించును. అతండుసర్వజ్ఞుండు దానై యుండును గావున సర్వవృత్తాంతములు కరతలామలకముగఁ దెలిసి కొనఁగలఁడు. చక్రవర్తుల లక్ష్యపెట్టడు. జ్ఞానుల నధిక గౌరవించును. ఒకప్పుడు నీ చరిత్ర మంతయు నెరిఁగినట్లు చెప్పెను. పెక్కు లేల? నీ నిమిత్తమే యిగ్గుహాంతరమున నింతకాలము వసియించెనని తలంతును. కానిచో నీపాటి కే యరణ్యమునకో పోవలసినవాఁడే వారితో సమయ మెఱిగి మాట్లాడవలయును. బాహ్యోపచారము గలిగినప్పుడు నీరాక వినిపించివచ్చెద. నీ యభిలాషయెద్దియో చెప్పుమని యెంతయో నైపుణ్యముగా నడిగిన నక్కాంతారత్న మిట్లనియె.

తల్లీ! నా కే కోరికయు లేదు. తుచ్ఛభోగములకు నా మనసు దూరము. స్వయంప్రభవలె నొకయాశ్రమముఁ గల్పించుకొని తపం బొనరింపవలయునని యున్నది. ఇందులకుఁ బెక్కువిఘ్నములు గలుగుచున్నవి. నా తల్లిదండ్రులు మదికోర్కులగుట నాకుఁ బెండ్లిజేసి నావలనఁ గలిగిన సంతతివలన నానందింపఁ దలఁచికొని యున్నారు. అది దుఃఖముల కాలవాలమని యెఱుంగక నాఁడుదానికిం బెండ్లి యాతనిచోఁ బరము లేదని శాస్త్రవేత్తలచే నాకు బోధింపఁ జేసిరి. దానిఁ జేసి నా హృదయము సందేహాదోలిక నెక్కి యూగుచున్నది. ఈ సందియ మిమ్మహాత్మునివలనఁ దీర్చికొనవలసి యున్నది. మఱియు నాకుఁ బరమార్థోపదేశముఁ జేసి శిష్యురాలిగా నేలికొనఁ గోరుచున్నదాన. అని తన యభిలాష యంతయు నెఱింగించిన నయ్యోగిని నవ్వుచు నిట్లనియె.

రాజపుత్రి : నీ వడిగిన మొదటిప్రశ్నముం గురించి యీవర కాయనకును నాకును బెద్దగా వాదము జరిగినది. మా సంవాదము వింటివేని నీ సందియముం దీరఁగలదు. ఎట్టి విరక్తిఁ గలిగియున్నను నెట్టి సుజ్ఞానముఁ జెందియున్నను ఎట్టి ప్రజ్ఞావతియైనను యువతి వివాహ మాడకతీరదు. ఎవ్వనినో యొకని భర్తగా వరింపక తప్పదని ధర్మశాస్త్రములలో నున్నదట. అవివాహితయగు కాంత లోకాంతమున వంతఁజెందునని యయ్యగారును సెలవిచ్చి నన్నిప్పుడు పెండ్లియాడక తీరదని నిర్బంధించుచున్నారు. నే నటులైన మహాత్మా! ఆఁడుదానికి భర్తను వరించినపిమ్మట నతని యానతిలోనై యుండవలయునుగదా! అతండు సంసారసక్తుండగుటఁ గామాసక్తిం బ్రవర్తించిన విరక్తిఁగల నెంత [illegible]. భోగములు విరక్తికి బాధకములు గదా! సంతతిఁ బడసిన పడఁతికి నిడుమలేగాని సుఖమున్నదియా? వివేకమెక్కడిది. మమత్వము బాధింపక విడుచునా! అనురాగమెట్లు పోగలదు. క్రమంబున సంసార పంకమగ్నయై యధోగతిం బొరయకమానదు. పూఁటపోఁబు లగుఁ బెండ్లి వలన నిన్ని బాధకములున్నవి. నా యుక్తికేమి ప్రత్యుత్తరమిత్తురు. దీనింబట్టిచూడ నాఁడుది ముక్తిఁ జెందదని తెల్లమగుచున్నదని యడిగితినని చెప్పిన నుప్పిరిగొను సంతసముతో స్వయంప్రభ యయ్యగారితో నిర్దేశించుచు తల్లీ! అదియే వేయవలసినప్రశ్న. లెస్సగా నడిగితివి. వైరాగ్యముగల వనిత కామాసక్తుం బెండ్లియాడి యిడుములఁ గుడువవలయునని ధర్మశాస్త్రవేత్తలు చెప్పియుండరు. దాని కెద్దియో ప్రతికూలముండకపోదు. ఆ మాట కయ్యగారేమని యుత్తర మిచ్చిరో నుడువుము. అనుటయు నయ్యోగిని వెండియు నిట్లనియె.

వనితా : వినుము. నా మాటవిని యయ్యగారు నవ్వుచు సోదరీ! విరించి కామములనే స్త్రీరూపముగా నిర్మించెను. [illegible] కామమునకు [illegible]. వారిమూలముననే పురుషులు కామాసక్తు లగుచున్నారు. అగ్ని యిష్టంబులఁ దృప్తిఁ బొందనట్లు యువతి కామంబులఁ దృప్తిఁ బొందదు. అని భారతములో వ్రాయఁబడియున్నది. కామినులు కామ [illegible]. అయ్యోగేని [illegible]నే వరించి పతివ్రతయై ముక్తిఁబొందఁగలదు. [illegible] వేరొక తెరువులేదు. విరక్తుండు కాంతం బరిగ్రహించునా యందువేమో! పరోపకారమునకై [illegible]ం బగుట మహర్షులకు వాడుకయై యున్నది. అగస్త్యుండును లోనగు మహర్షు లందులకే పెండ్లియాడిరి. కామాసక్తింగాదని యేమేమో బోధించి నా మాటల కన్నిటికి నుత్తరములు సెప్పి వాగ్బంధముం గావించెను.

వారికన్న మనకెక్కువ తెలియునా? అంతట [illegible] ఎటువంటి. నీ వడిగిన [illegible]. [illegible] ముక్తిఁబొందునట్టు. అని చెప్పుచు [illegible] గారు

లేచు వేళయైనది. చూచి వచ్చెద నిందుండుమని పలుకుచు నా గుడిలోనికిఁ బోయినది.

అప్పుడు రాజపుత్రి హేమతో సఖీ! ఈఁబోటిమాటలు వింటివా! ఈ తపస్వి నన్నుఁగూడఁ బెండ్లియాడుమని నిర్బంధించునా యేమి? అయ్యో! ఆడుదానిగ పుట్టుటి నేమిపాపము, పెండ్లియాడి యిష్టముగాని సంసారకూపములోఁ బడిపోవలసినదా? ఛీ! ఇంతకన్న మరణమే శ్రేయము. అని పలికిన హేమ యిట్లనియె. కాంతా! నీకింత ఖేదమేమిటికి? ఆయన నిన్నుఁ బెండ్లియాడుమని నిర్బంధించినపుడు నాపు విరక్తుండెవ్వఁడును దొరకడు. నీవే నన్ను భార్యగా స్వీకరించుమని కోరుకొనుము. ఏమని యుత్తరమిచ్చునో చూతముగాక యనుటయు స్వయంప్రభ చాలు చాలు. మంచి మాటయే చెప్పితివి. అట్టిమాట యనినచో నప్పుడే శపించి విడచును. తాపసులు ముక్కోపులని యెఱుంగవు కాఁబోలు. నీ పరిహాసోక్తులకేమి పోనిమ్ము. అదిగో! ఆయోగిని యేదియో చేతంబట్టుకొని వచ్చుచున్నది. నీ వవ్వలికిం బొమ్మని పలికినది.

అంతలో రత్నమాల హస్తంబందొల్చి యోగిని యా మంటపంబు దాపునకువచ్చి రాజపుత్రీ! ఈ హార మెవ్వరితో చెప్పకుము. అని పలుకుచు చేతికిచ్చుచున్నది. అచ్చిగురుబోణి దానిం బుచ్చుకొని విస్మయ మభినయించుచు హేమా! యిటురా. చూడు మిదిగో మన హారము. ఇమ్మహాత్ముండు తెప్పించి యిచ్చె. హేమ: ఏమి యీ వింత. దేవీ! ఈహార మెట్లువచ్చినది అచ్చట నేమి జరిగినది. ఏమని చెప్పితివి? అమ్మహర్షి యేమని యుత్తరము సెప్పెను. వడిఁగా జెప్పుమని యడిగిన నామె యిట్లనియె

రాజపుత్రి: తపంబునకు సాధ్యముగానిది యున్నదియా? నీరాకయు మన సంవాదము లోనగు విషయంబు లన్నియు నాతపసి దివ్యదృష్టిం గాంచెను. నేను పోయినతోడనే పెండ్లివిషయమై యడిగెదనని నీకుఁ జెప్పెను నిశ్చయము. వేఱొక్కటి చెప్పనవసరములేదు. అని నేనడుగకయున్నను కుశలము చెప్పి నాసొమ్మపగతంబైన యీ మణిహారము నాకిచ్చి యంతలోఁ గన్నులు మూసికొనెను. లోక ప్రసక్తి నిమిత్త మమ్మహాత్ముఁడు [illegible] గదా! అని చెప్పిన విని స్వయంప్రభ తత్ప్రభావమును మెచ్చుకొని [illegible] నమ్మహాత్ముని దర్శనము సేవింపుమని యమ్మంటపమునకుం బ్రార్థించెను.

అప్పు [illegible] బట్టుకొని యా [illegible] నీవింపవచ్చినది. [illegible] ప్రసవింపుమని పత్నిత్వాలిం [illegible] పిలిచినది. అప్పుడు.

చ. అరుణగభస్తి రోచులకు నల్లనవిచ్చెడు తమ్మిలట్లు త
త్సరసిజపత్ర నేత్ర తన సన్నిధి నున్నది యన్నియంత న
చ్చెరువుగఁ గన్నుదోయి వికసింపఁ గనుంగొనె నాతపస్వి సుం
దరహసభాస దివ్యమణిదామల సత్ప్రభ నా స్వయంప్రభన్.

దివ్యరూపంబున ప్రకాశించుచున్న యత్తాపసోత్తమునిం జూచి యా చిగురుబోఁటి వెఱఁగుపడుచు క్రొందమ్ములం గ్రమ్ము తుమ్మెదలట్ల ఫాలమునం గ్రాలు ముంగురులఁ గరంబున సవరించుచుఁ గొన్నింటి వీపునవ్రేలాడ నా చేడియ రెండు చేతులు జోడించి యమ్మహాత్ముని పాదంబులకు నమస్కరించినది.

అప్పు డతం డవ్వాల్గంటి సౌందర్యం జూచుచు మేనఁ బులక లుద్భవిల్ల మెల్లన నప్పల్లవపాణి పాణింబట్టి మూర్తి ముద్దు వెట్టుకొనియెను. పిమ్మట నయ్యోగిసింహము రాజపుత్రికచేయిఁ బట్టుకొని సుందరీ! మనమింక నిందుండరాదు. అవ్వలఁ బోదము రమ్మని పలుకుచు నచ్చేడియను మంటప సమీపమునకు దీసికొని పోయి యాహా! ఏమి నీ అదృష్టము! కన్నెత్తియైన నెవ్వరిం జూడని యమ్మహాత్ముండు నిన్ను లేవనెత్తి చేయి ముద్దుపెట్టుకొనియెను. ఇదియే శుభసూచకము. ప్రొద్దెక్కినది గావున నింక నీ వింటికిం బోవచ్చును. హేమకుఁ బ్రసాదమిచ్చి వెనుక నంపెదము. ఈ మణిహారము నాయన కిచ్చి రేపు నీయొద్ద కంపఁగలదాన నని యేమేమో చెప్పి యప్పొలతుక సంతసమునుఁ గలుగఁజేసినది. రాజపుత్రికయు హేమతో రహస్యముగా మరికొన్ని విశేషములం దెలిసికొని రమ్మని చెప్పి యప్పుడే యందలమెక్కి యెవ్వరెఱుంగకుండ నంతఃపురంబున కరిగినది.

ఆ సాయంకాలమునకే హేమ స్వయంప్రభను గలిసికొనినది. స్వయంప్రభయు హేమం జూచి చిగురుఁబోఁడీ! నేను వచ్చిన తరువాత నచ్చట నేమి జరిగినది? నీవా మహాత్మునిం జూచితివా? మరల నా ప్రశంస యేమైనం దెచ్చెనా? యని యడిగిన నప్పడఁతుక యిట్లనియె దేవీ! మహాత్ములు కడు దయాహృదయులు గదా! నీవు వచ్చినపిమ్మట నయ్యోగి మరలఁ గన్నులు మూసికొని జపముఁ జేసికొనలేదు. ఆ గుడిలోఁ గూర్చుండి నా గురువుతో పెద్దతడ వేదియో మాట్లాడికొనిరి. కొంతతరి కత్తలోదరి నాదరి కరుదెంచినది. అమ్మా! నాకుఁ బ్రసాదమిచ్చి యంపెదరా? పోవుదు ననుటయు నా బ్రహ్మచారిణి పోదువుగానిలే? నేను నీపనిమీఁదనే యుంటిని. ఇంతదనుక నీ సఖురాలి పెండ్లిని గురించి ప్రస్తావించితిని. అయ్యతిసత్తముండు ఆయువతి పెండ్లియాడక తీరదని రూఢిగా నుడివెను. మహాత్మా! ఆ చిన్నది విరక్తిఁ జెందియున్నది విషయాసక్తులం బెండ్లియాడనొల్లదు. మీవంటి విరాగుల నంపఁగుడు అట్టివారెట్లు లభింతురు. మీరు వెనుక నాతోఁ బరోపకారులైన మహాత్ములు ... చెప్పితిరి మీవలన మంత్రోపదేశముఁ బొందితి గాని ... మిమ్మెప్పుడు విస్మయమునకు వీలుపడినదికాదు ఇప్పుడా పెదలి మిమ్ము

వరింతునని చెప్పినం దప్పా! చెప్పుడు. మీకుఁబత్నియైన పిమ్మట నన్నిమంత్రము లుపదేశింపవచ్చును. పార్వతికిఁ బరమేశ్వరుండు తాగక మువదేశింపలేదా? ఈ మాటలకేమి చెప్పుదురని నిర్బంధించి యడిగితిని. నా కేమియు నుత్తరము చెప్పక యవ్వలికిఁ బొమ్మని సంజ్ఞచేసి కన్నులుమూసుకొనిరి. పిమ్మట నే నిచ్చటికి వచ్చితిని. అని చెప్పిన సంతసించుచు నే నిట్లంటిని.

అమ్మా! నీ కాయనయొద్ద చనువు గనుక నిట్టిమాట యడిగితివి. మే మనగలమా? నా సఖురాలియొక్క గుణ కసరత మంతయుఁ జూపితిని. ఆ విషయ మిదివరకే నా హృదయంబునం బొడమియున్నది. అమ్మహాత్ముఁ డంగీకరించిన స్వయంప్రభ లోపాముద్రాది మహాపతివ్రతా సంఘములోఁ జేరునుగదా! ఆ మ్మునికుమారుండు రూపంబునఁ గంతు వసంతాదుల మించి యున్నవాఁడు లోపమేమి యున్నది. నీయుక్తి నకారణమునఁ బొడమిన సంకల్పము భగవంతుండు సఫలముగాఁ జేయుగాక. అని పలికినది. అప్పు డామె యించుక ధ్యానించి మించుబోఁడీ! నీ సఖురాలి యభిమతం బేమో తెలిసికొనిరమ్ము. పిమ్మట విచారించెద నంటయు. అమ్మా! మా సఖురాలు నీయాజ్ఞఁ దాటునదికాదు. అందులకు సందియమా? విషయా సక్తుల వరించు విషయము సంకోచించుచున్నది. నిస్సంగులనయిన యనుమతింపక మానదని పలికితిని.

ఆమె బోటీ! స్వవచనవ్యాఘాతమున కమ్మహాత్ముండు వెరువక మానఁడు అతి దయాళుండగు దీనుల మొర నాలించును. ఇందులకు వచ్చిన లోపము లేదుగదా! ఇరువురును విరక్తులే! మణికనకములకుఁ బోలె నొండొరుల సంఘటనంబునకు వన్నె హెచ్చగలదు. ఆ యోగివరు నే నెట్లో సమాధానము పరచెదను. నీవుపోయి నీ సఖురాలి నెల్లి తీసికొనిరమ్ము. గాంధర్వవిధి నిరువురకుఁ బెండ్లి గావింతుమని పలుకుచు నయ్యోగిని లోపలకుఁ బోయినది. నే నామె యనుమతిఁ బడసి యిక్కడకు వచ్చితిని. తరువాత కృత్యమునకు నీ ప్రమాణము పలికి యూరకొన్నది.

అప్పు డాచిన్నది కన్నులు మూసికొని యించుకగడియలు ధ్యానించి తలయెత్తి హేమంజూచుచు సఖీ! ఈ కృత్యము కర్తవ్యమని నీకుఁ దోచినదా? యని యడిగినది. చాలు చాలు. అతం డంగీకరించునా లేదా యని విచారింపక కర్తవ్యమా యని యడుగుచుంటివా? అహో! ఏమి! నీ మోహము? ఆ మహానుభావుండు నీ చెట్టపట్టిన నీపాటిబోటి యేలోకమునందైన గలిగియుండునా? అప్పుడుగదా నీ నీమమునకు ఫలము! నాఁడుగదా నీవు ధన్యురాల వగుటయని హేమ బోధించినది.

స్వయంప్రభ దీర్ఘవిశ్వాసపూర్వకముగా హేమా! నీమాట కాదననేల? నీ కిది యుచితమని తోచినచో నట్లే గావింపుము. విధి పరిపాక మెట్లున్నదో యెవ్వరు చెప్పఁగలరు పోనిమ్ము. ఆ మహాత్మునికి శుశ్రూష జేయుచుఁ గృతార్థురాల నగుదుంగాక. అతండు విరక్తుఁడు గావునఁ దుచ్ఛభోగముల కాసక్తుడుకాఁడు.

నాకుఁ గన్యాత్వ విమోచన మగును. తల్లితండ్రు లిందులకు సమ్మతింపరు సుమీ! నాయ చక్రవర్తి కుమారున కిత్తుమందురు. అందులకు నా డెంద మొల్లదు. ఇది రహస్యముగానే జరుపనగుఁ దగినయత్నము గావింపుమని చెప్పినది.

ఆమాట యాబోఁటికుంకీ తెలిసినంత, సంతసముఁ జెందుచు సుందరీ! గాంధర్వమునకు విధి యేమియునులేదు. ఒండొరుల వరించుకొనుటయే కల్పము. నేఁడువలె రేపు కూడ మనము గూఢముగాఁ బోవుదము. వెంటనే యతండు నీ పాణిగ్రహణముఁజేసి నీకన్నెరికము వాయఁ జేయఁగలఁడు. ఇదియ సన్నాహమని పలికినది అప్పుడు రాజపుత్రి క్రొత్తసంకల్పములు మనంబునం బొడమిన హేమా! అమ్మహర్షి కుమారుడు నాపాణిగ్రహణము సేయుటకు సమ్మతించునా సమ్మతించునుబో! పిమ్మట మఱిమేమి చేయఁదగినది? జటావల్కలములు ధరించి మాయనచెంత నెప్పటి నుండి వసింపవలెను? అతం డెందేనిఁ బోయిన మనముగూడఁ బోవలయునా? వద్దు. వద్దు. ఇందే మునివృత్తిఁ దపముఁ జేసికొనుచుందును. పెండ్లి యాడుమని యిఁక నా తలిదండ్రులు నిర్బంధింపరుగదా? అని వివాహానంతరమునఁ జేయఁదగిన కృత్యములఁ గూర్చి వితర్కింపుచుండ హేమ నవ్వుచు అక్కా! అనంతర వృత్తాంత మతనే బోధింపఁగలఁడు. ఇప్పుడు తొందరపడనేల నేమిటికని పలికిన నులికిపడుచు నవ్వుచు అతను దంటివేమిటికి? అతనుఁ డెవ్వడని నోహో! ప్రమాదమున నతఁడనఁబోయి యతనుఁ దంటి నతనుఁడన మదనుఁడు కాఁడు. గొప్పవాడనియుం జెప్పనొప్పు. తెలిసినదా యని పలికినది.

ఈరీతి నా యిరువురు నారాత్రి సంభాషించుచుండగనే కోడికూత వినబడినది. అప్పుడు హేమ తొందరపడి యా సుందరిని మంగళస్నానముఁ జేయించి సూత్నాంబర మాల్యానులేపనాద్యలంకారములఁ బెండ్లికూతుంజేసి యందల మెక్కించి యతిరహస్యముగ సూర్యోదయము కాకమున్న యన్నగరకంధరమునకుఁ దీసికొని పోయినది. అయ్యిందువదన దూరమునందె యందలము దిగి ముందుగా నందలి విశేషములఁ దెలిసికొని రమ్మని హేమ నంపుటయు నా మత్తకంఠి మంటపము దాపునకుఁ బోవుడు యోగిని యెదురువచ్చి నీ నెచ్చెలి వచ్చినదియా? నీమాట కనుమోదించినదా యని యడిగిన నమ్మా! మీయాజ్ఞ కన్యధాత్వమేల, పెండ్లికూతుఁ జేసియే తీసికొనివచ్చితిని. అయ్యగారు సమ్మతించినవార్త వినవలసియున్నదని పలికినది.

నీమాట నీవు చెల్లించికొంటివి. నామాట నేనేల రిత్తఁబుచ్చెదాన నెట్లో బ్రతిమాలి యంగీకరింపఁ జేసెద. నమ్మగువ నిమ్మంటపములోఁ గూర్చుండఁ బెట్టుము. ఇది కళ్యాణమంటపము. అమ్మునికుమారు నిచ్చటికి తీసికొనివత్తు. నీయింగిత మీసుపురకుఁ బరిణయము జరుగఁ గావుత మని చెప్పినది. అప్పుడు హేమ పోయి స్వయంప్రభను తీసికొనివచ్చి మంటపములోఁ గూర్చుండఁ బెట్టినది.

ఆ యోగిని యా యువతి నమస్కారములందుకొని పెండ్లికూఁతువు గమ్మని దీవించుచు నాలయములోనికిఁబోయి యమ్మునికుమారుని రమ్మని పిలిచినది. అబ్బా! నీవుపట్టినపట్టు విడువవుగదా! తపంబున కంతరాయముగా నాకీ గొడవ యేమిటికిఁ దెచ్చిపెట్టితివి? మహర్షులు పరోపకృతికై పెండ్లియాడుదురని మాటవరుస కనినందులకు నాపనియే పట్టుకొంటివి. ఏ పొమ్మనుచుండ గడ్డము పట్టుకొని స్వామీ! నీకిట్లనరాదు. పెద్దమనుంగని ధర్మములు గలవా? ఆ చిన్నది మంటపముపైఁ గూర్చుండియున్నది. తద్గుణములు మీమదికి నచ్చినవియేగదా? పాప మానాతిమణి సంసారతాపమునకు వెఱచి మీచరణ సరసిజముల శరణు వేడినది. శరణాగత రక్షణము కడుఁ బుణ్యమని చెప్పుదురు. రండు రండు. మిమ్మంగీకరింపఁజేసినను దోసములేదని యాధికారులే నుడివియున్నారని పల్కుచు చేయిఁబట్టుకొని యా మంటపము దాపునకు లాగికొని వచ్చినది.

స్వయంప్రభ దిగ్గునలేచి నిలువంబడి సిగ్గున దలవాల్చికొనినది. సిగ్గెఱుఁగని బాలికలకే మగఁడనిన సిగ్గు గలుగుచుండ నగ్గరిత సిగ్గున కగ్గమగుట యబ్బురమా? ఆ యోగినియు హేమప్రభయుఁ బెండ్లిపెద్దలై చెరియొకదెస నిలువంబడి తత్కాలకృత్యంబుల నిర్వర్తింపఁజేసిరి. చెలీ! నన్నేమిచేయ మనెదవు? తపోవిఘ్న మగుచున్నది. వేగఁబోవలయుఁ జెప్పుమనుటయు నామె నీవు నిలుండు. తొందర పడకుఁడు. రాజపుత్రీ! యిటురా. చేయి సాచుము. అని చెప్పి తత్కరం బతనిచేఁ బట్టించినది నీవే నా భర్తవు. త్రికరణముల నిన్ను వరించితిని. నన్ను భార్యగా స్వీకరింపుము. అని స్వయంప్రభచేఁ బలికించుచు నొకపుష్పమాలిక యమ్మునితిలకుని మెడలో వైపించినది. పిమ్మట నవరత్నమాలఁ దీసి యయ్యోగి పుంగవుం డయ్యంగన మెడలోవైచి చెలీ? నీవుచెప్పినపని చేసితి. నింక నేను పోవచ్చునా యని పలుకుటయు నామె చెంగులు ముడివైచి యిరువురకుఁ దాంబూల మందిచ్చినది సిగ్గువిడచి విచ్చలవిడి వా రొండొరుల శిరముపైఁ దలంబ్రాలుగా నా పూమొగ్గల విరఁజిమ్ముకొనిరి.

పిమ్మట నమ్ముని యందు నిలువక తపంబునకై కోనెలోనికి నరిగెను. హేమయు నమ్మా! యింక మేముఁ బోయివత్తుమాయని యడిగిన నయ్యోగిని యమ్మా? అప్పుడే యరుగనేల? వివాహమైన వెనుక దీక్ష గనుక వధూవరులు గొన్నాళ్లు మాయింటనే యుండవలయుఁ, పిమ్మటఁ బోవచ్చునని చెప్పినది. అప్పుడా హేమ యించుక యాలోచించి దేవీ! మా రాజపుత్రి మూఁడుమాసములు నిందుండఁగలదు. నే బోయివచ్చెద. మా యుద్యానవనములో నేమిజరిగినదో లేచుచోఁ బరిచారికలు శంకింతురు. ఈమె భారమంతయు నీదే సుమీ యని పలుకుచు స్వయంప్రభను జెప్పవలసిన మాటలం జెప్పి యొప్పించి తా నా యుద్యానవన సౌధమునకుం బోయినది.

అని యెఱింగించువరకు వేళ యతిక్రమించుటయు మణిసిద్ధుం డప్పలి మజిలీయందు తదనంతరోదంతం బిట్లని చెప్పఁదొడంగెను.

అరువది రెండవ మజిలీ

అయ్యా! మేమేమి నేరముఁ జేసితిమి. అక్రమముగా మమ్మిట్లు బద్ధులఁగాఁ జేసికొని పోవుచుంటిరే! ధర్మస్వరూపుఁడగు రాజులే యన్యాయములు సేయంబూనుచుండఁ గాదనువా రెవ్వరు? రాజపుత్రిక పారితోషిక మిచ్చినం గైకొంటిమి. అది యిప్పుడే సహదేవుఁడను రాజకుమారున కమ్ముకొంటిమి, ఇప్పుడా మందసముఁ దెచ్చుకొనిన నెట్లు తెలుపుము. అందలివి మణులో గాజుపూసలో యెవరు పరీక్షించిరి అని దీనస్వరముతో నేడుకొనుచుండ వీణావతినిఁ దల్లినిం బట్టుకొని రాజభటులు వారిని గిరిమర్గమునకుం దీసికొని వచ్చిరి.

రాజమాతలు వేశ్యలవలనఁ గొంతలంచము గొనినవారగుట నంతగా వారిని బాధింపక గౌరవముగానే యొకబసలోఁ బ్రవేశపెట్టిరి. అప్పటి కింద్రమిత్రుఁడు గ్రామాంతర మరిగియున్నవాఁడు గాన వెంటనే యాబోటుల వారి యపరాధము విమర్శింపఁ గొల్వుకూటమునకు తీసికొనిపోవ నవసరము లేకపోయినది. ఈ లోపల వీణావతి తనకు మందసముఁ బారితోషికముగా నిచ్చిన రాజపుత్రిక యొద్దకుఁబోయి తమ వృత్తాంతముం జెప్పికొని వచ్చెదను సెలవిండని రక్షకభటుల గోరికొని యొకనాడు ప్రాతఃకాలమున నయుద్యానవనమున కరిగినది.

వెనుక తనకుఁ బరిచయము కలిగిన యొకపరిచారికం జేసి నా రాక భర్తృదారికకు నివేదించి రమ్మని కోరిన నా చూతిక గురుతుపట్టి వీణావతీ! మా రాజపుత్రిక మూఁడు దినములనుండి పీనఁబెండియున్నది. తోటకు వచ్చుటలేదు. నేఁడు కొంచెము నెమ్మదిగా నున్నది. ఇంతకుముందే పూవుఁదోటఁజూచి పోయినది. ఉప్పరిగపై నిప్పుడు హేమతో నెద్దియో ముచ్చటించుచున్నది. అవసరముఁజూచి నీరాక నెఱింగించి వచ్చెద నాలస్యమునకు శంకింపక సంకేతగృహమున వేచియుండుమని చెప్పి యప్పరిచారిక యుప్పరిగపైకిఁ బోయినది అప్పుడు రాజపుత్రిక హేమతో నిట్టు సంభాషించుచున్నది.

సఖీ! హేమా! నీతో నేమి చెప్పుదును. ఏమనుటకును నాకు నోరాడకున్నది. సీ! నా పీనుగు ఇప్పుడును గంగపాలైనను. ఏమియు నెఱిగిన వెనుక లజ్జాభయ విశేషములతో నయ్యోగివెంటఁ దిరుగుచుంటి. ఆమె నన్ను మంచిమాటల జెప్పుచు సంతోషములోఁ గా నీవుఁ గాపించినది. అంతఃపురముల గోసుకొనివచ్చి నన్నుఁ [illegible] [illegible] రాజపుత్రీ! [illegible] మూడురాత్రులు లేకయ్యాగతులై పరుండవలెను. నీ

కాయససేవఁ జేయుటకు మంచి సమయము దొరికినది. మంచి విశేషములం దెలిసి కొనఁగలవు.

మనోభవరహస్య విశేషము లన్నియు నివేదింపఁగలఁడు. నీపుణ్యము మంచిదని కొనియాడుచు నమ్మంటపమునఁ బుష్పశయ్యఁ గల్పించి యా యతి కుమారుండు ఏసిరికొనుచుండ బలాత్కారముగ లాగికొనివచ్చి యా తల్పమునఁ గూర్చుండఁ బెట్టినది.

ఆమె యోగినియైనను విలాసముల మరచిపోలేదు. నాచేయి నతని చేతిలోఁబెట్టి స్వామీ! ఈచిన్నది కడు వైరాగ్యవంతురాలు పరమార్థ విశేషములం దెలిసికొనుటకే మిమ్ము భర్తగా స్వీకరించినది. చనువుఁ గలుగఁజేసి యాత్మభవతత్వ విశేషము లన్నియు నీమెకు బోధింపుఁడని పల్కుచు నన్నువిడచి యామె యవ్వలకుం బోయినది. బోటి! పిమ్మట నేమని చెప్పుదును. ఏమాట యాడుదమన్నను నాకు నోరురాదు. ఏమిచేయుదమన్నను గరపాదములు ప్రసరింపవు. మేనంతయుఁ జెమ్మటలు బట్టినవి. శరీరము వణకఁ దొడంగినది. వేయేల మందాక్షము నన్నస్వతంత్రురాలిగాఁ జేసినది. స్వప్నమో యింద్రజాలమో యని తలంచుచుంటి.

అప్పుడా రాజకుమారుండు మంటపము స్తంభమునకుఁ జేరఁబడి తరుణీ! అట్లు వెరచెదవేమిటికి? భయముడిగి యిటు గూర్చుండుము. అని హస్తముతో నిర్దేశించినంతఁ గొంత తెలివిఁదెచ్చుకొని యించుక యెడముగాఁ గూర్చుండి తలవంచు కొంటి. అయన యించుక నవ్వుచు పువ్వుఁబోణీ! నీ చరిత్ర మంతయు నంతర్దృష్టిఁ దెలిసికొంటి. నీవు కడు పవిత్రురాలవు. నీ మనసు నిర్మలమైనది. అని యెరింగియే మాయోగిని నిర్బంధింప నీపెండ్లి కంగీకరించితిని. నీవు స్వయంప్రభ కన్న నెక్కుడు మహిమ సంపాదింపఁ గలవు. వెరవువిడిచి మాటలాడుము, నీ యభీష్ట మేదియో చెప్పుము అని యడిగెను.

సిగ్గు నన్నుగప్పరచుకొని కంపమునకుఁ గవాటమై నీమాటయు నన్నువిడిగ నిచ్చినదికాదు. పిమ్మట నతండు మంచిదానవు మంచిదానవని మెచ్చుచు నావపుపైఁ జేయివైచి యించుక దగ్గరకు లాగికొనియెను. అప్పుడు నేను పురుషసంపర్క సుఖము దెలిసికొనుచు భర్త యనుమాటఁ దలంచికొని సమాధానపడితిని.

పిమ్మట నతండు నామెడలోఁ జేయి పెట్టి హారము సవరించుచు మనోహరిణీ? ఈ హారము విచిత్రమైనదిగాదా నీతండ్రి మిక్కిలి పరితపించు చున్నవాఁడు. దీని నేఁ దెప్పించనిచో నీయౌవ్వనము వేశ్యకాంత యధీనమైపోవునుగదా! దీని నిమిత్తమే యనురక్తి నీతండ్రి నా యొద్దకు వచ్చెను. ఇదియే మనకు బంధుత్వముఁ గలిపినది. అని పలుకుచు పేరులు సవరింపుచుండ తత్కారణము స్మరించి మేను పులకరింప నేనా హారము పైకి దీయఁబోయితిని. వలదు. వలదు. అట్లేయుంచుము. అని పలుకుచు నా భూషణంబు నా మెడలో నదిమివైచెను.

అప్పుడు నేను మేను మఱచికొని చేతుల నతనిం గప్పికొని మూర్ఛిల్లంటిని. అతడించుక వంగి నాచేతుల రెంటిని బట్టుకొని ముద్దుపెట్టుకొనుచు దన కరతలంబులు నా కపోలముల నాని మోహింపక యెట్లి మత్తకాశినీ? ఇటువంటి మాటాడక కన్నులు మూసికొనియెద వేమిటికి? నీ వుచితమగు తపంబు మాని యవకాశముం జేసికొని వచ్చితివికదా! తెలిసికొనదగిన విషయము లనేకములు? నన్నింక నన్యునిగాం దలపకుము. సిగ్గువిడువుమని పలుకుచు దగ్గరను గూర్చికొని కౌఁగిటం జేర్చుకొని శిరముపైఁ జేయివైచి జడవెంబడి దువ్వదొడగెను.

అప్పుడు నేను తోపసం బెట్టిన కురంగముంబోలెఁ గొట్టికొనుచు నంతరంగమునఁ బలుదెబ్బంగులం జింతించుచు నేమిచేసిన నేమికోపము వచ్చునోయని వెఱచుచు ప్రాణము బిగ్గబట్టుకొని కౌఁగిలి యెప్పుడు వదలునోయని ధ్యానించుచుంటి. నా వికారము గ్రహించి కొంతదరికిఁ గౌఁగిలివదలి కొమ్మా! పోనిమ్ము! నీ మనసు వికాశలాగున నున్నది. తెరపిఁ జేసికొనియే మాటలాడుము. ఇందుఁ బండుకొనుము. ప్రొద్దు పోయినది. అని పలుకుచు నాశయ్యపైఁ గొంతభాగము నా కవకాశమిచ్చి యతండు పండుకొనియెను.

నేను శయ్యవిడచి దూరముగా శయనించి యిట్లు ధ్యానించితిని. అహహా! స్త్రీజాతి కడు పాపజాతికదా! మదీయ సాన్నిధ్యంబునం జేసి నిశ్చలంబైన యీతని మనంబు గాలిచే దీపమట్లు చలించినది. నాపాలింపఁ జేయిడినప్పుడు చేతులఁ బొడమిన పులకాంకురములు మదనాంక చిహ్నములుగాక మరియేమి? నన్ను బిగ్గ గౌఁగిలింప నవసర మేమివచ్చినది? ఏమో! ఒకవేళ ప్రీతికొఱకట్లు చేసెనేమో? తెలియక మహాత్ములపై దోషారోపణ జేయుట పాతకము. అని ధ్యానించుచు నిద్రలేక కన్నులు దెఱచియే పండుకొనియుంటి. కొంతసేపటికతండు శయ్యనుండి లేచి నాయొద్దకువచ్చి నాముగముఁ బరిశీలించి చూచుచు ముద్దుపెట్టుకొనుచుఁ జుంబించుచు నొక్కుచు నంటకయే పెక్కు కామవికారములం గావించెను.

అర గనుమోడ్పుతో నంతయుఁ జూచుచు నేనది మోహావేశమని యెఱింగి మోము నేలవంకఁ ద్రిప్పి పండుకొంటిని. అంతలోఁ దెల్లవారినది. అతండు స్నానార్థమై యరిగెను. ఆ యోగిని నాయొద్దకువచ్చి ప్రాతఃకృత్యముల వర్ణింపఁజేసి భామినీ! రాత్రి విశేషములేమి? తత్త్వరహస్యము లేమైనం దెలిసికొంటివా యని యడిగిన నే నిట్లంటిని. అమ్మా! తత్త్వవిశేషములు తెలిసికొనుదాని నైతినే? యిూ యోగు వృత్తులు యేమిదెలియదు. ఈ పాపకాతి తాను చెడుటయే కాక యొరులంగూడఁ జెడుపుచుండును. ఆమహాత్ముని చెరప నీమనస్సుఁ బయిండఁబెట్టితి. అక్కటా యెంత చెప్పిపెట్టిన మరియెట్లు గట్టిగా నుండునా? తపోవ్యాసక్తమగు నమ్మహాత్ముని చిత్తము నాచేతనుచలనం బొందినది, స్త్రీచర్య లేమి చెప్పుమనని చింతింపదొడంగితిని.

అప్పుడా యోగిని మందహాసము సేయుచు నిట్లనియె: ఓయీ యనుకొంటిని

దీనికే నీవింత పశ్చాత్తాపముఁ జెందుచుంటివి? చాలు చాలు. అమ్మహర్షికుమారుని శక్తి నెఱుంగక వికారము నొందెనని భ్రమ జెందితివి. మన కట్లుతోచునుగాని వారిమదికి వికారములు లేవుఁ శ్రీకృష్ణునిచర్య లెట్టివో యెఱుంగవా అమరుక నృపవధూపరిచయంబు ఆదిశంకరులను గళంకపరచినదా? మహాత్ముల చేష్ట లద్భుతములు ఇదమిత్థమని మనము నిరూపింపఁ జాలము. వారు చెప్పినట్లు చేయుటయే మనకు లెస్స. ఏమియుఁ బ్రతికూలము సెప్పరాదు. మనసు కలసిన పిమ్మట నంతయు నంతడే నీకుఁజెప్పఁగలఁడు. నీనిమిత్త మెంతయో బ్రతిమాలితిని. స్త్రీప్రశంసయే విననివాఁడు నీ ప్రక్కఁజేరి నందులకుఁ సంతసింపకఁ జింతించుచుంటివా? ఈ రేయి నతం డెట్లు చెప్పిన నట్లు నడువవలయును సుమా! అని బోధించి నా మనసు సమాధాన పరచినది.

ఆ యోగిని కడు జాణకదా? ఆ పగలెల్ల నాకా బోధయే చేయుచున్నది. పుష్పములచేఁ జక్కఁగా నలంకరించినది. అంతలో సాయంకాలమగుటయుఁ బూర్వమువలె మమ్మిరువుర నేకశయ్యాగతులఁ జేసి యవ్వలకుం బోయినది. అటుపిమ్మట నమ్మహాయోగి భోగపరుండై నిమేషమైనఁ దమి నిలుపఁజాలక మోహావేశముతో నన్ను బిగియ గౌఁగలించె. పైఁ జెప్పవలసిన దేమున్నది. అని నిట్టూర్పు నిగుడించుచు మన్మథుం గృతార్థుం గావించెను. నాకాపేక్ష లేమియు నభీష్టములుగావున్నను నెదురాడవెరచి ప్రతిమవలె నూరకుంటి. అంతలోఁ దెల్లవారినది. నాఁడు తపములేదు. పగలెల్ల నాచుట్టుచుట్టుదిరుగుచుండెను. మరల రాత్రిపడినదో లేదో వెండియుఁ బిలాసక్రీడకుఁ బోరకొనియెను. శరీరధర్మము లెట్టివారిని మోసము సేయకమానవు. రుచి యెఱుగనప్పుడు సుకారసము విరసముగా నుండును. అలవాటు పడిన నమృతముకన్న మిన్నయగుంగదా! అక్కటా! ఇంద్రియములు వివశందగు దేహిని సారథిలేని రథమును గుఱ్ఱములు నలుమూలలకుఁ ద్రొక్కించును. అయ్యో! ఆ చేష్టలం దలంచికొన సిగ్గును విషాదమును శోకమును గలుగుచున్నవి. నావలన నితండును నతనివలన నేనును జెడితిమి. అరసికొల్లలు ఋషికృత్యములట్లు నాకుఁ దోచలేదు. మహాత్ముని నన్నుఁ దక్కఁగా వస్తువిమర్శన లేనివారయ్యో! ఇంద్రియము లేమియు నతని స్వాధీనములో లేవు. అన్నన్నా! యొందును వంటి మహాత్ముని విటునిగాఁ జేసి తపంబు జెరచిన నా పాపమునకు మేరయున్నదా? అక్కటా! నేనిప్పుడు దండరికన్నఁ దక్కువదాననైపోతి. పామున్సత్రీవల తుచ్ఛభోగములకుఁ జూనికొంటి. నా వివేకము మన్నైపోయినది. నాపిశ్శయి మై ముఖ్యాంశము వాంఛితమునకు వినియోగించినది. ఇంత వరకును గారవమాలవు నీవు ఆ యోగినితో కలసి నీవు పెండ్లి యనిచెప్పి నన్ను మోసముఁ జేసితివి. భ్రష్టురాలనై పోతిని. నన్ను వలపట్టి నన్ను సంసారసముద్రములో ముంచితివి కదా? నా చరిత్రము విని యెల్లరుఁ బరిహాసమాడక మానరు. తల్లిదండ్రుల కీమాట యెట్లు చెప్పుదును, ఇంతకు నేనెక్కడ. యోగి యెక్కడ. పర్వత మెక్కడ. తప మెక్కడ. అఘటిత ఘటనాసమర్థుని భగవంతుని విలాసములు కడుచోద్యములుగదా? ఇట్టి పాతకముఁ గావించి బ్రతుకుటకంటె

బలవంతమున నంతము నొందుటయే శ్రేయము. అని పలుకుచు గోలుగోలున నేడువఁ దొడంగినది.

అట్టిసమయమున హేమ ప్రత్యుత్తరమీయ వెఱచి యొదిగి యొకమూలఁ గూర్చుండెను. ఆమె కోపము కొంత చల్లారినవెనుక హేమచెంతఁ జేరి కాంతా! నీవలిగిన నే నేమియుం జెప్పజాలను. మణిహారప్రదానమున నతండు మహానుభావుండని తెల్లమగుచున్నదిగదా! వ్యాసమహర్షియంత వాఁడు రాజకార్యములతోఁ బ్రగిడింపలేదా? దాన నతని మహిమ కొంచెంతపడినదా! దీన మీకు వచ్చిన లోపము లేదు. ఇది ప్రఖ్యాతికే మూలకము. చింతింపకుము. నీ వారు వినిన సంతసింతురు గాని కోపింపరు అని స్తోత్రముఁ జేయుచు నా యువతికి సంతోషముఁ గలుగఁ జేసినది.

నాటి సంవాదము ముగిసినదని యెఱింగి ద్వారమున వేచియున్న పరిచారిక లోపలికిఁబోయి భర్తృదారికా! వీణావతి మీ దర్శనమునకు వచ్చి ద్వారమున వేచియున్నది. రప్పింపవచ్చునా యని యడిగిన నంగీకారము సూచించుటయు నది పోయి వీణావతిని తీసికొని వచ్చెను. వీణావతి యా యువతికి నమస్కరించుచు తన్ను రాజభటులు పెట్టిన నిర్బంధమంతయుఁ జెప్పికొని రక్షింపుఁడని ప్రార్థించినది.

వీణావతి వృత్తాంతమంతయు విని హేమ యెద్దియో ధ్యానించి మించుబోఁడీ! నీవు విచారపడకుము. నీ యాపదఁ దప్పించెదను. నీ వా మణిహారము మాకిచ్చిన ట్లుత్తరము వ్రాసి యిచ్చెదము. నీవీణ చక్కఁబడి నందులకు మిగుల సంతసించితిమి. అని పలుకుచు నప్పుడే యట్టియుత్తరము వ్రాసి యంపినది. తరువాత రాజపుత్రిక హేమా! నీ వొకసారి యా గిరి పరిసరమునకేగి వారేమి చేయుచున్నారో చూచిరమ్ము. అని చెప్పి యంపినది.

హేమయు నతిరయంబున బోయి వారిజాడ నరసినదిగాని యందెవ్వరును గనంబడలేదు. వారి వస్తుసామగ్రియు నందులేదు. అప్పుడు విస్మయముఁ జెందుచు తిరిగివచ్చి యత్తెర గత్తెఱవ కెఱిగించినది. ఆ కథవిని రాజపుత్రిక హేమా! నావలెనే యామహానుభావుండు దుష్కృత్యాచరణమునకు పరితాపముఁ జెంది యిందున్న దేహము వికారమొందునని యెందేనిం జనియెనని తలంచెద. ఉత్తముల చిత్తములు జలంబులవలె నన్యసంఘట్టనంబునం గలఁగినను మరల నిర్మల భావము వహింపక మానవు. పోనిమ్ము నా కిన్నెరికము వదలినదిగదా! నాతలిదండ్రులు నన్ను బెండ్లియాడుమని నప్పుడి త్తెరం గెఱింగింపవచ్చును. మంచిముహూర్తము తెలిసికొనిరమ్ము. నేనును జటావల్కలముల ధరించి యోగినీవేషము వైచుకొని యిందు తపంబు గావించెదను. అని వైరాగ్యవృత్తితోఁ బలికిన విని హేమ యిట్లనియె

సుందరీ! తపంబునకుఁ బోవఁగ నేమివచ్చినది. అతండు యతియో గుణపతియో యించుక విమర్శింప వలసియున్నది. ఎట్లయినను నీవు ధనంజాలనేగదా! [illegible] యప్పటి కామె చిత్తవృత్తి మరలింపఁ జేసెను.

అని యెఱింగించు వరకు వేళ యతిక్రమించుటయు మణిసిద్ధుం డప్పటి కథ తదనంతరా వృత్తాంతం బిట్లని చెప్పఁదొడంగెను.

అరువది మూఁడవ మజిలీ.

ఆహా! ఈజగంబెంత మోహాక్రాంతమై యున్నదో! భగవంతు డైంద్రజాలి కుండై తృణము మేరువుగాను మేరువును తృణముగాను జేయుచుండును. అతఁ డొకఁడె సర్వసమర్థుండు స్వతంత్రుండు వారే నెల్ల కార్యములకుఁ బూనుకొను చుండును. అతనికన్న యధికుఁడు లేడు. వచ్చునది వలదన్నను రాకమానదు రానిది యెంత ప్రయత్నముఁ జేసినను రానేరదు. అట్టి నిశ్చయముగలవానికి విచారము గలు గదు. మనసు పోవమడు దుఃఖము జనింపదు. అది లేకయేకదా నే నిన్నిదినములు వనవాసియుపమై యుండియుంటిని. నా రాజ్యం బన్యాధీనముకావిధి నారూపించియుండ నే నాపగలనా? అక్కటా! సంపద్విహీనునిఁ జూచి మిత్రులును జాలకనగాఁ జాతురు గదా? రాజ్యనష్టానంతరమున సహాయులగుదురను తలంపుతో నాపులని నమ్మి నిజం బెఱింగించిన యాభూపతు లెంత చులకగా మాటాడిరి. కానిమ్ము. అప్పుడే నా రాజ్యము పోయినదా నాపేడు! స్వయం ప్రభాదేవి యాలయములోని యతీశ్వరుఁ డభయ ప్రదాన మిచ్చియుండలేదా? జూడి యేలఁదప్పును. అని తలంచుచు నింద్రదమ్నుఁ డొకనాఁడు సాయంకాల మర్త్యారూఢుండై రత్నగిరి ప్రాంతము మీఁదుగాఁ దన పట్టణమునకు వచ్చుచుండెను.

అప్పు డెదుర్కొనుమాత లమాత్య ప్రేషితులై పదివది పదుపిడి వచ్చుచు నా రాజమార్తాండుని జోహారుచేసి దేవా! అరత్నహారము రాజపుత్రికమెడలో వచ్చి చేరినది. అమాత్యులు మీకీ విన్నపము సేయుమని రని చెప్పినతోడనే యా భూపతి యపరిమితా సంభ్రమముతో గుఱ్ఱము డిగ్గనుఱికి యెట్టెటూ! మరలఁ జెప్పుడు. మీరన్న మాట సత్యమగునొకాయని యడిగిన నా కింకరు లిట్లనిరి. దేవా! మేము దేవరయానతి దేశములెల్ల దిరిగి తిరిగి పురముల వెదకి యడిగి వ్రతులు చూచిచూచి తెరవుల నరసి యరసి యొకనాఁడు జాలమీద నజమునకు నాగదేవల నివుపురం బట్టుకొని యామంతన మిమ్మని యడిగితిమి. వారిహార మిప్పుడే మిమ్మతిమని పొంచిరి. అమా టలఁ బాటింపక సంచెలువెచి యామంతమును సరసుగను మనవీటికిఁ దీసికొని వచ్చితిమి. స్వామీ అది యేమి మాయయో తెలియదు. మేమెంత బ్రతిమాలినను మందలించినను కొట్టినను యెట్టట్లు చెప్పక యెట్లుతెచ్చిరో తెలియదు అమంతనము భర్తృదారికకిచ్చి వేసిరి. చావట్టి వలన మట్టికట్లు యుత్తరముఁ దీసికొనివచ్చిరి. ఆమె వాడింపండింప వలయునని వ్రాసినదట, ఇదిగో యాపత్రికయనిరేని చేతికిచ్చిరి. దానిం జదువుకొని యాభూభర్త యిట్లుచు నోహో! ఆ మహానుభావుండు చెప్పినట్లు జరి గినది. తత్ప్రభావ మంచిత్యముగదా! ప్రాంతమునకు వచ్చితిమి గావున నాయోగిపుంగ వుని గాంచి నమస్కరించి కృతజ్ఞతఁ జూపికొంటయ కర్తము అని నిశ్చయించి వారి

కాత నరసిరమ్మని యకింకరుల నంపెను. వారు పోయివచ్చి దేవా! ఆయోగి యోగినితోఁగూడ మంటపముపైఁ గూర్చుండి జపముఁ జేసికొనుచున్నాఁడు. తమరాక నివేదించిన సంతోషముతో రావచ్చునని సెలవిచ్చినాఁడు అనిచెప్పిన నప్పుడమినేఁడు పాదచారియై వినీతవేషముతో నొక్కరుఁడ యచ్చటికిఁజని యతని పాదములకు నమస్కరించెను.

ఆ యోగి లేవనెత్తి రాజా! నీకొఱకే వేచితిమి. నీవు వచ్చిన కార్యము చెప్పుమని యడిగెను. రాజు స్వామీ! నా కోరికయు నదియే మీ దివ్యదర్శనము నకు వచ్చితిని. అప్పుడు పలుకుట కవసరమైనది కాదు మీరు సెలవిచ్చిన విషయము లన్నియు తప్పక జరిగినవి. ఆ వార్తఁ దమ కెఱిగించి పోవలయునని వచ్చితిని. ఈ దాసునియం దెప్పుడును గృపాదృష్టి వ్యాపింపఁ జేయుచుండవలెనని ప్రార్థించెను.

అప్పు డయ్యోగి రాజా! మే మంతయు నెఱింగియే చెప్పితిమి నీవింటికిం బోయి సుఖముండుము. మఱిమే పదివేలని పల్కుటయు వినమ్రుఁడై రాజు రత్నములతోఁ గూర్పఁబడిన రుద్రాక్షమాలిక యొకటి యాయుని మెడలో వైచి నమస్కరించి యవ్వలకుం బోయెను. సంతోషముఖముతో నలిముఖముగా వచ్చిన యమాత్యులతో ముచ్చటించుచు యింద్రదమిత్రుండు నగరుఁ బ్రవేశించెను. అందు భార్యతోఁ దాను జరిగిన యింపులన్నియుఁ జెప్పికొనుచు నప్పుడమి యొడయఁడు పడతీ! నీవీతొడవు దొరకిన వెనుక చిరంజీవియొద్ద కరిగితివా? ఇది ఎట్లువచ్చినదని చెప్పినది? పెండ్లిమాట యేమనుచున్నది. యడిగిన రాజపత్ని యిట్లనియె. నాథా! నేనప్పుడే యమ్మాయియొద్ద కరిగితిని. ఆమణిహారము కంఠమున ధరించియున్నది. వీణావతియే తెచ్చియిచ్చినదని చెప్పుచున్నది. పరిణయము విషయమై యిప్పుడు కొంచెముచిత్తవృత్తి మారినదనితోచుచున్నది. అదివినుచుండ హేమా! నీ వయస్యకు నీకు నిరూపించిన రాజపుత్రునిఁ బెండ్లి సేయుటకు నిశ్చయించితిమి. ఆమాటమీరు వింటిరాయని పలికితిని. హేమ స్వయంప్రభ మొగముఁజూచినది. అదియు నించుక సిగ్గుతో నా నిమిత్తమింక పరిణయ ప్రయత్నముఁజేయ నవసరములేదు. మీ నిర్బంధమున నే కన్నెరికము వదల్చుకొంటిని. అని పలుకుటయు పరిహాసవచనముగాఁ దలంచి హేమ నడిగితిని. అదియు దాని మొగముఁ జూచుచుఁ జిరునగవుతో భర్తృదారిక బొంకులాడునదియాయని చెప్పినది. పో. పొండు. మీబాసలు మీకకాక యొరులకు తెలియవని పలుకుచు నింటికి వచ్చితిని. పెండ్లియూరక కేమిచేయును. సంబంధము నిశ్చయింపుడు. వేర వెదుకనేల? భూరిశ్రవునికొడుకు సహదేవునకే యిచ్చునట్లు శుభలేఖలు వ్రాయింపుడు అని చెప్పినది. అతండందులకు సమ్మోదించి యప్పుడ సిద్ధాంతుల రప్పించి ముహూర్తముల నిరూపించి సచ్ఛీలసంపన్నులగు బ్రాహ్మణుల నలువుర శుభలేఖలతో నాభూరిశ్రవు నొద్ద కనిపి పట్టణమంతయు నలంకరింప నాజ్ఞ యిచ్చెను.

(అంత నచట యుద్యానవనంబులో :—)

క. నలుపయ్యెఁ జూచుకంబులు
తెలుపయ్యె న్నాననము మేనితేజముతోడన్
వలమయ్యె నడు మతంగెను
వళు లాస్యప్రసూతి గర్భవతియై యొప్పున్.

అట్టి లక్షణంబులఁ బరీక్షించి యంతఃపురంబు గుజగుజలాడుచుండఁ దెలిసికొని హేమ స్వయంప్రభ కెఱింగించినది. పాలిండ్లు బిగువగుటయు, నొడలు బలుపగుటయు, భోజనము వెగటగుటయుఁ గనిపెట్టి యప్పలుకులు సత్యములని యొప్పుకొని రాజపుత్రిక యప్పుడే యొక పరిచారికం దల్లిని దీసికొనిరమ్మని పంపినది. రాజపత్ని యవ్వాచకమువిని యత్యాతురముతో నుద్యానవనంబునకు వచ్చినది. ఇప్పుడు స్వయంప్రభ యొకగద్దియపైఁ గూర్చుండి తలవంచుకొని వెక్కి వెక్కి యేడ్చుచుండెను. హేమ ప్రక్కను నిలువంబడి యేదియో చెప్పుచున్నది. అట్టి నందనం గాంచి రాజపత్ని యెదిరిపడుచు దరికరిగి పట్టీ! నీవిట్లు విచారించుటకుఁ గతంబేమి? నీ వెప్పుడును గంటఁ దడిపెట్టి యెఱుంగవుగదా? మణిహారము పోయినను నిన్నించుకయు నిందించితి కామే? నా హృదయము ఛేదించుచున్నది. నీ చింతాకారణము వడిగాఁ జెప్పుమని యెంత యడిగినను నక్కలికి వెక్కి వెక్కి యేడ్చుటయే గాని యేమియు సమాధానముఁ జెప్పినది కాదు. తలయెత్తి చూచినది కాదు.

అప్పుడు రాజపత్ని హేమం జూచి యిందలి కారణము నీకుఁ దెలియక పోదు. వడిగా నుడువుఁ మనుటయు నత్తరళాక్షి అమ్మా! మఱియేమియు నుపద్రవము లేదు స్వయంప్రభ స్వతంత్రించి చేసినపనికై చింతించుచున్నదని చెప్పినది.

రాజ:- అది యెట్టిదో వివరముగాఁ జెప్పుము?

హేమ:- మొన్న మీతో మనవి చేయలేదా? ఆ మాటలే నిజము. మీరు పరిహాస వచనములని త్రోసివేసితిరి.

రాజ:- ఏమీ! నాబిడ్డ భర్తను వరించినదా?

హేమ:- దుష్యంతుఁడు శకుంతలను వరించినట్లు గాంధర్వ విధానంబున వరించినది.

రాజ:- అట్టివాఁడు లభించెనా?

హేమ:- అంతకన్న నధికుండే.

రాజ:- ఏమి యావింత? రవ్వంతయైనను దెలియ నిచ్చిరికాదేమి?

హేమ:- అందులకే పశ్చాత్తాపముఁ జెందుచుంటిమి

రాజ:- వాని పేరెద్దియో చెప్పుము?

హేమ:- అద్వైత శివానందయోగి.

రాజ:- (శిరముపైఁ జేయిడుకొని) గిరిధర నాలయములో నున్న సన్యాసియా యేమి?

హేమ:- ఔను. అతఁడే!

రాజు:- ఔరా! చక్రవర్తి కడుపునంబుట్టి నాపట్టి చివరకు సన్న్యాసిం జేపట్టెనా? నావిధి కెన్ని పాట్లు వచ్చినవి. (అని విచారించును)

హేమ:- అతండు సన్న్యాసియని నిరసింపరాదు. రూపంబునను ప్రాయంబునను గంతు వసంతాదుల మించియున్నవాఁడు నీవు చూడలేదు. కావున నట్లనుచున్నారు.

రాజు:- అది మొదటినుండియు సన్న్యాసులలోఁ గలియవలయు ననియే పల్కుచున్నది. ఆ పలుకే నిజము చేసినది. పోనిమ్ము. చింత యేమిటికి?

మీకు దౌహిత్రుఁడు కలుగఁగలఁడు. అట్టి లక్షణములు గనంబడుచున్నవి. అందులకే యీచిన్నది వగచుచున్నది.

రాజు:- (సంతోష విషాదములతో ఱక్కున నవ్వుచు) వెర్రిపట్టీ! నీ చర్యలు విన నవ్వు వచ్చుచున్నదిగదా! అయ్యో! నీచరితము విని లోకులు పరిహసింపక మానరు.

అనుటయు నామాటవిని యత్తరుణీమణియుఁ బెద్దగా నేడువ దొడంగినది. రాజపత్ని తత్పరివేదనము విని సహింపనేరక గద్దము బట్టుకొని కన్నీరుఁ దుడుచుచు పట్టీ! మాటవరుస కట్లంటిని గాని నీకువచ్చిన కొదువ యేమియునులేదు. అగస్త్యునిఁ బెండ్లియాడిన లోపాముద్రవలె నీవును నమ్మహర్షితో సుఖింతువుగాక! నీవు విచారింప కుము. గర్భవతి వైతివి. మా కుల ముద్ధరింపఁగలవు. ఇంతకన్నఁ గావలసిన దేమి? ఈ మాటవిని పితృమంత్రియుం గోపింపక సంతసముతో నల్లుని దెచ్చికొని యింటం బెట్టికొనియెదము. అని పెద్దతనమ్ము బిగిమాని యా బాలిక మనోవ్యథఁ గొంత జల్లార్పఁ జేసె. హేమా! నీ మీఁదికి సహాయురాలవై యుందువు. ఆ తపస్వి యా గిరి దుర్గమున నుండ నేల? ఇంటికిం దీసికొని రమ్ము. రాజ్యభోగము లనుభవింపఁగలఁడని పలికినది.

ఆమాట విని హేమ అమ్మా! అమ్మహర్షి యమ్మరునాఁడే యిక్కడనుండి యెక్కడికో పోయెను. అని చెప్పుటయు [illegible] లెంకలంపవ లేమిటికి? ఈ దినము పుడమిఱేఁడు రెండుసారు లచ్చటికిం బోయి చూచి వచ్చెను. వారికి రుద్రాక్షములఁ గూడ కానుక నిచ్చిరి. పోనిమ్ము. మరలఁ జూచి రమ్మని పలుకుచు పుత్రి నోదార్చి రాజపత్ని తన యంతఃపురమునకరిగినది. ఆమె రాక వేచియున్న యింద్రమిత్రుఁడు సంతోషముతో భార్యం జూచి ప్రేయసీ! మనము పంపిన బ్రాహ్మణులు ప్రత్యుత్తరమును దీసికొనివచ్చిరి. భూరిశ్రవుఁడు సంతసించుచు మనము నిరూపించిన సుముహూర్తమునకు వత్తుమని వ్రాసియున్నాఁడు. ఇఁక మనము పెండ్లి ప్రయత్నములు చేయ వలయునని పలుకుచుండ నంతట చింతించుచు కన్నీరు దుడిచికొని యప్పల్లవపాణి యిట్లనియె.

ప్రాణేశ్వరా! మనము వైభవములకుఁ బెట్టి పుట్టలేదు. మన కన్నులు మంచివికావు. మన ప్రయత్నములు నిరర్థకములు. వినుండు కడుపునఁ బుట్టినది

గావున నేమనుటకు నోరాడదు. గాని స్వయంప్రభ స్వతంత్రురాలై కులపాలికా ధర్మముల విడనాడినది. తోచినంతయుం గావించినది. చెప్పినంతయుం జేసినది. నేను చెప్పినమాట పరిహాసమను కొంటిని. యథార్థమేనఁట. అని యా కథ యంతయు నామూలచూడముగా వక్కాణించినది.

మేదినీకాంతుఁ డావృత్తాంతము విని స్వాంతమునఁ జింతయు, వగపును, విషాదము, ప్రమోదము, పశ్చాత్తాపము లోనగు గుణంబులన్నియు నొక్కసారి జనింపఁ దెంపు సేయనేరక ప్రియకామిని కౌఁగిలి పెద్ది తడవు ధ్యానించి తనకుఁ దాన సమాధాన పరచికొని భార్యకిట్లనియె. స్వామీ! కర్మసూత్రగ్రంధితంబైన జంతువు దానిని దాటిపోవుటకు శక్యంబగునా? అది యెట్లు లాగిన నట్లు పోవలసినదే. మన మేమిచేయఁ గలము? పౌత్రి మొక్కు. అతండు మహానుభావుడని యానందింతము. దౌహిత్రుల ఫలంబు గలుగునని మరియుచము. అని చెప్పుచుండ రాజపత్ని యది యట్లుండె, భూర్త్రిక పునికి వార సంపితిమిగిదా యనకనికేమని చెప్పవలయును? ఈ యపకీర్తి మన యుపజీవము బాధించునుగదా! అందులకేమి చింతింపదగును యనిగిన సకల దాలోచించి ప్రస్తుతము సమయోచిత మూపితిసనుయు వెంటియుం చెలియఁ జేయుచునుండ రావలసినదని ప్రాయుంతుమని చెప్పి యట్ల గావించెను.

రాజపత్ని యర్థసంతోషముతో నాథా! అయోగి పూర్వజన్మంబున నెట్టి పుణ్యంబు గావించెనంట్టి నాపట్టి చేపట్టినది. ఇఁక చెట్టునీడల వసియింపనేల? మీరు పోయి సభాశోభమానముగా మనయింటికిం దీసికొనిరండు. లేనిచో సరివారు పరిహసింతురు తోఁచినంత కనాఘుండే మీరే చేయుటయుం దోచక ఏథిలేక సామ్మయునాఁడు తగు పరివారము సేవింప మహోత్సాహముతో నగ్నిపరిసరమున కరిగి యయ్యతికి నమస్కరించుచు స్వామీ! మిమ్ము నాకూఁతురు భర్తగా వరించినదఁట. మీరిందుండనేల? పీటిలోనికి రండు. ఉద్యానవనము తపోవన మగుంగాక యని కోరిన నతండు రాజా! నీ కట్టియభిప్రాయమున్నచో నిఁక ద్రోసివేయనేల? ఇదిగో? వచ్చుచున్నాఁడ నని లేచి తన్ను దిష్టంబగు నందలమెక్కి యధిక వైభవముతో నగరుఁ బ్రవేశించెను.

అని యెఱింగించి వేదపుత్రుఁ డించుటయు మణిసిద్ధుఁ డవ్వలి కథ యిట్లు సంతరోపసథంబున సిట్లని చెప్పం దొడంగెను.

అరువది నాలుగవ మజిలీ

ఉ. అలయుచుఁ జెంద్లియన్న ఏని యాజ్యము వోసినపలి ఫోలు నీ
రలుక సహించి మంచెనున్నపౌత్మజ నోజుఁ దసంతవచ్చి న
న్నరసికొనంగ నేసి తప్పుగా? నెరవాంచున గద్దనిగొల్ల నే
ర్లల నినుము ప్రభావములు మూసు పసంగ నెరింప నమ్మగన్.

అని పరిహాసమాడిన మిత్రునితో

చ. అమరగమున్న శంకరునియంతటివాఁడల బ్రహ్మచారి రూ
పము ధరియించి పార్వతిఁ గృపామతిఁ గైకొనఁడే! సుభద్ర న
య్యమరవరాత్మజుండు మహాయతియై గయిపట్టలేదె త
త్క్రమమున సింద్రమిత్రుని సుతన్ వరియించితి నెనుదప్పొకో.

అని చావడిలోఁ గూర్చుండి సహదేవుఁడు వసుమిత్రుఁడను మిత్రునితో సంభాషించుచుండ నొకపరిచారికవచ్చి రాజపుత్రా! నీసహోదరి సావిత్రి మిమ్ము లోపలికి రమ్మన్నది. వేగిరంవని పిలచిన నతం డిప్పుడేవత్తు నిందుండమని వసుమిత్రునకుఁజెప్పి యంతఃపురంబున కరిగి చెల్లెలింగాంచి గారవించి కుశలంబడుగుటయు నక్కలకంఠి యిట్లనియె.

అన్నా! నీవరిఁగి కొంచెముకాలమైనను యుగాంతరము లయినట్లున్నదిగదా? ఎందెందుఁ దిరిగితివి, ఏమేమి వింతలంజూచితివి. తలచిన కార్యము నెరవేరినదా? సవిస్తరముగా నుడువుమని యడుగుటయు నారాజపుత్రుండు నవ్వుచు నిట్లనియె. సోదరీమణీ! నీ యాలోచన వడువున నడిపించిన కార్యమేల సాఫల్యము గాకపోయెడిది. వినుము నీతోఁ జెప్పియొక్కరుండ పురమువెడలి కతిప్రయాణంబుల నా సిరివస్తపురంబున కరిగి యారాజపుత్రిక చారిత్రము దెలిసికొనుచు గొన్నిదినము లుండుంటి. ఆ వాల్గంటి పీఠాపతి వీణ విఱుగఁగొట్టినది మొదలు పట్టణ ప్రజలెల్ల నప్పల్లవపాణి యికఁ బెండ్లి యాడదు. సన్యాసులలోఁగలసి పోఁగలదని నిశ్చయించుకొని యుండిరి. దానిచేష్టలును నట్లేయున్నవి. ఆమీనేక్షణ చర్మసన్నిభం [illegible] యున్న యీ ప్రయత్నములుఁ జేసితినిగాని యేమియు ఫలము లేకపోయినది. అప్పుడే నీ కాయుఁ దరమ్ము వాసి యంపితిఁగదా? పిమ్మట నీవు పరిచారిక గారికింబంపి చేయవలసిన కర్తవ్యములు బోధించితివికదా? అంతలో దైవికముగా నామిత్రుండు వసుమిత్రుండనువాడు నాకన్నులంబడియెను. మేమొండొరులము గొఁగలించుకుని మా సమాచారములం దెలిసికొంటిమి. పిమ్మట నీవు చెప్పిన యుపాయంబునకు మిక్కిలి సంతసించుచుఁ దానుకూడ సహాయముఁ జేయుదునని వాగ్దానముఁ జేసెను.

అప్పుడు మేము గూఢముగా నారచీరలును జపమాలలును, రుద్రాక్షమాలికలు కమండలువులు లోనగువస్తువులెల్ల సంగ్రహించి యాప్రాంతమందున రత్నకూటశైలపాదంబున వెలసియున్న స్వయంప్రభాదేవి యాలయములో వసియించి యోగివేషము వైచుకొంటిని. శారికను యోగినీవేషము వైచితిని. వసుమిత్రుండు పీటిలో నుండి యచ్చట జరిగినవర్తమానములన్నియుఁ దెలిసికొని యెప్పటికప్పుడువచ్చి మాతోఁజెప్పునట్లు నియమించితిని. అతండుమిగుల బుద్ధిమంతుండగుట సంగీతపు [illegible] లలో సన్యాస [illegible] లో నగరులో జరుగు విశేషములన్నియుం [illegible] వచ్చి [illegible] ముందుగనే మాకుఁ దెలియఁజేయుచుండెను. దైవసహాయము [illegible] నెరవేరసాగెను. పీఠాపతివలనం [illegible] మణిహారము [illegible] కార్యమును [illegible]

ప్రధానసాధనమైనదిగదా? కాంతయు మంచి నేర్పుతోఁ దనపాత్రకుఁదగిన చర్య లద్భుతముగా నడిపినది. ఇఁక జెప్పనది యేమున్నది. క్రమంబున నారాజపుత్రిక మా షడ్వ్యూహంబులోఁబడి నన్ను వివాహమాడినది మూఁడుదినములు మా యుద్ధమేయున్నది. అంతలో రాజకింకరులు వీణాపతింబట్టి తీసికొనివచ్చిరి. అది నన్నె బంగిసపగుట మాగుట్టు బైలఁబడునను తలంపుతోఁ నా రాజపుత్రిక యింటికిఁజనిన వెంటనే మా వేషములు దీసివేసి విడివడిగానిచ్చటి కరుదెంచితిమి. ఇదియే జఱిగిన వృత్తాంతమని యా కథ యంతయు సొంతముగా వక్కాణించెను.

ఆయ్యుదంతమువిని యక్కాంత మిక్కిలి సంతసించుచు అన్నా ఈ నడుమ నొకవిశేషముజరిగినది వినుము. ఇంద్రమిత్రుఁడు తనకుఁదురుస్వయంప్రభను నిచ్చి వివాహముఁ జేయుటకు ముహూర్తము నిశ్చయించి శుభలేఖల నంపుటయు నేను మన జనకుని ప్రోత్సాహపరచి యంగీకరించితిమి. ప్రత్యుత్తరమును వ్రాయించితిమి. వానికిబదులు ప్రస్తుతము ముహూర్తమునిలిపినట్లు పత్రికలు వచ్చినవి. అందలి కారణ మేమియో తెలియవలసియున్నది. యతి వేషము ధరించి నీ వరిగితివని వా రెఱుంగ లేదుగదా! అని యడిగిన నతం డాలోచించి యా రహస్యము వారి కేమియుం దెలియదు. అందులకు వే రెద్దియేని కారణ ముండవచ్చును. మరియు మేము వచ్చిన తరువాత నచ్చట జరుగువిశేషములం దెలిసికొని రమ్మని వసుమిత్రుని మిత్ర నొక్కని నంపించి వచ్చినారము. అతండు వచ్చిన నంతయుం దెలియగలదని పలికెను.

కపటశివానందయోగి కథ

అట్లు మాట్లాడు చుండగనే యొక పరిచారిక వచ్చి రాజపుత్రా! వసుమిత్రుని మిత్రుఁడు వాకిట నిలిచియున్నవాఁడు. మీతోఁ జెప్పవలసినమాట లవసరములై యున్నవట యని చెప్పిన సంభ్రమముతో సహదేవుండుచెల్లెలినిలోపలికంపి వాని నచ్చటికిఁ దీసికొని రమ్మని చెప్పెను. తదానతి వసుమిత్రుఁడును, మిత్రుఁడును లోపలికి వచ్చిరి. మిత్ర మిత్రుఁడు రాజపుత్రుని మన్ననల నానందించుచు దేవా! లోకములో వంచకులు పెక్కండ్రుకలరు. తాకుఁదున్న నాసి తలఁ దన్ను నన్న వాడుక యదార్థమై యున్నది. మనము రాజపుత్రికను వంచించితిమి. మనల నొకఁడు మరియొకఁడు వంచించుచున్నాఁడు వినుండు. మీ వెడలిన మరునాఁడే యెవ్వరివాఁడెవ్వఁడో మనగుట్టుఁ దెలిసికొనియున్నవాఁడు కాఁబోలు. మన వలె ప్రాంతమందు బారవైచిన జటావల్కలముల సంగ్రహించి శివభక్తనే యతి వేషధారియై యొక యాడుదానికి యోగిసివేషము వైచి యా మంటపములోఁ గూర్చుండి జపముఁ జేసికొనుచున్నటుల నటించుచుండెను.

అమరునాడు నేనేమిటికో యచ్చటికిఁ బోయినంత బారిచువురు గనంబడిరి. మీరు మరల వచ్చిరాయని భ్రాంతినొంది దాపునకుఁబోయి చూచితిని. వేషము

లవియేకా నిరూపము లవికావు. అది రహస్య స్థలమగుట మరియొక తపస్వు లచ్చటికివచ్చి జపముఁ జేసికొనుచుండిరని తలంచితిని. కాని జటావల్కలాదులు మనము సంపాదించినవగుట గురుతుపట్టి వారును వాంగికులేయని నిశ్చయించి యా రహస్యముం దెలిసికొను తలంపుతో నా ప్రాంతమందే తిరుగుచుంటిని. వారును మీవలెనే సామాన్యులతో మాట్లాడక మౌనవ్రతమే యవలంబించిరి.

మరికొన్ని దినముల కమ్మహారాజు దైవికముగా రత్నహారము దొరకెనని వార్త విని సంతసించుచు నక్కపటయోగివద్దకరిగి కృతజ్ఞతఁ జూపి రత్నములతోఁ గూర్చిన రుద్రాక్షమాల యొకటి వాని కిచ్చెను. అయ్యారే! ప్రశ్న మొకఁడు చెప్పఁ గానుక మఱియొకనికి లభించినదిగదా! తరువాత నే యా భూపతి కూఁతునకు వివాహ ప్రయత్నముఁ గావించి మీ తండ్రిగారికి శుభలేఖలం బంపెను. అంతలో స్వయంప్రభ గాంధర్వవిధిని యతి కుమారుం బెండ్లియాడినట్లును గర్భవతియైనట్లును విని ప్రస్తుతము తరలిరావలదని యిక్కడి కుత్తరము వ్రాయుచు నామాయావియే తనకల్లుఁడని నిశ్చయించుకొని యా కొండదండ కరిగి యా యోగినితోఁ గూడ వాని నందల మెక్కించి యింటికి గొనిపోయెను. మఱియు నమ్మరుసటి దినంబునఁ బౌరులకెల్లఁ దెల్లమగునట్లు భద్రగజంబుపై నాటక్కరి నెక్కించి మేనంతయు బంగారుమయముగా నలంకరించి యూరేగింపుచుండిరి. పౌరులెల్లను సర్వాద్భుత ప్రభావ సంపన్నుండగు యోగియాతఁడే యనుకొని దేవునికివలె మంగళారతు లియ్యఁదొడంగిరి.

అక్కటా! ఆ యుత్సవ మంతయు గన్నులారఁజూచి యోర్వఁజాలక చేయునది యేమియునులేక వేవేగమ పరుగెత్తి వచ్చితిని. దేవా! మనము నాటిన వృక్షము వానికి ఫలములిచ్చుచున్నది. బలిష్ఠుండగు వాఁడె స్థిరపడగలఁడు. ఏదియో ప్రతీకార మొనరించి వానిం ద్రోసిపుచ్చి యా వైభవము మనమ యనుభవింపవలయునని యతండా కథనంతయుం జెప్పెను.

అప్పుడు వసుమిత్రుండు పక్కున నవ్వుచు మిత్రమా! వాఁడెవ్వఁడో నీపై వాఁడుగదా! మంచి యుపాయ మాలోచించెనని పల్కుచుండ సహదేవుం డేమియుం దోచక కళవరమందు దెందముతో చెల్లెలి కవ్విధ మంతయు నెఱింగించెను. నిపుణమతియగు నా యువతి యా కథవిని అన్నా? మించినదేమియును లేదు. తొందర పడకుము. స్వయంప్రభ గర్భవతి యయ్యెనని వింటిమి. ఆ సతి దృఢవ్రతగదా? ప్రేమయు బుద్ధిమంతురాలు. విమర్శింపక తొందరపడువారుకారు. మరియు నీ వొక యుత్తర మిట్లు వ్రాసి పంపుము. కార్యసాఫల్యమగునని చేయఁదగిన కృత్య మంతయు బోధించి సంతోషముఁ గలుగ జేసినది.

అతండప్పుడే యొక యుత్తరమువ్రాసి వసుమిత్రుని మిత్రునికిచ్చి పంపెను. ఆగంగా పిదపఁగొని యతి రయంబున గిరిదుర్గమున కరిగి యుద్యానవనద్వార సోపానములఁ గాచియుండి దైవికముగా బండియెక్కి యెక్కడకో పోవుచున్న ప్రేమ

వార్త విని యా బాలా బండిలోఁ బడవైచెను. హేమయు నా చీటిఁ జూచి బండి నిలిపి యా చీటివిప్పి యిట్లు చదివినది. ప్రేయసీ! నీవు గర్భవతివైతివి. ఇప్పుడు నీ యిష్టము నకు విసిమయముగా నందుండ లేనిపోయితిని నేనిప్పుడు గోత్రయోగములం దెలిసికొన హిమవత్పర్వత ప్రాంతవనములయందున్న మా గురువులకడ కరుగుచున్నవాఁడ. వెండియు శీఘ్రమమే రాఁగలను. నీ కుమారునెత్తుకొని దీవింతు, ముద్దుపెట్టుకొనియెద. ఆ బాలుఁడే నీ తండ్రి రాజ్యమున కధికారి. మనము ఆ తపోవనమున కరుగుదము. విచారింపకుము. ("అద్వైత శివానందయోగి")

అని యున్న యుత్తరము ముమ్మారు జదివి విస్మయముఁజెందుచు బండి వెలుపలకుఁ దొంగిజూచి యా చీటినిచ్చినవా రెవ్వరని యడుగుటయు నందున్న యతండు అమ్మా! నేను. నేను అని బదులచెప్పెను. నీకీ యుత్తర మెవ్వ రిచ్చిరని యడిగిన హేమతో అమ్మా! వినుము. కొన్ని దినముల క్రిందట నేను రత్నకూటగిరి ప్రాంతమున కరిగితిని. అందు స్వయంప్రభాదేవి కోయిలలోఁ దపము జేసికొనుచున్న యోగి యమ్మగారితోఁగూడ నెక్కడికో పయనము సేయుచు శకునము దీర్చిన నా మొగ మెగా దిగా జూచి యోరీ నీ దేయూరని యడిగెను. నేను వెఱచుచు చేతులు జోడించి స్వామీ! మా కాపురము గిరిదుర్గపురమే. మేము కాపు వారమని చెప్పితిని. అప్పుడాయన యొక్కింత తలయెత్తి యాలోచించి యోరీ! రాజపుత్రిక స్వయంప్రభ నెఱుగుదువా? దాని సఖురాలు హేమ పేరు వినియుంటివా యని యడిగెను.

స్వామీ! ఇరువురపేరులు వినియుంటి. పరిచయమాత్రము లేదు. నా చేయవలసినపని యేదియేని యుండినఁ జెప్పుడు గింకరుండనై శ్రద్ధాభక్తులతోఁ జేసి కృతకృత్యుండ నయ్యెదనని యతివినయముతో బ్రార్థించితిని. అప్పుడాయన మరే మియును లేదు. ఈ యుత్తరము హేమ కందియ్యవలయును. సమయమునగని యుపాయము చేసికొని యిత్తువేని నిన్నుఁ వృద్ధిఁబొందునట్లు దీవించెదను. వలసిన సంతసించుచు స్వామీ! తప్పక నది యామెకీయఁగలను నన్ను దీవింపుడని పలుకుచు నీ యుత్తరముఁ బుచ్చుకొంటి. ఆయోగియు నామెయు నుత్తరముగాఁ బోయిరి. నాటంగోలె నే నిమిత్తము తిరిగి తిరిగి విసిగిపోయితిని. నేను నా పుణ్యంబునం గనంబడితిరని చెప్పెను.

ఆ మాటలువిని ఓహో! నీకు పారితోషిక మిప్పించెద నీ విచ్చటనుండుము. వొమ్మని పలుకుచు హేమ బండి వెనుకకు మరలించి రాజపుత్రికయొద్ద కరిగినది. స్వయంప్రభ హేమంజూచి యేమే! ఇంతలోనే వచ్చితివేమి? అమ్మగారిఁ జూచి రమ్మంటినిగదా శకునము కాలేదాయని పలుకుటయు నమ్మగువ యాశ్చర్యముతో కాంతా! వింతలు వినఁబడుచున్నవి, ఈ పత్రికం జూచికొమ్మని చేతికిచ్చెను.

రాజపుత్రి యా యుత్తరముఁ జదివికొని యవ్వల్లో! ఇది మిక్కిలి

చిత్రముగా నున్నదే? మఱియ వైరాగ్య నాటకమున కిది విదూషక వేషాభినయ ప్రదర్శనమె గాఁబోలు. మరి యా యూరేగింపు యోగి యెక్కడనుండి వచ్చెను. నీవు వేగఁబోయి యతనిఁ జూచిరమ్ము. అంతయుం దెలియఁగలదని పలుకుటయు హేమ వెండియు బండియెక్కి రాజభవనమున కరిగినది

అందు రాజపత్ని హేమంజూచి స్వయంప్రకాశ భర్తంజూచి రమ్మని నిన్నుఁ బంపినది కాఁబోలు. ఆయన రూపము కంతు వసంతాదుల మించియున్నదని పొగడితివె? చాలుచాలు. సామాన్యులలో హీనుఁడు. మాట్లాడినం దప్పుగదా? స్వయంకృతాపరాధమునకు శిక్షలేదు. ఆ గదిలో నున్నవాఁడు చూచిపొమ్ము. అని పలికినది.

అప్పుడు హేమ యామెయొద్ద నేమాటయుఁ బలుకక వెనుకకు మెల్లగా నా యోగియున్న యింటిదాపునకుం బోయినది. అప్పుడతం డా యింటిలో రత్న వేదికపై గూర్చుండి యిరువురు తరుణులు వింజామరలు వీచుచుండఁ గన్నులు మూసికొని తావళముఁ ద్రిప్పుచుండెను ముందొక యోగిని కూర్చుండి యున్నది. ద్వారదేశమున నిరువురు రాజభటులు కాపలియుండిరి. హేమం జూచి రాజభటులు మెల్లగా రమ్ము సద్దుజేయ వద్దని హస్తసంజ్ఞఁ జేసిరి.

ఆ మాటవిని నవ్వుచు స్వయంప్రకాశ సఖురాలు హేమయనునది దర్శనమునకు వచ్చినదని చెప్పుము. అని పలుకుటయుఁ బ్రతీహారు లయ్యోగిని కత్తెరం గెరింగించిరి. ఆమెయు బ్రవేశమునకు సెలవిచ్చినది. హేమ లోపలికిఁబోయి నమస్కరించినది. ఆతండు కన్నులు మూసికొని తెరవక యట్లే జపమాలం ద్రిప్పుచుండెనుగావున హేమం జూడలేదు. హేమ యట్లే నిలువంబడి యతనివంక మెగాదిగఁ జూచి తొంటియోగి కాడని నిశ్చయించినది. అంతలో నతండు గన్నులు దెఱచి హేమను గూర్చుండుమని కనుసన్నఁ జేసెను.

హేమ స్వామీ! నన్ను మీరు మఱచిపోయితిరా యేమి? నా పేరు హేమయండ్రు. నాఁడు రాత్రి లికను గురించి కోవెల వెనుక పెద్ద తడవు నాతో మాట్లాడిన విషయము జ్ఞాపకమున్నదియా? అని యడిగిన నతండట్లు జరిగినదిగాఁ దలంచి అవును. మాట్లాడితిని. జ్ఞాపకమువచ్చినది అనిచెప్పెను. స్వామీ! మీ రూపము వెనుకటికంటె చాలమారినది. సుడీ! ఈ యోగిని నన్నెరుంగ నట్లూరకున్న దేమి? నాయొద్ద మౌనముద్రవిడిచి వెనుక మాట్లాడినవి కాదా! యనుటయు నతండు హేమా! మేము నీ సఖురాలి గురించి సంసార ప్రసంగములో దిగవలసి వచ్చినది. అందువలన జ్ఞానవాసనకగ్గి లోకవాసన బలియుచున్నది. తేజము కొంతయుఁదగ్గుటకుఁ గారణ మదియే సుమీ! మఱియు వచ్చిన వారితోనెల్ల మాట్లాడుచుండిన తపంబున కంతరాయమని వెనుకటికంటె మౌనముద్ర నెక్కుడుగాఁ గావించి [illegible]ను. అని యేదో చెప్పెను.

స్వామీ ! మీరు నా తెలివితక్కువ మూలమున సంసారములో దిగితిమని పలికితిరి. అది నిజము. మీమూలముననే నా సఖురాలు సంసారములో దిగినదని పరిహాస మాడినది. ఆ మాటల కతండు నవ్వుచు హేమా ! మీరు మిగుల ప్రౌఢురాండ్రు. నాగరకలు. మీతో మేము సమముగా నుత్తరము చెప్పగలమా ? అనుటయు నది స్వామీ ! మా ప్రౌఢిమ యిప్పుడేమి తెలిసికొంటిరి. రేపు మా యుద్యానవనములోఁ బ్రవేశించినపుడు చూతురుగాక. అని మఱొక్కతె చెన్నయో యాడి నేనా స్వయంప్రభ కాంతరంగిక సఖురాలను నీగుట్టు బయలఁ బెట్టనులెండి. రహస్య మేదియేని యున్నఁ జెప్పవచ్చుననుటయు నతం డించుకఁ గొంకుచు నిట్లనియె

హేమా ! మేము తపోధనులము. పెద్దగాఁ బలుకఁ జాలము. రెండు దినములలో నవ్వుటకే నవ్వుచున్నాము. గావున నిప్పుడు చెప్పవలసిన దేమియు లేదని పలికెను. పిమ్మట హేమ యటఁగదలి యుద్యానవనమునకుఁ బోయి స్వయంప్రభతో నిట్లనియె సఖీ ! మనల వంచించుట కెవ్వఁడో మాయావి యతివేషము వైచికొనియెను. మాటాడి చూచితిని. మాటలను రూపములును భావములును చాల విపరీతముగా నున్నవి. అమ్మగారువారు రూపమున కాంక్షింపనది, మన ముత్తరము దానితో నింత విమర్శింపక పోవుదుముగదా ? మన మిప్పటి యోగి యా యోగి కాదని చెప్పిన నయ్యగారికిఁ గోపము వచ్చును. నమ్మించుటయుఁ జాలకష్టము ముందు ముందు దెలియపరచెదము గాక వంచకులఁ గపటమున మరల వంచించుటయే లెస్స. ఇప్పుడేమియు మాట్లాడవద్దు. ఇట్లు చేయుదుమని చెవిలో నేదియో చెప్పినది. ఆ మాటలువిని యాబోటి కానిమ్ము. నీవు బోధించినయట్లు చేయుము. నన్ను సంసారనాటకములో వేషము వేయించితివిగదా యని పలికినది. అందులకు దగిన సన్నాహమంతయు హేమ యమర్చినది.

మఱిరెండుదినము లరిగిన వెనుక నా యోగి నందలముపై నెక్కించి యా యుద్యానవనములోఁ బ్రవేశపెట్టిరి. అప్పుడు హేమ సఖులతో నెదురుగావచ్చి యొకయింటిలోనికిఁ దీసికొనిపోయి యిదియే వరుండు గదియని చెప్పినది అందు వ్యాఘ్రాజినములు, దర్భాసనములు, కమండలువులు వల్కలములు పెక్కువసరింపఁబడి యున్నవి. ఆ గదిలో నొకమూల నినుపదిక్కములతోఁ జేయఁబడిన మంచము మీఁదఁ బులితోలు పరుపఁబడియున్నది దానిఁ జూపుచు నిదియే తమకు శయనస్థలమని చెప్పిరి.

మరియు నారేయి స్వామీ ! నేఁడు నూతన శయనోత్సవము జరుపవలసి యున్నది. మా రాజపుత్రికను మిమ్ములను నేకశయ్యయందుఁ గూర్చుండఁ బెట్టి చేరియుండరు వేడుకపనులుగావింతురు. అందులకు మీరు కినియరుగదాయని యడిగిన నతండు రాజపుత్రిక తనశయ్యకు వచ్చినం జాలునని సంతోషముతో [illegible]

మేము మాత్రము పట్టి ఛాందసుల మనుకొంటివా యేమి? సరసముల నెఱింగినవారమే? మీ యిష్టమువచ్చిన వేడుకలు గావింపుఁడు. కోపమించుకయుం జేయనని చెప్పెను.

అప్పుడొక్క దాసీకన్యక సలంకరించి దీసికొనివచ్చి మంచముపైఁ గూర్చుండఁ బెట్టిరి. ఆ యతి రెండవదెసఁ గూర్చుండెను. పిమ్మట వధూవరులచే ముందుగ గంధముఁ బూయించిరి. తరువాత నొక ధూర్త బావగారూ! మీ జడ లంటించుకొని యున్నారేమని పలుకుచు జడలు లాగినది. అవి చేతిలోనికూడి వచ్చినవి. మరియొక్కతె యీ గడ్డము జటలవంటిదే కాఁబోలునని లాగినది. వేరొకతె పంక్కలము చించినది. ఇంకొకతె ముక్కు గ్రుచ్చినది. ఒకతె గోమయోదకముఁ జల్లినది. ఒకతె యుమిసినది. అతండు పెద్దతడవు దనుకఁ బరిహాస కృత్యములని తలంచి యతియిష్టమున నా చర్యల సహించుకొనుచుండెను. అవి క్రమక్రమముగా ముదిరి ప్రహారణములుగా మారినంతఁ దాళలేక అయ్యో! అయ్యో! ఇదియేమి హాస్యము ఇదియేమి వేడుక? రాజపుత్రికయే మరియు బాధించుచున్నదే? నిలువలేను రక్షింపుడు. రక్షింపుడు పోయెదను, పోయెదనని యరచుచు మంచము దిగి యిటు నటు పరుగిడుచు కేకలు పెట్టుచుండెను. ఆ రోదన ధ్వనివిని రాజపుత్రిక హేమను నట్లు చేయవలదని మందలించినది.

అప్పుడు హేమ ధూర్తాంగనలతో వలదు వలదు. ఇఁకనూరకుండుడు. అయ్యగారికి హాస్యరసము తెలియదు. కోపము చేయుచున్నారని పలుకుచు స్వామీ! మీరు త్రికాలవేదులుగదా! నేఁడిట్టుల జరుగునని తెలియదాయేమి? ఒకదినము హాస్యమునకే మీరిట్లు భయపడుచున్నారే? ఇంతకన్నఁ జేయదగిన రహస్యములు చాలఁ గలిగియున్నవి. వానికెట్లు తాళగలరని యడిగిన నతండు వివర్ణుండై యిట్లనియె.

అబ్బా! ఈ దెబ్బల నెవ్వఁడు తాళఁగలఁడు. నాకు రాజపుత్రిక యక్కరలేదు. నావారి నన్నుఁ బోనీయుఁడని బ్రతిమాలుచున్న హేమ అన్నన్నా! మా రాజపుత్రికం బెండ్లియాడి విడచిపోవుదువని నమ్మియుంటిమా? నిలు నిలుమని యదలించినది. ఆ రాత్రి అతనికి కాళరాత్రివలె భయంకరమై తోచినది.

అని యెఱింగించుటవరకు వేళ యతిక్రమించుటయు నవ్వలి కథ మణిసిద్ధుండు తదనంతరావసథంబున నిట్లని చెప్పఁదొడంగెను.

అరువది రెండవ మజిలీ కథ

అమ్మో! స్వయంప్రభాదేవి వరకాంతుం బట్టియు మనపట్టి యిట్టి నిష్ఠురపు నింద పాల్పడుచున్నదేమి? కొన్ని దినములు పెండ్లియే యాడనని బాధపెట్టినది. తరువాత సన్యాసిని పెండ్లియాడితినని చెప్పినది. ఆ మాటనమ్మి మనము యోగిని భోగినిఁజేసి తీసికొని వచ్చితిమి. వానింజూచి తాను వరించిన సన్యాసి వీఁడు కాఁడు మఱియొకండని యిప్పుడు తెలియఁజేయుచున్నది. ఆ తగవట్టుండ మంత్రిపుత్రుని సముద్రునికి దీసికొత్తుమని పత్రికల వ్రాసితిమిగదా? అతండు మన

యుత్తరము నిజానిజంబులు విమర్శింపక దన కూఁతుం బెండ్లి కూతుం జూచి పొమ్మ్లా డుటకు మన పీటికిం బంపుచున్నాఁడఁట, ఇంతకు ముందే యా పత్రిక వచ్చినది. ఇప్పుడు మనమేమి చేయఁదగినది. సీ? ఆఁడుజాతి పాడుజాతికదా? అందువలననే వీనికి స్వతంత్రమీయఁగూడదని ధర్మశాస్త్రవేత్తలు వ్రాసియున్నారు. నే నా యోగిని స్వయంప్రభాదేవి కోవెలమంటపములో నుండఁగా జూచి రుద్రాక్షమాలికఁ గానుకగ నిచ్చితిని. అతం డితండు కాఁడని నేమి చెప్పఁదగినది. స్నేహపాశము నా హృదయమునఁ బెనఁగొని కదలనిచ్చుట లేదు. ఇదియే మఱియొకరైనచో నెంతపని నైనఁ జేయుదునని యలుకతోఁ బలుకుచున్న ప్రాణనాథు నోదార్చుచు మనోహరిణి యిట్లనియె నాథా? దాసికర్మ మట్లున్నది కనుక మీరట్లు నిందించుచున్నారు. అది యే పాపము నెఱుంగదు. అది వరించిన మహర్షిరూపవంతు డనియుఁ దేజశ్శాలి యనియు [illegible] మొదటనే నాతోఁ జెప్పినది నడుమ వీ డెక్కడనుండి వచ్చెనో తెలియదు. ఆ విషయము విమర్శింపక యూరక దాని నిందించుచున్నారు అది [illegible] అవమానము సహించునదికాదు. [illegible] యది [illegible] మహర్షి యని [illegible]కరించినది. గర్భవతియైనది [illegible] యిచ్చినది. నెమ్మదిగా విమర్శింతుముగాక. [illegible] కూఁతురు వచ్చెనేని మర్యాదగా స్వయంప్రభయొద్దకే యంపుదము. ఈ వృత్తాంత మక్కడనే తెలిసి [illegible] యచ్చెలువ వచ్చినదానిఁ జూపగలదు దీనికింత వ్యాఖ్యానము సేయనేల యని భార్య పలికిన మాటల్ల ఖండు [illegible] మాట చెప్పక యట్లే చేయుటకు నిశ్చయించెను.

ఆ మఱునాఁడే సావిత్రి వచ్చినదను వార్త [illegible] స్వయంప్రభకుఁ దెలియఁ జేయుచుఁ గొందరసుందరుల నెదురఁబంపి యెంతయేని గౌరవముఁ గావింపఁజేసెను. స్వయంప్రభయుఁ దండ్రిపంపిన యుత్తరముఁ జదివికొని [illegible]మతోఁ [illegible] యుద్యాన వనమున కరుదెంచెను. సావిత్రి యెదురు వోయి [illegible] [illegible] [illegible] యాలింగనముఁ జేసికొని [illegible] [illegible] ప్రశ్నలు చేసికొనిరి.

సావిత్రి స్వయంప్రభ సౌందర్యాతిశయమునకు [illegible] [illegible]. సఖీ! నీ చారిత్ర [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మాతండ్రి నీవు [illegible] [illegible] నీ పంశమెల్ల నీకతంబున విఖ్యాతి నొందగలదని [illegible] [illegible] నిప్పటి నభినయించుచు స్వయంప్రభ [illegible] [illegible]. [illegible] సావిత్రితోఁ బ్రియసఖీ! నీ [illegible] [illegible] సుగుణంబుల పేటికయగుట కేమియు సందియములేదు. ఆమెకు

వైరాగ్య ప్రవృత్తి చిన్నతోఁ బెట్టంబడినది. ఈమె పుట్టినదిగోలె తండ్రి పెండ్లి చేయవలయునని ప్రయత్నము సేయుచుండెను. ఈమెకు సంసారమునం దిష్టము లేక పెండ్లి యాడనని పల్కుచుండునది. నీయన్నగారి చిత్రఫలకము నీవప్పుడుచూచి యతఁడే నామెకుం దగినవాఁడని మాత్రేయితోఁ జెప్పితిని. దానినే యాయన మీకు శుభలేఖ వ్రాసెను. అది యట్లుండఁ గన్నెరికము వదలుటకై తలిదండ్రు లెరుంగ కుంతి రాజపుత్రిక యొక మునికుమారుం బెండ్లియాడినది. ఇప్పుడా మాటవిని వారు మీకేమి వ్రాయుటకు తోచక సిగ్గుపడుచున్నారు. ఇదియే యిక్కడి వృత్తాంతము.
తల్లి : ఈమె మహర్షి పత్ని కావున మీకు వంద్యురాలని యప్పటికిఁ దగినట్లామెతో మాట్లానది.

ఆ మాటలలో గొన్ని వినిపించుకొనిన యట్లభినయించుచు సావిత్రి
హేమా : నా సహోదరుఁడు రూపమున మన్మధుండైనను విద్యల బృహస్పతియైనను శ్రీశుకుండువోలె చిన్ననాటంగోలె వేదాంత వార్తాశ్రవణాసక్తిఁ గలిగి తండ్రి పెండ్లి యాడుమనిన వినుపించుకొనక మే మెరుంగకుండ సన్యాసులలోఁ గలసి హిమవత్పర్వత ప్రాంతములకరిగి తిరిగి తిరిగి జడలు పెంచికొని నారబట్టలు ధరించి మొన్ననే యింటికి వచ్చెను. మా తండ్రి మిగుల సంతసించుచు నిఁక పెండ్లి చేసి విడిచినం గాని వీని వైరాగ్య ప్రవృత్తి మానదని నిశ్చయించుచుండ నింతలో మీ తండ్రిగారు వ్రాసిన శుభలేఖ వచ్చినది. అందులకు సంతోషింపుచు పెండ్లియాడెదవాయని వానినడిగిరి. నా సోదరుండు నవ్వుంచు నాకు మునుపే పెండ్లియైనదనియు నా భార్య యిక్కడనో యున్నదనియు నిఁక నాకుఁ బెండ్లి యక్కరలేదనియుఁ జెప్పినంత నది వేదాంత ప్రవృత్తియని నిశ్చయించి మా తండ్రిగారు వానికి బలవంతముగా బెండ్లిజేయఁ దలచికొని యున్నారు.

నీ గుణంబులు వాని గుణంబులతోఁ దులదూఁగఁగలవని యింతగాఁజెప్పు చున్నాను. మీ తండ్రితోఁజెప్పి శుభముహూర్తము వేగముగాఁ బెట్టింపుమని పలుకుటయు హేమయు స్వయంప్రభయు నొండొరుల మొగములు చూచుకొనుచున్నారు. అప్పుడు సావిత్రి హేమతో జనాంతికముగా బోటీ! నా మాటలకు మీరేమియు ననుకొను చున్నారు. సందియమేదేని గలిగిన నడుగవచ్చుననుటయు హేమ కామినీ! మరేమియును లేదు మా రాజపుత్రిక వరించిన యోగి మీ యన్నగారేమోయని సందియపడుచున్నాము. తెలియఁ జెప్పఁగలవాయని యడిగిన సావిత్రి యిట్లనియె.

హేమా: మీ సందియములు తీర్చినట్లేయున్నది. భగవంతుడు విచిత్ర సంఘటనను గావించుచుండును. అద్వైత శివానందయోగి యను పేరు పెట్టుకొనియే మాయన్న దేశాటనము జేసెను. తెలిసినది. తెలిసినది. నీను [illegible] వలయును [illegible] పెండ్లి చేయుటకు నిశ్చయించితిమి. యిప్పుడా [illegible] యున్న నవ్వుచు [illegible] పెండ్లియాడి యుంటిని యని యుత్తరము చెప్పెను. [illegible] మాకేమియు

నర్హమైనదిగాదు. ఇదియా. యని పలుకుటయుఁ బరమానందముఁ బొందుచు హేమ యిట్లనియె.

దేవీ! నీ మాట సత్యమగుగాక స్వయంప్రభ నోచిన నోములు ఫలించుగాక. దాని తలిదండ్రులు కృతార్థులగుదురుగాక ఇప్పుడు వారు చింతాసాగరములో మునిఁగి యున్నారు. అని పలుకుచు క్రొత్తయోగి వృత్తాంతమంతయుఁ జెప్పి మీయన్నగారి నిచ్చటికి రప్పింపుమని కోరినది.

అప్పుడు సావిత్రి హేమచేయిఁ బట్టుకొని యుద్యానవన దర్శన లాలసత్వంబునంబోలె దూరముగాఁ దీసికొనిపోయి హేమతోఁ దమ వృత్తాంతమంతయు గొంతమరుఁగు పెట్టియుఁ గొంత వెల్లడించియుఁ దెలియఁజేయుటయు హేమ గ్రహించి మించిన సంతసముతో నిట్లనియె సఖీ! నాకంతయుం దెలిసినది. ఔరా! నీసోదరుం డెత వ్యూహముఁ బన్నెను. అట్లుకానిచో నాపయస్య పరమేశ్వరుడు చెప్పినను పెండ్లి యాడునదియా? ఆహా! ఆ యోగిని యెంత యభినయించినది. కానిమ్ము ఈ రహస్యము వెల్లడి చేయకుమని బోధించినది. ఇరువురు మరల స్వయంప్రభ యొద్దకరిగిరి. హేమ స్వయంప్రభతో యుక్తియుక్తముగాఁ జెప్పి సహదేవుఁడే నీవు వరించిన భర్తయని తెలియఁ జేసినది.

ఆవార్త రాజపత్నికిఁ దెలియఁజేయుటకై హేమ తచ్ఛుద్ధాంతమునకరిగినది. ఇంద్రమిత్రుఁ డప్పుడు భార్యతో నిట్లు సంభాషించుచున్నాడు. దేవీ! మనము కులమునకుఁ దగని నిందపాలు పడుచున్నారము. లోకులెల్ల మనస్వయంప్రభ చరిత్రము పరిహాసముగా జెప్పుకొనుచున్నారు. కవీశ్వరులు పద్యములుగా రచించుచున్నారఁట వినుము.

గీ. పెండ్లి యాడననుచు భీష్మించికొనియున్న
 ముగుద గోరికొనియె ముగురమగల
 నెలతుకల వ్రతంబు నీటిపై వ్రాతలు
 గాలి వెలుగుదీప కళికసూవె.

అను పద్యము నేను నిన్న వీథిలోఁ బోవుచుండ నొకండు చదువుచుండగా నేను వినునట్లు చదివెను. అప్పటినుండియు నా హృదయము సమమునకున్న పరితాపము బాధింపుచున్నది. రాజులందరు నన్ను జూచి నవ్వుచున్నారు. సహదేవుఁడను నిక్కిలి చక్కనివాడట. వాని నల్లునిగాఁ బడయు భాగ్యము లేకపోయినది. మునుపటి యోగియెవ్వఁడో తెలియదయ్యె మొన్నటియోగి శంకర మకుటమున నొప్పుచున్నది యున్నవాఁడు.వాఁడెవ్వండో తెలిసికొనుటకు గూఢచారుల నియమించితిని. ఆ యోగియు స్వయంప్రభను లేనిపోని మాటలాడి నిందింపుచున్నాఁడు. చింకా పరంపర లిట్లు బాధింపుచుండ నేమిచేయవలసినది. స్వయంప్రభాదేవి యనుగ్రహ మిట్లు దుఃఖము లకుఁ గారణమైనదేమి? నన్ను యౌవనమునుండి తొలగించిన నద్దేవి కెన్నియేని

యుత్సవములు సేయించెద. లేనిచో వట్టి పాషాణముగా దలంచెదనని పలుకుచున్న సమయంబున హేమ యెదురకువచ్చి మహారాజా! ఆ దేవి నేమియు నిందింపవలదు మీ చింతలన్నియు దొలగిపోయినవి. వెదకఁబోయినరత్నము చేతికే దొరికినది. దైవసంకల్పములు కడుచిత్రములుగదా యని పలుకుచు సహదేవుఁడు చేసిన కృత్యములను సావిత్రి చెప్పినమాటలు నామూలచూడముగాఁ జెప్పినది. ఆ వృత్తాంతము విని రాజును, భార్యయు పరమానందసాగరమున మునిఁగి తేలుచుండిరి.

అని యెరింగించువఱకు వేళ యతిక్రమించుటయు నవ్వలి మజిలీ యందు మణిసిద్ధుండు తదనంతరోదంతం బిట్లని చెప్పందొడంగెను.

అరువది యారవ మజిలీ

పుత్రీ! మీనాక్షీ! యిటురా? యేమిపనిచేసితివి? తరతరంబులనుండి దివాణము నాశ్రయించుకొని యుంటిమిగదా? అంతిపురిలోని రహస్యములు వెల్లడి చేయవచ్చునా? ఇప్పుడు మనజీవికకే హానిఁదెచ్చితివి. గొప్పయపరాధమే నీపైఁ బడినది. మాధవస్వామి యర్చకుఁడు శ్రీనివాసాచార్యుని యల్లుఁడట, వాఁడెవ్వఁడు? వానితో నీకుఁ బరిచయ మెప్పుడు గలిగినది? అందలి నిజమేదియో చెప్పుము. ఇప్పుడు ముప్పువచ్చినదని యడిగిన తల్లి మాటలు విని యించుక వెరచుచు మీనాక్షియను దాసీపుత్రిక యిట్లనియె.

అమ్మా! నామీదఁబడిన నేరమెట్టిది? యర్చకుని యల్లునిమాట యేమిటికి వచ్చినది ఏమేమివింటివో యంతయుం జెప్పుమని యడిగిన నా దాది అమ్మో! నీవేమియు నెరుఁగవు కాఁబోలు! వినుము, మొన్న నేనుఁగనెక్కి యూరేగివచ్చినయోగి మొదట రాజపుత్రిక వరించిన యోగికాఁడట. సహదేవుండను రాజపుత్రుఁడు వైరాగ్యము జనింప యోగియై యందుఁ దపము జేసికొనుచుండ నాతని మన రాజపుత్రిక వరించి పెండ్లియాడినదఁట. అతం డిప్పుడువచ్చి తానే భర్తనని చెప్పెను. అప్పు డిరువురు యోగులకుఁదగవు గలిగినది. స్వయంప్రభ గురుతులన్నియుం దెలిసికొని సహదేవునే వరించితినని చెప్పినది.

అప్పుడా కపటయోగిని రాజభటులు నిజము చెప్పుమని తర్జన భర్జనఁ గావించిరి. దెబ్బలకుఁ దాళక యతండు తాను మాధవస్వామి యర్చకుని యల్లుండనియుఁ దనకాపురము కంచియనియు మీనాక్షియను దాసీపుత్రిక ప్రేరణంబున నట్టి కపట వేషము వైచితిననియు నందలి రహస్యమంతయుం జెప్పివేసెను.

అప్పుడు నిన్నుఁగూడఁ బట్టి దీసికొనిరమ్మని రాజు కింకరుల నియోగించెను. ఆ వార్తవిని ముందుగ నేను బరుగిడి వచ్చితిని. నిజముచెప్పుము. కొంపముంచి వేసితివని యడలుచు నడిగిన గడగడ వడకుచు నది యిట్లనియె.

చక్రపాణి కథ

తల్లీ ! నీ యొద్ద నిక్కము దాచనేల? వినుము ఒకనాఁడు నేను మాధవస్వామి యాలయమునకరిగి పూవులు కోసికొనుచుంటిని. ఆ యర్చకుని యల్లుఁడు చక్రపాణియను వాఁడు అత్తవారింటికి వచ్చెనట. ఆ వయసుకాఁడు పెరటిలోనికివచ్చి నన్నుఁజూచి తలయూచుచు స్మారవికారములు కొన్ని ప్రకటించెను. కాని వయసును సొగయలును రూపమును జూచి భాగ్యవంతుఁడని యేను భ్రమఁజెంది వానితో సరసములాడ మొదలుపెట్టితిని. క్రమంబున నిరువురు మనసులు గలిసినవి. తుద కతండు తన యభిలాష వెల్లడించెను. నే నంగీకరించితిని. నాఁటంగోలె నిద్దరకు సంబంధము గలిగినది.

కొనియో, దొంగిలించియో కాని యప్పుడప్పుడు నాకు మంచి మంచి పుట్టములు తొడవులును దెచ్చి యిచ్చుచుండువాఁడు. ఒకనాఁ డతఁడు నన్నుఁజూచి నీ పని యెక్కడయని యడిగిన స్వయంప్రభయున్న యుద్యానవనములోనని చెప్పితిని. ఆ రాజపుత్రిక సౌందర్య మెట్టిదని యడిగిన త్రిలోకాభిరామమని చెప్పితిని. ఆమెం దనకుఁ జూపుమని వేఁడుకొనియెను. ఆ పని నావలనగాదని ప్రత్యుత్తర మిచ్చితిని. అతండు ప్రతిదిన మందులకే నన్నూరక నిర్బంధించుచుండెను

ఆ తోటలో నెంత రహస్యముగా జరిగిన పనులైనను మాకుఁ దెలియక మానవు. రాజపుత్రిక ప్రేమతో రత్నకూటగిరి కరుగుటయు మూఁడుదినము లందుండుటయు నాయోగిని భర్తగా వరించుటయు లోనగు రహస్యకృత్యము లన్నియు నెప్పటి కప్పుడే మాకుఁ దెలియుచుండినవి. మరియొకనాఁ డాయోగి యెవ్వరికిం జెప్పక యెక్కడికోపోయెను. ఆసంగతి నేను గ్రహించి చక్రపాణితోఁ బరిహాసముగా నీ వా యోగి వేషము వైచికొని యందుఁగూర్చుంటివేని నీ కా రాజపుత్రిక దర్శనము గాఁగలదని చెప్పినంత నతండా సంగతియే నన్ను గ్రుచ్చి గ్రుచ్చి యడుగుటయు స్త్రీ చాపల్యంబునం జేసి యాగుట్టంతయు నతని కెరింగించితిని. తరువాత నతం డవ్వేషము వైచికొని యందుఁ గూర్చుండెను. ఇదియే జరిగినకథ, ఇందు నానేర మేమి యున్నదియుఁ జెప్పుమని పలికిన విని యాదాది యురము మోదికొనుచు నిట్లనియె.

ఇంకినేమి? దారిఁజూపితివి. తరువాతకృత్యంబులన్నియు నతండు పూరించెను, కానిమ్ము. మించినదానికిఁ జేయునదిలేదు. ఇప్పుడు నీవామాటయేమియు నొప్పుకొనవద్దు నా కేమియుం దెలియదని పలుకుము. చక్రపాణి యెవ్వఁడో నే నెరుఁగనని బొంకుము, అని బోధించుచుండఁగనే రాజభటులువచ్చి మీనాక్షి యెందున్నదని పలుకుచు నిల్లు ముట్టడించిరి.

మీనాక్షితల్లి దానిం గొట్టకుండ వారిం బ్రతిమాలికొని మీనాక్షితోఁగూడ వారివెంట న్యాయస్థానమున కరిగినది. అందు నింద్రద్యుమ్నుఁడు హితపురోహితమంత్రి సామంతాది ప్రకృతివర్గము సేవింపఁ గొలువుకూట మలంకరించి సహదేవునితో నేదియో

ముచ్చటింపుచుండెను. చక్రపాణి యొకదెస నిలువంబడియుండెను రక్షక భటావృతయగు మీనాక్షింజూచి చక్రపాణి యోసీ! నన్ను యోగివేషము ధరించుకొని యందుఁ గుప్పెంత మని ఉపాయము చెప్పినది నీవుకావా? యని యడిగిన నవ్వగలాడి వానిమొగ మెగాదిగఁజూచి యోహో! కల్లు త్రాగితివా? యేమి ప్రల్లదము లరచుచుంటివి. నీమొగ మెప్పుడైన నేను చూచితినా? చాలు చాలు అని కన్నులెఱ్ఱజేసి పలికినది.

అప్పు డతం డౌరా! ఎంతమోసకత్తెవే! నీవు చెప్పనిచో నాకా యుద్యానవనములోని రహస్యములెట్లు తెలియఁబడును స్వయంప్రభాదేవి కోవెల యేమూల నున్నదియో నేనెఱుంగుదునా? రాజపుత్రిక యా యోగిని వరించినట్లే నాకుఁ దెలియదు. ఇట్లుచేయుమని ఎంతయు నాకు బోధించి నేనేమియు నెఱుఁగనని నూరకపోవునా? నా మొక్కులను మొగ మెఱుఁగనని చెప్పితివిగదా, నీయింటిలో నావస్తువాహనముల నెన్ని చూపుదునని మరికొన్ని గురుతులుచెప్పి దానిఁదెల్లబోవునట్లు చేసెను. ఆ మాటలన్నియు విని మీనాక్షియే యీవ్యూహము పన్నినదని సఖులు నిశ్చయించిరి.

అట్టి సమయమున స్వయంప్రభకుఁ బుత్రోత్పత్తియైనదని ఎవ్వరో వచ్చి చెప్పిరి. అప్పుడు రాజును మంత్రులును బరమానందభరితులై యపవాదులని నిరూపించియుఁ జక్రపాణిని మీనాక్షినింగూడ నా వేడుకచే శిక్షింపక విడిచి పెట్టించి యందరు నా యుద్యానవనమున కరిగిరి.

సూతికాగృహంబున సహదేవుని ప్రకృతిపతి వెఱయుచు దివ్యతేజస్సంపన్నుఁడై యున్న యాపాపనిం జూచి యింద్రమిత్రుఁడు ప్రహర్షాతిరేకమున నీడుబాడుచుఁ బీదల కనేక దానములు గావించి తన దేశమంతయుఁ బుత్రోత్సవములు గావింప నియమించెను. తరువాత సహదేవుఁడే యా బాలునికి జాతకర్మ విధులు నిర్వర్తించి దేవదత్తుఁడని పేరు పెట్టెను. ఇంద్రమిత్రుఁడు సహదేవుని యద్భుత మనీషాకౌశల్యమునకు మిక్కిలి సంతసించుచుఁ దన రాజ్యమప్పుడే యాతని యధీనముఁజేసి పట్టభద్రుం గావించెను. సహదేవుండును దమ బంధువులనెల్ల రావించి గండి యనుమతిని దన చెల్లెలిని వసుమిత్రునికిచ్చి వివాహముఁ జేయించి యతనిం దనమంత్రిగాఁ జేసికొని యా రాజ్యము సుఖముగాఁ బాలించుచుండెను.

గోపా: యీపద్యమా స్వయంప్రభను గురించి యప్పటి వారెవ్వరో రచియించి యిందు వ్రాసిరి. స్వయంప్రభ మొదటఁ బెండ్లియాడనని నియమముఁ జేసికొన్నదిగదా. యోగియొకఁడు సహదేవుఁ డొకండు చక్రపాణి యొకఁడు చివరకు నీముగ్గురును మగలుగాఁ దేలిరి. అందులకై యుత్ప్రేక్షించి యీపద్యము రచియింపబడినది అని యెఱింగించి మణిసిద్ధుండు శిష్యునితోఁగూడ నా రాత్రియందు వసించి మరునా పప్పలి యవసథమునకుఁ జేరెను.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీరస్తు.

శుభమస్తు - అవిఘ్నమస్తు

కాశీమజిలీకథలు

ఆరవభాగము

అరువదియేడవమజిలీ.

క. స్వామీ! యీగిరి జేరి నీ
గ్రామంబంతయు వింత గాన్పింపదు నా
శ్రీమహిమ విశేషంబుల
వేమేం గలిగినఁ దెలియింపు దయన్.

గురువరా! మన మప్పుణ్యక్షేత్రంబునకు కొన్ని దినంబులకుఁ బోఁగలము? సంతతము తన్మహిమాకర్ణనంబున మత్కర్ణంబు లుత్సుకములై యుండుంగదాఁ మహాత్మా! కథారూపంబైన తత్ప్రభావం బొండు మీకు స్ఫురింపదేని నీ వీట నొకచోట నొకవిశేషంబు గంటి. అది నా స్వాంతమున కంతవింతగాఁ దోఁపకున్నను నుబుసుపోవుటకై యత్తెరం గెరుగఁ గోరుచున్నాను. వినుఁడు. ఇప్పురము తూరుపుదెస నొక యుద్యానవనము కలదు. అందు మనోహరములైన తరులతా విశేషములు పెక్కులు విరాజిల్లుచున్నవి. అన్నియు రకమునకు నాలుగు నాలుగు చొప్పున శ్రేణిగా నాటఁబడి యున్నవి. అట్లు ప్రతి గుల్మము చతుస్సంఖ్యగా వరుసగా నాటుటకుఁ గారణమేదియో యుండకపోదు. అవ్విధ మరసి మన్మనోరథంబుఁ దీర్ప వేడుచున్న వాఁడనని కోరిన విని యమ్మణిసిద్ధుండు సిద్ధమణి మహిమంబున నయ్యుదంత మాకలించుకొని మొగంబున నబ్బురపాటు దోప నిట్లనియె.

వత్సా! నీయందు దైవసాన్నిధ్యంబుగలదు. నీ వడిగిన ప్రశ్నము లెప్పుడును నద్భుత కథాసందర్భ కలితములై యుండకపోదు. ఇప్పటి నీప్రశ్నములు రెంటికిని నొక్కకథయే యుత్తరముఁ జెప్పఁగలను. నీవెఱింగినట్లే యడిగితివి. అక్కథ మిక్కిలి చమత్కారభూయిష్ఠమైయున్నది. సావధాన మనస్కుండవై వినుమని యిట్లు చెప్పఁ దొడంగెను.

శీల కళా విద్యా రూపవతుల కథ

సకల సంపద్విశాలాభిరామంబై విశాలయను పురవరం బొండు ధరామండనం బగుచు విరాజిల్లుచుండు. అప్పురంబు రాజధానిగాఁ జేసికొని ధర్మపాలుండను నృపాలుండు ప్రథమ దిక్పాలుని వైభవముతో రాజ్యము సేయుచుండెను. ఆ పుడమిఱేఁడొక నాఁడు కొల్వుకూటం బలంకరించి విద్వద్గోష్ఠి సలుపుచుండ యజ్ఞదత్తుండను విద్వాంసుం డరుదెంచి యా రేనిచేత సత్కృతుండై యాశీర్వచనముల గావించెను.

దివ్యతేజస్సంపన్నుఁడగు నా భూసురుఁ గాంచి ధరణీపతి వెఱగు పడుచు స్వామీ! మీ నివాసదేశ మెయ్యది? మీరేవిద్యలం జదివితిరి? మీ యభిఖ్యావర్ణం బెట్టిది? ఏమి పనికై యరుదెంచితిరి? మీ వృత్తాంతం బెఱింగించి శ్రోత్రానందం బాపాదింపుఁడని యడిగిన నతం డిట్లనియె.

దేవా! నా జన్మభూమి యిదియే. నా పేరు యజ్ఞదత్తుండందురు. నేనుఁ బాల్యమునందే మాతాపితృవిహీనుండనగుటఁ గాశీపురంబునకుఁ జని యందు విద్యాభ్యాసముఁ గావించితిని, వేదంబులు సాంగముగాఁ జదివితిని, శాస్త్రములు సాంతముగా బరిశీలించితిని. పురాణంబు లరసితిని. వేదాంత రహస్యముల గ్రహించితిని. పెక్కేల, నన్నివిద్యలయందును గొంచెము గొంచెము పాండిత్యము సంపాదించితిని. కాశీలో యుపాధ్యాయుఁడ ననిపించుకొని కొలది దినముల క్రిందటనే యిచ్చటి కరుదెంచితిని ధర్మస్వరూపులైన దేవర యీ దేశము పాలించుచున్నారని విని మిగుల నానందించుచు దర్శనముచేసి పోవలయునని వచ్చితిని. వేఱొండుపని యెద్దియులేదని విని తదీయ విద్యావినయ విశేషంబుల కానందించుచు నాభూపతి యిట్లనియె.

విద్వచ్ఛ్రేష్ఠా! నీ యభిప్రాయము కడు స్వల్పమైనను విద్యా గుణంబులు పెద్దవిగా నున్నయవి జన్మదేశాభిమానంబునం జేసి యిప్పురంబున కరుదెంచితివిగదా! నీవింక నెచ్చటికిం బోవలసినపనికుండదు. భవదాగమనంబున మా పుణ్యాకృతభాగధేయంబుఁ బెంపు ప్రకటించుచున్నది నేఁడు మొదలు నీవు నాకు విద్వాంసుఁడవై మంత్రివై సకల కార్యంబులయందును హితోపదేశివై మెలగుచుండుము అని పలుకుటయు నా విద్వత్తిలకుండు తత్ప్రలాపంబుల ననుమోదించి యట్లు గావింపుచుండెను.

సంచిత ప్రియముఁడగు నా నరనాథుండు [illegible] పుత్రికయగు సురూప [illegible] గావించెను. [illegible] గాల్ల [illegible] దంపతులై వర్తింప [illegible] లక్ష్మీసరస్వతులవలె [illegible] సంతోషముతోఁ గాలక్షేపము సేయుచుండెను.

అంతఁ గొంతకాలమునకుఁ దన్నాశ్రయించియున్న కమలా సరస్వతుల కృపచే మఱి కొన్నిదినములకు యజ్ఞదత్తున కొక్క కన్యారత్న ముద్భవించెను. అబ్బాలికా వదనము నవలోకించినంతన హృదయమునకు మోహలతాపాశమై బంధించినది. అతండు మురియుచు నా శిశువునకు జాతకర్మానంతరమున శీలవతియని నామకరణము గావించెను.

ఒకనాఁడు ధర్మపాలుని పట్టమహిషి యశోద పతియనుమతి వడసి యనేక మణిభూషావిశేషపారితోషికములతో యజ్ఞదత్తు పుత్రికను జూడ నరిగి రత్న కళికవలె మెఱయుచున్న యప్పాపం జూచి వెఱఁ గందుచు నెత్తుకొని ముద్దుపెట్టుకొని తనివితీరని వేడుకతోఁ జూచుచు సురూప కిట్లనియె.

సాధ్వీ! నీయదృష్టము మిక్కిలి స్తుతిపాత్రమైయున్నది గదా? మేనకవలెఁ ద్రిలోకాభిరామయగు ముద్దులపట్టిం గంటివి. మావంటి నికృష్టుల కిట్టియదృష్టము పట్టునా? యని యనేమో యపత్యాభిలాషతో ముచ్చటించిన సురూప, దేవీ! నీవు యానందము శీఘ్రకాలంబులో ననుభవింపఁగలవు. ఈపట్టిం దీసికొనిపోయి మీయింటం బట్టుకొని పెంచుకొనుము. మేము నీవారముకామా యని యామెమనసు నిండువఱపు నుడివి యనుతాపము వారించెను.

రాజపత్ని యామాట పాటించి అమ్మా! నీవు పతివ్రతవు. నీమాట రిత్తవోదు. నీవనసట్టివిత్త నావిత్తము. నీవీబాలికతోవచ్చి కొన్నిదినములు మాయింట నుండుము. అని పలికిన యప్పుడే పండితపత్నిని పుత్రికతోఁగూడ తన శుద్ధాంతమునకుం దీసికొనిపోయి యా బాలికను సంతతము తనయురమునం బెట్టుకొని ముద్దాడుచు మ్మాత పుష్పాదుల సేవగించుకొనక కొన్ని దినములు తత్సంరక్షణ వ్యాసక్తితోఁ గడపి పెద్దసంతోషముతో వారి నింటికి ననిపినది.

తత్సంపర్క విశేషంబున ననపత్యతాదోషంబువాసి యా సీమంతినీ రత్నము వెంటనే యంతర్వత్నియగుటయు నవ్వార్త పట్టణమంతయు వ్యాపించి పౌరుల నానందసాగరమున ముంచినది. శీలవతీ లాలనావిశేషంబునంజేసి రాజపత్ని గర్భవతి యయ్యెనను వార్తవిని యప్పట్టణంబున ననపత్యులందఱు ధర్మపాలుండను వర్తకుం డొకనాఁడు యజ్ఞదత్తునొద్ద కరుదెంచి వినయ వినమితోత్తమాంగుఁడై భార్యాపుత్రికలతో నతఁడు తన యింటికివచ్చి కొన్నిదినంబు లుండుమని మిక్కిలి ప్రార్థించెను.

యజ్ఞదత్తుం డందులకియ్యకొనక వారినే తనయింటికిపంపి యభీష్టసిద్ధిం బొందుదురని నియమించుటయు ధనపాలుం డనుమోదించి తనభార్యను తనయింటికి పంపెను. వైశ్యపత్నియు దాదియింటనే శీలవతిని బుద్ధిమంతురాలిగా సంరక్షించి యింటికరిగినది. తదర్భకావిశేషంబున నట్టిదో హలంబు ఆ దేవ బోధిత వార్త పట్టణంబంతయు వ్యాపించినది. అనంతర మా బాలిక శీలవతి చిత్రము.

మఱియు నప్పట్టణ వాస్తవ్యుండగు పుష్పసేనుండను వైశ్యపత్ముఁ

దగుట ధనపాలుండువోలె యజ్ఞదత్తునాశ్రయించి తనభార్యచే బాలికామణి పూడిగములు సేయించిన సఫలమనోరథుం డయ్యెను.

అంతఁ గాలక్రమంబున రాజపత్నియు వర్తకుని భార్యయు వృషాంకుని యిల్లాలును దౌహృదలక్షణములఁ బ్రకాశించుచుండ మువ్వురును గాలక్రమంబున కుమారీరత్నము లుద్భవించిరి. తదీయ రూపలేఖావిలాసములు శీలవతిం బోలియుండుటం జూచి జను లాశిశువులఁ దదంశసంజాతలఁగాఁ దలంచిరి.

ధర్మపాల ధనపాల వృషాంకులు మువ్వురును యజ్ఞదత్తునం దత్యంత వినయ భయభక్తి విశ్వాసములు గలిగి తనసుమతి నాబాలికలకు జాతకర్మాదివిధులు నిర్వర్తింపఁ బ్రసన్నుండైన యజ్ఞదత్తుండు రాజపుత్రికకుఁ గళావతియనియు వైశ్యపుత్రికకు విద్యావతి యనియు శూద్రపుత్రికకు రూపవతియనియు ననుగుణ్యముగా నామములు పెట్టించెను.

ఆబాలికలు చంద్రరేఖలవలె ననుదిన ప్రవర్ధమానలగుచుఁ దల్లిదండ్రుల మనఃకువలయంబుల వికసిల్లం జేయుచుండిరి. ధర్మపాలుండు పుత్రికకైదేడులు ప్రాయము ప్రవేశించినతోడనే యజ్ఞదత్తునే యుపాధ్యాయునిగా నియమించి శీలవతితో జతపరచి చదివింపం దొడంగెను. ధర్మపాల వృషాంకు లిరువురు యజ్ఞదత్తునాశ్రయించి తత్కళాసంజాతలగు దమపుత్రికల విద్యావతీ రూపవతుల శీలవతీ కళావతులతోఁ గూడ జతపరచి చదివించునట్లు నిరూపించిరి.

నాటంగోలె యజ్ఞదత్తుండు సమవయోరూప విశేషములఁ బొల్చు నాబాలికలకు నలువురకు నుపాధ్యాయుండై విద్యాభ్యాసముఁ గావింపుచుండెను. ఆ బాలికలు నలువురు కలసి చదువ నారంభించిన రెండు మూడుదినములలోనే యత్యంత ప్రేమానుబంధమైన మైత్రి గలిసినది.

తదీయ విద్యావయోసౌభాగ్య విశేషంబు లనుదిన ప్రవర్ధమానంబులగుచు లోకులకు విస్మయముఁ గలుగఁజేయుచున్నవి. ఆ బాలికలు తమ వర్ణవిభేదముగలవారైనను దమ వర్ణవిభేదము లేమింజేసి తమ వర్ణవిభేదము లేనియట్లు మెలంగఁజొచ్చిరి. వారు వీణలవలె మనోహరస్వరము మ్రోయింపుచు నుపాధ్యాయునివలన క్రమగనే పూర్వ మెన్నఁడో చదివి విడిచినట్లు విద్యలం గ్రహింపుచుండిరి. పదియేండ్లు ప్రాయమువచ్చు వరకు నా బాలికలు పెక్కు విద్యలయందు నెక్కుడు పాండిత్యము సంపాదించిరి.

వారు తల్లిదండ్రుల యనుమతి నశనపానశయనాదుల యందును విద్యాభ్యాసమునందును వేరు వహింపక యొకచోటనే కావింపుచుందురు. ఒండొరులను బాసి క్షణక నరనిమిషమైనను సహింపరు. వారి రూప విశేషములు చూచి రంభోర్వశీ మేనకా తిలోత్తమలు భూమి నవతరించిరనియు విద్యాసామర్థ్యము చూచి సరస్వతియే నాలుగు రూపంబులు ధరించినదనియు [illegible] చూచి [illegible] విద్వాంసులు కొనియాడుచుందురు.

ధర్మపాలుండు [illegible] విద్యాసదనంబున

క్రీడాసౌధంబులుగట్టించి యందు వారిని విహరింప నియమించెను. కుసుమకిసలయ ఫలసస మనోహరములగు తరులతా విశేషములచే నొప్పారు నవ్వూఁదోటలో మణి సౌధంబుల దేవకన్యకలవలె సఖులతో నొక్కసారి క్రీడింపుచుందురు. పాడుచుందురు. శేరుచుందురు.

ఒకనాఁడు సాయంకాలమున వనవిహారమున నలసి పుష్పాపచయమున దస్సి వేత్రవతీనదిలో జలక్రీడ లాడియాడి వేడుకతో మేడపై గూడుకొని చల్లగాలి సేవింపుచు వారొండొరులిట్లు సంభాషించుకొనిరి.

కళా—అక్కా! శీలవతీ! శకుంతసంతానంబులు కోటరంబుల శాఖాంత రంబులఁ గులాయంబులు నిర్మించుకొని యిల్లాండ్రతోఁ బిల్లలతోఁ గాపురములు సేయుచున్నవి. చూచితివా? ఆహా! ఏమి యీశ్వరమహిమ.

శీల—సఖీ! పరమేశ్వరుని యద్భుతసృష్టి సామర్థ్య మివియే ప్రకటింపు చున్నవిసుమీ! మనుష్యులకుంబోలె వీనికిఁ బెండ్లిండ్ల విషయమేమియు వధూవరుల వెదుక నవసరములేదుగదా? మిధునముగానే జనించుచుండును.

విద్యా—అవును. అదియే యుక్తము. తండ్రికోరఁడును తల్లి కోరఁడును గన్యక కోరఁడును ననుకూలుఁడుగా దోచుచుండును. బహుళమందు దెందము సందియ మందక మానదుగదా?

రూప—సత్యము. సత్యము. ఈతఁడే దీనికి బతిగా విధి విధించెనని తెలిసినచో మనసు వ్యభిచరించదు.

కళా—మనుష్యులుమాత్రము స్వతంత్రులాఁగేమి? విధి నిరూపించినవానినే యురువరకు నిశ్చయించుకొందురు.

శీల—అది వేదాంతుల యుక్తివచనము. ఆ మాటలు సత్యములని యెట్లు నిశ్చయింపఁగలము.

విద్యా—శాస్త్రములంబట్టి పీటలపైఁ గూర్చుండఁబెట్టిన తరువాత విరిగి పోయిన పెండ్లిండ్లు కథలు మనమెన్ని వినియుంటిమి.

శీల—సఖులారా! పెండ్లి యనిన జ్ఞాపకము వచ్చినది. నిన్న మాయింట జరిగిన ప్రస్తావము మీకుఁ జెప్ప మరచితిని.

కళా—అది యెట్టిది?

శీల—ధనపాలుఁడు విద్యావతికి నీయెడు పెండ్లి చేయ నిశ్చయించుకొని మన శీలవతి దానికంటెనించుక పెద్దదిగదా! ఇంతకుముందు దీనికేల నిశ్చయింపకున్నారు. మాంచరపతిన మంచిసంబంధము దొరకునాఅని పినతండ్రిగారితో మాటలాడుచు మాతల్లి తండ్రితో ముచ్చటించినది.

కళా—(విస్మయ సంభ్రమము నభినయించుచు) ఆమాట కొల్లలేమనియుత్తర మిచ్చిరి.

శీల—(సిగ్గుతో) ఎవ్వరినో నిశ్చయించినట్లే చెప్పిరి. ఆమాటలు తెల్లముగా వినంబడలేదు.

కళా—బళాబళి! మీ పెండ్లిండ్లు కడువిచిత్రములుగా నున్నవి. వయసురాక, కన్యకలయిష్టము గొనక, వరునిఁజూపక వారే నిశ్చయించుచున్నా రేమి? వారికిష్టమైన యతఁడు. వీరి కిష్టము కానిచో నేమి సేయవలయును?

శీల—స్వయంవరము రాజులలోఁగాని, బ్రాహ్మణులలో వైశ్యులలోను లేవు. వయసు రాకమున్న తల్లిదండ్రులు నిశ్చయించినవానినే భర్తగా నంగీకరింపవలయునని ధర్మశాస్త్రములలో నున్నదట. మన మా భాగములు చదివితిమి గాని మరచితిమి.

కళా—ఇసిరో యిదియేమి యాచారము? పదియారేడుల వయసు వచ్చు దనుక స్త్రీ బాలయనియే చెప్పఁబడుచున్నదిగదా? బాలకు భర్తతోఁ బనియేమి? వయసు రాకముందే పెండ్లియాడినఁ బ్రయోజనమేమి? ధర్మశాస్త్రకారకులు బిడ్డలు లేనివారా ఏమి? ఈ లోపల నెవ్వరికైనఁ బ్రమాదము వచ్చిన నేమిసేయనగును.

శీల—నీ మాటలకు నే నేమి సమాధానము చెప్పుదును విన్న మాటలం జెప్పితిగదా?

కళా—పోనీ! యది యట్లుండనిండు. మనము నలువురము ఒక్క ప్రాణముగా నుంటిమిగదా? మా యిరువురకుఁ బెండ్లిండ్లుకాకమున్నె మీరు పెండ్లియాడుట ధర్మమే.

శీల—మే మాడెదమని చెప్పితిమా ఏమి?

విద్యావతి—అక్కలారా! మీ మువ్వురకుఁ బెండ్లియైనపిమ్మట నీ యనుమతి వడసి నేను బరిణయం బాడెద. ఇందులకుఁ దప్పితినియేని స్త్రీ హత్యా పాపమునకుఁ బాత్రము నగుదును.

శీల—(నవ్వుచు) కళావతీ! నీ అభిలాష యెట్టిదో చెప్పుము. అట్లు నడుచుటకుఁ మేమందరము శపథములు సేయగలము.

కళా—మనము నలువురము నేక కాలమందే వివాహమాడవలయునని నా యభిలాష.

రూపవతి—మనలో నెవ్వతెయైనను వరునివరించినఁచో దక్కిన మువ్వుర యనుమతియు వడయవలయును. ఇదియే నియమము. ఇందులకుఁ దప్పితిమేని గాసిలో బ్రహ్మహత్యఁజేసిన పాతకముఁ బొందగలవారము. ఇందులకు బంచభూతములే సాక్షులు అని ఆ మాటకందరు సమ్మతించి శపథములుజేసిరి. అంతటితో నా యుపన్యాసము ముగించి నిష్క్రమించిరి.

మరియొకనాఁడు యఙ్ఞదత్తుఁడు పాఠశాలకరుదెంచి యాబాలలకుఁ బాఠములు చెప్పి యనంతరము రాజపుత్రికంజూచి కళావతీ! నేడుఁ మీకొక శుభోదంత మెరిగించెద నాలింపుఁడు. నీ సఖురాలు శీలవతికి వివాహము నిశ్చయించితిమి. వరుం డను

కూలుండే లభించెను. ప్రాయమునకు మించిన విద్యయున్నది. కొంచెము కోపమేలుండని మాత్రము వింటిమి. బ్రాహ్మణులకు సంపదవిషయమై యరయవలసినపనిలేదు. వివాహముహూర్తము నేటికిఁ బదిదినము లున్నది. అని చెప్పెను.

కళా—(ఆమాటవిని రాజపుత్రిక నవ్వుచు) ఆర్యవర్యా! ఇది ఏమి విపరీతము? శీలవతికిఁ బాల్యమురానిదే వివాహము సేయఁబూనితిరేల?

యజ్ఞదత్తుఁడు—అమ్మా! విప్రకన్యకకుఁ సిగ్గుతెలియకమున్నే పెండ్లిచేయవలయునని ధర్మశాస్త్రజ్ఞులు వ్రాసియున్నారు. దానికి మనమేమి సేయుదుము?

కళావతి—తండ్రీ! ధర్మశాస్త్రకారకులగు మునులు సన్యాసులగుట నట్లు వ్రాసిరి. కానిచో ఎన్నఁడో యౌవనము వచ్చునని ముందే పెండ్లిచేయవలయునని ఏల నిరూపింతురు. అందలి ప్రమాదములు వారూహింపరైరి. వృద్ధులకు బుద్ధిమాంద్యము గలిగియుండును గదా. అందులకు వారేమికారణము వ్రాసిరో మీరూహించితిరా?

యజ్ఞ:- పుత్రీ! వినుము. కన్యలకుఁ బదియేండ్లు దాటినతోడనే శృంగారచేష్ట లుత్పన్నము లగుచుండును. ఆ లోపలఁ బతి నిరూపణము కానిచోఁ గనులఁ గింపైన యతనిం జూచినప్పు డీతండు పతియైన లెస్సయగుంగదాయని తలంచుచు మనసును వ్యభిచరింపంజేయును. దానంజేసి కన్యాత్వహాని కాగలదు. అప్పటికిఁ బెండ్లియాడియుండినచో నట్టి యభిలాష వహించుట కవకాశముండదుగదా. అందులచే సర్వజ్ఞులైన మహర్షులట్లు వ్రాసియున్నారు. అట్టివారిని సన్యాసులని నిందించితివి గదా?

రాజపుత్రి:- తండ్రీ! యౌవనమందుఁ బరిణయంబగు తరుణులందరు మనసుచే వ్యభిచరించినవారేనా? దమయంతి, సీత మొదలగు మగువలు బాల్యమునందే వివాహమాడిరా? వారి పాతివ్రత్యమున కేమి లోపమువచ్చినది.

యజ్ఞదత్తుఁడు:- బాగుబాగు లోతు ప్రశ్న వేయుచున్నావుగదా! అందులకేకాదా క్షత్రియకన్యకలు యౌవనవంతులగునంత నితరపురుషులం జూడకుండ నంతఃపురములఁ గాపాడుచుందురు. బ్రాహ్మణస్త్రీల కట్టి రక్షణము గలుగుట దుర్ఘటము కావునఁ దొలుతనే వివాహము సేయుచుందురు. అదియునుంగాక మంత్రపూతంబైన హవిస్సు ధరింప వైదికాగ్నియుంబోలె. గర్భిణులగు బ్రాహ్మణుల తేజంబు ధరింప విప్రకన్యక యతి నిర్మలంబై యుండవలయును. లేనిచో తత్పంక్తికా దోషంబు సంక్రమించెడిని పరిశుభ్ర వస్త్రంబున నలుపు సోకినను నల్లనగుంగదా.

రాజపుత్రి:- గురువరా! భూభరణ సమర్థుండగు నరపతి జనించుటకు మాత్రము క్షేత్రం బతిపవిత్రంబై యుండవలదా?

యజ్ఞ:- ఉండవలదని యెవ్వరనిరి. అయినను దపంబునకుఁ గల నియమంబు పాలనంబున కవసరములేదు.

రాజపుత్రి:- అట్లయిన వైశ్యులకు నియమమేల గలుగదు?

యజ్ఞ:- ఈ కుళంకలిక చాలించి పాఠములు జదువుము నిన్న సీలవతియు నీరీతినే తల్లితో వాదువెట్టికొని తనకిప్పుడు వివాహమక్కరలేదని చెప్పిన దఁట. ఏమి బుద్ధిమంతురాలైనందుల కిదియా ఫలము. పో పొండు అని మందలించుటయుఁ గళావతి యాదాక్ష్యనికి మారుపలుక నోరక యూరకొన్నది. పిమ్మట నతం డింటికిఁబోయె.

అని యెఱింగించువరకు సమయ మతిక్రమించినది. మరి సిద్ధుం డంత టితో నా కథ నుడువుట విరమించి యనంతర నివాసదేశంబునఁ దగువాటిఁ గల్లని చెప్పఁదొడంగెను.

అరువది ఎనిమిదవ మజిలీ కథ

నిగమశర్మా! మరలఁ జెప్పుము. వివాహములు రెండు నొక లగ్నమందే జరుగునా! ఈ రేయి నెంత పొద్దు పోవును. మాబోటి పెద్దవాండ్రకు గొప్పచిక్కే తటస్థించినదిగదా! యజ్ఞదత్తుఁడు కన్యాదాన కాలమందు షోడశ మహాదానములు గావింపుట నిజమేనా ?

నిగమశర్మ :— పెద్దిభట్టుతాతా! పెండ్లిండ్లు రెండును నొకలగ్నమందే సేయ నిశ్చయించినారు. రాత్రి జాము పొద్దుండును. మన సదుపాయములు చూచి వారు పుష్కరము లుంచుదురా యేమి? యజ్ఞదత్తుండే కాదు. ధనపాలుం డను బ్రాహ్మణసత్కార మధికముగాఁ జేయునని చెప్పుకొనుచున్నారు. పండితులకు కాలువలు గుంటలములు ధోవతులు మిక్కిలి వెలగలవి పెక్కు తెప్పించినాఁడట.

పెద్దిభట్టు:— నిగమశర్మా! మనము మొదట నెక్కడికిఁ బోవుదము? ఉభయత్ర సంభావన జరుగు నట్లాలోచింపుము.

నిగ:- ఏదియో యొకచోట సమ్మియుండవలయును గాని యత్యాసకుఁ బోయిన రెంటికిఁ జెడుదుము. ధనపాలు నింటికే పోవుదము.

పెద్ది:— కాదు. కాదు. ముందు యజ్ఞదత్తునింటి కరిగి వానికిఁ గనంబడి పిమ్మట ధనపాలునింటి కరుగుదము. అట్లయిన రెండుచోట్ల బహుమతులు దొరకఁ గలవు.

నిగ:— ఉండుముండుము. ఏదో కోలాహలము వినఁబడుచున్నది.

పెద్ది:- పెండ్లివారియింట్లో కోలాహలముగా నుండదా?

నిగ:— కాదు కాదు. ఏడుపులాగు వినఁబడుచున్నది. (ఆలకించి) అవును. ఏడుపే. ఏడుపే. పెండ్లివారి యింట్లోనే!

పెద్ది:— ఏమి చెప్మా? పెండ్లిండ్లు ఆగిపోవవుగద. గంపెడాస పెట్టుకొని వచ్చినాము.

నిగ:— అబ్బో! ఆయల్లరి పెద్దగా వినఁబడుచున్నది. తెలిసికొని వచ్చెద నుండుము. (అట పోయి తెలిసికొనివచ్చి) అయ్యో! అయ్యో! రామా! ఇక

నేమి చెప్పుదును? పాపము పెండ్లికూతుళ్ళిద్దరు సాయంకాలము వేత్రవతీనదిలో జలక మాడుచుండ మొసళ్ళు లాగినవఁట. రాజుగారు మొదలగు వారందరు పోయి వెదకించుచున్నారు.

పెద్ది :- హా! యెంతకష్టము. నాకాలువులు రెండును నిష్కారణముగా పోయినవిగదా (యని దుఃఖించుచున్నాడు.)

నిగ:- తాతా! నీవు వారికన్న నెక్కుడుగా దుఃఖించుచున్నావేమిటికి?

పెద్ది:- దుఃఖముకాదా? ఎంతదూరమునుండి వచ్చితిమి. అప్పు మాట. ఇరువురకు నేకపుత్రికా విషయముకాదా? విరక్తితో వారింగురించి యేమైనా దానములు చేయరా? ఆ పర్యవసానము చూచి మరి నుఁ బోవుదము.

నిగ:- ఛీ! ఛీ! అట్టిమాటలిప్పు డాడగూడదు. నీవిక్కడఁ బండు కొనుము. నే నక్కడికిఁబోయి యా వృత్తాంత మంతయుఁ దెలిసికొని వచ్చెద.

అనిచెప్పి నిగమశర్మ వేగముగా వేత్రవతీ నదీతీరమున కరిగెను. ఆ యుపద్రవమువిని పౌరులు వీథులవెంబడి పరుగిడుచున్నారు ధర్మపాల నృపాలుండును బ్రాహ్మణులును బరివారములతో నదియొడ్డున నిలువంబడి కన్నుల నీరుఁగార్చుచుఁ బ్రవాహమువంకఁ జూచుచుండిరి. ప్రవాహమంతయు నావలతో దీపములతో నిండి యున్నది కొందరు వలలు వేయుచున్నారు. మరికొందరు ఓడలఁ బన్నుచున్నారు. ఈతగాండ్రు మునుంగుచున్నారు. గొలుసులు వైచుచున్నారు. మరియు రాజపుత్రికయు రూపవతియుఁ దీరమునఁ గూర్చుండి విచారింపుచుండ ధర్మపాలుండు బుజ్జగింపుచు అమ్మా! ఏడువకుఁడు మీరందరు ఎక్కడ జలకమాడిరి. వారిరువురు నెక్కడ మునిఁగిరి. చెప్పుము. చెప్పుము అని యడుగుచుండ రాజపుత్రిక యిట్లనియె.

మేమందరము సాయంకాలమున మాపూవుఁదోటలో సఖురాండ్రకు రాత్రి వివాహము జరుగునని సంతసముతో నలంకరించుకొనుటకై పూవులుగోసి యలసి మేనంతయుఁ జెమ్మటలు గ్రమ్మ జలక్రీడలాడ నేటిదరి కరుదెంచితిమి. పెండ్లికూతుండ్రు మాతోఁగూడవచ్చిరి. మీరిప్పుడు జలకమాడగూడదు. దరిఁ గూర్చుండుఁడని మే మెంతఁ జెప్పినను వినక లీలావతియు విద్యావతియు నాశ్రమజలముఁ గడిగికొని యెదమని పలుకుచు జానుదఘ్నమగునీటిలో నిలువంబడి మాదెసఁ జూచుచుండిరి.

అంతలో అమ్మయ్యో! నా పాదమేదియో పట్టికొన్నదని లీలావతి పలుకుచునే మునిఁగినది. విద్యావతి మొసలి మొసలియని యరచుచు నీవలికిఁ [illegible] నీటిలోఁబడి మునిఁగిపోయినది. అట్లిరువురు మునుఁగుటఁ జూచి మేము గుండెలు బాది కొనుచుఁ గాళులు తడఁబడ గద్గదస్వరముతో నరచుచుఁ బ్రాణములకు వెరువక సాహసముతో నా చెంతకుఁబోయి వెదకితిమి వారిజాడ యేమియుం దెలిసినదికాదు. పిమ్మట నే మీకుఁ దెలియఁ జేసితిమి. అదిగో! ఆ మూలనే వారు మునింగిరి. అని రాజపుత్రిక యావృత్తాంత మంతయుఁ జెప్పినది.

అప్పుడు యజ్ఞదత్తుండును భార్యయు రాజపుత్రిపయింబడి తల్లీ! మునిఁగి పోవునప్పుడు నాతోనైన యేమని యేడ్చినది. అయ్యో! మాకేమి చెప్పినది. నిన్నుఁ బెండ్లి కూతుం జేసితిమి ఇల్లుకదలవద్దని చెప్పిన నాసఖురాండ్రను దీసికొనివత్తునని చెప్పి బండియెక్కి మా మాట వినిపించుకొనకయే పోయితివిగదా? హా! పుత్రీ! హా! శీలవతీ! హా! త్రిలోకసుందరీ! నాకుఁ బెండ్లివద్దని నిర్బంధించితివిగదా! ఈ ప్రయత్నము చేయకపోయినను బ్రతుకుదువేమో? అయ్యో! నా పసిదానా! నీవిద్యలన్నియు గంగ పాలైనవిగదా? అని తద్గుణంబు లన్నియు దలంచుకొనుచు దుఃఖింపుచుండిరి

ధర్మపాలుండు బాలికల కళేబరములు వెదకి తీసికొనిరండని కింకరుల నియమించి యజ్ఞదత్తుని భార్యతోఁగూడ దనయింటికిం దీసికొనిపోయి శోకోపశమన ముగా నిట్లనియె.

అన్నా! నీవు ప్రాజ్ఞుండవయ్యుఁ బామరునిభంగినట్లు దుఃఖింపుచుండ మేము చూడలేకుంటిమి వెలుగుఁజూపి మేఘము పిడుగు వైచినట్లు దైవము ఫల మెరవైచి శోకసముద్రములో ముంచుచుండును. అత్యంతసంతోష సమయంబున నిట్టి వింత తటస్థించిన నెట్టివెతయో యూహింపనలవికాదు. ఉచ్చరించుటకు మాకు నోరురాకున్నది. గతమునకు వగచుట నిరర్థకముగదా? లోకప్రవృత్తిఁ దెలిసికొని ధైర్యము నవలంబింపుము. సంసార మసారమనియే పెద్దలు నిరసించిరి. కళావతియే శీలవతియని తలంచి మీయింటికిఁ దీసికొనిపొమ్ము. ఎప్పటికైన నా బాలికలు బ్రతికి మరల వత్తురేమో? అట్టికథలు మనము వినియుండలేదా? విధివిలాసములు విచిత్ర ములుగదా? యని బోధించిన యజ్ఞదత్తుండు కన్నీరుఁ దుడిచికొనుచు నిట్లనియె.

దేవా! పరితాంతమైనను నాశలు బాధింపకమానవు. ఆహా! నీటిలో రెండుగడి యలు మునిఁగియుండినఁ బ్రాణములు నిలువవని యెఱింగియు మీమాటలు మదీయ హృదయమునఁ బెట్టియాసఁ గలిగించుచున్నవి. ఇంతకన్న విచిత్ర మేదియైనంగలదా! నాయట్టి నికృష్టున కట్టి యదృష్టముపట్టునా? ఛీ! మమతామోహము కడుచెడ్డదిగదా? అని యూరక విలపించుచుండ నూరడింపుచు ధర్మపాలుండు కళావతీ రూపవతుల సంతతము నరసియుండునట్లు నియమించి వారింటి కనిపెను.

యజ్ఞదత్తుండు తద్బాలికా సంభాషణాది విశేషములతో దుఃఖమునుమరచి కొన్నిదినములు గడిపెను. ఒకనాఁడా బ్రాహ్మణుండు అమ్మా! కళావతీ! మీతండ్రి నాకు శోకోపశమనమునిమిత్తము మిమ్ము నాయొద్దనుండ నియమించెను. ఆకార సాదృశ్యమునం జేసి మిమ్ముఁ జూచినప్పుడెల్ల శీలవతి జ్ఞాపకము వచ్చుచున్నది. దానంజేసి దుఃఖము పెరుగుచున్నది. కాని తరుగుటలేదు. విద్యా వ్యాసంగము మాని మిమ్ము నుంచుకొనుటఁ బ్రయోజనములేదు. విద్యాగంధమైనను నాకు నోరాడకున్నది. మీరిపుడు మంచి యుపాధ్యాయు నొద్ద విద్యలం జదువుఁడు. మేము దేశాంతర

మరిగి యే స్త్రీమందైనఁ గాలక్షేపముఁ జేయుచు శరీరయాత్ర జరుపు కొనుచుందుము. అని పలికిన గన్నీరు విడుచుచు నక్కన్నెక లిట్లనిరి.

తండ్రీ! మా వయస్య లిరువురు బ్రతికియుండిరని మా హృదయములు సూచించుచున్నవి. ఎప్పటికైనను వారు వెదలిరాగలరని మా నమ్మకము. అట్టి స్వప్నములు మాకువచ్చుచున్నవి. మీరు చింతింప వలదని యూరడించుటయు నతండు తత్పరిజ్ఞాతృ వాక్యములకుఁ బలయూరుచు అమ్మా! కళాపతీ! చచ్చినవారెన్నడైన బ్రతికినత్తురా? పోనిమ్ము ఇంతియే సుఖము పెట్టిబుద్దితిమి. మేము పోవుటకు మీ తండ్రి యనుమతింపఁడు. మీ మెప్పుతో చెప్పకయే లేదిపోయెదము. తరువాత నీవు చెప్పవలసిన మాటలం జెప్పుమని యేమేమో యుపన్యసించెను. దేశాంతర మరుగవలదని వారిరువురును మాటలకుఁ బ్రతికూలముగాఁ జెప్పిరి.

ఆ రాత్రి యజ్ఞదత్తుండు భార్యతోఁగూడ నా బాలిక లిరువురు మేల్కొనక పూర్వ మా యిల్లు వెదలి యెందేనిం బోయెను. మరునాఁడు ప్రాతఃకాలమునలేచి గురుదంపతులం గానక పరితపించుచు నా బాలిక లిరువురు నాలోచించుకొని యా దివసము రాత్రియే మా వీడు విడచి యన్యదేశ మరిగిరి. ఎట్టివారికిని విధిలిఖితము లతిక్రమించుటకు శక్యమా? వారరిగిన యొండు రెండునాళ్ళకు ధర్మపాలుండు యజ్ఞదత్తు నూరడించు తలంపుతో వారింటికరిగి తలుపులు మూయంబడి యుండుట జూచి వెరగుపడుచు గొందొకతెరవున లోనికింబోయి యందెవ్వరింగానక భయసంభ్రమములతో వృషాంతుని రప్పించి యతఁడలనను వారిజాడఁ దెలియక యూరెల్ల వెద కించియుఁ నడిగియు జాడించియు వారిప్పృత్తాంత మించుకయుఁ దెలిసికొనలేక నత్యంత దుఃఖాక్రాంతస్వాంతుండై యోలగంబున మంత్రులతో నిట్లాలోచించెను.

రాజు——అమాత్యులారా! యజ్ఞదత్తుని వృత్తాంతము మీ రెఱింగినదేకదా? అతండు పుత్రికాశోకంబునఁ బొగలుచుండ నాగపు మరుపుటకై యూపకరిగఁ గళాపతిని నందుకు నియమించితిని. ఇప్పుడు మనతోఁజెప్పకయె యాడఁబిడ్డలఁ దీసికొనిపోయె నిదియేమిచర్యము.

హితవాది —— దేవర యాలోచింపకయే చేసితిరి. నట్టి బ్రాహ్మణుని సమానసుఖాని యందనూయ జనింపకమానదు. అతండు వారి కిష్టమేదియేని సెలఁజేసెనని యూహింప నగుచున్నది.

ధర్మవాది——కన్నులారఁ జూడక నిందమోపరాదు ... పరి శప్పించి నిజము తెలిసికొనుట కర్తము.

వృషాంతుడు——దేవా! హితవాది పలికినదే సత్యము. ... ... మిన్నకప్పుడు చెప్పుడు?

రాజు——ఉత్తమ బ్రాహ్మణ హృదయము ... ... గింపదు.

యజ్ఞదత్తునివంటి విద్వాంసుఁడును వివేకవంతుఁడును పుడమిలోలేఁడని నా యభిప్రాయము. అట్టివాఁడే ద్రోహములుచేసిన భూమి నిలుచునా? అయినను వాని జాడ వెదకించి యిందు వచ్చునట్లుఁ జేయుఁడు. తగిన దూతలం బుచ్చుఁడు.

అని రాజు నియోగించినంత మంత్రులట్లు కావించిరి. అమాత్యప్రేషితులైన కింకరులు నలుమూలలకుం బోయి యొక క్షేత్రంబున శివాలయములో జపముఁ జేసికొనుచున్న యజ్ఞదత్తుంజూచి గురుతుపట్టి సవినయముగా నతనికి రాజశాసనముఁ జూపిరి. ఆయాజ్ఞ శిరసావహించి యతండు భార్యతోఁగూడ బయలుదేఱి విశాలాపురంబున కరుదెంచెను. అతనిరాకవిని ధర్మపాలుం డెదురువచ్చి యతనిసంగాంచి ప్రహృష్టాంతరంగుండై కౌఁగిలించుకొని యుచిత సత్కారములతోఁ దీసికొనిపోయి పీఠంబునఁ గూర్చుండంబెట్టి యల్లన నిట్లనియె.

ఆర్యా! కళావతీ రూపవతుల వెంటఁబెట్టుకొని యెందేగితిరి. ఆ బాలికల దీసికొని వచ్చితిరా? నాతోఁజెప్పిన నేమీ యానతి నతిక్రమింతు వాఁడనా? ఎంతెందుఁ దిరిగితిరి? విశేషములేమి? ఆ కన్యకలును మీరును సేమముగా వచ్చితిరా యని యడిగిన విని యాజన్ని కట్టు నిట్టూర్పు నిగుడింపుచు దేవా! మీ బాలికల మీ కెరింగింపక విదేశమునకుఁ దీసికొని పోవుదునా? వారు మా యింట నుండఁగనే చెప్పక లేచిపోయితిమి. ఇంత నిక్కువంబు. వారి వృత్తాంతము నాకేమియుఁ దెలియదని నుడువుటయు నా రాజు మూర్ఛావేశముతో నేలంబడియెను. సామంతులు సేదఁదీర్చి పీఠముపైఁ గూర్చుండఁబెట్టిరి.

అప్పుడు హితవాది యనుమంత్రి మొగంబునఁ గోపం బభినయించుచుఁ బాపనగఱాసా! నీనిడులేమియు సరిపనిసవికావు. నీ యుదుపు [illegible]కై నీకడ నసువులకన్నఁ బ్రియమగు నసువులనిడిన గడియింపక [illegible] పోయితినని చెప్పితివి. ఇది యేటినీతి? వా రిపుడు గనంబడుటలేదు. [illegible] దాచితివో లేక ద్రోహము సేసితివో నిక్కము వక్కాణింపుము. [illegible] నాదయం దార్తిఁ గృశించుచున్నాఁడు. సత్యవాదివై ప్రాణముఁ గాపాడు[illegible] తీవ్రముగాఁ బలుకుటయు నతండు చెవులు మూసికొని శివ శివా! ఎంత మాట వింటిని. హా! యెంతపాపినైతిని. అక్కటా! ఎట్టినింద మోసితిని. అన్నా! ఏ పురాకృతమా! ఎంతచెడ్డవెటివి. ఆహా! కళావతీ రూపవతులు నాకేమి యపకారము సేసిరని వారికి ద్రోహము చేయుదును. నా బిడ్డకన్న వారు దొడ్డవారు కారా? అట్టిమాట యనుటకన్న నాకు శిరచ్ఛేదము సేయరాదా? అని పలుకుచు మిక్కిలి దుఃఖింపఁ దొడంగెను. ఇతర మంత్రులతండ నపరాధియనియు హితవాది యపరాధియనియు వాదించుచుండిరి. ధర్మపాలుం డేమాటయుఁ బలుకనేరక విభ్రాంత స్వాంతుండై నిలువఁబడియెను.

అని యెఱింగించునంతకు వేళ యతిక్రమించుటయు మణిసిద్ధుండు పవ్వలికథ [illegible]నంతరావసథంబునఁ జెప్పఁబూనెను.

అరువది తొమ్మిదవ మజిలీ కథ

కృతవర్మ గుప్తవర్మల కథ

ఒకనాఁడు అర్ధయామావశేషదివసకాలంబున మనోహరరూప సంపన్నులగు నిరువురు బ్రాహ్మణ కుమారులు బ్రహ్మస్థలమను నగ్రహార పరిసరంబున నడుచుచు నెదురుపడిన నొకబాటసారిం జూచి అయ్యా! యిక్కడికిముందు గ్రామ మెంతదూరమున్నది. అందీ రాత్రి నివసింపఁదగిన తావుగలదా యని యడిగిన విని యా మార్గస్థుండు వారింజూచి వెరఁగుపడుచు నిట్లనియె.

బాలులారా! మీ రెందలివారలు? మీ రూపములు కడు సుకుమారములుగాఁ గనంబడుచున్నయవి. మీ ముఖలక్షణంబులు రాజ్యసుఖోపభోగ్యక్షమంబై యున్నవి. ఇట్టి మీరు పాదచారులై నడచివచ్చుట శోచనీయమై యున్నది. గమనాయాసంబున గ్రుక్కి నడువలేక నడచుచున్న మిమ్ము ప్రశ్నోత్తరములచేఁ గ్లేశపరుపరాదని దర్శనీయములైన మీ యాకారచిహ్నములే యాశంకావకాశముఁ గలుగఁజేయుచున్నవి. మీ ప్రాయము కడుచిన్నది. మీ వృత్తాంతముఁ గొంతకొంత వివరించి నాకు శ్రోత్రానంద మాపాదింపుడు ఇక్కడికిఁ గడుదవ్వులోనే బ్రహ్మస్థలమను నగ్రహారము కలదు. రవి గ్రుంగకమున్న పోగలరు. కొంచెము విశ్రమింపుఁడు. మీకు భోజనాది సత్కారములు చేయువారందుఁ బెక్కండ్రు కలరు. అని యక్కడి విశేష యంతయుంజెప్పి నిలువంబడియున్న యా తెరువరితో వారిట్లనిరి.

పుణ్యాత్మా! గ్రామము దాపుననున్నదని మాకుఁ దెల్పి మముం దనిపితిరి. అడుగామడగా నడచుచుంటిమి. మేము బ్రాహ్మణులము. విద్యార్థులమై కాశికరుగుచున్నవారము. మాకు రాజ్యములులేవు పేదవారలము. మృదువులగు మా రూపములే మాకు శత్రువు లగుచున్నవని యుత్తరము చెప్పిరి.

అప్పుడాపాథుండు మీరు నిక్కముగా విద్యార్థులేని బ్రయాసపడి కాశికరుగ నవసరములేదు. ఆ బ్రహ్మస్థలమున సోమభట్టారకుండను బ్రాహ్మణుఁడు గలఁడు. అతండు కాశీపండితుండు. విద్యార్థుల నింటఁబెట్టుకొని విద్యలు గఱపుచుండును. వేగము పొండని పలికి యతం డవ్వలికిఁ బోయెను.

పిమ్మట నా కుమారు లిరువురు సూర్యాస్తమయ సమయమునకు నా యగ్రహారమున కరిగి వెదకికొనుచు సోమభట్టారకుని యింటికింబోయి తద్గృహ వితర్దికల బరచిన తాళపత్రకటాసనములఁ గూర్చుండిరి.

ఇంతలోఁ సురలతోఁ గూడికొనిన బృహస్పతి వడువున నొప్పుచు సోమభట్టారకుండు శిష్యులతోఁగూడ దటాకమునుండి కాల్యకరణీయంబులఁ దీర్చుకొని యింటికివచ్చెను. వారిఁజూచి యా విప్రకుమారు లిరువురులేచి నిలువంబడి నమస్కరించిరి. తదీయ రూపవిశేషముల కక్కజమును జెందుచు నావిప్రుఁడు మీ రెవ్వరు? ఎక్కడికిఁ బోవుచున్నారు? మీ యుదంత మెట్టిదని యడిగిన వా రిట్లనిరి.

దేశికోత్తమా! మాది దక్షిణదేశము. విద్యార్థులమై వచ్చితిమి. మేము ద్విజకుమారులము. మీరిందు విద్యాదానము సేయుచున్నారని విని యరుదెంచితిమి. మా కోరిక సఫలముఁ గావింపుడు. మమ్ము మీ విద్యార్థికోటిలోఁ జేర్చుకొనుడని వినయముగా బ్రార్థించిన సంతసించుచు నతండు మీ రింతకుముందేమి చదివితిరి. చదువవలసిన గ్రంథములెవ్వి? మీ యిష్టంవచ్చినట్లు చదువుకొనవచ్చునని నాదరముగాఁ బలికెను. వారును వారుఁ జదివిన విద్యలం బేర్కొని చదువవలసిన వానిం జెప్పినంత విస్మయపడుచు నతండు వారినిఁ గొన్ని విద్యలలోఁ బరీక్షించి తద్విద్యాపరిశ్రమమునకు నమితముగా సంతసించుచు నంతకుముందు తనయొద్దఁ జదువు శిష్యులకు వారినే గురువుగాఁజేసి విద్యలు గఱపించుచుండెను. విద్యారహస్యముల వారి కెరింగించుచుండెను. అట్లు శిష్యులు గురువులునై వారు సోమభట్టారకుని యింటఁ గొన్నిదినములు వసించిరి.

ఒకనాఁడు సోమభట్టారకు డక్కుమారుల నిరువురను రహస్య స్థలమునకుఁ దీసికొనిపోయి వత్సరాలా! మీరు మత్సమీపమునకువచ్చి యల్పకాలమైనను మీ యాశ్రమ నైపుణ్యము విద్యాగుణ గౌరవములు స్తవనీయములై యున్నయవి. మీ యెదుట ననరాదు. మీ రూపములు తేజములు చూచినవారు మీరు పారులని నమ్మఁజాలరు. చక్రవర్తి కుమారులనియే తలంతురు. మీరు నాచెంత విద్యావిశేషములంతగా గ్రహింపకపోయినను నంతేవాసు లనిపించుకొను చున్నారు. కావున మీరు నాకొక యుపకారము సేయవలసియున్నది. అందులకు నే నుపేక్షించితినేని మీఁదు మిక్కిలి రాకమానదు. ఉపాయంబునంగాని సాధింపశక్యముకాదు. రహస్యభేద మయ్యెనేని ప్రమాదమువచ్చును. మీ రప్పని పూనికొని దీర్తుమంటిరేని వక్కాణింతునని పలుకుటయు వారువినమ్రములై యిట్లనిరి.

గురువరా? నీవు తండ్రివోలె నాదరించుచు నింటఁ బెట్టుకొని విద్యలం గఱపుచుంటివి. ఇట్టి యకారణ బంధుండవగు నీయుపకృతి కెన్నడైనఁ బ్రతి చేయగలమా? నీ యాజ్ఞఁగావించి కృతకృత్యుల మయ్యెదము. సంశయింపక కరణీయములకుఁ గింకరుల మమ్ము నియోగింపుము. ప్రాణప్రదానంబునైనను గురుకార్యము సఫలింతుమని యత్యంతాదరముతోఁ బలుకుచు నా విద్యార్థుల కతం డిట్లనియె.

సత్యవతి కథ

సజ్జనులారా ! వినుండు. మదీయ పురాకృత సుకృత పరిపాక మెట్టిదియో కాని నాకు లేక లేక యొకయాఁడుపిల్ల పుట్టినది. అది మిక్కిలి కురూపిణి యగుటకు మిక్కిలి చింతిల్లుచు దానికి సత్యవతియని పేరుపెట్టితిని. దానిమొగము మసిమంగళమునకన్న వికృతముగా నున్నది. ఒడలిచాయకన్న బండికందెన చాయయే మెరుగని చెప్పవచ్చును. కన్న మోహంబున నా కన్నియం బెంచుచుండ నెనిమిదవయేఁట స్ఫోటకము పడినది. అప్పుడొక కన్నుగూడఁ బోయినది. మొగము మరియు వికృతమైనది. తలిదండ్రులకే దానిరూపు మసహ్యముగా నుండును. పెరవారి మాటఁ జెప్పనేల. ఆ సత్యవతి కిప్పుడు వివాహకాలము మించిపోవుచున్నది. రాఁబోవు ననర్థమునకు ముందే ప్రతీకారము సేయవలయునని యూహించి యా సత్యవతి నెన్నఁడును బైటికి రానీయక నితరులు చూడకుండఁ గాపాడుచుంటిని. మదీయ గౌరవము ననుసరించి విద్యాభాస్కరుండును బ్రాహ్మణ కుమారుండు దానిం బరిణయంబగుట కంగీకరించి యరిగెను. నిశ్చయ తాంబూలములు పుచ్చికొంటిమి. ముందరి మాసములో వివాహ ముహూర్త ముంచితిమి. ఇట్లుండ నతనికెవ్వరు తెలియఁజేసిరో మీ కుమార్తెను నాఁడు చూచుట మరచితిని. చూచుటనిమిత్తము వెల్లి వచ్చుచున్నానని కమ్మ వ్రాసి యంపెను. ఆ జాబిప్పుడే చూచుకొంటిని. అతండు సత్యవతిని జూచినేని పెండ్లియాడనిమాట నిశ్చయము. ఇందుల కెద్దియేని ప్రతిక్రియ నాలోచింపవలసియున్నదిగదా ? నేనొక తెర వాలోచించితి వినుండు. మీ దేశాచార నియమంబులు నా సమయమున కమరినవి. స్త్రీలవలె మీరు గలయంతయు శిరోజము లుంచుకొంటిరి. మరియు మీ మొగములు స్త్రీ ముఖములవలె మనోహరంబులై యున్నవి. కావున మీలో నొకరు స్త్రీ వేషము దాల్చికొంటిరేని సత్యవతియనిచెప్పి యతనికిం జూపెదను. అతం డప్పుడు పరమ సంతోషమునఁ బొందగలఁడు. పిమ్మట వేరొక తెరవునఁ గార్యంబు సాధించెదనని యావృత్తాంత మంతయు వారి కెఱింగించిన నవ్వుచు గుప్తవర్మ యిట్లనియె.

ఆర్యా ! మీ కార్యంబు నెరవేర్చుటకు మేము పూటగాపులమై యుంటిమి. సందియము వలదు. వినుండు పెండ్లి చూపులకును, పీటలపై కూర్చుండుటకును నే నాఁడురూపు ధరించి కార్యంబు సాధించెదను. అత్తవారియింట కరిగిన పిమ్మట నదియే నేనని వారిని నమ్మించుట కెట్లో తెలియకున్నది. అనుటయు నా విప్రుండు నడుగా ! గడుసు ప్రశ్నయే వైచితివి. అందులకునొక యుక్తి నాలోచించితిని వినుము. పెండ్లియైన కొన్నిమాసములకు నా పుత్రి స్ఫోటకము పడినదని బూటకమువన్ని యా యాపు [illegible] వికృతరూపము వచ్చినదని ప్రకటించెదను. దానంజేసి

తలంపు కొనసాగునని చేయఁదలంచికొనిన కృత్యమంతయు బోధించెను. అందుల కనుమోదించుచు గుప్తవర్మ కృతవర్మతో నాలోచించి నాటిరాత్రియే యట్టి వేషము వైచికొనియెను.

చ. గొనబగుమోమునన్ బొలయు కుంతలము ల్గలయంగఁదువ్వి చ
క్కనిజడవైచి మేలి తెలికన్నులఁ గాటుకదిద్ది రత్నమం
దనముల నెన్నియేనియు నొసల్మెఱయం ధరియించి లోకమో
హనమగు కన్నెరూపు వెలయందగె దేశికుఁడిచ్చ మెచ్చగన్.

ఆ మరునాడే పెండ్లికూతుఁ జూచుటకు విద్యాభాస్కరుండా యగ్రహారమున కరుదెంచి సోమభట్టారకుచే సన్నిహితుండై పెండ్లికూతుంజూచి మోహాక్రాంత స్వాంతుండై యిట్లు తలంచెను.

ఆహా! యీ మోహనాంగి యంగములన్నియు లావణ్యపూరితములై మొలచినట్లే యొప్పుచున్నవిగదా! అయ్యారే! చేరలకు మీరియున్న యీ తెలికన్నులసోయగ మెన్నియేండ్లు చూచినను దనివితీరునా? బాపురే? తమ్మిచెక్కుల యందు మొక్కటియే యొకగ్రంథముగా వ్రాయవచ్చును. ఇట్టి సర్వాంగసుందరిని నాకుఁ బత్నిగాఁజేయఁ బూనిన యీ పండితునిపై ద్వేషమువహించితినిగదా? శత్రువు లెవ్వరో యీతని కూతురు కురూపిణియని నాకు వ్రాసిరి. దివ్యాంగలంబురడించు మించుబోణి పాణిగ్రహణము సేయుచున్నవాఁడ, నా భాగ్యము కొనియాడఁ దగియున్నది. మదీయ పురాకృతము ఫలించినది. నా జన్మము సాద్గుణ్యము నొందినది. నా విద్య సార్థకమైనది. అని మెచ్చుకొనుచు నవ్వుచు మురియుచు బెద్దతడవు ప్రహర్ష జలధిలో మునిఁగి యుండెను. అప్పుడు సోమభట్టారకుండు పట్టీ! సిగ్గేటికి? నీ భర్తను మొగమెత్తి చూడుము. అని గడ్డము పట్టుకొని ముఖమును పైకెత్తి చూపెను.

విద్యాభాస్కరుండు ఆర్యా? సకలవిద్యాశిరోమణులగు మీ పాపకు లోపముండునా? బుద్ధులు బోధింపవలయునా? చేష్టలు గఱపవలయునా? లోపలికిఁ దీసికొనివెళ్ళుడు. పాపము సిగ్గుపడుచున్నదని పలికినంత నక్కపటయువతి దిగ్గున లోపలికిఁ బోయినది. విద్యాభాస్కరుండు కాలవ్యవధి సహింపక మామతో ముచ్చటించి ముహూర్తము నిశ్చయించి యింటికి జనియెను.

పిమ్మట సోమభట్టారకుండు లోపలికిఁబోయి గుప్తవర్మఁ గౌగలించుకొని పుత్రా! మొదటిగండము దాటించితివి నీ వెంతకైనం దగినవాఁడ వగుదువే. కొదువ పనిగూడఁ దీర్చితివేని ధన్యుండనగుదు. నీ వేషము మాకే మెచ్చుటగలుగఁ జేసినదిగదా? ఈ రహస్యము మనకుఁగాక యెవ్వరికిం దెలియగూడదుసుమీ? యని పలుకుచు నాటంగోలెఁ బెండ్లిపనులు చేయ మొదలుపెట్టెను.

సోమభట్టారకుండు భాగ్యవంతుఁడగుట నా వివాహ సన్నాహ మాశ్చర్య

కరముగాఁ జేయించెను. దూరదేశమందలి బంధువులను సంతోషముగా రాఁ దొడంగిరి. సోమభట్టారకునికిఁ బుత్రిక గలిగిన దనుటయే కాని చూచినవా రెవ్వరును లేరు. బంధువులు నా కపటవధూరత్నమును జూచి అహా! భట్టారకునికి లేకలేక మణి పుట్టినదిగదా! అహా! యదృష్టము మక్కుటముగదాయని స్తోత్రములు సేయుచుండిరి. విద్యాభాస్కరుండును వివాహ దివసమున కత్యుత్సాహ ముద్దీపిత మానసుండై సకలబంధు పరివార సహితుండై యయ్యగహారమున కరుదెంచి స్నాతకవ్రతముఁ దీర్చుకొని ముహూర్తమున కెదురుచూచుచుండెను.

అంతలో భాస్కరుండు దనవేడిమిం బుడమిపైఁ దప్పించి మందేహాసురలపైఁ బ్రసరింపజేయుటయు విద్యాభాస్కరుండు సుముహూర్తమునకుఁ దూర్యనాదములు రోదసీకుహరము నిండ మెండు వైభవముతో నూరేగుచు భట్టారకుని యింటి కరిగెను

కన్యాదాత సత్యవతిఁ బెండ్లి కూతుంజేసి యొక చీకటి గదిలో వియ్యఁపు గంపలో గూర్చుండఁబెట్టి యెల్లరు చూచునట్లు కపట సత్యవతిని గౌరీతపం బొసరింప నియోగించెను. పెండ్లి కుమారుని పీటలపైఁ గూర్చుండఁబెట్టి పురోహితుండు వివాహ తంత్రమంతయు సమంత్రకముగా విధ్యుక్త క్రమంబునఁ గావించి కన్యాదాన కాలమందుఁ బెండ్లికూతుం దీసికొని వచ్చుటకు గన్యాదాతతోఁగూడ లోపలికిఁ బోయెను. అప్పుడు వరబంధువులందరు లోపలికిఁబోయి గౌరీతపం బొనరించుచున్న యా బాలికారత్నమును జూచి వెరఁగుపడుచు నిట్టి చిన్నది విప్రకులంబునఁ బుట్టఁ దగినది కాదనియుఁ జక్రవర్తికి భార్య కాఁదగినదనియు విద్యాభాస్కరుఁ డదృష్టవంతుడనియు బొగడఁ దొడంగిరి.

కన్యకా పురోహితుం డుచ్చస్వరంబున భట్టారకుని బ్రవరం బడిగి యచ్చటి తంత్రంబుదీర్చి వివాహవేదికకుఁ గన్యందీసికొని పోవచ్చునని చెప్పెను. అప్పుడచ్చటివారెల్లఁ బెండ్లిచావడిలోనికిం బోవఁదొడంగిరి. అప్పుడు సోమభట్టారకుండు గంపతోఁగూడఁ బెండ్లికూతుంఁ జేతులతో నెత్తుకొని యిటునటుఁజూచి యా చీకటిగదిలోనికిం దీసికొని పోయెను.

వరపురోహితుం డదిచూచి అయ్యా! అట్లు లోపలికిఁ దీసికొని పోయెద రేల? ఇచ్చటికిఁ దీసికొనిరండని కేకలు వైచెను. కన్యాదాత తొందరపడి యా గంప నచ్చటదింపి యావలకువచ్చి మాలో వివాహమునకు ముందు కొంతసేపు గంపం దాచుట యాచారమై యున్నది. అందులకై యిట్లు చేసితిని తప్పుగా నెంచకు పురోహితుండు యిది వివాహక్షణము గాదు. సుముహూర్తము మిగిలిపోవుచున్నది. పెండ్లి కొడుకు లేచి రాగూడదు. ఆ వేళకు మరియొకప్పుడు దీసికొనవచ్చునని చెప్పియు నొప్పుకొని భట్టారకుండు. అంతకుముందు బోధించియుంచిన యొక యుపాధ్యాయునితోఁ గన్నెరకం దీసికొనరమ్మని కనుసన్నఁజేసి తాను వివాహవేదిక యొద్ద కరిగెను.

ఆ యాప్తుం డా చీకటిగదిలోనికిఁ బోయి తడుముకొనుచు నలుమూలలు దిరిగి విగ్రహముఁబెండి సత్యవతియున్న గంప యెందున్నదో తెలిసికొనలేక గుప్తవర్మ యున్న గంపయే యని యనుకొని యా గంప యెత్తికొనివచ్చి పెండ్లిపీటలయొద్ద దింపెను. పెండ్లికూతురు తలవాల్చికొని యుండుటచే నది యెవ్వతియో నిరూపింప నవసరము లేకపోయినది.

పిమ్మట బురోహితుండు విధిప్రయుక్తముగా భట్టారకునిచేఁ గన్యాదానము గావింపఁజేసెను. విద్యాభాస్కరుండు పరమ సంతోషముతోఁ బెండ్లికూతురి మెడలో మంగళసూత్రమును గట్టెను. వధూవరు లొండొరులపైఁ దలంబ్రాలు వోసికొనిరి. అట్టి సమయమున సోమభట్టారకుఁడు గుప్తవర్మ మొగముచూచి అయ్యో! ఇదియేమి మోసము సత్యవతిని దీసికొనిరమ్మని చెప్పిన దానినే తీసికొని వచ్చెనేమి. అని తల్లడమందుచు లేచి యా చీకటి గదిలోనికిం బోయి తనమిత్త్రు సత్యవతిఁ జూచి నీవింటఁ యుంటివా? తల్లీ యని పలికిన నక్కలికి నన్నెవ్వరు తీసికొని పోలేదని యుత్తరము చెప్పినది.

ఆహా! దైవయత్నముగాక మనుష్యయత్న మొక యత్నమా? ఇట్లెరిగియు విద్వాంసులును మోహమందుచున్నారు. సత్యవతి కింకను వివాహయోగ్యదశ రాలేదు కాఁబోలు. ఈ ముహూర్తమున సత్యవతి మెడలో భాస్కరునిచేత మంగళసూత్రముఁ గట్టింపలేకపోతినిగదా! అయ్యో! పాపము గుప్తవర్మ కన్యాకృత్యము లన్నియు నేరుపుగా నభినయించుచున్నాడు. నా కేమియు నుపయోగించినది కాదు అని పెక్కుగతులఁ దలపోయుచు వివేకి చేయవలసిన కార్యములు సేయుచు నాలుగు దివసములు గడిపెను. అతనికి మనసు మనసుగా లేదు ఉత్సవము లాపత్సమములైనవి. అతఁడు మాటాడుటయు, నవ్వుటయు, పిల్చుటయు నెరుంగడు. విద్యార్థులే యన్నిపనుల సవరించుచుండిరి. ప్రాణసమమైన పుత్త్రిక యన్యాధీన యయ్యెనని చింతించుచున్నాఁడని బంధువులు తలంచిరి. గుప్తవర్మకుఁ గృతవర్మకుఁ గన్యాదాతలకుఁదప్ప నా రహస్య మెవ్వరికిం దెలియదు. నాకబలియైన తరువాత సోమభట్టారకుఁ డొకచోటఁ గూర్చుండి ఏదియో ధ్యానించుచుండ నొక శిష్యుడువచ్చి స్వామీ! యజ్ఞదత్తుండను బ్రాహ్మణుండు భార్యతోఁగూడఁ గాశికిఁ బోవుచు నిచ్చటికి వచ్చి యున్నవాఁడు ఆయన మీకు సహాధ్యాయుఁడట. మిమ్ముఁజూచి పోవలయు నని చెప్పుచున్నాఁడు. వాకిటఁ నున్నాడని చెప్పుటయు దుఃఖము మఱచి సంతోషముతో లేచి వాకిటికిఁబోయి యజ్ఞదత్తుంగాంచి యోహోహో! ప్రాణమిత్త్రుఁడేయని పలుకుచు గాఢాలింగనముఁ జేసికొనియెను.

అతండును నుపశ్లేషపూర్వకంగా సంప్రీతిని వెల్లడించెను. ఒండొరుల క్షేమసమాచారములు దెలుపుకొనినపిమ్మట సోమభట్టారకుండు మిత్త్రమా? కాశినుండి నేను నీవుండుగనే యింటికి వచ్చితినిగదా? తరువాత నీకథ యేమియుఁ దెలియుట

లేదు. ఎందువసించితివి ? పిల్లలెందరు ? ఏమిచేయుచుంటివి. మన సహాధ్యాయులందు విద్యుత్కేసరికథ యేమైనం దెలిసికొంటివా ? అన్న నా ! నిన్నుఁజూచినంత మనము గాలిలోఁ జేసిన యల్లరులు జ్ఞాపకము వచ్చుచున్నవిగదా అహా [illegible] నకుఁ గలిగిన సంతోషసమయము మరియొకటిలేదని పూర్వోదంతములు గొన్ని ముచ్చటించుటయు నతండు నిట్టూర్పు నిగుడింపుచు నిట్లనియె.

వయస్యా ! నీ వనినట్లు బాలభావంగల సంతసమెప్పుడును గలుగదు. ఇప్పటి నాస్థితి మనుష్యమాత్రుని కెవ్వరికిఁ గలుగదని చెప్పగలను. నేను గడు పాపాత్ముండ. నా యుదంతమును వినిన నీవును జింతింతువు. పోనిమ్ము. నీకుఁ బిల్ల లెందరు ? ఇప్పుడీపిల్ల నెవ్వరికిచ్చితివి ? నీ వదృష్టవంతుఁడవు. నీ వృత్తాంతముఁ జెప్పుము. విని నా శోక ముపసంహరించు కొనియెదనని పలికిన నతండిట్లనియె.

మిత్రమా ! నా వృత్తాంతము బాగుగానే యున్నది. పిమ్మటఁ జెప్పెదను. నీ వెడియో యిక్కట్టుఁ జెందినట్లు తోచుచున్నది. నీ కథ వినుఁదనుక నా మనసు పరితపించుచున్నది. నీ వార్త కన్న నాకి యుత్సవము పెద్దదికాదు. వేగ నుడువుమని నిర్బంధించుటయు నతండు తాను గాశినుండివచ్చి ధర్మపాలనృపాలు నాశ్రయించుటయుఁ బెండ్లి యాడుటయుఁ బుత్రిక జనించుటయు వివాహసమయంబున నది నదిలోఁబడి మృతినొందుటయు లోనగుకథ యంతయుం జెప్పి యప్పండితుని శోక జలరాశిలో ముంచివైచెను.

ఔరా ! విధి చలపట్టి యెట్టి యిక్కట్టుఁ గలుగఁ జేసెను. అన్నన్నా ఎట్టిసంతోషము చింతంపాలయ్యెను. అని సోమభట్టారకుండు విచారింపుచుండ వారించుచు యజ్ఞదత్తుండు పోనిమ్ము ? ఆ తగవు తలఁపవలదు. పెండ్లి యింక గంటఁ దడిపెట్టరాదు. నీ యుత్సవము నా యుత్సవము కాదా ! ఎక్కడి సంసారము. ఎక్కడి సుఖము వీనివలన మనమానందింపఁ దలంచుకొనుట [illegible] జలంబుల గోలఁ బిలచినట్లే. చాలు. చాలు. అని పలుకుచు [illegible] పెండ్లి[illegible] రెండున్నది ! రప్పింపుముఁ జూచి యానందింపవలెంగాక [illegible] విగులుతో నందున్న శిష్యునింజీరి పెండ్లికూతుం దీసికొనిరమ్మని నియోగించెను.

అయ్యంతేవాసి లోనికిఁబోయి వచ్చి స్వామీ ! పెండ్లికూఁతు [illegible] నను సిగ్గుచే నిక్కడికి రాకున్నది. గడియ తాళవలయునని చెప్పిన భట్టారకుఁడు మరి యెవ్వరునులేరు. నా మిత్రుఁడు చూడవలయు. రావచ్చునని నా మాటఁ జెప్పుము. అని మరల నతని లోపలికనిపెను. ఆ శిష్యుఁడు పోయి కొంతసేపటికి వచ్చి గురునితో రహస్యముగా స్వామీ ! పెండ్లికూఁతు రెండో దాగినది. ఎంత వెదకినను గనంబడినదికాదని చెప్పెను. అప్పుడు సోమభట్టారకుఁడు లోనికి బోయి నలుమూలలు వెదకెను.

ఎందును గుప్తవర్మయుఁ గృతవర్మయుంగూడ ? గనఁబడలేదు. భార్య సణిగెడు నామె నాకేమి యుం దెలియదని చెప్పినది. అతం డొక్కింతతడవు విచారించి భార్యచెవిలో నేదియోచెప్పి మరల యజ్ఞదత్తు నొద్దకువచ్చి యా మాటలే ముచ్చటించుచున్నంతలో నింటిలో కేకలు వినంబడినవి. ఆరొదయేమియో తెలిసికొని రమ్మని శిష్యునొకని సంపుటయు నతండు లోపలికివెళ్ళివచ్చి తొట్రుపడుచు నిట్లనియె.

పెండ్లికూతురురూపు మారిపోయినది. చాల వికృతాకృతితో నొప్పుచున్నది. ఇసిరో ! చూచుటకే యసహ్యముగ నున్నది. ఈ సుముహూర్తమునకు ముందుఁ గులదేవత నారాధించినారు కారఁట. అద్దేవి కోపించి యిట్లు కావించితినని అమ్మగారి నా వహించి చెప్పుచున్నది. వేగరండని చెప్పెను.

అప్పు డదరిపడుచు సోమభట్టారకుఁడు యజ్ఞదత్తునితోఁ గూడ గృహాంతరమున కరిగెను. భట్టారకుని భార్య పరుషములాడుచుఁ దల విరియఁబోసికొని శివమాడుచు భట్టారకుఁజూచి కన్నులెఱ్ఱఁజేయుచు నోరీ ! మూర్ఖుడా ! చిరకాలము నుండి నీ కులము నాశ్రయించికొని యున్న దేవతను మరచితివిగదా ? కానిమ్ము. అందులకుఁ బ్రాయశ్చిత్తము చేసితిలే చూచికొమ్మని పలుకుచు సత్యవతిని ముందరకుఁ ద్రోసినది.

ఆ సత్యవతింజూచి సోమభట్టారకుండు అయ్యో ! ఇది యెవ్వతే ? ఇది యెవ్వతే ? అని వెఱగుపడుచుండ నిదియే నీ కూఁతురు. కోపమున నిట్లు కావించితిని యామె పలికెను.

తల్లీ ! రక్షింపుము. రక్షింపుము. అపరాధులమైతిమి. ఎప్పుడైన దల్లి కోపించునా ? నా చక్కనికూఁతు నాకిమ్ము. నీ చెప్పినయట్లు చేయువారము అని యనేక ప్రకారముల బ్రతిమాలఁ దొడంగెను. అంతలో పెండ్లికొడుకు నార్తుండై యార్తింబొందుచు నచ్చటికివచ్చి సత్యవతి వికృత రూపముఁ జూచి దుఃఖించుచుఁ గులదేవతను నమస్కరించుచుఁ బ్రార్థించెను. వారి ప్రార్థనల మన్నించు నట్లభినయించుచు నాయిల్లాలు ఓహో ! మూర్ఖులారా ! మీరు పండితులయ్యుఁ బామరులభంగి నన్ను మరచితిరి. ఇది మొదటి తప్పుగా మన్నించితిని రెండవ తప్పు మన్నించుదాననుగాను వినుండు. మీరిందుగా నన్నుఁ బూజించి సత్యవతికిఁ దియగాఁ బాణిగ్రహణవిధి యంతయుఁ జరుపవలయు. వివాహ దీక్షావసానమున నీ పుత్రిక యెప్పటియాపుఁ బొందగలదు. ఇంతటంత మాత్రము దురాచారము సోకినను మన్నించుదాననుగానని పలికిన విని విద్యాభాస్కరుండు చూచుచు మామా ! ఇఁక లెండు. చింత యుడుగుఁడు. అమ్మవారికి దయ వచ్చినది. మరల నుత్సవములు సేసికొందము. దీన మనకు వచ్చిన కొరంతలేదని చెప్పి సమాధానపరచుచు సోమభట్టారకుండు తొలుత గృహదేవత నారాధించి తదనంతర మరలఁ బెండ్లి మహోత్సవముఁ గావించెను. విద్యాభాస్కరుండు మరల సప్తపది ప్రధానముగ మంగళసూత్రముఁగట్టి తలంబ్రాలు పోసి భార్యగా స్వీకరించెను.

సోమభట్టారకుఁడు అయిదుదినములు వెనుకటికన్నఁ బెద్దగా నుత్సవములు కావించెను. దీక్షావసానంబున సత్యవతిరూప మెట్లుమారునో చూడవలయునను తలంపుతో బంధువులందరు వేచియుండిరి విద్యాభాస్కరుఁడును సోమభట్టారకుఁడును గులదేవతను బ్రార్థించుచు సత్యవతిరూప మిమ్మని గోరికొనిరి. అప్పుడు మరల భట్టారకుని భార్య యావేశముఁ దెచ్చుకొని బాలిశుఁడా! నీవు పడితుండవయ్యు నాపతా మహిమ యించుకయు దెలిసికొనలేక పోయితివి. నన్ను క్షుద్ర దేవతవలెఁ బూజించితివి. అనాచారములు చాలఁ గావించితివి. ఇఁక నాకు నీ యందుఁ గనికరము రాదు. నీ కూఁతురీ జన్మమునందిట్లే యుండును. పో పొమ్ము అని పలికి నిందింప దొడంగినది. భట్టారకుఁడనేకముగా నపరాధములు సెప్పకొనియెంగాని ప్రత్యుత్తర మిచ్చినది కాదు అప్పుడతండు గోలు గోలున నేడ్చుచు అయ్యో! నా పుత్రిక యిట్లువికృతాంగియైన నెవ్వరు భరింతురు. దీనికాల మెట్లు గడచును? దిక్కెవ్వరు? అని యూరక పలవరించు చుండ నల్లుడతని చేతులు పట్టుకొని మామా! దుఃఖింపకుఁడు. కట్టికొనినందులకు దీని కష్టము లన్నియు నావికాక మీకేమి భారతము, భారమంతయు నామీఁదఁ బడినది, స్వతంత్రప్రేమతోఁ జూచుచుండెదను దైవికమునకు మన మేమిచేయఁగలము. అని ప్రమాణికము చేయుదనుక నతండేడ్పు మానలేదు. యజ్ఞదత్తుండును అతని దుఃఖమును జూచి అయ్యో! నే నెక్కడికి వచ్చిన నక్కడనే కష్టములు గలుగుచున్నవి. ఇందులకును భట్టారకునోదార్చి తానచ్చటఁ గదలి భార్యతోఁగూడ నెందేనిం జనియెను.

అని యెఱింగించువరకుఁ గాలము మిగులుటయుఁ గథఁజెప్పుట మాని మణిసిద్ధుండు తదనంతర వృత్తాంత మవ్వలి యవసథంబునఁ జెప్పఁ దొడంగెను.

డెబ్బదియవ మజిలీ.

శశాంక మకరాంకుల కథ

సఖీ! రూపవతీ! మన మిల్లు వెడలి మూడుదినములయినది. [illegible] మునఁ బెద్దదూరము వచ్చితిమి. ఆ బ్రాహ్మణదంపతు లెందు నగపడలేదు. [illegible] యుందురు మనమీఁద [illegible]. మనకై వేచియుందురు. అయ్యో! మనము వచ్చుచున్న దినములు తెలియక పోయితిమిగదా? వారేమి చేయుదురో తెలియదు మన మొండొరులము [illegible] చిక్కులు పడియెదవేమో! ఆహా! బుద్ధిః కర్మానుసారిణి యను వచనము సత్యము. వారిరువురు పెండ్లియాడుచుండఁగ వారించి యద్భుత కల్పనలఁ జేయుటకు మన కట్టి సంకల్పము పుట్టుటకుఁ గారణమేమియుఁ దెలియకున్నది. తలంచికొన నాకే విస్మయముగానున్నదిగదా? పుత్రికకై శోకవార్ధిలో మునింగిన గురునోదార్పలేక పోతిమేల? ఆ దంపతుల గర్భశోక మూరక చూచుచుంటిమిగదా! పోనిమ్ము. నిమ్మటనైన మా

తండ్రి కెఱింగింప మనము స్వతంత్రులమై కులపాలికా విరుద్ధముగా నిల్లు వెడలి వచ్చితిమి. ఇదియంతయు దైవమాయవలె గనంబడుచున్నది. మనకొఱకు తల్లి దండ్రులు దుఃఖించుచుందురు. వెండియు నింటికిఁబోయిన లెస్సయగునేమో యాలోచించి చెప్పుము. నాకేమియుం దోచకున్నది, అని యడిగిన కళావతికి రూపవతి యిట్లనియె.

సఖీ! కళావతీ! నీవనినట్లు మన ప్రయత్నమంతయు నిరర్థకమైనదే అయినను నిప్పుడు పశ్చాత్తాపపడినఁ బ్రయోజనమేమి? మనమిప్పుడింటికింబోయి నిజమెఱింగించితిమేని ప్రజలును బంధువులును జాల నిందింతురు మఱియు రాజదండనకుఁ బాత్రుల మగుదుము. మనకట్టిబుద్ధి పుట్టించిన భగవంతుఁడె యెత్తికోలు సఫలము చేయవలయును. దైవము పంచినట్లు నడుచువారముగాక మనము స్వతంత్రులమా! లెమ్ము. వెఱవకుము. ధైర్యమూనుము. తూరుపుదెసకరిగి సఖురాండ్రం గలసికొని కొంతకాలము దేశాటనము చేయఁదవఁగక పురుషవేషములు వైచితిమిగదా? మనల నెఱుఁగువారెందరు. మనయెండొరులమే గురుతుపట్టుట దుర్ఘటముగానున్నది. నీ పేరు కళాంకుఁడనియు నాపేరు మకరాంకుఁడనియుఁ జెప్పుకొందుము. మన విద్యల దేశయాత్రచేఁ గృతార్థములఁ జేయుదము. అని యత్యంత సాహసోత్సాహములతోఁ బలికిన విని కళావతి యిట్లనియె.

చెలీ! మనకు బాల్యము వదలుచున్నది. యౌవనారంభమున మనలఁ గారాగారంబులంబోని యంతఃపురంబులు ప్రవేశపెట్టుదురు. దేశములెట్లు చూడఁగలము, కావున మనవరక యొకతెరవున ననువైనదనియే దలంపవలయును. నీ పలుకులచే నాయెడఁదఁ గలకదీరినది పయనము సాగింపుము. యానసాధనములు వికలమైనవి గావున నిఁకపదములచేతనే నడువవలెను. తొలుతఁ దూర్పుదెసకరుగుదము. సఖులు తూరుపు మార్గముననే యుందుమని చెప్పిరిగదా! ఆదెస నదవులు మెండుగలవని చెప్పుదురు. మొదట నతెరంగెఱుంగక బారి నాదెస పోవలయునని మనమే చెప్పితిమి. ఎట్లయినను నట్లుపోవక తప్పదు. అని యుపన్యసించినది. అట్లిరువురును తలంచుకొని యాదారి విడిచి తూరుపుదెసకు మరలి నడువందొడంగిరి అప్పటికి జాము ప్రొద్దెక్కినది. ఖరకరుఁడు తనవేడి కిరణములచేఁ గ్రమంబు జగంబునఁ బరితపింపఁ జేయఁదొడంగెను. అయ్యెండజగమున లాయెండలో నడువలేక ప్రమాసునీడలఁ నిలుచుచు మరల నడచుచు నీరీతిఁ గొంతపయనము సాగించిరి. మిట్టమధ్యాహ్నమున నొకచెట్టునీడ వసించి [illegible]సు దెచ్చుకొనిన యాహారపదార్థములు భుజించి యాకలి యడంచుకొనిరి.

చండభానుఁడు కొండొకదూర మరిగిన మరల నడువ మొదలు పెట్టిరి. [illegible] బలిసె చున్నది కాని తెరపి కనంబడుటలేదు. సాయంకాలమున [illegible] వడివడి నడచిరి. పల్లెయేదియుం గనంబడినదికాదు.

అప్పుడుమిక్కిలి భయపడుచు గుండెలు రాయిచేసికొని యొకచెట్టుక్రిందఁ బండుకొని యెట్టకేఁ వెల్లవార్చిరి.

అట్లు వారు నాలుగుదినములు పయనము సాగించిరి. అయ్యరణ్యమునకు నాద్యంతములు కనంబడలేదు. పోయినకొలంది యగమ్యగోచరముగాఁ గనంబడు చుండెను. ఆహారపదార్థములు సరిపడినవి. పాదములు పొక్కులెక్కినవి. నాలుగవ నాఁడు జాము ప్రొద్దెక్కినప్పుడు అడుగులు తడఁబడ నీడ్చుచు నొకతరువునీడఁ జతికిల పడి నిట్టూర్పులు నిగిడింపుచు మోమునం గ్రమ్మినఁ జెమ్మటఁ బైటకొంగున నద్దికొనుచుఁ గళావతి రూపవతి కిట్లనియె.

సఖీ! మనము విద్యామదము యౌవనమదముతో వియ్యమందఁగా వలంచి యింటికడ సుఖం బుండనేరక వెడలి వచ్చితిమి. చివరకు మన జీవితాంత మీ విపినాంతరమున జరుగునట్లు తోచుచున్నది. అడుగు నడుచుటకు శక్తిలేదు. ఇంతయడవి యున్నది. తినుట కేమియుం దొరకదు. దారి కాని దారిం బడితిమి. క్రూరమృగముల యార్పుల వినంబడుచున్నవి. నేఁడుగడచుట గష్టముగాఁ దోఁచుచున్నది. మనమించుకయు నాలోచింపక బాల్యచాపల్యంబున వట్టి వెడప్రయత్నముఁ జేసితిమి సుమీ! యని యధైర్యముఁ జెంది శోకోపహతచిత్తయైయున్న యమ్మత్తకాశిని నూరడించుచు రూపవతి యిట్లనియె.

ప్రియసఖీ! జీవులకు రెండుచావులు లేవని మనము చదివితిమిగదా? అకాలమున మరణము రాదనియు మన మెఱింగిన విషయమే. ఇంక విచారమేమి? అదిగో యీప్రాంతమున ఫలవృక్షము లేవియో యున్నవి. పోయి ఫలములం గోసికొని వచ్చెద నిందుఁ గొంతసేపు విశ్రమింపుము. చింతింపకుమని బోధించి యా మించుబోణి నలుమూలలు తిరిగి వెలగపండ్లఁ గోసికొని వచ్చినది. పండ్లుతిని యా రాచపట్టి యాకలి యడంచుకొని రూపవతి ధైర్యసాహసాదుల మెచ్చుకొనుచు దమపయనము విషయమైన యాలాపములు నుచ్చరింపుచున్నది.

ఇంతలో నొకదెస నేయుఁడు! కొట్టుఁడు! పట్టుఁడు! పొడువుఁడు! అను కోలాహలధ్వనియొకటి దూరముగా వినంబడినది. ఆ రొదవిని యమ్మదవతు లదరిపడుచు లేచి మృగముల కేకలువలె వినంబడుచున్నవి. పలాయమానంబులగు జంతువు లిందు రాగలవు. మనము కాచుకొని యుండవలయునని యాలోచించుచున్నంతలో నొక వరహ మాప్రాంతమునకుఁ బారివచ్చుచున్నట్లు కనంబడినది.

దానింజూచి యా చిగురుబోఁడు లిరువురు చెరియొకదెసకుఁ బారిపోవ యత్నించు చుండ నక్కిటివరంబు పటువేగంబున నరుదెంచి రూపవతి వెంటఁబడి తరుముచుండెను. ఆబాల కోలమునకందక నొక మ్రాను చుట్టుతిరుగుచుండెను. ఆ యుపద్రవముఁ జూచి రాజపుత్రిక వెఱవక సాహసముతో నొకబడియఁ దీసికొని యాపోత్రిం బెదరించుచు నెన్నంటి తరుమ మొదలుపెట్టినది.

అయ్యడవి పందియు నాసుందరులును నతని స్కంధముచుట్టును గౌరవి త్రిప్పినట్లు తిరుగఁజొచ్చిరి. రాజపుత్రిక చేతి దండతాడనములు లక్ష్యము సేయక సస్వరాహంబు రూపవతిని విడువక తరుముచుండెను. అయ్యబల కొంతసేపు తిరిగి తిరిగి నిలువలేక యొకలుతిసుగ నలసటతో నిలువలేక పుడమిం బడి మూర్ఛిల్లినది. అప్పుడా సత్వం బియ్యంబుకాళి వీఁపుపై గోళ్ళు నాటించి దండతాడన భయంబున నట నిలువక యవ్వలికిఁ బారిపోయినది. కళావతి కప్పు డట్టిబలమెట్లు వచ్చెనో తెలిసికొనుట దుర్ఘటము.

అట్లు నేలం బడియున్న రూపవతిం జూచి రాజపుత్రిక యురము బాదికొనుచు మొగమున మోముఁ జేర్చి సఖీ! రూపవతీ! అని పలుమారు పిలిచియుఁ బ్రతివచనంబుఁ గానక సమసెంగా నిశ్చయించి నేలం బడి హా! ప్రాణసమప్రియా! త్రిలోకసుందరీ! నన్నీ యరణ్యంబునఁ బారవైచి నీవొక్కరితవు పరలోకమున కరిగితివా? అయ్యో! ఇంతకుముందే నేనధైర్యము పడుచుండ నాకెన్నియో మాటలు చెప్పితివే నీ యూహలన్నియు నెందుఁబోయినవి. అక్కటా! తలిదండ్రుల లెక్క సేయక గృహసుఖంబులఁ ద్యజించి నా వెంటనడవులకు వచ్చిన నీ విట్లు మృతిఁ బొందఁ గన్నులార జూచియున్నదాన నావంటి కృతఘ్నాత్మ యెందైన నుండగలదా! సేవించక యలసిన పాదములొత్తుచు విసరుచు నాకలిఁ దీర్చుచు నెన్నియో యుపచారములు సేయుచుండుదువు. ఇప్పుడు నా యుపకార మొక్కటియుం గొనవేమిఁ ఇది సహవాసధర్మమే. తల్లీ! చూడుము. మాట్లాడుము. నేనుగూడ నీతో వచ్చుదాననే. ఇంచుకసేపు నిలువుము. ఆ వనవరాహము నాపైఁబడక నిన్నేమిటికిఁ దరిమినది. అట్లయిన నీదావు నేను బొంది పోవుదునుగదా? అని వెసలు ప్రతిధ్వను లిచ్చునట్లు యేడ్చుచు రూపవతిపైఁ బడి యుపసపముల ముద్దిడుకొనుచుఁ గౌఁగలించుచు మరల మరలఁ బిలుచుచు నిరీతిఁ గొంతసేపుఁ గడిపినది.

కొంతదరి కత్తలోదరి యదటుడిగి మెల్లనఁ గన్నులుఁ దెరచి కరసంజ్ఞచే శోకింపవలదని తెలుపుచు దాహముఁదెచ్చి యిమ్మని సూచించినది. ఆ సన్న గ్రహించి యాపన్నగవేణి యుబ్బుచు గొబ్బునలేచి లేడివలె మిట్టపల్లంబుల గణింపక దుముకుచు ముళ్లకంపల గణింపక నెగురుచు మృగబాధ తలంపక జలంబులదేర నూరక పరుగిడుచుండెను.

మరియు నొకతెరవునుండి వేరొక తెరవునకుం బోవుచు బల్లంబులఁ బరిశీలింపుచుఁ గోనల విమర్శింపుచు నిట్లు పెద్దదూరము తిరిగినది. నీటిజాడ కేమియుం గనంబడినదికాదు అప్పుడు మిక్కిలి పరితపించుచు అయ్యో! నే నింత వైరిపని చేసితినేమి? నే నేమూలనుండి వచ్చితినో యించుకయు గురుతు తెలియకున్నది. చాల దవ్వునుంచితినని తోచుచున్నది. జలములు దొరకలేదు. అందుఁగూర్చుండి యుప చారముఁ జేయక ప్రాణసఖి విడిచివచ్చితినికదా. అహా! మోసపోయితిని వేగమచ్చటికే

పోవలయు నేమిజేయుదును. వచ్చినదారి యేదియో పోవలసినదారి యేదియో తెలియకున్నది. అన్నన్నా! అని తలంచుచు నొకదారింబడి కొంతదూరము పరుగెత్తి నిలువంబడి యిది వచ్చినత్రోవకాదు. మరియొకటి అని వెనుకకుదిరిగి మరికొంతదూరము పరుగెత్తినది. ఆదారియు గురుతు తెలిసినదికాదు. కొంచెము దూరముపరుగెత్తి నిలువంబడి రూపవతీ! యని పెద్దయెలుంగున బిలుచుచు నా యెలుగ్గి ప్రతివచనంబు వినరామి నీరయొక్కడి రూపవతి? ఈపాటి కేమృగమో భక్షించిపోవును. సీ! సీ! నావంటి బుద్ధిహీనురా లెందును లేదు. ఇంపకము నాలోచింపక యప్పటికి దోచినట్లు చేయుచుందును. అందులకే ముప్పులకెల్ల కారణమైతిని. నీరుందు తా వెనుకనట్టే పరుగిడి వచ్చితిని. దాపునం గూర్చుండి వినుచును మోసముదుడుచుచు నెల్లగ లేవనెత్తి తీసికొని రాక నూరక యూరార్చ గావించితినని పెక్కుగతులం దలపోయుచు నొక చెట్టెక్కి నలమూలలు పరికించినది.

అప్పుడు దూరములో నొకదెస వేటకాండ్ర సందడి వినంబడినది. ఆ దెస గురుతు చూచుకొని యా పాపము డిగి యమ్మగువ చిప్పగా నాదిక్కునకు నడుప దొడంగినది. పోయినకొలంది యాధ్వనులు సమీపించుచుండెను. అప్పుడు పడిపడి పోయి యప్పటికి జనసమూహములోం జేరినది. విశాలమగు నొకచోట గుడారములు పెక్కులు వేయంబడియున్నవి. చుట్టును సైన్యము నిలువంబడియున్నది. గజతురగ స్యందనాదులం బయనమునకు సన్నాహము సేయుచుండిరి. అట్టి సేనానివేశముం జేరి యా నారీ రత్నము జలము జలము అని యరచినది. అట్లుపోమ్ము. అనికొందరు ప్రత్యుత్తర మిచ్చిరి. ఆ చిన్నది కొంతదూరము లోపలికిం బోయి అయ్యా! దప్పిగొట్టి నామిత్రుండొక డీయడవిలో బడిపోయెను. వేగము మంచినీ రెవరున్నఁ దెలుపుండని పెద్ద యెలుంగునం బలికెను.

ఆ ప్రాంతమందలి శిబిరములో వేటకాండ్రు చుట్టునుండి కలసి కథలు చెప్పుచుండ వినోదముగా వినుచున్న కిన్నరదత్తుండను నృపాలుండు [illegible] గా నా యార్తధ్వనిని విని యెవ్వండో దాహమని యరచుచున్నాడు. వాని నిప్పటికిం దీసికొని రమ్మని యొకపరిచారకు నంపెను. వాడు పోయి యా రాజపుత్రిక దీసికొని వచ్చి రాజునెదుటం బెట్టెను. తదీయ ముఖవిలాసములు రూపరమణీయ[illegible]ని వెరగుపడుచు నయ్యుత్తముడు బాలుండా! నీ వెక్కడివాడవు? ఇచ్చటికి యేమిటికి వచ్చితివి? ఈ దాహము పుచ్చుకొని యిందు విశ్రమించి నీ వృత్తాంత మెరింగింపుము యడిగిన మాటలు తడంబడం గళావతి, దేవా! ఇది నాకు విశ్రమింప సమయము కాదు. బ్రాహ్మణ కుమారుల మిరువురము కాశీలో విద్యాభ్యాసము జేసి యింటికిం బోవుచు నీ యడవిదారిం బడితిమి నా మిత్రుడు వరాహపాతితుండై మూర్ఛ మునింగి యున్నవాడు. వానికి దాహము దేనదెంచితిని. ఈ యడవిలో నెందును జలములు దొరకినవికావు. అలసటమైన నతండు బ్రతుకండు నాపేరు కళాంకు నందురు. దేవర

యనుగ్రహించి యొక పాత్రతో జల మిప్పింతురేని తీసికొనిపోయి మిత్రుం బ్రతికించుకొనియెద. రక్షింపుడు. రక్షింపుఁడు అని దీనముఖముతోఁ బ్రార్థించెను.

దయార్ద్రహృదయుండగు యజ్ఞపతి యా మాటలువిని వాలివోపమ శశాంకా! నీ మిత్రుఁడు బ్రతుకఁడని చెప్పుచున్నావు. నీ మొగముఁ జూడ నీ యలపట ప్రమాదము చేయునట్లు తోచుచున్నది. ముందు జలములం గ్రోలి యాహారముఁ దృప్తుండవై విశ్రమింపుము. నీ సఖుని చూతలంబుచ్చి రప్పించెదనని చెప్పిన సమ్మతింపక యయ్యా! ప్రాణములైన విడుతునుగాని నా మిత్రుని దప్పి తీర్పక నే నాహారముఁ గొనుటఁ జేసికొనను. అయ్యో! ఆ తా విచ్చటికిఁ జాల దవ్వున్నది. ఎప్పుడు పోవుదును. ఎప్పుడు వానిం జూతును. మరల నాతఁడు నా కన్నులం బడునా? అని పలవరింపుచు నాలుక యెండ, మాటరాకఁ దప్పిగొని నేలంబడి మూర్ఛిల్లెను.

అప్పు డా నరపతి పరితపించుచు నతని వనశయ్యపైఁ బరుండబెట్టించి శైత్యోపచారము లెన్నియేని గావించుచు జంబీరరసమిశ్రితమైన శర్కరసారంబు జలపంకమున నోట బట్టించి విశ్రాంతికలుగఁ జేసెను. మరియు నాచేత నిరువుర వారు వపుల తులకఁ బానీయపాత్రముల నిప్పించి శశాంకుఁ డెఱింగించిన గురుతులు చెప్పి యా మకరాంకుని సేదఁదీర్చి యిచ్చటికిఁ దీసికొనిరండని నియమించుటయు వా రతి జవంబున నరిగి యయ్యరణ్యంబంతయుం దిరిగి యెందును నా మకరాంకుని గానక విసిగి మరల సంజవేళకు గుడారములయొద్ద కరుదెంచి యా వార్త భూభర్త కెఱింగించిరి.

కిన్నరదత్తుం డుత్తలమందు చిత్తముతో మంత్రిసత్తములం గాంచి యిట్లనియె. అమాత్యులారా! ఈ భూసురకుమారుండు కడు సుకుమారుండువలె గనంబడుచున్నవాఁడు. ఎంతసేపటికిఁ దెలివిఁ బొందకున్నవాఁడు. వైద్యులు పరీక్షించి పెక్కు కాలదినములనుండి నిద్రాహారములు లేక బడలియున్నాఁడనియు నింక రెండు మూఁడు దినములవరకుఁ దెలివిఁ బొందఁడనియుఁ జెప్పిరి. ఈతఁ డత్యంత గుణసంపన్నుండని వానిమాటలే చెప్పుచున్నవి. ప్రాణము పోవుచున్నను మిత్రుని నిమిత్తము దాహముఁ గ్రోలఁడయ్యెఁగదా! ఇంతకన్న సౌశీల్యమేమియున్నది? వీనియందు నాకెంతేని యక్కటికము గలుగుచున్నది. వీని మనపీటికిఁ దీసికొనిపోయి యున్నత పదవి నొసంగెద. వీఁ డనినట్లు మకరాంకుఁడు క్రూరసత్త్వంబుల పాలయ్యెనని తోచెడిని. వీని కాతెఱఁ గెఱింగింపరాదు. ఈతఁడు మిత్రుని నిమిత్తము ప్రాణములు విడువఁ గలఁడు. ఉత్తముని లక్షణము లవియే కదా యని పలుకుచు నాఁటిరాత్రి పయనము మానిపించి యాత్ర సాగించి కుదుపుఁ బొందకుండఁ దా నెక్కివచ్చిన యందలముపై నతని బెట్టించి తనతో దీసికొనిపోవ నియమించి తాను దురగారూఢుండై బయలుదేరెను.

మఱునాఁడు ప్రభాతమునఁ జతురంగబలముతోఁ బయలుదేరి యజ్ఞపతి కతిపయ

ప్రయాణంబుల శోభావతియను పేరంబరగు తన రాజధాని కరిగెను. సామంతులాది పరిచారకులు రాజనుమతిని శశాంకుని యందలముకూడ శుద్ధాంతమందిరమునకుఁ దీసికొనిపోయి యందు వేరొక శయ్యపైఁ బవ్వళింపఁజేసిరి అప్పుడు కిన్నరదత్తుఁ డత్యంత సంతోషముతోఁ దన పట్టమహిషి కక్కుమార శేఖరుం జూపుచు దేవీ ! యీతండొక మహీదేవేంద్రుని కుమారుఁడు. వీనిపేరు శశాంకుఁడు. వీని సౌందర్యముకన్న విద్యలును విద్యలకన్న సుగుణములును స్తోత్రపాత్రములై యున్నయవి. మేము స్వయముగాఁ బరీక్షించి చూచితిమి. దైవికముగా వీఁడు దారితప్పి మా సేవలోఁ జేరికొనియెను. అనపత్యులమగు మనకు వీని దైవమే తీసికొనివచ్చి యిచ్చెనని సంతసించుచు నా రాజ్యము వీని యధీనము సేయ నిశ్చయించితిని. వీఁడే మనకుఁ బుత్రుఁడు. నీవు మాతృ విహీనయైన నీయన్నకూఁతురు తారావళిఁ బెంచుచుంటివిగదా. ఈ సుగుణ నిధికిఁ దారావళినిచ్చి పెండ్లిఁ జేసికొనుము. దానంజేసి నీ పెంపు సాద్గుణ్యముఁ గాఁగలదు. ఇన్నియు నాలోచించియే యిప్పనిఁజేయఁ బూనికొంటిని.- అట్లయిన నిరువుర రూపములు సఫలములగునని చెప్పిన విని సంతసించుచు నారాజపత్ని యందుల కంగీకరించి యా కుమారునికి స్వయముగా నుపచారములు సేయఁదొడఁగినది శశాంకుఁడు తల్పంబునఁ బండుకొని నడుమనడుమ హా రూపవతీ! బాపురే! సఖీ! రూపవతీ! యని పలవరింపుచుండెను రాజపత్ని యాశ్చర్యముగా వినుచు నిట్లు పలవరింప నేమిటికోయని వితర్కింపుచుండెను.

అంత నాలుగవనాడు శశాంకునికి దేహస్మృతికలిగినది. కన్నులందెరచి యెదురనున్న రాజపత్నింజూచి విభ్రాంతిఁ జెందుచు అమ్మా! నీవెవ్వతెవు! నే నిచ్చటి కెట్లువచ్చితిని? ఇది కలయా? నిజమా? ఇంద్రజాలమా! ఎరింగింపుమని యడిగిన నామె యిట్లనియె.

వత్సా! నీవునన్నుఁ జూచినతోడనే యమ్మా! యని పిలిచితివిగదా! నీకు నే దల్లినే. నీవునాకుఁ బుత్రుండవు ఇదిగో తారావళి నీభార్య. నీయందు ననురాగ పూర్ణయైయున్నది. నీవు చాల నలసితివి. మధురాహారములఁ బుష్టినందవలెను. [illegible] సంతయుం జెప్పెదనని పలికిన నతం డస్మృతుండువోలె [illegible] ములైన మృష్టాన్నముల సంతృప్తి వడనని విభ్రాంతిపొందిన విస్మృత [illegible] ముసు వలంచుకొనుచు నోహో! నేనడవిలో నుంటినికాదా? అచ్చట రూపవతి [illegible] వచ్చి యిచ్చటకై యొక రాజుగారి శిబిరమునకు వచ్చితిని. తరువాత [illegible] జ్ఞాపకములేదు. అయ్యో! రూపవతిమాట యేమైనది. నేనిందు [illegible] లేని [illegible] బయనిడఁ దొడంగెను.

కిన్నరదత్తుండును వానికథ యంతయును భార్యకెరింగించి యున్నవాఁడు గావున నా [illegible] యు గ్రహించుచు నా యోషామణి వాని కడ్డమువోయి చిన్న వాఁడా! [illegible] ఎక్కడికి బోయెదవు అని యడిగిన నతఁడిట్లనియె. అమ్మా! నా

సుఖదొరక దడివిలో పాసితుడై యున్నవాడు. నే నిక్కడికి వచ్చి నిద్రపోయితిని. చాలసేపయినది. అతం డేమయ్యెనో తెలియదు. జలములు తీసికొని పోవలయును. నా శిబిర మేమైనదని యడిగిన నవ్వుచు నాసుందరి యిట్లనియె, పుత్రా! నీ యాత్ర పేరుటికి వినుము. నీమిత్రుని నిమిత్తము చూతలం బుచ్చిరి. ఇక్కడికే రాఁగలడు. చింతింపకుమని పలుకుచుండగనే యతండు లేచెనను వార్తవిని కిన్నరపత్త్రుం దప్పటి కరుదెంచెను.

ఆ నృపతిని గురుతుపట్టి చాచపట్టి తండ్రీ! నాసఖునొద్దకు జలంబంపితిరా? అతండేమయ్యెనని యడుగఁటయు నతండు వత్సా! నీకు వానియందుఁగల ప్రీతి నీయందు వానికి లేదుగదా? మాతోతువోయి వానిని వెదకిపట్టుకొని దప్పితీర్చి నీ మిత్రుఁ డందున్న వాఁడు రమ్మని యెంత చెప్పినను వినక వేరొక తెరవునఁ బోవుటకు ప్రయత్నించెనట అప్పుడు మారొతు నీవొక్కరుఁడ నీయడవిలో నడువలేవు. ఈ గుఱ్ఱముపై కూర్చుండుము. అడవిదాటించెదమని చెప్పి యతని వనవారువముపై నెక్కించుకొని వేరొకమార్గమున నరణ్యముదాటించివచ్చిరి. ఇదియే నిమిత్తవృత్తాంతము నీవు వానికొరకుఁ జింతింపఁబనిలేదని చెప్పిన శశాంకుడు అప్పు [illegible] నన్నుఁగృతఘ్నుఁ గాఁదలచి యట్లు చేసెను. సఖుఁడాపదఁ జెందియుండ నేనట్లు పోక వేరొకరిం బనిచిన ననుమోదించునా? ఇది నాతప్పే. దేవా! మీరునాకుఁ బ్రాణదానముఁ గావించిరి. నా జీవితాంతముదనుక మీకుఁ గృతజ్ఞుఁడనైయుండెద నికపోయివచ్చెద నను ననుగ్రహింపుఁడని ప్రార్థించిన నవ్వుచుఁ గిన్నరదత్తుం డిట్లనియె

శశాంకా! నీ యంకిములన్నియు సార్వభౌమత్వము సూచింపుచున్నది. నాకు సంతతిలేదు. నిన్నుఁ బుత్రునిగానెంచి రాజ్యము నీ కిచ్చివేసితిని. నేను వృద్ధుఁడనగుట రాజ్యంబేలఁ జాల. ప్రాయము చిన్నదైనను నీ బుద్ధిబలము పెద్దది. నీ గుణములువిని ప్రజలు నిన్ను రాజుగాఁ గోరికొనిరి. ఆ [illegible] నీకుఁ బట్ట [illegible] కాగలదు. స్వస్థుండవై రాజ్యం బేలుకొనుమని నయవిళా కౌశల్యముతోఁ జెప్పిన నతండంగీకరింపక నెన్నియో ప్రతికూల వాక్యములం జెప్పెను.

రాజు వాని యుక్తులన్నియు ఖండించి యతని నుత్తరుంజేసెను. శశాంకుం డప్పటికేదియుఁ దప్పించుకొను నుపాయంబుఁ గానక పిమ్మట విచారింపఁ బోవచ్చునని యంగీకారము సూచించెను.

ఉత్తమ పుత్రుండు లభించెనని యా నృపోత్తముం డనేక కౌతూహలములతో నొప్పుచుండ నొండురెండు నాళ్ళరిగినంత నాధరా కాంతుఁ డాకస్మికముగా నగ్నిష్టుండై ప్రాణములు విడుచుసమయమునఁ బ్రక్కరి వర్గమును రావించి గన్నరుఁ [illegible] వలం జూపుచు నితఁడే నా కొమరుఁడు. సకల విద్యా పరిపూర్ణుఁడు. [illegible] రాఁదగుఁడు [illegible] యంబున రాజ్యం [illegible]. నన్నుఁ [illegible]. సౌఖ్యములందఁగలరని చెప్పుచునే నిశ్చేష్టుండయ్యెను.

శశాంకుఁడు మిక్కిలి దుఃఖింపుచు సతికి కపర సంస్కారములు నిర్వర్తించి యనంతరము మంత్రి సామంత పురోహితాదులచే నిమంత్రితుండై పట్టాభిషిక్తుండయ్యెను. అతండట్లు రాజ్యభారము మీఁదవైచికొని లోపములు సవరించుచు చట్టములు నిర్మించుచు దుర్జనుల శిక్షించుచు సుజనులను రక్షించుచు చిరకాలములో నధిక విఖ్యాతి సంపాదించెను.

కొంతకాల మరిగినవెనుక కిన్నరదత్తునిభార్య శశాంకునొద్ద కొకలేఖ నంపినది. వత్సా ! శశాంకా ! నీవు శశాంకునివలెఁ బ్రజలకుఁ జల్లదనమిచ్చు రాజ్యంబేలుచు మీ తండ్రికీర్తి వర్ధిల్లఁజేసితివి. ఇందుకు ప్రకృతివర్గము చాలా సంతోషించుచున్నది. అది యటుండె నాయన్నకూఁతురు తారావళిఁ దల్లిలేనిదానిని జిన్నతనమునుండి నేను పోషించి పెద్దదానిం జేసితిని. దాని చారిత్రము నీవదివరకు వినియే యున్నావు. వృద్ధరాజు అది నీ పట్టమహిషియని చెప్పియే యున్నాఁడు. ఇప్పుడా చిన్నది సమారూఢయౌవనయై యున్నది. కావునఁ బెండ్లియాడి గృహస్థుఁడవుగమ్ము. నేను మిగుల సంతసించెదనని తల్లి వ్రాసిన కమ్మను గన్నుల కద్దికొని శశాంకుఁడు తనపూర్వోదంత మంతయు నంతఃకరణ గోచరమగుటయు నప్పుడొకింత సమాధానముగాఁ బ్రతిలేఖనంపి యాత్మగతంబున నిట్లు తలంచె.

ఆహా ! రాజ్యమదాంధులు తమ్ముఁ దామే యెఱుంగరని పెద్దలన్నట్లు తెలిసికొనఁ జాలుదురు. ఆఁడుదానను మగరూపమున రాజ్యం బేలుచున్నదాన నను మాటయే మరచిపోయితిని. ఔరా ! ఎంతచిత్రము. రాజ్యభోగ వ్యసన మట్టి మైకము కలుగఁజేసినది ? అయ్యో ? యిప్పుడుపోయి వయస్యలఁ గలసికొందమన్నను నీ రాజ్యము నాకుఁ బాపగళమైనదిగదా. కానిమ్ము. [illegible] వచ్చునట్లు చేసెదనని యాలోచించి యొక పత్రికయం దీ పద్యము వ్రాయించెను.

ఆ. వె. పిన్నపాపపలనఁ గన్నెలు మువ్వురు
గలిగి రట్టివారు కన్యకాంగి
వసలఁ గొసలఁ దెలియఁ దిరుగుచు నున్నారు
వారిజాడఁ దెలియవలయు మాకు.

అని వ్రాయించి కింకరులకిచ్చి మీరు దేశదేశముల దిరుగుచు నీ పద్యముఁ జదువవలసినది. దీనికి సానుభవముగాఁ బ్రత్యుత్తర మిచ్చినవారి సబహుమానముగా నా యొద్దకుఁ దీసికొనిరండని యాజ్ఞాపించి పంపించి తా నంతఃపురమునకుఁ బోయెను. అని యెఱింగించి మణిసిద్ధుం డవ్వలికథ తరువాతి యవసథంబునఁ జెప్పం దొడంగెను.

డెబ్బదియొకటవ మజిలీ.

సత్వవంతుని కథ

దూరమునందుండిన కొండలోయనుండి జలపూరితమగు వెదురుబొంగు భుజంబున నిడికొని లోపల కైపొరు మెకంబుల యర్పులు వినుచుఁ గేసరుఁడను భిల్లుఁ డెల్లంత ప్రొద్దువేళ నాదారిఁ బోవుచుఁ బిపాసాపీడితుఁడైయున్న మకరాంకుని జూచి వెరఁగుపడుచు బాలుఁడా! నీవెవ్వఁడవు? యేమిటికిట్లు పడియుంటివని యడిగెను. ఆ ధ్వనివిని తన సఖురాలు దాపునిల్చియున్నదని తలంచి యా మకరాంకుండు కన్నులం దెరవకయే నోరుఁ దెరచెను. అప్పుడా కిరాతవరుం డాసంజ్ఞ గ్రహించి వెదురుబొంగు చీలదీసి మొగమున నీళ్ళుఁజల్లి ధారగా నోటిలోఁ బోసెను. చల్లని యా తోయముఁ గడుపునిండఁ ద్రావి మేనంతయుఁ జల్లఁబడి చెమ్మటలు గ్రమ్మఁ గన్నుల నులిమికొనుచు మకరాంకుఁడు మెల్లగా లేచి కూర్చుండెను.

సుకుమారుఁడా! నీవీ మహారణ్యమున కొక్కరుడ వెట్లువచ్చితివి? నీ విందేల పడియుంటివి? నీ పేరేమిటి? యని యడిగిన మకరాంకుఁడు పుణ్యాత్మా! నేఁడు నీవు నాకుఁ బ్రాణదానముఁ గావించితివి. మే మిద్దరము బ్రాహ్మణ కుమారులము. స్వదేశమునకుఁ బోవుచుఁ దెలియక నీ దారిం బడితిమి. నన్ను దాహము తరిమిన నేలంబడి మూర్ఛిల్లితిని. నా స్నేహితుఁడు నాకు దాహముఁ దేఁబోయెను. ఈ యరణ్యమున నతం డెందుఁ జిక్కుపడియెనో తెలియదు ఇదియే నా వృత్తాంతము. అకారణ బంధుండవై జీవనమిచ్చిన నీ కులశీల నామంబులు వినఁ గోరెద నుడువుమని పలికిన నతండు నవ్వుచు నిట్లనియె.

అయ్యా! నీకు నేనేమి యుపకారము సేసితినని సన్నింతగాఁ గైవారము సేసెదవు? నేను బోయవాఁడను. మా పల్లె యీ ప్రాంతమందే యున్నది. నాపేరు కాసరు డందురు. పొద్దు వాలుచున్నది. ఒక్కరుడ విందుండలేవు. నావెంట మా యింటికిరమ్ము రేపు దారిఁజూపి యంపెదనని చెప్పిన సంతసించుచు మకరాంకుఁ డప్పుడు నేదియుఁ గర్తవ్యము తెలియక యక్కిరాతునివెంట భిల్లపల్లి కరిగెను. శరభ శార్దూలాది మహాసత్వంబుల కృత్తి విశేషంబుల బటంబులుగను గటంబులుగను వితానంబులుగను జేసికొనుచు మృగప్రధాన కరణీకసంబుల నుపకరణంబులుగా నొప్పార ఫల దర కుసుమ కిసలయాదికముల రచనములుగా ధరించి చెంచు మించు బోఁడు లందంద యొయ్యారము సూప సింహ నఖర వికలిత గజదంత ఫలితంబులగు ముత్యంబులతో సత్తింగిసఁ గురువింద పూసలపేరు లురుతమెరయ నాడుకొను దిండుగులకు శోభిల్లు భిల్లపల్లెంజూచి యతం డొక్కింత సంతసముతో నిల్లుచలంచెను.

... : ఆ కిరాతు లవ్యక్తవిక్రమశాలురై నను విద్యాబుద్ధిబలసూన్యులగుట

మృగనేత్రలై యున్నారు. అయ్యారే! ఈ శబరపురంధ్రులు నాగరికత యెఱుఁగకున్నను స్వభావ సుందరులగుట దర్శనీయలై యుండిరి. ఈ పల్లె వెదురు తడకలచే నల్లబడిన గుడిసెలు కలదైనను సందుగల వస్తువిశేషములచే మనోహరమై యున్నది. అని తలంచుచు గాసరునివెంట వానియింటి కరిగెను

సీ. తోలుమూసిన మంచి తుంబీఫలంబులు పైడి గంగాళముల్పగిది గాల
పునుగుజవ్వాది కప్పురముగస్తురి గమగమలాడు వెదురుగొట్టములనొప్పి
గురుగింజపూసలఁ గూర్చిగట్టిన మంచిముత్తెపు తోరణంబులఁ దెలంగి
పరచిన రత్నకంబళములట్లు బహుచిత్రమ్ముగ కృత్తులెదల భ్రమింపఁజేయ.
తే. చాయలీనెడు నెమలిపింఛములు గలిగి
ధవళచామర చయధగద్ధగిత మగుచు
మురువుఁగాంచెడు రాజమందిరముపగిదిఁ
గరము దనరారు నాభిల్లవరునిగృహము.

మకరాంకుఁ డందలి విశేషంబులం జూచుచు నిలువంబడి యుండ గాసరుఁడు గుడిసెయొద్దకరిగి పింగళికా! యిటురా యని పిలిచినంత వానిభార్య తదభ్యంతరమునుండి వాకిటకువచ్చి మగనికి నమస్కరించుచు మకరాంకునిజూచి యితఁ డెవ్వండని యడిగిన వాఁడిట్లనియె.

ఈతఁడొక బాటసారి. అడవినడుమ వ్రేటు తినినపోతిచే నవపడి యాత్రమఁ జెందియున్నవాడు. దప్పిఁదీర్చి యిప్పటికిఁ దీసికొనివచ్చితిని. పాప మాకలి యగుచున్నది. తడవుసేయక వేగమ వెదురు బియ్యము వండుము. కుడుపఁ గలఁడని నుడువుటయు నప్పడతి కులుకుచుఁ ద్రుటిలో వంటఁజేసి కుడువ రమ్మని పిలిచినది.

ఆ చెంచెలగావించు నుపచారముల కలరుచు మకరాంకుఁ డౌనా? కృప యెట్టిదో యెరుంగని యెరుకవంగడములో నవయించిన మీ దంపతుల కీ గృహస్థ ధర్మంబు లెట్లలవడినవో తెలియదు. మృగతుల్యులైన పింగళి పతికి యీ సతీభక్తియు నెవ్వరియొద్ద నేర్చుకొన్నదో విచారణీయమై యున్నది. అని యాశ్చర్య మందుచు పింగళికచే వడ్డింపఁబడిన యన్నము తేనెపండ్లలోనగు పదార్థములు భుజించి తృప్తుండై పింగళి కిట్లనియె.

సాధ్వీమణీ! నీవు శాపోపహతవై యిక్కులంబులఁ బుట్టితివని తోఁచుచున్నది. కాక శ్రీరామునకు ఫలంబులనిచ్చి యాకలి యడంచిన యా శబరివై యుండవలయును. సామాన్య భిల్లపల్లవాధరి కీ యౌదార్య మెట్లుగలుగును! నీ చేతి యన్నంబుఁ దిని నేను ధన్యుఁడనైతినని పొగడుచు నీకు సంతానమున్నదియా యని యడిగిన నా యిల్లాలు అప్పా! మమ్మొక గొప్పఁజేసి పొగడుచుంటివా? చాలుచాలు మాకును మృగములకును నించుకయు భేదములేదు. మేము స్తుతి పాత్రులముగాము.

అని పలుకుచు నాకొక కుమారుఁడు గలఁడు. వాఁడింతకుమున్నె యడవికిఁబోయి యున్నవాఁడు. వచ్చువేళయైనదని చెప్పుచుండగనే యా బిల్లకుమారుం డొక శార్దూలబాలకమును వింటికొనకు దగిలించుకొని యింటికివచ్చెను.

వానింజూచి పింగళిక నాయనా! ఈ బాల శార్దూలము నేమిటికిఁ జంపితివి? దీనికొరకు దల్లియెంత పరితపించుచుండనోకదా! మృగంబులం జంపునెడ నానుడివిన మాటలను మరచితివా! అని యడిగిన నా బాలుండు అమ్మా! నీమాటలే నేమిటికి మరచువాఁడ. వినుము వ్యాఘ్రపుఁబిల్లకంబు తల్లితో విడిపోయి యేకతమ తిరుగుచు నాకడ్డము వచ్చినది. అప్పుడిది పిసువని తలంచి దానిఁ గోలికిఁబోక నేను పరాకు తెరవునఁ దప్పించుకొని పోఁదలంచితిని. ఈ పులిపిల్ల నన్ను విడువక మీఁదికి లంఘించి పరాక్రమముఁ జూపుటయు నేను చంపక పెద్దతరవు పారఁబోల వలయునని యపలించితిని. నా యదలుపు లక్ష్యముసేయక పైకురికినది. అప్పుడు ప్రాణసంకటముగాఁ దోచిన వింటికొన ప్రేటున దీనిం గడతేర్చితిని తప్పా! చెప్పుము అని చెప్పిన నా యిల్లాలు తండ్రీ! తప్పులేదు. ప్రాణసంకటమైనప్పు డెట్టి దానినైనఁ జంపవచ్చును. రమ్ము. రమ్ము. జలక మాడుము. కుడువుము ప్రొద్దుపోయినదని పలికినది. అప్పు డా సంవాదమంతయు విని మకరాంకుండు.

శా. రాకాచంద్ర సముజ్జ్వల న్ముఖముతోఁ బ్రాంచల్లలాటంబుతో
నాకర్ణాంత విశాలనేత్రములతో నాజానుబాహాయుగ
శ్రీకమ్రాంగముతో మనోహర రదశ్రేణి న్విరాజిల్లు మూ
ర్ఖాకారున్ శబరీకుమారుఁ గని మోహాక్రాంత చిత్తంబుతో.

ఔరా! వింతలపై వింతలు గనంబడుచున్నవి. ఇమ్మహారణ్య మధ్యమునఁ బచ్చిమాంసము భక్షించెడి కిరాతకములో నిట్టిగుణవంతు లుండుటయే యాశ్చర్యము. అందెట్లో. ఇట్టివారికి నిట్టి యద్భుతరూప సంపన్నుండైన కొమరుఁ డుదయించుట మిక్కిలి యబ్బురముఁ గలుగుచున్నది. ఆహా! విధివిలసితములు విస్మయోపగతములుగదా! అయ్యో! పరమేష్ఠి యిక్కుమారశేఖరుని సార్వభౌముని యింటఁ బుట్టింపక యిట్టి నికృష్టజాతియందుఁ బుట్టించునా. అన్నన్నా! ఈపిన్నవాఁడు పాదచారియై యీ కుటీరములో సంచరింపఁ దగినవాఁడా! ఇట్టి సుందరుని గని విని యెఱుంగనుగదా! ఏమిచిత్ర మేమిచిత్రము! మదీయ దేశాటనోద్యమ మిప్పటికి సాఫల్యము నొందినది. కన్నులు గలిగి నందులకు ఫల మనుభవించితిని వీని రూపమున కనురూపములైన గుణములు గలిగియున్నవి. కాని వీఁడు విద్యాగంధరహితుండని తోచుచున్నది. పరీక్షించి చూచెదంగాక యని తలంచుచు మకరాంకుఁడు, మిత్రమా! యిటురా! నీ పేరేమని యడుగుటయు నతండు నవ్వుమోముతోఁ దల్లివంకఁజూచి అమ్మా! యీ [illegible] నన్నుఁ బేరేమని యడుగుచున్నాఁడు. ఏమని చెప్పవలయు నని [illegible]

అప్పుడు పింగళిక యాతఁ డొకమార్గస్థుఁడు. దారితప్పి మనయింటి కతిథిగా వచ్చెను. పేరడిగినం దప్పా? చెప్పుము చెప్పుము. అని సంజ్ఞచేసిన నాబాలుఁడు అయ్యా! నాపేరు సత్యవంతుఁడు. అని పలికెనుఁ బాపురే! కుమార మంచిపేరు పెట్టుకొంటివి. అందులకుఁ దగినట్టుండ వగుదువు. అని మెచ్చుచు వయస్యా! నీ వేమైనం జదివితివా? యని యడిగిన నామాట వాని కర్ణముకాక దిక్కులు చూచుచు నదియేమని మరల నడిగెను.

భుజింపుము. పిమ్మట సత్రమునఁ గే నెఱింగించెదనని పలికిన నా బాలుండు తృటికాలంబులోఁ గుడిచి యతనిసన్నిధికివచ్చి అయ్యా! అది యేదియో చెప్పెద నంటివి. చెప్పెదవాయని యడిగిన మకరాంకుఁడు విద్యావిషయమైన పద్ధతు లన్నియుం జెప్పి దానియందు వాని కాసక్తి గలుగునట్లుఁ జేసెను.

అది మొదలు సత్యవంతుఁడు తనకావిద్య చెప్పుమని మకరాంకుని నిర్బంధింపం దొడంగెను. మకరాంకుఁడు తొలుత నక్షరములు గుణితము పేరులు లోనగు పద్ధతు లన్నియు వ్రాసి యిచ్చుటయు సత్యవంతుఁ డవియన్నియు నొకసారి వినియే గ్రహించెను. మకరాంకుఁ డారీతి ప్రతిదినము చెప్పుచు నొక సంవత్సరము నాటికిఁ దనకు వచ్చిన విద్యయంతయు నేర్పి సత్యవంతు నధికవిద్యాపరిపూర్ణుం జేసెను. స్వల్పకాలములో ననవద్యమగు విద్యసంగ్రహించి యొకనాఁడు శబరకుమారుండు మకరాంకుఁడు వినుచుండ తల్లిదండ్రుల కిట్లనియె.

ధాత్రీతలంబున నెన్నియేని క్షేత్రంబులు గలిగియున్నవి. మనము విద్యావిహీనుల మగుటఁ బశుప్రాయులమై యీ మహారణ్యంబునఁబడి యున్నవారము. మనుష్యులందరు నేకజాతివారైనను సేవసేవక న్యాయంబులు బుద్ధిబలము ననుసరించి గలుగుచున్నవి. అందులకు విద్యయే మూలకారణము. విద్యలేనివాఁడు కన్నులున్నను గ్రుడ్డివాఁడేసుడీ? ఈ మహాత్ముని కృపావిశేషమున నేను సకల విద్యా మర్మంబులం దెలిసికొంటి. మనమిఁక నిందుండ నవసరములేదు. జనపదంబుల కరుగుదము రండు మదీయ విద్యాబుద్ధి బల విశేషంబుల మిమ్ము రాజతుల్యులం గావింతునని పలికిన విని నవ్వుచు శబరదంపతు లిట్లనిరి.

అబ్బా? ఆపాడుపట్టణము లొకసారి పోయి చూచితిమి తిండికిఁ జోటును మాటును లేవుగదా? పెద్దపెద్దమిద్దెలంట. వాకిట నిలువఁబడనీయరు. పొమ్మ పొమ్మని పలుకుచుందురు. అవి మనకొండలకన్న పెద్దవియాయేమి! ఎక్కడఁజూచినను మేడల తెగలవోలిక నరులే తిరుగుచుందురు. అంతకన్న నరకమే మేలు. చీకాకులేని యీ యడవియే స్వర్గమని పలికిన నవ్వుచుఁ బోనిండు. నే నొకసారిఁ జూచివచ్చెద ననుజ్ఞ యిండని వేడుకొనుటయు నెట్టకేని వా రంగీకరించి మకరాంకున కప్పగించి నగరముఁ జూపించి వెండియుఁ దీసికొనిరమ్మని చెప్పిరి.

మకరాంకుఁడు పరమ సంతోషముతో నందుల కియ్యకొని నాఁడే పయన

మునకు సత్యవంతుని తొందరపెట్టెను. ఏనుగులవలెఁ బలిసియున్న యెనుబోతులనెక్కి యిరువురు ధర్మదేవతలవలె నొప్పుచు నతిజవంబున నయ్యరణ్యంబులు దాటి యనేక జనపదంబులు చూచికొనుచు నొకనాడు మధ్యాహ్నమునను శోభావతియను పట్టణంబు నకుం బోయి యందు విపణి మార్గంబుల సంచరింపుచుండిరి.

విద్యారూప వస్త్రాకంబుల గురుస్మరనయులం దిరస్కరించుచు విలు నమ్ములు ధరించి రాజమార్గంబునఁ దిరుగుచున్న సత్యవంతుం జూచి ప్రజలు విస్మయపడఁ జొచ్చిరి. పురరక్షకులు దరియుటకు వెరచుచుండిరి. అంతలో నొకదెస కోలాహలధ్వని వినంబడెను. అందరు నా దెసకుఁ జూచుచుండ గొందరు రాజభటులు యుద్ధసన్నాహములతో వచ్చుచుండిరి. ఆ వీరభటులు సత్యవంతునిం జూచి నీ వెవ్వఁడవు? ధనుర్బాణములు ధరించితివి. నీవు వీరుఁడవా? లేక పిట్టలం గొట్టెదవా? యని సపరిహాసముగా నడిగిన నతండు మొగమంతయుఁ గన్నులు చేయుచు ఏమీ? మీ కందకావరము కానిండు. నేనీయంత గాసుగాని మిమ్ము పిట్టలం గొట్టినట్టు కొట్టగలనని తిరస్కార భావముతోఁ బ్రత్యుత్తర మిచ్చెను.

ఓరీ! నీచా! మే మెవ్వరమో తెలిసికొనక దురభిమానమునఁ బ్రేలితివి. రాజుగారి ప్రధానవీరులమని తెలిసికొనుము. సంగరమునకే యరుగుచున్న వారము. తప్పుఁ బల్కితివని మాకు మ్రొక్కుము. మ్రొక్కవేని నీశిరము భూతలబలిగా నిత్తుము. అప్పుడు మాకేమియు నష్టములేదని బెదిరించిన నతండలుగుచు నిలుఁడని యదిలించుచు నారిసంధించి పది వాడితూపుల నేసి వారినెల్లఁ బలాయితులం గావించెను. ఆ వీరయోధులు శరబాధ సైపక కాందిశీకులై రాజునొద్దకరిగి యత్తెరం గెఱింగించిరి. ఆ నృపతి యపరిమితముగా నాశ్చర్యమందుచు మి మ్మందర నొక్కఁడు పారదోలెనని చెప్పుచున్నారు. అది కడుచోద్యము. అయ్యసహాయశూరునిపై మనము కినియరాదు. సానునయముగా రప్పించి కార్యము సాధించుకొనవలయు నతం డట్టి దంతటివాఁడు కానిచో నొక్కరుఁడు పదుగురతో డీకొనునా? అని యాలోచించి రా జతనిం దీసికొని రండని తనమంత్రులకు బోధించి యంపెను.

ఆ ప్రధానులా సత్యవంతునొద్దకరిగి తదాకారగౌరవము గౌరవము సూచింప వినయముతో మ్రొక్కుచు సుబలా! ఇప్పీఁతు శశాంక. దసురాజు పాలించుచున్నాడు మీపరాక్రమమువిని యమ్మహారాజు మిగుల సంతసించుచుఁ దమయోధులఁ జాల మందలించెను. మీవలన నొకసహాయము కోరఁదలఁచి మిమ్మిచ్చటికిఁ దీసుకొనిరమ్మని పంపెను. పోవుదము రండని వేడుకొనుటయు నవ్వుమొగముతో నోహో! మీరు నన్నింతగా పొగడవలదు రాజాజ్ఞకు బద్ధుఁడనై యరుదెంచెద. మీరు పదుఁడు. నా [illegible] పనివినవ నప్పలికింపుడు నెనంచు నచ్చినతోడనే వచ్చు [illegible] [illegible]

[illegible] మీరు వచ్చునపుడు నిందేయుండెదము మీ మిత్రుడు రానీ

యడు, వచ్చినతరువాతనే పోదుమని పలుకుచు నందు నిలువంబడి యతనితోఁ బరిచయము గలుగుటకై కుశల ప్రశ్నపూర్వకమైన ప్రసంగముఁ గొంత గావించిరి. సత్త్వవంతు డెంతసేపటికి మిత్రుండు తనయొద్దకు రామింజేసి పరితపించుచుఁ గౌరవపూర్వకముగ మంత్రులు తన నిమిత్తము వేచియుండిరని మామాటమంఁ బెంచుచుఁ బోనిండు. నా వయస్యుం డేవియో పనిమీఁద జాగుచేయుచున్నాడు. కాఁ కథయెఱుఁగఁడు. మీ యేలికతో మాట్లాడి వేగమే వత్తునని పలికి వారితోఁగూడ రాచనగరి కరిగెను.

శశాంకుఁ డల్లంత దవ్వుననే యాతనింజూచి మోహ మావేశింప సత్త్వ కారముఁ దెలియనీయక యెదురునడచి గౌరవింపుచు పాణిగ్రహణముఁజేసి యుచిత పీఠంబునం గూర్చుండబెట్టి తా నభిముఖంబుగాఁ గూర్చుండెను. అప్పుడు మంత్రులతని పరాక్రమ విశేషంబులను గుణసంపత్తియుఁ గుణశీల నామంబులను స్తోత్రపూర్వకముగా నివేదించిరి.

మిక్కిలి యభినందించుచు శశాంకుఁడు మేము కోరదగిన కల్పకము పెరటికే వచ్చినది. మహారాజా ! వినుము. ఇప్పటికి బదియోజనముల దూరములో సౌగంధికమను నగరము కలదు. అప్పురమును ప్రభాసాగరుండనురాజు పాలించుచుండెను. అతండు నా తండ్రి కత్యంత ప్రియుండు. ఇప్పుడు తనపైఁ బెక్కండ్రు నరపతులు విరోధించి నిరోధింపఁ బ్రయత్నించుచున్నారట తత్సంగరమునకు మమ్ము సహాయము రమ్మని కోరికొనెను. మేమిప్పుడు కొంతసైన్య మచ్చటికిఁ బంపుచున్నారము. నీవు సర్వసేనానాయకుండవై యచ్చోటికరిగి శత్రువులం బరిభవించి మిత్రకార్యము సాధించుకొనిరమ్ము. నిన్నాత్మ సమయమునఁగాఁ జూచికొనియెదమని స్తుతియించుటయు నతం డొప్పుచు నప్పని కొడంబడినపిమ్మట నప్పుడే సర్వసేనాధిపత్యమునకు నతనిఁ బట్టాభిషిక్తుఁగావించి నూతనాంబర మాల్యానులేపనాదులచే సత్కరించి యతఁ డెక్కను చైత్రశకటంబునుం బోలిన హయరత్న మొకదాని నిచ్చెను.

సత్త్వవంతుం డాతురగ మెక్కి పటాలెల్ల వెనుకొనుచు సేనలతో మిత్రుని రాకకు నిరీక్షింపక యా జోదులు బలముల మెల్లనఁగొల్చి నడువఁగా బయలుదేరి భూమి దద్దరిల్ల సేనల నడిపించి గొన్ని పయనములు సాగించెను. అతని కా సందడిలో మిత్రుని సంగతి జ్ఞాపకము వచ్చినదికాదు.

ఒకనాఁడు సౌగంధపురమునుండి రాజప్రణిధులు కొందఱు వచ్చి సాహాయ్యము జేయుమని దేవా ! మా రేఁడు మీరాక కెదురుచూచుచున్నాఁడు. రాజులెల్ల నేకమైవచ్చి ప్రభాసాగరునితో యుద్ధముసేయుచున్నారు. శత్రుసేనలు సముద్రముపగిది విరిగి పురముమీఁద బడుచున్నయవి. వాని నాప నోపునట్టి సేనాపతి మా కెవ్వఁడును లేఁడు. మీరు వచ్చుచున్నారని విని మా రాజు మీకొఱకు నిరీక్షించుచు నగరముసుట్టు దండు పన్నిరి. మా సైన్యముఁ బుత్తెంచె. లెండు లెండని సుడిసిన విని మందహాసముఁ గావించుచు నతండిట్లనియె.

మీకేని కేమియు నుపద్రవము లేదు. నేనువచ్చి విజయముఁ గలుఁగఁ జేసెద. ఇందరితో మీ రాజునకు వైరమేమిటికిఁ గలిగినది. వారికేమి యపకారము గావించెనని యడుగ నాచూత లిట్లనియె

సౌగంధికకథ

దేవా! వినుండు. మా ప్రభువుగారికిఁ జిరకాలమునకు సౌగంధికయను పుత్రిక యుదయించినది. సంతత తదీయ హాససల్లాప క్రీడావిశేషంబుల నిక్షేపములుగాఁ దలంచుచు సతండు ప్రాణపదముగా సమ్మృద్ధులపట్టి పెనుచుచుండెను. అప్పుడంకితాక్షి యౌవనమంకురించు సమయమునఁ గంగనాజనదుష్ప్రాప్యమగు విద్యా సంపత్తి నవఘటించి దేశమునఁ బొగడ్త కెక్కినది. చదువుకొనిన యాఁడువాండ్రు పెద్దలకుఁ దప్పులు దిద్దుచుందురుగదా? ఆ పూబోణి యౌవనారంభమందుఁ ద్రిజగన్మోహన సౌందర్యంబునఁ బొలుపొందుచుండుటయు మా రేఁడు వేడుకతో సుందరంబునం బేరుపొందిన రాజనందనులం గొందర నేరి వారి చిత్రఫలకముల నా యువతీతిలకమునకుఁ జూపిన వారినెల్లఁ బరిహాస పూర్వకముగా నిరసించినది.

అట్లు పలుమారు జేయుటయు నా వసుమతీపతి విసిగి స్వయంవరముఁ జాటించెను. ఆ మహోత్సవమునకు రాజపుత్రులు వేనవేలు చనుదెంచి సభాభవన మలంకరించిరి. అప్పుడు రాజపుత్రిక సఖీపరివృతయై పుష్పదామంబుఁ జేతంబూని పద్మయంతివలె నొప్పుచు నా సభాంతరాళమున కరుదెంచి రాజులనెల్లఁ గనుంగొనుచు సంతకుమందు దెలిసికొని వచ్చిన సఖీజనంబు వారివారి కులశీలనామ విద్యా బల పౌరుషాదుల నెఱింగింపుచుండ నాలించుచుఁ బరీక్షించి తిరిగి తిరిగి చూచిచూచి యందెవ్వఁడు దానుఁ గోరదగిన వీరుఁడు లేదని నిరసించి తిరస్కార భావముతో నా సభాభవనము దాటి యవ్వలికిఁ బోయినది. అప్పుడే రాజపుత్రుల హృదయంబులఁ గోపానలం బుదయించి రవులుకొనఁ దొడంగినది. అయ్యువతీమణి యింటికింటోపు నప్పు దొక యశోక పాదపముక్రింద నిలువబడి యా పింతఁ జూచుచున్న ఎ[illegible]ప సమూరు నొకనిఁజూచి తలయూచుచుఁ గులశీలాదు లడుగక సఖులఁ బ్రావక నొర యుఁగక మోహవివశయై తనచేతనున్న పుష్పదామ మతని కంఠమునవైచి వరించినది. అంతకన్న నవివేక మెందైనం గలదా? ధర్త్రృదారిక యగుట నేమాయె యనుటకుం గాడువాని రాజపుత్రులన్న నా చిన్నవా దేమిట నధికుండు? అప్పుడు పరిచారిక [illegible] వానిపైఁ బూవులు చల్లుచు సందలమెక్కించి యంతఃపురంబునకుఁ దీసికొ[illegible] [illegible]. అతఁడానాడు లేచిన వేళ మంచిది. అంతకన్న వేరొకటిలేదు. ఎమ్మర్యంప [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చున్నాఁడట. [illegible] [illegible] [illegible] ధరి [illegible] ంచింప [illegible]. వీలికయు [illegible] [illegible] పుత్రికావాత్సల్యము పెంపగుట [illegible] యేమియు నన

జాలక పరితపించుచుండెను. మమ్మెల్లఁ బరిభవించి యా రాచపట్టి ముష్టిఘాతపనస్యం జేపట్టె. ముందు వానిపని పట్టవలయునని తలంచుకొని రాజపుత్రు లందరు నేకస్థు మూఁకీఁడు ముట్టడించిరి.

అప్పుడు ప్రభాసాగరుం డొక్కరుండు పెక్కండ్రతోఁ బోరఁ బెరచుఁ గిన్నరదత్తుం డత్యంతమిత్రుండగుట నతని పుత్రున కీకార్త దెలియఁ జేసెను. అమ్మహారాజు మిమ్ముఁ బంపుచున్నాఁడుగదా ఇదియే యచ్చటి కథయని చెప్పిన విని సత్త్వవంతుడుఁ దొందరపడుచు నప్పుడే తన బలమునెల్లఁ బయనము సేయించి వేగముగా నడిపించుచుండెను. అంతలో మఱికొందరు సాహిణు లెదురువచ్చి సత్త్వవంతునకు నమస్కరింపుచు దేవా! శత్రురాజపుత్రులు ప్రభాసాగరు నోడించి సబాంధవముగాఁ గారాగారంబునఁ బెట్టించిరి. కోట యాక్రమించి వస్తువాహనములఁ గొల్లగొట్టుచున్నారు. తరువాతకృత్యమునకు దేవరయే ప్రమాణము. పౌరులెల్ల నీదిక్కునే చూచుచున్నారని చెప్పుటయుఁ బరితాపముఁ జెందుచు సత్త్వవంతుఁడు సేనల నతిక్రమించి తురగమెక్కి యా రౌతులతోఁ గూడ రెండు గడియలలో సౌగంధికనగరము ప్రవేశించి యడ్డము వచ్చిన వారినెల్లఁ బరిభవించుచు నిరాఘాటముగాఁ గోటలోఁ బ్రవేశించి రాజ్యపిపాసగా యత్తచిత్తులైయున్న రాజపుత్రుల సందఱఁ జూచి కొందఱ జంపియుఁ గొందఱఁ బారఁదోలియుఁ గొందఱం గొట్టియు గొందఱఁ బట్టియు నీరీతి నర్ధదివసంబులో శత్రువులనెల్ల జయించి ప్రభాసాగరుని బంధువులతోఁ గూడ విముక్తునిం గావించి సింహాసనాసీనుం గావించెను.

ఇంతలో బలము లా నగరమునఁ బ్రవేశించినవి. విజయనాదంబులు పట్టణమెల్ల వ్యాపించినవి. పౌరులు సత్త్వవంతుల బార్థుంసని వినుతింపం దొడఁగిరి. అప్పుడు ప్రభాసాగరుఁడు సత్త్వవంతుం గౌగలించుకొనుచు మహాత్మా! నీవు మా కిన్నరదత్తున కెట్టిబంధుండవో తెలియదు. నా పాలిటికి దైవమునైతివి. నీ కులశీల నామంబు లెఱింగించి శ్రోత్రపర్వము గావింపుము. ఇది మొదలు నా యర్ధరాజ్యంబు నీవు పాలింపుము. రాజ్యప్రాణదాతవైన నీకేమిచ్చినను ఋణవిముక్తుఁడ గానని కృతజ్ఞతాపూర్వకముగాఁ బ్రార్థించిన విని సత్త్వవంతుఁ డిట్లనియె. నరేంద్రా! నేను కిన్నరదత్తుని పుత్రునకు మిత్రుఁడ. నాపేరు సత్త్వవంతుఁడందురు. మిత్రతపోడి తుండనై మీ కార్యంబుఁ జక్కఁజేసిన నన్నింత యగ్గింపవలయునా? వితర్కితంబులు స్తుతిపాత్రములుకావు. నేవచ్చినపని తీరినది. నాకు మీ రాజ్యముతోఁ బనిలేదు. పోయివత్తు నానతీయుఁడని పలికిన నన్న రేంద్రుం డిట్లనియె.

మహాత్మా! యుత్తము లసమానకృత్యములు నిర్వహించియు స్వాతిశయమును బ్రకటించుకొనరు. నీవు మాకును మా ప్రజలకు జేసిన యుపకార మత్యద్భుతం బగును. నీవు మనుజుండవు. కానిచో నొక్కరుఁడవు సెంతప్రియంబం నిర్వహించఁగలవా? భవదీయ విజయాభినందనమునకై యెల్లుండి యుత్సవము చేయఁ బోవుచున్నారము.

అందు మాయిచ్చు నాతిథ్యమంది మమ్మానందింపఁ జేయవలయునని యెంతయో వినయ విశ్వాసములతోఁ బ్రార్థించిన నాలించి సంతసించుచు సత్వవంతుండందుల కనుమోదించెను. అని యెఱింగించువరకు వేళ యతిక్రమించినఁ గథ విరమించి పై మజిలీయందిట్లని చెప్పందొడంగెను.

డెబ్బది రెండవ మజిలీ.

కమలకథ

ప్రతాపపీఠపురంబున విశ్వేశ్వరస్వామియాలయ మొకటికలదు. ఆ దేవళము నాలుగు దెసలను నొప్పుచున్న గోపురములు గోపురమునకు సోపానములోయన విరాజిల్లుచున్నవి. ప్రాకారమంటపాదుల యతిశయము వర్ణింపఁ బదిదినములు పట్టును. దాని గాశీక్షేత్రముగాఁ జేయు తలంపుతో నాదేశపురాజులలో నొకఁ డయ్యాలయాదులఁ గట్టించి యా లింగమునకు విశ్వేశ్వరుఁడను పేరు పెట్టెను. ఆ కోవెల యావరణములో గంగయను పేర నొకపెద్ద తటాకముఁ ద్రవ్వించెను. అందలి జలంబు లగాధంబులై నిర్మలంబులై మధురంబులై యొప్పుచుండును. కాశింగల తీర్థంబులును లింగంబులు నాయా చోటుల నా యాలయాంగణమునందు నిర్మింపఁబడి యున్నవి. అవి యట్లుండె వ్యాసమఠమను పేరుతో నొక మఠముఁ గట్టింపఁబడి యున్నది. సన్యాసులు, బైరాగులు, యోగులు, యోగినులు లోనగు నానావాసనగల విరక్తులకొరకా మఠము గట్టింపఁబడినది. అట్టివారికి భోజన భాజన సత్కారములు సేయుటకై ప్రత్యేకము నంటొక స్థలమును స్థాపించిరి. తపంబనియు యోగంబనియు హోమంబనియుఁ బేరులు పెట్టుకొని భార్యాపుత్రాదులఁ బోషింపలేక విరక్తులై పొట్టనింపఁ గాలక్షేపముఁ జేసికొను దాంభికు లందు చెక్కండ్రు గలరు. చౌర్యాది దుష్క్రియలు గావించి రూపుమార గడ్డములు పెంచికొని యోగులవలె జపముసేయు వారు గొందరుందురు. మరియు—

సీ. ఒకమూల బ్రోలఁ బావకముంచికొని యర్ధ
దృష్టి మాలికలను ద్రిప్పువారు
ఒకవంక నూర్ధ్వ బాహువులుగా యో
గము ల్వేలయుంచి తపముఁ గావించువారు
ఒకచెంత నిగమాంత యుక్తితత్వముల నం
తేవాసితతికి బోధించువారు
ఒకపక్కి గురుశిష్య క్రియలఁ బూజలు సేసి
దేవతావశులఁ బూజించువారు

సీ. చెలఁగి వేదాంత వాదముల్సేయువారు
ఉపదేశ యోగి జనులకు మ్రొక్కువారు
విమలగతి వహ్నిహోమముల్వేల్చువారు
అందుఁ గలవారలెల్ల మహావిరక్తి.

అందు నఖంబులు మెలికలువారి తోరముగా నెదుగ వ్రేలాడు గడ్డంబులును జడలును మహోపవాసత సూచింప నొడలెల్ల భూతిఁబూసికొని తపం బొనరించుచున్న దిగంబరు లనేకులు గలరు.

అట్టి మఠంబున కొకనాఁడు త్రిజగన్మోహన సౌందర్యంబునం బొలుపొందు కమలయను బాలయోగిని యొకతె యరుదెంచినది. ఆ యోగినింజూచి యందున్న విరక్తులెల్లఁ గందర్పభల్లములకెల్ల యగు నుల్లములతో నిట్లు దలంచిరి అహా! యీ మోహనాంగి తొలిప్రాయములో నిట్లు విరక్తిఁజెందుటకు గతం బగ్రాహ్యంబుగదా? ఈ తరుణీరత్నమును జూచిన నే సార్వభౌముఁడు వరింప నుండెడిని. ఈ ముద్దుగుమ్మ యెవ్వనికి శుశ్రూషజేయునో యాతఁడే ధన్యుఁడుగదా? అని పలుభంగులఁ దలంచుచుండ నాచిన్నది యామఠం బంతయుఁ దిరిగి యందలి యోగులను విమర్శించి చిదంబరయోగి యుత్తముఁడని నిశ్చయించి యతనికి నమస్కరించిన నతండు కొంతవడికిఁ గన్నులఁ దెరచి బాలా! నీ వెవ్వతవు? ఏమిటి కిట్లు వచ్చితివని యడిగిన నాయోగిని యిట్లనియె స్వామీ! నే నాత్మభవక్లేశంబు నిమిత్తముగా విరక్తిఁ జెంది మీ చరణము లాశ్రయింప వచ్చితిని. మనోహర వ్యాహారములు సెప్పి నన్నుద్ధరింపుఁడు. కొంతకాలము మీ శుశ్రూషఁ గావించి కృతార్థురాల నయ్యెదను. ఈ యోగులలో మీరు పరమోత్తములని యత్యంతభక్తి వినయ విశ్వాసములతోఁ బ్రార్థించిన సంతసింపుచు నతండు తత్సేవ కంగీకరించెను.

సమయమరసి యా సరసిజాక్షి యా పారికాంక్షియొద్దఁ దత్వవిశేషములు గ్రహింపుచుండెను. ఆ మఠమునందున్న యోగులా యోగిని వచ్చినది మొదలు జపములుమానిరి. తపములు విడచిరి యోగములు మఱచిరి. ఏదియో మిషఁబూని యా మీననేత్రిఁ జూచుచుందురు. తత్వరహస్యములు సెప్పుమనియు శిష్యమంత్రోపదేశములు గావింపుమనియుఁ బెక్కండ్రు వచ్చి యా చిదంబరయోగి నాశ్రయించుచుందురు. అతండు సెప్పునప్పు డేమియు ను వినక యా యువతినే చూచుచుందురు.

వారి వికారము లరసి యత్తరుణి కాటిపగం బవకుంఠనముఁ జేసికొని యెవ్వరివంకఁ జూడక జపముఁ జేసుకొనుచుండును.

ఇట్లుండ నొకనాఁడు కిన్నరదత్తుని భార్య తారావళిం దీసికొని రహస్యముగా నామఠమున కరుదెంచి యందున్న యోగిబృందమునకు వందనములు సేయుచు వారిలోఁ జిదంబరయోగి మహానుభావుండని విని యతనివద్దకుఁ బోయి నమస్కారములు గావించినది.

ఆమె వృద్ధరాజుగారి పత్నియని యెఱింగి చిదంబరయోగి మిక్కిలి గౌరవించుచుఁ గృహస్థాశ్రమముపై వారికున్న గౌరవంబు గూర్చి నియమించి విరక్తుండైనను ప్రస్తుతోపయోగముగాని నయ్యోగి నామె కిట్లనియె.

దేవీ: నూరేండ్లక్రిందట నీ మామగారి తండ్రి యీమఠముఁ గట్టించెను. నాటంగోలె నిందు విచ్ఛిన్నముగా మహర్షులు తపము సేసికొనుచున్నారు. తత్సంతతి వారును దీనికే యంతరాయము లేకుండ జరుపుచున్నారు నీ భర్త వారమున కొకసారి వచ్చి చూచి తాపసుల మంచిచెడ్డ లరసి పోవుచుండెడివాఁడు. ఇప్పుడు నీ కుమారుఁడు చూడకపోయినను బుధానలనంపి విమర్శించుచున్నాడు. మాకే లోపములును లేవు. స్వర్గసౌఖ్యములు మాకందిచ్చి మీవారందు సుఖించుచున్నారని ప్రస్తావోచితముగా స్తుతించి నీ కేదియో యభిలాష యుండినం జెప్పుము. నా యోపినంతఁ గావింతునని పలికిన విని యామె యటునిటు చూచి యించుక జనాంతికముగా నిట్లనియె.

స్వామీ: మీరు భగవంతుని వంటివారు మీ దర్శన మూరక పోవునా? నేనొక కోరికతో మీయొద్దకు వచ్చితిని. వినుండు. ఈ చిన్నది నాయన్న కూతురు. చిన్నతనములోఁ దల్లి చనిపోయిన నేను పెంచి పెద్ద దానిం జేసితిని నా భర్త దారిటో యెవనికైన నొకనిజేరఁదీసి రాజ్యంబిచ్చి నాకమున కరిగిరి. ఈ బాలికకు పెండ్లిఁ జేసి కొమ్మని పుత్రునితో వృద్ధరాజుగారు మొదటనే చెప్పియున్నారు. అతండు దానిం బరిణయంబగుమని యెన్నిసారులు చెప్పినను గాలహరణము సేయుచున్నాఁడు. అక్కర లేదని యుం జెప్పఁడు. మీరు సర్వజ్ఞులుగదా. ఇందలి కారణ మేమియో చెప్పవలయును. వలసిన మీయొద్ద నుల్లాసపడుచుండునది. మీ యాశ్రమ వేదిపైన దయసేసి మాకార్యసాఫల్యము సేయఁగోరుచున్నదాన. అని వినయముగాఁ బ్రార్థించిన నయ్యోగి యొక్కింత ధ్యానించి అమ్మా! రెండునాళ్ళు తిరిగిన వెనుక నాయొద్దకు నీపరిచారకు నొకని నంపుము మంత్రభస్మమిచ్చెద. దాన నీయభీష్టము తీరునని చెప్పెను.

అని వారు మాటాడుకొనుచుండగనే కమల స్నానముఁజేసి యచ్చటికి వచ్చినది. రాజపత్ని కమలం జూచి నివ్వెరపడుచు స్వామీ! ఈ చిన్నది యెవ్వతె యని యడిగిన నతఁడు. దేవీ! ఇది నాశిష్యురాలు. దీనిపేరు కమల తత్త్వోపదేశమైన దని చెప్పెను. ఆ మాట విని రాజపత్ని యత్యంత విస్మయముతోఁ గమలం జూచుచు బోటీ! నీ వేమిటికింత చిన్నతనములో విరక్తిఁ జెందితివి? నీ రూపము చాల వింతగా నున్నదే. నీతలిదండ్రు లెవ్వరు? పెండ్లియాడితివా? యని యడిగినఁ గమల నవ్వుచు నిట్లనియె.

అమ్మా! నా వెనుకటి వృత్తాంత మేమియుఁ జెప్పరాదు. తలఁపరాదు. నాకందరు గలిగియుండిరి. ఇప్పుడు నా కెవ్వరును లేరు. నేను లేనిదాననగుచున్నాను. దేహములు క్షణభంగురములు. విరక్తిఁజెందవలసిన సమయ మిదియని నిరూపింపఁ బడి యున్నదా యేమి? అంతఁవనుక నిలుచుటకు మనయిష్టమా? మృత్యువు నెత్తిపైన

నున్నదని యెఱింగి యిప్పటికిఁ జూచుకొన్నదానవని సమాధానముఁ జెప్పి యాపెను నిరుత్తరం జేసినది. రాజపత్ని కమలమాటలకును వైరాగ్యమునకును మిక్కిలి సంతసించుచు నయ్యోగియనుమతి వడసి యింటికిం జని పరిచయమునం గలిగిన ప్రీతిచే వారియుపయుక్తముగ నుండుకొన చాపలును పరుపులను లోనగు వస్తువులు కొన్ని యంపినది.

చిదంబరయోగి నాఁటనుండియు దగ్గిర ప్రక్కలుండ వ్యాఘ్రాజినముపైఁ బండుకొనుచుండెను. కమలయు నతనిపాదముల ప్రోలఁ బవ్వళించునది. రాజపత్ని మంచములు పంపిన తరువాత యోగి కమలను మంచముపై శయనింపుమని యాజ్ఞాపించెను. గురుండు క్రిందఁ బరుండ శిష్యురాలెట్లు మంచ మెక్కునని యాక్షేపించినది. ఆ యోగి ప్రతివిరుద్ధమైనను శిష్యురాలియందుఁగల ప్రీతిచే నాటంగోలెఁ దల్పమునఁ బండుకొనుచుండెను.

స్థూలజంఘ తామ్రకేశుల కథ

స్థూలజంఘుఁడు తామ్రకేశుఁడను నిరువురు విటులు వేశ్యా విత్తములఁ దస్కరించుటచే రాజపురుషులచే నపరాధులుగా నిరూపింపఁబడి పారిపోయి యపూర్వాంత వేషములతో వచ్చి యామఠములోఁ జేరి యోగులకు శుశ్రూషఁ జేయుచుండిరి. వాండ్రు కమల వచ్చినదిమొదలు లావణ్యకంటిపై వలపుఁ జెంది యాచిదంబరయోగి నాశ్రయించుచుఁ బాదములొత్తుచు విసరుచు ధోవతు లుతుకుచు నెడతెగక సద్గురుభక్తి విశేషంబునంటోలె నాశ్రయింపుచుండిరి. వారి దుశ్చేష్టితముల గ్రహించి కమల వారిసముఖమున నెప్పుడు నిలుచునది కాదు. ఒకనాడు వా రిరువు రిట్లు సంభాషించుకొనిరి.

స్థూలజంఘుఁడు:- మిత్రమా! తామ్రకేశా! ఈ కమల మనమొగ మెకమాటైనం జూడదేమిపాపము? మనకోరిక యెట్లు తీరఁగలదు. అహా! ఈమోహనాంగి యలంకారశూన్యమైన కావిపుట్టంబుఁ గట్టినను వింతసోయగముఁ బ్రకాశించుచున్నది గదా! మన యనంగ చంద్రికకన్న నీచిన్నదియే సొగసుగా నున్నదే?

తామ్ర:- అబ్బా! సొగసుగా నున్నదని మెల్లగాఁ జెప్పుచుంటివేల? అది యెక్కడ నిదియెక్కడ? హస్తిమశకాంతరము గలదు. దేవతా స్త్రీయైనను దీనిం బోలరని చెప్పఁగలను.

స్థూల:- అవును. నీవు కొక్కోకముఁ జదివితివికావా? నీకు లక్షణములు బాగుగాఁదెలియ గలవు. ఇది యేజాతియో చెప్పుము?

తామ్ర:- పద్మినీజాతిలో శ్రేష్ఠమైనది.

స్థూల:- మన ముంచుకొనిన యనంగ చంద్రికయో?

తామ్ర:- అది యేజాతిలోను చేరదు. సంకరజాతి

స్థూల:- కొక్కోకములో స్త్రీవశ్య ప్రకరణముం జదివితివిగదా. ఆ ప్రయోగ మీ యువతిపై నుపయోగించి స్వాధీనురాలిం జేసికొనరాదా?

శ్యామ:- అందులకుం జాలతంత్రము కలదు. ప్రయత్నింతును.

స్థూల:- ఆ తంత్రములేమియు ననంగచంద్రునిపై నుపయోగించినవి కావేమి?

శ్యామ:- వేశ్యకాంతల వశ్యమునకు ధనమంత్రము తప్ప వేరొక తంత్ర ముపయోగింపదు గదా?

స్థూల:- నీ మంత్రతంత్రములతో నిమిత్తములేదు. యీ కమలను వశపరచ నాకేమి కానుక నిచ్చెదవు?

శ్యామ:- (సంతోషముతో) నీ చెప్పులు మోసికొని యల్లకాలము తిరిగెదను. ఆ యుపాయ మెరింగింపుము.

స్థూల:- వినుము. ఇది నిద్ర పోవుచుండ మెల్లగా మంచముతో నెత్తికొని పోయి యీ శూన్యాలయములో—

శ్యామ:- అవును. మంచియుపాయమే. ఈ చంచలాక్షి మంచముపైం బండు కొనుటయు మన కుపకారమే యెకదా

స్థూల:- నే నీ యుపాయముం జెప్పితినిగదా! ముందరిఫలము నాదిసుమా?

శ్యామ:- మనలో మనకు భేదమేమున్నది? ఎట్లయిననుసరే ఆ సరోజాక్షి యీ సన్యాసిదాపుననే పండుకొనుచున్నది. కావున దాని మంచము గురుతుం జూచు కొనవలయును.

స్థూల:- సంతతము అగ్ని ప్రజ్వరిల్లుచుండును కావున దాని నారిపి మరి యుం దీసికొని పోవలయుం జుమీ?

అని వారిరువురు నాలోచించుకొని సమయ మరసి కమలయు జినంబర యోగియుం బండుకొను మంచములు వుండుగనే గురుతుంజూచికొని పోయిరి. నాండు దైవికముగాం గమల పండు చోట నాయోగి మంచము వేయించుకొని పండుకొనియెను.

అర్ధరాత్ర సమయంబున వారిరువురు మెల్లగా నచ్చటికి వచ్చి యగ్గి చల్లార్చి నడుమున్న యావిషయము తెలియమిం జేసి నాపోయాంబర ప్రచ్ఛన్నుండై యున్న యా దిగంబరయోగిని కమల యనుకొని మంచముతోంగూడ నెత్తికవలకుండ నా యావనములో దూరము గానున్న యొకశూన్యశివాలయములోనికిం దీసికొనిపోయి యందు [illegible] వచ్చిరి.

అప్పుడు స్థూలజంఘుడు శ్యామకేశా! నే నీ యుపాయముం జెప్పినప్పుడు [illegible] ప్రస్తావము జేసితివిగదా? ఇప్పుడు నేను లోనికిం [illegible] [illegible] నీ విందుం గానియుండుమని పలికిన నతండు [illegible] చిన్నవాండనుగదా నా బుద్ధి చెల్లించి నన్ను ముందే లోని

కనుపుము. మరియు నీవు కళారహస్య వేదివగుట నీ క్రీడల(జొక్కి యక్కుసుమ కోమలి యెడల వలవదు అని పలికిన నతండిట్లనియె తన్ముదా! అందులకే నేను(బొలుత(బోవుదునని చెప్పితిని. బాహ్యరతోపచారములచే నా జవ్వని కుద్రేకము(గలుగ(జేయవలయును. మరియుం బురుషు(డు స్త్రీలయొక్క జాతియు స్వభావము గుణము దేశాచారము ధర్మము చేష్టలు భావములు ఇంగితములు తెలిసికొని యనుభవింప(డేని యువతి వానిరతి కనుమోదింపదు. అదియుంగాక యాకోకస్తని పరస్త్రీ బెండియున్నది. తత్తడియు(బడ(తియు నొక్కటని యెరుంగుము. నేను(బోయి యా మచ్చకంటిని మచ్చిక(జేసి వచ్చువల్లుగేళికి(బురికొల్పివచ్చెద ననుమతింపుమని ప్రార్థించిన స్థూలజంఘు(డిట్లనియె నీవు బాహ్యాభ్యంతర సురతవిశేషము(చే శాస్త్రోక్తప్రకారమ్మప్రయోగాలిం గలి(పుచుండ(దెల్లవారకమానదు అప్పుడు నేనేమి చేయువా(డ? నాకిశాస్త్రము లేమియు నక్కరలేదు. అక్కర దీయుచుకొని యొక్కముహూర్తములో నరుదెంచెద నన్నే పోనీయు మని ప్రార్థించెను. నే నర్ధముహూర్తములోనే యరుదెంచెద నాకే యనుజ్ఞయిమ్మని యత(డడిగెను. నా కంతకాల మవసరములేదు ఆలింగన సుఖం బిచ్చిన(జాలునను(టయు నతం డదియు నేమెల్ల. నా ముద్దుగుమ్మ మొగము ముద్దు పెట్టుకొని వచ్చెద నిష్టమే యన నత(డౌను నీవెప్పుడు నట్లే యద్దుచెప్పుచుందువు. నీతో నేస్తముకన్న(బగయే లెస్సయని తోచుచున్నదని యెత్తిపొడిచెను.

అవును. నీ స్నేహమునంగాక నాకీసన్యాసి యోగమెట్లువచ్చును? అనంగ చంద్రికవస్తువు లెత్తికొని రమ్మనిచెప్పిన వా(డెవ్వ(డో జ్ఞాపకముండిన నీ మాటలేల బలికెదవు? చాలుఁజాలు. కొసరులు పలుకకుము నాకలుక వచ్చుచున్నదని కామకేళి యను ప్రత్యుత్తరమిచ్చెను.

నీయలుక నాకు వెరపు(గలుగ(జేయంజాలదు. నా చెప్పినట్లెల్ల నీవు చేసితివా యేమి(నీ చెప్పిన యనుమతియేకావున నాదరించితిని. ఇప్పుడేమి [illegible] వినవైతివి? నాకు సమయముదొరకక పోయెడు. తల్లవారిన నా స్థూలజంఘు(డు [illegible] పదరించె.

ఓ! రంభాపుత్రుడా! నీ వేమిచేయం గలవని టొత్తుకొను [illegible] ప్రస్తుతము ముష్టియుత్తును.

ఈ రీతి వారిద్దరు(గొంతతడవు తగవులాడి మదల నమాధానపడి కామకేళి(డే ముందు వోయినచ్చుటకు నిశ్చయించుకొనిరి.

కామకేళి(డు లోనికి(బోయి తలుపు వైచికొనియెదను. స్థూలజంఘు(డు [illegible] తలుపులు గొట్టును పెట్టి యిట్లు(జింతించెను. అన్నన్నా? [illegible] నేనేమిటి(దక్కువవాడనా [illegible] గుట్టు బయట పెట్టినచో నిరువురము చెరసాలను [illegible] పెట్టినవా(డల్లిగిరిపడియెను. అక్కటా! నా దమ్మోహనాంగితో సుఖింప

చుంత నే నసదనై యీవాకిటఁ బడియుందునా? దుర్గగటంబు పిల్లియందోలె వాఁడా చేసియును వీడి యీవలకు వచ్చునా? ఎంతమోసపోయితిని. ఎంత వెంగలినైతిని వళ్ళా ప్రపహుఁ జెందుచు మరలఁ దలుపురంధ్రములో మొగముపెట్టి మిత్రమా! తామ్రకేశా! తలుపులొకసారి తీయుము. మాటఁ జెప్పవలసి యున్నదని పిలిచెను కాని యతండు పిసంబిసిసను మాటాడక తొందరపడుచు నామంచముపైఁ గూర్చుండి చీకటిలో నేమియుం గనఁబడమి నిట్టూర్పువంబట్టి తలయంపి గురుతుపట్టి కాటిపటంబుఁ దొంగించి అతివేగమునఁ దటాలున వంగి మోముపై దంతక్షతములు నాటించెను.

అప్పు డాయోగి యదరిపడి లేచి యెవఁడురా? యెవఁడురా నా మొగము గరచుచున్నవాఁడని యరచుటయు నాతఁడు యోగియని గ్రహించి వెరచుచు మాటాడిన గురుతుపట్టునని స్థూలజంఘుని పిలువక మంచముక్రింద దూరెను. అ తెరంగెరుంగక స్థూలజంఘుడు ఓరీ! తామ్రకేశా! తలుపుతీయవేమిఁ తీయకుము. తీయకుము తలారులం దీసికొనివచ్చి పట్టియిచ్చెదఁ జూడుము అని యరచెను.

ఆ రొద విని యా యోగి మంచముపైఁ గూర్చుండి యేమియుం దెలియక దిగ్భ్రమఁ జెంది అ మాట్లాడు వారెవ్వరు! దీపముదీసికొని రండు. ఏమియుం గనఁబడదేమి యని పలికిన స్థూలజంఘుడు తద్ధ్వని గ్రహించి గురువనియెఱిఁగి గొలుసుబిగియించి యవ్వలికిఁ బారిపోయెను.

అయ్యోగి మంచముదిగి నలుమూలలు వెదిమికొని గోడలు తగులుటయు నది యొక చెరసాలగాఁ దలంచి యోహో! నే నిచ్చటి కెట్లువచ్చితిని? నా బుగ్గం గరచిన వారెవ్వరు? ఇందు భూతములు లేవుగదా? యని యనుకొనుచుండ వీని తామ్రకేశుఁడు మంచముక్రిందనుండి, హుం, హుం అని యవ్యక్తధ్వనిగా మూలుగుచుండెను.

ఎట్టి వేదాంతులకైనను మరణమన్న వెఱపుగలుగక మానదు. పిశాచభీతి భ్రాంతివలనం గలుగునని యెఱింగియు నా తపసి జడియుచు మంచముపైకెక్కి యో పిశాచమా! న న్నేమిటి కీ యంధకారకూపమునకుఁ దీసికొని వచ్చితివి? మావంటి నీకేమి ప్రయోజనము గలదు? మేము సన్యాసులము. సంసారులఁ బీడింపుము. నీ కామితములు తీరుపఁగలరు. అని ప్రార్థించుచుండ యతి వీఁతోఁగూడ మంచము క్రింది హుంకారము లెక్కువ యగుచుండెను.

ఆ యోగీంద్రుఁడు హస్తాస్ఫాలనముఁ గావించుచు నాంజనేయ దండకము విష్ణుస్తుతి, భగవత్స్తవము పఠింపుచుండెను. అంతలోఁ దెల్లవారినది కాని యందున్న [illegible] వేదమేమియుఁ దెలిసినదికాదు. మఠంబునఁ జిదంబరయోగి కనంబడమిఁ [illegible] గోసుల అయ్యో! ఆ మహానుభావుండు [illegible] ప్రాయముగల [illegible] గ్రామకాలపిడిచి యిచ్చటికిఁ బోవఁడు. నే డెందు వోయెనో తెలియదు. [illegible] తపసి తలఁచుచు నందుఁ గనఁబడినవారి కెల్ల నడుగుచుఁ దిరుగుచుండ

స్థూలజంఘుఁడు దాపునకు వచ్చి కమలా ! చిదంబరయోగి గోపురము దాపుననున్న శూన్య శివాలయములో నున్నట్లు నాకుఁ గలవచ్చినదిసుమీ ? యని చెప్పిన నప్పడతి వానితో నేమియు మాటాడినది కాదు. వాఁ డరిగిన వెనుక యా కనకగాత్రి యాలయ ప్రాకారములోని భూమియంతయు వెదకుచు దక్షిణగోపురము దాపుననున్న శూన్యాలయము నొద్దకుఁజని స్వామీ ! చిదంబరయోగీంద్రా ? యెందున్నావని పిలుచుటయు నా చప్పుడువిని అమ్మా ! కమలా ! యిందున్నాను. తలుపులు తీయుము అని యరచెను. అప్పుడా పడఁతి గొళ్ళెముతీసి తలుపులు తెరచి యందు మంచము నడుమం గూరుచున్న యా యోగిం గాంచి దాపునకుఁ బోయి స్వామీ ! మీ రిక్కడి కెట్లువచ్చితిరి? చిత్ర మయ్యెఁడు చెప్పుఁడని యడిగిన నతం డమ్మా ! ఇది దైవ మాయ. మంచముక్రింద నేదియో యున్నది. ఊరక యరచుచు నన్ను వెఱపించుచున్నది. అని సంజ్ఞజేయుచుండగనే తామ్రకేశుఁడు తంగాలునఁ బ్రాకి గుడి బైటికి వచ్చి తలుపులు బిగించి యవ్వలికిఁ బారిపోయి స్థూలజంఘుం గలసికొనియెను.

వానింజూచి వాఁడు నవ్వుచు నోరీ ! యెట్లు వచ్చితివిరా ? యని యడిగిన ఛీ ! ఛీ ! నీవు మిత్రద్రోహుఁడవు నీతో మాటాడరాదు. నే నందుఁ జిక్కి పడియుండఁ దలుపులు బిగించి వచ్చెదవా ? పాప మా కమలవచ్చి తీయకున్న నే నెంత చిక్కు పడిపోవుదును. అని నిందించిన వాఁ డిట్లనియె.

నీ కుపకారము చేసినను నిట్లే పలుకుచుందువు. కమలతోఁజెప్పి యచ్చటికిఁ బంపినవారెవ్వరో తెలిసికొనలేవు. అది వచ్చి తలుపులు తీసినతోడనే యా ముసలివాని నీవలకుఁ ద్రోసి దాని లోపలకు లాగికొనియుందువని యప్పని చేసితిని. అట్లు చేయక దొరకిన యర్థము పారఁజిమ్ముకొనివచ్చి నన్నేమో దూరెదవు చాలులే. ఏమిజరిగినదని యడిగిన నవ్వుచు నిట్లనియె.

తెలిసినది తెలిసినది. అడియా ! నిన్ను నిందించినందులకు క్షమింపుము. మనము లేచినవేళ మంచిది. ఇంతపొరపాటు చేసితిమేల? ఔరా ! భ్రాంతి నేను పడిన పాట్లు దయ్యమెరుంగు నేను దయ్యమని యతం డూరక వెఱచుకొనుచు యరచుచుండెను. ఆ కమలవచ్చి తలుపుఁదెరచి యతని బుజ్జగింపుచుండఁగ లేచిపడ నెగిరి బావలఁబడి తలుపులు బిగించి వచ్చితిని. వింటివా యని చెప్పిన వాని మాట విని నీవు చరచుచు నిట్లనియె. బళి బళి. బాగుబాగు. మంచిపని చేసితివిగదా ! మనకు రాత్రిపడనిమ్ము అని వారు మాటాడుకొనుచుండగా రాజదూత క్షేత్రమునకుఁ బరుగున వచ్చి మంత్రులతోఁగూడ శశాంక మహారాజుగారిందు వచ్చుచున్నారు. సద్దు చేయవలదని యాజ్ఞాపించెను. ఆ మాటవిని యందుఁ గల సన్యాసులెల్ల [illegible] గూర్చుండి జపమాలికలు త్రిప్ప మొదలుపెట్టిరి.

అప్పుడు ప్రధానులతోఁ గలసికొని యా భూపతి యచ్చటికి వచ్చి యోగిబృందమునెల్లఁ బరామర్శింపుచు భోజనభాజనాది సత్కారములన్నియు మీ కనుకూల

ముగా జరుగుచున్నవియా యని యడిగిన వారందరు నేకకంఠముగా మహాప్రభూ! మా కేమియు లోపములేదు. ఉపచారములన్నియు బూర్ణముగా జరుగుచున్నవని చెప్పిరి.

పిమ్మట శశాంకుడు మంత్రులతో ముచ్చటించుచు మఠవిశేషములఁ జూచుచు దిరుగుచుండ నొకచో నంత నంతఃపురంబునఁ గాపలి యుండెడు సౌవిదల్లుఁడు కనంబడి నమస్కరించుటయు రాజు గురుతుపట్టి నీ వమ్మగారి ప్రతీహారివికావా? ఇందేమిటికి వచ్చితివనిన నతం డిట్లనియె.

దేవా! నేను పరిచారకుండ నట్టివాఁడనే. అమ్మగారు ఇందున్న చిదంబర యోగిగారివద్ద కరిగి మంత్రభస్మముఁ దెమ్మని యంపగా వచ్చితిని. ఆ యోగీంద్రుండు పొద్దుటినుండియుఁ గనంబడుటలేదు. ఎందుఁబోయినది తెలియదు. ఎవ్వరి నడిగినను జెప్పకున్నారని చెప్పిన నన్నరేంద్రుఁ డందు నిలువంబడి చిదంబరయోగి యెందున్నవాఁడని కింకరులచేఁ గేకలు వేయించెను. ఆ యోగి ప్రతివచనము వినంబడలేదు. ఆ దాపుననున్న సన్యాసు లాయన నేటి యుదయమునుండియు గనంబడుటలేదు. ఎందుఁ బోయెనో తెలియదని చెప్పిరి.

అట్టి సమయమరసి స్థూలజంఘుఁడు దేవా! నేనా యోగి శిష్యుండనే. తమరు మన్నింతురేని నిక్కము వక్కాణించెదమని సంశయాకులిత మతియుంబోలె పలికిన విని రాజు మన్నింతుము. సత్యముఁ జెప్పుము అని చెప్పెను. అప్పుడా మాయావి వారినెల్ల వెంటఁబెట్టుకొని యా గుడియొద్దకుఁ బోయి తలుపుతీసి వారిం జూపుచు వీరే మా గురువులు. శిష్యురాలికి రహస్యమంత్రోపదేశముఁ జేయుచున్నారని పలికెను.

చిదంబరయోగి మంచముపైఁ గూర్చుండెను. కమల ప్రక్కను నిలువంబడి యున్నది. వారింజూచి రాజు ముక్కుపై వ్రేలు వైచుకొని శశిరా! మకరాంకా! నీ చేష్టలు కడు విపరీతములుకదా! ఈ వృద్ధతాపసుఁ డేడ? ఈ బాలయోగిని యేడ? ఎట్లు సంఘటించితివి. అని విస్మయముఁ జెందుచు మహాత్మా! యోగీంద్రా! మీరిందుఁ జిక్కితిరేల యని పరిహాసపూర్వకముగా నడిగెను.

కమల వారింజూచి తలుపునాటునకుం బోయినది. చిదంబరయోగి రాజుగా నెఱిఁగి మెల్లన మంచముదిగి యావలకు వచ్చి దేవా! మా కిదియొక ప్రారబ్ధము. దీనిలోనికి నే నెట్లు వచ్చితినో చెప్పఁజాలను! రాత్రియెల్ల నే నిందుఁ బడినబాధ దైవమెఱుఁగును. నా శిష్యురాలు నన్నుఁ జూడవచ్చినఁ దలుపుల వైచి యెవ్వఁడో పోయెనని యా కథ యంతయుం జెప్పెను.

నమ్మకము చెడినపిమ్మట నెంత సత్యముఁ జెప్పినను విశ్వాసము గలుగదు గదా! శశాంకుఁ డయ్యతి వచనములయం దాదరము వహింపక మంత్రుల మొగముఁ జూచుటయు వారు దేవా! ఇందున్న యోగులందరు నట్టివారే. ప్రతిసన్యాసికిని

శిష్యురాలు గలిగియున్నది. కాల్యస్నములు కుడిచి పనిపాటలులేక వీరందరు నా కోతులవలె బలిసియున్నారు. వీరి నందరిని పొమ్మని యీ సత్ర మెత్తివేయించుట లెస్సయని పలికిన సతం దంగీకరింపక నిది మొదలు యోగిను లీ మంటపములో నుండరాదు. పది దినములలో నందరును లేచిపోవలయునని యాజ్ఞయిచ్చి ప్రధాను లతోఁగూడ నా నేడు నగరికిం బోయెను.

కమల యావార్త విని యార్తిఁజెందు డెందముతో నౌరా! నా చరిత్ర యెంత చిత్రముగానున్నది. నా కతంబున యోగినులకెల్ల నపకారమైనదిగా! పాప మీ చిదంబరయోగి సూరేంద్రుఁడు. ఇట్టి వారినిఁగూడ శ్రీ సాన్నిధ్యంబునం జేసి లోకులు శంకించుచున్నారు. ఇంతకన్న నవివేకమున్నదియా! నా నిమిత్తమై యీ కపట శిష్యులే యీ పనిఁ గావించిరి. అన్నన్నా! నా మంచమందే యుంచి నతో నన్ను వీండ్రు మోసము చేయుదురుగదా! సీ! ఆఁడురూపమునఁ జనించుట కంటెఁ గంటకము మరియొండులేదు. నేను సత్వవంతుని నిమిత్తము మగరూపు విడచి యీ యాడురూపుఁ దాల్చితిని. ఇందు రసాభాసమైనది. సత్వవంతుం డిక రాడు. నే నన్నింటికిం జెడితిని. ఈ యాడురూపము వానియెదుటనే ప్రకటించితినయేని యెంత యొప్పిదముగా నుండును. ఇక వానిం జూచుభాగ్యము నా కన్నులకుఁ గలుగదు. పోనిమ్ము. చిదంబరయోగి నా వృత్తాంతమువిని నిన్నుఁ గాశికిఁ బొమ్మని తెలిపియున్నాడు గదా! ఆయన మిగుల వృద్ధుఁడు. జ్ఞాన వంతుఁడు. ఆయనమాట వడువుననే కావించెదనని నిశ్చయించి కమలయను పేరుతో నున్న రూపవతి మరలఁ బురుషవేషము పైచికొని యటఁగదలి కతిపయ ప్రయాణం బులఁ గోపురంబున కరిగినది.

అని యెరింగించి అవ్వలికథ మణిసిద్ధుండు తదనంతరావసథంబున నిట్లు జెప్పం బొడంగెను.

డెబ్బది మూడవ మజిలీ కథ

ఆహా ? లోకమెంత మోహాక్రాంతమై యున్నది. అన్యాయం దాను జేయుచున్నట్లు తోచును. నిక్కమరయ ఆనుడు రప్పంతయుఁ దాను జేయుటకుఁ గర్త కాడు. భ్రమపడి కర్తృత్వము తనపై బెట్టుకొనును. తాను జేయఁ బూనిన పనులే పిమ్మట విమర్శింప విపరీతములుగాఁ దనకే తోచును. ఆచరింపబడినది మార్చుటెట్లో శక్యముకాదో జరుగఁబోవునదియుఁ దెలిసినను మాన్పుటకు శక్యముగాదు. ఆ రహస్య మెరుఁగక ప్రమాదము జేసితిమనియుం ముందు జాగరూకతగాఁ జేయుదు మనియు సంకల్పించుచుండును. అది వట్టిదబ్బర. కాకున్నది గాదనుసదను నార్యోక్తి శిలాశాసనమువంటిది. అందులకు మా చరిత్రమే దృష్టాంతము. మేము గొప్ప సంపదలు కలవారియింటఁ బుట్టియు సుఖపడనేరక కన్నవారి దుఃఖముం పాలుజేసి యిల్లువిడచి దేశముల పాలైతిమి. మే మిట్లు చేయుటకుఁ గారణమేమియుఁ

దెలియనేరదు. రాజపుత్రికయు రూపవతియు మా యువపుర సూరు వెదలించి నిరూపించుకొనిన సమయమునను మమ్ముఁగలిసి కొనిరి కారు. వారు బయలుదేరి వెసలుటకు నవసరము దొరికినదియో లేదో తెలియదు. సోమభట్టారకుని యింటికి యజమానుఁ పిలిచియై వచ్చినంతఁ దెలిసి మేమియువపురము పారివచ్చితిమిగదా ? ఇంటికి బోవుదమని నేనెంతఁ జెప్పినను వినక శీలవతి యిటు లాగుకొని వచ్చినది. రాత్రి యిద్దర మీ వేదికమీఁదనే పండుకొంటిమి. శీలవతి యేమయ్యెనో తెలియదు. నిత్యకృత్యములు తీర్చుకొనుటకై యరిగినదియా ? నన్నుఁ జేరకఁ యేలఁ బోయెనిని. ఇది కడు విపరీతము. రాత్రి నాకెంత నిద్రపట్టినది. అని యొకనాడు ప్రాతఃకాలమున ఘటికాచలమను నగరంబునఁ గృతవర్మ యొక గృహస్థునివీధి యరుగుపైఁ గూర్చుండి ధ్యానించుచుండెను.

అంతలో మేఘనాధుఁడను పేరుగల యా యింటియజమానుఁడు దంతధావనము నిమిత్తము వాకిటకువచ్చి తిన్నెపైఁ గూర్చున్న కృతవర్మం జూచి తద్రూపాతిశయమునకు నక్కజమందుచు, కుమారా ! నీ దేయూరు? నీపేరేమి ! నీ కులశీలనామంబు లెట్టివని యడిగిన నతం డిట్లనియె.

అయ్యా ! నేను ద్విజకుమారుండ. నాపేరు కృతవర్మయండ్రు నా మిత్రుండు నేనును గాశికిఁ బోవుచు రాత్రి వచ్చి యీ వాకిలిపైఁ బండుకొంటిమి. అతండేమయ్యెనో తెలియదు. ఈ గ్రామంబున మృగబాధలు లేవుగదా యని యడిగిన మేఘనాధుం డిట్లనియె ?

ఈ యూర నట్టిబాధ లేమియునులేవు. మీ రిదివర కేమి చదివిరి ? ఏమి చదువుటకెఁ గాశికరుగుచున్నారు. అని యడిగిన నతఁడు తాను జదివిన గ్రంథము చదువఁబోవు గ్రంథములు నిరూపించి చెప్పెను. వాని విద్యాసంపదకు మిక్కిలి విస్మయపడి మేఘనాధుఁడు దంతధావనముఁ జేసికొనుచు నతనితో నప్పటికిం దగిన మాటల ముచ్చటింపుచుండఁ గృతవర్మ అయ్యా ! తమ రేకులమువారు ? ఏమి వ్యాపారముఁ జేయుదురు ? మీరేమి చదివితిరని యడిగిన మేఘనాధుం డిట్లనియె.

సఖుఁడా ! మేమును ద్విజులమే ? మాతండ్రి చాల ధనము సంపాదించి స్వర్గస్థుండైన నే ననేక వ్యాపారములు సేసి యాసొమ్ము కొల్లబుచ్చితిని. నాకు నాటకాలంకార సాహిత్యము గలదు. కొన్ని నాటకములు రచించితిని. అంతటితోఁ దృప్తిఁబొందక నా నాటకములు ప్రదర్శించు నిమిత్తము నాటకోపకరణము లన్నియు సంపాదించి పాత్రములకు వేతనములిచ్చి నాటకము లాడించుచుంటి. మా నాటకములో నవ్వభూమికాధారులందరు సంగీత సాహిత్య విద్యానైపుణ్యులుగా నున్నారు. మీ [illegible] కావునఁ జెప్పుచుంటిని. ఈ కాలములో మా నాటక సమాజమునకుఁ గల [illegible] మరియొకదానికిలేదు. ఇప్పుడు దేశాటనముఁ జేయఁ బ్రయత్నించు చున్నా [illegible] మాకు స్త్రీ వేషధారులు కొందరు కావలసియున్నారు నా మాటను మీకు

తప్పుగా గణింపక మీరు మా సమాజములోఁ జేరితిరియేని మాకును మంచిపేరు రాగలదు. మీ సంగీత సాహిత్యములకు వెన్నెపెట్టినట్లగును. మాకును జాల నుపకారము కాఁగలదు. మేము సమాజముతోఁ గాశీ ప్రయాగాది పట్టణములఁ దిరుగుదుము. మీ కయ్యెడు వ్యయ ప్రయాసము లన్నియు మేము భరింతుము. అంగీకరింతురా? అని యడిగిన నతండు నవ్వుచు నిట్లనియె. నాకును నాటకములనినఁ జాల వేడుక యున్నది; మీరు కోరితిరి కావునఁ గొన్నిదినములు మీతోఁ దిరిగి మా యోపిన సహాయము చేయుదుము. మేము వేతనము లందువారముకాము. కావలసిన నాటకములు రచించి యిచ్చుచుందుము. అవసరమున్న భూమికల ధరింతుము. నా మిత్రుని వెదకి తెప్పింపుఁ డతండు నాకన్న మిక్కిలి చక్కని వాఁడని చెప్పిన సంతసించుచు మేఘనాథుఁ డప్పుడే యతని వెదకి తీసికొనిరమ్మని పెక్కండ్రఁ బరిచారకులఁ బంపెను. వాండ్రు నాఁటిమునిమాపుదనుకఁ దిరిగివచ్చి యట్టివాఁ డెందును గనంబడలేదని చెప్పిరి.

అందులకుఁ బరితపించుచుఁ గృతవర్మను మేఘనాథుఁడు కాశీ రామేశ్వరముల నడుమ నెందున్నను నీ మిత్రుని వెదకి తెప్పింతుఁ జింతింపవలదని యూరడించెను. కృతవర్మకు నప్పటికి వేరొక తెరవులేక వారియింటనే వసించి తత్స్వర సత్కాలముల కానందించుచుఁ గొన్నిదినములు గడపెను. మేఘనాథుఁడు సమాజములతో శ్రీ భూమికాధారి నొకదైవము తీసికొని వచ్చెను. అతని రూపము త్రిలోకాభిరామము. కంఠమా! కిన్నరము. దేవగానము. పాండిత్యమా! బృహస్పతి. కవిత్వమా! కాళిదాసు. అతండు వేషము వైచినప్పుడు కాంచన వర్షము కురియగలదు. మనమింక బయలుదేరవచ్చును. కొరంత తీరినదని యుబ్బుచు ముచ్చటించెను. సమాజమువారందరు డెందములఁ బరమానందభరితులై పయనంబున కనుమతించి నాటక లోపముల సవరించుకొనుచుఁ గొన్నిదినము లాలసించిరి.

వినత కథ

గానాభిజ్ఞుండు విరూపుండైనను బరులు పలుతురను వాసికెక్కియున్నది. తొల్లి యొక రాజపుత్రిక వానరముఖుండుగా శప్తుండైనను గాన విద్యా విశారదు నారదు వరించినకథ లోకవిదితమేగదా? అట్టివాఁడు లలితుండైనఁ బలుకవలసినదేమి? ఆ మేఘనాథునికి వినత యనుమాతురు కలదు అక్కాలికయక్కజంబగు చక్కఁదనంబు ననవద్యమగు విద్యయుంగలిగి తొలిప్రాయంబున నొప్పుచున్నది. మేఘనాథున కొక్కరితయే పుత్రికయగుట నపురూపపు ముద్దునం బెనచి యొక సామాన్యుని కిచ్చి పెండ్లిఁజేసి యల్లు నింటనే పెట్టుకొనియెను. అధికుండైన యల్లుఁ డిల్లరికమునంద [illegible] పుట్టింట నుండినప్పు డిల్లరికపుటల్లునిఁ జులకనఁ జూచుచుందురు. నాటక

ములు సంగీతములు శృంగార రసపూరితములు. తదుభయ రహస్యావేదన వివశుఁడు మేఘనాధుండు. అట్టివానికాఁతు రెట్టిరసికురాలుగ నుండునో యూహింపఁదగి యున్నది. మఱియును—

*శ్లో. స్వాతంత్ర్యం పితృమందిరే నివసతి ర్యాత్రోత్సవే సంగతిః
గోష్ఠీ పూరుషసన్నిధా వనియమో వాసో విదేశే తథా
సంసర్గస్సహ పుంశ్చలీభి రసకృద్వృత్తేర్నిజాయాః క్షతిః
పత్యు ర్వార్ధక మీర్షితం ప్రవసనం నాశస్య హేతు స్త్రియాః

వింతరూపము, విద్యయు, గుణములు గలిగియున్న మగం డసమర్థుఁడయి యింట నుండుటంబట్టి యతనియాజ్ఞకు లోనుగాక స్వతంత్రురాలై నది. దానంజేసి తక్కిన గుణంబులన్నియు నా చిన్నదానిని స్వయముగా నాశ్రయించినవి. వినత సంగీతమనినఁ జెవి కోసుకొనును. నాటకములనినఁ బండువుగాఁ దలంచును. కావ్య ప్రసంగము లుత్సవముగా నెంచును. స్వయముగాఁ బాడగలదు. ఆడగలదు. ప్రసంగింపఁగలదు.

ఒకనాఁడు కృతవర్మ పాడుచుండ గవాక్షమునఁ గూర్చుండి యా చిన్నది విన్నది. కన్నులార నతనిం జూచినది. అప్పుడే కందర్పుఁ డాపడఁతియెడఁ దన తూపులవేపు మాపఁజేసెను. నాటంగోలె నాబోఁటి కన్నము రుచింపదు. నిద్ర పట్టదు. చావడిలో నతనిమాట వినఁబడెనేని చెవియొగ్గి వినును. పలుమారు జాలమ్ముమోల కరుగుచుండును.

చ. కిలకిలనవ్వు మోవిఁ బలుగెంటులు దీటు గుచంబు లోరగా
బలువఁ జైటవయు నెరవింతగఁ గేరుమరుల్కొనంగ బె
ళ్కులుగొనఁ జూచి లేనివగలుంగొని మాటికిఁ గుల్కుగోటి చి
మ్ములు నొనరించు నవ్వెలఁది మోహమనం గనినంత నాతనిన్.

ఆ వికారము లన్నియు గ్రహించియుఁ గృతవర్మ యెరుంగని వాఁడుం బోలె మెలంగుచుండెను. ఒకనాడు మేఘనాధుఁడు పరివారముతో నాటకశాల కరిగి నంత నింటిలోఁ గృతవర్మ యొకఁడు మాత్రము చావడిగదిలోఁ గూర్చుండి యేదియో వ్రాయుచుండెను. అట్టిసమయమున వినత వింతచీరఁ గట్టి తలకుఁ బట్టు వైచుకొని యాగదియొద్దకు బోయి తొంగిచూచి—

* స్వతంత్రురాలగుటయు, పుట్టినింటనుండుటయు, తరుచుగా యాత్రలకు [illegible]లకుఁ దిరుగుచుండుటయు, పరపురుషులతో గోష్ఠిఁ జేయుటయుఁ బనిలేక [illegible] పరదేశమందుండుటయు, జారస్త్రీలతో సహవాసము, తనవృత్తి విడచి యన్య [illegible] వృద్ధుండగుటఁ, మగఁడు దేశాంతర మరుగుట లోనగు [illegible] స్త్రీయైనను చెడక మానదు.

వినత :- సౌమ్యా ! నీకు వైద్యము తెలియునని వింటిని చేయిఁ బట్టి చూచి శిరోభారమున కేదియైనఁ జికిత్స సేయుదువా ?

కృతవర్మ :- (తలయెత్తి చూచి) నాకు వైద్యము తెలియునని నీ కెవ్వరు చెప్పిరి.

వినత :- సకలవిద్యా పారంగతుఁడవని నీ మొగమే చెప్పుచున్నది.

కృత :- విద్యలు మొగముపై వ్రాయబడియున్నవియా యేమి ?

వినత :- బ్రహ్మ మొగముననే కాదా వ్రాయునఁట !

కృత :- నాకు వైద్యము తెలియదు. నీ వ్యాధి మరియొకరి నడిగి తెలిసి కొనుము.

వినత :- ఇంట నిప్పుడు మరెవ్వరును లేకపోవుటచేతనే నీ యొద్దకు వచ్చితిని. అందరు నాటకశాలకుఁ బోయిరి. నా వ్యాధి యందరకుఁ దెలియదు. మీరే కుదర్పవలయును.

కృత :- అది నా కేమియుం దెలియదని చెప్పలేదా ? మరల నడిగెద వేమిటికి ?

వినత :- అయ్యో ! మీరు కడు దయార్ద్రహృదయు లనియుఁ బరోపకార పారీణులనియు నెల్లరు స్తుతియించుచున్నారే. నన్నిట్లు కసరుచున్నారేల ? నా వ్యాధి యేదియో తెలిసికొనఁ జాలకున్నను బరీక్షించరాదా ? శరణుఁ బొందినదాని విడుచుట న్యాయమా ?

కృత :- ఓహో ! నీ మాటలు నా కర్థములుకావు. నా శరణు నీ కేమిటికి ? నాకు వైద్యము తెలియదనిన నేమేమో చదివెదవేల ?

వినత :- నా చేయిఁ బట్టరాదని తలంచుచుంటిరా యేమి ?

కృత :- చేతకానివాఁడ ముట్టియు నేమిచేయుదును ?

వినత :- ముట్టినపిమ్మట నున్నయు మీకే తెలియఁగలదు. [illegible] పలుకుచుందురు. (అని చేయి చాపినది.)

కృత :- (చేయిపట్టుకొని ధాతుపరీక్షఁజేసి) రోగమేమియుం గనంబడదే ?

వినత :- నీ కరస్పర్శము తగిలినతోడనే పటాపంచలైనది.

కృత :- అట్లయిన లెస్సయే. ఇక నింటిలోనికిఁ బొమ్ము.

వినత : వీథితలుపులు వైచివచ్చితిని. తొందరలేదు. [illegible] చేసితిని. అందులకుం బ్రతిఫల మీయవలయును [illegible]

కృత :- నీవు నా కేమియు నీయనక్కరలేదు. అవ్వలికి [illegible]

వినత :- పోయెసంగాని మొన్న పాడిన రాగ మొకసారి యాలాపించెదవా? వీను వినఁగ యుగ్గుచున్నది.

కృత :- నా కిప్పుడు తీఁకలేదు. [illegible]వ్రాసికొనవలయును పొమ్ము.

వినత :- నా యభిలాష తీర్చినందాక విడుచుదానను కాను.

కృత :- నీవు మగనాలవుగావా? పరపురుషుల సాన్నిధ్యమున నేకాంతముగా నిలువవచ్చునా?

వినత :- నీవు పరపురుషుఁడవని యిక్కడికి రాలేదు. మా యింటివాఁడే యని వచ్చితిని.

కృత :- నివృత్తి మగం దెఱంగిన శిక్షింపఁడా!

వినత :- మగనిశిక్ష యెట్లయినను భరింపవచ్చునుగాని మఱియు మనోభవ పరితాపము సైరింపకున్నానుగదా?

కృత :- వనితా! నీవు చిన్నదానవు. పెద్దవారియొద్ద మంచిగుణములు నేరిచికొనుము.

వినత :- అందులకేగాదా? మీ యొద్దకు వచ్చితిని. ఆ గుణములేవియో నేర్పుడు. శిష్యురాలనై మీ సేవఁ జేసెదను.

కృత :- మీ తండ్రి యెఱింగిన దండించును జుమీ!

వినత :- దండించెడివాఁడైనచో నిట్టి సుందరుని మంటపమున కేమిటికిఁ దీసికొనిరావలయును.

కృత :- నా సుందరము నిన్నేమి చేసినది?

వినత :- అమ్మక చెల్లా? ఏమి చేసినది యని యడుగుచుంటివా? నా హృదయమును లాగికొనిపోయి దాచికొన్నది.

అని మాట్లాడుకొనుచుండఁగాఁ దలుపులు తీయుఁడని వీథిలో మేఘనాథుఁ డఱచెను. ఆ మాటవిని వినత పోయి తలుపులు తీసినది. కూఁతుఁ దలకు పట్టుచూచి [illegible]చలుచు నతం డమ్మా! యిదియేమి పట్టి పైచితివి, శరీర మస్వస్థతగ నున్నదా యని యడుగుటయుఁ దలనొప్పి మాత్రము వచ్చి నింపాదిగా నున్నదని చెప్పినది. ఆ బాహల్యమును గురించి కృతవర్మ మిక్కిలి విస్మయముఁ జెందుచుండెను. నాఁడు మొదలు వినత సిగ్గువిడచి మాటిమాటికి నతండున్న గది ముంగలకుఁ బోవుచుండును. అంత నిలువంబడియే మాట్లాడుచుండును. ఏదియో మిషంబున్న యతనిం బల్కరింపఁబోవును. ఆ బింబోష్ఠి చేష్టలు తెలిసికొని మందలింపనేరక [illegible] [illegible] మెల్లగా నిట్లనియె.

[illegible] పరుషముగాఁ [illegible]. [illegible] సనిగనిదానవైనను [illegible] [illegible]. అం[illegible] సక్క[illegible] [illegible] వచ్చు[illegible]? నాకుఁ దెలియదుగదా? ఆయన సంగీతము

బాగుగాఁ బాడగలఁడుసుమీ? నా కాయన యెంత సంగీతము నేర్పింపవా? యని యడిగిన నవ్వుచు మేఘనాధుఁ డిట్లనియె.

అమ్మా! నీవు కడుముద్దరాలవు. నీ సంగతి యెఱుఁగక నీ మగండు నిన్ను గురించి యూసుగాఁ జెప్పెను. నీకు సంగీతమిష్టమని నే నెఱుఁగుదును? అది వినుటకై చావడియొద్దకువచ్చి నందుల కతం డనుమానముఁ జెందెను. సంగీతముఁ జెప్పించుట కంగీకరించునా? యనుటయు తండ్రీ! ఇంతకునుందు మగవారిచేత సంగీతము నాకేలఁ జెప్పింతిరి? ఇప్పుడేల చెప్పింపరాదు. ఆ సంగతి నాకుఁ జెప్పుము. అని నిర్బంధించిన నతం డిట్లనియె.

పట్టీ! నీకు స్త్రీ పురుష వివక్షయే తెలియదు. నిన్ను దూరినవారు నరకముఁ బొందరా! ఇప్పుడు నీవు పెద్దదానవైతివి చెప్పకొనరాదు. లోకవిరుద్ధముగా నుండును. అని చెప్పుచు గూఁతురు వట్టి యమాయకురాలని మేఘనాధుఁడు తలంచెను.

తండ్రి తన మాటల నమ్మి వదలఁడగుట నతం డమాయకుఁ డని వనిత తలంచినది. మించుబోణుల వంచనలం దెలిసికొన సృష్టించిన విరించికైన శక్యము కాదుగదా!—

అట్లు తండ్రి మందలించెనని గణియింపక యప్పంకజాక్షి చాంచల్యము విడచినది కాదు. వినత హృదయంబున మదనానలము ప్రజ్వరిల్లుచుండ దానిమగనికిఁ గోపానలము ప్రజ్వరిల్లఁ బొడంగినది. వినతభర్త రహస్యముగా భార్య కృత్యముల నరయుచు నొకనాఁ డొక పత్రికం దీసుకొనిబోయి మేఘనాధునికిఁ జూపుచు నిట్లనియె.

మామా! నీ కూఁతు రేమియు నెఱుంగనిదని నీ యభిప్రాయము. ఇక దాచనేల? ఈ పద్యము వ్రాసి నీ కూఁతురు కృతవర్మయున్న గదిలోనికి విసరినది. అతండది చూడలేదు. నేను చూచి దీని సంగ్రహించి తెచ్చితిని. ఈ పద్యమువిని నీ పుత్రిక ప్రౌఢయో? ముగ్ధయో తెలిసికొనుము అని యా పద్యము నిట్లు చదివెను.

ఉ. ఓ నవచిత్తజన్మ! భవదుత్తమరూపముఁ జూచి యేపునన్
నూనశరుండు నా మదిని నాటఁగ నాటఁగ నేసెఁ జూపులన్
నే నెటులోర్చుదాన నిఁక నీ యధరామృత మిచ్చి నన్నుఁ గం
పూనగఁ బ్రోవకున్న నయయో! మృతియే శరణంబు నాకిఁకన్.

ఆ పద్యమువిని మేఘనాధుం డించుక యాలోచించి యప్పుడు కూఁతునొద్ద కరిగి యా పద్యముఁ జూపి దీని నెవ్వరు రచించిరని యడిగిన నవ్వుచుఁ దత్తరళలోచన తండ్రి కిట్లనియె. తండ్రీ? నీ యల్లునికిఁ బట్టిన భూతము నిన్నుఁగూడ నావేశించినదా యేమి? అతఁ డేమో చెప్పినంత నన్ను నిర్బంధింప వచ్చితివి? నా యంకితము దీనిలో నున్నదియా యేమి? ఎవ్వలచేతనో వ్రాయించికొని యా [illegible] నాకుఁ జూపెను. అది నేత మనుకొని నన్ను నగ నవచ్చితివి. చాలు

జాలు. నీ యల్లుని గుణమెఱుంగని వాఁడుంబోలె గోఁడుబూనితివి కృతవర్మ శకుని కన్న నధికుండు. అమా! మనయింట భుక్తికి నిలిచెదనని మీరేమో యనుకొనుచున్నారు. అని కృతవర్మను బొగడుచు మగని నిందింప దొడంగినది. —

మేఘనాధుఁడు వినత చెప్పిన యుపన్యాసము మంతయు సత్యమని నమ్మి యల్లునియొద్దకుఁబోయి తన పుత్రిక కడు నుత్తమురాలని పొగడుచు నతనిం దద్దయుం బూని పొరఁగొట్టెను.

అంతలోఁ బ్రయాణ సమాహారము సమీపించుటయు మేఘనాధుండు నాటకోపకరణములన్నియు శకటంబులపై నెక్కించి కుటుంబ పరివార సహితముగా బయలుదేరి దేశాటనముఁ జేయుచు గొప్పపట్టణముల నిలిచి నాటకప్రదర్శనములఁ గావించుచుఁ బారితోషికములందుచుఁ గొంతకాల మీరీతి దేశములఁ జరియించి కాశీపురంబున కరిగెను.

అని యెఱింగించి పిమ్మట నగు వృత్తాంత మక్కథకుండు అవ్వలి మజిలీయందుఁ జెప్పఁబూనెను.

డెబ్బది నాలుగవ మజిలీ కథ

శబరదంపతుల కథ

తారావళీ! చిదంబరయోగి వట్టి జారుఁడట. మంత్రోపదేశ కైతవంబున నా బాలయోగినిని జేరదీసెనఁటయ్యారే? ఎంతయెంత అతఁ డిచ్చిన మంత్రభస్మము మనకేమి ప్రయోజనము? నిన్నుఁజూడక యాతం డింత యుపేక్షించుచున్నాడు. నేడు చక్కఁగానలంకరించుకొనుము. వానియొద్దకుఁ దీసికొనిపోయి యడిగెద నని కిన్నరదత్తుని భార్య యెన్నాఁడు తారావళితో ముచ్చటించిన సమ్మచ్చకంఠియు నందుల కనుమోదించి దివ్యమణి భూషాంబర మాల్యాను లేపనాదులచే సింగారించుకొని మేనత్తతోఁగూడ శశాంకునొద్ద కరిగినది.

శశాంకుఁడు వారిరాక పరిజనులవలనం దెలిసికొని యెదురువోయి తల్లికి నమస్కరించుచుఁ దోడ్తెచ్చి యుచితపీఠంబునం గూర్చుండఁ బెట్టెను. తారావళి మేనత్త గద్దియనాని వెనుక నిలువంబడినది. అప్పుడు రాజపత్ని వత్సా! శశాంకా! నీ పీ దేశపుఁబ్రజా పుణ్యంబున రాజవైతివి. మీ తండ్రి గఁ గృతకృత్యుఁడయ్యెను. నీ సుగుణంబులు లోకులు కొనయాడుచుండ విని యానందించుచు టిమి అన్నిటం బ్రశంసకరుండ వైతివి. వినుమిప్పుడు నీవు యౌవనవంతుండ వగుటఁ బెండ్లి యాడవలసి యున్నది. అప్పని యుపేక్షించుచుంటివి. అందులకఁ దొలినే నీ తల్లి నిశ్చయించియున్నారుగదా? వారు చెప్పిన తారావళి నీ మేనమామ కూఁతురు గదా. మంచి గుణవంతురాలు. సంతతము నీ గోష్ఠియే చేయుచుండును.

ఈ చిన్నది మానవులంగాక విద్యాశీలంబుల వాచస్పతిని మించియున్నది సుమా? దీనిం
బెండ్లియాడి మహా కులముద్ధరింపవలయు నిదియే నా కోరిక యని పలికిన వినయ
వినమిత శిరస్కుండై యతం డిట్లనియె.

తల్లీ! మీ యుల్లమున వేరొక తెరంగున తలంపకుఁడు. మీ యానతి
వడువున నడచెదను. ఈ నడుమ ప్రభాసాగరునికి సహాయముగా సత్యవంతుఁడను
దండనాయకు నంపితిని. అతండు శత్రురాజుల నెల్లఁ గాండీవసలం గావించెను.
దానంజేసి యిప్పుడు రాజులు పెక్కండ్రు మనకు విరోధులైరని వినుకలి కలిగినది
మరియు నా సత్యవంతుని ప్రభాసాగరుఁడు తనయొద్ద నునిచికొనఁ దలంచినట్లు వార్త
వచ్చినది. వానిం దీసికొనిరా నే నరుగుచుంటి. వానిం దీసికొని వచ్చిన తరువాత వివాహ
నిర్ణయముఁ జేసికొందముగాక. అని పలికిన యామెకు సంతసముఁ గలిగించెను.

అప్పు డామె తాంబూలి కేదియో సంజ్ఞఁ జేసినది ఆ బాలిక యొక
పుష్పమాలిక యెత్తి తత్తరమందు చిత్తముతో శశాంకుని కంఠమున వైచినది. అతం
డా దామంబు సవరించుకొనుచు మందహాసముఁ గావించెను. పిమ్మట రాజపత్ని యా
మాటయే పలుమారు చెప్పి తాంబూలితోఁ గూడ శుద్ధాంతమున కరిగినది.

తాంబూలి యత్తగారితో శశాంకు డాఁడుదికాని మగవాఁడు కాఁడనియు
నాకార చేష్టాస్వరముల లక్షణంబులిట్టున్నవని వాదించిచెప్పిన వెరగందుచు నామె యా
విషయము పరీక్షింపఁ జారియను తనదాది నొకదాని రహస్యముగా నతని
వెనువెంటఁ దిరుగునట్లు నియమించినది

శశాంకుఁడును సత్యవంతుం దీసికొనివచ్చు తలంపుతోఁ దగు పరి వారము
సేవింపఁ దురగారూఢుడై యొకనాఁడు బయలుదేరి సౌగంధిక నగరమున కరుగుచుం
డెను. దారిలో గిరాతమిధున మెదురుపడి నమస్కరించుటయు గుఱ్ఱమును మెల్లగా నడ
పించుచు మీరెవ్వరు? ఏమిటికి వచ్చితిరని యడిగిన వారు వినయముతో నతనికు
నిట్లనిరి.

అయ్యా! మేము కొండవారము. మాకు లేక లేక సత్యవంతుఁడను బిడ్డఁడు
పుట్టెను. వాని మీరెక్కడికో పంపిరని మాపల్లెవాండ్రు వచ్చి చెప్పిరి. వాఁడెన్నఁడును
మాకొండదరిని విడిచి యెరిగియెఱుఁగఁడు. తండ్రీ! వానినేమి చేసితిరి? బ్రతికియుం
డెనా? బాబూ! చెప్పుము. అని దైన్యముతో దుఃఖించిన వారించుచు నతండు గుఱ్ఱము
నాపి యేమీ! సత్యవంతుండు మీ కుమారుండా? బాపురే వానికొరకు శోకించెదరేఁ
అతండు భద్రముగా నున్నవాఁడు. మిక్కిలి యున్నతదశలోనికి రాఁగలఁడని
పలుకుచు వానిపుట్టువును గురించియు, విద్యను గురించియు బలమును గురించియు
గ్రుచ్చి గ్రుచ్చి యడుగుటయు నా కిరాతుం డిట్లనియె

స్వామీ! నాపేరు కాసరుండు. నాభార్యపేరు పింగళిక. మేము కొండలలోని
తెప్పలకు పోయినాము చెప్పజాలము. ఈ పిల్లవాఁడు కొండ బొనలోనే జనించెను.

వాఁడు కొండికతనము నాటినుండియు వెరపులేక మృగంబుల కెదురుపోయి పారఁదోలు చుండును. విల్లు వంచుటయు నమ్ము వేయుటయు వానికిఁ దొలుత సులభముగా నలవడి నవి. విద్యాగోష్ఠియు నొక యేటిలో మకరాంకుఁడను వానివలన నేర్చుకొనియెను. వాఁడే మావాని నింటికడ నుండనీయక పట్టణములని పెత్తనముఁ జేసి తీసికొని పోయెనని యా వృత్తాంత మంతయుం జెప్పెను.

అప్పుడు శశాంకుఁడు మిక్కిలి వెరగుపడుచు అయ్యో! సత్యవంతు నప్పుడే నీ వెఱుంగవు? విద్య లెక్కడ గరచితివి? నీ తెరఁ గెట్టిదని యడుగగఁ బోయి తింగదా? మకరాంకుఁడు వానితో మా యింటికి వచ్చుచుండును వానికి నాయనికిఁ బరిచయమగదా? అని యేమేమో ధ్యానించుచుఁ గానరా! మీరు నాతో రండు నేను మీ కుమారునొద్దకే యరుగుచున్నాను. వానిఁ జూపెదనని పలికి వారితోఁగూడఁ గతిపయ ప్రయాణములఁ సౌగంధిక నగరమున కరిగెను.

ప్రభాసాగరుఁ డతనిరాక విని సంతసించుచు నెదురుపోయి సపరివారముగాఁ దోడ్కొనిపోయి పెద్దగా నర్చించి తన కతఁడు గావించిన యుపకార మగ్గడించుచు వేవేరంగులఁ గొనియాడెను. శశాంకుడును నప్పటికిఁ దగినరీతి నభినందించుచు సౌగంధికకుఁ బెండ్లి చేసిరా? మీయల్లుడేడి? సత్యవంతుం డెందున్నాడని యడుగుటయు నతం డిట్లనియె.

శశాంకా! సౌగంధిక కింకనుం బెండ్లి చేయలేదు. గుప్తవర్మయను విప్ర కుమారుని వరించుట మీరు వినియే యుందురు. అతనికి సత్యవంతునికి నసామాన్యమైన స్నేహము కలసినది. ఇరువురు నేక దేహమట్ల మెలంగఁ జొచ్చిరి. నేను పెండ్లి ప్రయత్నముఁ జేయఁ గాశీపురంబున కరిగివచ్చి పెండ్లి యాడెదనని యాగుప్తవర్మ చెప్పెను.

గుప్తవర్మ రూపంబున నవమన్మథుఁడే కాని పరాక్రమ సంపన్నుండగుట నా మది కంత నచ్చియుండలేదు. తరుణులు రూపైకపక్షపాతినులుగదా! నేను పొమ్మని పరిణయ ముపేక్షఁ జేసితిని సత్యవంతుఁడును గుప్తవర్మయుఁ గాశీపురంబున కరిగిరి. ఇంకను రాలేదని యావార్తయంతయుం జెప్పెను.

అప్పుడతఁ డేమి చేయుటకుఁ దోచక యోచించుచున్న సమయంబున నిషధపుర దూతలు వచ్చి దేవా! మేము దేవరచారులము. మీరిచ్చిన పద్యపటంబు దేశదేశములు త్రిప్పితిమి. ఎవ్వరును దగిన యుత్తరమీయరైరి. కాశీపురంబున వ్యాసమఠంబున నొక చిన్నవాఁ డీపద్యమువిని యొక్కింత తడవు ధ్యానించి కన్నీరుఁ గార్చుచు నుత్తర పద్యము వ్రాసియిచ్చి మేము రమ్మని యెంత నిర్బంధించినను బాటింపక [illegible] పొందు. ఈ పద్య మెవ్వరు వ్రాసి యిచ్చిరో వారియొద్ద కీపద్యము తీసి [illegible]ం చదువుఁడు. అని తిరస్కరించిన మే మింటికి వచ్చి యందు మిమ్ముఁ [illegible] [illegible] కరుదెంచితిమని పలుకుచు పద్యము చేతి కిచ్చిరి.

గీ. తెలిసికొంటి నీదు నెలవు నేఁడు వయస్య
గాశిఁ జెంది తుదకుఁ గాశిఁ జెంది
తిరుఁగుచుంటి నొకత నెఱుఁగవేమిటి కింత
మొదటిచింత గన్నయులకు గంత.

ఆ పద్యముఁ జదివికొన్న శశాంకుఁడు ఔరా! నేను రాజ్యమదాంధుఁడనై తొంటి వృత్తాంత మంతయు మరచితినిగదా! ఈ పద్యము వ్రాసినది చూప వలెనని లిపిచిహ్నములు చెప్పుచున్నవి. అవును. మే మైదేఁడులు దాటెనేఁ గాశీపురంబుఁ జేరుకొన నియమముఁ జేసికొంటిమి. నావయస్యు లందరు నీపాటి కావీటి కరిగియుందురు. ఏనును బోవలసినదే. అన్నిగతుల నప్పయనము సమంజసమై యున్నదని తలంచుచు నప్పరివారము సేవింప భిల్లదంపతుల వెంటఁ బెట్టుకొని కొన్ని దినములకు గాశీపురంబున కరిగెను.

సీ. ప్రవహించునేపుర ప్రాంతమం దుత్తర
వాహినియగుచు దివ్యస్రవంతి
విశ్వేశ్వరాభిఖ్య వెలయు నెం దభవుండు
కైవల్య మొసఁగ గంకణముఁ దాల్చి
రక్షించు నెం దన్నదాత్ర మందై నను
నన్నపూర్ణాదేవి హస్తభిక్ష
మణికర్ణికాతీర్థ మణియాత్రికాదిత్య
మణియై యొసంగుఁ గామములనెందు

గీ. నెందుఁ బొలుపొందుచుంటి విష్ణ్వేశ్వరుండు
భైరవుం డెందుఁ దిఱుగుఁ దలారియగుచు
దండపాణియు బిందుమాధవుఁడు క్షేత్ర
పాలు రెటనట్టి కాశిపట్టణంబు.

శశాంకుం డప్పుణ్యక్షేత్రంబునఁ బరిజనులతోఁ గూడ నాపురాంతర మరయుచుఁ గొన్నిదినంబులు వసించి యొకనాఁడు దివ్యరూపసంపన్నులై యరుదెంచిన యక్కిరాత దంపతులంగాంచి విస్మయ రసావేశ వివశ హృదయుండై యిట్లనియె.

పుణ్యాత్ములారా! మీ రంతకుముందు మాతో వచ్చిన శబరిదంపతులని యూహించుచుంటిని. మీ తొంటిరూపులు మారినవేమి? ఉత్తమ బ్రాహ్మణతేజస్సం పన్నులై యొప్పుచుండిరి. మీ రా భిల్లులుకాక వేరొకరా మీ తెరం గెఱిఁగింపుఁడని యడిగినఁ గాసయుఁ డిట్లనియె.

సిద్ధతీర్థముకథ

దేవా! మా చరిత్రము కడువిచిత్రమైనది. వినుండు. దివ్యక్షేత్రంబుల ప్రభావంబు లట్టివెట్లు తెలియును. తొల్లి మేము మువ్వురము బాలురము మార్గంబునం గలుసుకొని యిప్పురమున కరుదెంచి సహాధ్యాయులమై విద్యాభ్యాసము సేయఁ దొడంగితిమి. అచిరకాలములో విద్యారహస్యములన్నియు గ్రహించి మా బుద్ధికౌశల్యమునకు మెచ్చుకొనుచు మా యుపాధ్యాయుండు నాకు విద్వత్కేసరి యనియు నొకనికి సోమభట్టారకుండనియు నొకనికి యజ్ఞదత్తుండనియు బిరుదముల నిచ్చెను.

అప్పుడు మాయౌవనమదము విద్యామదము మేనులు తెలియనిచ్చినవికావు. కన్నులున్నను గ్రుడ్డివారమైతిమి. ప్రపంచకమంతయు గోటిలో నున్నదని భావించుచుఁ బెద్దపంక్తులు నెదిరించుచు వితండవాదములు సేయుచు గర్వాభిభూతులమై తిరుగుచుంటిమి.

ఒకనాఁడు మేమిందు విహరించుచు యదృచ్ఛముగా సిద్ధతీర్థంబునకుఁ బోయితిమి. అప్పుడు పౌరాణికుం డొకండు తీర్థప్రభావముఁ జదివి జనులకిట్లు చెప్పుచుండెను.

గీ. సిద్ధతీర్థంబు కాశీక్షేత్రమందు
జనులపాలింటి దేవభూజంబుసూవె
దేవులఁగొని భక్తినుతించి మ్రొక్కి
యేమిగోరిన దాని నిచ్చునతఁడు.

జనుల కోరికలు సిద్ధింపఁ జేయుటంజేసి యాతీర్థంబునకు సిద్ధతీర్థం బనియు స్వామికి సిద్ధేశ్వరుఁడనియు నన్వర్థనామములు గలిగినవి. అని తన్మాహాత్మ్యము నుడువుచుండ నందు నిలువంబడి మేము మువ్వురము వింటిమి. సోమభట్టారకుఁడు నవ్వుచు నిట్టిగాథలం జెప్పియే యిప్పురవాసులు తైర్థికుల మోసపుచ్చి ద్రవ్యము లాగుదురు. ఈ సిద్ధేశ్వరుఁడే యింతమాత్రమునఁ గామ్యముల నొసంగినచో నింక జనులకు నేకృషితోను బనిలేదుగదా అని పరిహసించిన నేనిట్లంటి. మిత్రమా! అట్లనరాదు. తీర్థంబుల ప్రభావంబతి గుహ్యమై యుండును. అట్టి యుపాఖ్యానములు మనము పెక్కులు చదివి యుండలేదా? అనుటయు నవియు నసత్యములే యని యతండు వాదించెను. అవ్విషయమున మాయిరువురకుఁ బెద్దసంవాదము జరిగినది. యజ్ఞదత్తుఁడు నాతో నేకీభవించెను. అప్పుడు నేను నావాదము స్థిరపరచు తలంపుతో నా సిద్ధతీర్థంబున మునింగి యా స్వామి సేవలఁ గొని యెదుర నిలువంబడి యిట్లుఁ గోరుకొంటి.

స్వామీ! సిద్ధేశ్వరుఁడా! నాకు మిక్కిలి చక్కనిభార్య దొరకవలయును. అది నాయనుకూలయై పతివ్రతయై నన్నిలలోనున్న స్వర్గములో నున్నట్లు సంతోషము గలుగవలయును. ఆ భార్యయందుఁ ద్రిలోకమోహనాకారుండగు కొమరుం డొక్కరుఁడే గలుగ

వలయును. వాని కొక్కసంవత్సరములో విద్యలన్నియు రావలయును. వాఁడు మిగుల సత్వవంతుఁడై స్వభుజార్జితములైన రాజ్యంబులు నాలుగు దెసలయందును బాలింపవల యును. ఇదియే నా కోరిక. నీయందు మహిమ యుండిన నాకామితము తీరుపుమో యని మ్రొక్కితిని.

నా కోరికవిని యజ్ఞదత్తుండు మిత్రమా! కొంచెమే కోరికోంటివిగదా? అని నవ్వుచుఁ దానుగూడ నావలెనే స్నానముఁ జేసివచ్చి స్వామీ! నీవీసిద్ధేశ్వరుఁడవేని కామితముఁ దీర్చువేని వీనికి జనించిన కుమారునికిఁ దగిన భార్య యుండవలయుంగదా? శీలవతియుఁ గళావతియు విద్యావతియు రూపవతియు నన బేరుపొందిన పుత్రికను నాకుఁ దయ జేయుము నాలుగు జాతుల యందములు దానియం దుండవలయును.

ఇదియే నా కామితమని మ్రొక్కికొనియెను. మా యిద్దరి యభిలాషలు విని సోమభట్టారకుఁడు పకపక నవ్వుచు నెదురనిలువంబడి దేవా సిద్ధేశ్వరా! పాషాణస్వరూపా! నీకు గోరికలఁదీర్చు సామర్థ్యముఁగలిగియున్నదో నాకు మసిమంగళముఖమువంటి మొగముఁగలిగి చూచువారి కసహ్యకరమగు నాడుశిశువుఁ గలిగింపుము. నీ మహిమ యదార్థమని నమ్మెదను. లేనిచో నల్లరాయివే యని పరిహాసముగాఁ గోరికొనియెను.

ఆ మాటవిని నేను తథాస్తు అని పలుకుచు స్వామీ! వీని కామితము ముందే తీర్పవలయుం జుమీ! యని యనువదించితిని. నా మాట కతం డదుగుచు నౌరా? నీ కడుపున నెట్టియూహలున్నవి. నిక్కముగా నీకుఁ జక్రవర్తి పుట్టునని గమనముఁ జెందుచు నాకుఁ గురూపిణీ యుదయింపవలయునని తలంచుచుంటివా? కానిమ్ము. ఈలాటి నల్లశిలలకే యట్టిసామర్థ్య ముండిన లోకములు నిలచునా? నీకా నమ్మకమే కలిగియున్నచో నేనువేరొక కోరికఁ గోరెదం జూడుము. ఓ సిద్ధేశ్వరుఁడా ఈ కేసరి చక్కని భార్యం బెండ్లియాడినతోడనే మతిచెడి విద్యల మరచి కొండలవెంట తిరుగుచుండవలయును. యజ్ఞదత్తుండునుసట్టి కూతురుపుట్టునేని దానిమూలముఁ దగనిబాధలఁ బడుంగాత. ఈ నా కోరికలు నీవు తీర్పకపోయితివేని నీవు సిద్ధేశ్వరుండవుకావు సుమీ! యని మరల గోరికొనియెను. అప్పుడు నేనాతని సంవించుచు [illegible] నీవు [illegible] నిం బరిహసించుచుఁ గోరిన కోరిక సిద్ధింపవలయుననినంతన [illegible] దేవతాద్రోహమగును. నీ మాటలు వెల్లువలు [illegible] [illegible] గాలికి వచ్చి యాసిద్ధలింగము నాథాఘంచి నాకిరాచకత్వముఁ బాపుకొ[illegible] యని యుత్తరముఁ జెప్పితిని.

మా తగవులు వారించుచు యజ్ఞదత్తుఁడు భట్టారకా! నీవు [illegible] [illegible] కోరితివేల? సిద్ధించినను సిద్ధింపక పోయినను [illegible] [illegible] పుత్రహతుడు పుట్టిన [illegible] పెండ్లి [illegible] [illegible] [illegible] నంరిసించుచున్నారు కాబోలు. బాపురే! ఎంతచోద్యము. మిత్రమా! వినుము. నీకు

జక్కని కూతురు పుట్టుంగదా? దానినే చూపి నా పుత్రిక కన్యాత్వ మట్లోఁ బాపికొని యుదసులే యని సమాధానముఁ జెప్పెను.

అప్పుడు మా పరిహాసవచనములే కలహములై క్రమింబునఁ బరుషములగు చుయు నొండొరుల గట్టిగాఁ దిట్టికొంటిమి. మరల గొంత సేపటికి సమాధానపడి కలిసికొని మఠంబునకుం బోయితిమి. అట్లు గాశీపురంబున విద్యలం జదివి నేను ముందుగనే యాశ్రమునకుం బోయితిని. చక్కనిపిల్లం బెండ్లియాడితిని. అది కాపురమునకు వచ్చినతోడనే మా యిరువుర మతులు పూర్వస్మృతిలేక చెడిపోయినవి అడవులపాలై పోయితిమి. కొండలలోఁ గాపురముంటిమి పెక్కులేల? అప్పుడతండు తిట్టిన తిట్టంతయు దగిలినది. సిద్ధేశ్వరుని కరుణచే నా కుమారుఁడు నట్టివాడేయై సంవత్సరములో విద్యలన్నియుం జదివెను.

మీరు చెప్పిన కథవలన నతండు పరాక్రమశాలియైనట్లు తెల్లమగుచున్నది కాదా? మఱియు వెనుకటియెఱుక యించుకయు లేకున్నను మీ దయవలన నీపుణ్యక్షేత్రమునకు వచ్చుట తటస్థించినది. దైవికముగా మేమిరువురము నాసిద్ధకుండంబునకుఁబోయి స్నానముఁ జేసితిమి. పూర్వవృత్తాంతమంతయు జ్ఞాపకము వచ్చినది. చదివిన విద్యలన్నియుం స్ఫురించుచున్నవి. రూపములు మారినవి. సంతోషముతో మీయొద్దకు వచ్చితిమి. ఇదియే మావృత్తాంతము. నరేంద్రా! సిద్ధేశ్వరప్రభావమెట్టిదో చూచితిరా? నేను పరిహాసముగాఁ గోరినవన్నియు జరిగినవి నాకుమారుఁడు [illegible] గు దేశములు పాలించుట జూడవలసియున్నది. అని తన కథయంతయుం జెప్పిన విని శశాంకుం డమృత హృదయంబున మునింగినట్లు మురియుచు ముక్కుపై వ్రేలిడికొని యొక్కింత తడవు ధ్యానించి యిట్లనియె.

అహా! సర్వకార్యములు భగవంతుఁడే చక్కపెట్టుచుండును. మనమేమియుఁ జేయజాలము. దైవసంకల్పమున ననుగుణ్యములైన బుద్ధులు మనకుఁ బుట్టుచుండును. వాని ననుసరించియే చేయుచుందుము. నాఁడు మీరుకోరిన ప్రకార మంతయుం జరుగుటకు సందేహములేదు. యజ్ఞదత్తు నేనెఱుగుదును. మీ కోడలు పుట్టియే యున్నది. ఆవృత్తాంతము ముందుమీకు వివరించెదను. మీ కుమారుఁడు సకలవంతుఁ డిప్పుడే యున్నవాఁడు. కావున నెవకిరమ్మని పలుకుటయు నాభూసురుండత్యంత ప్రయత్నమున [illegible]యంతయుఁ దెలుగుమందెను.

అని [illegible] యప్పటికి గొంతతడవు [illegible] తరువాతికథ [illegible] పెట్టెను.

డెబ్బది యైదవ మజిలీ

మాయాతురగము కథ

అయ్యో! మొదట మే మిల్లు వెడలునప్పు డెవ్వ రెందు డుగిగిననుజేరి, గాశీపురంబుఁ జేరుకొనవలయునని నియమముఁ జేసికొంటిమి. అమ్మితి దాటిపోయినది. సఖురాండ్రజాడ యేమియుం దెలియదు ఒక్కరితయు నిక్కడికి వచ్చినట్లు తోచదు. ఏదియో యిక్కట్లుఁ జెందినట్లే తలంచెదను. నేనొక్కరితను జీవించి యేమి చేయుదును, అదియునుంగాక స్త్రీ వేషముతోఁ దిరుగుదమన్న వ్యాసమఠంబున నాఁడు నింపపాలై తిని. ఈ పురుషవేషముఁ గప్పుటకు జాల్రశమ పడుచుంటిని. చిక్కులేమిటికి? నే యవిముక్త క్షేత్రంబున దేహంబు విడచి ముక్తిఁ జెందెదంగాక యని ఒకనాఁడు కాశీపురంబున మకరాంక నామమునున్న రూపవతి తలంచి సాయంకాలమున నించుక చీకటిపడుచుండ మణికర్ణికా ఘట్టమునకుఁబోయి గంగలో గుభాలునదుమికినది. అప్పుడు గుప్తవర్మయు సత్యవంతుడును జల్లగాలి సేవింపుచు నా గంగయొడ్డున విహరించుచుండిరి. సత్యవంతుం డాపాటుఁజూచి తొట్రుపాటుతోఁ బోవనసందురికి తచ్చిరోజముల బట్టుకొని పైకి లేవనెత్తి యొడ్డునం గూర్చుండఁబెట్టి సేదదీర్చుచు అయ్యో! నీవెవ్వఁడవు? ఏమిటికిట్లు పడితివి? నీకుఁ జావవలసిన యిబ్బంది యేమి వచ్చినది? చెప్పుమని యడిగిన మకరాంకుఁడు పుట్టము సవరించుకొనుచు నిట్లనియె.

ఓహో! నాజోలి నీకేమిటికి? నన్నేమిటికిఁ దీసితివి? ముక్తిఁ జెందవలయునను తలంపుతో నిం దుటికితిని. అంతరాయము గలిగించితివిగదా యని చెప్పిన విని యతండు నవ్వుచుఁ జాలుఁజాలు ఇదియా నీ సంకల్పము. బలవన్మరణమువలనఁ బిశాచజన్మము వచ్చునని మాగురువు మకరాంకుఁ డొకప్పుడు నాకుఁ జెప్పియున్నాఁడు. అది కడుపాపము. ముక్తికిదియా తెరవు. వేరొకమార్గములేదా! యని మందలించిన విని మకరాంకుడు మేనం బులక లుద్భవిల్ల నల్లన నిరసింపఁ గన్నులెత్తి చూచుచు నీవు సత్యవంతుఁడవా యేమియని యడిగినది.

అవును. సత్యవంతుడనే నాపేరు నీకెట్లుఁ దెలిసినది. నీవెవ్వఁడవో నిక్కముగాఁ జెప్పుము. నీకంతర్ధ్యానమని నెప్పుడో పరిచయము చేసినట్లే తోచుచున్నది. నీవు మంగళవు మకరాంకుడవే కావుగదా అని యతం డడుగుటయు నేమియు మాటాడక యుక్కిరిబిక్కిరి తద వూరుకొని యతండు పలుమారు చెప్పుము చెప్పుము అని యడుగుచుండ నిట్లే తలంచుకొనుమని పలికెను.

అప్పుడు గౌగలించుచు మిత్రమా! నేన కృతఘ్నుఁడనని కాటోలు వాతోఁ బలుకు తీ సూటాడకున్నావు. దైవికంగా నప్పుడు తోవనుండి వచ్చినది. ఇప్పటిదాక నీకొరకే తిరుగుచున్నాను. అయ్యో! నీవిట్లు మారువేషముతో నిచ్చట నుంటివేమి? ఇది యేమి యని నీవే కాదా చెప్పితివి. అన్నిసంగతులు నీకెట్లు దాచిన మునుఁగిపోవునుగదా! యని పొంగిపొరలుచుండ నతనికంటె సంతోషించుచు నవచి యతనిపాలి వచ్చుచు నిలువంబడి

యున్న గుప్తవర్మ మరల వెనుకకువచ్చి సత్వవంతా! అందు నిలచితివేల? రమ్ము రమ్ము ప్రొద్దుపోయినదని పిలచెను.

అప్పుడు సత్వవంతుఁడు సంభ్రమముతో వయస్యా! యిటురా! దైవికముగా మద్గురుపుత్రుం డిందుఁ గాన్పించినాఁడు అని పిలుచుటయు నతండు సమీపించి యీయన యెవ్వండు? అని యడిగిన నరం డితడే మదీయ ప్రాణబంధుండు మకరాంకుడు. వీని యనుగ్రహముననే విద్యా ప్రవీణుండనైతిని. అని చెప్పుటయు గుప్తవర్మ ఓహో! ఆయనదర్శనమే యైనదా! యని యగ్గడింపుచు అయ్యా! మా సత్వవంతుఁడు త్రికాలము లందు మిమ్ము స్మరింపకగడియైన నుండెడు. ఏ మాట వచ్చినను మీ మాటయే యుదహరింపుచుండెను. మీ మ్లేంగనిలో విడిచి వచ్చెనట. అందుకూరక పశ్చాత్తాపముఁ జెందుచుండును. మీ రెంపేదియో యెరుఁగక పోవుటచే దేశములు తిరుగుచున్నాఁడు అని చెప్పెను.

ఆ మాటలు విని మకరాంకుఁడు అయ్యా! మా సత్వవంతుఁడను చున్నారు. తమరెవ్వరు? సత్వవంతుఁడు మీ కెట్టిచుట్టము. అని యడుగుటయు సత్వవంతుండా గాథ యంతయుఁ జాలయున్నది. నేను చెప్పెద నింటికిఁ బోవుదము రమ్ము. ప్రొద్దు పోవుచున్నది. అని పలికి హస్తగ్రహణముఁ జేసెనెత్తెను. మకరాంకుఁడును దత్సంపర్కంబు మకరాంకాంకములు మోసు లెత్త నుత్సాహముతో లేచి యతని కైదండఁ గొని నడువసాగెను. రెండవదెస గుప్తవర్మ నడుచుచుండెను.

అప్పుడు సత్వవంతుండు గురుపుత్రా! యీతని నిమిత్తమే కదా! కళాంకుఁడు నన్ను సౌగంధికనగరమునకుఁ బంపెను. రాజపుత్రులనెల్ల విడిచి సౌగంధిక యీతనినికాదె వరించినది! మీ యందువోలె నీతనియందును సుగుణములు చాలఁ గలిగి యున్నవి. మేముఁ జూచికొనిన గడియ మొదలు నేటివఱకు గడియయైన విడువక కలసి తిరుగుచున్నారము. మిత్రులం గలసికొను వేడుకతో నంతఃపురమునకు వచ్చుచు విడువలేక నన్నుఁ దీసికొనివచ్చెను. నేనును మిమ్ము కనంబడదు వేమో యను నాసతో వచ్చితిని. నామిత్రుఁడు నీమిత్రుఁడే గావున సుహృల్లాభమునకు నీవును సంతసింపఁ దగిన దేయని యతని వృత్తాంతము నా నెఱింగిన విధముగా వక్కాణించెను.

పిమ్మట గుప్తవర్మయుఁ జేరెత్తి వయస్యా! ఈ క్రొత్త చెలికాని వృత్తాంతము నాకును వినవేడుక యగుచున్నది. ఎఱింగింతువే యనుటయు సత్వవంతుఁ డిప్పుడుకాదు. రాత్రి పండుకొని యంతయుం జెప్పుకొందము. ఇతండు మిగుల నొసలి యున్న వాఁడని పలికెను.

అట్లు వారు మాటాడుకొనుచు నింటికిం బోయిరి. చీకటిలో నా రాజకుమారికి గనంబడమి గురు తెరంగుటకు వీలులేదు. వారి కమిత్రము వంటఁ జేసికొని వారిరాక వేచియుండిరి. కావున వెంటనే భోజనములు చేసి సౌధోపరిభాగమునకుం బోయి పండుకొని యిట్లు సంభాషించుకొనిరి.

సత్య :- వయస్యా! మకరాంకా! ఇంతదాక నీవృత్తాంత మింతయు వినఁ గోరికొనియెంగదా? నీ జన్మభూమియేది? తలిదండ్రు లెవ్వరు? ఏమిటికిట్లు ఇల్లు వాకిలి విడిచి యొక్కరుండవు తిరుగుచుంటివి? నీవిరక్తికిఁ గారణమేమి? మర్మము విడిచి చెప్పుము. నాకు నిన్నింత నట్టిగా నడుగలేను గదా!

మక:- నీవు నాహృదయబంధుండవనియే తలంచుకొంటి. నీకడ మర్మమేల చెప్పెదను వినుము. నాజన్మభూమి విశాలాపురము. మేము నలువురము సఖులము. దేశములు చూచు తలంపుతోఁ దలిదండ్రుల మోసముఁ జేసి యిల్లు వెడలితిమి నల యొక తెరవునం బడుటచే వారిం గలిసికొనఁ దిరుగుచుంటిని.

గుప్త:- (స్వగతం) నే ననుకొనినట్లే. ఇది రూపవతియే. స్వరమువిని మొదటనే యనుమానపడితిని. అమ్మయ్యా! నే డెంత సుదినము తటాలున లేచి కౌఁగ లించుకొందునా? ఏమో! నాయూహ యసత్యమైనచో మోసముగదా! (ప్రకాశం) అయ్యా! మొదటినుండి నీకుఁ దవు పే రిదియేనా?

మక:- (స్వ) ఇది శీలవతి యాదేమి! నాబంధుఁడనని చెప్పెను. స్వరము పోలిం స్వరము లుండకనేమా? నాకట్టి యదృష్టము పట్టునా? (ప్ర) అట్లడిగితివేల? మొదట నొకపేరును దరువాత నొకపేరును బెట్టుకొందురా యేమి?

గుప్త:- వేషభాషలు కార్యానుగుణ్యముగా బుద్ధిమంతులు మార్చుకొను చుందురని యడిగితిని తప్పా?

మక:- (స్వ) ఓహో! శీలవతియే. సందేహము లేదని సంతసమున (ప్ర) నీవేమైన నట్లు మార్చితివా యేమి? నీ వృత్తాంతము మాత్రము నేను కొంచెము వినవలదా?

గుప్త:- విందువుగదా! చెప్ప నెక్కడికిఁ బోయెదను. మొదట మీరు నగరం బును జేరికొనునట్లు నియమముఁ జేసికొంటిరా యేమి?

మక:- అవును. (అని సాభిప్రాయముగాఁ దన్నుఁ జూచుచుఁ [illegible] బరగించెను.)

అప్పుడు గుప్తవర్మ తటాలునలేచి హా! రూపవతీ! నీవుచెప్పక యున్నంత వేపెదవేల! నిన్నెన్నాళ్ళకుఁ జూచితిని కౌఁగలించుకొనుటయు అయ్యో! శీలవతీ! నన్నె రుంగక ప్రొట్టుపడు చుంటివని పలుకుచు నుపగూహనమిచ్చెను. అట్లిరువురు గాఢముగా గౌఁగలించుకొని దుఃఖింపఁ దొడంగిరి.

సత్యసంధుండు వెరగుపడుచు అయ్యో! అయ్యో! ఇదియేమి? ఇట్లు శోకించెద రేమిటికి? మీ రొండొరులు తెలిసినవారాయేమి? రూపవతీ! యని పిలిచితివి. వారెవ్వరు? మీ కథ వినుదనుక నా మనసు వేగిర పడుచున్నది. చెప్పుడు. చెప్పుడు. అని తొందరపెట్టుటయు వారిరువురు నశ్రుజలంబులం దుడిచికొని విడుమర వహించిరి.

అప్పుడు గుప్తవర్మ సత్వవంతుని మొగముఁజూచి మహాబలా! మా వృత్తాంతము విని నీవు పరిహసింతువేమో? అయినం జెప్పకతీరదు; ఆకర్ణింపుము. శీలవతీ విద్యా రూపవతులని పేరువొందిన మేము నలువురము సఖురాండ్రము. విశాలాపురంబున విద్యాభ్యాసముఁ జేయుచుంటిమి. మాలో శీలవతీ విద్యావతులకుఁ గులాచార ప్రకారము తండ్రులు వివాహముచేయఁ బ్రయత్నించుటయు సమ్మతిలేక దేహత్యాగము జేయు తలంపుతో నా కన్నెల నూతు దాటించి నదిలోఁబడి మునిఁగిరని కళావతియు రూపవతియుఁజెప్పి యప్పులపెల్ల గష్టములఁ బాలుజేసిరి. వారిలో శీలవతి యనువాఁడనే నేను. ఇదియే రూపవతి. నేనును విద్యావతియు నాటిరేయిఁ బురుష వేషముల వైచుకొని పురము వెడలి యొక యడవి మార్గంబునంబడి తురగా రూఢులమై యరుగుచుఁ దెల్లవారువరకుఁ బెద్దదూరము పోయితిమి. అప్పటికిఁ దత్తడులు బడలికఁ జెందుటచే వాని విడచి కాలినడకలనే పయనము సాగించితిమి. సాయం కాలమున నొక యగ్రహారముఁజేరి సోమభట్టారకుఁడను పండితునియింట విద్యాభ్యాస కైతవమున బ్రవేశించి నాపేరు గుప్తవర్మయు విద్యావతిపేరు కృతవర్మయనియుం జెప్పి సఖురాండ్రరాక పరీక్షించుచుఁ గొన్నిదినములు వసించితిమి. అట్లుండ నాతని కూఁతురు కురూపిణియగుటఁ గుదిరిన పెండ్లి జెడిసిపోవుట నరయుచు మమ్మడిగికొని గురుండు నా కాంతవేషము వైచి యిదియే పెండ్లికూఁతురని చూపి తనపని యెట్లో నెరవేర్చుకొనఁ బాటుపడెను. గాని యది విపరీతమైనది. మరియు నా పరిణయ ముహూర్తంబున మంజరకుండు యజ్ఞసత్తుం దక్కడికి విరక్తుండై యరుదెంచుటయు మే మందు నిలువక పారిపోయితిమి.

మేమట్లు పోయిపోయి యొకనాఁటి మునిమాపున నొక గ్రామముఁజేరి యొక యింటి జగిలిపైఁ బండుకొంటిమి. నడక బడలికచే విద్యావతి గాఢముగా నిద్ర పోయినది. నా కదియేమియో నాఁకు కూరుకు రామింజేసి యెద్దియో ధ్యానించుచుఁ బండుకొంటిని. నడిరేయి యగుటకు తురగము పారిపోవుచున్నది. మరలింపుఁడు మరలింపుఁడు అని యరచుచు నొకఁడు వెనువెంటనా నొక తత్తడి యడఁగుత్రాళ్ళం ద్రెంచుకొని యా వీధి నతిరయంబునఁ బరుగిడి వచ్చుచుండెను.

నేనా కొదవిని తటాలునలేచి యందలించుచు వారువమున కెదురు పోయితిని. కాని యది నిలచినదికాదు. అప్పుడు గొప్పయలుకఁ దెచ్చుకొని వెన్నంటి పరుగిడ దివ్వన నెగసి దానిపయిం గూర్చుంటి. అయ్యారే! ఏమందును? అప్పు డది కీలుత్రిప్పిన బొమ్మవలె నెగసి యతి రయంబునం బారఁబోవంగెను. జీనును [illegible]సు లేకున్నను నాకుఁ దురగమెక్కు పాటవము గలిగియున్నది. కావున నించుక [illegible] [illegible] గింకముగా దాని నడుముఁ గాళ్ళతో నదిమిపట్టుకొని యట్టిట్టుఁ గదలక [illegible]ంటిని.

సీ. ఇదిమూల మిదియగ్ర మివి శాఖలని నిరూ
    పింప నిందుకయుఁ గాన్పించదయ్యె
నిది మాకు లివియాకు లివిపూవులని నిరూ
    పింప నిందుకయుఁ గాన్పింపదయ్యె
నిదిపురం బిదవనంబని నిరూ
    పింప నిందుకయుఁ గాన్పించదయ్యె
నిదిపల్లె యిదిపెట్ట యని నిరూ
    పింప నిందుకయుఁ గాన్పించదయ్యె.
గీ. దరులు గిరులును నదులు గాంతారములును
భూమి యాకస మొక్కటైపోయె నాకు
నెట్లు నిలిచితినోకాని యెఱుఁగ నందు
నతిరయంబున నాహయం బఱుఁగునపుడు.

అట్లా రాత్రియెల్లఁ బరుగిడి ప్రొద్దుపొడుచువరకు సౌగంధిక నగర బాహ్యోద్యానవనంబుఁ జేరి యా వారువంబు నిలిచినది. దాని మేనంతయుఁ బ్రవాహంబుగాఁ జెమ్మటలు గారుచుండెను. అప్పుడు నన్నుఁ బుడమిఁ ద్రోసి తటాలున విలంబించి దానికడుపున నంటికొనియున్న పాదంబులెట్టకే లాగికొని మెల్లగాఁ బుడమికిదిగి కన్నులు తిరుగుచుండ నిలువలేక నేలం బండుకొంటిని.

పెద్దతడవున కలసట తీరుటయు లేచిచూడ నా బాడబమందు గనంబడ లేదు. అప్పుడు శ్రీరాముని భంగపరచిన తురంగము తెరంగున నీ తురంగము నన్నిక్కడికిఁ దీసుకొనివచ్చి విప్రయోగముఁ గావించినది. ఇది కపట ఘోటకము. అని నిశ్చయించి యటఁగదలి పురములోనికింబోయి వింతలు చూచుచుండఁ బౌరులు గుంపులుగుంపులుగాఁ గూడికొని యెక్కడికో పోవుచుండ వారివెంట నేనుం బోయితిని. అప్పురమునకుఁ దూరుపుగానున్న తోటలోని చిత్రశాలలో సౌగంధికయను రాజపుత్రిక స్వయంవర మహోత్సవము జరుగుచున్నది. పిలువం బడిన రాజులెల్ల నా శాలలోనికిం జని యుచితస్థానములం గూర్చుండిరి. కావలివారలు నన్ను లోనికిం బోవనిచ్చిరికారు. ఆ ప్రాంతమందున్న యశోకపాదపముక్రింద నిలువంబడి యా వింత జూచుచుంటిని.

ఆ రాజపుత్రిక యందున్న రాజకుమారుల నెవ్వరిని వరింపక పుష్పదామంబు హస్తంబున వ్రేలాడుచుండ మరల నింటికిం బోవుచు దాపున నన్ను సవిస్తరముగాఁజూచి తలయూచుచు నా చెంత కరుదెంచి యా పుష్పదామము నా మెడలో వైచినది. అప్పుడే పరిచారికలు వచ్చి నన్నందల మెక్కించి నానోపచారములతో రాజభవనమునకుఁ దీసుకొనిపోయిరి.

అందులకేకదా యీసుంబూని రాకొమరుల్లెల్ల సన్నాహములతోఁ గోట

పుట్టించిరి. మీ సహాయంబునంగాదే యా యుత్సాహట్టి బాసిలిమి తరువాయికథ మీ రెఱింగినదే గదా ? నన్నుఁ బురుషుండని యా చిన్నది వరించినది. పెండ్లియాడు మని నిర్బంధించిన నేనేమి సేయుదాన. యాత్రాకై పితంబున మిష పెట్టి దాటించి కొని వచ్చితిని. ఆ సౌగంధికకును భర్తవు నీవేయని యప్పుడే తలంచితిని. అది యట్లుండె. కృతవర్మ నామముతోనున్న విద్యాపతి యేమైనదో తెలియదు. అని తనకథ యంతయుం జెప్పినది. రూపవతియు దాసిల్లు వెతలినది మొదలు నాటి తుదవరకు జరిగిన వృత్తాంత మంతయుం జెప్పినది.

ఇరువురకథలు విని సత్త్వవంతుండు భళిరా ; ఎంత చోద్యము ! మీ రిద్దరు మగలై యెంతదేశముఁ దిరుగుచున్నారు. ఎంత గట్టివారలు. నేను మీతోఁ గలసి తిరుగుచుండియు మీ తెఱంగించుకయుఁ దెలిసికొనలేక పోయితింగదా ! ఔరా ! ఎంతసాహసముఁ జేసితిరి. ఎట్టివ్యూహాలు పన్ని యిల్లు వెడలితిరి. అని యూరక యున్నజమందఁ బొచ్చెను. వారు రాత్రియెల్ల నా కథలే చెప్పుకొనుచుండు సంతలోఁ దెల్లవారినది.

అప్పుడు రూపవతి అక్కా ! శీలవతీ ! ఈ నడుమ యెవ్వరో యుక్త పద్యముఁ దీసికొనివచ్చి నా యొద్దఁ జదివిరి. అది లీలావతి వ్రాసినదని నిశ్చయించి యుందు రమ్మని మరలఁ బద్యమును వ్రాసిపంపితిని. మన సఖురాండ్రిద్దరును నీపీడే చేరియుందురు. ఇప్పురంబు బహుజనాకీర్ణముగానఁ దెలిసికొనుట కష్టము. వీట్టువీధులన్నియుఁ దిరుగుచుండిన నెందో కనంబడక మానరని చెప్పినది.

విద్వత్కేసరి కథ

అందుల కామె యంగీకరించినది. అప్పుడే వారు మువ్వురు స్నానము నిమిత్తము గంగానదికిం బోయిరి. అప్పుడు స్నానముఁ జేయుచున్న విద్వత్కేసరి రూపవతిం జూచి గురుతుపట్టి దాపునకుఁజేరి చిన్నదానా ! నీ పేరు మదనాంకురుఁడుకాదా ? నీవు నన్నెప్పుడైనఁ జూచినజ్ఞాపకమున్నదియా ? యని యడిగిన రూపవతి తెల్లవోయి మీపే రేమి ? మీకు నన్నెఱుఁగు నిర్బంధముఁ గలిగినదో తెలుపవలయునని పలికినది.

అతండు నవ్వుచు నేను సత్త్వవంతుని తండ్రిని. కాసరుఁడ. నాడు. కొంత కాలముక్రిం దింటనుండి మా వానికి విద్యలం జెప్పలేదా ! నాఁడుసుత నా సుతుండు నిన్ను చిన్నలంబడలేదు. ఎందున్నవాఁడో యెఱుఁగుదువా ? యని యడిగిన విని రూపవతి యనుగుమ్మపడుచు ఆ : ఏమీ ! మీరు కాసరుఁడా ! కాసరుఁడు కిరాతుఁడుకాదా ? మీ రిట్లు బ్రాహ్మణవేష మెట్లు ధరించుచున్నదీ ? మీవంటి వారిట్లు నమ్ముడగియున్నట. నే నెఱుఁగను. నిజముఁ జెప్పుడని పలికినది.

అప్పుడతండు బాబూ ! నిక్కముగా నేను గాసరుఁడనే. శాపగ్రస్తుండనై

నాఁడట్లుంటి విప్పుడీ క్షేత్రంబునకు వచ్చి తొంటిరూపుఁ గైకొంటివని తన యుదంత మంతయు నెఱింగించెను. ఆకథవిని తన మనోరథ మీడేరునని యుబ్బుచు సంభ్రమపాటుతో నాపాటలగంధి ఆర్యా! నీకొమరుం డడుగో! అమూల స్నానముఁ జేయువాఁడే. నీ వాతనిం గురుతు పట్టలేకపోయితివి. అని యెఱింగించిన నందు నిలువక యతండు సంభ్రమముతో నరిగి నాయనా! మమ్ము మరచి దేశములు తిరుగుచుంటివా అని పలుకుచు వానిం బిగ్గరఁ గౌఁగలించుకొనియెను.

సత్వవంతుండు నివ్వెరపాటుతోఁ జూచుచు అయ్యా! తమ రెవ్వరో నాకుఁ దెలియకున్నది. నన్నెవ్వరనుకొనుచున్నారు! మీ పేరు వినునంతకు మీకుఁ బ్రత్యుత్తర మిచ్చుట కవకాశము లేకున్నదని పలుకుచుండ రూపవతి దాపునకువచ్చి పకపక నవ్వుచు సత్వవంతా! నీ పేయనను చెప్పకొంటివేని నీకు నూరుదీనారములు కానుకగా నిప్పింతు నీయన కడుపవ్వువాఁడు. నిదానించి వాక్రుచ్చుమని నవ్వుమాట నాడినది.

అప్పుడా బ్రాహ్మణుఁడు తండ్రీ! నేను నీ తండ్రినే. శశాంక మహారాజు ధర్మమున నిప్పుడె కనుఁగొంచి విగతశాపుండ నైతినని మరలఁ దనకథ యంతయు నతని కెఱింగించెను. సత్వవంతుఁడు తాను బ్రాహ్మణ కులుండనని యెఱింగినపిమ్మట బొందిన యానంద మిట్టిదని నుడువుటకు నా తరముగాదు. శీలవతియుం దాసీరత్నము మురిపెముఁ జెందినది.

రూపవతి శశాంకుని పేరువిని యతండు కళావతియైనచో మనము మిగుల ధన్యులముగదా? కళావతికి రాజ్యమెక్కడిది? అయినను జూచివచ్చుట యుక్తమని శీలవతితో నాలోచించినది. విద్వత్కేసరియు వారినందర వెంటఁబెట్టుకొని శశాంకుని సౌధంబునకుఁ బోయెను.

రూపవతి దూరంబుననే శశాంకుని జూచి గురుతుపట్టి సంతసంతో అక్కా! మన మిప్పటికిఁ గృతకృత్యుల మైతిమి. విద్యావతియు నీయూరనే యున్నదట. [illegible] మిప్పటికి మరలఁ మనలఁ గూర్చెగదా? నన్ను గురుతుపట్టునో లేదో [illegible] అని మాట్లాడుకొనుచు వారు దాపునకుఁ బోయిరి.

అప్పుడు విద్వత్కేసరి మహారాజా! ఇదిగో మా సత్వవంతుఁ [illegible] స్నానముఁ జేయుచుండఁ [illegible]గసంబడియెను. వీరు వీనిస్నేహితులు. [illegible] చెప్పిన మకరాంకుఁ డితఁడే. దైవికముగా నీతండును వీనిం గలిసికొ[illegible] అని పలుకగనే యంతకుమున్న సత్వవంతునిపైఁ బ్రసరింపఁజేసిన [illegible] [illegible] జూచుచు [illegible] లేచి యోహో! యేమి [illegible] [illegible]గలింపకొనుచు వయస్యా! నన్నెవ్వరనుకొంటివి? గురుతు [illegible] [illegible]? [illegible] విడిచి [illegible] కోపించితివా? నాతప్పు [illegible] అని [illegible] యేమేమో ముచ్చటించెను.

అప్పుడు రూపవతి అన్నా! నీవు రాజువు కావున మరచిన మరతువు. నాకేల తెలియకుండెడిని. ఈతం డెవ్వడో యెఱుఁగుదువా? స్త్రీప్రజ్ఞ చూతము చెప్పుము. అని శీలవతింజూపుటయు నతండు మాటాడినంగాని చెప్పఁజాలనని ప్రత్యుత్తరమిచ్చెను.

బాల్య యౌవనాంతరదశల యందును యౌవనవార్ధక్యాంతర దశలయందును జూచుట యించుక యెడమయ్యెనేని నెట్టివారికి గురుతుపట్టుట కష్టము. రూపవతి శీలవతిని మాటాడవద్దని సంజ్ఞ జేసినది శశాంకుఁ డించుక [illegible] పరిశీలించి చూచి ఆ! తెలిసికొంటిఁ దెలిసికొంటి మన మొదటిమిత్రుఁ డితఁడే. అన్నన్నా! ననింత మోసముఁ జేసితిరి. అని పలుకుచు నతని నాలింగనముఁ జేసికొనియెను.

శీలవతి నవ్వుచు నిప్పటికిఁ దెలిసికొంటివిగదా! యని యభినందించుచు నప్పటికిఁ దగినరీతి సంభాషించినది. సత్త్వవంతుం డది యంతయుఁ జూచి నవ్వుచు నిమ్మహారాజు మీనలువురలో నొకఁడాయేమి? పోలికఁ జూడ నట్లే కనిపించుచున్నది. ఔరా! మీ రెంత చేయఁగలవారు? మీకు మీర సాటియని యతం డాశ్చర్యము జెందు చుండ శశాంకుఁడు రూపవతివంకఁ జూచి యాతని నెఱింగించితి గాదె యని సంజ్ఞఁ జేయుటయు నెఱింగించితిమని సూచించినది.

అప్పుడా మువ్వురు పువ్వుబోణులు రహస్యముగాఁ గూర్చుండి యొండొరులు పడిన కష్టసుఖంబుల నొండొరు లెఱింగించుకొనిరి. విద్యావతి కాపయే తెలియ పలసియున్నదని తలంచుచు నాఁడు సుఖముగా వెళ్ళించిరి.

విచిత్రనాటకము కథ

మరునాఁడు రాయ వాకిటఁ గూర్చుండి ముచ్చటించుకొను చుండఁగా వీథిలోఁ జాటింపు వినంబడినది. అది యేదియో తెలిసికొని రమ్మని పరిచారకు నొకని బంపుటయు వాఁడు పోయి యొక నాటక ప్రకటనపత్రికం దెచ్చి వారికిచ్చెను. అందిట్లు వ్రాయఁబడియున్నది.

"కృతవర్మయను కవిచే రచింపబడినది. శీలకళావిద్యారూపవతుల చరిత్రము. కరుణరసప్రధానము. ఈ కన్నెలు నలుగురు మిక్కిలి చక్కనివారలు. పెద్దగాఁ బడిరి. వీరిలో శీలవతికిని విద్యావతికిని దండ్రులు పెండ్లి చేయవలయునని ప్రయత్నముఁ జేయ నిష్టములేమింజేసి పెండ్లికూఁతుండ్రు నదిలో [illegible] ప్రథఁ గల్పించి కళావతీ రూపవతులు వారి నూచి దాటించుట (కరుణారసపూర్ణము), రాయ సఖులు [illegible] ఏది యొక యగ్రహారములో విద్యాభ్యాసము సేయుట శీలవతి పెండ్లికూతురు [illegible] వైచుకొని గురుపుత్రికకుఁ బెండ్లిఁ [illegible]. (హాస్యరసము) అని [illegible] [illegible] మంతయు [illegible] సర్వోత్కృష్ట [illegible] గాపించు [illegible] రచించినవాఁడు [illegible] కృతవర్మయే [illegible], సందియములేదు. మనలం దెలిసికొను తలంపుతో [illegible] ప్రదర్శింపఁ

జేయఁబూనెను. కానిమ్ము మననోము లిప్పటికిఁ బండినవిగదా యని తలంచుచు నప్పుడే యొక పరిచారకుని నాటకశాలయొద్ద కరిగి యా కృతవర్మ యెందుండునో తెలిసికొని రమ్మని పంపిరి.

వాఁడు పోయి వచ్చి అయ్యా! నాటకసంఘమువారు మహారాజులవలె నెక్కుడు వైభవముతో నున్నారు. మాబోటివారితో మాటాడుదురా? నామాట వినిపించుకొనినవాఁడే లేడని చెప్పెను. పోనిమ్ము. ఈ రాత్రి నాటకమునకుఁ బోయి యీ యాటఁ జూచి పిమ్మట నతని విమర్శింతము మని పలికిరి. సత్త్వవంతుండు మీ చరిత్రము రామాయణమువలెఁ బ్రసిద్ధికెక్కినదని పరిహాస మాడుచుండఁ గథానాయకుఁడవు నీవేకాదా? నీకుం బ్రఖ్యాతి రాగలదని యా తరము చెప్పినది.

అట్లు వారా పవలెల్లఁ బరిహాసోక్తులతోఁ గడపి రాత్రిపడినతోడనే విద్వత్కేసరి తోడురా దివ్యమాల్యాంబరానులేపనాదుల ధరించి నలువురు గలసి యానాటకశాలకుఁ బోయిరి. దేశాధిపతులును సామంతులును గూర్చుండఁ దగిన పీఠములు శ్రేణిగా నాశాలయం దగ్రభాగమున నమర్పంపఁబడి యున్నవి. వీ రేగుదును బోలుతనే పోయి యాపీఠములనే యధిష్ఠించిరి. తరువాతఁ గ్రమముగ నెక్కుండ్రగు మహారాజులు వచ్చిరి. అన్నియు నరిపోవునింజేసి కొందరు రెండవ శ్రేణి గద్దియల గూర్చుండిరి. పౌర లనేకులు వచ్చి యా యా భాగంబులన్నియు నిండించిరి. పెక్కులేల నాటకశాల యంతయు జనులచే నిండింపబడి యిసుఁగ జల్లిన రాలకుండ [illegible] యుండెను.

అప్పుడు నియమింపబడిన కాలమునకే నాటకము ప్రారంభింపఁబడెను. నాందియైన తరువాత సూత్రధారుండు తెర వెలుపలికి వచ్చి చెప్పవలసిన మాటలఁ జెప్పి లోపలికిఁ బోయెను. అంతలో శీల కళా విద్యావంతుల వేషములు ప్రవేశించినవి. కృతవర్మ విద్యావతివేషము వైచికొనినను. వారు ధరించు నగలును బట్టలును మాల్యానులేపనాదులచే యా భూమికలు దాల్చుటచే నచ్చముగా వారి పోలికనే యొప్పుచుండెను.

అందుఁ గూర్చున్న శీల కళా రూపవతు లాభూమికలఁ జూచి తమ ప్రతిబింబములా యని విస్మయపడఁ జొచ్చిరి. ఆవేషములఁ జూచి యాసభలోఁ గొందరు పీఠములనుండిలేచి నిలువంబడి హా! పుత్రీ! శీలవతీ! హా! కళావతీ! హా! విద్యావతీ! యని యార్తనాదములు కావించుటయు రక్షకభటు లాకోలాహలము [illegible] నెల్ల మరలఁ బీఠములఁ గూర్చుండఁ జేసిరి.

పిమ్మట నాభూమికల సంభాషణములు సభ్యులకు మిక్కిలి [illegible] గలుగఁ జేసినవి. చరిత్రాంశములన్నియు మనోహరముగా [illegible]. [illegible] మంగళగీతములఁ బాడినతోడనే పీఠములనుండి [illegible] బట్టిరి.

అయ్యా! యీనాటకము రచించిన కృతవర్మ [illegible] మెట్లుఁ

గాసించెనో తెలిసికొనవలసియున్నది. నే నా శీలవతి తండ్రిని. యజ్ఞదత్తుండ ఇందు శీలవతియు విద్యావతియు నదిలో మునుంగుట యసత్యమని వ్రాయబడినది. మే మందులకు దుఃఖించుచు దేశముల పాలై తిరుగుచుంటిమి. మీ నాటకప్రకటనపత్రిక యందలి కథాసంగ్రహముం జూచి యర్థముం దెలియంగోరి యిక్కడికి వచ్చితి ననుగ్రహించి యాకృతవర్మం జూపుఁడని వేడికొనియెను.

ఆవెనుకనే మరియొకండు లేచి అయ్యా! నేనా విద్యావతి తండ్రిని. ధనపాలుండ. నాకన్నె నిమిత్తమే [illegible] యిప్పురమునకు వచ్చితిని. ఈ కథయందలి యథానిజంబులు నాకును దెలిసికొనవలసిన యవసర మున్నదని చెప్పెను. అప్పుడే వృషాంకుండు లేచి తన కులశీలనామంబులు తెలియపరచి సభాప్రవృత్తి యెట్టిదో నుడువుండని యడిగెను.

ఆమాటలన్నియు విని యాసభకు వచ్చియున్న ధర్మపాలుండును నిలువంబడి యోహో! నేడెంత సుదినము. ఈ నాటకసమాజమువారు మా కెట్టి యుపకారముం గావించిరి? నామిత్రు లందరు నిందే కూడియుండిరి. పుత్రికా వియోగముకన్న నీ యజ్ఞదత్తు నిమిత్తము నేను మిక్కిలి చింతించుచున్నాను. ఈ తండు నా మంత్రి యేదియో సంధించెనని కోపించి మరల నా చెంతకు రాదయ్యెను. నే డీ మహాత్మునిం గంటిని. మరియు నీనాటకము వ్రాసినట్లు వారిమరణము లసత్యములైనచో మేము మహా పుణ్యాత్ములముగదా? కృతవర్మ మాకా మర్మ మెరింగించి యనేక దానధర్మముల పుణ్యము నొందుగాక యని యుపన్యసించెను. అప్పుడు సభాస్తారులందరు నామాటలు విని మిక్కిలి యక్కజమందుచుం గృతవర్మ వచ్చి యేమిచెప్పునోయని యవని కాభిముఖులై చూచుచుండిరి. అంతలో సూత్రధారుండు వచ్చి అయ్యా! నాటక కథలోం గొంత బూటక ముండునని మీ రెరింగినదేకదా? ఈ కృతవర్మ వారి వివాహకాలమం దుండుటచేం గథ నిట్లు మార్చి రచించెనని తలంచుచున్నాండ. అయినను గృతవర్మ నేడు జ్వరపీడితుండగుట నిప్పుడు మాటాడుట కసమర్థుండై యుండెను. ఈ విషయములు వినంగోరువారు రేపు మధ్యాహ్నము మీ సభకు రా వేడుచున్నాము. అతం డా తెరంగంతయు నప్పుడు వివరింపంగలడని చెప్పి లోపలికిం బోయెను. ఆమాటవిని సభ్యులందరు గోలాహలధ్వనులతో లేచి నాటకశాల వెడలి యవ్వలికిం బోయిరి. పిదప మాత్ర మందుం గూర్చుండిరి. అప్పుడు కొందరు పరిజనులు వచ్చి మీకింతను గూర్చుండితిరేల? తలుపులు బంధింపవలయు నవ్వలికి దయచేయుండని వినయముగాం బ్రార్థించుటయు మే మా కృతవర్మ మిత్రులము. వానితో మా మాట చెప్పికండు. పొమ్మన్నం బోయెదము. గుప్తవర్మ పిలుచుచున్నాడు. అని చెప్పగా పరిజన వారువోయి యామాట చెప్పిరి. కృతవర్మ యతిరయంబున జనుదెంచి గుప్తవర్మ యేమి చున్నాతని [illegible] జూచి బిగ్గరం గౌగలించుకొని అన్నా! యెట్లు వచ్చితివి? [illegible] దేమైనది? [illegible] సమ్మినసం తెలిసినదా? అని యడుగుచుండ నవ్వుచు వీ రెవ్వరో

చూడమని పలికెను. వానింజూచి గురుతుపట్టి సాధు సాధు నాయత్నము సఫలమైనదిగా? నా తలంచిన కార్యము సాఫల్యము నొందినది. నా సఖులందరుఁ జేరికొనిరని పలుకుచు వారి నభిజ్ఞాన పూర్వకముగా నానందింపఁ జేసెను.

అప్పు డందరుం గలసి శశాంకుని నెలవుకుం బోయి సౌధోపరిభాగంబునం గూర్చుండి మరల దమ వృత్తాంత మొండొరులకుం దెలియజేసికొనుచు నిట్లు సంభాషించుకొనిరి.

రూపవతి :- సఖులారా! ఇప్పుడు మన తండ్రులు సమావుర నిచ్చటికి వచ్చినట్లు చెల్లమైనదిగదా? రేపు వారికి మనము తెలుపుకొన వచ్చునా రాదా! అప్పుడు నా కేమియుం దోచక నట్లు చెప్పించితిని.

శీలవతి :- బాలుఁడాలు నింకనుం దెలుపక యేమిచేయుదము? ఈ పరిపాటులు చాలవా?

విద్యావతి :- అవశ్యము కనఁబడవలసినదే. ఇందాఁక వారి దైన్యాలాపములు వినఁ జాలకజాలివేసినదిగదా? పాప మా యజ్ఞదత్తుఁ డట్టి శోకమునకర్హుఁడా?

కళావతి :- మనము మనమైపోవుట యుక్తిగాదు. ఆ కేసరి నావి వారి నిక్కడికే రప్పించవలయును.

రూపవతి :- ఆయనకు మన రహస్యములు చెల్లడించినావా?

కళా :- లేదు. లేదు. ఈ గౌరవమేమియు నెఱుఁగడు. మనము మగవారమనియే యతని యభిప్రాయము.

విద్యావతి :- సత్యవంతుఁ డెఱుఁగునా?

కళా :- వానికిం జెప్పితిమి. మన మాతనిని వరించుట కందఱికీ నిష్టమేనా?

రూప :- అది మనయిష్టముకాదు. భగవంతుని యిష్టమే. ఆ కథ యంతయును విని మరల నా మాట యడిగెద వేమిటికి? అతని యిష్టము తెలిసికొనుట లెస్స.

కళా :- విధిలిఖిత మాతఁడు మాత్రము తప్పింపఁగలఁడా?

రూపవతి :- అడిగి చూడరాదా! ఇదె వచ్చుచున్నాఁడు.

సత్యవంతుఁడు :- (ప్రవేశించి) నన్నుఁజూచి నవ్వుచున్నా రేమి? మీ రహస్యము లింతరాయని (జేసితినా యేమి?

శీలవతి :- నీకడ రహస్యములు లేవుగా? మరేమియునులేదు. నీవు మాకుఁ జేసిన యుపకృతికిఁ బ్రతియేమి చేయవలయునని యాలోచించుచుంటివి.

సత్య :- మీకు నేనేమి చేసితిని?

శీలవతి :- అనలచేఁ గట్టఁబడిన నన్ను విడిపించినది మరతునా? అదియునుంగాక మీ తండ్రి రూపవతికి దాహమిచ్చి కాపాడలేదా? ఇంతకన్న నుపకార మేమి యున్నది?

సత్య :- సరిసరి యిదియా ? చాలుఁ జాలు. ఈ మాత్రమునకే యివి నిందాలాపములా యేమి ?

కళా :- కావు. నిరూపణాలాపములే.

శీల :- ఇఁక దాచనేల : మే మందరము నీకు బరిచారికలమై యుండఁ దలంచుకొంటిమి. ఉత్తమ బ్రాహ్మణ పుత్రుఁడవుగదా ?

సత్య :- మీ వరపుఁడుతనము నేను భరింప నోపుదునా ?

కళా :- నీకంటె సత్యవంతుఁ డెవ్వఁడు ?

అని యీ రీతి ముచ్చటించుచుఁ గ్రమంబునఁ దమ హృదయాశయము వెల్లడించిరి. అతం డెరింగియు నెఱుఁగనివాడు బోలె వాంఛం జిక్కులు పెట్టెను. శీలవతి విద్యాభాస్కరునిచే మెడలో మంగళసూత్రముఁ గట్టించుకొన్నదిగదా ? దాని కేమి చెప్పుదురని యడిగిన నయ్యంతి మంగళసూత్రము గట్టినప్పుడు వ్రేలడ్డు పెట్టుకొంటి. దానంజేసి దోషము వాసినదని శాస్త్రముఁ జూపినది. అప్పుడు సంతోషముతో నతండు వారిని బెండ్లియాడుట కంగీకరించెను. అంతలోఁ దెల్లవారుటయు నా కేసరి మధ్యలావిద్వత్కేసరిగా రహస్యమంతయు నప్పుడు వినిపించి యతండు ప్రహర్ష ప్రవాహమున నీదులాడుచుండ దమ తండ్రుల నక్కడకుఁ దీసికొనిరమ్మని కొన్ని వచనంబు లుపదేశించి యంపిరి.

ఆ విద్వాంసుండు ధర్మపాలుని బస యడిగి తెలిసికొని యచ్చటికిం బోయెను. అంతకుమున్న యజ్ఞదత్త ధనపాలు నృపాలకు లక్కడికి వచ్చి కూర్చుండి రాత్రి జరిగిన నాటకకథను గురించి సత్యమా ! యసత్యమా ! అని వితర్కించుచుండిరి. అంతలో విద్వత్కేసరి లోనికిం బోయెను. అతనిం జూచి యజ్ఞదత్తుండు గురుతుపట్టి యోహో నా బాలసఖుఁడు విద్వత్కేసరి కాబోయి. ఎన్నినాళ్ళకుఁ గనుపించితివి. ఎందుండి వచ్చుచుంటివి ? పిల్లలెందరు అని భావక ప్రశ్నఁ గావించుచు నుచిత పీఠోపవిష్టునిఁజేసి ధర్మపాలునితో నతని వృత్తాంత మెఱింగించెను.

అప్పుడా కేసరియు ధర్మపాలాదుల నమస్కారము లందుకొని యాశీర్వదించుచుఁ దొల్లి కాశీపురంబున విద్యార్థులమై యున్నప్పుడు తాను సిద్ధతీర్థమునకుఁ బోవుటయు లోనగు వృత్తాంత మెఱింగించి యా యజ్ఞదత్తుండు తన కూఁతుని నా కోడలిగాఁ జేతునని వాగ్దత్తముఁ జేసియున్నాఁడు. ఆ మాట చెల్లించుకొను సమయము వచ్చినది. నా కుమారుని దీసికొని వచ్చితిని. మీరుఁగూడ నచ్చఁజెప్పి పిల్ల నిప్పింపుడని యుక్తియుక్తముగా వక్కాణించెను.

ఆ మాటవిని ధర్మపాలుండు కన్నీరు విడుచుచు అయ్యో ! వెఱ్ఱిపారుఁడా! [illegible] నెఱుంగక నిట్లడుగుచున్నావు. ఈయన కూఁతురు నదిలోఁబడి కడతేరి నది. అందులకే మే మందరము నిట్లు విరక్తిఁజెంది తిరుగుచున్నారమని నుడువ [illegible] ! [illegible] తబ్బిబ్బు పడుచుంటిరేల ? ఇంతకు ముందుకాదా వీని

కొమరితను నేను జూచివచ్చితిని ఇష్టములేకున్న వేరొకమాటఁ జెప్పుఁడు అనుంగవలసు లాడవద్దు అని పలికెను.

ఆ మాటవిని వారందరు సంభ్రమాశ్చర్యములతో ఏమేమి ? నీవు శీలవతింజూచితివా ? ఎందుఁ జూచితివిఁ ఆ చిన్నదాని గురుతెఱుంగుదువా ? దాపున నెవ్వ రున్నారు చెప్పుమని యడిగిన నతం డిట్లనియె. నే నంత యెఱుంగనివాఁడను కాను. శీలవతీ రూపవతులతో ముచ్చటించుచుండఁ జూచితిని. సందియమున్న నాతో రండు చూపెదనని పలికెనో లేదో, పద పద చూపుమని మా నలువురులేచిరి.

అందరిని వెంటఁబెట్టుకొని యతండు వారి నెలవునకుఁ దీసికొని పోయెను. అప్పుడు బాలికలు నలువురు దొంటిరూపముల నొప్పుచు గద్దియలం గూర్చుండి ముచ్చటించుచున్నట్లత్యంతాతురులై యరుదెంచిన తండ్రులంగాంచి లేచి పాదములకు నమస్కరించుచు మా తప్పులు మన్నింపుఁడు. బాల్య చాపల్యమునంజేసి మిమ్ముఁ గడ బాములు పెట్టితిమి. తొల్లి మా గురువులు కాశీపురంబున సిద్ధతీర్థంబునం గోరిన వరంబులే మా యెత్తికోలునకుఁ గారణంబులని పలుకుచుఁ దమ తమ వృత్తాంతము లెఱింగించి వారినెల్ల సంతోషశోకవిస్మయ రసాయత్త చిత్తులఁ గావించిరి.

ధర్మపాలుఁడు సత్త్వవంతుని శౌర్యసాహసాది గుణంబు లంతకుమున్నె వినియున్నవాఁడు కావున నతం డట్లగుటకు మిక్కిలి సంతసించుచుఁ గాలవ్యవధి సైరింపక యప్పుడే సుముహూర్తము నిశ్చయించి తారావళీ సౌగంధికలఁగూడ నచ్చటికి రప్పించి యా కాశీక్షేత్రంబున విశ్వేశ్వరుని మ్రోల దేవతా వైభవముతో వివాహ మహోత్సవములు కావించెను.

సత్త్వవంతుఁడు తొలుత శీలవతిం బెండ్లియాడి తరువాతఁ గళావతీ తారావతీ సౌగంధికలకు మంగళసూత్రములఁగట్టి పిమ్మట విద్యావతీ రూపవతుల భార్యలుగా స్వీకరించెను. అట్లు సత్త్వవంతుండు వారివారి రాజ్య వైభవములతో నార్వుర భార్యలను స్వీకరించి భుజబలంబున మరికొన్ని దేశంబులు సంపాదించి నిజయశోవిసరంబులు దిగంతములకు నలంకారములై శోభిల్ల పూర్వ భూపతులవలె ధర్మంబున రాజ్యంబు సేయుచుండెను. అతని చరిత్రము విద్వాంసులు గ్రంథములుగా రచించిరి.

గోపా ! విను మా సత్త్వవంతుండు శీల కళా విద్యా రూపవతులతోఁ గొంతకాల మీ నగరముఁ బాలించెను. అతని భార్యలు నలువురు నీ యుద్యాన వనమున విహరించుచు నీ తరులతా విశేషంబుల నప్పుడప్పుడు తమతమ నామంబులతో నాటించిరి. దానంజేసి యిందున్న తరులతా జాతులన్నియు నాలుగేసి వరుసల నుండుటకుఁ గారణమైనది. సిద్ధతీర్థ ప్రభావంబుఁగూడ దీనం దెల్లమౌనదికాదే! రెంటికిని నీ కథయే సమాధానమనిచెప్పిన సంతోషించుచు శిష్యుండు గురునితోఁగూడ నా రేయి సుఖముగా వెళ్ళించెను.

శ్రీ రస్తు.

శుభమస్తు - అవిఘ్నమస్తు

కాశీమజిలీకథలు

డెబ్బది యారవ మజిలీ

ఆరవ భాగము

గురువరా ! ఇవ్వీటి మేటి శృంగాటకంబున నటకాకారముగా జనులు మూఁగి చూచుచుండ బొమ్మరవాండ్రు మనోహర తుంబీశ్వరములు వెలయింపుచు నాడుచుండిరి. నేనందువోయి యా యాట సాంతముగాఁ జూచితిని. అహా ! ఆ బొమ్మరవాఁడు తా నంతకుమున్న వెలిపుచ్చిన యొక సంచినుండి వెండి బంగారము నాణెములను బ్రాతసులు పళ్లెములు గొప్పెరలూరికి పైకితీసి విరజిమ్మివైచెను. వాని సామర్థ్యమునకు నాకుఁ జాలవివ్వెర తోచినది. పిమ్మట నా బొమ్మరవాఁడు లేచి పళ్లెముఁ గైకొని యంపటిని నడిగికొనెను. తల కొంకకానియు నందు వైచిరి. స్వామీ ! వాఁడు స్వయముగా రూప్యములు చేసికొనగలడు గదా ? మరల నొరుల యాచించనేల ? వాని కట్టిశక్తి యెట్లుఁ గలిగినది ? మీ రట్లు సంచిలోఁ జేయివైచి వస్తువులు తెప్పింపఁ గలరా ? చెప్పుదని యడిగిన గోపకుని మాటలు విని మణిసిద్ధుండు నవ్వుచు నిట్లనియె

గోపా ! మా కట్టి సామర్థ్యములేదు. ఇంద్రజాలాది మాయా విద్యల వలన నట్టి వస్తువులు చూపించుచుందురు. అవి నిలుకడనైకావు అయినను బొమ్మరవాండ్ర కమ్మహా విద్యలు శక్యములగునా ? వాండ్రు హస్తలాఘవము నేర్చి కొన్ని యంతకుముం దుంచిన వస్తువునే తీసి చూపింతురు. దానంజేసి వాఁడు జనుల యాచించె. నిదియే దీని వృత్తాంతమని చెప్పిన నా గోపాలుఁడు నవ్వుచు మహాత్మా ! ఇంద్రజాలాది మహావిద్యల వలన వింతలు సూపించవచ్చునని వింటిని. ఆ విద్యలెట్టివో వానింగురించి జరిగిన కథ లేవేని వక్కాణించి నేఁడు కాలక్షేపముఁ గావింపుడని పదికొనియెను. అయ్యతిపతి ఔరా ! నీ వడిగిన ప్రశ్న [illegible] చెప్పింపసిగదా ? ఇఁక జపముఁ జేసికొంద మనుకొంటిని. నీ పూరక [illegible] ? [illegible] చేతనము ముట్టఁ జెప్పక తీరదని పలుకుచుఁ దనమణిస్తోల [illegible] స్మరించి మనసునకుఁ [illegible] వింతవగు దాని మెనసుఁ [illegible] చెప్పుచున్నాను. సావధానుండవై వినుమని యిట్లు చెప్పం [illegible].

కామసుగ్రీవుని కథ

అరువదియేండ్ల ప్రాయముఁ గలిగి తపస్సముపార్జితంబగు యశోవిభవము తలయెక్కి యుండుచున్నదో యన పండిన వెండ్రుకలతో నొప్పుచు సంగతు లన్నియు నించించుక మడతలు వారినను తేజోవంతమైనకాంతిఁగలిగి నిలుచు ముఖముఁ బూసిన దండంబును వార్ధక్యదోషంబు మాటుపడ విలాసముగాఁ ద్రిప్పుచుఁ గామసుగ్రీవుఁడను బ్రాహ్మణుఁడొకనాఁడు అల్లంతఁ బ్రొద్దెక్కినంత విప్రగూటమును స్వగ్రహారపు నడి వీధి నరుగుచుండెను.

అట్టితరి నా యూరిపొరుతలు పుట్టములు దట్టముగాఁ గ్రుక్కిన కలశముల నంసమున నిడికొని తటాకమున కరుగువారును, తటాకమునుండి జలపూర్ణ కుంభంబుల భుజంబుపై నిడికొని యిండ్లకు వచ్చువారును బెక్కండ్రా పొరునకు నేత్రపర్వముఁ గావించిరి. అప్పుడా బ్రాహ్మణుఁడు ఆహాఁ నాకు రాత్రి భోజనములేదు. ఆకలి బాధించుచున్నది. ఈ యిల్లాండ్రందరు నన్నుఁజూచి యోసరించి పోవుచున్నారు. కాని యింటికిఁ గుడువరమ్మన్న నేస్తురా నొక్కతెయు లేదు. ఇరుదెసల వేదికలపై గూర్చుండి యే గ్రామము? ఎందుఁ బోవుచున్నారు? పేరేమియని యడుగుదురే కాని యీ బ్రాహ్మణులలో నొక్కరుఁడు నింటికి రమ్మని చీరినవాఁడు లేడు. స్వాధ్యాయ ఘోషము శాస్త్రవాదములు మాత్రమూరక వినంబడుచున్నవి. భూతదయలేని వీరి చదువేమిటికో తెలియదు. అని నిందించుచు మరికొంతదూరము నడిచెను.

అప్పుడా ప్రాంతమందలి యొకయింటిలోనుండి చక్కని బాలిక యొకతె యావలకు వచ్చినది. ఆ కన్నె మిన్నం జూచి యాజన్మిగట్టు తలయూచుచు నందు నిలువంబడి యోహో! ఈ బాలికకుఁ బండ్రెండేండ్లు దాటిన ప్రాయము గలిగియున్నది [illegible] పెండ్లియాడిన నాలుమాసములకే కాపురమునకు వచ్చును. వత్సరములోపుననే సం[illegible]బవయవచ్చును. దీని నాకిత్తురేమో యడుగుదునా? అక్కటా! తల నెరసినదోష మిక్కటియే నన్ను ముసలివాఁడని సూచించుచున్నది. అయినను నాకు నే[illegible]కొనంత పెద్దవాఁడువలెఁ గనంబడను. నావిద్యాసంపదల తెరవరింగిన [illegible] మానఁడు ఈ పూట వీరింటఁగుడిచి స్నేహముగలిపి పిల్లనిమ్మని యడిగెదను [illegible] యించి యబ్బాలికంజూచి బాలామణీ! నీ పేరేమి? ఈ యిల్లు మీదేనా? నాకీ పూట భోజన సహాయము చేయుదువా? అని యడిగిన నాకన్నియ యిట్లనియె.

తాతగారూ! ఈ గృహము మాదే రండు రండు. ఈ [illegible] రే పూట కాదు. పది దినము లుండవచ్చును. భోజనమునకు [illegible] ంగా రింతకుమించె [illegible] అప్పుడే రాగలరు. అని పలుకుచు లోపలికిఁబోయి [illegible] గడిగికొమ్మని యందిచ్చినది.

అప్పుడా కామగ్రీవుఁడు మిగుల సంతసించుచుఁ దనమూట జగిలిపయిం బెట్టి యాచెంబందికొని కొంచెము మవ్వలికిఁ దీసికొనిపోవుచుండ వణఁకుచున్న చేతిలోఁ జెంబు నిలువక జారి నేలం బడినది. నీళ్ళు కాఱిపోయినవి. అందులకు సిగ్గుపడుచున్న యప్పాయిలంజూచి నవ్వుచు నబ్బాలిక తాతగారూ! మీరు పెద్దలుగదా! చెంబు జారినది. పోనిందు. మరల నీళ్ళుతెత్తునా? కలశమిటు తెండని పలుకుటయు నప్పలుకులు చెవులకు ములుకులై సోక నతఁడు పిల్లా! నన్ను తాతగారని పలుమారు పిలుచుచుంటివి. నేనంత పెద్దవాఁడ ననుకొంటివా? తానదుమఁ దెలుగు పడుటచే తలనెరసినది. కాని మరియొకటి గాదు. అనుచు నాజన్నిగట్టుపట్టి గట్టిగ నవ్వుచు నిట్లనియె. అయ్యో! మీకు నెఱకలు నెరిసినవి. దంతము లూడినవి. వణఁకు పుట్టినది. దండముజేతికి వచ్చినది. ఇంకను తాతగా రనినఁ గోపము చేసెద రేలయని యడిగిన నతం డిట్లనియె బాలామణీ! నీ పలుకులు గడునింపులుగా నున్నవిగదా? నా పండ్లన్నియు గట్టిగా నున్నవి. నకిలిపన్నొక్కటియే యూడినది. అందలి కారణ మానక చెప్పెదను. నేనీ దంతము విలాసమునకు ధరించితినిగాని బలహీనమునఁ గాదు. మఱియు నా చేతిలోఁ జెంబు వణకునేత జారిపడిన దనుకొంటివా?

అయ్యో! కాదు కాదు. పట్టువదలి పడినది. అని యేమేమో సమాధానముఁ జెప్పెను. ఆ మాటలు విని యాకన్నియ పోనిందు. ఎట్లయినను సరియే మీరు కడు బడలితిరి. ఇక్కతంబున విశ్రమింపుఁ డని పలుకుచు నతండు పండుకొనియుండఁ దాళవృంతముందెచ్చి విసరు చుండెను. కామగ్రీవుఁ డాకన్నదాని మొగంబుఁ జూచుచు అయ్యో! నేను దీనింబెండ్లియాడం దలంచుకొనియుండ నిది నన్నుఁ దాతయని పరిహాస మాడుచున్నది. దీనికెట్లు సమాధానముఁ జెప్పుదును. ఇది కడుగడుసుది. మరియుఁ గొంత ముచ్చటించి హృదయాశయ మరింగెదంగాక యని తలంచుచు వాల్గంటీ! నీ తండ్రి పేరేమి? అహా? నీసుగుణంబులు మిగుల గొనియాడఁదగియున్నవి. నీకు మంచి మగఁడు రాగలఁడు మీకులశీలంబు లెట్టివని యడిగిన నబ్బాల అయ్యో! నాపేరు సావిత్రి మాతండ్రిపేరు భట్టపాదుఁడు. సకలశాస్త్రములం జదివినవాఁడు. అని తన వృత్తాంత మంతయుఁ జెప్పినది. అప్పుడతండు నీతండ్రి పండితుండగుచునా నిదెన్ని యేండ్ల నిను బెండ్లిఁ జేయకున్నాఁడు? పదియేండ్లు దాటిన కన్నియ రజస్వలాతుల్యయని శాస్త్రములు చెప్పుచున్నవి. నీకు మంచి సంబంధమెక్కడను దొరకలేదా యేమి? యని యడిగిన నా సావిత్రి ముసిముసి నగవుతో నాకుఁ బదియేండ్లు దాటలేదు. మీకట్లగు పడుచున్నానని చెప్పినది. ఓహో! నాకుఁ జత్వారంశము వచ్చిన దనుకొంటివా! సూటిలోఁ [illegible] నప్పుగలను. పోనిమ్ము. మంచిసంబంధమున్నది. పెండ్లియాడెదవా? అని [illegible] పలుకుచుండ సిగ్గుపడుచు నాపడుచు పసనక్క్ర నన్ఁద పిడిచి దిగ్గున [illegible].

అంతలో భట్టపాదుండు విద్యార్థులతో స్నానముఁ జేసివచ్చి యతిథింగాంచి స్వాగత మడిగి లోనికింబోయి భార్యతో నభ్యాగతుండు వాకిట నున్నవాఁడు చూచితివా? అని యడిగిన నామె అమ్మాయిచూచి తీసికొని వచ్చినదఁట. సపర్యలన్నియు సదియే కావించినది. విసరుచుఁ గొండ్లి మాట యడిగినంత సిగ్గుపడి యిప్పుడే లోపలికి వచ్చినది. మంచిసంబంధ మెచ్చటనో యున్నదని చెప్పిరఁట. ఏదియో యడిగి తెలిసికొనుఁడని మగనికి బోధించినది.

అతండు సరియే చూతమని పలుకుచు శిష్యముఖముగాఁ గామగ్రీవుని స్నానముఁ జేసి రమ్మని నియమించి తాను దేవతార్చనఁజేయుచుఁ గూతుంజీరి అమ్మా! అతిథిని స్వయముగాఁ దీసికొనివచ్చి పూజించితివట. మంచిపని జేసితివి అట్లే చేయు చుండుము. అని యభినందించిన నవ్వుచు నబ్బాలిక తండ్రీ! ఆయనకుఁ దాత యనఁ గోపము వచ్చినది. తాను జిన్నవాఁడట. ఏమిటో యని యా సంవాదప్రకార మంతయుం జెప్పినది. అంతలోఁ గామగ్రీవుండు స్నానముఁ జేసి వచ్చుటయు నా విప్రపత్ని వారినెల్ల మృష్టాన్న సంతృప్తులం జేసినది.

భోజనానంతరము భట్టపాదుండు కావడిలోఁ గూర్చుండి యిష్టాలాపము లాడుచుఁ గామగ్రీవునితో మీ దేగ్రామము? ఎందుఁబోవుచున్నారు? మా పిల్లకు మంచి సంబంధ మెందో యున్నదని చెప్పిరట. ఎందున్నది? తద్వృత్తాంత మెఱింగింపుఁడని వినయముగా నడిగిన నతం డిట్లనియె.

అయ్యా! మనము వివిక్తమునఁ గూర్చుండి మాట్లాడుకొనవలయును. మీతో నొకరహస్యోదంతము నెఱింగింపఁ దలచికొంటి లెండు లోపలికింబోవుద మనుచు నచటనున్న శిష్యులనెల్ల దూరముగాఁ బొమ్మని యందే యక్కథం జెప్పుమనుటయు నతం డిట్లని చెప్పందొడంగెను.

అయ్యా! వినుండు. నా కాపురము కాంచీపురము. నా పేరు కామగ్రీవుండు. నేను జనించిన కొంచెము కాలములో నా తలిదండ్రులు దివి కరిగిరి. దిక్కులేనివాడనై బంధువులచేఁ బోషింపఁబడితిని. చదువేమియు వచ్చినదికాదు. విద్య నభ్యసించుచు గొన్ని దినములు గడపితిని. నాతోడివారెల్ల భాగ్యవంతులై సుఖింపుచుండిరి. తిరుగు చుండుటయు నాకుఁ దినుట కన్నమైన లేకపోవుటయుం దలంచి మిక్కిలి దుఃఖించుచు నొకనాఁడు మా గ్రామములో నొకపండితునాశ్రయించి ధన మెట్లు లభించునని యడిగి తిని. పండితుండు నా కోరిక విని నవ్వుచు నీక్రింది శ్లోకముఁ జదివెను.

శ్లో. ధనినం చాప్రదాతారం దరిద్రం చా తపస్వినం
ద్వావథసి వినిక్షి ప్యౌగళే బద్ధ్వా బృహచ్ఛిలాః.

దానముఁ జేయని భాగ్యవంతుని, తపముఁ జేయని దరిద్రునిఁ బట్టికొని మెడకు రాయిగట్టి నీటిలో ముంచవలెనట. ధనమునకుఁ గారణ మున్నదిగాని తపంబున కేమికావలయును. తపంబున నన్నికార్యములు సిద్ధించును. తపంబునఁ బాపములు

నశించును, తపంబున సార్వభౌముడు కావచ్చును. నీ వట్టితపంబుఁ గావింపుమని యుపదేశించుటయు స్వామీ! తపం బెట్టుఁ జేయవలయును. విధాన మెట్టిదని యడిగిన నతం డిట్లనియె.

కాశి కవ్వల హిమవత్పర్వతము కలదు. అక్కడికిఁ బోయిన మహాత్ములు పెక్కండ్రు కనంబడుదురు. వారి నాశ్రయించి మంత్రోపదేశముఁ బొందుము. తపోవిధానము వారే యెరింగింతురని బోధించిన విని సంతసించుచు నేను నాఁడే బయలుదేరి పయనమ్ములు సేయుచుఁ గడు నిడుములు పడి యారునెలలకుఁ గాశీపురంబుఁ జేరితిని. అందున్న మహాత్ముల సేవించి భాగ్యమ్ముఁ గలుగు తెఱఁ గుపదేశింపుడని యడిగిన నొక్కరుఁడును దగిన సమాధానముఁ జెప్పినవాఁడు లేఁడు.

విశ్వేశ్వరుని యాలయము వెనుక జ్ఞానవాపిచెంతఁ దపంబుఁజేసి కొనుచున్న యొక మహాయోగి నారుమాసము లాశ్రయించితిని. అతండు నా శుశ్రూషకుమెచ్చి నా కోరికవిని పూర్వపుణ్య పరిపాకంబుసంగాని భాగ్యము లభింపదు. తపంబు ముక్తికిఁ గారణమని యుత్తరము జెప్పెను. వారి మాటలయెడ విశ్వాసము లేక నేనటఁ గదలి రెండు నెలలకు గంగోత్తర కరిగితిని. అది గంగానది జనించిన తావు. కడు పుణ్యక్షేత్రము. సంతతము మంచుపట్టును కురియుచుండును. అక్కడి చలిబాధ యమలోకమునసైతము లేదు. ఆ స్థలమం దనేకులు దిగంబరులై తపముఁ జేసికొనుచున్నారు. వారి నందర నాశ్రయించితిని. ఎవ్వరికి నాయం దనుగ్రహము వచ్చినదికాదు. సీ! ఇఁక నీ జన్మముఁ బాసి యుత్తరజన్మములో నుత్తముండనై యుండెదను. ఇప్పుడు నా కామ్యము తీరదు. అని చావ నిశ్చయించి యొకనాఁడు రెండు క్రోశములదూరములోనున్న శ్రీకూటమను పర్వతమెక్కి నలుచక్కిఁ దిరిగి మరణకృత నిశ్చయుండనై తత్సాధన మరయుచుండ నాదండ నొక విశాలసాలవృక్షము కనంబడినది. ఆ మ్రానెక్కి చేతులు జోడించి యిట్లుఁ బ్రార్థించితిని. వేల్పులారా? నేను సంపదలనిమిత్తము చాలకష్టముఁ బడితిని. నా సంతతియుఁ బ్రయోజనములేక పోయినది. ఇట్టి నికృష్టపు జీవనము సహింపఁజాలనంటి సకలబాధా విస్మరణ కారణం బగు మరణంబు శ్రేయము. మరుజన్మమునందైన నన్ను భాగ్యవంతునిగాఁ జేయుఁడని కోరుచుఁ గన్నులు మూసికొని నేల కుఱియబోవు సమయంబున, ఓహో! వలదు. వలదు. సాహసము సేయకుము. నీ వెవ్వండవు? అని యా పాదపము మొదటినుండి యొకధ్వని బయలు వెడలినది.

ఆ నినాదము విని నే నదరిపడుచు నా కామిత మీడేర్ప భగవంతుండరుదెంచి యిట్టిమాటఁ బలికెనని యుబ్బుచు నేలపంకఁ జూపుక్కలు నెఱయఁ జేసితిని ఆ చెట్టు మొదట డొంకలలో జడలచే నావరింపఁబడిన శిరము కలిగిన యొక తపస్వి నా కన్నులం బడియెను.

[illegible] మురియుచు మెల్లన నత్తరువు దిగి తదీయ చరణంబుల

ప్రోల ప్రాలి మహాత్మా ! రక్షింపుము. రక్షింపుము. అని వేడికొంటి. దనుగు కటాక్షములు నాపైఁ బరగించుచు నమ్మహర్షి నీ వెవ్వఁడ వేమిటికిట్లుఁ జావఁ బ్రయత్నించు చున్నావని యడుగుటయు నా కథ యంతయుం జెప్పితిని.

మునుపుఁడా : మోక్షేచ్ఛ వదలి యస్థిరములై సంపదలకొరకిట్లు చింతింపు చున్నావేమి ? వినుము. నీవలెనే నేనును సంపదల కాసఁజెంది యిరువదియేండ్లు గురుకులవాసముఁ జేసి యింద్రజాలమను విద్య సంపాదించి భూమి యంతయుం దిరిగి కోట్ల కొలది ధనము ప్రోగుచేసితిని. దానితోఁ దృప్తిఁ బొందక పరకాయ ప్రవేశవిద్య గ్రహింపఁగోరి యీ యరణ్యమునకు వచ్చితిని. ఇక్కడికి మూఁడు యోజనముల దూరములోఁ ద్రికూటమను నగరంబున దీర్ఘతముండను మహర్షి యున్న వాఁడు. అతని కా విద్య తెలియునని మునులవలన విని యతనియొద్దకు బోయి యెనిమిది వత్సరము లాశ్రయించితిని, అమ్ముని కప్పటికి నా యెడఁ గనికరమ్మఁ గలిగి నీ యభిలాష యేమని యడిగెను. దేవా ! నే నింద్రజాలమను విద్య సంపాదించి భాగ్యవంతులలో నధికుఁడనని పేరుబొందితిని. కాని ప్రస్తుతచిహ్నము దానివలన లభించినదికాదు. పరకాయ ప్రవేశ విద్యవలన సర్వలాభము కలుగునని యా విద్యకొరకు దేవర నాశ్రయించితిని. ఇదియే నా కోరికయని ప్రార్థించితిని.

నా మాటవిని యతండు పక్కున నవ్వుచు ముక్కుపై వ్రేలిడికొని ధనమునఁ దృప్తుండవై రాజ్యమున కాసపడుచుంటివి. అదియును లభించిన పిమ్మటఁ దేలికగాఁ గనంబడును. మనుష్యులు వచ్చిన స్వర్గముతోఁ దృప్తిఁ బొందక రాని నరకమునకై యాసఁ బడుచుందురు. పోనిమ్ము. నీకుఁ బరకాయ ప్రవేశవిద్య యుపదేశించెదను. రాజ్యసుఖము లెట్ల సుఖింపఁ గలవని యడిగిన నే నిట్లంటి.

స్వామీ ! భూమి నే భూమపతియైనను మృతిఁబొందినప్పుడు వాని శరీర ములోఁ బ్రవేశించి యా రాజ్య మేలగలను. ఇదియే నా యభిలాషయని చెప్పిన విని యతండు యథాజాతశరీరమే యస్థిరమైయుండ సంపదలమాట చెప్పనేల ? ఇంత ప్రయాసపడి బుద్బుదములవంటి రాజ్య సుఖంబులఁ గోరికొనుచున్నావా ? నీ యిష్టము. ఆలోచించుకొనుమని యుపదేశించినంత నప్పుడే నా హృదయమున వైరాగ్యవృత్తి జనించినది. ఆ మహాత్ముని పలుకే యుపదేశవాక్యమైనది. నా హ్యాది సంపదల నేవగించుకొని మరల మహామంత్ర ముపదేశముఁబొంది నాటంగోలె యిందుఁ దపం బొనరించుచున్నాను. మోక్షమార్గము సేవింపఁ దగినది. నీవును లోకవాసన వదలి ముముక్షుఁడవై యుండుమని పెద్దగా బోధించెను. కాని నా మది కుదిరినది కాదు. మహాత్మా ! మీరు సంపదలచే విసిగియున్నవారు. కావున రాజ్యాధిక సుఖంబుల నసహ్యము జనింప వెంటనే విరక్తులైతిరి. నేను సంపదయెట్టిదో యెరుం గనివాఁడను. మీ వలెనే కొన్ని దినము లనుభవించి తరువాత విరక్తిఁజెందెద. ముందుగా

నాకు నైంద్రజాలికవిద్య నుపదేశింపుఁడు. అని కోరికొనిన నమ్మహాత్ముండు పదిదినములు నాచే శుశ్రూషఁ జేయించుకొని నా కా విద్య నుపదేశించెను.

అంతటితోఁ దృప్తిఁ బొందక నేనును నతని యనుమతిఁ బడసి దీర్ఘతమునియొద్ద కరిగి పదియేండ్లు జడదారి నాశ్రయించితిని. అతండు ప్రసన్నుండై కామిత మేమని యడిగిన పరకాయప్రవేశవిద్య నుపదేశింపుమని కోరికొంటిని.

అతం డైహికము తుచ్ఛమనియుఁ బరముఁ గోరుకొనుమనియు నా కెంతయో బోధించెను. వారి హితబోధ యించుకయు నా మనసు దూరినది కాదు. ఆ విద్యనే యుపదేశింపుఁడని వినయముతోఁ బ్రార్థించితిని. నీ కర్మము. నే నేమి చేయువాఁడనని విసిగికొనుచు నయ్యోగివరుండా మంత్రమును నా కుపదేశించి యిట్లనియె.

కృపణాత్మా! సంసారసక్తుండవై బాలకష్టములు పడి యీ రెండు విద్యల సంపాదించుకొంటివి. నీ కిప్పుడు పరువము గతించినది. సుఖ మెన్నఁడు పడుదువో తెలియదుఁ. ఈ విద్యలు నీకు దంతము లున్నంతసేపే ప్రసాదించును. ఒక్క పన్నూడినను ప్రసన్నములు కావు. వేగఁబోయి కామితముఁ దీర్చుకొనుము. అని యుపదేశించెను.

అప్పుడు ప్రహర్షసాగరమున మునుఁగుచు వారివలన నా మంత్రమును పడసి యా హిమాలయపర్వతము లన్నియు దాటి మరలఁ గాశీపురంబున కరుదెంచితిని. నా జాల మా పట్టణములోఁ బన్ని ప్రజల రంజించు తలంపుతో నొకనాఁడు గంగానదికి స్నానార్థమై యరిగితిని. గంగాతీరమంతయుఁ బద్ధశిలా నిర్మితము లైన సోపానపంక్తులచే నొప్పుచున్నది. నేనా మెట్లు దిగునప్పుడు మేను తూలి కాలుజారి రాతిపైఁ బడితిని. మోము తాకి రక్తము స్రవింప నా పన్నొకటియూడి నేలపైఁ బడినది. నేనా పంటినిఁ జూచుకొని గుండెలు బాదికొనుచు గోలుగోలున నేడ్వఁ దొడంగితిని. తైర్థికుల పెక్కండ్రు వచ్చి నా గాయమునకు మందువైచి రక్తముఁ గారకుండఁ జేసిరి కాని నా యేడ్పు మాన్పింపలేకపోయిరి.

వెర్రి పాఱుఁడా! దంతభగ్నమున కిట్లు వగచుచున్నావేమి? నేఁడు కాకున్న రేపైన నిది యూడఁ నదియే కదా! ప్రాయముమీరినవాఁడవు బాలుఁడవు కావు. ఊరకొనుము. దంతము పారవేసి స్నానముఁ జేయుము అరచేతం బట్టుకొని చూచుచు దాని విడువలే కుంటివేమి? అని పలువురు పలుఁబలుకుల నిందింప నేమియు మాటాడక కష్టోపార్జితములగు నా విద్యల రెంటినిం దలంచుకొనుచు అయ్యో! ఒక తేపయైన ఫలితఫలము జూచితినా నే! కాసైనను వానివలన సంపాదింపలేక పోయితిని నే నెన్నియో యూహలఁ బన్నుకొనియుంటి నవి యన్నియుఁ దృటిలో వమ్మైపోయినవి. అని తలంచుకొనుచుఁ బెద్దయెలుంగున వాపోవుచుంటిని.

వృద్ధు పన్నూడిన విలపించుచున్నాడని జనులు వింతగాఁ జూడఁ

బొరలంగిరి. రెండు మూడు దివసంబులు నిద్రాహారములు మాని యా గంగ యొడ్డునఁబడి విలపించితిని. అప్పుడు పురరక్షకులు నన్నక్కడినుండి లేవఁగొట్టిరి. మరియొక ఘట్టమునకుం బోయితిని. పన్నూరిన విలపించెదు వెఱ్ఱిపారఁ డీతఁడే యని జనులు గుంపులుగా వచ్చి నన్నుఁ జూచుచుండిరి. ఆ విద్యలు జ్ఞాపకము వచ్చినప్పుడెల్లఁ బెద్ద కంఠముతో నేడ్చుచుందును. జనులు నవ్వుచుందురు.

మరికొన్నినాళ్ళకు నాకునేన యుపశమించుకొని యిట్లు తలంచితిని. ఆహా! దీర్ఘతముఁడు తన్నవలోగనుఁ గోరికొంటినని నాఁడే శపించెను. తెలిసికొనలేకపోయితిని. ఇఁక నే నింటికిఁ బోయి పెండ్లియాడి సంతతివడసి నా కుమారునికి విద్యల నుపదేశించెదగాక. నా శపంబప్పుడు సఫల మయ్యెడిని. అని తలంచి యప్పుడే యప్పురము వదలి పయనము సాగించితిని. అంతలి బ్రాహ్మణులకును మనకును నాచారభేదములు చాలఁ గలిగియున్నవి. కావున వారి కన్యకల నంగీకరించితిని కాను.

తిరిగి తిరిగి మీ యగ్రహారమునఁ జేరితిని. మీ కూఁతుం జూచినది మొదలు పెండ్లి యాడవలయునని యిష్టము పుట్టినది. నే నంత పెద్ద వాఁడను కాను. మంచు దేశములో నుండుట నిట్లు పండిపోయితిని. వేగమ సంతతిం బడసి నా విద్యలు రెండును బుత్రుల కుపదేశించెదను. అని యుపన్యసించుచు నేన పెండ్లికొడుకునని చెప్పెను.

భట్టపాదుండు పక్కున నవ్వుచు ఔరా! కామ్రగీవా! నీ కోరిక బాగున్నది. నీ మాటలవలన వెనుకటికథ యొకటి జ్ఞాపకము వచ్చుచున్నది. వినుము.

కౌశికుని కథ

నీవలెనే కౌశికుండను బ్రాహ్మణుఁడు బాల్యంబున మాతాపితృ విహీనుండై రక్షించువారును లేక స్వేచ్ఛగాఁ దిరుగుచుండెను. విద్య యేమియు నంటినది కాదు. విటులలోఁ గలసి జూదరులకు మొనగాఁడై తస్కరులకు నాయకుఁడై పాలసులకు నొజ్జయై క్రుమ్మరుచుండెను. స్త్రీలోలజనమును మన్నించియుఁ గావించి తిరిగెడి యా చెడుగునకుఁ గన్య నెవ్వరిత్తురు? అట్లుఁ బరువంబున గడపంబడ నౌచ దినంగడ తిరుగుచుండ నంతలో వార్ధక్యచిహ్నములు పొడసూపినవి.

కృష్ణపక్షంబున భ్రమరకృష్ణాంచల నిర్మలమగు నాకసంబునఁ గానుపించు తారలవలె నడుమ నడుమ పలితకేశము లగుపడుచుండెను. సులోచనము లైనను సులోచనాపేక్షఁ బ్రవర్తించినవి. రదనంబులు కదలకున్నను గుదుళ్ళు పటిమ సడలుటఁ గఠిన భక్ష్య భక్షణాసమర్థములైనవి. నడలు జడితఁ గావించినవి. స్నిగ్ధకాంత పడినది.

అప్పు డతండు తనకు వివాహము కాలేదను చింత ప్రబలి యందందుఁ

బరిభ్రమించుచు నొకనాఁడు రాతిరికొక యగ్రహారము కరుదెంచి యొక విప్రుని యింటి ముంగిటి తిన్నెపైఁ బండుకొని నిద్రపట్టక తన దరిద్రస్థితిని గురించి చింతించుచుండెను. ఇంతలో నా యింటి గవాక్ష వివరమునుండి యిట్టి సంవాదము వినంబడినది.

బ్రాహ్మణుఁడు :— నాతీ! నీ కూఁతురు సంబంధమును గురించి నీకుఁ బెద్దపెద్ద యాసలున్నవి కాని కొనసాగునవికావు. దేశమంతయుం దిరిగితిని. వత్సరమున కిరువదిమాడ లాదాయము వచ్చువాఁడైన దొరకలేదు. ఏమిచేయుదును? వానికే యియ్యవలసి వచ్చునేమో తెలియదు

బ్రాహ్మణి :— నా బొందిలోఁ బ్రాణముండగా ఆ నిర్భాగ్యునకు నా పిల్ల నియ్యను. నే నెరుంగుదును. కానుక లీయవలయునని వెనుకఁ దీయుచున్నారు. నా పుస్తెలైన నమ్మి నా పట్టికి మంచి సంబంధముఁ జేయకమానను. నా మనమఁడు రాజ్యమును బాలింపవలయును.

బ్రాహ్మణుఁడు :— చాలుఁ జాలు. గొంతెమ్మకోరికలు కోరకుము. మన మింత రాజ్యమేలుచుంటిమి. శేషించినది, నీ మనుమఁడు పాలింపగలడు. వివాహ వివాదములు సములకే శోభించునని వినియుండలేదా?

బ్రాహ్మణి :— దాని యదృష్టము మంచిది. మీ రెరుంగరు. చేతిరేఖలు చూచి మొన్న హయగ్రీవ సోమయాజి దీనికిఁ బుట్టువాఁడు చక్రవర్తి యగునని చెప్పెను.

బ్రాహ్మణుఁడు :— బాపురే! ముష్టిబియ్యమిచ్చిన కాసపడి చెప్పిన మాటలు నమ్మి పెద్దపోకలు పోవుచు నన్ను వేపుచున్నావు గదా!

బ్రాహ్మణి :— ఆయన సాముద్రిక శాస్త్రములో గట్టివాఁడు పెక్కుసారులు పరీక్షించి చూచితిని. ఆయన మాటలెప్పుడు తప్పిపోలేదు ముష్టి యియ్యవుఁ మాటలు కావు.

బ్రాహ్మణుఁడు :— కాకున్న నీ మనుమఁడు చక్రవర్తి యెట్లగును? అట్లయిన నీ కూఁతును క్షత్రియునకుఁ బెండ్లి చేయవలయును. బ్రాహ్మణులు భూమి పాలకులు కాఁగదా?

బ్రాహ్మణి :— అదృష్టముండిన నెక్కడ నుండియో యూడిపడును.

బ్రాహ్మణుఁడు :— ఎప్పుడేని అల్పసంకల్పంబులుఁ గావించి నీ [illegible] [illegible] రావలయును.

బ్రాహ్మణి :— సందేహమేల? తప్పక పట్టివాఁడె రాఁగలడు.

బ్రాహ్మణుఁడు :— నా మాట వినుము. అత్యాశవుఁ బోకుము. [illegible] అతఁడు మనస నమానుఁడు.

[illegible] :— మీకు పిల్లదానికన్నను [illegible] వలఁదికొన్నారా [illegible]? [illegible] గారికుండవలె నది కాపురమును జేయఁగలదా?

బ్రాహ్మణుఁడు :— ఆమె నీవంటి గయ్యాళియా యేమి.

బ్రాహ్మణి :- నే సుత్తమయిల్లాలును గనుకనే మీతోఁ గాపురముఁ జేయుచుంటిని. మీరు పుట్టెడు రట్టునకు మరియొకతె యైనచో నీపాటి కింటికిఁ జిచ్చుపెట్టి లేచిపోవును.

బ్రాహ్మణుఁడు :- అవును. నీ వరుంధతి యంతదానవని నీ కీర్తి స్వర్గలోకములోఁ జెప్పుకొనుచున్నారు. నేను బెట్టెడు బాధలేవియో చెప్పుము.

బ్రాహ్మణి :- చెప్పవలయునా? వినుండు. మీ చేష్టలు రామాయణమంత గ్రంథమగును. రెండుపూటలయందు వంట జేయుట కష్టము. ఒకతేపయే వండి యన్నము రాత్రికి మూతబెట్టెదనన్న నేమంటిరో జ్ఞాపక మున్నదియా?

బ్రాహ్మణుఁడు :- ఏమంటినో నీవే చెప్పుము.

బ్రాహ్మణి : నాకు నియమ మున్నది. మధ్యాహ్న పదార్థములు రాత్రి భుజించనని చెప్పలేదా?

బ్రాహ్మణుఁడు :- సరేఁ ఇదియొక నేరమా? మరియొకటి చెప్పుము.

బ్రాహ్మణి :- నాఁడు తలకాయ నొప్పచుండఁ బాధి చేయలేక మీ హితునిచి యిల్లలికి నీళ్ళుదెచ్చి వంటచేయమనిన నేమంటిరి?

బ్రాహ్మణుఁడు :- అదియు నీవే చెప్పుము.

బ్రాహ్మణి :- ఆవల నార్త్విజ్యమునకుఁ బోవలయును. యజ్ఞము జరుగుచున్నది. అని నిలువక పరుగెత్త లేదా? మీరు మరచిన నేను మరతునా? ఒక్కనాటికే మీ కింత కష్టముగానుండ నెల్ల కాలము నేనుమాత్రము సేయఁగలనా?

బ్రాహ్మణుఁడు :- ఇది యొకతప్పా? ఇంకొకటి చెప్పుము?

బ్రాహ్మణి :- వేసవే లునవి. చెప్పిన లాభయేమి? మీ ప్రకృతి యప్పటికిని మారదుగదా? అల్లనాడు పొయ్యిలక మనిసంకనే కదా మూడుచుట్లు మూతి ముడుచుకొని పాఱ్పుంటిరి. వాదులు మానిన వాతలు మానునా! నే నింటనే పెట్టిపుట్టితిని. ఆ సోమిదేవి శరత్తుం జూడుఁడు. దాసిం గూర్చుండఁబెట్టి యింటి చాకిరి యంతయు నాతఁడే చేయును. రాత్రులు కాళ్ళు పిసిగి మరియు స్నానపోవునఁట. దాని యదృష్టమది నా యదృష్టము.

బ్రాహ్మణుఁడు :- ఓహో? నీ కెంత యూహ యున్నది. నేనుగూడ నట్లు చేయుదునులే. పోనిమ్ము. ఆ గౌతమలు నిమ్మళ విమర్శింతము. పెద్దన్న కొడుకుమాట యేమి చెప్పెదవు?

బ్రాహ్మణి :- వాకిటికివచ్చిన యతిథికైన నుత్తునుగాని పెద్దన్న కొడుకున నీయను.

బ్రాహ్మణుఁడు :- పోనిమ్ము. నీ యిష్టము వచ్చినట్లు చేయుము. అని మాటాడుకొనుచు సంతలో నిద్రవోయిరి.

ఆ సంవాదమంతయుఁ గౌశికుఁడు చెలియొగ్గివిని సంతోషింపుచు నెకువ

జామున లేచి స్నానముఁజేసి యొడలెల్ల విభూతిరేఖలు మెరయఁ బరమ శ్రోత్రియుండువోలె నొప్పుచు గర్గముని యిల్లెక్కడనని యక్కడక్కడ నడుగుచు వచ్చి పిచ్చి తుదకుఁ గర్గునింగాంచి సాదరముగాఁ జూచుచు అయ్యా! గర్గముఁడవు నీవేనా? పెద్దదూరమునుండి మీ యనుగ్రహమును సన్నును వెదకికొనుచు వచ్చితిని. నిన్నుఁ గాంచితిని. కృతకృత్యుండనైతినని పలికిన విని యాతర్గముఁడు విస్మయఁ పడుచు వసి కతిథిసత్కారములు నిర్చి సుఖోపవిష్టుఁడైయున్న యా పూజ్యునకు నమస్కరించుచు నిట్లనియె. అయ్యా! నేను గర్గుఁడనే! నా పేరు మా గ్రామము పేరును స్మరించుచు వెదకి యింతదూరము రానేల? మీ రూపము వడు తేజోవంతముగాఁ గనంబడుచున్నది. ఈ యల్పునిపై మీ యట్టివారి కంత యనుగ్రహము కలుగుటకుఁ గారణము వినఁగోరుచున్నాను. అని యెంతయో వినయముతో నడిగిన నా కౌశికుం డిట్లనియె.

పెండ్లి చేయవలసిన పుత్రిక నీకుఁ గలదా? లేదా! నా మాటఁ జెప్పుము. పిమ్మట నీ కుత్తరముఁ జెప్పెదు ననుటయు ఆ! యున్నదని పలికెను. అట్లయిన నిక? సందియములేదు. వినుము నేను పశ్చిమదేశ వాసుఁడను. నా పేరు కౌశికుఁ డందురు నేనుఁ జిన్నతనములో వేదశాస్త్రములఁ జదివితిని. రామాయణములోఁ గౌశికునిచరిత్రము జదివి తపంబున నెట్టికార్యము సఫలమగునని నిశ్చయించి యుత్తరకురు దేశమున కరిగి యిరువదియేండ్లు మహారణ్యములో నివసించి కందమూలంబులం దినుచు నిరువదియేండ్లు ఘోరతపముఁ గావించితిని. నా తపమునకు మెచ్చికొనుచు శంకరుఁడు ప్రత్యక్షమై నీకేమి కావలయునని యడిగిన సప్రియముగా నా నోటినుండి చక్రవర్తి యగు కొడుకు కలుగవలయునని వాక్కు వెడలినది.

నా మాటవిని చంద్రచూడుఁడు మందహాసముఁ గావించుచు ద్రవిడ దేశములోఁ దామ్రచూడమను నగరము గలదు. అందు గర్గుఁడను శ్రోత్రియుఁడు కాపురము చేయుచున్నాఁడు. వాని పుత్రిక వివాహయోగ్యమై యున్నది. నా మాటగాఁజెప్పి యా కన్నియ నడుగుము. వాడు నీకిచ్చి పెండ్లి సేయుదురు. ఆ బాలికకు సార్వభౌముం డుదయింపఁ గలఁడు. అంతటిమహిమ గల పట్టి కట్టి యున్నది. దానంబట్టి నీ కోరిక సిద్ధింపఁ గలదు. వేగముగ పెండ్లియైన వత్సరములోనే నీకుఁ గొమరుఁ డుదయించునని యానతిచ్చిన విని నేను గోరిన కోరికఁ దలంచుకొని నాకు నేన నిందించుకొనుచు నిట్లంటిని.

దేవా! సకల బ్రహ్మాండములకు హేతుభూతుండవగు నీవు ప్రత్యక్షమై నాకు ముక్తిసామ్రాజ్య మీయ గావున నేనునన్ను బుద్ధిచే ప్రసాదమున కోరికల్ల దుష్పూరములైన గోరికలు ... పుత్రులఁ బడయుట కాదు. నాకు మోక్షమిమ్ము. పుత్రుఁ డక్కర ... గోరినను యిం ప్రార్థించిన ననుమతింపక గంగాధరుండు వీ...

పోయెను. ఆ విప్రపుత్రిక కడు సులక్షణురాలు. కాలిలో శంఖచక్రములు లున్నవి. దానివలన నన్నికోరికలు తీరఁగలవని పలుకుచునే యంతర్ధానము నొందెను.

నే నప్పు డేమిచేయుటకుం దోచక మీ యగ్రహారము పేరును మీపేరును వర్ణించుకొనుచు నట గదలి తిరిగి తిరిగి నేటికి మీ యూరు చేరితిని. మిమ్ముఁ బొడగంటి నిదియే నా వృత్తాంతమని యాకథయంతయుం జెప్పెను.

అప్పుడు కర్దముఁ డుప్పొంగుచు భార్యను బిలచి సాధ్వీ! నీ మాటలన్నియు బూటకములని పాటించితినిగాని సత్యములే యైనవి. అమ్మాయికి సార్వభౌముఁ డగు కొడుకు పుట్టునని శంకరులే యానతిచ్చిరఁట వింటివా? అన్నన్నా! హయగ్రీవ సోమయాజి యింత నిదర్శనముగాఁ జెప్పునని యెన్నఁడు నెరుంగనే. అని మెచ్చుచు భార్య కావృత్తాంతమంతయుఁ జెప్పెను.

ఆ యిల్లాలు తన మనుమఁ డప్పుడే చక్రవర్తి యైనట్లుఁ బొంగుచు మీరు నా మాటలన్నియుఁ బూటకములుగనే తోఁచును. ఇప్పుడైన నమ్మితిరా? అమ్మాయి కాలిలో శంఖచక్రములున్నవి. చూడుఁడని నాఁడు జెప్పినమాట జ్ఞాపకమున్నదియా? కాళ్లు పగిలి యిట్లున్నవి. బీటలుగాని చిహ్నములుకావని మీ రనలేదా? నన్నును పెద్దనుజూచిన మీ కొకప్పు డిష్టమున్నదియా? యని యెత్తి పొడుచుటయు నతఁడు పోనిమ్ము. నీ మాటలన్నియు నమ్మితిని. ఇఁక ముందరికార్యము చూడుము. మన పిల్ల నీతని కీయవలసినదేనాయని యడిగిన నామె యిట్లనియె

దాని యౌన్నత్యము చూడలేక మీ కిష్టముకాకున్న లేకపోవచ్చునుంగాని నాకేల యభిమతము కాకుండెడిది. ఇన్ని దినము లాపినది యిందులకే కాదా? ఇప్పుడు శీఘ్రముగాఁ బెండ్లి చేయఁదగినదియే యని పలికెను. శంకరుఁడు పంపె ననియుఁ దన పుత్రికకుఁ జక్రవర్తి పుట్టునను సంతోషమేకాని యా వార్త నిజమా? దబ్బరా యను విషయ మించుకయుఁ దలంచినదికాదు.

ఆ దంపతులు పొందెడు సంతసముఁ జూచి కౌశికుఁడు దాపునకువచ్చి మీతో నొండు చెప్పమరచితిని. నా వివాహమైన తరువాతగాని యీ రహస్య మొరుల కెరింగింపరాదని శంకరులు నుడివి యున్నారు. మీరు తొందరపడి యిప్పటి వట్టనైన నీ మాట వెల్లడింతురు సుమీ! ప్రమాదము జరుగఁగలదు అనుటయు నా యిల్లా లిట్లనియె.

అవును. ఆ మాటయు నిజమే! మా యిరుగుపొరుగువారలే మమ్ముఁ జూచి యోర్వలేకున్నారు. ఈ మాట తెలిసినఁ గన్నుల నిప్పులు గ్రక్కుకొని కార్యముఁ జెరపఁ గలరు. ఈ నడుమ రెండు మూడు సంబంధములు వారి మూలముననే తిరిగిపోయినవి. ఎవ్వనికిఁ దెలియకుండ రహస్యముగా జరిగించుటయే యుచితము. శంకరులు సర్వాంతర్యాములు గనుకనే యిట్లని యానతియు

గ్రహించి యట్లానతిచ్చిరి. వారి యాజ్ఞవడువునసే కావింతమని పలికి మగని చేతనే పంచాంగముఁ జూపించి యమ్మరునాఁడే ముహూర్తము నిశ్చయింపఁ జేసినది.

ఆ రాత్రియే తలయంటి పెండ్లికూతుం జేసి పెండ్లికొమరునికిని రహస్యముగా దలయంటి యలంకారములుంచి యా రాత్రి యెవ్వరినో నలువురఁ బారులఁ బిలిచి గుడితోఁ బెండ్లిఁ గావించిరి. మంగళసూత్రము గట్టువరకు నే విఘ్నము వచ్చునోయని యా దంపతులు వేఁచుచునే యున్నారు. మూడుముళ్ళు పడినవెంటనే యానందభరితులై తమ్ముఁ గృతకృత్యులుగాఁ దలంచుకొనిరి. ఆ పెండ్లికి దగ్గర చుట్టములనైనను బిలువలేదు. నాలుగవ దివసమునకుఁ గర్గముని యత్తగారువచ్చి యా వృత్తాంతమువిని గుండెలు బాదుకొనుచు నిట్లు కూఁతురుతో సంభాషించినది.

తల్లి :- అయ్యో! అయ్యో! ఇది యేమిపాపము? ఇన్నినాళ్ళు వెదకి బంగారమువంటి పిల్లను నిర్భాగ్యున కిచ్చితిరేల? ఇది నీ యాలోచనయా?

కూతురు :- బిగ్గరగా మాట్లాడకుము. ఆయన వాకిటిలో నున్నాఁడు. వినెనేని కోపించును. పిల్లను మా యింటికిఁ బంపడు. లోపమేమి యున్నది? ఇరువురము నాలోచించియే చేసితిమి?

తల్లి :- వానియం దేగుణముఁ జూచి యిచ్చితివి? ప్రాయమా! నలువది యేండ్లు దాటినవి. చదువా సున్న. ధనమెట్టిదో యెఱుఁగడు. గుణము విచారింపక దొంగలకు నొజ్జయఁట జూదరులకు విటులకు మొనగాఁడట.

కూతురు :- నీకీ దుర్బోధ యెవ్వరు కావించిరి ఆయన మహా తపశ్శాలి సుమీ? శపింపఁగలఁడు. నోటికి వచ్చినట్లు మాట్లాడుచున్నావు.

తల్లి :- వీనిగురించి యీ గ్రామమంతయు నల్లకల్లోలముగా జెప్పుకొనుచున్నారు. నీ నోటికి వెఱచి నీయొద్ద నెవ్వరును మాటాడరు. వీఁ డుత్తరదేశములోఁ బరవాసముఁజేసి పెక్కు నీచకార్యములఁ గావించెనట.

కూతురు :- ఆమాట నీతోఁ జెప్పిన గడుసుతొత్తుకొడు కెవ్వఁడో చెప్పుము. జుట్టుపట్టుకొని యడిగెదను. మాకు మంచి సంబంధము వచ్చినదని యీ యూరువా రందరు నేడ్చుచున్నారు. వారి మాటలు నమ్మి మమ్ము మందలించుచున్నావు.

తల్లి :- ఊరివారి నిందించెద వేమిటికి? వారు నీ యైశ్వర్యముఁ జూచి యోర్వలేకపోయిరి కాబోలు! వారి మాట లట్లుంచి నీ యల్లునికిఁ గల యాస్తియేదియో చూపుము.

కూతురు : ఉన్నదేదియో యున్నది. ఈ ప్రశ్న నీ కేమిటికి?

తల్లి :- వాఁడు మిమ్ము మోసముచేసి రత్నమువంటి పిల్లను హరించెను. అయ్యో! నేనేమి చేయుదును. (అని దుఃఖించుచున్నది)

మాతుస :- ఇందులకు నీవు విచారింప నక్కరలేదు. పిమ్మట నీవే యాశ్చర్యపడెదవు.

వర్ణి :- అవియేమియో వెళ్ళఁగక్క రాదా ? దాచినలాభమేమి ?

మాతుస :- నీ మనుమరాలి కాలిలో నేమియున్నదియో చూచికొనుము. పిల్లా ! నీ కాలు నీ యవ్వకును జూపుము. (అని పెండ్లికూఁతురుతోఁ జెప్పుచున్నది.)

వర్ణి :- (చూచి) కాలిలోనేమి యున్నది. దుమ్ము ధూళి యున్నది.

మాతుస :- తిట్టక — నా మాట మెల్లగా వినుచున్న యంత నంతయుఁ జెప్పెదను వినుము. దీనికి జక్రవర్తి యగు కుమారుఁడు పుట్టగలఁడు. శంకరుఁడతని కట్టి వరమిచ్చెనని యా కథ యంతయుఁ జెప్పినది.

అప్పుడా వృద్ధ మరియు నురము బాదుకొనుచు అయ్యో ! అయ్యో ! ఆ మాయలతొత్తు కొడుకుమాట మీ రేల నమ్మితిరే ? వాఁడెక్కడ ? తపమెక్కడ ? శంకరుడెక్కడ ? ప్రత్యక్ష మెక్కడ ? అక్కటా ! ఎట్టిప్రాఁహముఁ బన్నెను. మీరు గాక యీ కల్పన మెవ్వరైన నమ్ముదురా ? పిల్ల గొంతును గోసితిరి. మీకి సంతానము కలుగునా ? రోగముఁ పుట్టదుఁట ఛీ ! ఛీ ! అందులకే యీ యగ్రహారములో వా రందరు మీ కథ ప్రహసనము లాగునఁ జెప్పుకొనుచున్నారు. శంకరుఁడు కనఁబడినందులకు నిదర్శన మేదియేని జూపింప మనుము అప్పుడు నమ్మవచ్చును. అని యూరక వగచుచుఁ బెండ్లి కూఁతు నెత్తుకొని ముద్దుకొనఁ దొడంగినది. మాఁతుసు తెల తెలఁ బోవుచుండెను. ఇంతలోఁ గర్భముఁడుపచ్చి యత్త గారి విచారమువిని కోపమునం జేసి నీకు నీశ్వరుఁడు గనంబడెనంటివిగదా ? దృష్టాంత మేమని యడిగిన నతం డాయు వేళ్ళు చూపుటయు నందలి భావమేమన పుడు నీవ నారుమాసములకు నా మహిమఁ జూపఁగలనని సూచించెను.

అప్పుడు మిగిలిన కార్యమునకు వగచుట నిరర్థకమని తలఁచి క్రమముగా విరక్తి నొందిరి. ఆరుమాసములైన వెనుక వాని దుశ్చేష్టితము లన్నియు వెల్లడి యైనవి. ఆ దంపతులు నెత్తి మొత్తుకొనుచు లోలోపల దుఃఖించుచుఁ గొన్ని కొన్ని యూరులకుం దెలియనీయక వాని నుత్తముఁడేయని పొగడుచు వాని మూలమున బంధువుల కందరకు విరోధులైరి. కొన్ని నెలల కా చిన్నది యాదేయుటయు నప్పుడు పునస్సంధాన మహోత్సవముఁ గావించిరి. వెంటనే చికిత్సోత్సవముగూడఁ జేయ వలసి వచ్చినది.

మఱికొంత కాలమునకుఁ గొమరుం డుదయించుటయు వానికిఁ జక్రవర్తియని పేరు పెట్టిరి. రాజ్యమేదియని మామగారడిగినఁ గొంతకుఁ దెవ్వనియింటికి వాఁడే చక్రవర్తి. రాజ్యమునతోఁ బనిలేదని యుత్తరమును జెప్పెను. మరియు నప్పురేని నీ శంకరుఁ డేమి యిచ్చెనని యడిగినప్పుడు వారమ్మలవలె దైవములుగూడ మాయలు

నేస్తుకొనుచున్నారు. శంకరుఁడు నన్ను మోసముఁ జేసెనని నిందించుచుండును. కావున నో భూసురుఁడా! నీ వా కౌశికునివలె మోసము వన్నుకొని వచ్చితివేమో యెవ్వఁ డెఱుఁగును? మే మట్టి మాయలం జిక్కువారము కాము. నీ దారి నీవు పొమ్ము. మా పిల్ల నీయము. అదియునుంగాక —

శ్లో. వర్ణం సితం శిరసి వీక్ష్య శిరోరుహాణాం
స్థానం జరాపరిభవస్య తదా పుమాంసం
ఆరోపితాస్థిశకలం పరిహృత్య యాంతి
చండాలకూపమివ దూరతరం తరుణ్యః.

అని యెఱింగించువరకు వేళ యతిక్రమించినది. తరువాత కథ తదనంతరావసథంబున నిట్లని చెప్పం దొడంగెను.

డెబ్బది ఏడవ మజిలీ

కరభశరభుల కథ

శరభుఁడు :- కరభా! నిన్న నా పరదేశ బ్రాహ్మణునితోఁ దలుపు వైచికొని మన నాయనగా రేదియో ముచ్చటించిరి. ఆ రహస్యముఁ దెలిసికొంటివా?

కరభుఁడు :- వారు రహస్యముగా మాట్లాడుకొన్న విషయము మన కెట్లు తెలియఁబడును?

శరభుఁడు :- మనల దూరమునకుఁ బొమ్మని నంత నేదియో వింత యుండక పోదని తలంచి రహస్యముగా నటుకపైఁ జేరి వారి యేకాంతాలాపము నాలకించితిని.

కరభుఁడు :- అందలి విశేషములేమి?

శరభుఁడు :- ఆ బ్రాహ్మణుఁడు పెద్దకాలము తపముఁజేసి యింద్రజాలము పరకాయప్రవేశము అను విద్యలు రెండు సంపాదించి యంతలో దంతభగ్న మగుట నది ప్రసాదింపమి సంతానాపేక్షఁ బెండ్లి యాడఁ దలంచి గురుపుత్రిక సావిత్రినిమ్మని యాచించెను.

కరభుఁడు :- అందులకు నాయన యేమనిరి?

శరభుఁడు :- కౌశికుఁడను బ్రాహ్మణునికథఁ జెప్పి నీవు మిగుల వృద్ధుండవు. నీకుఁ బిల్ల నియ్యనని చెప్పిరి.

కరభుఁడు :- తరువాత తరువాత.

శరభుఁడు :- అతఁడు సిగ్గుపడి మఱుమాటఁ బలుకక యిప్పుడే యీ యూరు విడిచి మరియొకయూరికిం బోయెను.

కరభుఁడు :- పోవుగాక మనకేమి.

శరభుఁడు :- మన మెన్నియేండ్లు దిరిగినను నాపశబ్దమైన తిన్నగారాదు.

మన బుద్ధులు బంతబుద్ధులు. ఈ చదువు తుదముట్టినదికాదు. మన మా బ్రాహ్మణు నాశ్రయించి శుశ్రూషఁ జేసి యెట్లో యా విద్యల నుపదేశముఁ బొందితిమేని చాల ద్రవ్యము సంపాదింపఁగలము.

కరభుఁడు :- ఆ పాపఁడు మన కా విద్యల నేమిటి కిచ్చును ?

శరభుడు :- ఇయ్యకేమి చేసికొనును. వానికిఁ బెండ్లి యీ జన్మము నకు గాదు.

కరభుఁడు :- అట్లయిన మంచిదే. కూడదిరిగి యాశ్రయింతము. ఆ రెంటిలో నొకదాని నిర్ణయనము జాలు.

శరభుఁడు :- సీ ! సీ ! ఈ విద్యాగ్రహణభేద మెవ్వఁ డనభవింపఁ గఁడు. ఏపనికైనను నా మది ముందడుఁ గిడుచుండుసుగాని చదువనిన శిరోభారము రాక మానదు.

కరభుఁడు :- అవును నాకును నట్లేవచ్చును.

శరభుఁడు :- అందులకే మన కిరువురకు జత కలిగినది. మఱియు గురువుగారి శుశ్రూష కడు కష్టముగా నున్నది. ఈ యేడు సావిత్రికి వివాహముఁ జేయఁగలఁడు. అప్పుడు మనచేత పశువులచేతం బోలె పనులు చేయించును. ఈ రేయిఁ జెప్పకుండఁ బారిపోయి యా కామ్యగీవుని గలసికొందము.

అని యిరువురు నాలోచించుకొని నాఁటిరేయి గృహము వెడలి కరభ శరభులను విద్యార్థు లిరువురు రెండుమూడు పయనములలోఁ గామ్యగీవుని గలసికొనిరి. గామ్యగీవుఁడు వారిం జూచి గురుతుపట్టి ఓహో ! మీరు భట్టపాదుని శిష్యులుకారా ? ఇక్కడి కేమిటికి వచ్చితిరి ? న న్నాయన తీసికొని రమ్మని పంపెనా యేమి అని తొందరగా నడిగిన వాండ్రు నవ్వుచు నిట్లనిరి.

మహాత్మా ! నీవు వచ్చిన తరువాత భట్టపాదునకు భార్యకు నీ వివాహము విషయమై చాల వివాదము కలిగినది. ఆమె యొప్పుకొన్నదికాదు. మేముఁగూడ నిన్నుగురించి తగవులాడి విరోధుల మైతిమి. అందు నిలువక నీయొద్దఁ జదువ వలయునని లేచివచ్చితిమి. నీవు మాకు విద్యాదానముఁ గావింపుము. నీకుఁ బెండ్లి చేయు భారము మాది అని యిరువురు గురుపుటయు నతం డిట్లనియె.

వత్సలారా ! మీ యొద్ద దాచనేల ? నా కే విద్యయురాదు. నే నేమియుం జదువలేదు. మీరు మరియొకరియొద్దకుం బోయి చదువుకొనుడు అని పలుకుటయు వాండ్రు మరల నిట్లనిరి. ఆర్యా ! మీరు మాకుఁ జదువు చెప్పకపోయినను సరే మీ వెనువెంటఁ దిరిగి మీకు రెండు మాసము లలోఁ బెండ్లి చేయక తీరదు. మేమా గురు పత్నితో నట్లు శపథముఁజేసి బయలుదేరి వచ్చితిమి. చూడు మా సామర్థ్యమని పలికి యతని కెంతేని సంతోషముఁ గలుగఁజేసిరి. అతండు వారిని శిష్యులుగా నంగీకరించిరి వెంటఁ బెట్టుకొని త్రిప్పుచుండెను. మ వ్వారు దేశాటనముఁ జేయు

చుండిరి. ఎక్కడనైన వివాహయోగ్యమగు కన్య కాన్పించినపుడు దాని తల్లిదండ్రులకడఁ గామగ్రీవుండు మహేంద్రుడు వంటివాఁడని పొగడుచుందురు. వారి పరోక్షమున నితండు కడు వృద్ధుఁడు. పెండ్లి చేసుమని మమ్ముఁ బంపుచున్నాఁడు. విత్తమున కాసపడి మీరికఁ బిల్లనెవ్వరిత్తురని పలుకుచుందురు.

అట్లు గొంతకాలము దేశములు తిరిగిరి. కామగ్రీవునకు వివాహమైనది కాదు. శరభ కరభుల యభిలాషలే తీరినవి. అతనికిఁ బ్రాణోత్క్రమణసమయంబు వచ్చినపు డికఁ బెండ్లి కాదని నిశ్చయించి కామగ్రీవుఁడా విద్యలు రెండు చెరియొకటియు నుపదేశించి ప్రాణములను వదలెను.

అట్లు శరభ కరభులు కామగ్రీవునివలన నా విద్యలు గ్రహించి యతని యపర సంస్కారముఁ గావించి యొండొరు లిట్లు నియమముఁ జేసికొనిరి. శరభా! నీ కింద్రజాలము నాకుఁ బరకాయ ప్రవేశవిద్యయు నుపదేశించెగదా! మొదటినుండియు నా కింద్రజాలమునం దభీష్ట ముండునది. మన యిరువుర మెవ్వరి విద్యలవలన లాభము వచ్చినను సమముగాఁ బంచుకొనవలసినదియేగదా! నాకు దానియం దభిలాషగా నున్నది. నా విద్య నీ కిచ్చెద. నీవిద్య నాకిమ్మని కోరిన శరభుం డనుమోదించుచు నతని వలనఁ బరకాయ ప్రవేశవిద్యను గ్రహించి తన విద్య వాని కుపదేశించెను.

అప్పుడు వాండ్రు పరమసంతోషముతోఁ దిరుగుచు నొకనాఁ డొక పట్టణమునకుఁ బోయి తమ యింద్రజాల ప్రభావముఁ జూపి యా భూపతి నొప్పింపఁ దలచిరి కాని యారేడస్వస్థుండైయున్న కతంబున వినోదముఁ జూప నవసరము కలిగినదికాదు. అప్పుడు శరభుఁడు అయ్యో! ఈ రాజు రోగపీడితుఁడై యున్నవాడు. రెండు మూడు దినములలోఁ గడతేరగలఁడు. అప్పుడు వీఁ డాతని దేహములోఁ బ్రవేశించి రాజ్యమేలును. నా యింద్రజాల మేమిఁ జేయుదును? గురుఁ డుపదేశించిన విద్య నిష్కారణము వానిపాలుఁ జేసితిని. నా వంటి పసత మిందైన గలఁడా?

కరభా! గురుఁడు మన కే యభిప్రాయముతో నీ విద్యలని చ్చె నట్లే యుంచవలయుంగాని మార్చికొనరాదు. మనము తప్పుపని చేసితిమి. అది గురుద్రోహమగును. కావున నావిద్య నాకిమ్ము. నీవిద్య నీ కిచ్చెదనని పలుకుటయు నతఁ డట్టిదిగా నిశ్చయించి వానివలన నింద్రజాలము విద్య గ్రహించి తనయొద్దనున్న విద్య వానికిచ్చి వేసెను.

ఇంతలో రాజభటులు వారిని వెదకికొనుచు వచ్చి మా రేనికి రోగము కుదిరినది వినోదములు చూడవలయునని కోరుచున్నాఁడు. మీ యింద్రజాలవిద్య నెరుఁగుదు [illegible] చూపింపుమని పిలిచిరి. ఆ మాటవిని శరభుఁడు ఛీ! ఛీ! నేను [illegible] రాజు బ్రతికెనట. వినోదములు చూచునఁట. ఇప్పుడు [illegible] మహాపాపము కాఁగలదు. నా పరకాయవిద్య నేమి జేయుదును. ఇంతలోఁ

బొందరపడితినని పశ్చాత్తాపముఁ జెందుచుండెను. శరభుఁ డా యింద్రజాలమున నన్ని యనేకచిత్రములు చూపించి జనుల నాశ్చర్య నివశులం జేయుచుఁ జాల ధనము సంపాదించి సగము శరభునికిఁ బంచిపెట్టెను. శరభునికి మనోవ్యాధి బలియఁ జొచ్చినది అన్నన్నా! ఈ జాలము చేతిలోనుండినచో నత్యము పలకోలదిఁ ధనము సంపాదింపవచ్చును. అతండు తెలియక మొదట నాకిచ్చెను. నేను మూర్ఖుడనై వచ్చిన లక్ష్మిని జేతులతోఁ ద్రోసివేసితిని. ఇప్పుడిమ్మని యడిగిన వాఁ డిచ్చునా? అయినను గోరి చూచెదంగాక యని యాలోచించుకొని శరభుఁడు మెల్లగా వానియొద్ద కరిగి మిత్రమా! నీవు నామాట చెల్లించుచు నే నడిగినంత రెండుసారులు విద్యల మార్చితివి. ఇక గడపటిమాట నొకటి యడుగఁదలంచుకొంటిని. ఇదిగాక మరి యెన్నఁడును నేను గోరినను మార్చవద్దు. నా కింద్రజాలమునందు వేడుక తీరినదికాదు. దాని నిత్తువే? యని యడిగిన శరభుండు దీనికొరకింత మనవియేల? నా కేదియైన నొకటియే. కావలసినం దీసికొమ్మని నిష్కపటముగా నుత్తరముఁ జెప్పెను.

అప్పుడు శరభునకు దురాలోచన కలిగి యట్లయిన నీ విద్య తొలుత నాకిమ్ము. పిమ్మట నా విద్య నీకిచ్చెదను. ఇంతకుమున్ను రెండుతేపలు ముందు నేనే యిచ్చితినికదాయని పలికిన నతం డనుమానముఁ జెందుచు నీ మార్పులకు నీవే మూలము గనుక ముందు నీవే విద్య నీయవలయునని యుక్తిఁ జెప్పెను. అప్పుడు శరభుఁడు నా విద్య నా కీయనిచో నే నేమి సేయవలయునో చెప్పుమని యడిగిన శరభుండు మూఢుఁడా! నీకీబుద్ధి యెప్పుడు పుట్టినది. ఇదివరకు రెండుమారులు నటుచేసిన నేమిచేయుదువు? నమ్మకముండిన నిమ్ము లేకున్న మానివేయుము. నా కేమియు నవసరములేదని చెప్పెను. ఇరువురకుఁ బెద్ద సంవాదము జరిగినది. అది పోట్లాట యైనది. అహంకారములు బలిసినవి. క్రమంబున మిత్రులిరువురు శత్రువులైరి. ఒండొరుల వంచించుకొనవలసిన యవకాశములు వెదకుచుండిరి.

శరభుఁడు వాని విడచిపోవలయునని యెంత ప్రయత్నము చేసినను విడువక శరభుఁడు వెనువెంటనే తిరుగుచుండును.

ఒకనాఁడొక మహారణ్యమునం బడిపోవుచున్నప్పుడు శరభుఁడు జాల ప్రభావమున నొక పట్టణమును సృష్టించెను. అందనేకములైన మేడలును గృహములును రత్నమయములై విరాజిల్లుచున్నది. రాజమార్గములు మనోహర రథాశ్వగజ గోవాహనస్థ విశేషములచే నిండియున్నవి. రాజభటులు సంభ్రమముతోఁ బరుగిడుచు అయ్యా! మీ కేమైన వైద్యము తెలియునా? మా రాజు ప్రాణంబులలబాయ సిద్ధముగా నున్నాడని యడుగుటయు శరభుఁడు మా కేమియుం వైద్యము తెలియదని చెప్పెను. శరభుఁడు శరభుని విడిచి సంతోషముతో వారివెంట రాజభవనమున కరిగెను. అప్పుడే

రాజు శరీరములోనుండి ప్రాణములు లేచిపోయినవి. ఇదియే సమయమని తలంచి శరభుఁడు తన శరీర మెక్కడనో పారవేసి యా రాజశరీరములోఁ బ్రవేశించెను.

అప్పుడు శరభుఁడు వాని శరీరము వెదకి పట్టుకొని యట్టునకుఁ ద్రాళ్లుగట్టి యొక చెట్టునకు దల క్రిందులుగా వ్రేలఁగట్టెను. ఆ జాల మొక దివసముకన్న నిలువదు కావున నా పట్టణ మంతలో మాయమైపోయినది. ఉపాధి నశించినతోడనే శరభుఁడు నిలువలేక తన దేహము వెదకికొని దేహములోఁ బ్రవేశించి తల క్రిందుగా నుండుటకు వగచుచు నేల కురికి యది శరభుఁడు పన్నిన జాలమని తెలిసికొని తన యవమానమును గురించి దుఃఖించుచు నౌరా ! యిది నిజమైన పట్టణమనియు నతఁడు రాజనియుఁ దలంచి మోసపోతిని అన్నన్నా ! ఇంద్రజాలము సత్యములాగే తోచును. అబ్బిన విద్యను గోలుపోయితిని. ఇక వీని వెనువెంట దిరుగరాదు. జాలము తెలియదు, నిజము తెలియదు. దూరముగాఁ బోయి యే మహారాజైనను మృతిబొందిన నతని శరీరముఁ బ్రవేశించెద నింతకన్న నాకు వేరొక తెరవులేదు. అని నిశ్చయించి వానికిఁ దెలియకుండ నచ్చట గదిలి మరియొక దేశమున కరిగెను.

శరభుండును దనజాలము జాగఁనగిన రాజధాని నరయు తలంపుతోఁ దిరుగుచుండెను.

అని యెరింగించి మణిసిద్ధుండు తవ్వలికథ సవ్వలి మజిలీయం దిట్లు చెప్పచుండెను.

డెబ్బది యెనిమిదవ మజిలీ

శంతనుని కథ

అయ్యారే ! ఈ పట్టణ రామణీయకం బెంత వింతగా నున్నది. ఇందలి భవనంబు లన్నియు నింద్రభవనములవలె మెరయుచున్నవిగదా ! దీనిం బ్రత్యక్ష స్వర్గమని చెప్పనొప్పు. ఇట్టి పట్టణమునకును మన దేశమునకును నధి నాయకుండైన మహారాజు పూర్వజన్మంబున నెట్టి తపంబుఁ గావించి యుండునో ! నేనే సత్తమమైన పరకాయప్రవేశవిద్య శరభునకిచ్చి యీ పాడు నింద్రజాల విద్య గ్రహించితిని అందుఁ బొటకట్టు వినోదములన్నియు నొచులకేగాని నా కొక్కటియు నక్కఱబడదు. అందుఁ జూపించు చిత్ర వస్తుజాలమెల్ల నెండమావులవంటివే ! క్షణభంగురము లగుట దీనివలన సంపాదించిన విత్తము క్షణభంగురమే యగుచున్నది. ఈ రాజధానిలో నా విద్యా విచిత్రముఁ జూపి కొంతధనము సంపాదించెదగాక. అని తలంచుచుఁ గరభుం డొకనాఁడు ప్రాతఃకాలమున రత్నాకరమను నగరమున బ్రవేశించి వీధింబడి నడచుచుండెను.

పోవుచుండ నొకచోట నొక గృహద్వారముపై రాజపురోహితుని గృహమని

ప్రాయంబది యున్నది. ఆ విలాసముఁ జూచి కరభుఁడు సంతసించుచు లోనికిం బోయి తాను బరదేశుఁడననియు నా పూట భోజనము పెట్టుమనియు నడిగెను. పురోహితుం డప్పుడింట లేకపోవుటచే నతనితల్లి యీడు నిల్లాలగుట నతిథిపూజ నంగీకరించినది. ఆమె కెనుబదియేండ్లున్నవి. కొడుకులును గోడండ్రును దేవతగా నెంచి పూజించుచుందురు. కావున పనిపాటలులేక యొక తిన్నెమీద గూర్చుండి జపమాలను ద్రిప్పుచుఁ బంచాక్షరీ జపముఁ జేసికొనుచుండును.

ఆ యతిథి యామెయొద్దఁ గూర్చుండి అమ్మా! నీవు కడు యోగ్యురాలవు. అదృష్టవంతురాలవు. అడిగినంతనే భోజనమునకు రమ్మంటివి. ఇప్పటి కాలములో నీపాటి ధర్మపరిపాటిగలవా రుండిరా? అని పొగడుచుఁ గొడుకు లెందరు? కోడండ్రు చెప్పినట్లు విందురా? కూతుండ్రు గలరా? పుత్రుల కేమిపని అని యడిగిన నామె యిట్లనియె. అమ్మా! నాకు ముగ్గురు కొడుకులు. కూతుండ్రు లేరు. మాకు రాజపౌరోహిత్యము కలిగియున్నది. దానంజేసి జీవికకు నేమియుఁ గొఱతలేదు. పెద్దవాఁడు సంతతము రాజసమక్షమున నిలిచి తిథివార నక్షత్ర గ్రహచార విశేషంబులం దెలుపుచుండును. రెండవవాఁడు తన్మంత్రుల నాశ్రయించును. మూఁడవవాఁడు రాజపత్నియొద్ద బంచాంగముఁ జెప్పుచుండును. ముగ్గురు రెండుపూటలయందును నగరున కరుగుచుందురు. వచ్చువేళయైనది. నా కే కొరంతయు లేదని తన వృత్తాంత మంతయుం జెప్పినది. అంతలోఁ గొడుకులు ముగ్గురు కోటలోనుండి వచ్చి తల్లికి నమస్కరించిరి. తల్లి దీవించుచు వత్సలారా! నగరు విశేషము లేమి? రాజు కుశలియై యున్నవాఁడా? రాజపత్నికి క్షేమమా అని యడిగిన పెద్దవాఁ డిట్లనియె.

అమ్మా! మనరాజు నాటినుండియు విపరీత బుద్ధియై యుండెను. మునుపటి ధర్మగుణ మొక్కటియును లేదు. పంచాంగము చెప్పనక్కరలేదఁట. తానే చూచుకొనునఁట. అయినదియేదో దాచెనవి. భార్య తనయొద్దకు వచ్చినది కాదని మిగులఁ గోపించుచు నిప్పు తొక్క పెండ్లి కూతుం బూనుమని నాకు నియమించెను. మాట కడ్డుఁ జెప్పినవారి శిక్షింపు చున్నాఁడు. ఈ రాజునొద్ద గొల్వుఁ జేయుట కష్టముగా నున్నదని పెద్దవాఁడు చెప్పెను.

అప్పుడు రెండవవాఁడు తల్లీ! మంత్రులు న్యాయంబగు రాజు దుర్వృత్తముల గురించి విచారించుచున్నవారు. నాఁడు రాజు సమసినంత నతని దేహములోఁ బరకాయ ప్రవేశ విద్యానిపుణుఁ డగు నీచుఁ డెవ్వఁడో ప్రవేశించెనని ముఖ్యమంత్రి వాదించుచున్నవాఁడు. అని రెండవ కుమారుఁడు చెప్పుటయు విని తల్లి మూఁడవ కొడుకువంకఁ జూచి నాయనా! రాజపత్ని మిగుల ధర్మాత్మురాలు. పతి దుర్వృత్తముల గురించి యేమను చున్నదని యడిగిన నతం డిట్లనియె.

అంబా! ఆమెకుఁ బతియొద్ద కరుగవలయునని లేదట. ఎన్నిసార్లు

పిలిపించినను బోయినదికాదు. పతి నాఁడే మృతినొందె ననియు దాను విధవననియుం జెప్పుచున్నది. ఇప్పుడు రాజు మరలఁ బెండ్లి యాడునని సంతసించుచున్నది. భర్త కూఁతు పెండ్లి మాటఁ దలపెట్టక తన పెండ్లి మాటయే ముచ్చటించుచుండెనని విని పరితపించుచున్నది. అని ముచ్చరు కోటలోని విశేషముల నుడివిరి.

శరభుఁ డా మాటలన్నియును విని వారిం బలకరించి పరిచయముఁ గలుగ జేసికొని యిట్లనియె. అన్నలారా! మీ రాజువిషయమై మీరు పరిపరి గతులఁ బలుకుచున్నారు. అతని వృత్తాంతము సాంతము నే నెరుంగుదును. మీ రాజు నాఁడే మృతిఁబొందెను. శరభుఁడను వాఁడు పరకాయ ప్రవేశముఁ జేసి యిట్టి కృత్యముల గావించుచున్నవాఁడు. అని తన కథయు నాని కథయు నామూలాగ్రముగా వక్కాణించెను.

అంతలో భోజనసమయ మగుటయు వారెల్ల నింటిలోనికింబోయి తృప్తిగా భుజించిరి. శరభుని చరిత్రమును విని పెద్దవాఁడు శంతనుఁడనువాఁడు రహస్య స్థలమునకు శరభుని తీసికొనిపోయి మిత్రమా! నీవు కొన్ని దినములు మా యింటిలో నుండవలయును. ఈ రాజు తనకుఁ దగిన కన్యకం దీసికొని రమ్మనమని వేపుచున్నవాఁడు. దీని కెద్దియేని యుపాయముఁ జెప్పుము. అని అడిగిన సంతసించుచు శరభుం డిట్లనియె. అన్నా! నీ వెందులకు వెరవకుము. ఇంద్రజాల మహిమంబున నీ రాజును బరిభవింతము గాక. అని చేయఁదగిన కృత్యము లన్నియు బోధించెను.

అప్పుడు శంతనుండు మిక్కిలి సంతసించుచు నాలుగుదినములు జాగుచేసి మరల రాజునొద్దకరుగుటయు నా రత్నాకరుఁడు శంతనా! పెండ్లికూఁతుం దీసికొని వచ్చితివా? లేదా అని యడిగెను. దేవా! దేవర సంకల్పము రిత్త పోవునదియా? అది మనుష్యకాంత కాదు? అప్సరసగావలయును. ఒక చిన్నది మన నగరమునకు వచ్చియున్నది. స్వయంవరమున నా యంతట పతిని వరించునట. తగిన వరుఁడు దొరకొనమి దేశములు తిరుగుచు నిటకు వచ్చినది. ఇప్పుడు బాహ్యోద్యానవనములో నున్నది. దేవరఁజూచి వరింపక మానదు అని యా మూఢుని మనస్సు రంజింపఁ జేసెను.

రత్నాకరుఁడు మిగుల సంతోషింపుచు నయ్యంగనఁ జూపుమని కోరుకొనుటయు నాటి సాయంకాలమున నేకాంతముగా నా ధరాకాంతుని వెంటఁబెట్టుకొని శంతనుం డయ్యుపవనమున కరిగెను. శరభుం డంతకుమున్న తన యింద్రజాల మహిమంబున నద్భుత పుష్పవనాదులఁ గల్పించియున్న వాఁడు గావున నా భూవల్లభుం డా పూఁదోఁట విశేషములఁ గాంచి పులకాంకిత శరీరుండై శంతనా! ఈ వింతవన మెప్పటిది? అక్కాంత యెందున్నది? అని యడుగుచుండ నతఁడు సర్వేశు [illegible] క్రొత్త [illegible] తిరా యేమి? పెక్కుసారులీ తోటలోనికి మనము వచ్చియుంటిమి. [illegible] కాంచనాంగి యయ్యదరింటిలో నుండునని [illegible]

మఱికొంతదూరము దీసికొని పోయెను. అప్పుడా రాజు ఓహో ? మనోహరములైన యీ వన విశేషములు చూచినపైనను క్రొత్త వివలె మోహముం గల్పించు చున్నవి గదా. ఈ వింత నానరం జూడవచ్చును. అక్కాంత జూపింపుము. ఈలోన నీ వనమంతయు నేను జెప్పెదనని యడిగిన శంతనుండు దేవా ! నేనుమాత్రము చూచితినా ? అప్పాపట యెందు విహరించుచున్నదో వెదకవలయునని పలికి మఱికొన్ని పొదరిండ్లు తిరిగి చూచినంత లతాంతములు కోయుచు నొక పొదరింటిలో నా వాల్గంటి కనంబడినది. శంతనుడును నృపతియు దన్మనోహర లోకనసాయకపాతవివశ హృదయులై నేలంబడిపోయిరి. మరికొంతసరికి లేచి చూడ నేమియుం గనంబడినది కాదు. అప్పుడు శంతనుండు రాజు చేయిపట్టుకొని నడిపించుచు దేవా ! ఈ చిన్న దాని సౌందర్య మహిమం జూచితివా మనము మూర్ఛం బోయితిమి. దాని పరిచారికలు కాబోలు నీవలకుం దీసికొనివచ్చి పారవైచిరి. నేటి కింటికిం బోవుదము రండు అని పలుకుచు నతని నంతఃపురమునం బ్రవేశపెట్టి శంతనుం డింటికివచ్చి కరభుం గౌఁగలించుకొనుచు మిత్రమా ! నీ సామర్థ్యమతిం ద్రియముగదా ! అసత్యమన యెఱింగియు నేనును మోహవివశుండనైతి. అని యప్పటికథ యంతయుం జెప్పెను.

కరభుండు మరునాఁడు చేయవలసిన కృత్యములన్నియు శంతనునకు బోధించెను. వాడుక్రప్రకారము మరునాడు శంతనుఁడు రాజాంతఃపురమున కరుగుటయు నరపతి, విరహపరితాపముతో వేగుచు శంతనా ! మరల నయ్యుపవనాంతరమున కరుగవలయు అహా ! ఆ మోహనాంగి దేహము మెఱుపుతీగవలెఁ గన్నులకు మిఱుమిట్లు గొలిపినదికదా ! నేడేమి చేయుదునో తెలియదు. వేళయైనది. లెమ్ము లెమ్ము అని తొందరపెట్టుటయు శంతనుం డా రాజుతోఁగూడ మరల నా యుపవనమున కరిగెను. నాడు క్రొత్త వింత లందుఁ బెక్కులు కనంబడుటఁ జేసి జనపతి శంతనా ? యిది మరియొక వనమాయేమి ? ఈ వింతలకాంతముల నిన్నఁ జూచితిమా ? అని యడుగుటయు దేవా ! మీ మనస్సు వీనియందు బ్రసరింపమిఁపుటచే గురుతు తెలియకున్నది ఇది నిన్నటివనమే యని పలుకుచు మఱికొంత దూరము నడిపించెను. అం దొకమేడ కనంబడినది.

దానింజూచి రాజు చెలికాఁడా ! నిన్న మన మీ మేడఁ జూచితిమా ? నాతో నిన్నటి వనమేయని బొంకెద వేమిటికి ? అనుడు నవ్వుచు శంతనుఁడు అయ్యయ్యో ! మీ బుద్ధి మారినదా యేమి ? ఇది మన క్రీడాసౌధముకాదా ? దేవర యెన్ని పర్యాయములు దీనిలో వసించితిరి. అంతయు మరచిపోయితి రేమిపాపము ? నిన్న నా మూలకుఁ బోలేదుమి కావున నీ సౌధము కనంబడినదికాదు. అని యేమేమో చెప్పి యాతని మనసు చీకాకుపరచెను. అతం డా మాటలనమ్మి అవును జ్ఞాపకము వచ్చినది దీనిలోఁబొల్లి విహరించితిమి. ఆ చిన్నది యీ మేడలో వసించినదా యేమి ? యన్నటుల అని యడిగిన యుండే యా సుందరి యున్నదని చెప్పెను.

శంతనుం డతని నా మేడలోనికిం దీసికొనిపోయెను. ఆ చిన్నదియం దొంగదిలో హంసతూలికాతల్పంబునం బండుకొనియున్నది. ఆ చిగురుబోణిం జూచి రాజు మరల మూర్ఛపోవుచుండ వీపు చరచుచు శంతనుడు దేవా ! నీవిట్లు మోహ మందెద వేమిటికి ? నీ మతి చాంచల్య మెరింగెనేని యా కురంగనయన యనుమోదింపదు. అని పలికి ధైర్యము గరపెను. అంతలో నత్తలోదరి లేచి మందహాసముతో నొక పుష్పమాలికం దెచ్చి యా యొడయుని మెడలో వైచినది.

అప్పు డతం డది రంభయనియు నా పూందోట స్వర్గమనియుం దలంచుచు నే మాటలాడినను నేమినేరమో యని వెఱచుచు నేమియు మాటాడక రెప్పవేయక నయ్యేల నాగిసోయగము నిలువంబడి చూచుచుండెను. మరియు నా చిన్నది యనేక శృంగార చేష్టలు వెల్లడించుచుండ నా నృపతి మోహావివశుండై నేల కొరిగెను. అంతలో నిద్రకాలము ముగిసినది. శంతనుండానరపతి నంతఃపురమునకు దీసికొని పోయెను.

అరీతి పదిదినములజనపతి కా వింతం జూపుచు శంతనుండు మరల నింటికిం దీసుకొని వచ్చుచుండెను. ఆ మాయావతి యా రాజుకొకనాడు తాంబూల మిచ్చుచు నొకనాడు గంధముం బూయుచు నొకనాడు సంగీతముం బాడుచు మోహ సముద్రములో ముంచి తేల్చుచుండెను.

ఒకనాడు రాజు మంత్రులం జీరి యీ వీటి కుత్తరమున నున్న యుద్యాన వనము కావలివారలం గొందర రప్పింపుడని నియమించుటయు వారు నవ్వుచు దేవా ! మనవీటికా దెస నే తోటయు లేదుగదా. ఆ ప్రదేశమంతయు నెకారిగానున్నది. ఆకాశ కుసుమమువలె నందలి వనపాలకుల నెట్లు రప్పింపగలమని పలికిన నగుచు నతండు ఔరా ! నాతోం బరిహాసమాడెదరా ? నేను ప్రతిదినము నత్తోటకుం బోవుచుండ లేదా ? నాతో రండు, చూపెదనని యప్పుడే బయలువెడలెను.

మంత్రులును వెఱగుపడుచు నతనితో నరిగిరి. ఆ ప్రదేశమంతయు నెకారిగా నున్నది. చిన్న మొక్కయైనను లేదు. తరువాత నా నగరము నలు మూలలు వెదకి చూచెనుగాని యా పూందోట కనంబడినదికాదు. అప్పుడు సిగ్గు పడుచు నొడయడు మరల నింటికివచ్చి తనకై వేచియున్న శంతనుం జూచి మిత్రమా ! మనము చూచెడుతోట కనంబడినదికాదేమి ? మంత్రులతో బందెమువేసి యోడిపోయితిని గదా ? ఏ దిక్కుననున్నదో చెప్పుమని యడిగిన శంతనుం డిట్లనియె.

దేవా ! దేవరహస్యమొక్కటి చెప్పుచున్నాను. మీరు పరకాయ ప్రవేశ విద్యావైశారద్యంబున నన్యకళేబరంబులోం బ్రవేశించిరని మంత్రులును బ్రజలును దలంచుచు మిమ్ముం గొన్ని విషయములం బరీక్షించుచున్నారు. మనము చూచెడి యుద్యాన వనము మీ తాతగారు దేవేంద్రుని మెప్పించి విశ్వకర్మచే నందు నిర్మించుకొనిరి. అది మంత్ర ప్రభావ సంపన్నంబగుటం బగలందరకుం గనంబడదు. మీ వంశజులకు [illegible] సర్వదా కనబడుచుండును. రాత్రులయం దంతపరికిం గనంబడును. అప్పన

విశేషములివియే సుమీ? నన్నుఁ బిలువక సకాలమున నతోట కేమిటికిఁ బోయితిరి? మీ మాటలు వారి యనుమానమును దృఢపరచుచున్నవి అని పలికెను.

ఓహో! మీ రాజ్యములో నిన్ని చిత్రములున్నవియా? ఎరుఁగక పోయితింగదా! యనుటయుఁ గంతనుండు నవ్వుచు దేవర యిది మీ రాజ్యమనుచున్నా రేమి? మీరు పరాయివారా? అని ప్రత్యుత్తర మిచ్చెను. రాజు నాలుకఁ గరచుకొనుచు కంతనా! మాటవరుస కట్లంటి. పోనిమ్ము మంత్రులు నన్నుఁ బరీక్షించుచున్నారుగా? ఏది యీ రాత్రి మరల నా వింతలం జూపుము. వారిపని రేపు జక్కఁ జేసెదనని యత్యాగ్రహ ముఖుండై పలికెను.

కంతనుఁడు మరల సాయంకాల మా తోటకు దీసికొనిపోయి వెనుకటి విశేషములన్నియుఁ జూపెను. ఆ యోషామణియుఁ గంఠాశ్లేషము జేసికొన్నది. అంతలో కాలాంత మగుటయు కంతనుఁడు వాని నింటికిం దీసికొని వచ్చెను. తనగుట్టు గ్రహించినవారని యప్పుడున్న మంత్రులనెల్ల నుద్యోగమునుండి తొలగించి క్రొత్తవారి నేర్పరచెను. ఆ మంత్రులందరు గుమిఁగూడి యాలోచించి రాజు దుర్బుద్ధి యంతయు కంతనుని తమ్ముడు కామందకుని ముఖముగా రాజపత్నికిఁ దెలియఁ జేసిరి. కామందకుఁడు రాజపత్నితో అమ్మా! మన ప్రభువుఁ నాఁడే స్వర్గస్థుఁ డయ్యెను. వీఁడెవ్వఁడో యా బొందులోఁ బ్రవేశించెను. మిమ్ము గణింపక నొక చిన్నదానిం బెండ్లియాడుటకు సిద్ధముగా నున్నవాఁడు, వానికిఁ గలిగిన సంతతికే రాజ్యము సంక్రమింప గలదు. ఇప్పుడు మీ కుమారు కాంతిసేనకుఁ బెండ్లిచేయవలసియున్నదిగదా? ఆ మాట దలపెట్టకఁ దన పెండ్లికే తొందరపడుచున్నాఁడు. దీని కెద్దియేని ప్రతీకార మాలోచింపవలయును. మా యింట నొక బుద్ధిమంతుండు కాపురముండెను. వానితో నాలోచించిన నంతయు జెప్పఁగలఁడు. అని బోధించి రాజపత్ని నొప్పించి సాయంకాలమున గరభు నచ్చటికిఁ దీసికొని పోయెను.

రాజపత్ని కరభుంజూచి నీ వెవ్వఁడవు? మా రాజుచర్యలు నీ వెట్లు గ్రహించితివి. నీ తెఱం గెఱింగింపుమని యడిగినఁ గరభుండు శిరము వంచి వినయము సూచించుచు దన వృత్తాంతమంతయుం జెప్పి యా శరభుఁడే నీ పతి బొందెలోఁ బ్రవేశించెనని నివేదించి, అట్లయిన నీవే వాని సహాయముఁ జేసి వాని బొందెలోనుండి తొలంగునట్లు చేయుము. అని చెప్పినది. అది మొదలు కరభుఁడు నంతఃపుర పరిచయము గలిగినవాఁడై నిత్యముపోయి రాజపుత్రికిం జూపుచు నవీనయుక్తులు చెప్పుచుండును. ఒకనాడు రాజపుత్రికయగు కాంతిసేనను హఠాత్తుగాఁ జూచి గరభుండు పంచశర విద్ధహృదయుండై కంతనుతో మిత్రమా! కాంతిసేన నా హృదయము హరించినది. నీ యెడ నా కేయంతరము లేదుగదా! నీవా తరుణీమణిని నాకు బత్నిగాఁ గావింతువేని నా యింద్రజాలవిద్య నీకు ధారబోసెద. నీ వట్లు కావింపవేని నాకు మరణమే శరణ్యము అని మిక్కిలి దీనుండై ప్రార్థించెను.

దరభుని యింద్రజాల ప్రభావంబుఁ జూచినది మొదలు శంతనుని కావిద్య సంగ్రహింపవలయునని సంకల్పము కలిగియున్నది. ఆమాట వినినతోడనే సంతసం బంతేని సంతసించుచు మిత్రమా! మన కకారణముగా సిద్ధించినట్టి మైత్రి కలిసినది గదా! నీకుఁ దప్పక కాంతిసేనం బెండ్లి సేసెద. నీ జాలము నా కుపదేశింపుమని యడిగెను. అనిన గరభుఁడు మిత్రమా! రాజపుత్రిక నా కిచ్చుటకు నిశ్చయ మైనతోడనే నా మంత్రము నీ కుపదేశించెద నట్టి ప్రయత్నము సత్వరముగాఁ జేయుమని వానిం దొందరఁ బెట్టుటయు నతం డట్టి యత్నము గావింపుమనెను.

రాజు సేయు కృత్యములవలన మంత్రులకును బ్రజలకును నసూయ వృద్ధిఁ బొందుచువచ్చినది. రహస్యముగా సభలుచేసి యతనిం గూర్చి వితర్కించుచుండిరి. రాజున కాంతరంగిక హితుండు శంతనుం డొక్కఁడే. ఒకనాఁడు శంతనుండు రాజుతో రహస్యముగా దేవా! నీ కీ యుద్యానవనము వగలు కిసంబంధ లేదని మంత్రు లెఱింగిరి కదా! నీవు పరకాయ ప్రవేశము చేసితివని చెప్పుకొనుచున్నారు. ఆ మాట సత్యమేని నాతోఁ జెప్పుము. ప్రతీకార మాలోచించెదనని యుక్తి యుక్తముగా నడుగుటయు లఘుమతియగు నతఁడు దాపునకుఁ బిలిచి చెవిలో యదార్థమేయని చెప్పుకొనియెను. అతండా మాటవిని అయ్యో! నా కింతకు ముందైనను జెప్పితివికావేమి? మంత్రుల కనుమానముఁ గలుగకుండఁ జేసియుందును గదా. పోనిమ్ము. ఇప్పుడు మిగిలిన దేమియును లేదు ఇకముందు నేను చెప్పినట్లు చేయుచుండుము. అని యొప్పించెను.

అది మొదలు జనపతి శంతనుండు చెప్పినట్లు జేయుచుండెను. మఱి యొకనాఁడు శంతనుఁడు రాజుంజూచి దేవా? కాంతిసేనకు వివాహము చేయవలసి యున్నది. పెక్కండ్రురాజులు కొంత ప్రయత్నముఁ జేయుచు మృతినొందెను. మన మిప్పుడా చిన్నదానిని సామాన్యుని కిచ్చి వివాహముఁ జేయుదము. అధికుండైనచో మన మర్మములన్నియును భేదించి రాజ్యము వశముచేసికొనఁగలడు. పెండ్లి కొడుకుపేరు నిమ్మళముగ దెలియపరచుదము అని యేమేమో బోధించుటయు నతం డట్లుఁ గావించెను.

రాజపత్ని శంతనుం బిలిపించి మా రాజు కూతునకు వివాహ సన్నాహముఁ గావింపుచున్నారఁట పెండ్లిముహూర్తము దగ్గిరయున్నదఁట. వరుఁ డెవ్వఁడో నీకుఁ దెలియునా? అని యడిగిన నాకు దెలియదు. తెలిసికొని చెప్పెదనని చెప్పి యప్పటికిఁ బోయి మఱిరెండు దివసంబు లరిగిన వెనుక మరల రాజపత్నిం జూడ వచ్చెను.

ఆమె వానింజూచి శంతనా! కాంతిసేనను గరభునచే యిప్పించుటకుఁ బ్రయత్నము సేయుచున్నారఁటగాదా? నాకుఁ దెలియనిచ్చితివి కావేమి? నేను మిత్రుని సమ్మతింపకఁ బోవుదునా? అని యడిగిన నతండు చిత్తము చిత్తము

అయ్యగారు నాతో నా మాట నిన్ననే చెప్పిరి. వ్యాధి వచ్చినప్పుడు మున్న తన కూఁతును బ్రాహ్మణునకుఁ బెండ్లిచేయుదునని మ్రొక్కుకొనెనఁట. సగము రాజ్య మతనికిచ్చునఁట. అని యత్తె బం గెరింగించెను.

అప్పుడు రాజపత్ని విహ్వలమతియై యా బ్రాహ్మణపుత్రులు చాపించు కపటకృత్యము లన్నియుఁ దనకూఁతు కాంతిసేనం బిలిచి యెఱింగించినది. కాంతిసేన కడు చక్కనిది. విద్యావతి బుద్ధిమతి ఇంచుకయు విచారింపక ధైర్యము వహించి అమ్మా ! ఉపాయంబున నెట్టి యపాయంబు నైనను దప్పించుకొననచ్చును ఇందుకు బుద్ధిమతిక కథయే నిదర్శనము.

బుద్ధిమతిక కథ

వినుము. తొల్లి బుద్ధిమతిక యను బ్రాహ్మణ స్త్రీ యిరువురు పిల్లలతో భర్తతో బండి యెక్కి యొక యరణ్యమార్గంబున నరుగుచుండెను. అంతలో నొకచోట నెద్దియో నొక గర్జించి బండి ఎద్దులు రెండును త్రాళ్ళు త్రెంచుకొని దవ్వున పారి పోయినవి. వానింబట్టుకొనుటకు బండివాడును భర్తయు నరిగిరి. అప్పుడు బుద్ధిమతిక చింతింపుచుఁ బిల్లల బండిదింపి తొడలపై నిడుకొని యొక చెట్టుకింద గూర్చుండి భర్తరాక నరయుచుండెను.

అప్పు డప్పొంతనున్న పొదరింటిలో నుండి యొకపులి యక్కలికిం జూచి యాహా ! అహారము నేడు దైవము నోటికందిచ్చెంగదా ? మనుష్యమాంసముఁదిని పెద్దకాలమైనది అని యుబ్బుచు అన్నన్నా యిన్నెలతుక కెన్ని గుండెలున్న వియోకదా? నిర్భయముగావచ్చి నాపొదదాపుననే కూర్చున్నది ఇందులకేమేని కారణమున్నదనియా? తొందరపడి పైదకురుకరాదు. కొంత యోచనచేయవలయును అయ్యో ! కార్యాకార్య విభజ్ఞుండు నామంత్రి జంబుకరాజు సమయమునకు సమక్షమున లేకపోయెంగదా ? అతనితో నీ తెఱం గెరింగింతునా ? పోని అంతయేల వచ్చినది జంబుకాగ్ని [illegible] మాంసములఁ దెచ్చుచున్నది దీనిం గమనిపట్టి వశంబెట్టనా యని నిశ్చయించి కన్నులు నిప్పులు రాలం దోకనాతిండి నేలం గొట్టుచుఁ దత్ప్రాంతంబున [illegible]. నాలుక యప్పళించి యుఱుకఁబోవు సమయంబున బుద్ధిమతిక యాశార్దూలంబును [illegible]

అప్పు డదరిపడి చెదరిన హృదయముఁ గుదురుపరచుకొనుచు నప్పడఁతి తమ్ము మృత్యుముఖంబునం బడినవారిగాఁ దలంచియు నొక యుపాయము నాలోచించి నిద్రించుచున్న పిల్లల నిద్దఱం గిల్లినది ఆశిశువులు కేవ్వురమని రోదనము సేయం దొడంగిరి. వారిం జేకొట్టుచు బిడ్డలారా ! నేనేమి సేయుదును, ఏమియుం దినక [illegible] పులిమాంసమునం దెమ్మని యేడ్చుచుందురు. అందులకేకదా నేనీ యడవికి వచ్చితిని. ఎందును బులులు కనంబడకున్నవి. ఒక పులివచ్చెనేని జంపి యుభవు[illegible]

బంచియిచ్చెద. రెండు దొరికినం జెరియొకటి యిచ్చెద. నూరు ఛిల్లుండని జోలపాడినది. ఆపులి యప్పలుకులు విని జఱుకు వొడమ నొడలు ముడిచికొనుచుఁ జప్పుడు కాకుండ మెల్లన నప్పొదల్లు దాటి చెంగుచెంగున నెగసి యద్భుతమైన లతాపాదపాదులం ద్రెంచి వైచుచు నతివేగముగాఁ బెద్దదూరము పరువెత్తి యొకపాషాణమెక్కి గుండెలదరఁ గంపముతో నిక్కి దిక్కులు సూచుచుండెను.

అప్పుడు తదమాత్యుఁడా సృగాలం బెక్కడనుండియో యరుదెంచుచు శార్దూలము గాంచి చేర నరిగి నమస్కరించి మించిన భక్తితో మృగేంద్రమా! నీ వింటిమై నీవీదేశమునకేమిటికి వచ్చితివి ? దొరలకెద్దియేని పని. కలిగినబరిచరులతో రావలయుంగదా ? ఇది కడు ప్రమాదమైన పని, ఇక నిందుండరాదు. మన వసతి కరుగుదము రమ్మనుటయు నా పులి నలుదిక్కులు పాఱఁజూచుచు, యా నక్కపో తక్కలికి వాక్కులు వినలేదు. కావున నిట్లనుచున్నది. కానిమ్ము. అంతయుం జప్పెదంగాక యని తలంచుచు నిట్లనియె.

సృగాలసత్తమా! నన్ను నాతల్లి కడుపున వెండియుం బుట్టిన దానిఁగాఁ దలంపుము. నేను నీతో నిట్లు మరల మాట్లాడుట పూర్వపుణ్యపరిపాకముననే సుమీ ; అబ్బా ; ఆపాటు నీతోఁ జెప్పుటకు సిగ్గగుచున్నది. దగ్గరఁ బైరవారెవ్వరూ లేరుకదా ? అని భయం బభినయించుచు నామించుచుఁబోఁజె వచించిన మాటలన్నియుం జెప్పినది.

అక్కథవిని యానక్క నవ్వుచు నక్కటా! నీ మాటలు [illegible] గడు చోద్యముగా నున్నవి. సింహంబు కొంతగా మృగ సంతానంబులకెల్ల నధినాయకంబై యొప్పు శార్దూల కులంబునం బొడమి యిట్టి పిరికి మాటలం జెప్పెదవేమి ? నీ బలంబు నీ వెరుంగవు. సింగంబు తరువాత సింగం బంతదానవు. ఇట్టి నీవొక్క యాడుదానికి వెఱచి పారివచ్చితినని చెప్ప [illegible] నీ బలం [illegible] నపఖ్యాతి నీ కతంబునం గలిగినది. [illegible] గ్గిపడినది. అన్నన్నా! మానవస్త్రీ [illegible]. పిల్ల [illegible] మాంసము [illegible]. ఆ మాటలువిని పరువెత్తికొని వచ్చితివా ? నీ పౌరుషము మాలినట్టి యున్నది. [illegible] లు. నా వెంటరమ్ము. ఆ గయ్యాళిం జూపుము. పిల్లలతోఁగూడ దానిని నీకుఁ గానుకగా సమర్పించెద తద్గళరక్తంబు పానకముగాఁ గ్రోలుదువుగాక అని పలికిన పులి యిట్లనియె.

అగునగు నీ బల పరాక్రమములు నే నెఱుంగనివి కావు. ఇక్కడ నెన్ని [illegible] దానిం జూచినంత [illegible]. [illegible] మిమ్ముల [illegible] పో పొమ్ము. నే నిప్పుడురాను. ఆ వ్యాఘ్రమహాంత్రి యరిగిన మిమ్ము [illegible] గద్దించి పలికిన విని గోమాయువు మరల నిట్లనియె.

ఆహా! నీ పౌరుషము! నీ దేహంబిట్లు దాచికొని యెన్నినాళ్ళు బ్రతికెదవు? నీ బలముఁ దలంచియు నా బుద్ధిబలముఁ దలంచియు నీ మాటలు వినవొల్లక చింతిల్లుచున్నదాన. ఒరుల తెఱంగున మనల బెదరించిన యమ్మింటిబోణి రక్తమాంసములు పీల్చుకున్న వంచకుండననగు దాని టక్కరి జిత్తులు నక్కయొద్ద సాగునా? లెమ్ము. లెమ్ము, నా నా మాట నమ్మవేని యీ లతాపాశముల నాకును నీకును బంధంపుము. అని బోధించుచు దాని నొడంబడఁజేసి తీగెలచే నిరువురి యంగంబులకు లంకెలు వైచి బలవంతమున నా పులిని నా పడఁతియున్న పొదదాపునకు లాగికొని వచ్చినది. పులి వెనుకకు లాగుచుండ నక్క ముందరికి లాగుచున్నది.

బుద్ధిమతిక యా రాకఁజూచి యౌరా! మొదటిగండము దాటినది. పులి నెట్లో బెదరించితిని. కాని యీ నక్క మరల లాగికొని వచ్చినది. ఈ మాటు దీని నోటికిఁ గబళములగుదుము. నా జిత్తులు నక్కయొద్ద సాగవు. ఏమిచేయుదు దైవమా? యని యాలోచించుచు నొక యుపాయము తోచి యహో! సృగాలమా! నన్నెంత మోసముఁ జేసితివి. నీ వంచకనామము సార్థకమైనది. ఇద్దరి పిల్లలకు జెకి యొక పులినిదెచ్చి యిచ్చెదనని లంచముఁగొని యింతదనుక వచ్చితివికాదు. రెండవ పులి యేదీ! ఒక్కదానినే తెచ్చితివేల? పిల్లలాఁకటిమంటల మాడుచున్నారు. వీరి కిది యేమూలకు వచ్చెడిది నీ పనిఁ బట్టక విడువ. నిలునిలుమని యదలించినది.

ఆ మాటలువిని యా బెబ్బులి గొబ్బున మరలి అన్నన్నా! అప్రాంతపు నమ్మినందులకు మంచి యుపకారముఁ జేయఁజూచితివి. ఇదియా నీ సంకల్పము? తెలిసినది. అక్కటా? ఎంత గండము గడిచినది. అని పలుకుచు నా నక్క మెడయందు గుదెత్రవలె నేల వ్రేలాడుచుండ నిమ్నోన్నత విభాగముఁ దెలియక తరులతాగుల్మాది ప్రవృతులఁ బడనేయుచు నతిరయంబున బరుగెత్తఁ దొడంగెను. అట్లు పెద్ద దూరము పరువిడి ధావనాయాసమున నొకచెంత నొక చెట్టునీడ నిలువంబడి గుండెలు తటతటఁ గొట్టుకొనఁ బెద్దపెట్టుగ కోపముతో జంబుకముం జూచి వంచకా! యిప్పుడు నీ యంత్రముల విదళించి రక్తముఁ ద్రావెదను. నీవు కావించిన మిత్రద్రోహమున కిది చాలునా? అని యడిగిన నా నక్క వినయము నభినయించుచు స్వామీ! నా నేరము సైరింపుఁడు. తప్పుచేసితి. అది యట్లుండనీ యిందు నిలిచితివేని యా వ్యాఘ్రహంత్రి మఱియు చరమాంగరక్తధార ననుసరించి రాఁగలదు. ఒకసారి చూచిన పోనీయదు. అది రాకమున్న నీ దారి నీవు పొందుము. నా తప్పు నేరమిప్పుడు విమర్శింతురు గాక యని పలికిన నదియు యుక్తియని తలంచి యాచారముల [illegible] నేరక అడవికిఁ బారిపోయినది. క్రూరులకడ నిజముఁ జెప్పినను మోసమే చేయుదురు గదా.

తల్లీ! ఆ బుద్ధిమతికయా గోమాయువును బెబ్బులిబాధ నెట్టుఁ దప్పించి కొనెనో యుపాయంబున నేనును నీ బ్రాహ్మణ పశువుల మాయలనట్లే తప్పించు

కొనియెద నిందులకు నీవు చింతిల్లవద్దని కాంతిసేన తల్లికి బోధించినది. అని యెరింగించి కాలాతీతమైనంత నవ్వలి వృత్తాంత మయ్యతిపతి తదనంతరావసరంబు ననిట్లు చెప్పఁ దొడంగెను.

డెబ్బది తొమ్మిదవ మజిలీ

కాంతిసేన కథ

కంతనా! నీ వింత చతిహీనుండ వైతివేమిఁ కాంతిసేనను గరభునకుఁ నిశ్చయింప నీ వేల యూరకుంటివి? నీవు బ్రాహ్మణుండవుగావా? బానస్వాతుండవు గావా? ఈ వలను చిరకాలమునుండి యాశ్రయించుకొనియున్న నీ వనుభవింపక మున్న వచ్చిన కరభున కేలఁ గట్టిపెట్టుచుంటివి. అతఁ డెవ్వఁడు? నీకంటె విద్వాంసుఁడాఁ సొగసుకాఁడా? మీ యిరువురకు నేమైన సాంకేతికమున్నదా? రాజపుత్రికకు వానియందిష్టములేదఁట. నన్నీ విషయమడిగి రమ్మన్నదని కేసరిణి యను పరిచారిక యొకనాఁడు సకితెంపులో నిలువంబెట్టి కంతను నడిగినది.

ఆ మాటవిని కంతనుండు కేసరిణి! నీ వన్నమాట సత్యమే? రాజునకు నాయం దాదరము కలిగియున్నది. నా మాట నే నతనియొద్ద నడువుటలెస్సగాదు గదా? కరభుం డింద్రజాలవిద్య నెరింగిన కతంబునఁ దత్ప్రభావంబున రాజును వంచించుచున్నాము. నీవు నా కాప్తురాలవు కావున జెప్పుచుంటి. ఎవ్వరితో ననవద్దు. ఆ యింద్రజాలము నా కిచ్చునట్లును వానికిఁ గాంతిసేనను బెండ్లిఁ జేయునట్లును మే మిరువురము శపథములు చేసికొంటిమి. దానం జేసి వానికిచ్చునట్లు నిశ్చయించితి నని యా రహస్యము లన్నియుఁ దెలియపరచెను.

అప్పడతి అయ్యో? వెఱ్ఱిపోయితా? రాజవైభవముకన్న నింద్రజాల మెక్కువదియా? తొందరపడి వారికిఁ బెండ్లి చేయింపకుము. మరి రెండు దినములు గడుపుము. నీవే పెండ్లియాడునట్లు చేసెదనని యేమేమో బోధించి యతని దన చుట్టును దిరుగునట్లు చేసినది.

మఱియొకప్పుడు కరభుఁ డంతఃపురమున దిరుగుచుండఁ జూచి కేసరిణి అడ్డముగా నిలువంబడి నమస్కరించుచు దేవా! నీవు నన్నెఱుంగవు. రాజపుత్రిక సఖురాలను. కేసరిణి యండ్రు. నీవు భర్తృదారికను పాణిగ్రహణముఁ జేయ నిశ్చయించినట్లు తెలిసినది. ఆమె నీతోఁ గొన్ని రహస్యవచనములు చెప్పి రమ్మన్నది. వినుము. నీ యొద్ద నద్భుతమైన యింద్రజాలవిద్య యున్నదట. ఆ విద్య కంతనున కీయ నిశ్చయించితివని తెలిసినది. ఎవ్వరికి నీయ వద్దన్నది. నీ కంత మంగమాటవినిఁ దనయొద్ద దాచమన్నది. అని యుక్తియుక్తముగాఁ జెప్పి వాని వలలోఁ బడవేసెను. అతండా మాటవిని యుప్పొంగుచు నోహో? నా కింతవన్న

కాఁగల దేమున్నది? ఆమె నిమిత్తమే యీ విద్య శంతనున కీయఁ దలంచుకొంటిని. నీ వడిగిన పని చేయకుందునా? నా యర్ధశరీరము కాదా? ఇష్టమైనచో నిప్పుడే యీ విద్య యామె కిచ్చుచున్న వాఁడ. పోయి చెప్పుమని పలుకుటయు నతనివెంటఁ బెట్టుకొని యప్పుడే యప్పూఁబోఁడి కాంతిసేనవద్దకుఁ దీసికొనిపోయి యా విద్య యా చిన్నదాని చేతిలో ధారవోయించినది.

అది మొదలు కరభ శంతను లిరువురు నొకరికిఁ దెలియకుండ నొకరు ఉద్యానవనమునకు వచ్చి కేసరిణితో ముచ్చటించి పోవుచుందురు. ఒకనాఁడు రాజు శంతనునితోనే నా యుద్యానవనమునకుఁ బోవలయునని చెప్ప నతండు కరభుని వెనుకటిజాలము పన్నుమని నియోగించెను. కరభుఁడు కేసరిణీముఖంబున రాజపుత్రికకుఁ దెలియజేయుటయు నా తరుణి యతి మనోహరముగా నా జాలముఁ బ్రయోగించిన కరభ శంతనులకు మరికొన్ని యుపాయములు చెప్పి పంపినది.

శంతనుఁడు వాడుకప్రకారము రాజుం దీసికొని యా తోట కరిగెను. కరభుఁడు రహస్యముగా వారి వెంటఁ బోయెను. ఆ మాయావతి నాఁడు శృంగార లీలల వేనవేలు ప్రకటించుచు రాజును మోహసముద్రములో ముంచినది. అతండు తమినిలుపలేకఁ దన్నుఁ బెండ్లియాడుమని నిర్బంధించుచు జాలములో వరించిన చిన్నదానికేలు పట్టుకొనియెను.

అప్పుడా చిన్నది మనోహరా! నాకొక నిషేపము కలదు. చిరకాలము నియముఁబూని దాని సంపాదించుకొంటిని. ఈ బాలుఁ డదియున్న తావెఱుఁగును. వీఁడు హఠాత్తుగా మృతినొందెను. వీనితో మూడుమాట లాడవలసియున్నది. దీనిం బ్రతికించి మాటాడింతువేని నిన్నిప్పుడే పెండ్లిఁ జేసికొనియెదనని మోహోద్రేకములైన పలుకులు పలుకుచు నతనికి వలపు బలియఁ జేసినది. అతం డిదియెంత పనియని పలుకుచు నప్పుడు తన దేహము వేతొకచక్కి దాచి యా చిన్నది చూపిన బాలశవములో బ్రవేశించి నన్ను నీవేమి యడిగెదవని నుడివెను. అయ్యవకాశము గ్రహించి కరభుఁడు వెదకి రాజశరీరమును రెండు ఖండములుగా నరికి యవ్వలికిఁ బారిపోయెను.

శంతనుఁడు అయ్యో! అయ్యో! రాజు నెవ్వఁడో వధియించెను. చచ్చి పడియున్నవాఁడని పలుకుచు నీవలకువచ్చెను. శరభుఁడు తొట్రుపడుచు రాజదేహములోఁ బ్రవేశింపవలయునని తలఁచెను. కాని అది ఖండములై యుండుట వీలుపడినదికాదు. అప్పుడు గోలున నేడ్చుచు బాలశవములోనుండి శంతనునితోఁ దన దుఃఖమెల్లఁ జెప్పుకొనియెను.

శంతనుఁడు అయ్యో! నీ వెంత ప్రమాదము జేసితివి. నాతో జెప్పక నీ దేహమును విడుతువా? కానిమ్ము? ఇప్పుడైన నీ గుట్టుఁ దెలియనీయకుము. రాజకన్యను నీకే యిప్పించి పెండ్లి చేయించెదనని యాసపెట్టెను.

ఆ బాలుండొక కుమ్మరివాఁడు. నాఁడు సర్పదష్టుండై మృతినొంది

పొలములోఁ బడియుండఁ గరభుఁడు చూచి యట్టిశవ మేదేని గనంబడినప్పుడు తనతోఁ జెప్పుమని కాంతిసేన నిరూపించియున్నది. ఆపూట నాఁడు కరభుఁ డత్తెఱఁగు కాంతిసేన కెఱింగించెను. రాజపుత్రికయు వాని ట్లు చేయుఁడని నియమించినది. కరభుఁడు వచ్చిన కాలమేయని కంతనుం డా సన్నాహ మంతయుఁ గావించెను.

పిమ్మట వారు రాజుదేహ మంతఃపురమునకుఁ దీసికొనిపోయిరి. రాత్రి సర్పదష్టుఁడై రాజు మృతినొందెనని ప్రతీతిఁ బుట్టించిరి. అప్పుడు రాజపత్నియు బుత్రికయు నా కళేబరముపైఁబడి విలపించుచు నపర సంస్కారములన్నియు విధియుక్తముగాఁ జేయించిరి. వెనుకటి మంత్రులనెల్ల దప్పించి తదనుమతిని రాజపుత్రికయే పట్టాభిషిక్తురాలయ్యెను.

కంతనుండు కుమ్మరిబాలు నంతఃపురమునకుఁ దీసికొనిపోయి రాజపుత్రికకుఁ జూపెను. ఆమె వానికి శాలివాహనుడని పేరుపెట్టి తన యాస్థానమునకు వచ్చుచుండుమని నియమించినది. మఱియొకనాడు కేసరిణి శాలివాహనుని చేయి పట్టుకొని యేకాంతముగా నెమ్మెకాఁడా ? నీ రూపముఁ జూచి మా రాజపుత్రిక మిగుల మోహమందుచున్నది. కంతనుండు నీ మాట పలుమారు చెప్పుచుండెను. నీ యొద్ద సహామాన్యమైన విద్దె యున్నదఁట. అది రాజపుత్రికకుం గపగా నిత్తువేనిఁ ఒప్పక నీకుఁ బెండ్లి చేయఁగలను. రాజ్యముతో నీ కా చిన్నది దక్కఁగలదని యక్కలికి వలపులు మొలకలెత్తు పలుకుల నతనిం గలకపరచినది.

వాఁడా మాటలు సత్యములనినమ్మి కొమ్మా ? అమ్మానవతీ శిరోమణి నా యర్ధదేహ మగుచుండ నా విద్య యిచ్చుటకు యల్బురమా ! ఇప్పుడే ధారవోసెద. దీసికొని రమ్మని పలికెను అప్పుడా కేసరిణి వాని నంతఃపురమునకుఁ దీసికొనిపోయి రాజోపచారములు సేయుచు నప్పుడే పెండ్లి కొడుకగునట్టు లాసఁ గొలిపి యా విద్య కాంతిసేన కుపదేశము సేయించినది.

అది మొదలు శాలివాహనుఁడు తానే రాజని తలంచుచు వీధిం బోవునపుడు సగర్వముగా నడచుచుండును. దేహబంధువులువచ్చి పిలిచిన వానిఁగన్నెత్తి చూడఁ డయ్యెను. కరభ కంతనుల కంతకుపూర్వమే ప్రభువులమని యభిప్రాయము గలిగినది. ఒకనాఁ డాకస్మికముగా శాలివాహనుఁడు కరభుం జూచి గురుతుపట్టి అయ్యో ? నా శత్రువు కరభుండిట కెప్పుడు వచ్చెను ? వీడు వచ్చియే శాబోలు నా గుట్టుఁ దెలియఁ జేసెను. కానిమ్ము. నాకు రాజ్యము సంక్రమించనీ ! ముందుగా వీనిఁ గారాగారమున బెట్టించెదనని తలంచుచు వానితో నేమియు మాటాడక యెందేనిం బోవుచుండెను.

కరభుఁడు వాని యభిప్రాయము గ్రహించి వెన్నంటి నడిచెను. అంతలో కంతనుఁ డెదురుపడుటయుఁ గరభుఁడు పరిహాసముగా వానితో సంభాషించెను. వారి సల్లాప ప్రశంసనుం గినియుచు శాలివాహనుఁడు నిలువంబడినంత కంతనుఁడు నవ్వుచు

మిత్రమా ! శాలివాహనా ! పలుకరించకయే నిలువం బడితివేల ? నాపైఁ గోపము వచ్చినదా యేమి ? ఈ కరభు నెఱుఁగుదువా యని నాక్షేపముగాఁ బలికిన వాఁ డిట్లనియె.

నేను గరభుని నిన్నును నెఱుఁగుదును. నీవు చేసిన యపకారమును దెలియనివాఁడగాను. దైవానుగ్రహ ముండిన మనుష్యులేమి చేయఁగలరు. ఇఁక మూఁడు దివసము లరిగిన వెనుక నా మహిమ మీ రందఱుఁ జూతురుగాక. నాకుఁ జేసిన యపకారములకుఁ బ్రతిఫలం బనుభవింతురుగాక యని మీసములు దువ్వుచు బెదరించిన విని కరభుఁడు శంతనా ! యిక మాకుఁ గుండెలు దొరకవు సుమీ ! కాచి కొని యుండుమని పలికెను.

ఆ మాటలువిని యాజ్యమువోసిన యగ్నివోలె మండుచు వాఁడు శంతనా ! ఘటము లీఁక నిందు నిలువవని చెప్పుము. నెవ్వఁడో యెఱుఁగక మాట్లాడుచున్నాఁడు. కాయలు ప్రేలిన నోరు మూయింతి జూమీ ! కాంతిసేన నా భార్య. ఉంకువయిచ్చి పెండ్లి యాడ నిశ్చయించుకొంటినని పలుకఁగా నాకసంబంటుచుఁ గరభుం డిట్లనియె.

నే నామెచే వరింపఁబడిన భర్తను. నా యెదుట నేమంటివి ? ఇంకొకసారి కాంతిసేన పేరెత్తినచో నీ నెత్తి రెండు వ్రక్కలు చేయకుందునా ? కుమ్మర గురువా ! నీ కులం బెఱిగి మాట్లాడుమని పలికిన విని శంతనుండు, ఇంచుక యలుకఁ దోపఁ గరభా ! అప్పుడే కాంతిసేన నీకుమాత్రము భార్యయైనదా యేమి ? నేను లేనప్పు డొకసారి యంతఃపురమున కరిగినంతనే స్వతంత్రుఁడవైతివి కాఁబోలు. నీ విషయమై కాంతిసేన యొప్పుకొనలేదు. నీ జాలము నాకీయ నక్కరలేదు. అని యేమేమో యుపన్యసించిన విని కరభుం డిట్లనియె.

మన కింత సంవాద మేమిటికి? కేసరిణి నడుగుము. అంతయుం జెప్పఁ గలదు. నా విద్య యిదివరకే యుంకువగా నిచ్చితిని. అసత్యముకాదు. నీతోడు. మంచి ముహూర్తము కొరకెదురు చూచుచున్నామని పలుకగా విని శాలివాహనుఁడు తన పర కాయ ప్రవేశవిద్యయు నుంకువగాఁ గైకొన్నదని చెప్పెను.

అప్పుడు మువ్వురు తగవులాడుచుఁ గేసరిణియొద్దకరిగి నేను కాంతిసేనకు భర్తనుగానా యని యడిగిరి. ఆ మాటలువిని యది నవ్వుచు మీ మువ్వురు రేపు సూర్యోదయ సమయమున కిచ్చటికి రండు మీ మువ్వురలో భర్త యెవ్వఁడో చెప్పెద నని పలికినది.

అప్పుడుపోయి వారు మువ్వురు మరునాఁ డరుణోదయము కాకమున్న వచ్చి యందుఁ గూర్చుండిరి. కేసరిణి నిగళహస్తులైన నలుగుర రాజభటుల నప్పుడేఁ దీసికొనివచ్చి వీరే పెండ్లికొడుకలని వారిఁ జూపినది. అక్కింకరులు నిగళంబుల వారి పాదంబులకుఁ దగిలించుచు పదుఁడు పదుఁడు. మీకుఁ బెండ్లిఁ గావింతుమని పలుకుచు వారిని గెంటుకొనిపోయిరి. అప్పుడు కరభ శంతన శాలివాహనులిట్లు విచారించిరి.

ఉ. హా ! యిఁక నేమిసేతు వితతాద్భుతజాలను యింద్రజాలమా !
పోయితివే ననుస్విడిచి భూవరపుత్రిక నంటితే కృత
ప్రాయముగాఁ దలంచితి భవద్వరశక్తి జగంబు సంతయుం
బోయెగదా ! మదీయకృషి బూడిదఁబోసిన నేయికైవడిన్.

ఉ. నీ వచనంబులెల్ల మది నిక్కములంచుఁ బరాంగసంగ వి
ద్యావిభవంబు నీ కొసఁగితో నృపపుత్రి ! సఖించెవిస్మృతా
శ్రీవిబుధత్వముం జెరియె దేహ ధనంబులుఁ బోయె నింత మో
హావహవంచు నే నెఱుఁగ కక్కట భ్రష్టుండనైతి నన్నుఁటన్.

క. మీ యిరువురవలె నా భూ
నాయక వరపుత్రి మంతనంబునఁ బ్రీయురా
లై యుండెద నీకనుచుం
ద్రోయించె దుదిక్షి నన్నధోగతి కాఁగన్.

ఆ జవ్వని మన మువ్వురకు నెఱవైచి పంపించినది. ఇందుల కొందొరుల ననవలసినదిలేదు. ఒకరి గొంటరితనము గిటగిట యొకరి వంచనము గుడి గుడియుం గాదు. ఈ యుపద్రవము మనమే తెచ్చిపెట్టికొంటిమి. అందఱి యత్నములు లాపమునకే కారణములైనవి. ఈ వేగిరులు మనల గెడ్డంగిం బెట్టంగాబోలు తీసికొని పోవుచున్నారు ? ఈ బొసఁగు దాటించుకొను తెరఁ పరయవలయుఁ జింతించినఁ బ్రయోజనములేదు. వెనుకటి వైరము లెత్తఁ జనదు. అని శంతనుండు పలుకుటయు గరభుం డిట్లనియె.

శంతనా ! కొండిక నాటినుండియు గరభుండు నేను నెక్కువ నేస్తముతో నేకదేహమట్లు మెలఁగితిమి. పెద్దకాలము చదివితిమి. విద్య యేమియు నంటినది కాదు. ఇట్టి మాయొద్ద పెద్దపెద్ద వాసల నాశనఁ జెప్పికొనఁ గలమా ! గిబ్బలవలె గుమ్మపులు వారుచు గుమ్మపులకెడ గులాములమై యాకలియుం గలియుం జెందక తిరిగి గిటిగిల్కలతోనే కాలక్షేపముఁ జేసితిమి. నడిమంతరమునఁ జెడువిద్యలు రెండు సంపాదించి విరోధులమైతిమి. ఇప్పుడు రెండును బోయినవి కావున హితులమై యుండ వచ్చును. ఔరౌరా ! మనకు మంచి ప్రాయశ్చిత్తమైనది. అని సంతోషముతోఁ దాము కావించిన రహస్యకృత్యములు కాంతిసేన చెప్పిన మాటలును దలఁచి తలఁచి నవ్వఁ దొడంగెను. రాజభటులు క్రమంబున వారిం దీసికొనిపోయి యోడ నెక్కించి ద్వీపాంతరమందు దింపివచ్చిరి.

అని యెఱింగించి యాతం డవ్వలికథ మరల నిట్లు చెప్పం దొడంగెను.

ఎనుబదియవ మజిలీ

వీరసేనుని కథ

అయ్యో! పురోహితుండనని యించుకయుఁ గనికరింపక నాకుఁ గుంప ద్వీపాంతరశిక్ష విధించినది. రాజపుత్రిక యెంత కఠినాత్మురాలు. అక్కటా! ఇఁక నీ జన్మమునకు జన్మభూమిఁజూచు భాగ్యము నాకు లభింపదు కాబోలు. అన్నన్నా పెండ్లియనిన నలంకరించుకొని పోయితినిగాని యీ యిక్కట్టుఁ దెలిసికొననైతిని. మా తల్లితోనైన జెప్పుట కవకాశ మిచ్చినదికాదు. మా యనుజు కాంతిసేన నెప్పుడు తగులునో? యని శంతనుఁడు దుఃఖింపుచుండఁ గరభ శరభు లోదార్చుచు నిట్లనిరి.

శంతనా! నీకేమి కొంచెంత వచ్చినది. పంచాంగముఁ జెప్పుకొని యెక్కడ బ్రతుకలేక లేవు! మా మాటఁజెప్పుము. అలోకసామాన్యములైన విద్యలు రెండును కోలుపోయి రెక్కలు విరిగిన పక్షులవలెఁ బడిపోయితిమి. ఆ విద్యలే మాచేతిలో నుండిన నీ ద్వీపముఁ బాలింపకపోవుదుమా? ఇంతకును నీ వంతకు సంతఃకలహములు కారణములు కానిమ్ము. బ్రాహ్మణులము గదా? ముష్టియెత్తుకొని బ్రతుకవచ్చునుగాన చింతింపఁ బ్రయోజనము లేదు. అదిగో! అల్లంతదూరములో నేదియో పల్లె కనంబడుచున్నది. పోవుదము పదుఁడు. అని ధైర్యముఁ గరపిరి.

ముువ్వురును గలసి యా జనపదంబున కరిగిరి. అందున్న వారందరు గిరాతులుఁ వారి చర్యలు కడు క్రూరములు. ఒకప్పుడు మనుష్యులనే తినుచుందురు. సముద్రమునందలి మీనము బన్ని చేపలం బట్టి జీవింతురు. మిట్టమధ్యాహ్నమగుడు వీరు దాహ మిమ్మని యొకయింటికిం బోయి యడిగిరి. వీరిమాట లంతగాఁ దెలియకున్నను సంజ్ఞలవలన గ్రహించి యా యింటి యజమానురాలు పాలు తెచ్చి యిచ్చినది. వారా దుగ్ధంబులం గ్రోలి యాకలి యడంచుకొనిరి. పిమ్మట నాయిల్లురాలు వెలయిమ్మని యడిగినది. తమయొద్ద నేమియు లేకపోవుటచే దయాపూర్వకముగా విడువుమని ప్రార్థించిరి. కాని యది యనుమతించినది కాదు.

ఏదియో మిషఁ బన్ని వారొక్కరొక్కరుగా నవ్వలను దాటిరి. అప్పుడు యింటి యజమానుఁడువచ్చి వారి వెదకి పట్టుకొని న్యాయసభకుఁ గొనిపోయి వారి యపహార మెఱింగించెను. అధికారి వారియొద్ద నేమియును లేకపోవుట విమర్శించి విడిచిపెట్టెను. అది కారణముగా నా పల్లెలోని ప్రజలు రెండు తెగలై కలహింపఁ దొడంగిరి. ఆ కలహములు క్రమంబున యుద్ధములై యొకరినొకరు చంపుకొనఁ దలఁపెట్టిరి.

ఆ సంగర వృత్తాంతముఁ దెలిసికొని యా కుశద్వీపాధిపతి కుశధ్వజుండు దండనాథులఁ బనిచి వారి నెల్లఁ బట్టి తీసికొని రమ్మని నియమించెను. ఆ సేనాధి

భటులు సేనలతో వచ్చి యిరుదెగలవారిం బట్టుకొని యా బ్రాహ్మణులతోఁగూడ కుశధ్వజునొద్దకుఁ దీసికొనిపోయిరి.

కుశధ్వజుండు వారినెల్ల మన్నించి యనిపి యా విప్రకుమారుల మువ్వురం జేరఁబిలిచి మీ రెవ్వరు? ఏదేశము? ఈ దీవి కేమిటికి వచ్చితిరి? నిజముఁ జెప్పుఁడని యడిగిన శంతకుఁ డిట్లనియె. దేవా! మాది జంబూ ద్వీపము. మేము బ్రాహ్మణులము. నేను రాజ పురోహితుండను. వీ రిరువురు నింద్రజాలము ప్రకారయ ప్రపంచవిద్యల నెక్కడనో యుపదేశముఁ బొంది మా వీడు వచ్చిరి. రాజపుత్రిక కపటముఁజేసి యా విద్యలు లాగికొని యిక్కడికిఁ బంపినది. వీరికి విహితుండనని నన్నుఁగూడ దేశమునకుఁ బాపినది. తండ్రీ! ఇదియే నిజము. నిరపరాధులమైన బ్రాహ్మణులకు బాధఁ గలుగఁజేసిన పాపమునకు ఫలం బనుభవింపక పోవదు. అని తమ కథయంతయు నెరింగించెను.

దయాహృదయుండగు నా దయితుండు వారి మాటలువిని వెఱవకుఁడని యభయహస్త మిచ్చి వీరసేనుండను తన కుమారుని రప్పించి పుత్రా! వీరి చరిత్ర మును వింటివా? కాంతిసేనయను రాజపుత్రిక పెండ్లి యాడెదనని చెప్పి వీరి విద్యల లాగికొని శిక్షించినదఁట. ఇట్టి యన్యాయ ముండెనా? గలదా? బ్రహ్మస్వములు హరించినఁ గులనాశనము కాదా? నీవు మహేంద్రజాల విద్యా పారంగతుండవు. కావున నీ కడ దాని మాయలు సాగవు. వీరిని వెంటఁ బెట్టుకొని పోయి యా రాచ పట్టిని మన్నించి వీరి విద్యల వీరి కిప్పింపుము అని యాజ్ఞాపించెను.

వారివలన వీరసేనుం డారాజకుమారి చారిత్రమంతయు విని యుబ్బుచు నప్పుడే తగుపరివారముతోఁ బురివెడలి కరభ శరభ శంతకులు తన్నాశ్రయించుకొని రా నోడనెక్కి సముద్రముదాటి జంబూద్వీపముఁజేరి క్రమంబునఁ గొన్ని సమయము లకు నానగర వరంబుఁ జేరెను.

మహేంద్రజాలవిద్యాపాటవంబున నా వీటికి రెండుయోజనముల దూరములో నొక యుద్యానవనముఁ గల్పించుకొని అందు మహేంద్ర భవనవిభవ విరాజమానంబగు ప్రాసాదరాజంబున వసియించి యా రాజపుత్రుఁడు పట్టణమర్మంబులం దెలిసికొనిరండని గూఢముగాఁ గింకరుల నియమించెను. కరభ శరభ శంతకులు గడ్డములు పెంచికొని యోగులవలె నందుఁ గూర్చుండి జపముఁ జేసికొనుచుండిరి.

కాంతిసేన చారులవలన నా యుద్యానవన వృత్తాంతమునువిని వెరగుపడుచు సవిశేషములం దెలిసికొని రమ్మని కేసరిణి నంపినది. ఆ పరిచారిక విచిత్రవేషముతోఁజని యవ్వనమంతయుం దిరుగుచు నొకచోటఁ గరభ శరభ శంతకులంగాంచి గురుతుపట్టి యోహో! మా పురోహితులు కారో? సేమముగానున్నారా? యని పలుకరించినది. అప్పుడు శంతకుఁడు కన్నులెత్తి చూచుచు నోసీ! మేము హితులమా? అహితులమా తెలిసికొందువుగానిలే. తొందరపడకుము. ఇది

యింద్రజాలముకాదు. మహేంద్రజాలము. కాంతిసేనం గాచికొమ్మని చెప్పుము. అని మీసములు దువ్వుచుఁ బలికిన విని యక్కలికి లేతనవ్వుమొగమున వెలుఁగ నెత్త బావా! నీ వింతకోపము సేసిన నెట్లునిలువఁగలము. రాజపుత్రిక తొందరపడి నీ కపకారముఁ జేసినమాట వాస్తవమే. ఇప్పుడే పశ్చాత్తాపముఁ జెందుచున్నది. నిన్ను రప్పింపవలయునని ప్రయత్నము చేయుచున్నది. ఈవస మెక్కడిది? ఈతఁడెవ్వఁడు? ఈతండు మహేంద్రజాలవిద్యానిపుణుండాయేమి? నిజముచెప్పుమని యడిగిన నతం డిట్లనియె,

కేసరిణీ! రాజపుత్రిక నా విషయమై పశ్చాత్తాపముఁ జెందుచున్నదిగదా కానిమ్ము. యీతఁడు కుశద్వీపాధిపతి కుమారుఁడు. వీరసేనుఁడు రూపంబున మన్మథుని మించినవాఁడు. మహేంద్రజాల మీతనిచేతిలో నున్నది. మీ రాజపుత్రిక కల్పనలేమియు నిందు సాగవు. బుద్ధి కలిగిన నా మాటలు వినుము. మా విద్యలు మా కిచ్చి యచ్చిగురుబోణి నీ రాజపుత్రిక కెండ్లియాడుమని చెప్పుము. అట్లయిన నే కొంచెతయు నుండదు, లేనిచో నీ రాజ్యము నధీనము జేసికొందుము. అని వీరావేశముతో నుడివెను.

ఆ మాటలు వినియు వినిపించుకొన నట్లభినయించుచుఁ గేసరిణి మెల్లన వీరసేనుఁడున్న మేడకుఁ బోయినది. అతండు దానిం జూచి నీవెవ్వతెవు? ఏమి వచ్చితివని యడిగిన నది నమస్కరించుచు దేవా! నేను గాంతిసేన పరిచారికను. నా పేరు కేసరిణియండ్రు. మా రాజపుత్రిక మీ రాక విని సంతసించుచు నన్ను మీకడ కంపినది. మీరు మాకుఁ బూజ్యులుగదా! యని పలికిన మందహాసముఁ జేయుచు నతం డిట్లనియె.

కేసరిణీ! మీ రాజపుత్రిక విప్రపుత్రులు హరియించిన దంటకాదా? అట్టిపాతకుల పూజ మేమంగీకరింపము. కరక కరక కంఠనులు మున్ను కరణుఁ దెచ్చిరి. సాహసమున వారిసొత్తు వారికిప్పింప [illegible] లేకున్న బలాబలములు చూచుకొందము పొమ్ము పోయి నామాటగాఁ జెప్పుమని పలికిన నక్కలికి యిట్లనియె.

మీరు వారు సెప్పినమాటలే విని మా రాజపుత్రికపై నలిగియున్నారు. [illegible] వారు సంత్రపువాలు. వీరిలో నొకఁడు కుమ్మరియు [illegible] బ్రాహ్మణుఁడు. ఇట్టివారు పెండ్లియాడుమని ప్రార్థించిన [illegible] చెప్పుడు. రత్నము రాజులయొద్దనే యుండఁదగినది. [illegible] యుక్తయవకంటి మీ వంటి సుందరపురుషుల నుపేక్షించి [illegible] చూపేదవారలం వరింపఁదగినదా? ఇది చక్కఁగా నాలోచింపుఁడు [illegible]. రాజపుత్రిక యిప్పుడు తగినవాని నరయుచున్నది [illegible] మీరే భర్తలు కాఁగలరు. [illegible] రుచి గలుగఁ జేసినది.

ఆ మాటలువిని యతండు కానిమ్ము. చూతముగాఁ బోయి చెప్పుమని పలికి లోపలికిం బోయెను. అప్పు డాకేసరిణిపోయి రాజపుత్రితో సంతయుం జెప్పినది. కాంతిసేన మరునాడు సఖులతో నఱిగి యా రాజపుత్రుని మేడ కనతిదూరమునం దొక యుపవనముఁ గల్పించి యందుఁ బుష్పాపచయముఁ జేయుచుండెను.

ఆ వనముఁ జూచి రాజపుత్రుఁడు, యింద్రజాలకల్పితమని నిశ్చయించి మహేంద్రజాల విద్యాపాటవంబున ఝంఝామారుతంబు సుడిగాలులు మెఱుములు గలిపి పిడుగులు పడియెడు వర్షంబును గలుగఁజేసి ముహూర్తకాలములోఁ గాంతిసేన నిర్మించిన వనమును నాశనము నొందించెను. అప్పుడాచిన్నది మరల మాయఁబన్ని అనేకక్రూరసత్వములచే భయంకరమై యొప్పు కాంతారము సృష్టిఁజేసినది. అందలి మృగంబుల సూచి శంతనాదులు గంతులువేయఁ దొడంగిరి.

ఓహో ! వెరవకుఁడని పలుకుచు నా మృగములకుఁ బ్రతిమృగములఁ గల్పించుచు స్వల్పకాలములో వానినెల్ల నంతము నొందించెను. అప్పుడు రాజపుత్రిక తనమాయ నిలువకుండుటకు జింతించుచు అన్నన్నా ఒకదివసమెల్ల లోకుల మోహింపఁజేయు నామాయ గడియయైన నిలువకున్నది. అతఁడు రచించిన వనము చెక్కుచెదరక ప్రకాశించుచున్నది. ఎప్పటికప్పుడే నేనొక్కరితను మిగులుచుంటిని. మహేంద్రజాలము నాచే ఛేదింప శక్యముగాకున్నది. వీని నెట్లు జయించుదాననని యాలోచించుచు మరియు ననేకమాయలు కల్పించి వారిని మోహపెట్టినది. కాని వాని నెల్లఁ బ్రతిమాయలచే నతఁడు రూపు మాపఁజేసెను.

రాహువిముక్తయగు చంద్రరేఖవోలె మాయాముక్తయై ప్రకాశించుచున్న కాంతిసేనుఁడు మార వికార దూషిత స్వాంతుండై తదాకారచేష్టావిలాస విభ్రమంబుల సంభ్రమముతో నుపలక్షించుచు నొందెరుంగని విస్మయత్వము నొందెను. స్త్రీమాయ యెల్ల మాయలకు మీఱినదికదా ?

వీరసేనుఁడు మేడనుండి తన్ను సాభిలాషగాఁ జూచుచున్నాఁడుగదా యని తెలిసికొని కాంతిసేన విలాసములం బరివర్తనము సేయుచు నందలమెక్కి సఖులతో నింటికిబోయినది. పిమ్మటఁగేసరిణి రాజపుత్రునొద్ద కరిగి నమస్కరించినది. అతండు దానింజూచి చిగురుబోఁడీ ! మీ దేవి నాతో మాటాడక యింటికిఁ బోయినదేమి ? నిన్ననేమో చెప్పితినే ? నా సామర్థ్యముఁజూచెనదిగదా ! మెచ్చికొన్నదియా ? ఏమన్నదియో చెప్పుము. ఇందుగూర్చుండుము. నీ సఖురాలు. మంచి చక్కనిదే ? యేమో యనుకొంటిని. అని అడిగినమాటయే యడుగుచుఁ జెప్పినమాటయే చెప్పుచు నుస్మృతవికారము సూచించెను. అప్పుడు కేసరిణి యతనిఁ మనమునఁ బరిహాసాస్పదముగాఁ దలంచుచు ముసిముసి నగవులతో దేవా ! మా రాజపుత్రిక నిన్నుచూచినదే మోహించిపోయినదని చెప్పవచ్చునది. మీ సామర్థ్య మేలాటిదంటే ? ... పెద్దగా స్తుతియించినది మిమ్ము భర్తగా కాంక్షించినది. ఇక మీ

యొద్ద దాచనేల ? ఆమె జవ్వనము రూపము సౌద్గుణ్యము నొందుట మీ రంగీకరించిన సప్పుడుగదా ? అని అత్యంత చాతుర్యముగాఁ బొగడుటయు నతం డుబ్బుచు నిట్లనియె.

కేసరిణీ ! కాంతిసేన యందరివలె నన్ను మోసముఁజేయలేదు గదా ? ఇంతకుముందు పెక్కండ్రకు నిట్లే పెండ్లి యాడెదనని చెప్పి బద్ధులం గావించినదఁట. నీ జాడఁ జెప్పుమనుటయు నది దేవా ! మనోహరాకారముగల దేవరను వరించుట కంటె భాగ్య మేమియున్నది. అది యెవ్వరినో పెండ్లి యాడవలసినదియేగదా ? వంచకుల వంచించినను దోసములేదు. కోరఁదగినరత్నము వాకిలిలోఁబడుచుండ త్రోసివేయు వెంగలి యెందైనం గలఁడా ? మీ కిట్టి సందియము కలుగరాదని మోహం బొదవించెను.

సరే అట్లయిన మేమంగీకరించితిమి. ఆమె కిష్టమున్నట్లు నీవే చెప్పుచుంటివిగదా ? ఇఁక జాగుసేయ నేమిటికి ? ముహూర్తము నిశ్చయింపుమని చెప్పుచుండఁగఁ గరభ శరభ శంతనులు వచ్చి దేవా ! ఇదియేమి పాపము ? మా కోరికలు తీర్పకయే పెండ్లి నిశ్చయించుకొనుచున్నారేల ? మీరును దాని మాయలోఁ బడిపోవుచున్నారు. సుఁడీ యని పలికిన నతఁ డిట్లనియె.

మీ కే కొంచెంతయు రానీయను. పెండ్లి యాడిన వెనుక నది మనకు వశ్యయు రాలై యుండక తీరదుగదా ? అప్పుడు దానితోఁ జెప్పి యొప్పించి మీ విద్యలు మీ కిప్పింతు, మీరు చింతింపకుఁ డని యోదార్చెను. అప్పుడు కేసరిణి జనాంతికముగా రాజపుత్రా ! గాంధర్వ వివాహంబునకు విధినియమంబులులేవు. నీవు రేపు ప్రొద్దుట నిక్కడికి దక్షిణముగానున్న పూఁదోటకు రమ్ము. అందు మీ యిరువురు గలసికొని మాట్లాడికొందురుగాక యని చెప్పి యొప్పించి చేతిలోఁ జేయి వైపించుకొని గురుతులు చెప్పి యప్పొలఁతి కాంతిసేనయొద్ద కరిగి జరిగిన కథయుం జెప్పినది.

మరునాఁడు దరుణోదయమునఁ గాంతిసేన సిద్ధకామంబున నౌక పూఁదోటఁ గల్పించి యందు దనల్పశిల్పకల్పనాసమానంబై జయంతకల్పంబగు సౌధం బలంకరించి నిజప్రతిబింబంబోయన నొప్పారు నొప్పులకుప్ప నప్పుడు విమానింపనుత్సాహముపన్నెను. దానిననుసరించి కేసరిణి తిరుగుచుండెను. ఇంతలో రాజసూనుండు దివ్యమణి భూషాంబరంబుల దాల్చి యుత్సాహముగా నా పుష్పవనంబున కరుదెంచెను.

కేసరిణి యెదురువచ్చి యర్ఘ్యపాద్యాదిపూజలు నిర్వర్తించి సింహాసనమిచ్చి యొక గద్దియం గూర్చుండఁ బెట్టెను. ఇంతలో నా మాయాసతి యరుదెంచినది. అమ్మించుబోణిం జూచి యతండు మోహపరవశుండై యది స్వప్నమో నిజమో తెలిసికొనలేకపోయెను.

అప్పుడు కేసరిణి యా మాయావతిచే నొకపూదండ నతనిమెడలో వేయిం చినది. అతండు పరవశుండై యా చంద్రముఖి పాణిగ్రహణముఁ గావించెను. అట్లు కేసరిణి వారికి మాయావివాహముఁ గావించి యిద్దరి నేకశయ్యాగతులం గావించి యరిగినది. అప్పుడతండు మోహాతిశయంబున—

సీ. లలితహారముల చిక్కులుదీర్పు నెపమున
గుండుగుబ్బలకుఁ జేతులు దగుల్చు
చిరుచెమ్మటలఁ దుడిచెడి కైతవంబున
నిద్దంపు చెక్కులు ముద్దునెట్టు
నసల రేగినశయ్య సవరించు నెపమున
గదిసియొయ్యనఁ బ్రీతి గౌఁగలించు
నెరికురుల్ ముడివైచు నెపమున దరిఁజేరి
గిలిగిలింతలువెట్టి కేరఁజేయు
గీ. తెలువఁ గెంపంటి వాతెర తేనెఁ గ్రోలు
నకుకు దీరంగ నఖరచిహ్నములనాటు
సురతిఁ గైకొనిపించు సుందరముఁజూచుఁ
జేలబంధంబు సడలించు సిగ్గుతోడ.

అట్లు మోహపరవశుండై యారాజపుత్రుండు రతిక్రీడ కుద్యోగించుటయు నక్కలకంఠి కఠినీభూతాలాభిషయై యతని యుత్కంఠ కంతరాయముఁ గలుగజేయు చుండెను. అది యెరింగి అతఁడు మదవతీ! కొదువ యేమున్నది. వెనుదీసెద వేమిటికి? నీ యభిలాషయెద్దియేనిం గలిగిన నుడువు మనుటయు నక్కుటిలాలక యలతిసగవు మొగమున మొలకలెత్త నభినవచితజా! మా కోరికలం దెలిసి తేలిక పడనేల! తప్పక తీర్తునంటివేని వక్కాణించెదనని పలికినది.

ఆ మాట విని యతండు స్మారవికారంబున మైకముఁజెందియున్నకతంబున నొండెరుంగక ఆహా! సుందరీ! ఇందులకు నీ దేహమున సందియ మేల గలుగ వలయును. నా ధనము నీ ధనము కాదా? కోర మేదియైన నిచ్చెదనని యొత్తిపలికిన నక్కలికి యిట్లనియె.

గీ. ఓమహేంద్ర నందనోపమపరరూప
యా మహేంద్రజాల మన్నదీయ
కామితంబుఁ దీరఁ గౌతుకం బేపార
నేర వోయుమియ్య ధర్మబుద్ధి.

అని కోరుటయు నతం డొండెరుఁగ కున్నవాఁడు కావున మరుమాట పలుకక యిదిగో యిచ్చుచున్నవాఁడ. నీవుఁ దెచ్చుకొమ్మని పలికినంత కంతకుమున్న [illegible] కాంతిసేన తన శాంబరీపాటవంబున మాయావతిని

నీరుదేర నీవలకు రప్పించి తానత్తోయంబుఁ గైకొని యతనియొద్దకుఁబోయి ధారవోయు మని యడిగిన నతం డించుకయు సంశయింపక నా మహేంద్రజాల మా జలమును జలధారాపూర్వకముగా నిచ్చివేసెను.

కాంతిసేన అప్పుడేయాజాల ముపసంహరించినది. పుష్పవనసము హొధము సంగిరించినవి. రాజపుత్రుండు తెల తెల్లబోవుచు నలుదిక్కులు చూచుచున్నంత సంతకుఁ బూర్వమక్కడికి సేనచే రప్పించియుంచిన రాజభటు లతనిం బట్టుకొని రెక్కలు గట్టి కరకర కంఠనలతోఁగూడ జెఱసాలం బెట్టిరి.

అప్పుడు రాజపుత్రుఁడు అయ్యో ! అయ్యో ! ఎంతమోసముఁ జెందితిని. అది యింద్రజాలమని యించుకయు విచారింపక చెల్లించితినిగదా ? అన్నన్నా ! అది మాయాపతియని యెఱింగినచో నాకాంతిసేనను గొప్పుఁబట్టి యీడ్చుకొని పోకపోయి తినా ? ఆహా ! యేమి నామోహము ? చేత దీప ముండియుఁ జీకటిలోఁ బడిపోయి తిని. భార్యయైనదిగదాయని యావిద్య యిచ్చితిని. శంతనా ! నీ మాట వింటిని కాను నీ వని నట్లే చేసినది. ఇప్పుడేమి చేయుదము. కోరలు తీసిన పాముల మైతిమి. మా తండ్రి కీవార్తఁ జెప్పువారెవ్వరు ? మాకు స్నేహితులు టక్కరిటమారియని యిరువురు దొంగలు కలరు. వారికడ నీమాయ లేమియు నుపయోగింపవు. వారు వచ్చిన మనల విడిపింపఁగలరని దుఃఖించుచున్న వీరసేను నూరడించుచు శంతనుఁ డిట్లనియె.

మిత్రమా ! పాపము నీవు మా నిమిత్తమువచ్చి యాపత్తునొందితివి. పురమీలో దానిం జయించువారు లేరు. నీతో మేమన్నియుం జెప్పిన దాని వలలోఁబడి నిక్షేపమువంటి విద్యఁగోలుపోయి వచ్చితివి. నీ టక్కరి టమారీలు వచ్చినను వారి అబ్బలు వచ్చినను నాబింబోకవతిని మోసపుచ్చలేరు. ఇఁక దా[illegible]లోఁ [illegible]పట్టు. మనమీ చెఱసాలనుండి తప్పించుకొనిపోవు నుపాయ మరయుదము. పిమ్మట దానిని మనము పోవుదము. మరియు మీ తండ్రికీవార్త దెలియజేయుదము. కోటలో మా పరిచారికులా తోటలోఁ గలరు. వారింబట్టుకొన లేదు. వారుపోయి చెప్పుదురు అని యాలోచించుకొనుచు నం దుఁ గొన్ని దినంబులుండిరి.

అని యెఱింగించి అతం డవ్వలి కథ మరల నిట్లు చెప్పఁదొడంగెను.

టక్కరి టమారి కథ

అన్నన్నా! ఆమె వైరులకు మాగాని రాజకుమారి కాదు. ఔరా! ఎంతెంతవారి నెట్లు చేసినది. వంచకుల వంచించు నేర్పు పూబోడికే కలదు సుమీ. బాపురే! కాంతిసేనా! టక్కరిటమారీల నిరువురఁ బోంకఁ బడజేసితివిగదా? అమ్మయో! వాఙ్మయమునందు లోకములు నిలుచునా? మారీచసుబాహులు కన్నను స్వల్పవాతాపుల కన్నను నామువ్వురు హెచ్చుమాయ నెరింగినవారు. అట్టివారిం బుట్టలోఁ బెట్టిన యామెచపట్టి శ్రీరామునికన్నను నగస్త్యునికన్నను నెక్కుడు బలశాలిని యని చెప్పనోపును. అని పొగడుచున్న వైతాళికుని మాటలువిని జంబుకుఁడనువాడు అన్నా! టక్కరిటమారీలన వారెవ్వరు? మారాజపుత్రిక వారలనెట్లు వంచించినది. ఆ వృత్తాంతముఁ జెప్పుమని అడిగిన నతండిట్లనియె.

జంబుకా! కిరథ శరథ శంతనులు రాజపుత్రికచే నవమానింపఁబడి ద్వీపాంతరమున కఱిగి యందు మహేంద్రజాల విద్యాపారంగతుఁడైన వీరసేనుఁడను రాజపుత్రు నాశ్రయించి వాని నిచ్చటికిఁ దీసికొని వచ్చిరి. అతండు విద్యచే నధికుఁడైనను నక్కటికి పలుపులతఁ జిక్కి తన విద్య ధారవోసి చెఱసాలలోఁ బెట్టఁబడెను. మొన్న జరిగిన వృద్ధరాజుగారి సంవత్సరీకోత్సవమందనుఁ గొందఱపరాధులు చెఱసాలనుండి విడువఁబడిరి. విమర్శింపక నప్పుడు కిరథ శరథ శంతన వీరసేనుల నలువురను వదిచి వైచిరి. ఆ రాజపుత్రుండు తమ దేశముపోయి తండ్రితోఁ దనయవమానముఁజెప్పి దుఃఖించుచు నింద్రజాల మహేంద్రజాల విద్యలకన్న నెక్కుడు మాయ నెఱింగిన టక్కరిటమారీలను నిరువుర దొంగలఁ బ్రమిత్రుల రప్పించి యిట్లు [illegible]పుచ్చెను.

మిత్రులారా! నన్నొక రాజపుత్రిక నమ్మించి మిక్కిలి యవమానపరచినది. మీ మాయా బలపరాక్రమములు లోకాతీతములు గదా! గోపురములను, గోడలును, గవాటములును మీ గమనమునకు నాటంకమును గలుగఁ జేయనేరవు. మీరు చెంతనుండి రేపి పెట్టి రహస్య స్థలమందలి వస్తువులైనను దీసికొని రాఁగలరు. మీరు పోయి యారాజపుత్రిని బట్టుకొని రెక్కలుగట్టి నా యొద్దకుఁ దీసికొని రావలయును. ఇదియే మీరు నాకుఁజేయు నుపకారము. అది నను మాయలమారి, పెండ్లి యాడెదనని సన్నలు చూపి మగవానినెల్ల వలలో వైచుకొనుచున్నది? ఆ మాట లేమియు వినక [illegible] కొనివచ్చుటయే కర్తము అని తప్పియ కుల శీల నామంబులన్నియు [illegible] గాంధర్వమున యరచుచు నిట్లనిరి.

మారిది యెంతపని? మీకీపాటి యుపకారము చేయనిచో నా

విద్యాపాటవ మేమిటికి ? మీరు మమ్మాదరించి మీ దేశములో కట్టిచ్చితిరి. కృతజ్ఞులమై యిప్పుడే పోవుచున్నాము. అని మీసములు దువ్వుటయు రాజపుత్రుండు సంతసించుచు శంతనాదుల వారికి సహాయముగాఁ బొమ్మనెను.

శంతనుండు దేవా ! ఈ దొంగలామెనేమియుం జేయలేరు ఏదో కపటము పన్ని వీరిని వంచించును. నా మాటఁ జూడుడు. మేమెక్కడికిఁ బోజాలము. ఇంటి యుండెదము అని ప్రతిమాలికొనిరి. అప్పుడా తస్కరులిరువురు పోనిండు. మాకె వ్వరు సహాయమక్కరలేదు. మేమే పోయి యా రాచపట్టిం గట్టి తీసికొని వత్తుమని వీరములు పలుకుచు బయలువెడలి యోడయెక్కి కడలిదాటి యావీటి కరిగి యొక రేయిఁ దమ విద్యాపాటవంబున నిరాఘాటముగాఁ గోటలోనికిం బోయి యంతఃపుర కాంతలెల్లఁ దద్దరిల్ల నల్లరిఁ జేయుచుఁ గేకలు వైచుచు రాజపుత్రిక కాంతిసేన యెందున్నది ? మాయలు పెక్కులు నేర్చినదఁట ? ఏదీ యిటు రమ్మనుఁడు. టక్కరిటమారీరము వచ్చితిమి. మా యేలికయైన వీరసేన రాజకుమారునిఁ బరిభ వించిన ఫలం బిప్పుడే యనుభవింపగలవని పలుకుచు నలుమూలలు తిరుగుచున్నంతఁ గాంతిసేన యొకమూలడాగి పరిచారికకుఁ గొన్నిమాటలు చెప్పి యంపినది.

అది వారికెదురు వోయి మీరెవ్వరు ? ఈ యర్ధరాత్రంబున నిచ్చటి కేమిటికి వచ్చితిరి ? కాంతిసేనను నేనే మీకేమి కావలయునని యడిగిన బరాసర నవ్వుచు ఓహో ! నీవేనా రాజపుత్రికవు. నీ రూపమునకు వలచియే మా రాజ పుత్రుండు మోసపోయెను. పద పద ఆతని పాదంబులఁబడి యపరాధముఁ జెప్పి కొనుమని పలుకుచుఁ జెరియొక చేయింబట్టుకొని యాజవరాలి నవలీల నంతఃపురము దాటించి భుజములపై నిడికొని యతిజవంబున బారుచుఁ గతిపయ ప్రయాణంబుల జలధిదాటి కళద్వీపముఁ జేరి వీరసేనునొద్దకుఁ దీసికొనిపోయి యిదిగో కాంతిసేన ? నీయిష్టము వచ్చినట్లు చేసికొనుమని పలుకుటయు శంతనుం డిట్లనియె.

బాపురే ! మీ సాహసము కొనియాడఁదగి యున్నది. అబోటి మీ [illegible] [illegible] [illegible] చెప్పలేదా ? ఇది కాంతిసేన కాదు. [illegible] దాటి మంచిదానినే తీసికొని వచ్చితిరని [illegible] [illegible]డే సిగ్గుపడుట [illegible] ఎంత మోసపోతిమి ? [illegible] తీసికొని వచ్చితిమి గదా ? [illegible], [illegible] తోఁగలదు. [illegible] తీసికొని [illegible] [illegible] [illegible] వెంటనే [illegible] [illegible] గాలించి [illegible] కాంతిసేనఁ బట్టికొని [illegible] తీసికొని పోవుచుండిరి.

అప్పుడంతఃపురకాంతలెల్ల [illegible] [illegible] [illegible] [illegible] చతురంగ బలములు యుద్ధసన్నద్ధములై [illegible] [illegible] వారి నాటంకపఱుప లేక పోయిరి. ఒక [illegible] [illegible] కాంతిసేన నేలంబడికిలంబడి ప్రాణములు వదలినది. అప్పుడా దొంగలు పరీక్షించి చూచి

అయ్యో! మన రాజపుత్రుని యభిలాష తీరినది కాదు ఈ మచ్చకంటి చచ్చినది. దేహం దీసికొనిపోయి యతని ముందరఁ బెట్టెదమా? అని యాలోచించుచుండఁ గేసరివచ్చి కన్నీరుఁగార్చుచు అయ్యో! మరణాంతరములు వైరములని శాస్త్రములు చెప్పుచున్నవి. ఈ చిన్నది మృతినొందినది. శత్రువుల యభీష్టములు తీరినవి. ఇక నీ శవముపైఁ గోప మేమిటికి? మా కిచ్చివేయుఁడు. దహనాది సంస్కారములు చేసికొందుమని వారికి జాలి పొడముసట్లు ప్రార్థించినది. అప్పుడు వాండ్రు పెలర్కించి తీసికొనిపొండు. ఈ శవముతో మాకుఁ బనిలేదు. అక్కడికిఁ దీసికొని పోయితిమేని కుళ్ళిపోఁగలదు అని పలుకుచు నా శవము నందువిడిచి దీనవదనులై సముద్రముదాటి వీనసేను నొద్దకరిగి శంతనాదులు నిన రాజపుత్రా! ఆ కాంతసేన పాపము మారాయిడికోడి దారిలోఁ జచ్చినది సుమీ అని జరిగిన కథయంతయుం జెప్పిరి.

అప్పుడు శంతనుఁడు పకపక నవ్వుచు రాజపుత్రా? నేను జెప్పలేదా? అప్పడతిని జయించువాఁడు పుడమిలో లేఁడు. అది పరకాయ ప్రవేశ విద్య నేర్చినదగుటఁ దన ప్రాణ మేశరీరము లోనో ప్రవేశింపఁజేసి చచ్చినట్లు కనంబడినది. ఆ పన్నము మీ రెఱుఁగక శరీరము వారికిచ్చివచ్చితిరి. కేసరిని దీసికొంబె మాయలమారి ఈపాటికి వీటి కఱిగియమ్మగువ యథాప్రకారము రాజ్యమేలు కొనుచుండును. అనినంత.

ఆ మాట విని వాండ్రు అయ్యో! ఆ కపటము మాకేమి తెలియును. నిజముగాఁ జచ్చినదేయని తలంచితిమి. మీరు రమ్మనిన రాము. మేమేమి చేయుదుము? రండు. తేపలకంబె మామాయ యొకరిపై ప్రయోగింపరాదు. ఆ రాజపుత్రికపై నామాయ యించుక వ్యాపింపదు. మేము పోఁజాలము. మాకనుజ్ఞ యిండని వాండ్రు రాజపుత్రుని కోరికొనిరి. రాజపుత్రుఁడు మిక్కిలి పరితపించుచు అన్నన్నా! ఇన్నట్టి దిట్టలు నాకు బాసటలు జేసినను నా కాంతిసేనను జయింపలేక పోయితిని గదా? ఆ పేరు వినినంత నా కాంత భీతిల్లదు. మొదట నింటి తీసికొనివచ్చిన పాంకాలికతో మాట్లాడితిని. దాని నవ్వుడుఁ జెప్పితిమని మనకు సహాయముఁ జేయుదు నని యనేక ప్రమాణికములు చేయుచున్నది. దాని వెంటఁ బెట్టుకొని పోవుఁడు. బాసినలన నెట్టొగుట్టుఁ దెలిసికొని యారాచపట్టిం దీసికొని రండు. ఈ మిత్రులముప [illegible]చేయక తీరదని బలవంతపరచిన వాండ్రెట్టకేని సమ్మతించి, యందాఱుఁగూడ [illegible] నాఁటి కలిగి దాని యింటిలోనే నివసించిరి.

అమ్మరునాఁడది రాజపుత్రికయొద్ద కరిగి నమస్కరించుచు ఒక [illegible] [illegible] కరుగెంచిరి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తటతట గొట్టికొనెను. ఆమ యాతండపాటు [illegible] యొందాప [illegible]

దేవీ! నీవింత తొందరపడవలసిన పనిలేదు. వాండ్రు మాయవిద్య లెఱిఁగినవారైనను నిన్నేమియు జేయలేరు. ఈ కథ విమరింపవు. వారామాట జెప్పుకొనుచుండ వింటిని. ఊరక నిన్ను బెదరింపవచ్చిరి. మాయింటనేయున్నారని యా తెరంగంతయు నుడివినది.

అప్పుడు కాంతిసేన కొంతధైర్యముఁ దెచ్చుకొని ఎట్టెట్టూ? ఆ మాట నీవు స్పష్టముగా వింటివా? కానిమ్ము. ఈ మాత్ర మవకాశమున్నదిగదా? కాకున్న బ్రహ్మాండము మున్నగు లోకములు నిలుచునా? యని పలికి దానికిఁ గొన్నిమాటలు బోధించి యంపినది. ఆ దాది వారియొద్దకువచ్చి వినయముతో మనోహరులారా! మీరు నన్నుఁ బుత్రిక వోలెలాలించుచుఁ దలపూవువాడకుండ నీయూరు తీసికొనివచ్చి బంధువులలో గలిపితిరి. మీ కెద్దియేని యుపకారము చేయవలయునని తలంపుగలిగినది. నేఁడంతః పురమునకుఁబోయి వచ్చితిని. ఆమె పెండ్లియాడవలయునని యూరకఁగుతూహలపడు చున్నది. తగినవరుఁడు దొరకలేదు. వీరసేనుఁడనుకూలుఁడనియే యెంచినదికాని తనతో నాద్వీపము రమ్మనుటచే నంగీకరించినది కాదు. ఎట్టివానినైనను బుట్టినింటిసిరియందభిలాష యుండక పోవదు. ఇప్పుడా రాజకుమారునే పెండ్లియాడెద. వార్త నంపుమని నాతోఁ జెప్పినది. నాకు వేరొక బుద్ధి పుట్టుటచే నతనియందు దోషారోపణముఁ జేసితిని. మీకు గల మాయా బలపరాక్రమములు వానికిలేవు. మీ ఖ్యాతి యంతయు నా దీవియందున్న ప్పుడు విన్నాను. మిమ్మే పెండ్లియాడుమని చెప్పఁ దలచు కొన్నాను. దీనికి మీ యభి ప్రాయమేమని యడిగిన నాదస్యులు సంతసించుచు నిట్లనిరి.

ఇంతీ! కాంతిసేన పెండ్లియాడెదనని చెప్పి మగవారినిఁ బెక్కండ్ర వంచిం చినదట కాదా? ఆమాట నమ్మవద్దని మా రాజపుత్రుడు పలుమారు నాతో జెప్పి యుండెను. నీ మాటలు సూడ వేరొక తెరుఁగుగానున్నవి. అవును ఆఁడుది యెన్ని నాళ్ళు పెండ్లి యాడక బిగబట్టుకొని యుండగలదు. నీ యిష్టము. వంచనగాక యదార్థ ముగా నీకట్టి యభిప్రాయమున్న సంతోషమేకాదా యని పలికిన నక్కలికి యిట్లనియె.

అన్నలారా! ఆ రాజపుత్రుఁడు మీతో నట్లేమిటికిఁ జెప్పెనో గ్రహించు కొనరాదా? తాను వలచియున్నవాఁడు. మీ పౌరుషమునకు వచ్చి యామెమెచ్చునంటి మిమ్ము వరించిన మీరు పెండ్లియాడి పోదురేమో యని యట్లు మాయామాటలాడినెను. మంచి వస్తువు యందెవ్వరికిష్ట ముండదు? ఆమకు వివాహమునందు మిక్కిలి వేడుకగా నున్నది. కనుక నింత చెప్పవలసి వచ్చినది. రేపు పోయి మాట్లాడివచ్చెద. మాట లేమిటికి? నిశ్చయమే యని తలంపుడు. అని చెప్పి వారి సంతోష వారిధిలో ముంచినది.

అది మొదలు వాండ్రు దానితో నీవుపోయి వచ్చితివా? పెండ్లి నిశ్చయిం చితివా? రాజపుత్రిక యేమన్నది? అని ముచ్చటించని గడియలేదు. ఆ దాదియు నదిగో యిదిగోయని నాలుగుదినములు గడపి యొకనాఁడు ఒక్కరితో రహస్యముగా నిట్లనియె.

ఒక్కరి? రాజపుత్రికతో ఏ మాట చెప్పితిని. ఇరువురను నెట్లు పెండ్లి

యాడుదును. వారిలో నీకిష్టమైన వాఁడెవ్వఁడో చెప్పుమని యడిగిన నీమాటయే పెద్దగాఁ జెప్పినది. నిన్నుఁ బెండ్లియాడుట కంగీకరించినది. మరివాఁ డిందుల కేమనునో యూహింపుమని చెప్పినవాఁడు నలుదిక్కులుచూచుచు నిట్లనియె. అవును. నీవన్న మాట సత్యమే. ఒక్కపడుచు నిద్దరెట్లు పెండ్లియాడుదురు. ఈ మాట మేము విమర్శించుకొనలేదు. అతం డేమనగలఁడు? రాజపుత్రిక కెవ్వరి యదిష్టమో వానినే పెండ్లియాడమని చెప్పుము అని బోధించెను. ఆ దాది టమారితోఁగూడ నిట్లే చెప్పిన వాఁడును టక్కరి చెప్పినట్లే చెప్పెను.

అదియొకనాఁడు వారి నిరువురను నొకనికిఁ దెలియకుండ నొకరి నా రాజపుత్రిక యున్న ప్రాసాదమునకుఁ దీసికొనిపోయి చెరియొక చోటం గూర్చుండఁబెట్టినది. టక్కరికి దెలియలేదని టమారియు టమారికిఁ దెలియలేదని టక్కరియు సంతసించుచుఁ దా నొక్కరుఁడే అక్కడికి వచ్చితిననియుఁ దానే రాజపుత్రికను బెండ్లియాడుచున్నాననియు నుబ్బుచుండిరి.

అప్పుడు తొలుత గాంతిసేన జగన్మోహనరూపముతో టక్కరియొద్ద కరుదెంచి యా దాదిం జూచి యోసీ! నీవు పొగడిన పురుషుఁ డితండేనా? నాకు వీనివలన నోలి యేమి యిప్పించుచున్నావు. నా విద్య వీని కిచ్చుచున్నాను. వీని విద్య నాకిమ్మని చెప్పితివా? అని తళుక్కుచూపులు వానిపైఁ బరగించుటయు మోహపరవశుండై యెదలెరుగక యే మాటయాడుటకును నోరురాక యా సుకామణికిఁ దనటక్కరి విద్యధారవోసి యింద్రజాలము తనకిమ్మని కోరికొనియెను.

ఇదిగో! ఇప్పుడే వచ్చుచున్నాము. వివాహమునకు సర్వసిద్ధము చేయింపుమని నుడువుచు టమారియొద్ద కరిగి వానితోఁగూడ నట్లే పలికి వలపున నొడలెఱుంగకుండఁ జేసి వానివిద్యసైతము ధారవోయించుకొన్నది.

అప్పుడు వాండ్రు పెండ్లికూతురు మనల దమదెసకు వచ్చునని యాసతో నెదురు చూచుచున్నంతలోఁ గొందరు రాజభటులువచ్చి వారి పాదంబులకు సంకెలలు తగిలించి రెక్కలువిరిచికట్టి చెరసాలలోఁ బెట్టిరి. టక్కరిటమారీలు మాయాబలశూన్యులై పట్టుపడి బందీగృహంబునఁ బెట్టబడిరని విని రావణకుంభకర్ణులవధ విని వేల్పులు సంతసించునట్లు భూలోకప్రజ లందరు సంతసించిరి.

కొన్నిదినములైన వెనుక కారాగృహరక్షకుల నెట్లో వంచించి టక్కరి టమారీలు తప్పించుకొని పారిపోయి కుశద్వీపమున కరిగి రాజపుత్రుం గాంచిరి. వీరసేనుండు వారిం జూచి, చోరులారా! కాంతిసేనం దీసికొని వచ్చితిరా? ఇంత యాగు చేసితి రేల? మిమ్ముఁ జూచి మాచిగురుబోఁడి వెంటవచ్చినదియా? అచ్చటి విశేషములు చెప్పుఁడని అడిగినవాండ్రు కన్నీరుఁ గార్చుచు నిట్లనిరి. చేత నాయుధములేక శత్రు వుల [illegible] బాంధవము రాకపోవునా? మాయాబలశూన్యుల మైతిమి. పోఁడాల [illegible] బలవంతమున మమ్ముఁ ద్రోచితివిగదా? మన ప్రకారముఁ

జేయుదునని నమ్మించిన యాదాసిరంత మాయిద్దరిలోఁ గంతలు వెట్టి యారాచపట్టిం బెండ్లి చేయుదనని యేమేమో చెప్పి నమ్మించినది. మీ మాటలే యసత్యములని బోధించినది. కాంతిసేన తన తక్కుచూపులు మాకెరవై చి మస్కువలలో వైచికొని మా విద్యలు లాగికొని చెఱసాలం బెట్టించినది. ఎట్లోతప్పించుకొని వచ్చితిమి. రాజపుత్రా! మీరన్నంతయు జరిగినది. మాకూటిలో దుమ్ముపడినది. తరతరంబులనుండి యీ విద్యలు మావంశమునందు నున్నవి. మాపేరు చెప్పిన నెంతెంతలేసి మహారాజులైనను మాకు వెఱచుచుందురు. ఇప్పుడు పట్టి నిర్భాగ్యుల మైపోతిమి అని యా తస్కరులు తిరుపురు విగ్గరగా నేడువఁ దొడంగిరి.

కరత కరత కంతనులు పక్కన నవ్వుచుండ రాజపుత్రుండు వారినూరడించుచు మీకు వచ్చిన భయములేదు. మీ కుటుంబముల మేము పోషించుచుందుము. యథేష్టముగాఁ దిరుగుఁడని చెప్పెను. వాండ్రు దుఃఖించుచు నింద్లకుం బోయిరి.

రాజపుత్రుండు కంతనాదులతో నిఁక మన మాకాంతిసేనను వంచింపలేమా? పుడమి నెందైన మాయాబలవేత్తలులేరా? కర్తవ్య మేమి యని యడిగిన కంతనుఁడు రాజపుత్రా! విద్యలు నేర్చినవారు పెక్కండ్రు పుడమియందు దుందురు. కాని కాంతిసేనను మాత్రము జయించలేరు. మనమిక దానిజోలికిఁ బోక సుఖముగా నిందుండవలసినదే. లేనిచో ముప్పు రాకమానదని యుత్తరముఁ జెప్పెను. అందులకు సమ్మతింపక వీరసేనుఁడు కాంతిసేనం బరాభవించు తలంపుతో శాంబరీ విద్యాభిజ్ఞుల నరయుచు కంతనాదులతోఁ గూడికొని కొన్ని దినములు దేశాటనముఁ గావించెను.

అని యెరింగించి యవ్విరించి కులవతంసుఁ డప్పటికి సమయాతీతమగుటయు నవ్వలి కథ నవ్వలి మజిలీయందిట్లు చెప్పఁదొడంగెను.

ఎనుబది రెండవమజిలీ.

కామందకుని కథ

కంతనా! ఈ యగ్రహారములో జలంధరుఁడను బ్రాహ్మణుడు గజకర్ణ గోకర్ణములను మహామాయావిద్యల నెఱింగియున్న వాఁడట. అతడు మహాగపళ్ళాలి యగుట నెవ్వరిపైన నవి ప్రయోగించఁడట. మరియు నాయనకుఁ గామందకుఁడను కుమారుఁడు గలఁడట. వాడు సకల గుణాభిరాముఁడని చెప్పిరి. ఏవిద్య రాకున్నను తండ్రికొక్కరుఁడే కొడుకగుట వానియం దత్యంత ప్రేమఁగలిగి యున్నవాఁడట. మన మా కామందకు నాశ్రయించి యా కాంతిసేన వృత్తాంతముఁ జెప్పి దాని వంచింప తెఱం గెఱుంగుదము. కుమారుఁ డెట్టిఁవాఁడైనను దండ్రి తనకు వచ్చిన విద్య నుపదేశింపక మానఁడు. ఆవిద్యలు మనకు స్వాధీనములైనచో నా రాజపుత్రినిఁ దాదిగా నేలఁ బోవుదుమా? అని చెప్పిన వీరసేనుని మాటలు విని కంతనుఁడు కానిమ్ము. నీవు దోఁచినట్లు చేయుమని యుత్తరముఁ జెప్పెను.

అప్పుడు శరభ శరభ శంతన వీరసేనులు నలువురు నయ్యగ్రహారములోఁ బ్రవేశించి మెల్లగాఁ గామందకునితో మైత్రిజేసి పది దినములు కలిసిమెలసి వర్తించిరి. ఒకనాఁడు రాజపుత్రుండు కామందకుంజూచి మిత్రమా! నీతండ్రి మిగుల విద్వాంసుఁడు. గజకర్ణ గోకర్ణములను మహావిద్యల నెఱింగిన ప్రౌఢ. అట్టివాని కొమరుండవు నీవింకనుం బెండ్లి యాడితివి కావేమి? నీకెవ్వరు కన్యనిచ్చిరి కారా? యేమియని యడిగినఁ గామందకుం డిట్లనియె.

వయస్యా! పెండ్లి పెండ్లియని మావారు నిత్యము నిర్బంధించుచున్నారు. పెక్కండ్రు పిల్లల నిత్తుమని వచ్చిరి. నాకు నచ్చిన పిల్ల దొరకక పెండ్లి యాడితిని గాను. అదియునుంగాక మా బ్రాహ్మణులలో హావభావ విలాసములం దెలిసికొన్న కన్యక లుండరు.

సీ. ప్రతిదివసంబు తప్పకఁ దానమాడుఁ జ
న్నీళ్ళ నిష్ఠకు మేని నిగ్గు సెడఁగఁ
నసఁపోయగ వెండ్రుకల్ గొనబుమీరఁగ దువ్వి
సిగఁజుట్టుకొనక వైచుకొను దురుము
చెలువు మీరంగఁ గుచ్చెళులు దీరిచి వల్వఁ
గట్టదు మడియంచు జుట్టఁబెట్టు
మోమునందున నందముగఁ జిన్నితిలకంబు
దిద్దక మరిబెట్టుఁ బెద్దబొట్టు
గీ. నగలు దాల్పఁగ నేర్వదు వగలు మీర
బలుక నేరదు హావభావముల నెఱిఁగి
వ్రతములకె కాని రతులకుఁ బనికిరాదు
వేషముల నేమి యెఱుఁగని విప్రకాంత.

బ్రాహ్మణకన్యకలు శృంగార కళాచాతుర్య రహితలని పెండ్లి యాడుట మానితినని చెప్పఁగా విని రాజపుత్రుండు నవ్వుచు నిట్లనియె.

చెలికాఁడా! నీవు రసికశేఖరుండ వగుదువు నీకుఁ దగిన నెలఁతయున్నది. పెండ్లి యాడఁగలవా? ఆ సొగసు, ఆ వగలు, ఆ యొయ్యారము, ఆ చాతుర్యము, ఆ విలాసములు, ఆ మాయలు బ్రహ్మసృష్టిలో మఱియొకయాఁడ దానికిఁ గలవనిచెప్పలేము. అది స్వతంత్రముగా రాజ్యముఁ జేయుచున్నది. క్షత్రియకన్యక దానిపేరు కాంతిసేన. ఇంద్రజాల మహేంద్రజాల టక్కుటమారివిద్యలన్నియు నేర్చియున్నది. మీ తండ్రి యెఱిఁగిన గజకర్ణగోకర్ణ విద్యల మాత్రమే దానికిఁ దెలియవు. వాని నీ వుపదేశముఁ గొంటివేని నిన్ను వరింపగలదు. దాని మాయకులోనై విద్యయిచ్చితివేని మావలెనే కష్టపడుదువని యా కాంతిసేన వృత్తాంతము తాము పొందినపరిభవము లోనగు కథ యంతయుం జెప్పెను. అప్పుడా కామందకుఁడు చంకనాగరవైచఁ దండ్రియొద్దకరిగి

నమస్కరించుచు జనకా! మీరు నాకుఁ బలుమారు పెండ్లి ప్రయత్నముఁ జేసితిరిగదా! నే నుపేక్షించినందులకు ఫలమిప్పటికి దొరికినది. నాకోరిక లక్షణంబు లన్నియుం గల చిన్నది నేఁటికి గనఁబడినది. కాంతిసేన అను రాజపుత్రిక నాకుఁ దగియున్నది. మీ పెద్ద సన్న విద్దెలు రెండును నా కుపదేశింపుఁడు. త్వరలోఁ బెండ్లియాడి మీ యొద్దకు దీసికొని వచ్చెదనని తద్వృత్తాంత మంతయు నివేదించెను.

ఆ తపస్వి పక్కున నవ్వుచు కామందకా! నీ బుద్ధికౌశల్యము, నేనెఱుఁగనిది గాదు టక్కరి టమారీలనే మోసపుచ్చిన యా రాజపుత్రికను నీ వెట్లు వంచింపఁ గలవు వలదు. వలదు. ఇంటికడ సుఖంబుండుమని యెంతయో బోధించెను గాని యాతండు సమ్మతింపక నావిద్యలుపదేశింపనిచో బలవంతముగా సమసెదనని పలుకు చుండెను.

ఒక్కడే కొడుకుగావున నేమనుటకు నోరు రాక జలంధరుఁడు పో పొమ్ము. నీకు గజకర్ణ విద్య మాత్రముపదేశించుచున్నాను. రెంటికిఁదగవు ప్రజ్ఞాగల వాఁడవైతే దానితో కార్యంబు సాధించుకొనవచ్చునని పలుకుచు నావిద్య నుపదేశించెను.

కామందకుఁ డాక్షణమే శంతనాదులకడ కఱిగి మిత్రులారా! నాతోరండు! ఆ రాజపుత్రికను మీ యెదుటనే పెండ్లియాడెదనని పలుకుటయు వారనలువురుఁ బట్టుకొని వాని విద్యాలాభము విని పరమానంద భరితులై వానివెంట నరుగుచు నిట్లనిరి. కామందకా! నిన్నుఁ బెండ్లియాడెదనని చెప్పి నీవిద్య లాగికొనఁగలదు. దానిమెడలో మంగళ సూత్రముఁ గట్టువరకు దాని మాట లేమియు నమ్మవద్దు. పెక్కులు వలపులు జూపఁగలదు. దానికిని వశము కాఁగూడదు, నీవు పెండ్లియాడితివేని మాకిష్టమే. మావిద్యలు మాకిప్పింపవలయుం జుమీ! అని పలుమారు వానికిఁ జెప్పవలసినమాట లన్నియుం జెప్పిరి. అతం డోహో! నాకింతఁ జెప్పవలయునా? నే నెఱుఁగనివాఁడను గాను. కావలసిన వేన వేల మాయలు మీకుపదేశించెదనని సగర్వముగా నుడివెను. వాని మాటలు విని శంతనుఁడాక్షేపించుచు వీనిం దప్పక నప్పులోఁజి విద్యలాగి బద్ధుం జేయఁగలదని నుడివెను.

అట్లు కామందకునితో ముచ్చటించుచుఁ గొంతదూరము వచ్చి శంతనాదులు రాజపుత్రిక తమ్ముఁబట్టించునను వెరపునఁ బురిఁ జొరనొల్లక వేరొక గ్రామమునకుఁ బోయిరి. కామందకుఁడు మాత్ర మా వీటికిం జని తన విద్యాప్రభావంబు లుపయోగించుఁ జాటం బంచి తనతోఁగలహమునకు రమ్మని రాజపుత్రికకుఁ బత్రిక నంపెను.

కాంతిసేన యయ్యుదంతము విని కేసరిణికిఁ గొన్ని పనులుపదేశించి యాకామందకునొద్ద కనిపినది. కేసరిణి యల్లన నతనియొద్దకరిగి నమస్కరించుచు అయ్యా! నేను రాజపుత్రిక దాదిని. ఆమె మీ రాకఁగని మురిసినది. [illegible] కక్క జపటినది మీరు లోకపూజ్యమైన విప్రవంశమున జనించితిరి. [illegible] జనకమైన విద్యల సంపాదించితిరి. మీకు మా రాజపుత్రి [illegible] దా? పూజించి

యంతఃపురమునకు దీసికొని రమ్మన్నది. వీరసేనునకు రాజపుత్రుని ప్రోత్సాహమున మీరిట్లు పోట్లాటకు వచ్చినట్లు తలంచుచున్నాము. ఆ రాజపుత్రుఁడు మా కాంతిసేనను బెండ్లియాడెదనని చెప్పి చాల చిక్కులు పెట్టెను. అని వారిమీఁద నేరము మోపి యుక్తిగాఁ జెప్పినది.

ఆ మాటలు విని యావిప్రకుమారుండు ఓహో! నీ మాటలు మిగుల వింతగా నున్నయవి. కాంతిసేన వారి సందరిని బెండ్లియాడెదనని చెప్పి విద్యలు లాగి చెఱసాలం బెట్టించినదఁట కాదా? వారందరు కాంతిసేన చాల క్రూరురాలని చెప్పిరి. నీ మాటలచే నట్టిదోషమేమియు గనంబడదు. యెంతయో సన్నాహముతో నా సింహాసనము కిపుడు వచ్చునని తలంచితిని. ఈ మాత్రమునకే యంతగాఁ జెప్పిరి అని యుబ్బుచుఁ బలికిన గేసరిణి యిట్లనియె.

ఆర్యా! సీటికోలఁది తామర యనినట్లు మా రాజపుత్రిక క్రూరులకుఁ గ్రౌర్యము జూపక మానదు. టక్కరి టమారీలువచ్చి చేసిన యల్లరికి మేరయున్నదా? వారిని దండించుట తప్పా? చెప్పుడు. పెనంటివారు యందేలోప మున్నదని కపటము జేసెదిని. ఆమె యవివాహితయై యింతకాల ముండుటకు మీచేతఁ బట్టుటయే ఫలమని యూరక స్తుతియించుటయుఁ గామందకుఁడు వారు చెప్పిన మాటలన్నియు మంచి యాస్తవము సత్యమని నమ్మి యిట్లనియె.

చేటీ! నేను గాంతిసేనను బెండ్లియాడుట కంగీకరించితిని. ఆమెనుండుగా నావిద్య యిమ్మనిన నీయను సుమా! తొలుతనే చెప్పుచుంటిని. మంగళసూత్రముఁ గట్టిన పిమ్మట నాలోచింతును. ఆ మాట యిష్టమేని చెప్పిరమ్ము లేనిచో నేనొడంబడను. పలికిన నవ్వుచు నది ఆర్యా! మీ కీసందియమేల కలుగవలయును. మీరు భర్తయైనఁ జాలునని మా రాజనందన యానందించుచున్నది. మీ విద్యలు మాకేమియు నవసరము లేదు. మంగళసూత్రముఁ గట్టిన తరువాతనే యీయవచ్చునని పలికి యతని వెంటఁ బెట్టుకొని నగరిలోనికిఁ దీసికొనిపోయి రాజోపచారములు జేయించినది. పెక్కులేల? ఒకదాసి పుత్రిక నలంకరించియదియే రాజపుత్రికయని చెప్పి యతనికి వివాహము గావించిరి. దాని మెడలో మంగళసూత్రము గట్టినతరువాతఁ గాంతిసేన వశ్యురాలైనదని సంతోషించెను.

పిమ్మటఁ బెండ్లికూతురిచేత గజకర్ణవిద్య తనకిమ్మని యడిగించిరి. పెండ్లియైనదిగదా? ఇఁక యెక్కడికిఁ బోగలడని యా విద్య భార్యకు ధారవోసెను. అది [illegible] రాజపుత్రికకిచ్చినది. శాంబరీ విద్యాబలసంపన్నుఁడైన యా కామందకుని బట్టి దీర్ఘాలంకరాలం బెట్టించినది.

ఆ [illegible] గూఢచారులవలనఁ దెలిసికొని కరభ శరభ శంబసవీర సేనులు [illegible] ప్రకాశించుచు వానితండ్రి జలంధరునొద్ద కరిగి నమస్కరించుచు నార్యా! [illegible] గాంతిసేన తగని యవమానముఁ జేసినది. దాసీపుత్రిం బెండ్లిఁజేసి

యావిద్య లాగి చెఱసాలలోఁ బెట్టినది. మామాట లేమియును వినక తన యిష్టమువచ్చి నట్లుచేసి యవమానితుండయ్యెను. ఉత్తమ బ్రాహ్మణపుత్రునకు దాసీపుత్రికను బెండ్లి చేయుట యుచితమా యని పలుకుచు జలంధరునకి రోస మెక్కించిరి.

ఆ కథ విని యాతపస్వి నామాట విననందులకు వాని కీపాటి ప్రాయశ్చిత్తము కావలసినదే కోసిండు. దుష్టుఁడుశిక్షింపఁబడెనని యుపేక్షించిన విని వానితల్లి మిక్కిలి పరితపించుచు అయ్యో! చిన్నతనమునే నేడియా యనెనని వాఁడు చెఱసాలలో నుంత సూరకుండునా ? ఇఁక మన నియమంబు లేటికి ? చాలుఁజాలు. వాని వేగమ ౧౪
విడిపించుకొనరండు. అంతపనుక నేను భుజింపనని పట్టు పట్టినది.

ఆ తపస్వి అక్కటా ! నేనేమి చేయుదును ? నా విద్య యిరులపీఠ రై బ్రయోగింపను. ఆ జాణ నా మాటలు వినివాని విడుచునా ? కర్తవ్యమేమియని యాలోచించుచున్న సమయంబున నతని శిష్యుఁడు తిమ్మర్సు మనుమఁడు రత్నపాదుఁ డనువాఁడు గురునకు నమస్కరింపుచు నార్యా ! మీరీ కార్యమునకై యిట్లు చింతింప నేమిటికి ? నాకా గోకర్ణవిద్య నుపదేశింపుఁడు. ఆ రాచపట్టిని శిక్షించి మీ కుమారుని విడిపించి తీసికొని వచ్చెదను. అట్లు చేయనేని తిమ్మర్సు మనుమఁడఁగానని సాటో పముగఁ బలికెను. వాని బుద్ధిబల మంతకుముం దెఱిఁగియున్నవాఁడు కావున న గురుండు సంతసించుచు వాని కప్పుడే యా మంత్ర ముపదేశించి వత్సా ! నీకు మే ౧౫
మిపాయములు చెప్పనక్కరలేదు. పరులు నొవ్వకుండఁ గార్యమును సాధించుకొని రమ్ము. పొమ్ము. అని దీవించి యంపుటయు నా రత్నపాదుండు శంతనాదుల నడిగి యా రాజపుత్రిక చరిత్ర మంతయుఁ దెలిసికొని వారి వెంటఁబెట్టుకొని యా పట్టణంబున కరిగెను.

శంతనాదులు వాని రూపురేఖా విలాసములును సాహసధైర్య గుణంబులును బరికించి తప్పక వీఁడు రాజపుత్రికను జయింపఁ గలఁడని తలంచిరి.

రత్నపాదుని కథ

మంత్రతంత్రాది షణ్ముఖ విద్యలకెల్ల నధికమైనది గోకర్ణవిద్య [illegible] మహిమలు లేవు. రత్నపాదుఁ డట్టివిద్య సంగ్రహించుకొని [illegible] ఘంటసాలపురంబున ననేక సేవకుల గల్పించి ఖేటక ఖాడ్గాది శస్త్రముల [illegible] నట్లుఁ జేయుచు [illegible] పట్టణము పుట్టించునట్లు గల్పించెను.

[illegible] చుపుటపట్టణము పౌరులెల్ల దు శిరఃబాల ప్రస్థము గా [illegible] [illegible] సేవకులు [illegible] బలములు పోర నరుదెంచినవని తలంచి [illegible] [illegible] సేకల [illegible] జేయించినది. కాని క్రమముగా [illegible] [illegible] [illegible] కనంబడకుండుట శంకించుకొని యుంచె [illegible] విద్యా మహిమయే నని

మాయాబలములని తెలిసికొని తమ ప్రజలకెల్ల వెరవవలదని బోధించినది. కాని ధైర్యము నిలువక వారు పారిపోవ దొడంగిరి.

రత్నపాదుఁ డొరులకుఁ గనంబడకయే యొకసారి భూకంపముఁ గలుగఁజేసి బొంగరమువలె నా ప్రోలంతయుం గిరగిరఁ ద్రిప్పివైచును. మరియొక మాటు మహావాతంబుతోఁగూడ జీమూత సంఘంబులు కల్పించి పిడుగులే వర్షముగాఁ గురిపించును. ఒకతేప లంకాపురంబువోలె విస్ఫులింగచ్ఛటాటోపములతో నాభీలజ్వాలాసముజ్జ్వలంబగు పావకంబుఁ గల్పించి గృహంబుల దహింపంజేయును. దేవదానవక్షుభితమగు మందర నగరంబు చాడ్పున నప్పురంబు సంక్షోభించుటయు నదియకాల ప్రళయమని ప్రజలు తల్లడించుచుండిరి. స్వప్నమందుఁ బొందు బాధలకు వెఱచుచు మేల్కొనినపిదప నేమియుండోపని భంగి జాలానంతర మావంత యావంత యైనఁ గానిపింపదు.

ఒకనాఁడు పౌరులెల్లరు రాజపుత్రిక యొద్దకుఁబోయి దేవీ! నీవిట్లుపేక్షించిన నిలువఁ గలమా? ఇట్టి యుపద్రవము లేనాఁడును మే మెఱుఁగము. ఈ మాయలన్నియు నీ రాజ్యముననే పొడముచున్నవి. ఈ విపరీతములకు హోమములుగాని శాంతులుగాని జేయింపుమని యేకగ్రీవముగా మొఱవెట్టిరి.

ఆ చిన్నది యిదియొకజాలము. ఇందులకు వెఱవ నక్కరలేదు. ఈ బాధలేమియు మిమ్ముఁ బొందవు. రెండు మూఁడు దినములలోఁ బ్రతిక్రియఁ గావించెదఁ జింతింపకుఁడని యూరడించుచు మన పట్టణమునకు వింతవా రెవ్వరేని వచ్చిరేమో చూచిరమ్మని నలుమూలలకు దూతలం బంపినది.

రత్నపాదు డొక్క దేవాలయములో వసియించెను. రాజభటు లతనిజూచి మీ దేయూరు? ఇందేమిటికి వచ్చిరి? మీ వృత్తాంతముఁ జెప్పుడని యడిగిన నతండు, పో పొండు. నాజోలి మీకేల? నే నెవ్వండనో యేదేశస్థుఁడనో యని తిరస్కారముగా నుత్తరముఁ జెప్పుటయుఁ గింకరులరిగి యత్తెఱఁగు దెలియించిరి. అప్పుడా రాజపుత్రిక కపటవిద్యా ప్రయోగసమర్థయగు కేసరిణింజేరి యతనియొద్ద కంపినది. అదిపోయి యచ్చట బ్రహ్మతేజంబున విరాజిల్లుచున్న యా భూసుర కుమారుంజూచి తల వంచుచుఁ జేరి నమస్కరింపుచు నిట్లనియె.

మహాత్మా! తమ వియోగమున దేశవాసులు చింతింపు చున్నారు! అభిపూర్వవర్ణంబు లెట్టివి? మీ వేషముచూడ భూసురవంశ పావనులని తోచుచున్నది. ఇదియును మా నగర ప్రజలకు నాశ్చర్యకరముగు వింతలం గనబడచినవారు [illegible] కలుగఁజేసెను. మా రాజపుత్రికి మీ సేమమరసి రమ్మన్నది. [illegible] అతండు [illegible] నడిగిన నప్పుడు [illegible]

మహాత్మా! నీపేరు కేసరిణియా యేమి? ఈ మాటలు చాల [illegible].

మీ రాజపుత్రికి మాకుఁ గావించిన యాతిథ్యమునకు సంతసించితిమి. మాది దక్షిణ దేశము. బ్రాహ్మణులము. దేశాటనముఁ జేయుచుంటిమి. మీ యేలికసాని మాయా విద్యలలో మిగుల ప్రౌఢురా లనివిని యీయూరు వచ్చితిని. మీరు చూచిన వింత లన్నియు నేను గావించిన వానివలే. ప్రతి[illegible]ం ఏమియుఁ జిన్ని మీ రాజపుత్రిక వాని సహకరించినది కాదేమి? అని యడిగిన వినయము సూచించుచు నా వగలాడి యిట్లనియె.

అయ్యారే! మీ సామర్థ్య మనన్య సామాన్యమైనదిగదా? మీ ప్రభావములో సహస్రాంశమైనను గాంతిసేనకు లేదు. మీ కెట్టెదురాడఁ గలదు? ఇప్పు డామె వివాహమాడు తలంపుతో నున్నది. విద్యలలోఁ దన్నెవఁడోడించునో వానిని భర్తగా స్వీకరింతునని నియమముఁ జేసికొని యున్నది. మీ కిప్పుడామె యోడినది కావున నామెకు మీరే భర్తలు. రాజ్యలక్ష్మితోఁగూడ నా చేడియఁ బాణిగ్రహణముఁ జేసికొనుఁడని చాతుర్యముగాఁ బలికిన విని యతం డిట్లనియె.

కేసరిణీ: మీ రాజపుత్రిక చరిత్ర మంతయు మేము వినియున్నారము. పెక్కండ్ర నిదివఱకే పెండ్లియాడి యున్నదఁట. న న్నెన్నవ మగనిగా భావింతువు? నా విద్య యోలిగా నుపదేశింపవలయునా? తరువాత నన్నుఁ జెఱసాలం బెట్టింతురా? మీ మాయలలోఁ బడుటకేను కరభ శరభ కంతనుల గాను. టక్కరి టమారీలగాను. మీ టక్కులు నాకడ సాగవు. మా గురుపుత్రునిఁ జెఱసాలలో బెట్టించిరి. ఇప్పు డతని విడువరేని మదీయ మాయా విద్యాపాటవంబున మీ పట్టణమంతయు నేటం గలిపెదను. చూడుమని పలికిన నులుకుచు నక్కలికి యిట్లనియె.

ఉజ్వా: మీ వద్ద నిజముఁ దాచనేల? మేము పెక్కండ్ర వంచకుల వంచించినమాట సత్యమే. మా మాయకు లోఁబడక మిగిలిన వానిచే మా రాజపుత్రిక పెండ్లియాడఁ గలదు. మీ రతీతులు కావునఁ దగినవారని చెప్పితిని. దీనం దప్పేమి యున్నది? రండు. మా రాజపుత్రికం బెండ్లియాడుడు. మా కపటంబుల గ్రహించితిరేని మాకుఁ బరివ్యధులే యగుదురు. అని పలికిన నతం డిట్లనియె.

బోటీ: మేము మీ రాజపుత్రికను బెండ్లియాడఁ దలంచుకొన్నప్పుడుగదా మాట పంచించుట? మా కట్టి యనురాగములేదు. మా గురుపుత్రుని రప్పింపుమని చెప్పుము అని గంభీర వాగ్గుంభనలచే దాని మరల మాటాడ నీయఁడయ్యె.

కేసరిణి వోయి రాజపుత్రిక కంతయు నెరింగించినది. అప్పు డామె యతం[illegible] చింతించుచు నసేస మాయోపాయం[illegible] ప్రయోగించి యతని వంచింప [illegible] గాని యతం డన్నియు గ్రహించి [illegible] ప్రతిక్రియ [illegible] యవమానపరచెను.

అప్పుడు కేసరిణివోయి మా రాజపుత్రికను బెండ్లియాడుదు కాని రమ్మని కోరిననామె వారివలన సంగ్రహించిన విద్యలన్నియు నా కిచ్చె నేని నేను బెండ్లియాడెదను. లేకున్న నాకవసరములేదని యుత్తరముఁ జెప్పెను.

ఆ మాటఁ గాంతిసేన సవిముఖముగా విని యతం డనన్య సామాన్యుఁడని నిశ్చయించి సవినయవృత్తయై యక్కోవెలం కరిగి యతని పాదములకు నమస్కరింపుచు నిట్లనియెను.

అయ్యా! మీరు సర్వజనపూజ్యమైన బ్రాహ్మణవంశంబున జనియించితిరి. మీరెఱుఁగని ధర్మంబులుండవు. కరటి శరభులు బ్రాహ్మణవంశజులయ్యుఁ జెడుగులగుట నా విద్యల కర్హులుకారు. టక్కరిటమాఁకీలకెడ నట్టిమాయ లుండినచో లోకములకెట్టి యపకారమో యూహింపుఁడు. వీరసేనుఁడు రాజపుత్రుండైనను పూర్వపదజ్ఞుండు కామింజేసి యతనికడ నా విద్య యుండఁదగినది కాదు. మీ గురుపుత్రుని చాపల్యము మీకుఁ దెలియకపోదు. నా క్షీమాగుమవిద్యలతో నొక్క ప్రయోజనము లేకపోయినను దుర్జనులకడ నట్టివిద్య లుండఁగూడదను తలంపుతో వారినెల్ల వంచించి యవి లాగికొంటి. మీ రుత్తములగుట నీ విద్యలన్నియు మీ యొద్దనుండవచ్చును. మీ కిప్పుడే ధారవోయుచుంటిని. గైకొనుడు మీ గురుపుత్రుం దీసికొనిపొండు అని యతండు నమ్మునట్లు నుడివినది.

ఆ మాటలు విని యతఁడు మిగుల సంతసించుచుఁ దరుణీ! నీ యాశయము సకలజనసమ్మతమై యున్నది. ఈ విద్యలన్నియు నీ యొద్దనుండఁదగినవి. మా గురుండు మిగుల తపశ్శాలి. సకలవిద్యాపారంగతుఁడు. ఆయనకు లేక లేక యొక్కరుఁడే కొమరుండుదయించెను. వానిం బట్టికొని నీవు చెఱసాలం బెట్టించితివి. వీనికొఱకు ఆ మహానుభావుండు మిక్కిలి పరితపించుచున్నవాఁడు. నా సమ్మతముగా నీ వాతనిం బెండ్లియాడుము. ఇదియే నా కోరిక యని పలికిన యిట్లనియె.

సర్వజ్ఞులైన మీ రట్లనుట శోచనీయముగా నున్నది. అధమునకు నాలి నగుటకంటె నుత్తమునియింట దాదిగానుండుట లెస్సయని పెద్దలు చెప్పుదురు. మీ గురుపుత్రుని మతిప్రాగల్భ్యమెట్టిదో ప్రఖ్యాతమేకదా? అదియునుంగాక నన్ను విద్యలో నోడించినవానిని బెండ్లియాడెదనని నియమముఁ జేసికొంటి. అన్నిటికంటె ప్రతభంగ మెక్కుడుగదా? మతిమంతులు మీకుఁ బదివేలు సెప్పనక్కఱలేదు. నావుడు రత్నపాదుం డిట్లనియె.

కాంతా! నీవన్నదంతయు సత్యమే. మద్గురుండు పుత్రుని [illegible] నాకా సంగతి నుపదేశించెను. ఇప్పుడు నేను మఱియొక [illegible] ఇప్పని నాకు సమంజసము కాదు. వేరొక తెఱవుఁ జూచుకొని [illegible]

మీ గురుని యానతి వడసియే నేను మిమ్ముఁ బెండ్లియాడెదను. వ్రతభంగమున కాయనమ్మాత్రము సమ్మతించునా ? శివధనుర్భంగము ఎక్కువగాఁ జేసి కొనిన సీత విష్ణుండు కోరినను నప్పని కొఱంతగాఁ బెండ్లియాడునా ? అని యనేక దృష్టాంతరములు సెప్పి యతని నిరుత్తరుంజేసినది.

కాంతిసేన యప్పుడే తగు దూతలం బంపి జలంధరు నచ్చటికి రప్పించి వినయముతోఁ దన వ్రతప్రవృత్తియు రత్నపాదునిచిత్తవైముఖ్యతయు నెఱిఁగించి ఆర్యా! మీరే నాకుఁ దండ్రులు. తగినవరునికిచ్చి పెండ్లిఁగావింపుఁడని ప్రార్థించుటయు నా తపస్వి యా రాజపుత్రికా మతి కౌశల్యమునకు సంతసించుచు రత్నపాదునే వివాహముఁ జేసికొమ్మని యాజ్ఞాపించెను.

గురుననుమతి వడసి రత్నపాదుండు శుభ ముహూర్తంబునఁ గాంతిసేనం బెండ్లియాడి కామందకుండు ప్రధానియుఁ గరభ శరభ శంతనులు పరిహాస సఖులుగాను వీరసేనుండు సహాయుండుగా నొప్పుచుండ నా రాజ్యంబుఁ బెద్దకాలంబుఁ బాలించెను.

కష్టపడి యొకరు సంపాదించిన ద్రవ్యము వేరొకరు సుఖముగా ననుభవింతురను వాడుక యీ కథవలనఁ దెల్ల మగుచున్నది.

గోపా ! ఇంద్రజాలాది విద్యల ప్రభావం బిదియేసుమీ ! యని యెఱిఁగించి మణిసిద్ధుండు శిష్యునితో నవ్వలి మజిలీ చేరెను.

ఎనుబది మూడవ మజిలీ

కౌముదీకళావతులకథ

చ. సరసుత సేయ వింతలు గనంబడ వేమియు నిందు యక్షిణీ
వరజనిత ప్రభావనిశ్చయ యశోనిధి రామలింగ ధీ
వరసుతుఁ డవ్వసుంధరుని వార్తవినం గడు వేడ్కఁ బుట్టెఁ ద
చ్చరితమునందు నెందయిన సత్కథకల్గిన నానతీఁగదే.

అని కౌతుకం బడుగుటయు మణిసిద్ధుం డాత్మీయమణి ప్రభావంబున సందలి విశేషంబు లన్నియుఁ గరతలామలకముగాఁ దెలిసికొని గోపా! నేఁడు నీ ప్రశ్నంబు నకుఁ దగిన యాశ్చర్యకరమగు కథ యొకటి నా హృదయమునఁ దోచుచున్నది. వినుపింతు నవహితుండవై యాకర్ణింపుము. తెనాలి రామలింగకవి కుమారుండు వసుంధరుఁడు యక్షిణీదత్త వరప్రభావసంపన్నుండై రాయలవారి కూఁతురుఁ గళావతిని, కుముద్వంతునిపుత్రిక కౌముదిని బెండ్లియాడి యిరువుర భార్యలతో సుఖింపుచుఁ గుముద్వతీనగరంబుఁ బాలించుచున్నాఁడని నీకు వెనుకఁ జెప్పియున్నానుగదా? రాయలవారిభార్య కళానిలయకు మందారవల్లియందుఁగల యీ సునందనసుత నా వసుంధరునకిచ్చుట కిష్టములేకున్నను స్వయముగాఁ గళావతి వసుంధరుని వరించుటచే నా పెండ్లిఁ జేయుటఁ దప్పినది కాదు.

అట్లుండ నొకనాఁడు పల్లవిక కూఁతురు మంజరిక యను పరిచారిక కళావతిచేఁ బంపబడి కుముద్వతీనగరమునుండి కళానిలయయొద్దకు వచ్చి నమస్కరింపుచు దేవీ! నేను భర్తృదారిక పరిచారిక మంజరికను. ఆమె పుత్తెంచిన నరుదెంచితిని. కళావతియుఁ గౌముదియు క్షేమముగా నున్నారు. మీ కుశలముఁ దెలిసికొనిరమ్మనిరని నుడివిన నవ్వనిత మొగమింతఁ జేసికొని కౌముది సేమ మెవ్వరికిఁ గావలయును కళావతి యెట్లున్నది? మందారవల్లియందే యున్నదియా? దానిచేఁ బనులు సేయించుకొనుచున్నదా? అన్నన్నా! మా యింటికడుపుకూటి పారునిం బెండ్లియాడిన భోగముదాని గర్వభంగముఁ గావింపలేకపోయితినిగదా? అది నాఁడు నాకుఁ గావించిన యవమాన మేతన్మాత్రమే. నా ముద్దు పట్టిని దాని యింటికి దాదిగాఁ జేయవలసివచ్చినది. సీ. పాడువిధీ! యీ మానవతీ శిరోమణి కెట్టి యవమానముఁ గలుగఁ జేసితివి. అయ్యో! నా బిడ్డ సవతి యింట నెట్లు కాపురముఁ జేయుచున్నదీ? మంజరికా! నాతో నేమి చెప్పుమన్నది? రహస్య విశేషము లేమైనం జెప్పినదా? చెప్పుము. చెప్పుము అని యడిగిన మంజరిక యిట్లనియె.

అమ్మా ! కళానిలయా ! కులశీలవిద్యారూపసంపన్నుండైన భర్తకుఁ బ్రాణములలో బ్రాణమై యున్నది. మందారవల్లియు నా యిందీవరాక్షిసిం గన్న బిడ్డవలెఁ జూచుకొనుచున్నది. కౌముది కామెపైఁ గల ప్రేమ యిట్టిదని చెప్పఁజాలను. వసుంధరునకుఁ బట్టమహిషియై యా రాజ్యమామెయేపాలించుచున్నది. ఆయన ఇరువుర భార్యలను సమాన ప్రతిపత్తితోఁ జూచుచున్నాఁడు. ఇప్పుడప్పుడే బిరువురు గర్భవతులైరి. మీకు మనుమఁడుం గలుగఁగలఁడు. ఆ శుభవార్త మీ కెరిగింప వచ్చితిని. కళావతి కేమియు లోపములేదు. ఇంతకన్న మీతో నేమియుఁ జెప్పుమన లేదని యచ్చటికథ యంతయుం జెప్పినది. ఆ వార్త విని కళానిలయ యరమురిపెముతో ఏమీ ? ఇరువురును గర్భవంతులైరా ? అట్లయిన నందు నా పట్టి వేడుక చూచువారెవ్వరు ? మందారవల్లి బిడ్డలఁగని యెరుఁగదా ? నెల మసలిన పిల్లను బుట్టినింటి కనుపక తనయొద్ద నుంచుకొనునా ! నీకు గడుపునిండఁ గూడు పెట్టినంతనే యూరక దానిం బొగడుచుంటివి. చాలుఁ జాలు అయ్యగారియొద్ద కరిగి మందారవల్లి పెట్టుకష్టములన్నియు నుడువుము. పొమ్మని కొన్నిమాట లుపదేశించి యంపినది.

అది తొలుతఁ దనతల్లియగు పల్లవికయొద్ద కరిగి అమ్మా ! కళానిలయ విద్వాంసురాలైనను సహజమైన క్రూరగుణమును విడచినది కాదు. కళావతి యక్కడ మిక్కిలి సుఖపడుచుండ నయ్యగారితో లేనిపోని నేరములు చెప్పుమని బోధించినది. మరియు వసుంధరుని రెండవభార్య కౌముదికి గర్భస్రావ మగునట్లు చేయుమనుచున్నది. అప్పుడుగాని తనకూఁతు చూలునకు సంతసింపదఁట. ఈ మాటలన్నియు నీకు జెప్పుమన్నది. నేనిద్రోహకృత్యములఁ జేయఁ జాల. ఇమ్మట నీవే యోచించుకొమ్మని చెప్పిన విని పల్లవిక యిట్లనియె.

పుత్రీ ! యజమాను లెట్లు పంచిన నట్లు చేయుట మనకు విధియై యున్నది. అందులకు మంచిచెడ్డల విమర్శింప మనకుఁ బనిలేదు. ఆమె తండ్రి నన్నామెతో సరణమిచ్చి పంపెను. నిన్నామె కూఁతుతోఁ బంపిరి. తరతరంబులనుండియు మనము వారి నాశ్రయించుకొనియుంటిమి. మనదేహములు వారి యన్నముతోఁ బెరిగినవి. కావున నామె చెప్పినట్లే చేయవలయునని బోధించి మంజరిక నొప్పించినది. మంజరికయుఁ దరువాత రాయలంగారియొద్ద కరిగిన నతం డిట్లనియె.

రాయలు—మంజరికా ! మన కళావతిని గర్భిణిరాలనయ్యెనను మందారవల్లి పనులకు నియోగించి నిర్బంధించుచున్నదని చెప్పితివఁట. సత్యమేనా ?

మంజ—చిత్తము. సత్యమే ! భర్తృదారిక రెండుపూటలయందు నామెకుఁ బాదసంవాహనము గావింపక భుజింపదు.

రాయ—అట్లు చేయుట భయమునసనా ? భక్తినా !

మంజ—ఆమెకు నత్తగారియందు భయభక్తులు రెండును గలిగి యున్నవి.

రాయ—సీ! మూఢురాలా! నీ మాటల నేదియుం దేలకున్నది.

మంజ—దేవా! ఎట్టివారికిని బుట్టినింట నున్నట్లత్తవారి యింట జరుగునా? అమె వలదనుచున్నను దనకు నోపిక లేకున్నను భర్త దానిక యత్తకుం బాదసేవ సేయక మానదు. అప్పని సుఖమో కష్టమో మీ రెఱుఁగరా? పెక్కులేల? భర్తను నత్తయు నన్ని పనులకు నామెనే పిలుచుచుందురు.

రా—చాలుఁ జాలు. నీ వాచాలత తెలిసెనది. అసూయా వివశురాలగు మీ మీ కిట్టి మాటలఁ జెప్పి రోస పెక్కించుచుంటివి? అధిక ప్రేమలేక యన్ని పనులఁ జేయుట యెట్లు?

మంజ—అడుగిడుటకే శ్రమపడుచుండెడి నా సఖురాలిం బలుమారు పనులను నియోగించుట నాకుఁ జాల కష్టముగా నున్నది అది ప్రీతినో భీతినో నాకుఁ దెలియదు.

రాయలు—నీవు ఓయి కళావతిం దీసికొని రమ్ము. అంతయు దానివలననే తెలిసికొనఁ గలను.

అని యందలముతోఁ గూడఁ దగినపరివారము నిచ్చి మంజరికను సముద్యతీ నగరమున కనిపెను. మంజరికయుఁ గ్రమంబున నవ్వీటి కరిగి యావార్త వసుంధరున కెఱింగించినది. తల్లియనుమతివడసి వసుంధరుఁడు కళావతినిఁ బుట్టినింట కరిగి నవ్వుట నియమించెను. కౌముదీ కళావతు లక్కచెల్లెండ్రికంటె నత్యంతప్రీతితో వర్తించుచు నాహారశయ్యా విహారముల విడువక యన్యోన్యాధిక స్నేహలతాపాశబద్ధులైయున్న కతంబున నిరువురు నొకటియనే పురుషు వరించుకొనుటకు నిశ్చయించుకొని యుండిరి.

దానంజేసి కళావతి వచ్చిన పరివారమును బంపివేయుచు ముందెప్పుడో వత్తునని తండ్రికు తరమును వ్రాసినది. కౌముదీకళావతు లొకనాఁడు సఖులతోఁ గూడి సంగీతటుయ్యెలల నూగుచు నిష్టాలాపములఁ బ్రొద్దుపుచ్చుచున్న సమయంబున మంజరి పరుగెత్తి వచ్చి అక్కలారా! ఎక్కడనుండియో మనయూరికి యెఱుకలసాని వచ్చినదట. అది త్రికాల వృత్తాంతములు చూచినట్లే చెప్పఁగలదఁట. మహాత్ముల కైన నట్టి సామర్థ్యము లేదని జను లూరక పొగడుచున్నారు. మనసానుల కెట్టి సంశయము నైనను చెప్పఁగలదు. తీసికొని వత్తునా! యనుటయు నందున్న సుందరులెల్లఁ బిలువుమని తొందర పెట్టిరి.

నన్న లాటియాకులతో నల్లిన పౌరలబుట్టఁ జంక నిడుకొని పూసలపేరు [illegible] పసుపుపూసలంకారములు ధరించి పెద్దనత్తుగడల దీవెనలం బాడుచు [illegible] నయ్యెఱుకలసానిని వెంట బెట్టికొని మంజరిక యచ్చటికి వచ్చి

నది. దానిని జూచి యచ్చెరు వందుచుఁ గౌముదీకళావతులు విద్వాంసు రాం[డ]యుక్త లోకాచారమనుసరించి యెరుకఁ జెప్పించుకొనిరి. అయ్యెరుకతయు దేవతల సగ్గించుచు మంజరిక యడుగుచుండ జరిగినచర్య లన్నియు నిదర్శనముగాఁ జూసఁ [గ్రు]చ్చినట్లు వక్కాణించి వారినెల్ల నాశ్చర్యవశంవద హృదయులంజేసినది. అప్పుడందఱకు దాని యం దధికవిశ్వాసము కలిగినది.

మంజరిక మరలఁ జేటలో బియ్యముపోయుచు మా దొరసానుల కెట్టిసంతానము కలుగునో యెరింగింపుమని సూచించుచు నెరుక నడుగుటయు నది గళావతికి వంశధురంధరుండగు కొమరుం డుదయించునని చెప్పి కౌముది గర్భమున భూతావేశ మైయున్న కతంబునఁగొన్ని దినములలోఁ జెడిపోవునని నుడివినది.

ఆ మాట విని సఖులతోఁ గూడ గళావతి మిక్కిలి పరితపించుచు నోసీ! నీకు మంచి పారితోషిక మిప్పించెద నట్టి విపరీతము జరుగకుండఁ గాపాడగలవా? యని యడిగిన యయ్యెరుకత నవ్వుచు అమ్మా! ఆ మాత్ర మెరుక లేక మేమింతదూర మెరుకఁ జెప్పవత్తుమా? యని పలుకుచు నా పొలఁతి నొసటఁ బసపుతిలక మిడుచు బుట్టలోని నండి యొక వేరు దీసి యిది గర్భిణులకు సిద్ధౌషధము. రేపు రాఁబోవు గ్రహణదివసంబు రాత్రిఁ దీపం గలితో నఱఁగఁదీసి లోనికిం బుచ్చుకొని పండుకొను నది. అయ్యుపద్రవ మెప్పటికిని జరగదని చెప్పి దీవించి యావెరిచ్చినది.

కళావతి యయ్యౌషధిం గైకొని కౌముది పెద్దపరిచారిక పాటలిక యనుదాని చేతికిచ్చి దీనిఁ భ్రమముగాఁ గాపాడుచు నిది చెప్పినట్లు గ్రహణమునాఁడు కౌముది కిమ్ము. మరతువుసుమీ! అని బోధించి యయ్యెరుకతకుఁ గానుకలిచ్చి యంపుమని మంజరికను నియమించినది.

మంజరికయు నేదియో బహుమాన మీయఁబోయిన నయ్యెరుకత [illegible]కొనక తల్లీ! మీరు చల్లగఁ [illegible] బసవమైన తరువాత మరల వత్తు. [illegible] మంచి కానుక లిత్తురుగాక నిప్పుడేమియు నొల్లనని చెప్పి వారినెల్ల [illegible] నెం దేనిం బోయినది. అప్పుడది యేమియుం గైకొనమి దానిమాటలయందు [illegible] నెక్కుడు నమ్మకము కలిగినది. ధన మాసింపనివారిని భగవంతుఁడు [illegible]

గ్రహణ సమయంబునఁ బండుకొనుట గర్భిణీస్త్రీల [illegible] మఱికొన్ని దినంబులకు వచ్చిన యఱపరాచదివసంబునఁబండు కొనక [illegible] [illegible] యిచ్చిన మందిమ్మని [illegible] పాటలిక యావేరునం బేదియో విశేషమున్నదని తలంచి గర్భవతి [illegible] మాధవిక యను దాని [illegible] మరగఁ దీసి పుచ్చుకొమ్మని చెప్పి [illegible] [illegible] కౌముది కిచ్చినది. కౌముది యామందుఁ దినినందులకు [illegible] [illegible]నది.

[illegible] దినిన వెంటనే కడుపులో [illegible] నదుఁ

గొట్టుకొనుచుండ రెండుగడియలలో గర్భస్రావమైనది. ఆ వార్త విని పాటలిక యూర్తిఁ జెందుచు నొరుల కెవ్వరికిం జెప్పక మంజరిక యొద్దకుఁబోయి యోసీ? నేనెంత చెడుపని చేసితినో చూచితివా? నాఁడయ్యెఱుకత దొరసాని కిచ్చిన వేరు దివ్యౌషధమని తలంచి కపటముఁ జేసి కౌముది కియ్యక నీ మందుల కిచ్చితిని. అది తినిన రెండు గడియలలోఁ గడుపు చెడినది. కౌముదికిఁ గొట్టవలసిన ముప్పు మనలం గొట్టినది. వింటివా? యని చెప్పుటయు నా మంజరిక మిక్కిలి దుఃఖించుచు అయ్యో! నా తమ్మునికిఁ గొమరుఁ డుదయించునని గంపెడాశఁ బెట్టికొని యుంటిమి. నాతోఁ జెప్పక యప్పని యేమిటికిఁ జేసితివి? సోది చెప్పెడివాండ్రు పెక్కుమాయలతో వత్తురు. వాండ్రిచ్చునవి యమృతములని నమ్మి గర్భవతుల కియవచ్చునా! అని పెక్కుగతుల నిందించుచు నా రహస్యము వెల్లడిచేయవద్దని బోధించినది. మరి రెండు నాళ్లకుఁ బల్లవిక యరుదెంచి మంజరికతోఁ బట్టీ? ఇచ్చట విశేషము లేమి? కౌముదికి గర్భస్రావ మైనదా కళానిలయ తెలిసికొని రమ్మన్నదని యడిగిన నది యదలుచుఁ దల్లీ! పరులం జెరుపఁ దలఁకొనిన బాము తామే చెడుదురు. నీవు పన్నిన కత్తెర నీ సిరమే నరికినది. కౌముదికేమియు లోపములేదు. నీ కోడలిగర్భమే చెడినదని యా వృత్తాంతమంతయుఁ జెప్పినది.

పల్లవిక యురముఁ బాదుకొనుచు అయ్యో! ముద్దుల మనమఁడు పుట్టునని యెంతయో యాసతో నెదురుచూచుచుంటిని. ఆ ముసలి ముండ యీ పని యేమిటికిఁ జేయవలయును? మనకు దొరకు లాభము పోవఁ జెడిపోయినది గదా? అని పొరలిల్లుటయు మంజరిక అమ్మా! ఎవ్వరి నిందించినను ప్రయోజనము లేదు. దైవమే యీ కార్యముఁ జేసి మనకు బుద్ధిఁజెప్పెను. ఇఁక నిటువంటి పనులెన్నఁడును [illegible] సమాధానకుమని బోధించిన విని పల్లవిక పుత్రీ! నీ వేదాంతవచనముల [illegible] గాను. నేను కళానిలయకు ప్రధానదాసిని. చేయవలసిన పని తుదముట్టఁజేసి [illegible] యేమేమో యసూయాపరవశురాలై పలికినది.

పిమ్మట నిరువురు కళావతియొద్ద కరిగిరి. కళావతి పల్లవికం జూచి [illegible] విశేషము లేమని యడుగుటయు దాయల వారికిచ్చిన కమ్మ యాకొమ్మ కిచ్చినది. దాని నామె చదివికొని భర్త కిచ్చినది. వసుంధరుఁ డాచీటిం జదువుకొని మందహాసము గావించుచు బోటీ! నీ తండ్రి నిన్నుఁ బంప నందుఁ [illegible] తప్పుగా గణించి [illegible] పెద్దల నతిగింపరాదు. నీవుపోయి రమ్ము. వారికిం జెప్పుయే పురిటికి [illegible] యను ననుమోదించి యమ్మింటుబోణి యమ్ముహూర్తమే తగుపరివారముతోఁ [illegible] తల్లిం గౌగలించుకొని వయస్యల [illegible] [illegible]

[illegible] దుఃఖముతో అమ్మా! [illegible] [illegible] మైనసుదల్లి పై [illegible] గలుగదు. నేను నీ నిమిత్త

మనేక బాధలు పడుచుండ నీ మందారవల్లి మాయలకు లోనై నన్ను స్మరింపకుంటివి. నిన్నే మనవచ్చునని నిందించిన విని కళాపతి యిట్లనియె.

అమ్మా! నేనక్కడ సర్వసౌఖ్యము లందుచుండ నీకు దుఃఖ మేమిటికి? అత్త యత్తమగుణ విద్యాయత్త. భర్త సర్వ ధర్మ చక్రవర్తి. సవతి భూలోక మాన వతి, ఇఁక నాకు గొదవ యేమున్నది? ఈశ్వర మొకలాఘవనవే పురుఁడు వోసికొన నియమముఁ జేసికొంటిమి. దీనం దప్పేమి యున్నది? కౌముది నన్ను విడచి గడియ లాకలేదని తనయభిప్రాయము వివరించిన విని యాక్షేపించుచుఁ గళానిలయ యిట్లనియె.

ఆహా! యేమీఁ నీ మోహము! సవతి కావించు కపట మరయక దాసిం గొనియాడుచుంటివా? బాపురే? నీ వైదుష్యమింత దూష్యమైన దేమి? కౌముది నిన్నిందు రాకుండ నందే పురుడు వోసికొమ్మని చెప్పిన కారణమే యెఱుగనైతివిగదా? నాకప్పుడే తెలిసినది. వినుము. నీ సంతానము నెట్లో చంపింపక మానదు. లా నొక్కరితయ మగని కెక్కుడు ప్రీతిస్థానమగు తలంపుఁ జెందియున్నది. నీవదియెఱుం గక కౌముది యనసూయయని పొగడుచుంటివని పలికిన విని కళాపతి మేను ఝల్లు మనఁ జెవులు మూసికొని అమ్మా! యిట్టిమాట నీ నోటినుండి యెట్లువచ్చినదో తెలియ కున్నదిగదా. సీ! తమ చిత్తము ననుసరించి యెదిరి నిందింపరాదు కౌముదిగుణ మేమి తెలిసి నీ వట్లంటివి? అది భూలోకమాతకాదా? నా పిత్తం గడ తేర్చిన దాని కేమి లాభమున్నది? అసూయ యెట్టిదో యెఱుఁగని యా యిల్లాలు కలలోనైన నిట్టి మాటతలంచి యుండదు. ఇది యంతయు నీ కల్పనమని గౌముదిం బెద్దగాఁ బొగడుచుఁ దల్లిని నిందించినది.

అప్పుడు కళానిలయ యించుక సిగ్గుపడి యాహా! దీనికి సవతియం దతిశయప్రీతి కలిగి యున్నది. ఇప్పుడు నా యభిప్రాయము దీనికిం జెప్పరాదు. ముందు వివరించెదగాక యని తలంచుచుఁ దల్లీ! నీకుఁ జెప్పువారము కాము. తోఁచి నట్లే [illegible] [illegible]. కౌముదికిఁ [illegible] జనులు తమకుఁ [illegible] పుట్టినని సంతసింతురు. నీ పుత్రులట్లు మన్నింతురా? అది నీకు [illegible] కాదా? [illegible] నెంత పేదవారైనను ప్రథమ ప్రసవము పుట్టినింట జరుపరా? నీకు [illegible] దెలియదా? నీవందుఁ బోరాదు. ఇంటి యుంచము [illegible] మందలించియుఁ దర్జించియుం జెప్పినది. కాని యా మానవతి యంగీక రింపక అమ్మా! స్త్రీలకు గౌరవము భర్త మూలమున వచ్చును? నా భర్త మహా [illegible] మనుభవింపుచుండ నాకే కొదవయును లేదు. నా పిల్లల గౌరవము గురించి [illegible] [illegible]. అని తల్లి మాటలకన్నిఁటికిని సమాధానముఁ జెప్పి [illegible] [illegible]. [illegible] సంకల్పమునగల [illegible] తల్లి [illegible] పుట్టి [illegible] మగని [illegible] సంతురా?

[illegible] పిల్లవాని [illegible] జేరి కళానిలయ మన కళావతి

పట్టిగోల యేకర్మము నెరుఁగదు. చెప్పినం దెలిసికొనఁ జాలదు. మందారవల్లి గట్టి మందు పెట్టినది. దాని వలలోఁ జిక్కినది. మనమేమి చేయఁదుము పోనిండు ప్రసవ మర్మ్మదనే కానిండు. మీ యిరువురు కూడ సుందరు గదా? మీకంటె నాపుత్రెవ్వరు? లోపమేమియుఁ గలుగదు. కాని మరియొక లాఘవము మనకుఁ గలుగఁ గలదు. అది మీరు చెప్పగా నాలోచింపుడని కొన్ని రహస్య వచనంబు లుపదేశించుటయు మంజరిక యించుక వితర్కించి అమ్మా! మొదటినుండియు మనము ప్రయోగించు కపట క్రియలన్నియు మనకే తగులుచున్నవి. ఊరకఁ యొరుల కపకారము సేయుట నీతి కాదని పలికిన మంజరికను వారించుచుఁ బిల్లపిక యిట్లనియె.

వృ॥ తీ॥ పిల్లదానవు. దివాంధపు చర్యలు నీవేమి యెరుంగుదువు. అంతఃపురకాంతలు సంతతికై యెంతెంత లేసి పనులఁ గావింతురో పలుక శక్యమా? పుణ్యపాప వివక్షతతోఁ బనిలేదు. సాగునది యాలోచింపవలయును. ఇప్పుడమ్మగారు చెప్పిన మాట గూఢముగా మనకు జేయకతీరదు. మన భర్తృదారిక పుత్రునే చక్రవర్తిగా నాదరింపవలయును. ఇందులకుఁ బ్రతికూలము చెప్పక యుపాయ మాలోచింపుమని పలుకుచుఁ గళానిలయను సంతోషముఁ గలుగఁ జేసినది. మంజరికయు వారి మాటల కెదురాడ వెరచి యట్లుచేయుట కొడంబడినది. పిమ్మట నతువురుఁ గళావతితోఁ గూడఁ గుముద్వతీ నగరమున కరిగిరి.

అని యెరిగించి మణిసిద్ధుండు ప్రొద్దు మిగులుటయు నవ్వలి వృత్తాంతము తరువాతి మజిలీయందుఁ జెప్పఁ దొడంగెను.

ఎనుబది నాలుగవ మజిలీ.

ఘటదత్తుని కథ

అన్నన్నా! భగవంతుఁడు సర్వసముండని వాడుకయేకాని యంత పక్షపాతి యెవ్వఁడును గాడు. నా తోడికోడలికిఁ గడుపునిండఁ బిల్లలనిచ్చి నాకొక్క బిడ్డనైన నీయకపోయెనే. నే నేమి యపకారముఁ జేసితిని. కావలసినంత భాగ్యమిచ్చినవాఁడీ యుపకార మేమిటికిఁ జేయఁగూడదు? అన్నిప్రక్రియలు గావించితిని దేనివలనం బ్రయోజనము లేక పోయినది. యోగిని చెప్పినపని కఠినముగా నున్నయది. అప్పని యాడువాండ్రు చేయుట కష్టము. అర్ధరాత్రమున శ్మశానభూమి కేగి స్నానముఁజేసి కాలుచున్న కుణపము నారిపి తత్కపాలచూర్ణమును దానిచ్చిన మంత్ర భస్మముతోఁ గలిపి తినమని చెప్పినది. రాత్రి కాటిమంట దలపెట్టినంతనే మేను గుబులుపడును. పీనుగను జూచినఁ బ్రాణములు నిలుచునా? పోనిమ్ము. నావంటిది [illegible] నేమిబాధము? గుండెదిటవుఁ జేసికొని యిప్పనియుం గావించి చూచెదం గాక. [illegible] సాధ్యమెగదా? వ్యర్థమైనం గానిమ్ము సఫలమైనం దీరవలయును.

అట్లు కుముద్వతీ నగరంబున శారదయను బ్రాహ్మణపత్ని యాలోచించుకొనుచు నానాఁడు నడిరేయి నౌరులెఱుంగకుండ నిల్లు వెడలి మెల్లగ నగర ప్రక్కనున్న శ్మశాన భూమికిం బోయినది.

సీ. సగము బూడిచిన పీనుగుల నీడిచికొని
పోవు నక్కల ఘోషముల కులుకక
చిచ్చెంతఁ బోవుచో శిఖి పెరేల్లని ప్రేలి
ఏడుకపాలముల చప్పుడుల బెదర
కడుగు జారిన గోఁతఁబడి మేనుదుస్సిన
శవముల చేతుల నవలఁద్రోచి
యరిభీమ భూతాట్టహాస నిస్వనముల
కోసరిల్లక చెవులు మూసికొనుచు

గీ. చరణములఁ గ్రుచ్చికొను గీకసములఁ బెరికి
తెరువెఱుంగుచుఁ జితివహ్ని తేజమునను
గుణపదాహకులకుఁ గొంత గొంకుచచట
తిరిగె నొక కొంతసేపు భూసురవధూటి.

అట్లు తిరిగి తిరిగి వెర పుడిపికొని తెలవ నప్పుడఁరి యప్పరిఖా జలంబున మునింగి యొడలెల్ల బసవుఁ బూసికొని తల విరియఁబోసికొని మండుచున్న యొక కాటినికటంబునకుం బోయినది. అందుఁ గూర్చున్న శవదాహనకు లామెంబూచి దయ్యమనుకొని వెరపు జెందుచుఁ దల యొక దెసకుం బారిపోయిరి. అప్పుడా శారద యా చిత్రగ్నిఁ జల్లార్చు తెర వరయుచు నలుమూలలు సూచుచుండ నొక దండ నుండి శిరంబున ఘటం బిడికొని యొక యాఁడుది వచ్చుచుండెను.

దాని నెత్తిపై నున్న కడవ లాగికొను తలంపుతో నెదురుగాఁబోయి యది బెదరునట్లు గాండ్రుమని యరచినది. ఆ పడఁతి యదలిపోయి గడగడ వడంకుచు గడవ నేలపైఁ బారవిడిచి వెనుక తిరుగక కాలికొలఁది పరువెట్టినది. ఘటము శకలము లగుటయు నందుండి యొక శిశువు నేలంబడి యేడువఁ దొడంగెను. శారద దాపు నకుఁబోయి చూచి యా బాలు నెత్తికొని కాటివెలుఁగున వాని లక్షణములు బరీక్షించినది. చేరలకు మీరిన కన్నులు, వెడద యురము, ముద్దుమోము నద్భుత తేజంబుం గలిగి త్రిజగన్మోహన రూపమునం బ్రకాశించు నా పాపనిం జూచి యాశ్చర్య సాగర కల్లోలముల నోలలాడుచు ఆహా! ఏమి యీ విచిత్రము. అర్ధరాత్రమున నీయంత యేకాంతముగా ఘటంబున నీ డింభకు నిడికొని రానేల? ఈ బాలుండు మృతుం డయ్యెనని తలంచి యిచ్చటికిఁ దీసికొని వచ్చినదా? అగును. ఆ మాటయే నిక్కువము గావచ్చును. యోగినీ కథిత నియమమునకు మెచ్చి దైవము వీనిం బ్రసాదించి నాకిచ్చెనని తోచుచున్నది. వీఁడు దేవతానుగ్రహమునవే నాకు లభించెను నా నియమముని

కిదియే ఫలము. కడుపునం బుట్టినవాఁ డింతకంటె నధికుండా యేమి? ఏ శ్రమయు లేక లభించెను. వీనిం బెంచుకొని కృతార్థురాల నగుదునని యెంతేని సంతసముతో నా బాలు నెత్తికొని ముద్దాడుచు నతిరయంబున నింటికిం జని భర్తనులేపి యా పాపం జూపుచు జరిగిన వృత్తాంత మంతయుం జెప్పినది.

ఆ బ్రాహ్మణుఁ డపరిమితానందముఁ జెందుచు నా రహస్యము వెల్లడింపక యప్పుడే భార్యను బుట్టినింటికి బనిపి శారద గర్భవతియైనదని ప్రథఁ గలిగించి తరువాతఁ బుత్రుఁడుదయించెనని వాడుకఁ బుట్టించి కొన్ని మాసములు చనిన పిమ్మటఁ [illegible]తోఁ గూడ భార్య నా పురముఁ దీసికొనివచ్చెను. వానికి ఘటదత్తుఁడని పేరు పెట్టెను. చక్రవర్తిలక్షణ లక్షితుండగు నా బ్రాహ్మణపుత్రుం జూచి జనులు శారద కావించిన పూర్వసుకృతమును గొనియాడుచుండిరి. ఘటదత్తుని తల్లి దండ్రులు ప్రాణములలోఁ బెట్టుకొని పెంచుచుండిరి. అయిదేండ్ల ప్రాయము వచ్చినది మొదలు వానికిఁ దండ్రి విద్యాభ్యాసము చేయించుచుండెను. తదీయకళాగ్రహణ సామర్థ్యము జూచి యా డింభకుని గారణజన్మునిగాఁ దలంచుచుఁ దండ్రి తగు నుపాధ్యాయుల నియమించి పదియేండ్ల వయసు వచ్చువరకు బహువిద్యలయందుఁ బాండిత్యముఁ గలుగఁ జేసెను. పదియేండ్లలోపల నుపనీతుఁడై యద్భుత విద్యారూప సంపన్నుండైన ఘటదత్తుని ప్రఖ్యాతి లోకులవలన విని వసుంధరుఁ డొకనాఁడు తండ్రితోఁ గూడ నా బాలుని దన యాస్థానమునకు రప్పించుకొని వాని విద్యలం బరీక్షించి వెరగుపడుచు నిట్లు దలంచెను.

అన్నన్నా! ఇట్టి రూపము విద్యాబుద్ధులు తేజంబుఁ గలిగిన బాలుని జక్రవర్తిఁ బుట్టింపక పేదపాఱునింటఁ బుట్టించిన బ్రహ్మకంటె నిందాపాత్రుఁ డెవ్వఁడు గలఁడు. కటకటా! ఇరువురు భార్యలు గర్భవతులైనను నాకిట్టి సంతానమును బడయు యోగ్యత లేకపోయినదిగదా! అని యించుక విచారించుచు నతనిఁ దొడలపై నిడుకొని ముద్దు పెట్టుకొనుచు అప్పా! నీకుఁ గడమ విద్యలన్నియు నేను చెప్పెద. నా యొద్దఁ జదివెదవా యని యడిగిన నమ్మాణవకుండు భక్తివిశ్వాసములతోఁ జదివెదను గ్రహింపుఁడని యుత్తరముఁ జెప్పెను. వసుంధరుఁ డదిమొదలు ఘటదత్తుని కుపాధ్యాయుండై తాను గ్రహించిన విద్యలన్నియుం జెప్పుచుండెను. మఱియు నాయుధసాధనము, అశ్వారోహణకౌశలము లోనగు వ్యాయామవిద్యలుకూడ నేర్పించుచుండెను. అయిదారేండ్లలో నతం డఖిలవిద్యాపారంగతుఁడై వసుంధరునికే తప్పులుదిద్దఁ బ్రారంభించెను.

వసుంధరుఁడు వాని బుద్ధిబలమునకు [illegible]తేని వెరగుపడుచు ననుదిన వర్ధమాన ప్రేమాతిశయముల హృదయాల వాలుండై యతనినిఁ బ్రధానమంత్రిగాఁ జేసికొని సంత[illegible]రంగ విషయముల నతనితో ముచ్చటించుచుండెను. పెక్కులేల? వసుం[illegible] గడియమైన నోపలేడు, ఆహారశయ్యా విహారాదిక వ్యాపారములు

రాజు మందిరములోనే చేయునట్లు నియమించెను. ఒకనాఁడు వాని నంతఃపురమునకుఁ దీసికొనిపోయి యిరువురు భార్యలకుం జూపి తదీయగుణ గౌరవముల స్తుతిపూర్వకముగా వర్ణించెను. వానిం జూచి కళావతి కన్నీరు నించినది. కౌముది తలయూచుచు నించుక మందహాసముఁ గావించినది. ఆ రెండు చిహ్నములను చూచి వసుంధరుఁడు శంకాకళంకిత స్వాంతుఁడై మరియొకప్పుడు కళావతిం జూచి నాఁడు నీవు ఘటదత్తుం జూచి కన్నీరుఁ దెచ్చుకుంటి వేమిటికని యడిగిన నప్పడఁతి యిట్లనియె.

నాథా! నాఁడు నా కనుపట్టు చెడినది. కానిచో నీపాటి కింత ప్రాయముగల కుమారుం డుండఁడుగదా! యిట్టి కుమారుండే మన కుండిన మీరెట్టి యానంద మనుభవింతురో? సహవాసపరిచయముననే యింత మురియుచున్నారని వెనుకటి కథ జ్ఞాపకము వచ్చుటచేఁ గన్నీరు నించితిని. ఇంతకన్న వేరొక కారణము లేదని చెప్పినది తరువాతఁ బ్రత్యేకము కౌముదిం బిలిచి నీవా ఘటదత్తుంజూచి తల యూచుచు నవ్వితివేల? నిక్కము జెప్పుమని యడిగిన నాచతుర యిట్లనియె.

దేవా! దేవరవారు సకల విద్యాపారంగతులు వసుంధరాధురంధరులై యున్నారు. ఇట్టివారు మమ్మల విషయములకు శంకించిన నేమి చెప్పఁగలము? ఎట్టి హితుండైనను దరుణవయస్కుండైన రూపవంతు నంతఃపురమునకు క్షత్రియుం డెన్నఁడును దీసికొని వచ్చుటకు సమ్మతింపఁడు. బ్రాహ్మణప్రభువులు గావున మీరిట్టిపని చేసితిరని నవ్వు వచ్చినది. మరియుం దదీయరూప వైభవము లోసేచనకములై యున్నవి కావున విస్మయముఁ జెంది తల యూచితిని. ఇదియే కారణమని చెప్పిన విని యతం డసూయాగ్రస్తమానసుండై యిట్లు తలంచెను.

ఔరా! నన్నీ రాచపట్టి యెట్టి యాక్షేపణఁ జేసినది. అవును. వయసువాని నంతఃపురమునకుఁ దీసికొనిపోవుట నాదియే తప్పు. స్త్రీహృదయ మతి చంచలమని యెఱింగియు వెర్రిపని చేసితిని. అతి సుందరుండైన పరపురుషునిఁ జూచినప్పు డెట్టి యువతికిని మనసు వ్యభిచరింపక మానదు. నా శాస్త్రపరిశ్రమ యంతయు నిష్ఫలముఁ జేసితిని. మత్తకాశినిని విత్తముంబోలె నొరులవలన నపాయము నొందకుండఁ గాపాడుకొనుచుండవలయునని యార్యులు సెప్పియున్నారు. ఆ మాట మరచి పుత్రతుల్యుండు గదాయని తీసికొని పోయితిని. దీనియందుఁ గౌముదిడెందముఁ దగిలికొనినది. సందియములేదు. చూపుల చాపల్యమే తద్వికారముఁ దెలియఁ జేసినది. మాటలలోఁ గూఢ నట్టి తొణకు తేటపడుచున్నది. కానిమ్ము. మరియొకసారి పరీక్షించి కర్తవ్యమాలోచించెదంగాక యని నిశ్చయించి నాటంగోలె నంతర మరయుచుండెను.

మరి యొకనాఁడు వసుంధరుఁడు రాయల వారియొద్ద కనఁగవలసిన పని వచ్చుటయుఁ గౌముది నందుంచి కళావతిని మాత్రముఁ దీసికొనిపోవుచు ఘటదత్తునిఁ గూడ రమ్మని పయనముఁ జేసెను. అతండు మొకట నంగీకరించి ప్రయాణ సమయ

మునుపు దైవికముగా శూలనొప్పి వచ్చుటచే నక్కారణముఁ జెప్పి యప్పుడు వారితో నాపీటి కరుగుట మానివేసెను.

వసుంధరుఁడు సముచితపరివార సమేతుఁడుగా రాయలవారియొద్ద నిలిచి యున్నరపతిచే సత్కృతుండై పదిదివసంబు లప్పురంబున వసించి మరల నింటికి వచ్చెను. మరునా డతండు పండుకొనుతల్పంబు తలవైపు యొక పత్రిక గ్రుచ్చఁబడి యున్నది అది యేమియో యని చదువుటయు నందిట్లున్నది.

మహారాజా ! సకలకళారహస్యవేదివయ్యును రూపవంతుఁడైన ఘటదత్తు నంతఃపురమునకుఁ దీసికొని పోయితివి. శుద్ధాంతమునకుఁ బోతుటిగన్నైన స్త్రీయులు పోవలెనా ? అదియే ప్రమాదము జరిగినది. ఘటదత్తుఁడు కపటవ్యాధిఁ గల్పించుకొని మీతో మున్నరాక పోవుటకుఁ గారణ మూహించుకొనవలయును. మీరు లేనప్పుడు నతండు నగరికి వచ్చుట తప్పు. అతండు మీయంతవాఁడైయుండ నతనిఁ గాదను వా రెవ్వరు? మీ కత్యంతాప్తుఁడ గావున మీ క్షేమముఁగోరి యిట్లు వ్రాసితిని. తప్పులు మన్నింప వలయును. అట్టి యుత్తరముఁ జదివికొని వసుంధరుఁ డసమాన క్రోధ వివశ మానసుండై కటంబులదర దంతంబులు పటపటం గొఱుకుచు నౌరా ! దురాత్మా! ఘటదత్తా ఎంత కృతఘ్నుండ వైతివి. ఇందులకా నీవు నాతో వత్తునని ప్రయాణమై మిషఁ బన్ని మానితివి యౌవన మదము యుక్తాయుక్త వివేకము నిలువనీయదు. బ్రాహ్మణుడవై పోతివి కాని లేనిచో నిప్పుడే నీ శిరంబు నూఱు వ్రక్కలు సేయింపకపోదునా. అని యనేక ప్రకారముల ఘటదత్తుని నిందించుచుఁ గాలసర్పము భంగి బుస్సురని నిట్టూర్పు నిగుడించుచు శయ్యం బొరలుచుఁ గత్తిఁ దీసి మంచము దిగ్గునదిగి యంతలో విమర్శించుకొని మరల శయ్యనివరలో నమర్చుచు నీ రీతి రాత్రియెల్ల నుల్లము వ్యాకులమంద నిద్రపొందక యనేక యూహలు కావించుచుండెను. అంతలోఁ దెల్లవారినది. వాడుక ప్రకారము ఘటదత్తుఁడు వసుంధరుఁడు పండుకొన్న గదిలోనికి వచ్చి యతండు లేవకుండుటకు శంకించుకొనుచు మెల్లగా మంచము దాపునకుం బోయి మహారాజా ! నేఁడు సూర్యోదయమైనను లేవకుంటివేమి ? నిత్యకృత్యముల కవసరము మిగులదా యని యడిగిన నతని ధ్వని విని సంవర్తసమయ నిర్ఘాతగర్భ దుర్భరాభ్రఘోషంబు పోల బొబ్బపెట్టి ఛీ ! ఛీ ! గురుద్రోహీ ! నీ మొగము చూడరాదు. నీవు మహాపాపాత్ముండవు. ఈ క్షణము నా గృహమునుండి నా పురమునుండి నా దేశమునుండి లేచి పోవలయును. అట్లు చేయవేని గడియలో నీ తలఁ గోటగుమ్మమునఁ గట్టఁబడు. ఇదియే మున్మాటికి నాజ్ఞ. అని పలికి పెడమోమువెట్టి యా మంచమునఁ గూర్చుండెను.

అప్పుడు ఘటదత్తుఁడు మే నెల్ల నీరై చెమ్మటలు గ్రమ్మ మ్రాన్పడి చేతన [illegible] మేను గడగడ వడంక నే మాటయు బలుకుటకు నోరురాక యెట్టకేల [illegible] నిలుసంబడి దీనాననమనలి లోపలికిపోక నగరువెదలి రాజ [illegible] ఎక్కడికో పోవుచుండెను. అప్పుడు రాజభటులు తొందరపడుచుఁ

బాదుకలుగొనియు ఛత్రములు పట్టియు వాహనములఁ దీసికొనివచ్చియు వెంటఁబడిరి. ఓహో! మంత్రిగారెక్కడికో పాదచారులై పోవుచున్నారు. అనుసరించి యేగవలయునని కొందరు సామంతులు వెన్నంటి కలిసికొనిరి. మరికొంద రాయుధముల ధరించి తోడఁబోయిరి. కొందరు తూర్య నినాదములు మ్రోయించిరి. కొందరడుగు పడి నమస్కరించిరి. కొందరు దీవించిరి. ఇట్లు కనంబడినవారెల్ల నతని మన్నించుచుండ నందరిని హస్తసంజ్ఞచే వారించుచునే వాహనము నెక్కక యప్పటింటిగ నాడిన యెవ్వరితో మాటాడక నొక్కరుండ యొక దారింబడి నడచుచుఁ గ్రామంబున నగరంబు దాటి, తోట లతిక్రమించి క్రీడాగిరులు గడచి విరాటాపిష్టుండు వోలె నొంటరితన తలపంచికొని యూరక నడచుచు మహారణ్యములోఁ బ్రవేశించెను.

మట్ట మధ్యాహ్నమగుదనుక క్షుత్పిపాసల గణింపక యట్లు నడచుచు నతండు పెద్దదూరము పోయి తీవ్రాతపసంతాప ప్రతాపితప్రతీతుండై యలయిక యెసింప నడువలేక నొక చెట్టునీడం జతికిలంబడి యిట్లు చింతించెను. ఆహా! దురదృష్ట దేవత నా కెంతలోఁ బ్రసన్నమైనది. నేటి యుదయమగుదనుక మహారాజ్య వైభవ మనుభవించి గడియలోఁ బరమ నిర్భాగ్యుండనై పోతినిగదా! అమ్మహారాజు నన్నుఁ బుత్రుండువోలె గారవించుచు శిష్యుండట్లు మన్నించుచు మిత్రుని పగిది నాదరించుచు గరుణారసతరంగితములగు చూపులు నాపైఁ బరగించుచుఁ జల్లంబునం గలయక్కటి కంబు వెల్లడించు పల్లవిమాటల నా కాహ్లాదము గలిగించువాఁడు. ఆ దయాశాలి నోటినుండి యెట్టి పరుషాక్షరములు వింటిని. అయ్యో! నన్నుఁ బొమ్మన్నప్పుడు దేవా! నేనేమి నేరముఁ జేసితిని. నా యపరాధము నిరూపించి తగినశిక్ష విధింపుమని చేయిఁ బట్టుకొని యడుగక యూరక పందవలెఁ బరుగిడి వచ్చితిని. ఇంత మూర్ఖుఁ డెందైనం గలఁడా? అక్కటా? నన్నొక జీవనము చూడక మిక్కిలి పరితపించు తలిదండ్రులకైనఁ జెప్పివచ్చితిని కానేమి? హా! జగదీశ్వరా! నా కసమాన విద్యా రూప వైభవముల నిచ్చి యిప్పు డధోగతిం బొందించితివిగదా! ఎట్లయినను గరుణా సాగరుండగు నా వసుంధరునకు నాయెడ నేడియో యనుమానముఁ గలిగినది. అక్క టంకము వాయఁజేయ నన్నుఁ బ్రార్థించుచున్నవాఁడ. అయ్యో! తలఁచికొన్న నా డెందము పగిలిపోవుచున్నది ఆ! ఏమి! నిజముగా నేని యరణ్యమునకు వచ్చితినా? లేదు లేదు. ఇది స్వప్నము. ఓ పాడుస్వప్నమా! వేగము నన్ను విడిచిపొమ్ము. మరల నమ్మహారాజునొద్ద తిరుగవలయును. అక్కటా! ఎక్కడిమాట? లేని పేదిమాటలం దలంచికొన నేడుపు వచ్చుచున్నది. నా రీతి యున్నది స్వప్నము. జీవితాంత మీ యాతనాశరీరము ధరించి పరలోకమునకు దరుగుచున్న ప్రవాహమున మునింగుచు ముక్కాలనవిమ మానసుండై బడియుండెను.

అని యెరింగించి యవ్వలికథ మరల నతం డిట్లని చెప్పందొడంగెను.

ఎనుబది యైదవ మజిలీ

సరోజిని కథ

పుత్రీ! సరోజినీ! నీవు నా మాటఁ బాటింపక వేశ్యావృత్తి గర్హితమని నిందించుచుంటివి. సృష్ట్యాదినుండియు వారాంగనలకథలు వ్రాయఁబడియున్నవి. దేవలోకమునందున్న రంభోర్వశీ మేనకా తిలోత్తమాదులు వేశ్యలనియే చెప్పుదురు. మనము తత్సంతతివారమే. అదియుంగాక పౌండరీకమను క్రతువునకు వెలయాండ్రు గూడఁ గొంటొక సాధనముగా నిరూపింపఁబడి యుండిరి. వేదచోదితములైన గణికాగణ ప్రవర్తనములు నీకు మాత్రము దోషపాత్రములైనవి. మనకుఁ గల గౌరవము నీ వేమెరుంగుదువు? అతి పవిత్రమైన గీర్వాణభాష స్త్రీలలో మన మొక్కరమే చదువఁదగియుంటిమి. పురాణగాథ లన్నియు నాలించియు నీ వింత మూర్ఖత గాంచిన నాకుఁ గోపము రాక మానునా? అప్పుడు త్రిలోకాధి రాజుఁడగు రాజపుత్రుఁ డొకఁడు నలువురు పరిచారకులతో నీ యూరు వచ్చి నీ రూపగౌరవములు కని తాంబూల మిచ్చి పోయెను. ఆ సేచకములైన తదీయ రూపరేఖా విలాసములుచూచి విడువలేక యతనికాక కంగీకరించితిని. వాని జూచితివేని నీ నియమంబులన్నియుఁ బటాపంచలై పోఁగలవు. నీవు వానికిం దగియుంటివి. నిన్నుఁ జూచిన నతండు తన రాజ్యమంతయు నీ యధీనము సేయక మానఁడు. భవదీయ శృంగార లీలా చాతుర్యములు చూపింప నవసరము వచ్చినది. ఇంత దనుకఁ దగిన విటుండు దొరకమి నీ మాటలకుఁ దాళి యుంటిని. ఇప్పు డంగీకరింపవేని యింతకన్న నధికశిక్షఁ గావింపక మాననని కాళిందీపురంబున జంద్రపతియను వృద్ధవేశ్య సరోజినియను తన కూఁతు నిర్బంధించిన నమ్మించుబోఁడి కన్నీరుఁ గార్చుచు నిట్లనియె.

తల్లీ! నీయుల్ల మింత పాషాణమైనదేమి? నీవు పెక్కండ్రు ధనికుల మనసుపుచ్చి కావలసినంత ధనము సంపాదించితివి. అదియే మూఁడు తరంబులదనుక యథేష్టముగా వాడుకొనినను దఱుగదు. ఎల్లకాల మిట్టి పగిదియే దుష్కృత్యములు సేయవలయునా? నీవు పరమున కేమి సంపాదించుకొని పోయెదవు? ఇంకెన్నాళ్ళు బ్రతికెదవు? దుర్వృత్తిగా నార్జించిన ద్రవ్యము దొంగల వలననో దొరల వలననో నాశనము నొందక మానదు. లేని మన్ననలు ప్రకటించి వలపుఁ గలుగఁజేసి పలుకుల నమృతముఁ దొలికించుచుఁ గిట్టమువంటి మనసుతోఁ గుటిల వచనముల విటుల ద్రవ్యముల దోఁచికొను పాటవము నాకు లేదు. మన వృత్తి సద్వృత్తి యని పొగడుచుంటివి. పెద్దపులికైన దయగలదుగాని వెలయాలికి దయలేదు. తల్లీ! [illegible] ప్రవర్తనమునకు నా మనసు నొప్పకున్నది. నన్నెవ్వనికిచ్చి పెండ్లి చేయుము. [illegible] మగనిగాఁ జూచుకొనుచుఁ బతివ్రతనై పేరు ప్రతిష్ఠల సంపాదించెద నవియును. మన్మథుండు విటుండై వచ్చినను సంగీకరింపను. కురూపియైనను

జెనిమిటిని మన్మథునిగాఁ జూచుకొనియెదను. ఇష్టమున్న నట్లుచేయుము. లేకున్నఁ జంపివేయుము. అని ప్రత్యుత్తరము చెప్పినది.

ఆ మాటవిని యా వేశ్య నాలుకఁ గఱచి. ఇదియా నీ యభిలాష ? నేనెన్నియో యిడుములం బడి గడియించిన విత్తమంతయు నీ వొకమగనితోఁ గుడుచుటకుఁ గాచు పెట్టెదనా ? అమ్మా ! ఎంతమాటంటివి. నీ మాత్రపు గడుసుఁదనము నాకుఁ జిన్నప్పుడు లేక పోయినదిగదా ? నేనుసుం బెండ్లి యాడిన నీ పని యేమగునో ? మేడలును మిద్దెలును నీ పాటికిఁగూటికి లేక నమ్ముకొని పోతుందుమా ? ధనము ప్రోగు చేయఁబట్టియే యిన్ని పోకడలు పోవుచున్నావు. నీకు హితముఁ జెప్పినది దెలియకున్నది. ఏమి సేయుదును? పెండ్లి యాడినచో మగనియానతికిలోనై వర్తింపవలయుం గదా? దాన స్వేచ్ఛకు భంగము కలుగును. మరియు నత్తకును మామకును మఱదులకును లొంగి తిరుగవలయును. హావభావముల వెలయించుటకు నవకాశములేదు. అభిలాషలు మనసుననే జీర్ణము కావలయును. విద్యలకు ఫలము లేదు. ఇతరులఁ గన్నెత్తిచూచినఁ దప్పు సేయుదురు. పెండ్లి పెండ్లి యని యూరక పలవరింపుచుంటివి. అదెన్ని దోషములు కలిగియున్నది. అంగహీనులకును రూపహీనులకుం బెండ్లి కాని నీ వంటి జగన్మోహన రూపముగల కలకంఠికిఁ బెండ్లి యేమిటికి ? నిన్నుఁ జూచిన నింద్రుండైనను సంకిలి కాకుండునా ? నాకుఁ జిన్నతనమునం దిట్టి రూపమే యుండినచో భూమండల మంతయు నేలకపోవుదునా ? గ్రుడ్డికన్ను తెలియ నీయక చెవుడుఁగప్పిపుచ్చి మొగము రాచి రాచి యొడలు తోమి తోమి లేనియందముఁ దెచ్చి పెట్టుకొని యింత ద్రవ్యము సంపాదించితిని. నా చూడని విటులును నే నెఱుఁగని సుందరులును లేరు. రూపము లేకున్నను మాటల చేతనే వలపుఁ గలుగ జేయుదానను. అహో ! వేశ్యాజన్మముకన్న నుత్తమమైన జన్మముకలదా ? స్త్రీలలో గణికయే పొగడఁ దగినది. నా హితము విని వివాహాభిలాషవిడిచి వేశ్యాధర్మముల నవలంబింపుము. ప్రాయము రిత్త సేయకుము. ఇంతయేల ? నేఁడు వచ్చిన రాజపుత్రుఁడు నీకు నచ్చినచో నా మాట యెన్నఁడును వినవద్దు. వాని నీవు చూచి వరింపవేని నీకుఁ దప్పక పెండ్లి జేసెద నిదియే శపథమని బోధించిన విని యాతరుణీరత్న మేమియు మాటాడక యూరకున్నది.

అదియే యంగీకారసూచనమని సంతసముఁ జెందుచు నా వృద్ధ వేశ్య సాయంకాలమునఁ బడకగది యద్భుతముగా నలంకరించినది. సరోజిని [illegible] [illegible] మణిహారముల వైచినది. తలపై రత్నంబులు జనపరచినది. [illegible] [illegible]. శ్రుతి సన్నద్ధంబుఁ గావించి తదాగమన మభిలషింపుచున్నది.—

సీ. ఒకఁడు గొడుగు బట్ట నొకఁడు వీవన వీవ
బాదుకల నొకండు బట్టి నడువ
[illegible]
కొందు గోరి రాజనందనుండు.

అట్లు భయభక్తి విశ్వాసములతోఁ బరిచారకు లనుసరింప రాజపుత్రుండా వేశ్యయింటికి వచ్చుటయు నది యెదురు వచ్చి హారతియిచ్చినది. ఆ వశ్యారమందు సుకుమారులు కానుకగా నొకపరిజనుఁ డుంచుటయు నాభోగముది యాయువకుని వెరగుపడుచు లోనికిం దీసికొనిపోయి యుపచారములఁ జెక్కుఁ గావించి యా వయసుకాని పడ కుండునున్న గదిలోనికిం ద్రోచి తలుపువైచినది.

పిమ్మట నారాజదూతలు నలువురు గృహవిశేషములం జూచుచుఁ జంద్రవతి యొద్దకుఁ బోయి యోహో? భాగ్యశాలినీ! నీ గేహము రాజభవనము కన్న విస్తీర్ణముగా నున్నది గదా? ఈ యలంకారములు మాకును విస్మయముఁ గలుగఁ జేయుచున్నవి? అయ్యారే? ఈ వస్తువు లెక్కడ సంపాదించితివి? ఈ మంచములు నీ మందసములు వెలఁ గట్ట నశక్యములని తోఁచుచున్నది మా రాజపుత్రుఁడు నీసౌకర్య దర్శనులకన్న నీవె నధికుండు సుమీ! నీ యుపచారములకు నానందించి గ్రామము లిచ్చునని తలంచుకొనుచున్నారమని యూరక పొగడుచుండుట యున ది యుబ్బుచు నిట్లనియె.

సుభగులారా! నా యీ భవనాలంకారమునకే మెచ్చుకొనుచున్నారు. లోపలి విశేషములం జూచిన మఱియుం గొనియాడుదురుగదా? రండు చూడుఁడు అని లోపలికిఁ దీసికొనిపోయి గదుల తాళములు దీసి యంతర్భవనములు మేడలు రహస్యగృహములు లోనగు వింతలన్నియుం జూపుచు మీతోఁ జెప్పుటేమి? మీ రాజనందనుఁడు తగిన సరసుఁడనియే నే నాదరం బడితిని. సామాన్యుఁడు మావాకిలిఁ ద్రొక్కఁగలఁడా? ఎంత వాఁడు నా కిచ్చి మెప్పు వడయగలఁడో మీరే చెప్పుడు. పెక్కులేల? ఈ పట్టణ రాజకుమారుఁడు వత్తునని వార్త నంపిన నాహూఁతు రంగీకరించినది కాదు. అని యాత్మస్తుతి పూర్వకముగా నుడివిన వారిట్లనిరి.

చంద్రవతీ! నీ వింత చెప్పవలయునా! మేము రాజపుత్రునితోఁ గూడ నిల్లు వెడలి యారునెలలైనది. పది నగరములు చూచితిమి. విద్యాధనరూపంబులఁ పేరు వొందిన వారసుందరులఁ బెక్కండ్రఁ గాంచితిమి గాని నీ యైశ్వర్యముగల వెలయాలినిఁ జూచి యెఱుఁగము. నీ వాడుక వెనుకటి నగరములయందే వినుచుంటిమి. అందులకే వెదకికొనుచు నుండుగనే నీ మందిరమున కరుదెంచితిమి. ఇఁక నీ యిల్లు బంగారమైనదని తలంపుము. రేపిపాటికి మా యావి విశేషములఁ దెలిసికొనఁగలవు. అని దాసిమాట లందుకొని యూరక స్తుతిఁ జేయుచుండిరి.

అదియు వారిమాటల కలరుచుఁ దనయింటఁగల రహస్య విశేషము లన్నియుం జూపినది. వారు చూచి యానందించుచు నిఁక మేముపోయి వచ్చెదము. మా రాజపుత్రుండు వేకువజామున లేచును. కాచికొని యుండవలయునని పలుకుచు ముంగిటనున్న గదిలోనికిం బోయి యాపరిచారకులు నలువురు పండుకొనిరి. ఆ రాజపుత్రుం డట్టి గదిలోఁ బ్రవేశించి హంసతూలికాతల్పంబునఁ గూర్చుండి యిట్లు ధ్యానించెను.

తరుణీ! నాయుడంతము తలంచికొనఁ గడు వెరగు గలుగుచున్నది. ఉత్తమ బ్రాహ్మణ వంశమునఁ బుట్టినవాఁడనై విద్యలం జదివి రాజావలంబనముఁ బొందియు జీవురకుఁ జోరులలోఁ గలసి దొంగనై దీనియింటికి వచ్చితిని. అయ్యో! నమ్మి యిల్లిచ్చిన యిమ్మచ్చ కింకెట్లు వంచించువాఁడనో తెలియదు. విశ్వాసఘాతుక పాతకముకన్న ఘోర మైనది వేరొకటి లేదుగదా! మఱియు నిటులఁజూచి వెలయాండ్రు మురియుచుందురు. ఇప్పుడీమె విలాసమును జూపక నేలంబడికొని దుఃఖించుచున్నట్లు కనఁబడుచున్నది. ఇదియంతయు చోద్యముగానే యున్నది. అని తలంచుచు నా జవరాలింజూచి యిట్లనియె.

తరుణీ! నీ పేరేమి! నీవు వారాంగనవుకావా? గణికాధర్మములు నీ యందుఁ గనంబడవేమి? అట్లు విచారించుచుంటివేల? నీ వృత్తాంత మెరింగింపుమని యడిగిన నప్పడతి కన్నీరు దుడిచికొనుచు నమస్కరించి యిట్లనియె.

అన్నా! నీవు నాకు సహోదరుఁడవు. నిన్నుఁ దోబుట్టువుగాఁ జూచి మన్నించెదవని నీ మొగము జూచి నా వృత్తాంతముఁ జెప్పెదను. లేకున్న నిట్లే దుఃఖించుచుండెదనని పలికిన విని యతండు వెరగుపాటుతో సహోదరీ! నీవు నన్ను న్నాయని పిలిచినపిమ్మట నీ యందు నాకుఁ బెరొక బుద్ధి యెట్లు పొడమెడిని. అది యునుంగాక నిన్ను నేఁ గామించి వచ్చిన వాఁడనుగాను. నాకు నదియొక ప్రారబ్ధమే. పిమ్మట నా కథయుం జెప్పెద నీ తెరఁగెట్టిదో నడుమ మనుటయు నప్పొలంతి తల యించుక యెత్తి యిట్లనియె.

అన్నా! నాకులమేదియో నాకుఁ దెలియదు. నా తలిదండ్రు లెవ్వరో నే నెఱుంగను. నా కెనిమిదేండ్ల ప్రాయము వచ్చినది మొదలు నా కథ జ్ఞాపకమున్నది. అంతకుముందొక గ్రామమునుండి యొక గ్రామమున కొకరి యొద్దనుండి యొకరి యొద్దకుం దిరిగితిని యది యంతయు స్వప్నప్రాయముగానున్నది. విశాల యను పట్టణములో నేనొక తంతు నాయకుని యింటిలో నాడుకొనుచుండగా నొకనాఁ డొక యాఁడుది వచ్చి నన్నెత్తుకొని ముద్దాడుచు బాలా! నీ వెవ్వరి దానవు? నిన్ను మేము పెంచుకొనెదము వత్తువా? యని యడిగిన నేను జడియుచు గిరగిరఁ గొట్టికొంటిని. అప్పుడది నన్ను దింపి మీలోపలికిఁ బోయి మిక్కిలి సిరిగల వేశ్యకుఁ జక్కనిపిల్ల కావలసియున్నది. అట్టి బాలిక యిందుఁ గలదని వినివచ్చితిని. అమ్మెదరా? యని యడిగిన నా పెంపుడు తల్లి వాకిటకు వచ్చి నీదే యూరు? ఎంత వెల యియ్యఁగలవు? ఎవ్వరికి గావలయునని యడిగిన నాయాఁడుది కాళింగపురంబున కళావతి యను వేశ్యకు గావలసియున్నది. దాని భాగ్యమునకు మితిలేదు. పిల్లలు లేరు. బాలికం జూచి మాకు నచ్చినచో వెలమాట మాటాడుకొందమని పలికినది.

అప్పుడా యిల్లాలు నన్నుఁ బిలిచి యిది నా కూఁతురు దీని చక్కఁదనముఁ జూచినవారెల్ల దీనికి నన్నుఁజెప్పుఁడుమని మమ్ము నిర్బంధించుచున్నారు. నాకు శక్తి సామర్థ్యము లేదు. వేశ్యల కిచ్చితిమేని నన్ను పోషించి సుఖింపగలదని నీ యెడల యిట్లు ప్రకటించితిమి. నీకిది నచ్చినదా? ఏవెల మాయమాటలు

మీ కిష్టమున్న నా సొమ్మిచ్చి దీనింగొనిపొమ్ము. లేకున్న నూరక పొమ్మని పలికిన విని యా దూతిక సంతసించుచు నప్పుడు యప్పడఁతి కావెల యిచ్చి నన్నెత్తికొని లాలించుచు నీయూరుఁ దీసికొని వచ్చి యీ చంద్రవతి కిచ్చినది.

నన్నుఁ జూచి యీవేశ్య యాశ్చర్యమందుచు దూతికకుఁ బారితోషిక మిచ్చి నా మేనంతయు బంగారమయముఁ జేసి నా ముద్దు మాటలచేఁ గాలక్షేపముఁ జేయుచుఁ గన్నపుత్రిక కన్న నెక్కుడు గారాబముగాఁ బెంచుచుఁ దగు గురువుల నియమించి సంగీతము సాహిత్యము నృత్యము నభినయములోనగు విద్యలెల్ల నేర్పించినది అల్పకాలములోఁ బెక్కు విద్యలలోఁ బాండిత్యమును సంపాదించితిని. అంతలో నా మేన బాడు యౌవనము పొడసూపినది. నాకు గన్నెరికము చేయుటకుఁ బెక్కండ్రు ధనికులు వారల నంపిరి అదియు నాకు బోధించినది. నేనందుల కంగీకరింపక పెండ్లిఁ జేయుమని ప్రార్థించితిని. వేశ్యావృత్తిగా నుండుమని నన్ను నిర్బంధించుచున్నది. ఈ విషయ మిరువురకు నేఁటివరకుఁ దగవు జరుగుచునే యున్నది. నాకది యేమియోగాని పెండ్లి యాడి పతివ్రతనై కీర్తి సంపాదింపవలయునని యభిలాష కలుగుచున్నది. బావసరైన నొప్పెదనుగాని నీమాట కంగీకరింపనని చెప్పితిని. నేఁడు మీ నిమిత్తమై నన్నెంతోఁ బ్రతిమాలినది నిర్బంధించినది. తర్జించినది. ఆ ముహూర్తాలితోఁ బ్రసంగించుటకంటె మీ పాదములపైఁ బడి ప్రతిమాలుకొనుట యుచితమని తలంచి యేమియు మాటాడకుంటిని. ఇదియే నా వృత్తాంతము. మదీయ పూర్వపుణ్య పరిపాకంబునంజేసి కరుణారసపూరిత హృదయులగు మీరు దయచేసి నా మాట మన్నించితిరి మీ యెడఁ గృతజ్ఞురాలనై యుండెదను. నాయెడ నకారణ వాత్సల్యముఁ జూపిన మీ కుల శీలనామంబులు విన నామది తొందర పడుచున్నది ఏ దేశపు ప్రజలు మీ వియోగమునకు దుఃఖించుచున్నారు? ఏ మహారాజు మిమ్ముఁ బుత్రుగాఁ బడసి కృతార్థుఁడయ్యెను? మీ యభిధాన వర్ణంబు లెట్టివి? మీ వృత్తాంతముఁ జెప్పి మదీయ శ్రోత్రానంద మాపాదింపుఁడని వేడుకొనిన విని యతండు విస్మయ లజ్జా విషాద సంభ్రమంబులు మనంబున బెనంగొన నొక్కింత ధ్యానించి యిట్లనియె.

చెలీ! నా కథ వినిన నీకును వ్యథఁ గలుగక మానదు. నేను క్షత్రియ కులుఁడఁగాను. బ్రాహ్మణ పుత్రుండ నాపేరు ఘటసత్తుఁడండ్రు. నాకు దేశములు లేవుగాని చిన్నతనమందే రాజావలంబనముఁ గలిగి ప్రధాన పదవి నధిష్ఠించితిని అకారణముగా నాపై రాజునకుఁ గోపము వచ్చి నిరాకరించిన నూరు విడచి తలిదండ్రు [illegible] యొక్కరుండ నొక్క మహారణ్యంబునం బడిపోయితిని నాటి మధ్యాహ్నసమయమునాటి యొదలెఱుంగక నొకచెట్టు నీడంబండుకొని నిద్రఁ బోయితిని.

ప్ర[illegible]గా నలువురు దొంగలాయుధపాణులై యా మార్గమునఁ బోవుచు

నేను బడియున్న చెట్టు నీడకు వచ్చి నన్నుఁ జూచి నిలువంబడి యిట్లు సంభాషించు కొనిరి.

ఒకఁడు—ఒరేవ్ ! వీనిం జూచితివా ? వీఁడు చచ్చిపడి యుండెనా యేమి ?

మఱియొకఁడు — లేదు. లేదు. కడుపు కదలుచున్నది, వీనింగద లేప్పుదుమా ?

వేరొకఁడు—వీని రూపము మిక్కిలి చక్కగా నున్నది. వీఁడిక్కడి కేనిమిత్తము వచ్చెనో తెలిసికొని పిమ్మటఁ గర్తవ్యమాలోచింతము.

ఇంకొకఁడు — అదియే యుచిత. . వీనిం జంపుటవలన మనకేమి లాభము ? కట్టుకాదలైన లేవుగదా।

అని మాటాడికొనుచు వారిలో నొకఁడు నా మొగముపై నీళ్ళు చల్లెను. అప్పుడు నేనదరిపడి లేచి కూర్చుంటిని. వాండ్రు నన్నుఁజూచి నీ వెవ్వరవు ? ఎందు బోవుచున్నావు? ఈ కారడవి కేమిటి కరుదెంచితివని యడిగిన వారింజూచి భయపడుచు నేనొక బ్రాహ్మణ కుమారుండ. నా పేరు ఘటదత్తుఁ డందురు. అకారణముగా నేను ప్రాణబంధువులకు విరోధినై విరక్తిఁజెంది చావవలయునని ఈ యరణ్యంబున ప్రవేశించితిని. నన్ను మీరు జంపి యుపకారము సేయుండు. ఇదియే నా వృత్తాంతమని చెప్పితిని.

వాండ్రు ముక్కుపై వ్రేలిడికొని ఔరా। మేమంత పాపాత్ములమను కొంటివా? మేము రాకున్న దేవుఁడే నన్నుఁ జంపును. మావలనం బ్రతికితివి. కావున నిన్ను మేము రక్షించెదము. మాతో రమ్ము మేము సెప్పునట్లు వినియేదవేని నీకు మా వృత్తిలో భాగము పంచిపెట్టెదము. మా మాట మీఱితివేని గడతేర్పక మానమని పలికిరి. ఎట్టి యిడుమ లలోనయిన మరణమనిన వెరపుఁ గలుగక మానదు. నా కప్పుడు వేరొక తెరువులేక వారు సెప్పినట్లొప్పుకొనక తీరినది కాదు నాచేఁ బ్రమాణికము చేయించి తరువాత వారు చోరులమనియుఁ దమతోఁ జౌర్యమునకు రావలయుననియు నది కృష్ణపక్షమగుట గ్రామములమీఁదికి బోవుచున్నామనియుఁ దమ కథ యంతయుఁ జెప్పిరి. మఱి నిష్టము లేకున్నను నప్పుడు వాండ్ర ననుసరించి తిరుగక తప్పినది కాదు. వారిచ్చిన లేనెవలన నాకలియడంచుకొని వారి వెంబడి నడువఁ దొడంగితిని. క్రమంబున నయ్యరణ్యము దాటి జనపద మార్గంబునఁ బోయిరి తిమి వాండ్రు నాకుఁ జౌర్యధర్మంబు లన్నియు నుపదేశించిరి. మఱియును.

సీ. గట్టి గోడలుమీఁటి కన్నముల్ ద్రవ్వుట
లంఘించి దాటుట లాఘవమున
కనులఁ గట్టుగ బామి కటిక చీకటిలోని
వస్తువులని పాటవమునఁ గోనుట
ఎదురైన జనుల భీతిఁ దొడవఁ గన్నులదుమ్ము
పొదవి యవ్వల పారిపోవుటదిమి

పట్టిజనుల దర్పమునఁ జేతులు గాళ్ళు
గొఱికి కన్నముదూఱి యుఱికి చనుట
గీ. యుదరి లోదవులు దెలియక యుండఁ గత్తి
రించుటయు వెరపించుటయును
నాదిగా గల చౌర్యక్రియావిశేష
ముల నశేషముగా వాండ్రు దెలిపి రపుడు.

ఏ నట్టి విశేషము లన్నియుం గ్రహించి తస్కర చేష్టితములకు వగచుచు చేయునదిలేక వారితోఁగూడ గొన్ని దినములు దేశాటనముఁ గావించితిని. అది తెరువాయి కథ నీకుఁ జెప్పరాదు అయినను నీ సుగుణంబులను మెచ్చికొని వక్కాణింపుచుంటి వినుము. మే మీగ్రామమువచ్చి పది దినములైనది. ఈయూరఁగల భాగ్యవంతుల మర్మము లన్నియు గ్రహించితిమి. ఈ యూరికెల్ల నీ తల్లి సంపద యతిశయిల్లి యుండుటఁ దిలకించి దాసిపని పట్టఁదలంచి మొన్న నొక చాకలివాని యింటికిఁ గన్నము వైచి మంచి మంచి పుట్టములఁ దోచికొని వచ్చిరి. ఆ వస్త్రముల నన్నలంకరించి నాకు రాజవేషము వైచిరి. వాండ్రు పరిచారిక వేషములు వైచికొనిరి. మేము నిన్నరాత్రికి మీ యింటికి వచ్చి తాంబూల మిచ్చితిమి. మా వేషములు చూచి నీ తల్లి యుల్లము వికసింప గ్రామములు దొరుకునని సంతసించుచు మా రాక నంగీకరించింది. మేమందరము లోపలఁ బ్రవేశించితిమి. వాండ్రు నలుగురు గజదొంగలు. గృహ మర్మము లన్నియుం దెలిసికొని మీ సొమ్మంతయుఁ గొల్లబెట్టఁ దలచికొన్నారు. ఇదియే నా వృత్తాంతమని చెప్పుచుండగనే యా తస్కరులక్కడికి వచ్చి ఘటదత్తా! తలుపు తీయుమని యరచిరి. అవరిపడి లేచి ఘటదత్తుఁ డాగది తలుపు దీసెను. సరోజిని జడిసి తలుపుచాటున దాగికొన్నది. వాండ్రు నలుగురు లోపలఁ బ్రవేశించి యోహో! నీవింత జాగు చేయుచుంటివేమి? దానికూతు రెందున్నది? మేమవ్వలిపని యంతయుం జక్కబెట్టితిమి. చంద్రవతిం బట్టికొని చేతులు విరిచి స్తంభమునకుం గట్టి బంగారము మణులును పోగుచేసి మూటలంగట్టి వచ్చితిమి. ఇక నిందలి మండపములం గొనవలయు. నీవిందేమి చేసితివి? దానితోఁ బ్రసంగించుచుంటివా యేమి యడిగినయని నతం డిట్లనియె.

నే నేమియుం జేయలేదు. దాని కూతురు కడు ముద్దరాలు. దాని యూసులఁ జెప్పుకొనుచుండ వినుచు నప్పటికి జాగు చేసితిని. మన్నింపుఁడు. [illegible] వాలుగాఁలు ఇదియా? నీ వినయము ఏది దానిం జూపుమని పలుకుచు నలు [illegible] తలుపు వెనుక నాకసకాంతం జూచి తలయూచుచు నిట్లనిరి.

[illegible] ఎంత ప్రోదిచేసితివా? చక్కని యీ కుసుమకోమలితోఁ [illegible]చుంటివా? మన మనుకొన్న మాట లేమి? నీవు చేసిన పనియేమి? [illegible] విచారింతుములే. వసపస. వస్తువుల మూట గట్టుము. అని

యుపలించుచు నత్తలోదరి నొకఁగడిమి పట్టుకొని మొఱపెట్టుచుండ నోరునొక్కి బుజముమీద నెక్కించుకొని సీతను రావణుండువోలె నెత్తికొని యతిజవంబునఁ బారిపోయెను. తక్కిన తస్కరులును ముల్లెల్ల నెత్తిపై నిడికొని ననుసరించి యేగిరి.

ఘటదత్తుండును తనవంతు వచ్చినమూట శిరంబున నిడికొని వారివెంట నడిచెను. అంతయును దెల్లవారకపూర్వ మా నగర ప్రాంత కాంతారములోఁ గలిసికొనిరి. అంతలోఁ దెల్లవారినది. తస్కరులా చక్కెర బొమ్మఁ జక్కఁదనమునకు మిక్కిలి యక్కజ మందుచు మదన శరవశంవద హృదయులై తమ్ముఁ బెండ్లి యాడుమని కేలువట్టి తిగుచుచుండ నయ్యువతీ రత్నము గుండె పగుల నేడ్చుచు ఘటదత్తుని జూచి అన్నా! వీండ్రు నన్నుఁ బీడించుచున్నారు. రక్షింపుము రక్షింపుము. అని మొర పెట్టినది.

అప్పుడు ఘటదత్తుఁ డడ్డమువోయి నా మిత్రులారా! ఈ చిన్నది కడు నుత్తమురాలు. దీని జోలికిఁ బోవలదు. మనకుఁ దోఁబుట్టువగునని పలికిన వెక్కిరించుచు వాండ్రు బాపురే! నీమాటలు వింతగా నున్నవి. నిన్న రాత్రియెల్ల దీనిం గూడితివి. నీ వంతు తీరినది. మాకు వంతువచ్చినఁ దోఁబుట్టువైనదా? ఇది నీకుఁ జెల్లెలైనచో నీవు మాకు బావ వగుదువు. నీ చెల్లెలిని మా కర్పింపుము. మేము నీ మాత్రముఁ దెలియని వారముకాము. భోగమువాండ్రకు వావులు కల్పించు చుంటివా? చాలుఁ జాలు. అర్థము లెమ్ము. మాకతంబున నిన్న రాత్రియెల్ల దీని ననుభవించితివి. అప్పుడే నీ సొమ్మయినట్లే యడ్డు పెట్టుచుంటివి. ఇట్టియిన మా జట్టులోనుండి నిన్నుఁ దొలగింతుము సుమీ? యని బెదరించిన నవ్వుచు నతండిట్లనియె.

ఇత్తలోదరిని నేను సోదరిగాఁ జూచితిని. నమ్మకున్న నే నేమి సేయువాఁడ నది మొదలుగా నిది నన్ను శరణు జొచ్చినది. నాకు రక్షింపక తీరదు. నన్ను మున్నుంచి యిమ్మింపుబోలె గాపాడుదని వేడికొనుటయు నాముచ్చు లిట్లనిరి.

అమ్మక చెల్లా! ఎంతవాడవైతివి. మా దయవలనం బ్రతుకుచు నిప్పుడెదురాడుచుంటివా? పొమ్ము. ఇక నీ మాట పాటించువారము కాము. మాకు గోపము వచ్చుచున్నది. జాలికొమ్మని యదలించిన గదలక నితం డిట్లనియె.

నాకు మీయందుఁగల విశ్వాసమునంజేసి యింత చెప్పవలసివచ్చినది. మీకు గోపము వచ్చినందులకు వెరచువాడను కాను. నాయెడ ప్రాణము లున్నంతసేపు నీ పొలతిని ముట్టలేరు. ఇంతేకాక మన నేస్తమేల విధ్వస్తము సేసెదరు. నన్నుఁగూడ తొలఁగుదని యోహటించెను.

అట్లనంతు వాండ్రతో పెద్దగా దగవులాడెను. వాండ్రును గోపమెక్కి యతనిపై గవియబడిరి. అప్పుడతండు లేడివలె నతిలాఘవంబున నెగసి యొకని చేతనున్న చంద్రహాసంబు లాగికొని శిరఃకరచరణోదరరక్ష రక్షకముగా ద్రిప్ప

చుంత మండల పరిభ్రమణం బున నరికి యొకవేటున ద్రుమ్చునాకసిం గడతేర్చుటయు నుగిలినవారు వెఱచి తలయొక్క దెసకుం బరిగిడిరి. అనివార్యములైన తదీయ పరాక్రమ సాహస ధైర్యంబుల గాంచి సక్కాంచనగాత్రి విస్మయహర్ష పులకితగాత్రయై యతని యడుగుదమ్ములం బ్రణామంబు గావించి కౌగిలిపడి మహాత్మా! నీవు బ్రాహ్మణ పుత్రుడవు కావు పరశురాముసందువోలె క్షాత్రతేజముకూడ నీయందు బొదగట్టుచున్న యది. దైవమాపత్సముద్రమున మునుగుచున్న నాకునిన్ను దెప్పగా జూపెను. తోబుట్టువుగా దలంచి నన్ను నీవెంట గొనిపొమ్ము. మరల నేనావేశ్య యింటికరుగ వెరచుచున్న దానననీ యత్యంత వినయ విశ్వాసములతో బ్రార్థించిన నతండాద రించుచు నిట్లనియె.

పోలతీ నిన్ను జెలియగా మొదటనే తలంచితిని. నీవు తలకకుము. నిన్ను వెంటబెట్టుకొనిపోయి తగినవానికిచ్చి నీకు వివాహముచేసి విడిచి పెట్టెద. తరువాత నీ పుణ్యమని పలుకుచున్నంతలో నొకదెస నుండి పురరక్షకు లత్యంత వేగముగ నరుదెంచి యందున్న చౌర్యవస్తువులంగాంచి యహంకరించుచు నతనే నత్కారుండని నిశ్చయించి పట్టుకొనుటకు బ్రయత్నించిరి. కాని యతండు కృపాణ పాణియై వారినెల్ల బలాయితులం గావించెను.

అప్పటికి సీథోకిరణంబులు కొన్ని యాకసంబున బ్రాకినవి. ఇక నందుండ రాదని నిశ్చయించి యతం దమ్మించుబోణితోడ రాజనగరి యొక్క మార్గంబునబడి యుందేశంబోయెను.

అని యెరింగించువరకు వేళ యతిక్రమించుటయు తరువాత యవసథంబున నున్నప్పుడు యవ్వలి కథ యిట్లని చెప్పదొడంగెను.

ఎనుబది యాఱవ మజిలీ

సుమేధుని కథ

చెల్లీ సరోజినీ! మనకిపుడు గమ్యస్థానమేదియు గనంబడకున్నది. నేను నిర్బంధంపులకైన జెప్పక పారిపోయి వచ్చితిని. నా నిమిత్తము నాయు మిక్కిలి
౮ పరితపించుచుందురు. నాపై నెంతం దలిగిన కారణమేమియో తెలియకున్నది. ఇప్పుడు కుముద్వతినగరంబున కఱుగుట యుచితమేమో యాలోచింపుము. నీకును వివాహము జేయవలసి యున్నది నాకు మరల రాజావలంబము గలిగెనేని నీ పెండ్లి మిక్కిలి వైభవముతో జేయుదును గదా! అని నుడువుటయు ఘటదత్తునికి సరోజిని యిట్లనియె.

అన్నా! ప్రయాణమైననే నీపై అతంపరిగలుగుచుండును. నీ వెన్నడేని పూర్వము నిం గలిగెనా? వారి తరుణులతో సంభాషించితివా? యని యడుగుటయు

నతండు నన్నొకతెప నాభూపతి యంతఃపురమునకుఁ దీసికొనిపోయి తన యిరువుర భార్యలకుం జూపించెను. నాఁడు తప్ప వేరొకప్పుడు నేనక్కడికిఁ బోయి యెఱుంగనని చెప్పెను ఆ మాటవిని యాఁబోటి సర్వముఁ బాలుకాలు నాగమనమే నీకిముప్పుఁ దెచ్చినది. రాజులు దీర్ఘక్రోధులు. వారిని నమ్మి యంతికమున నుండరాదు. మరి కొన్ని నాళ్ళరిగినఁగాని యపాయము లుడుగదు మన మిప్పుడందుఁ బోవుట తగదు. వేరొక దేశమునకుఁ బోవుదమని యుపదేశించినది.

అట్లు వారు సంభాషించుకొనుచు నొకతెరువునంబడి నడచుచుఁ గొన్ని పయనంబులకుఁ శింశుమార నగరంబునకుం బోయిరి. అప్పురభేదనంబు చంద్రకేతుఁడను రాజు సుమేధుఁడను మంత్రితోఁ గూడికొని పాలించుచుండెను. అమ్మహారాజునకు సుముఖ పద్మనాభ చారుకర్ణ పింగళాక్షులను నలువురు కొమరులు గలరు. వారు విద్యారూప సౌశీల్యాది గుణంబులఁ జేసిపొంది ధనుర్విద్యయం దసమానమైన నైపుణ్యము సంపాదించి రామలక్ష్మణ భరత శత్రుఘ్నులవలె మిక్కిలి ప్రఖ్యాతి వడసిరి. వారు నలువురు నాఁడు తురగారూఢులై విహరింప నరుగుచుఁ బట్టణాభిముఖులై పోవుచున్న సరోజినీ ఘటదత్తులం గాంచిరి.

సుము—తమ్ములారా! ఈ పోవువారిం జూచితిరా? వీ రొండొరు లేమగుదురో చెప్పుకొనుఁడు.

పద్మ—భార్యాభర్తలని తలంచెదను.

చారు—కాదు. ప్రాయము సమముగా నున్నది. వేరొక్కవాసి యేదియో యుండును.

పింగ—అన్నా చెల్లెండ్రేమో?

చారు—అట్టిభేద మేమియుఁ గనంబడదే.

సుము—ఏకులము వారని తోచుచున్నది?

పద్మ—ధూళిచ్ఛన్నులై మలినాంబరధారులై యున్నకతంబున నిరూపింప శక్యము గాకున్నారు.

పింగ—బ్రాహ్మణులని నా యభిప్రాయము.

సుము—ఆమాటయే నిశ్చయము. ఆకారసాదృశ్యముఁ గలిగి యుంటం బట్టి యన్నా! చెల్లెండ్రే యై యుందురు. నిప్పులగప్పిన నిప్పు వలె నున్నారుగాని ఆ చిన్నది కడుచక్కనిదిసుమీ? క్షత్రియకన్యకయే యైనచో నేను తప్పక పెండ్లి యాడుదును.

పింగ—రంభవంటి కన్యలం దెచ్చి చూచిన వంకలు పెట్టితివిగదా? నీ కిప్పు డీ పేద పైదలియందు వ్యామోహించినదేమి? అది యెట్లైన సరిసరి యేమో? అట్లు వరించుట తప్పుగాదా?

సుము — నాబుద్ధి ప్రసరించుటచేతనే యది పతిపత్ని కాదని దలంచు చున్నాను. తత్సౌందర్య మనన్య సామాన్యమని నిరూపించి చూచినంగాని తెలియదు.

పద్మ — అట్లయిన మనము వెనుకకుమరలి వారివృత్తాంతమడిగి తెలిసి కొందముగాక.

అందుల కందరును సమ్మతించి గుర్రముల మరలించుచుఁ బట్టణాభి ముఖులై యతివేగముగాఁ బోయిరికాని వారికార్యమేమియుం గనంబడినది కాదు. వారంతకుమున్న యొకవిప్రగృహంబునం ప్రవేశించిరి. ఆ యింట భుజించునప్పుడు బ్రాహ్మణులు మంత్రి వృత్తాంతమేదియో చెప్పుకొనుటయు ఘటదత్తుఁడు శంకాకుల స్వాంతుఁడై యది యెట్టిదని యడిగిన నాయింటి యజమానుం డిట్లనియె.

అయ్యా! మా రాజునకు నలుగురు కుమారులు కలరు. వారు నాలుగుదేశము లను బాలింప సమర్థులై యుండిరి. రాజు వారిలో బుద్ధిమంతుఁ డెవ్వఁడో వానికే రాజ్య మిత్తునని వారిం బరీక్షించి తారతమ్యముఁ దెలిసికొనం జాలక మంత్రిని వారి హెచ్చు కుందులు చెప్పుమని యడిగెను. అయ్యమాత్యుఁడు తెలిసియో తెలియకయో పెద్ద వాఁడు సుముఖుఁడే బుద్ధిమంతుడు. వానికే రాజ్య మిమ్మని రాజుతోఁజెప్పెను. ఆ మాట విని తక్కిన రాజపుత్రులు మువ్వురు కోపించుచు వానికి రాజ్యమిచ్చిన నిచ్చును గాక. అర్థ్యండనిన నను(?)గాక నలువురలో బుద్ధితారతమ్యమేమి గ్రహించి మంత్రి యట్లు చెప్పెను? అవ్విషయము పరీక్షించి విడువవలయునని తలంచుచు నతనియొద్దఁ దగవు పెట్టిరి.

మంత్రి — కారణ మేమియుం జెప్పఁజాలో నాతండే బుద్ధిమంతుఁడని వారితో వాదించెను. అప్పుడు వారలీర్ష్యాకషాయిత చిత్తులై మంత్రిని వంచింప నుపాయ మరి యుచు కనకమణి దాపితమగు తంత్రికాగార ముద్రాయంత్రము వారిలో నెవఁడో హరిం చెను. వారు నలువురుంగాక యారహస్య మంతఃపురములోని కితరులెవ్వరును బోపరు. మరునాఁడు రాజపేటికలో మణిముద్రికం గానక పరితపించుచుఁ బుత్రులంజీరి నా రత్నముద్రిక యెవ్వరు తీసిరని యడిగెను. ఆ మాట మేము చెప్పఁజాలము. ఎవ్వరు తీసిరో సర్వజ్ఞశిఖామణియగు మీ మంత్రి నడిగి తెలిసికొనుఁడు. అతండతీంద్రియ విషయంబుల గ్రహించుంగదా? ఈ వస్తుచోరుంజెప్ప నేరఁడేని వాని నీ యుద్యోగము నుండి తొలఁగింపవలయును ముందు వెనుకలు నిమర్శింపక నోటికి వచ్చినట్లెల్ల సంభా షించువాఁడు మంత్రిపదవి కర్హుఁడుకాడని పలికిన రాజు బాలవాక్యములని వాని నిరసింపక మన్నించుచు నప్పుడే మంత్రిని రప్పించి యావార్త యెఱింగించి నీ కిందుల కొకనెల గడువిచ్చితిని. ఈ లోపల నాముద్రికం దీసికొనిన వానిం బేర్కొన లేకపోయితివేని నీ యధికారము విడిచి మెందేనిం బోవలయు ననియే మున్నూటికి యాజ్ఞాపించి పరిచి యతం డంతఃపురమునకుఁ బోయెను.

ఆ ముద్రిక నెవ్వఁడు తీసెనో మంత్రియెట్లు చెప్పగలడు? ఆధారమేమి

యున్నది? అతం డామాట విని యేమియుం దోచక యింటికివచ్చి మంచముపై బండు కొని విచారించుచుండెను. అతండు మిగుల ధర్మాత్ముఁ డగుట పౌరులెల్లరు గుమిఁ గూడి యెవ్వరికిం జెప్ప శక్యముగాని విషయముల నడిగి ప్రధానిని వంచించుట రాజ నీతికిఁ గళంకమగుచున్నది. మంత్రివిషయమై చేసిన యాజ్ఞ మరలించు కొనఁగోరు చున్నామని రాజునకు విజ్ఞాపనపత్రికఁ బంపికొని యేకగ్రీవముగా మనవిఁ జేసికొనిరి. కాని రేడేమియుఁ బ్రత్యుత్తర మంపఁడయ్యెను. మంత్రియు మంచముఁ బట్టి మిక్కిలి దుఃఖించు చున్నాఁడు. రేపటితో నామితి సరిపోయినది ఆ వయారాలి ప్రధానపదవినుండి తొలఁగి పోగలఁడని మేము విచారించుచున్నారమని యాకథ యంతయుం జెప్పెను. ఓహో! రాజుల కింతయు విశ్వాస ముండదుగదా? వారు వ్యాఘ్రములకంటెఁ గ్రూరులు. నమ్మి యుండరాదు. అని ఘటదత్తుఁ డుత్తరముఁ జెప్పెను. భోజనమైన వెనుక ఘటదత్తుఁడు సరోజినితో చెల్లీ! నావలెనే యీ వీటి రేని ప్రగ్గడయు నిష్కారణము యవమానితుం డగుచున్నవాఁడట. వింటివా? యని యావృత్తాంత మెఱిగించెను.

సరోజిని నవ్వుచు నోహో? నలువురిలో నగుబోటునే నిరూపింపలేక పోయెనా? ఆ మంత్రి యంతబుద్ధిమంతుండు గాఁడని యాక్షేపించుటయు ఘటదత్తుఁడు వెరగుపడుచుఁ జెప్పుటకెట్లు శక్యము? నీవు చెప్పఁగలవా? యని యడిగిన నప్పడఁతి చిరునగవుతోఁ జెప్పవచ్చును. అదియొక గొప్పపని కాదని యుత్తరముఁ జెప్పినది.

ఆ సంవాదము విని యా యింటి యజమానురాలు అమ్మా! నీవు సరస్వతి వలె నుంటివి. అందుల కెద్దియేని యుపాయముఁ జెప్పితివేని నీకు మంచి పుణ్యము రాగలదు. ఆ మంత్రిభార్య యనసూయ యంటిది. నిత్యము వ్రతములని చెప్పి పేరం టాండ్రఁ బిలిచి దానధర్మము లూరక చేయుచుండును. ఆమెకు నాయందుఁ గడునక్కటి కముఁ గలిగియున్నది. ఆమెను నీయొద్దకుఁ దీసికొని రానా? యని యడిగిన సరోజిని యేమియు మాటాడక ఘటదత్తువంకఁ జూచినది అతండు మందహాసమును గావించెను. ఆ మౌనమే యంగీకారమని తలంచి యా బ్రాహ్మణి వడివడి మంత్రిభార్య యొద్దకరిగి అమ్మా! మాయింటికి నేఁ డొకచిన్నది వచ్చినది దాని మొగము చూడ రాచకూఁతురు వలె నున్నది. దానియన్నయు నద్భుత తేజంబునఁ బ్రకాశించుచుండెను. మాతో బ్రాహ్మణులమని చెప్పిరి. మీకథ విని యావిధుంతువదన యదియొక గొప్పపని కాదని యాక్షేపించినది. తానవలీల నా ప్రశ్నము చెప్పవచ్చునట. నీ వొకసారి యచ్చ టికి రమ్ము. ఈ యాపద దాటఁగలదని తొందరపెట్టినది.

ఆ మాటవిని యాబోఁటి వెఱ్ఱిదానా! ఆ చిన్నదిమాత్ర మెట్లు చెప్పఁగలదు. శకునముఁ జూడఁగలదా యేమి? ఇది యడుగవలసిన విషయమా? మ్లేచ్ఛాచార దోషంబునఁ రాజునకిట్టిబుద్ధి పుట్టినదని కన్నీరుఁ గార్చుటయు నా బ్రాహ్మణి అమ్మా! కాదు కాదు. ఆమె యెట్లో చెప్పగలదని నాకు దృఢవిశ్వాసము కలిగియున్నది. ఈ వితర్కము వారిలోవారి కక్కరకనే జరిగినది అది యెంతపని యని యపహసిత చెప్పి

నది. నీవు వాకతప్పదు. జాగుచేసిన వారెందేనిం బోవుదురని పెద్దగా నిర్బంధించుటయు నగుమతించి మంత్రి భార్య యప్పుడే బండియెక్కి యామెతోఁగూడ వారింటి కరిగి సరోజనిం గాంచి వెరగుపడుచు నిట్లనియె.

బాలా! నీ శీలప్రవృత్తి యంతయు నీయిల్లాలు చెప్పినది. నీవు మా యాపద దాటింప నరుదెంచిన సరస్వతివో పార్వతివో కావలయు. ఇరువు లాప్రశ్నమున కుత్తరముఁ జెప్పలేరు. నీ పెద్దియేని తెరువూహించితేమో యెరిగింపుమని మిక్కిలి దైన్యముగాఁ బ్రార్థింపన నాలించి యమ్మించుఁబోణి యిట్లనియె.

అమ్మా! దీనికిఁ బెద్దయాలోచన యక్కరలేదు. ఆ నలువురను నొక గడియ నాతో మాట్లాడునట్లు చేయుము. ఆ ముద్రిక యెవ్వరుఁ దీసినది చెప్పెదనని కొన్నిమాటలుచెప్పి యా మంత్రిభార్య నంపినది. అమె యింటికిఁ బోయి సరోజిని చెప్పినమాట లన్నియుం జెప్పుటయు మంత్రి విస్మయ సంతోష శంకాసమన్విత మతియై యందలములు పంపి యప్పుడే వారిని దమయింటికి రప్పించుకొనియెను. ఎట్లు చెప్పెదవు? ఏలాగున గ్రహింతువు? నీయొద్ద నేదియైన ప్రభావమున్నదియా? చెప్పుమని యా మంత్రి సరోజనిని భార్యచే నడిగించుచుండ నా యొద్ద నేశక్తియును లేదు. అప్పటికిఁ దోచినట్లు వక్కాణించెదనని సమాధానము చెప్పుచుండెను.

మరునాఁడు మంత్రి రాజునొద్దకుఁబోయి దేవా! మీ రడిగిన మాటలకు నా కూఁతురు సమాధానముఁ జెప్పఁగలదు నేడు సభఁ జేయింపుము. నీ నలువుర కుమారులనందు రప్పింపుము. యవనికాంతరవర్తినియై నా కూఁతురు నీ పుత్రులతో నించుక సంభాషించి ముద్రికా తస్కరుం జెప్పునని నుడువుటయు నా భూవల్లభుండు వల్లె యని మంత్రిచెప్పిన వడువున సభఁ గావింప జేసెను.

సరోజిని యందలమెక్కి వచ్చి యా సభాభవనంబునఁ దెరచాటునఁ గూర్చుండెను. రాజపుత్రులు నలువురు నగ్రభాగంబునఁ గూర్చుండిరి. ఇక నీ యుపన్యాసము ప్రారంభింప వచ్చునని మంత్రి సరోజినికిఁ దెలియఁ జేసినంత నా కాంతారత్న మిట్లని చెప్పదొడంగెను.

ప్రభావతి కథ

దేవప్రస్థ మను పట్టణంబునఁ గీర్తిచంద్రుడను రాజుగలఁడు. అన్నరేంద్రునకుఁ బ్రాయము మిగిలిన తరువాత ప్రభావతియను కూతురు గలిగినది. మనుష్యుల లోనేకాక సురగరుడోరగ విద్యాధర గంధర్వాది వియచ్చరులలోనైన మట్టి సుందరి లేదని చెప్పవచ్చును. ఆ బాలకుఁ బంచవర్ష ప్రాయము వచ్చినతోడనే యా రేఁడు సకలకళా నిపుణుండగు కళానిధియను బ్రాహ్మణు నుపాధ్యాయునిగా నియమించి చదివింపు చుండెను. సూక్ష్మమతియగు నా యువతియు నేడెనిమిదేఁడులలోఁ బదు [illegible] ప్రసాదనముం దెలిసికొని విదుషీమతల్లియను వాడుక వహించినది.

అంతలో నా పూవుబోణి మేన యౌవనము పొడసూపినది. ఉపాధ్యాయునకు దక్షిణమిచ్చి యంతఃపురముఁ బ్రవేశింపుమని తండ్రి యాజ్ఞాపించి నంత నయ్యింతి యొకనాఁడు సాయంకాలమున మణిభూషావిశేషంబులఁ గైసేసికొని పీతాంబరము ధరించి పసిఁడి పళ్ళెరమునఁ గొంత దీనారములఁ బోసికొని గురునింటి కరిగినది. అప్పుడా యొజ్జ వేదిక పజ్జం గూర్చుండి యేదియో పుస్తకముఁ జూచుకొనుచు మహాలక్ష్మి వలెఁ దనయింటి కరుదెంచిన యప్పూవుబోణిం గాంచి మేను ఝల్లుమన నోహో! ఈ మోహనాంగి యలంకరించుకొని వచ్చుటచే గురుతుపట్టలేక పోయితిని. నిత్యము చూచుచున్నదియైనను నేఁడు నాకు క్రొత్త వింతఁ గలుగఁజేయుచున్నది. అయ్యారే! ఈ సోయగము వెల్లువ జవరాండ్రకైనఁ గలదా? దీనిం బత్నిగాఁ బడయువానికి త్రిలోకాధిపత్యమేమిటికి? ఛీ! నేనెంతఁ జెడితిని. ఇట్టి భార్య లభించునదికాదు. నా జన్మము కాల్పనా? అయ్యో! దీనిం జూచుచుండ నా మనసు వికారము నొందుచున్నది. శిష్యురాలని విరక్తిఁ జెంద దేమిపాపము? త్రిభువనాశ్చర్యకర శోభా విరాజితమగు నీ యువతి యందమింత యా దోషమున్నది. మున్ను విధాత భారతిం జూచి మోహింపలేదా? నే నకటకన్నఁ దెలిసినవాఁడనా యేమి? ఏమైనను సరే నా మనోరథము వెల్లడింతునా? ఇసిరో! ఇది కడు తుచ్ఛేచ్ఛగదా? కుసుమశర ప్రహార జర్జరిత హృదయులకు వావులు నిలువవు సిగ్గు తెలియదు. ఇది నా మరణమునకే వచ్చినదని యనేక ప్రకారముల మోహపరవశుండై చింతించుచుండెను.

అప్పూవుబోణి దాపునకుఁ బోయి నమస్కరించుచు నార్యా! నీవు నాకుఁ దండ్రియుంబోలెఁ గారవించుచు సకల విద్యలుం గఱపితివి. నా జీవనము దారఁ బోసినను నీ ఋణముఁ దీర్చుకొనఁజాలను. దేహమునకు మాత్రమే హేతుభూతుండగు తండ్రికంటె విద్యయను నేత్రముల నొసంగి యజ్ఞానాంధత్వము నశింపఁజేసిన గురుం డెక్కుడవయని పెద్దలు చెప్పుదురు. నీ శిష్యురాలిపైన ననుగ్రహముంచి యిఁక నంతఃపురవాసమున కనుజ్ఞయిమ్ము. గురుదక్షిణ స్వీకరింపుము. అని అత్యంత వినయ విశ్వాసములతోఁ బ్రార్థించిన నా బ్రాహ్మణబ్రువుం డిట్లనియె.

రాజపుత్రీ! నీ వనినట్లు గురువు దైవముకన్న నధికుఁడు. భక్తిగల శిష్యుండు గురుఁ డేమిచెప్పిన నట్లు చేయును. గుర్వాజ్ఞకుఁ గార్యాకార్య వివక్షలేదు. గురువు కోరికఁ దీర్చుటయే శిష్యకృత్యమైయున్నది. నీ వట్టి దానవని నే నెఱుంగఁడను. నాకీ వ్యాపారములతోఁ బనిలేదు. నీ వంతిపురమున బ్రవేశింతునని చెప్పినంతనే నా గుండె పగిలిపోవుచున్నది. ఏమి చేయుదును? ఎవ్వరియందును మమకారము పెట్టుకొనఁగూడదు. ఈ ప్రీతి మరణమునకే హేతువయ్యెనని యనేక దీనాలాపము లాడుటయు నా కలకంఠి యిట్లనియె.

తండ్రీ! ఉత్తములగు గురువులు పుత్రులకన్న శిష్యుల నెక్కుడు వాత్సల్యముతోఁ జూచుచుందురు. గురువు తండ్రివంటివాఁడగుట నెప్పుడును గురుదర్శనము

దూష్యముగాదు. నే సంతిపురమునఁ బ్రవేశించినను మీరు వచ్చుట కభ్యంతరము లేదు. మీ యింట నేకార్యమైనను నేను వచ్చుచుం టోవుచుండెదను. ఇందులకు మీరు విచారింప నక్కరలేదు. గురుదక్షిణ స్వీకరించి నన్నాశీర్వదించి యంపుఁడని మరియుఁ బ్రార్థించినది.

బాలా! నీతో నేమనుటకును నాకు బాధగానున్నది. ఉపేక్షించితివేని నీకు గురువధ మహాపాతకము రాగలదు. ఈ రెంటిలో నేది యధికమో యాలోచించు కొనుము. అని యర్థోక్తిగాఁ బలుకుటయుఁ నయ్యువతీరత్నము తండ్రీ! నాకడ నింత సందియముగా మాట్లాడుచుంటిరేమి? నీ కామితమేదియో చెప్పుము. నా తండ్రితోఁ జెప్పి తీర్పించెదను. నా ప్రాణమిచ్చియైనను నీ యభిమతముఁ దీర్పఁగల దాన నడుగుమని యడిగినది.

అతండు చేతులు నలుపుకొనుచు ముదితా! యిదిగో నీ చేతిలోఁ జేయి వైచుచున్నవాఁడ నసత్యము లాడువాఁడనా? చెప్పుటకు నోరురాదు. నీవే గ్రహించి తీర్పవలయు. అన్నన్నా! అతను విలాసములు పరిచితములుగదా? యని యభిలాష సూచించుటయు నయ్యిందువదన యది యేదియో తెలిసికొనఁజాలక తండ్రీ! భూములు గాని, గ్రామములుగాని, గనకమణిభూషణాదులుగాని కావలసిన నిప్పింతునని చెప్పినది. ఇంతకన్న వేరొక కామితమేదియో తెలియకున్నది. మూగమాటమేల? విప్పి చెప్పుమని యడిగిన నతం డిట్లనియె?

గజగామినీ! నిజము దాచనేల? వినుము. అద్భుత లావణ్య రూప లేఖావిలాసములచే నలరుచున్న నిన్నుఁజూచిన శ్రీకంఠుండైన వలపుఁ జెందక మానఁడు మనసుఁడు నీ రూపు మెరవైచి కుసుమనారాచములు నాపైఁ మరఁచుచున్నవాఁడు. ఒకసారి నీ యధరామృత మిచ్చితివేని బ్రతికిఁ బోదును. లేనిచోఁ జావు సిద్ధమై యున్నది. శరణమవై మరణముఁ దప్పింపుమని ప్రార్థించిన నాలించి యా చంచలాక్షి నేలఁ బల్లెరము పారవైచి ముక్కుపై వ్రేలిడికొని యొక్కింత తడవు ధ్యానించి యిట్లనియె.

ఆర్యా! శిష్యురాలికిని గూఁతునకు నింతయేని భేదమున్నదియా? ఎట్టి నీచుఁడైనను బుత్రికను మోహించునా? నీ చేతిలోఁ బెరిగి విద్యలం గరపిన నాపై నీకు వలపెట్లు గలిగినది? విద్యానిధివైన నీవు వస్తుతత్వ మెరుంగవా? ధర్మాపవాదములకు భూతములు కినియకుండునా? చాలుఁ జాలు. మేదోమాంసరుధిరాస్థి పూర్ణ మయంబగు కాయంబుఁజూచి భ్రమఁజెందుట పరీక్షణ పద్ధతియా? ఇంద్రియ నిగ్రహము సేయుము. దుర్గతిఁ బొరయకుము. అని నయకళా విదగ్ధములగు మాటలాడి వానిని సిగ్గుపడఁ జేసినది.

అతం డొక్కింతతరి యధోముఖుండై ధ్యానించి దీర్ఘనిశ్వాస పూర్వకముగా అమ్మా! నీ పలుకులన్నియుఁ బథ్యములు. సకల శాస్త్రపురాణములం

దెలిసిన నా కిట్టి నికృష్టబుద్ధి పుట్టుట పురాకృత పాతకముగాక వేరొకటి కాదు. ఇంద్రియములు నా యధీనములో లేవు. నేనేమిచేయుదును ? బ్రహ్మ కూతుర భారతిని వరించుటయు గౌతముండహల్యను వరించుటయు లోనగు చరిత్రాంశముల గ్రహించి నన్ననుగ్రహించిన ననుగ్రహింపుము. లేకున్న మన్మదాగ్నిచే భస్మమై నీ యెదుటనే మృతి నొందెదను. బ్రహ్మహత్యాపాతక మెక్కుడో యకార్యకరణ మెక్కుడో విచారించుకొనుమని పలికిన నక్కలికి యీషతోక్తివపికృత మగుస్మితము గావించుచు నిట్లనియె.

పాయినా ! గౌతముండహల్యం బెండ్లియాడి కామితముఁ దీర్చికొనియెను. అది దూష్యము కాదు. నీవును మా తండ్రి నడిగి నన్నుఁ బెండ్లియాడితివేని నీ యిష్టము వచ్చినట్లు వర్తించెదను. ఇప్పుడు నేను స్వతంత్రురాలను కాను. ధర్మవిరుద్ధమగు కార్యము నే నెన్నండును జేయను. అక్రమముగా నా నిమిత్తము మరణము నొందకు మనుటయు నగ్గురుండు ప్రభావతీ ! నీ వన్నియు నెఱింగి యనిన నే నేమని యుత్తర మిత్తును ? నీ తండ్రి నాకు నిన్నిచ్చి పెండ్లి చేయునా ? అది పొసఁగడు తెరువే ? నన్ను సంతసపరుపనట్లంటివి. ధనవయోరూప విశేషాదుల నీకును నాకును జాలవ్యత్యాసము కలిగియున్నది. పద్మినీ కాంతుఁగుంతియుంబోలె నీవు నన్నుఁ గూడుము. ఇంతకన్నఁ జెప్పఁజాలఁ బిమ్మట నీ యిష్టమనుటయు నక్కుటిలకుంతల యిట్లనియె.

కుంతికి గలిగిన వరములు నాకున్నవియా ? నే నిప్పుడు నీ యిష్టముఁ దీర్చితినేని నుభయములోకములకుం జెడుదును. తలిదండ్రు లసహ్యించుకొందురు. కులటనైన నన్ను మగడు పరిగ్రహింపడు. చట్టాలు పరిహసింతురు. అన్నిటికంటె ననుచితక్రియాకరణమునకు నాయంతఃకరణము పరితపించుచున్నది. నీ చిత్తము మరలించు నిశాంతింబొందుమని బోధించిన విని యాజన్నిగట్టు వేడినిట్టూర్పులు నిగుడించుచు నిట్లనియె.

తరుణీ ! యుక్తులచేతను శాస్త్రములచేతను నీకు నేను సమాధానముఁ జెప్పఁజాలను. ధర్మమో యధర్మమో నాకీ బుద్ధి పుట్టినది. గురుండననియు బ్రాహ్మణుండననియు నాశ్రితుడననియుఁ బండితుఁడననియుఁ గనికరించి నన్నుఁ బ్రతికింపుము. లేకున్న నిప్పుడే నీ పాదముల్మోలఁబడి కడతేరుచున్నానని పలుకుచు నక్కలికి యడుగులకడ జతికిలఁబడియెను.

అప్పు డప్పడతి యించుక మోసలిల్లి అక్కటా ! ఇంద్రియములు పండితు నైన మోసముఁ జేయుననుమాట సత్యము. అహా ! యెటువంటి పండితుఁడు తుచ్ఛక్రియకు కుద్యోగించుచుండెను ? నేనిం బరిభవించి యరగినేని దప్పక మృతి నొందుం గదా. అయ్యో ! దైవమా ! నే నీ యాపదనెట్లు తప్పించుకొందునని యొక్కింత సేపు తలంచి గురువర్యా ! లెమ్ము లెమ్ము. ధర్మసూత్రము విచారించితిని. నీ యభిమతము

వేరొకగతిఁ బరిపూర్తి నొందించెద. నా పుట్టుక తరుణిన లేచి చిగురుబోణి! నీ వార్తా లాపములఁ గుణమ్ము. ఎట్లు తీర్తువో చెప్పుమని యడిగిన నయ్యేలనాగి యిట్లనియె

సతికిఁ బతి యనుమతిని బరపురుషుఁ గూడినఁ బాతకము లేదు గదా! నాకు వివాహమైన పిమ్మటఁ బ్రథమసంగమదివసంబునరాత్రి ప్రాణేశ్వరుం గూడక యున్న పతింబ్రార్థించి నీ పుణ్యకరుదెంతు నప్పును నీయభిలాషఁ దీర్చుకొమ్ము. దాన ధర్మలోప మంతయని పలికిన నగంబు [illegible] నా కర్మము వేరొకరీతిసుంత నీచిత్త వృత్తి యిట్లు మరలును! పతియనుమతి పత్తునన్న మాట నా గన్నియ దుడుకుటఁ గాక వేరొకటి కాదు ఎట్టివాడైన మగఁడిందుకు సమ్మతించునా? పోపొమ్ము నీ వింటికిం బొమ్ము. నేగాటికిం బోయెదనని గన్నియఁ గామ్యుచు వ్రాయుచ్చెను.

అప్పుడాచిన్నది పడిమాటలతోఁ బనిలేదు. నాఁడురాత్రి నేను మీయొద్దకు రాకపోయితినేని గురుహత్యాపాతకమునకుఁ బాత్రురాలనగుదును. ఇంతకన్నఁ జెప్ప వలసిన పనిలేదని పలుకుచుఁ దాను దెచ్చిన దీనారములు (మొహరీలు) అందుఁ బోసి యతం డర్ధనిమీలనదృష్టులతోఁ జూచుచుండ నింటికిం బోయినది.

వెంటనే యావాల్గంటినిఁ దండ్రి భానుమంతుఁడను రాజకుమారునకిచ్చి వివాహము కావించెను. మరియుఁ బ్రథమ సంగమదివసంబున

సీ. చలువతెల్లారు దువ్వలువ కుచ్చెలయంచు
ముత్తెముల్ నఖరదీపులకు మ్రొక్క
మంచి సిద్దంపుకమ్మలఁ జెక్కు మగరాల
తల్కులక్ష్మి ప్రభావతి నుతింప
నెరిచొకాటంపు కస్తురిబొట్టు కుంతల
చ్ఛవులతోఁ గలసి యిచ్చకములాడ
గలుగలుగల్లుగల్లుల రవలు వెలయించు పసిఁడి కం
చుళి నిగుతొడలి రోచుఁ భజింప
గీ. గిలుకుమట్టెల నినదంబు లలితకనక
నూపురారావములును మనోజ్ఞరత్న
సారసన కింకిణీ ధ్వనుల్ మిగుల ర్త
సెజ్జ కరుదెంచె నా సరసీరుహాక్షి.

అప్పుడప్పురవతియుఁ గొంతసేపు [illegible] మంచులం జూచి పతి కొంకరింత ప్రీతిఁ గలుగ చేయుచుఁ గొంతపంచయముఁ గలిగిన పిమ్మట [illegible] [illegible] [illegible] చేసికొని చెక్కులు ముద్దు పెట్టుకొని ప్రాణేశ్వరు [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] లోపలపలన విని నా వంటి భాగ్యవతి లేదని [illegible]

టిని. మఱియు నిట్టి సమయమున సిగ్గువిడచి మాట్లాడుచుంటినని నన్ను సిగ్గులేని దానిగా భావింపవలదు. అందులకొక కారణ మున్నది. నా యభిమతముఁ దీర్పుమంటి రేని వెల్లడించెదను. సకల విద్యాపారంగతులు మీ యెఱుంగని ధర్మములుండవని మిక్కిలి వినయముగాఁ బ్రార్థించుటయుఁ దదీయ మృదుమధుర వచనోపన్యాసమునకు వెరగుపడుచు నా రాచకుమారుండు లేత నవ్వుతో నిట్లనియె.

బోఁటీ! యిట్టితరి నీ నోటిమాటలు వినుటచేఁ బరమానందమైనది. నీ కోరిక యేదియో వేగిరము వచియింపుము. అడిగినదాని కిచ్చెడి యిచ్చి నీవలన ముప్పు వడయుదునని పలుకుచు మోము ముద్దిడుకొనుటయు నక్కుటిలకుంతల కొంత తొలగి తల నించుక వంచి మాటలు తడఁబడఁ బ్రాణేశ్వరా! నాకామితము మీ కమితకోప కారణ మని యెఱింగియుఁ దెగించి నుడువుచుంటి ధర్మసూక్ష్మము విచారించి నా తప్పు మన్నింప వలయును.

నేనైదేఁడులు వచ్చినది మొదలు కళానిధియను గురువునొద్ద విద్యాభ్యాసము జేసితిని. అతండు గుట్టువిడచి నాకు సమస్త విద్యలు జెప్పెను. యౌవనారంభమందు గురుదక్షిణఁ గొని యరిగిన నన్నుఁ జూచి మోహించి వివేకము లేక యతండు తన యభిలాష వెల్లడించినఁ జింతించుచు నప్పని కడు బాపహేతువని పెక్కుభంగుల బోధించితి. అతండు నా మాటలు పాటింపక చచ్చుటకు సిద్ధమయ్యెను. ధర్మసూక్ష్మము విమర్శించి పెండ్లియాడిన పిమ్మటఁ బతియాజ్ఞ గైకొని నీ కామితము దీర్తునని శపథముఁ జేసి వచ్చితినని యా వృత్తాంత మంతయు నుడివి, దేవా! అది తప్పుట కంటె మహాపాతకము లేదండ్రు. సత్యమందు సమస్త ధర్మములు నున్నవని శాస్త్రములు చెప్పుచున్నవి. ఇదియే నా కోరిక. అప్పని కనుజ్ఞ యిచ్చి నన్ను సత్యవచనురాలిం జేయుడని ప్రార్థించినది.

అప్పు డతండు ముక్కుపై వ్రేలిడికొనుచు ఔరా? యిదియా? నీ కోరిక వసువులో వాహనములో యనుకొంటి. చాలుఁ జాలు సంతోషమైనది. మంచిమాట నగుదువు, కానిచోఁ దొలికూటమునందే సిగ్గులేక నింత నిరవగా మాట్లాడుదువా? అన్నా అసువాంత్ర మాయల సృష్టించిన విరించికే తెలియ వనసతో నితరులమెంతఁ జెప్ప నేల? అని మిక్కిలి యెకసక్కెము లాడిన విని యక్కలికి యెదల గడగడ వడంక బాష్పగద్గదస్వరయై యిట్లనియె.

ఆర్యపుత్రా? సతులకుఁ బతికన్న దైవము లేదు. త్రికరణంబులకు భిన్నముగాఁ మీతోఁ బలికితినయేని నేను రౌరవాది ఘోరనరకయాతనల ననుభవించి క్రిమికీటాది జన్మము లెత్తకపోవుదునా? భూతదయ బాధించుటచే గురుమరణమునకు వెరసి ధర్మమనియే యట్లు పలికి వచ్చితిని. నన్నుఁ గామతంత్రురాలిగాఁ దలంతురేని యిప్పుడ మీ పాదమూలమునఁ బ్రాణములు విడుచుదాన. పతి మెచ్చని

మత్పకంటె జీవితముకంటె నీచమున్నదియా ? అని ధర్మప్రతిపాదకములగు వచనంబు లుచ్చరింపుచు నా సతీరత్నము వెక్కి వెక్కి యేడువఁ దొడంగినది.

సుగుణశాలియగు నతం డామెశీల మట్టిదికాదని నిశ్చయించి సంతసముతో నక్కునం జేర్చి యోదార్చుచు ప్రేయసీ ! పెండ్లియాడకమున్న మగనిశీల మెట్టిదియో తెలియక పూర్వమే యిట్టి శపథము చేయుట నాశ్చర్యముగా నున్నది. మగడు విననివాఁడైన నేమి సేయుదువని యడిగిన నమ్ముదిత ముదితమనస్కయై దృఢపతివ్రత యగు మగువకు దైవ మేల తోడ్పడకుండెడిని. త్రికరణంబుల దైవముగా నెంచి పూజించెడి భార్యమాటఁ బతి యేమిటికి వినకుండెడిని. మదీయ చిత్తశుద్ధియే యిట్టి శపథముఁ జేయించినదని పలికిన నా రాజనందనుండు తనభార్య ధర్మస్వభావమునకు భావమునఁ దద్దయు మురియుచు రమణీ ! పోయిరమ్ము నీ ప్రతిజ్ఞఁ జెల్లించుకొనుమని యానతిచ్చెను.

అప్పు డాసుందరియుఁ బరమసంతోషముతో ఫలహారములఁ బసిడిపళ్ళెరము నిండఁ గైకొని గూఢముగాఁ బెరటిమార్గంబున నిల్లు వెడలి గాఢాంధకారములో ధారాధరంబులోని మెఱుఁగు తీగెయుం బోలె మెఱయుచు మెల్లన నరుగుచుండెను.

సీ. ఆపాదమస్తకం బలఁదిన మసిపూనె
చాయతోఁ జీకటుల్ సరసమాడ
గనులఁ ద్రామిన కాటుకల మిటికొని భీక
రారుణాక్షిద్యుతి ల్వేరుగాఁగ
నసమానవారుణీ రసపాన మత్తతా
వశమున గమనముల్ వాసిదూఁగ
గరదీపితాఖిల కరవాలహేతి చ్ఛ
టారుక్తళత్తళల్ దారిచూప

గీ. బెట్టిలాగులపై గాళబుట్టి సుషిర
కరణసాధముల జాల సరల జొనిపి
కడు భయంకరులైన తస్కరులు నల్వు
రెదురపడి రవ్వధూమణి యదరిపడఁగ.

సకలాభరణ భూషితయై వచ్చుచున్న యాచిన్నదానిం గాంచి యమ్ముగ్గురు ముఱియుచు దెరవున కడ్డముగా నిలిచి తెఱవా ! యెందేగెదు నిలునిలు. నీ యొడలి తొడవు లిం దిడుమని యదలించుటయు నదరపడి యయ్యబల కనులు మూసికొని కొంతోకపడికి యుదుటఁబూని అన్నలారా ! గురుకార్యార్థినై యరుగుచుంటి. నా యొడలి తొడవులన్నియు మీ వియే ? నా కెర వీయుడు. రెండుగడి

యంతలో వచ్చి మీ నగలు మీ కిచ్చు దానసని పలికిన బకాపక నవ్వుచు నాతస్కరు లిట్లనిరి.

ఉ. గురుపనిదీర్చి వేగనిదిగో ? చనుదెంచదనంచు బల్కెదీ
వరుదుగ నీ నమోక్తు లెవరాత్మల నమ్మెదరమ్మ చెల్లఁ త
స్కరులము మేము మా కడన సాగునె నీ కపటంబు లక్కటా ;
యరమరలేక మందనము లన్నియు నిక్కడ బెట్టిపొమ్మికన్.

క. దొంగలకు గలుగునేదయ
యంగనలకు దలదెసత్య మహహా ; నీమా
యం గలుదుమె ? మేమీ
వుంగమలదాళాక్షి యిచ్చిపొమ్ము విభూషల్.

గీ. గురువుపని యీ విభూషలు కొదవయైన
సాగదే ; యీ గదే వేగ సరసముగను
గురువు దైవముగద వానిదరికిఁ నరుగ
నగ లిపేటికి గణికవే ? పగలుసూప.

అని యాక్షేపించుటయు నాచంచలాక్షి తనపోనెడి తెర గంతయు వారి కెరింగించినది. వాండ్రు మరియు నవ్వుచు—

క. ఇల్లాలువోలె బల్కెదు
కల్లలు మా యెదుట వావిగాని యతనితో
జిల్లరిపనులకు నరిగెదు
ప్రల్లదురాలవుగ నిన్ను బాటింతు మికన్.

అయ్యారే ; నీ పలుకులు కడువిపరీతము. పతివ్రతలు పరపురుషం గూడునా ? మగని యనుమతిని గుని గూడ నరుగుచుంటివని పల్కుచుంటివి. ఇట్టి రంకులాడి నుడువులు సత్యములని నమ్మవచ్చునా ? నగలీయక పోనీయమని పలికిన నా కలికి వెండియు నిట్లనియె.

అన్నలారా ; నేను బంచభూతములు సాక్షిగాఁ జెప్పుచున్నాను. నా మాట నించుకయు నసత్యము లేదు. నేను గామాభిలాషతో నరుగుటలేదు, మన్నన్న మాట నిలుపుకొనుటకై పోవుచుంటిని. మీ రనుగ్రహించితిరేని కార్యసాఫల్యము కాగలదు. అలంకారహీనమ్మై నైతినేని గురుఁడు నన్ను వేరొకరీతిఁ దలంపగలడు. అస్థిరములైన దేహసుఖములకై స్థిరసుకృతములఁ బోగొట్టుకొందునా ; రక్షింపుడని యనేక ప్రకారముల మొఱపెట్టినది.

ఆ బోటిమాటలు వినుటచే గటికవాండ్రకే దయ వచ్చినది. వేగఁబోయి రమ్ము. మే మిందే యుండెదము. రాకపోయితివేని నీ పని పట్టక విడువము సుమీ ; యని పలుకుచు ముచ్చు లప్పొలతుకను విడిచిరి. అట్లు పాటచ్చరుల నిర్బం

ధము వాసి యాసీమంతినీమణి పదిపద నడచుచు గురుమందిరమున కరిగి యతండు పండుకొను నెల వెరిగిన దగుట నటకేగి గుర్రు పెట్టి నిద్రపోవుచున్న యాచార్యు మేనుపై వెలనకేయి వైచి ఆర్యా! ఆర్యా? లెమ్ము లెమ్ము అని పిలిచినది. అతం డదరిపడి లేచి కన్నులు నులిమికొనుచు నెదుర విభూషణ ప్రభలచేఁ గన్నులకు మిరుమిట్లు గొల్పుచున్న ప్రభావతిం జూచి గురుతుపట్టనేరక భూతమో కామినియో తన్నుఁ జంపవచ్చినదని నిశ్చయించి మాటరాక యదరిపాటుతోఁ బారిపోవ నటునిటు చూచుచున్నంత నక్కాంతారత్నంబు ఆర్యా! వెరవకుడు. నేను మీ శిష్యురాలను ప్రభావతిని. నాడు మీతో నాడిన మాటపడువునఁ బతియనుమతి వడసి మీ చెంతకరుదెంచితిని. మీ యిష్టముఁ దీర్చుకొండని పలికిన నులికిపడుచు నప్పండితుం డయ్యంత జగమనపాదంబులకు సాష్టాంగ మొరగుచు నిట్లనియె

తల్లీ! నీవు త్రిలోకమాతవు. నీ శీలం బెరుఁగక మదాంధుఁడనై నిన్నుఁ గామించినందులకు నా తల నూర్వక్కలు కావలసినది. నీ యక్కటికంపు పెంపున నప్పని జరిగినదికాదు. నా చదువంతయు గంగపాలు సేసితిని. వివేకము నీటఁ గలిపితిని. ఛీ! నే నొక బ్రాహ్మణుఁడనా! పుత్రికవోలెఁ జేతిలోఁ బెరిగిన నిన్నుఁ గామింతునా? అయ్యారే! నీ సత్య వాక్ప్రౌఢిమ హరిశ్చంద్రాదులకుఁ గలదా? అమ్మో! ఇట్టి యర్ధరాత్రమునఁ బాదచారిణివై యీ కటికచీకటిలో నిక్కడికి వచ్చితివా? మహాపతివ్రతవు, నిన్ను నేను ముట్టి బ్రతుకఁగలనా? నీ పాదరేణువు నా శిరంబున సోకింపుము. నా పాపంబు లెల్లఁ బటాపంచలై పోవగలవని యనేకవిధముల స్తుతియించుచుఁ దన్ను నిందించుకొనుచున్న కళానిధి నుపలక్షించి యాపద్మాక్షి యిట్లనియె.

ఆర్యా! నీవు మది కుదురు పరచికొమ్ము. కొంకవలదు. నీ యభీష్టముఁ దీర్చికొమ్ము. నీ నిమిత్తమై నా ప్రాణేశ్వరు నెంతయో ప్రతిమాలికొంటినని పదింబదిగ బోధింపఁ దొరంగినది. అతం డేమియు నంగీకరింపక యప్పుడే లేచి పసపును చీరలను గానుకగా నిచ్చి తల్లీ! నీవు మా యింటికి వచ్చితివి పీనిం గొని పొమ్ము. పుత్రికాతుల్య వగు నిన్నర్చింపతీరదని పలుకుచు ప్రతిమాలికొని యాపతివ్రత నింటి కనిపెను.

ఇట్లు ప్రభావతి విప్రభావంబు భావజక్రీడావిముఖం బగుటకు మిగుల సంతసించుచు నటఁ గదలి దొంగలున్న నెలవునకు వచ్చి వారికాడ నరయుచున్నంత నొకదెసనుండి వాండ్రు పరమసంతోషముతో వచ్చిరి. అన్నలారా! ఇందుఁగో నేను వచ్చితిని. మీయాభరణములం దీసికొనుడు వేగ నింటికిఁ బోవలయును. మీ యక్కటికంబువలన నేఁ బోయినకార్యంబు వేరొకరీతిం దీరినది యనుటయు నా కన్నగాండ్రిట్లనిరి.

అమ్మా! నీవు పార్వతివో లక్ష్మివో కాక సామాన్యస్త్రీవి కావు. నీ

దర్శనంబున నేడు మాకుఁ జాల ధనము దొరికినది. నీ సత్యమునకు మెచ్చుకొంటిమి. నీ సొమ్ములు మే మొల్లము. నీవు మాకుఁ దోఁబుట్టువవు కావున మరికొన్ని నగలు నీకుఁ గానుక లిచ్చుచుంటిమి. కైకొనుమని పలుకుటయు నక్కలికి మరల నిట్లనియె.

అన్నలారా! దొంగలకు దయాదాక్షిణ్యము లుండవు. మీరు మీ వృత్తికి మించిన యుపకారముఁ గావించితిరి. ఇఁకియనాకుఁ బదివేల కట్నములు. ఉపకారము సేసిన సోదరుల కీపాటిసొమ్ము లిచ్చుట యబ్బురముకాదు. రవణం బులం గొనుడు పోయి వచ్చెదనని వాక్రుచ్చిన నమ్ముచ్చులు కట్టా! నీ నగలు ముట్టిన మేము జీవింతుమా? వలదు వలదు. వీనిం గొనుమని పలుకుచు గొన్ని మండనములు బలవంతమున గొంగున ముడివైచి యా చిగురుబోణి నింటిపనుక సాగనంపి పోయిరి.

ప్రభావతి భర్త భానుమంతుడు తనభార్య చర్య లెట్టివో పరిశీలించు తలంపుతోఁ గుప్తముగా వెనువెంటఁ దిరుగుచు నా విశేషము లన్నియుం జూచి తదీయ పాతివ్రత్యమునకు నెంతేని సంతసించుచు నేమియు నెఱుంగనివాఁడుం బలె మరలఁ బోయి మంచముపైఁ బండుకొని నిద్రవోవున ట్లభినయించుచుండెను.

ప్రభావతి మెల్లగాఁ దలుపుఁ దెఱచుకొని గదిలోనికిం బోయి మగఁడు నిద్రించుచున్నవాఁడని తలంచి విపంచి మేలగించి సంగీతము పాడఁ దొడంగినది. అతం డదరిపడునట్లు లేచి తల్పముపై గూర్చుండి బోఁటీ! పోయివచ్చితివా? గురుని సంతోషపెట్టితివా! గురుదక్షిణ సొంతము ముట్టఁజెప్పితివా? యని యడిగిన నప్పడఁతి లేచి నిలువంబడి యించుకసిగ్గుతో దాను బోవుచుండ దారిలోఁ జోరు లడ్డగించుటయు వారి బ్రతిమాలుకొని గురునొద్ద కరుగుటయు నతండు పశ్చాత్తాపముఁ జెందుటయు లోనగు వృత్తాంతమంతయు నెఱింగించిన నతండు నవ్వుచు నిట్లనియె.

ఆహా! పంకజాక్షులు బొంకులకు నెలవు లనుమాట నేటికి ధ్రువపడినది. మొదట సెప్పితినికాదా? చేసినపని చెప్పినం దప్పా? దానిలోఁ గొంచెము నేర్పరితనముఁ జూపెద వేమిటికి? నిన్నుఁగన్న కన్నగాండ్రు విరక్తిఁ జెందిరా? ఏమి నిన్నేమియుం జేయక యూరక నగలిచ్చి యంపుదురా? మొదట వరించిన గురుం డింతలో వృద్ధుఁ డయ్యెనా? నీ మాట లెట్లు నమ్మనగు. నీవు భూతదయ గలదాన వగుట దొంగల కామితమును దీర్చియే యుందువు. కామధేనువువలె నడిగిన వారి కామము లెల్ల దీర్చుచుందువు. నిన్నుఁ గొనియాడఁ దగినదే యని సాక్షేపముగాఁ బలికిన విని యవ్వనితామణి యెక్కింతసే పేమియు మాటాడక యశ్రుపూర్ణవదనయై మెల్లన నిట్లనియె.

ప్రాణేశ్వరా! నా చెప్పిన కథ నిక్కువమని నాచేత నగ్నిం బెట్టి పరీక్షింపఁ గొనుడు. ఊరక నన్నేల పరితపింపఁజేసెదరు? మీ సూటి మాటలు

నాహృదయము నుడికింపుచున్నయవి. నా యెడ మొదటంజూపిన కనికరము కర మభివృద్ధి సేయఁ గోరుచున్నదానవని దీనవదనయై ప్రార్థించుటయు నతం డక్కలికిం గౌఁగలించుకొని ప్రేయసీ! నీవు చింతింపకుము. నీ వెనువెంటఁ దిరిగి నీ శీలముఁ బరీక్షించితిని. నీవు గడు సత్యసంధురాలవు. అరుంధతి మొదలగు పతివ్రతలు నీ కెన యగుదురా? నిన్నుఁ బెండ్లియాడి నేను ధన్యుండనైతి. మావంశం బెల్ల బావన మైనది. నీవంటి భార్యను బడయ ననేక జనసకృత సుకృతమునఁ గాక శక్య మగునా? యని బహువిధంబుల స్తుతించుచు నగ్గజగామినింగూడి పెద్దకాల మీభూతలంబున సుఖియించెను.

అని యెరింగించి సరోజిని రాజపుత్రులారా! ఈకథ యంతయును వింటిరి గదా. ప్రభావతియు భర్తయు నుపాధ్యాయుండును దొంగలును వీరిలో నెవ్వరు త్తములో గుణదోషములు విమర్శించి మీరిప్పుడు నాకుఁ జెప్పవలయును. మీ బుద్ధికౌశల్య మరింగెదగాక యని యడిగినది.

అప్పుడు సుముఖుఁడు వారిలోఁ బ్రభావతియే కడు నుత్తమురాలు. ఆమె వంటి గుణవంతురాలీ జగములో లేదు. సత్యమున హరిశ్చంద్రాదుల మించినదని పొగ డెను. ఆ మాట విని రెండవయతండు ప్రభావతి శీలవతియని యొప్పుకొనఁ దగినదే. అట్టి పతివ్రతలైన యువతులు పుడమిఁ బెక్కండ్రు దొరకెదరు.కాని దానిభర్తవంటి శాంతము గల మగవాఁడెందును గలుగ నేరడు. తొలిరేయి తన్నుఁ బొందక యెవ్వ నికో మాట యిచ్చితినని భార్య చెప్పినంతనే పోయి రమ్మని పలుకుట కితనికాతడే సాటి. శాంతిమంతుఁడు పరమోత్తముఁడని బద్మనాభుండు వాదించెను.

ఆ మాటలు విని మూడవ రాజపుత్రుడు కాదు కాదు. నామాట వినుండు. చిరగంటి మచ్చకంటివంటి వాల్గంటివచ్చి మచ్చికలు సూపుచుఁ బచ్చవిల్తుకేళికిఁ జేరిన నంతని విడిచిన నుపాధ్యాయుండు ప్రవరుని కన్న నుత్తముఁడని నా యభిప్రాయము. సుగుణాని కట్టితరి ధర్మబుద్ధి నిలుచుట దుస్తరముగదా యని పలికిన నాసేపించుచు నాలుగవరాజ కుమారుండు పింగళాక్షుం డిట్లనియె.

అన్నలారా! మీరించుకయు విమర్శింపకఁ పలుకుచుంటిరి. రాజపుత్రికయు భర్తయు నుపాధ్యాయుండును సర్వశాస్త్ర పురాణాదుల నెరింగిన వారగుట వారిసచ్చరి త్రము లోకమున కంత వింతఁగలుగఁ జేయనేరదు. వినుండు. ధర్మాధర్మవివక్షతలేక [illegible]రమ్యగంబుల లాతి యెమరఁ బడిన మునుపున్నైన దలలు ద్రవ్యాలు చేసి వస్తువులు [illegible]చికొనెడు దొంగ లయ్యంగన పలుకులు నమ్మి కనికరించి కానుకలిచ్చి యంపిరి. [illegible] సత్తము రెండైనఁ గలరా? చోరులే గుణవంతులని యతండు సంవాదము [illegible] ప్రస్తుతాంశములు మరచి యా విషయము నలువురు పెద్దరవము [illegible].

[illegible] ప్రసంగ మంతయును విని సరోజిని వారిని వారించుచు పింగళాక్షు

నుద్దేశించి రాజపుత్రా! నీవే యా ముద్రికం దీసితివి వేగముదెచ్చియిమ్మని యడిగినది. ఆ మాట విని సుమతుండు తెల్లతెల్లబోవుచు నన్నుల మొగముఁ జూచెను. నాయన నీవు తీసితివేని నిజముగా దాచఁగూడదు. మంత్రిపుత్రిక కడు బుద్ధిమంతురాలని సంతసింప వలసినదేయని పలుకుటయు నా పింగళాక్షుండు దేవీ! నీవు నన్ను ముద్రిక తీసితివని పలికితివి అందులకు నిదర్శన మేమియో చెప్పవలయునని యడిగిన నా సరోజిని రాజపుత్రా! సూక్ష్మవిషయంబులు విచారించి బుద్ధిమంతులు దోష విమర్శనము సేయు చుందురు. అందలి కారణంబులు హృదయైక వేద్యంబు లగుచుండును. మా తండ్రి మీలో సుముఖుని బుద్ధిమంతుఁడని చెప్పినట్లే నేనును నిన్ను నిరూపించితిని. అందలి నిదర్శనంబులు పిమ్మట విశదముగాఁ గలవని పలికిన సంతసించుచు నతం డిట్లనియె.

దేవీ! నీ బుద్ధి బలమునకు మిక్కిలి మెచ్చుకొంటిమి. ఆ ముద్రికను నేను దీసినమాట వాస్తవమే. నీ వీ రహస్య మెట్లుఁ దెలిసికొంటివో వినవలయునని మిక్కిలి కుతూహలముగా నున్నది. చెప్పుము చెప్పుమని నిర్బంధించి యడిగిన నామె రాజపుత్రా! నే నీ విషయ మెట్లు గ్రహించితినో మీ నలువురు విచారించి చెప్పవలయును చెప్పినవాఁడే బుద్ధిమంతుఁడని పలుకుటయు బద్మనాభ చారుకర్ణ పింగళాక్షులు మువ్వురు విమర్శించి మా కేమియుం దెలియ లేదని చెప్పిరి.

అప్పుడు సుముఖుండు ఒక్కింతగా నాలోచించి స్మృతి నభినయించుచు దేవీ! నీవు చెప్పినకథలో పింగళాక్షుండు దొంగల మంచివారని చెప్పుటచే నతఁడే దొంగతనముఁ గావించెనని యూహించెనని పలికెను. ఆ మాట విని యా చేడి అవును అదియే యథార్థము. ఏ పని చేయువారి కా పని చేయువారిపై దయచు మనసు వ్యాపించు చుండును. దానంజేసియే నీ పింగళాక్షుండు దొంగల మంచివారని నుడివెను. సుముఖుండా సూక్ష్మము గ్రహించెను. దానంజేసియే మీ తండ్రి సుముఖుండు బుద్ధిమంతుఁడని నుడివెను. మీ రిప్పుడైన నిందులకు సమ్మతింతురా? యని యుపన్యసించిన విని యా రాజపుత్రులు మువ్వురు సిగ్గుపడి యూరకుండిరి.

అప్పుడు చంద్రకేతుఁడు మంత్రిం గౌగలించుకొని నేను నీ పుత్రిక యంతరంగియే మా పిల్లవాండ్రకుఁ దెలియుటకై యట్టికట్టడిఁ గావించితి. నీ పుత్రిక నీ పుణ్యముయుండె. వీండ్రకు మంచి బుద్ధిఁజెప్పఁ గలిగితివి. ఒకవేళ నీ పెండ్లికొడుకు సుముఖుని నిన్నటిపనిఁ జేయుంతు ననుకుంటివా? యని యొడాడ్పుచు నప్పుడే సుముఖునికి సరోజిని నిచ్చి పెండ్లి సేయుటకు నిశ్చయించెను.

అంతటితో నాసభ ముగించిరి. సరోజిని యందల మెక్కి మంత్రిగారింటి కరిగినది. అని యెఱింగించి మణిసిద్ధుం డవ్వలికథ మరల నిట్లు చెప్పదొడంగెను.

సుముఖుని కథ

పూవుబోఁడి—చకోరాక్షీ! యెంత చోద్యమో వింటివా? ఔరా? పట్టణస్త్రీలు వినంబడుచున్నవి?

చకో—ఇక్కడనా? మరియొక చోటనా?

పూవు—ఇక్కడనే. మొన్న మంత్రికూఁతురని పేరు చెప్పికొని మన రాజపుత్త్రునిలోఁ బింగళాక్షుఁడే మణిముద్రికను దీసెనని చెప్పిన చిన్నది యెవ్వతెయో యెఱుంగుదువా?

చకో—ఎఱుఁగ నెఱుఁగ మంత్రి పుత్త్రికయనియే వింటిని. ఆమె పిగులఁ జక్కనిదిగదా? ఆమె మాట యేమిటికి?

పూవు—ఆమె బుద్ధికుశలతకు సౌందర్యమునకు వలచి మన సుముఖుఁడు పెండ్లియాడ నిశ్చయించుకొనియెను.

చకో—ఆ చిన్నది క్షత్త్రియ కన్యకయా యేమి?

పూవు—ఎవ్వతెయో చెప్పెద వినుము. ఘటదత్తుఁడను చిన్నవాఁడును నా చిన్నదియు నీయూరు వచ్చి బ్రాహ్మణుఁడ మనియు నన్నాచెల్లెండ్ర మనియుఁ జెప్పికొని యా వీటిలోఁ గ్రుమ్మరుచు మన ప్రధాని గారికి వచ్చిన యాపద విని యా పైకలి మంత్రి కూఁతురనని చెప్పి యా విపత్తు దాటించినది.

చకో—ఆమె బ్రాహ్మణకన్యయా?

పూవు—కాదు. కాదు తరువాత వినుము. సుముఖుండా పద్మముఖి యద్భుత కళా వైదగ్ధ్యములఁ గాంచి మోహించి వెనువెంట దిరుగుచు మంత్రి నాశ్రయించి నీకు సంతతి లేదని వింటిమే? ఆ వాల్గంటి నీకొమార్తె యని ప్పియ్యనని వినయముగా నడిగెను.

చకో—తరువాత తరువాత.

పూవు—మంత్రి నిజమెఱింగించుటయు నతండు మరియు విరహాతురుండై యక్కలికిని పెండ్లి యాడినగాని జీవింపనని మంత్రితోఁ జెప్పెను.

చకో—నేను చూచితిని. ఆకుందరదన సౌందర్య మట్టిదే. తరువాత?

పూవు—ప్రధాని దాని యన్నతో సుముఖుని చరిత్రముఁ జెప్పి యొప్పించి యమ్మించుబోఁడిని సుముఖునకుఁ బెండ్లిఁ జేయుటకు నిశ్చయించెను.

చకో—బ్రాహ్మణకన్యకను క్షత్త్రియుండెట్లు పెండ్లియాడుటకు నిశ్చయించెను? అన్న యెట్లంగీకరించెను?

పూవు—సాంకరముగా వినవె శంకలు సేయుచుందువుగదా? వారు బ్రాహ్మణులు కారు. కాదు. వెలయాలు చంద్రవతి యను భోగము దానికూఁతురట. .... దాసియన్న వాడట.

చకో — మరి యెవ్వఁడు ! దాని కేమి కావలయును ?

పూవు — ఇక్కడనే చిత్రము. వినిన నవ్వకమానవు. ఘటదత్తుండే కులమువాఁడో తెలియదు కాని దొంగలకు నాయకుఁడట. సరోజిని తల్లి చంద్రవతి మిక్కిలి భాగ్యవంతురా లగుట ఘటదత్తుఁడు రాజకుమారుఁడని చెప్పి నలుగురు దొంగలతోఁ జంద్రవతి యింటి పెరటిదొడ్డిమూలఁ గన్నము వేసి యింటిలోఁ బ్రవేశించి దానిం గట్టిపెట్టి ద్రవ్యమంతయుం దోఁచికొని యీ చిన్నదాని నెత్తుకొని పారిపోయి వచ్చెనఁట.

చకో — ఔరా ఔ ! యిదియా ? వేషము సరి సరి. ఆ మర్మ మెట్లు తెలిసినది ?

పూవు — చంద్రవతి యప్పుడే యాదేశప్రభువునితోఁ జెప్పికొనఁగ నతండు నలుదెసలకు వారిగురుతులు సెప్పి దూతలం బుచ్చెను. వెదకికొనుచు కొందరు రాజ భటులు జాడతీసి మొన్న నీయూరు వచ్చి ఘటదత్తుని బట్టుకొనిరి.

చకో — ఆహా ! మంచి సమయములో నంతరాయముఁ గలిగినదిగదా. తరువాత.

పూవు — మంత్రి పత్రికలవలన వారి చరిత్రముఁ దెలిసికొని యక్కడి రాజశాసనమునకు వెరచుచు దూతలకు లంచములిచ్చియా యువకుని నెక్కడికో రహస్యముగాఁ బంపివేసెను.

చకో — తనకు వారు చేసిన యుపకారమునకు మంత్రి ప్రత్యుపకారముఁ గావించెను. మంచిపనియే, తరువాత.

పూవు — ప్రధాని యాపద్మనేత్ర వేశ్యాపుత్రిక యనియుఁ బెండ్లి యాడఁ దగినది కాదనియు వా రెందేనిం బోయిరనియు వారి చరిత్రము సుముఖుని కెఱింగించెను.

చకో — సుముఖుఁ డంతటితోఁ జిత్తమును మరలించుకొనియెనా ?

పూవు — లేదు, లేదు. సరోజిని వేశ్యాపుత్రికయని విని మఱియుం గుందుచు వారి ననుగమించి యెందేనిం బోయెను.

చకో — అవును. కుల స్త్రీలకన్న భోగముదానలకు హావభావ లీలా విశేషత్వ మధికముగా నుండును. అందులకే యా చిన్నది యంత సుందరముగా నున్నది. తరువాత.

పూవు — తరువాత నేమి యున్నది ? అమ్మగా రా పెద్దకుమారుని గొఱకుఁ బరితపించుచున్నది.

చకో — అది యుచితము. కాని ఘటదత్తుఁ డాముత్తరాజుని పంపి నిని పోని వచ్చినచోఁ బెద్దలని తనదేశమునకుఁ దెచ్చెదిని. సుముఖునకు వివాహముఁ జేయుట కెట్లు సమ్మతించెను.

పూవు—గడసుప్రశ్నమే వేసితివి. వినుము. చెల్లెలని చెప్పినంగాని సుముఖుఁడు పెండ్లి యాడుట కనుమతింపడు. యౌవరాజ్యపట్టాభిషిక్తుండైన సుముఖుని వల్లభఁ జేయుటకంటె నాధిక్యమే మున్నది ? అగణితయే పట్టమహిషి యైనచోఁ దరువాత ఘటదత్తునకుం దగిన యుపకారము సేయకపోవునా ? ఇవి యన్నియు నాలోచించుకొనియే వా రట్టి యూహ్యముఁ బన్నిరి.

చకో—అదిగో ! అమ్మగారు విచారముఖముతో నిట్లే వచ్చుచున్నది. మనము పోవుదము లెమ్ము అని యిరువురు నిష్క్రమించుచున్నారు.

ఘటదత్తుఁడును సరోజినియు సుమేధునిచే నట్లు రాజభటులవలనఁ బట్టుబడకుండ గాపాడఁబడి యేకాంతముగా నవ్వీడు వెడలి యెందేనిం బోవుచుండిరి. నడుచునప్పుడు ఘటదత్తుఁడు చెల్లెలా ! నీకు ననుకూలవరుండు లభించెనని మిగుల నానందించితిని. నీ పెండ్లి యయినచో నీ బరువు నాపైఁ దొలఁగిపోవును. దైవమంతరాయముఁ గలిగించెను. విద్యాశ్రీముఖుఁడగు నా సుముఖుఁడు మనకు నా సుముఖుఁ డైనను భాగధేయము విముఖ మైనది. నీవు వేశ్యాపుత్రిక యనిన పిమ్మట నిన్ను భోగినీకళత్రముగా సుముఖుఁ డంగీకరించునని సుమేధుఁడు నాతోఁ జెప్పెను కాని నే నందుల కొప్పుకొనలేదు. పోనిమ్ము. మరియొక తెఱవాలోచించు కొందమనుటయు నా కుటిలకుంతల తల యించుక వంచుచు అన్నా ! నన్ను గురించి నీవును నంగదఁ గుడుచుచుంటివి. నా దురదృష్టదేవత నా నెత్తిపై నాట్యమాడుచుండ నీ వేమి చేయఁగలవు ! పోనిమ్ము. నీ వెందైన నుద్యోగము సంపాదించి చక్కని కన్యకం బెండ్లియాడుము. మీ కడ పరవుడనై దేహయాత్ర నడిపికొనియెదనని పలికినది.

తల్లీ ! నీ కంతకర్మమేల వచ్చినది ? నీ విద్యకును నీ బుద్ధికిని నీ రూపమునకుం దగినవరుం బెండ్లిచేసి తీరెదను. నీ పుత్రమహారాజ్యపట్టభద్రునకు మహిషివి కాఁదగిన లక్షణంబులు నీ యందుఁ బొడగట్టుచున్నవి. నీవు చింతింపవలదని యూరడించెను. అట్లు వారు కొన్ని పయనంబులు నడచి యొకనాఁడు సాయంకాలమునకుఁ గమలయను పట్టణంబునకుం బోయిరి. వారు మొగంబుల కేదియో భస్మ మలందుకొనిరి. దానంజేసి వారి సౌందర్యవిశేషంబు లంతగాఁ దెల్లము కాకున్నవి. ఎఱిఁగిన వారైన వారింగురుతుపట్టఁ జాలరు. వా రప్పురంబున సుమతియను వర్తకుని యింట బసఁ జేసిరి. ఆ సుమతి యాత్రాపరులకు నెలవులిచ్చి యన్నసదుపాయము సేయుచుండును. అతండు పదిదినములు వారి యింటఁ బెట్టుకొని పోషించెను. ఆ వర్తకుఁడు ఘటదత్తుని వికృతరూపముఁ జూచి మొదట సామాన్యుఁ డనుకొని యుపేక్షగాఁ జూచెను. నాలుగుదినములు పరిచయము గలిగి సంభాషించిన తరువాత నతనివిద్యాపరిశ్రమమునకు మిక్కిలి మెచ్చుకొనుచు నతనితోనే ముచ్చటించుచుఁ గొన్నిదినము లుండ నుండ నతని కోరికోరియెను.

ఘటదత్తుఁడు పగలెల్ల నా రాజధాని నాలుగువీధులం దిరిగి వింతలం జూచి

రాత్రులయందు సుమతితోఁ బురాణగాథలఁ ముచ్చటించుచుండును. ఒకనాఁడు పురి విశేషములం దెలిసికొని వచ్చి సరోజినితో నిట్లనియె.

ఇంద్రదత్తకథ

కుమారీ! ఈ నగరము విజయదేవుఁడను రాజు శర్వాణియను భార్యతోఁ బాలించుచుండెను. అతం డనపత్యుండై పది సంవత్సరములు మహేంద్రయాగంబున శచీపురందరుల నారాధించి సకలలోక మోహనరూప విద్యావిశేషంబుల ననవద్యయగు పుత్రికం బడసెనఁట. ఆహా! అతండు త్రిలోకాధిపతియగు నింద్రుని దయకుఁ బాత్రుడైనను పుత్రుంబడయలేకపోయెను. పురాకృతము ననుసరించియే వేల్పులును వరములిత్తురుగదా? ఇంద్రదత్తయగుట నా మత్తకాశిని కింద్రదత్త యనియే పేరుఁబెట్టిరి. ఆ రాజపుత్రిక చిత్రఫలకము నేను చూచితిని. పుడమిఁగల రూపవతులలో నొకదానిగాఁ జెప్పవచ్చును. లావణ్యము మిగుల మెచ్చుకొనఁ దగియున్నది. నలువ యచ్చెలువమొగము తగు ప్రయత్నముతోఁ జేసినట్లు తలంచెదను. నొసటి తీరు, చెక్కులయందము, కనుల సొగసు మనసు నచ్చినవగుట నటనుండి కదలి రానిచ్చినవి కావు. అని యూరకఁ బొగడుచుండ నవ్వుచు నా జవ్వని యిట్లనియె.

అన్నా! నేడు నీ నోటినుండి వింతలు వింటినిగదా! నీ వింతగా నా వాల్గంటిం బొగడుచుంటివేల? దానిం బెండ్లి యాడవలయునని యభిలాష గలిగినదియా యేమి? చెప్పుమని యడిగిన నతం డిట్లనియె.

దానిచరిత్రము నీవు వినలేదు. అస్థిరయౌవనులగుట మనుష్యులవది పెండ్లి యాడదఁట. కంతుఁడో వసంతుఁడో జయంతుఁడో నలకూబరుఁడో తన్ను వలచివచ్చిన పెండ్లి యాడుదునని చెప్పుచున్నదఁట. తనరూపమునకుఁ దనవిద్యకు మానుసులన నెంత? దేవదానవగంధర్వాదులయందును సమానులు లేరని గరువముఁ జెందుచుండునఁట. తండ్రి వేయి విధంబుల భూలోక చక్రవర్తులం బెండ్లియాడుమని ప్రతిమాలినను వినక వేల్పుల నిమిత్తమై యెదురు చూచుచున్నది. అట్టి రాచపట్టిం జేపట్టుదునని నీతో నెట్లు చెప్పుదును! అందని ఫలముల కఱ్ఱు సాచవచ్చునా యని పలికిన నవ్వుచు సరోజిని యిట్లనియె.

అన్నా! నీ సహోదరిబుద్ధి సామర్థ్య మెఱింగియుండియు నిట్లనవచ్చునా? నీ కట్టి కోరికయే యుండినచో స్వల్పకాలములో నా ప్రోయాలి నీ పాదములఁ జేర్చెదఁ జూడుము. అనవగత లోకవృత్తియగుట నమ్మగున యట్లనుచున్నదని చెప్పిన నతం డుబ్బుచు నట్లైన నీ యిష్టము వచ్చినట్లు చేయుమని యుత్తర మిచ్చె.

సరోజిని యొకనాఁడు లేపన సామగ్రి సంపాదించుకొని కుంచెయు రంగులభరిణియుఁ జేతంబూని మలినాంబరధారిణియై వికృతవేషముతో నింద్రదత్త యున్న ప్రాసాదముదాపునకుం బోయి పరిచారికవలనఁ దన రాక రాజపుత్రిక కెఱింగించెను. దాదులు చెప్పినమాట విని యాపోటి యేదీ! యేదీ! ఆ చిత్రలేఖ నిట్లు తీసికొనిరండని పరిజనులఁ దొందరపెట్టినది. వారు వోయి యాయింతిం దీసికొని పోయిరి. రాజపుత్రిక యామె వికృతవేషముఁ జూచి యుసిరో? ఈ మాత్రము దానికే నన్నింత శ్రమపెట్టితివి. చూడఁగాలు దీనిరూపమే క్రియాగౌరవమును సూచింపుచున్నది. ఇఁకఁ జూడనక్కరలేదు. పంపివేయుడు. ఏమో యనుకొంటినని పలికిన సరోజిని యించుక దాపునకుఁ బోయి అమ్మా! నేనందముగా నుండుటకు భోగము మగువను కాను. నా విద్య పరీక్షింతునని వచ్చితిని. చిత్రలేఖన విద్యలోఁ బురమిలో నన్ను మించినవారు లేరని గరువముఁ జెందుచుంటిని. పరీక్షించి చూడుము. అని సాతిశయముగాఁ బలికిన విని యవ్వనితామణి యోహో! నీ వంతదానవా? అట్లయినఁ బరీక్షించెదఁ గాక రమ్ము, ఈ పటంబుల వ్రాయుము. నీ ప్రజ్ఞఁ జూతుము గాక యని నొడివి తనయెదుర నిలఁబెట్టి చూచుకొనుచున్న కంతు వసంత జయంత నలకూబరుల చిత్రఫలకముల నందిచ్చినది.

సరోజిని ముహూర్తకాలమున నా చిత్తరువుల నచ్చుగుద్దినట్లు వ్రాసి యమ్ముద్దియకుఁ జూపినది. ఆ నాతి వ్రాఁతశక్తికి మిక్కిలి యక్కజముఁ జెందుచు రాజపుత్రి యా చిగురుఁబోణి సవిమర్శముగాఁ జూచి యోసీ! నీ మొగమున కేదియో రంగుఁ బ్రామికొనినట్లున్న దేమి? నీ పలువరుస మిక్కిలి చక్కగా నున్నదిగదా? యని యడిగిన నామె అమ్మా! రంగులు తరచు వేయుచుందును గదా! అది మొగమున కంటుకున్నవి కాబోలు. నా యందము జోలి నీ కేల? పోనిమ్ము. నా చేత వ్రాయించిన చిత్రఫలకము లెవ్వరివని యడిగిన నమ్ముదిత యిట్లనియె.

గీ. పాకశాసను ముద్దులపట్టి యితఁడు
కంతు నెయ్యంపు సఖుఁడు వసంతుఁ డాతఁ
డితఁడు నలకూబరుండు విత్తేశసూనుఁ
డతఁడు మదనుండు లక్ష్మీప్రియాత్మజుండు.

వీరినే యెఱుంగక చిత్రలేఖనమందు నా యంతవారు లేరని పలుకుచుంటివా? యని యాక్షేపించిన విని సరోజిని అమ్మా! వీరి నేనెఱుఁగని దానను గాను. వీరి నింత వింతగాఁ జూచుచుంటివేమి యని యడిగితివనుటయు వీ రట్లు చూడఁదగని [illegible]? సౌందర్యనిధులు కారా? వీరి నెంతసేపు చూచినను దృప్తి [illegible] యని పెద్దగాఁ బొగడఁ దొడంగినది. ఆ విషయమై వారి కిట్టి సంవా[illegible] జరిగినది.

సరోజిని—అమ్మా ! నీవు దేవతలు మనుష్యులకన్న జక్కనివారని పురాణవాక్యములు విని భ్రమపడుచున్నావు. అది వట్టిమాట సుమీ ?

ఇంద్రదత్త—ఓహో ! నీ వ్యాహారంబులు కళాబాహుళ్య వేశ్యత్వంబు సూచించుచున్నవి. ఏ మైనం జదివితివా ?

సరో—ఏమియు జదువక లేఖవిద్యలో నాయంతవారు లేరని గర్వపడు చుందునా ?

ఇంద్ర—ఏమి చదివితివి ?

సరో—పదునాలుగువిద్యలు కొంచెము కొంచెము తడవి చూచితిని.

ఇంద్ర—అందులకా ! మనుష్యులకన్న దేవతలు రూపహీనులని చెప్పు చుంటివి ?

సరో—సందియమేలా ? లావణ్యహీనులే ? పీనుగుల కన్నులవలె రెప్ప పాటులేక తెఱచికొని చూచుచు బొల్లి తెవులునం బోలె నౌదలల్ల తెల్లంబడియుండ న్నిద్రాహారములు లేక యేకరీతినున్న వేల్పులు చూచు వారికి వెరపుం గలుగంజేయక మానవు. మన పెద్దలు వారిపైగల గౌరవమునం బట్టి వికృతరూపులైనను బురాణాదుల సుందరులని వర్ణించి యుండిరి. అంతియకాని వారియందట్టి సౌందర్యము లేదు. ఇంతయేల ? మరియొక నిదర్శనముం జెప్పెద వినుము. దేవకన్యకలు సుందరులైన మన రాజపుత్రులం జూచి రేని స్వర్గమున వసింతురా ? అర్జునుం నొకసారి జూచి నంతనే యూర్వశి వావి కాకున్నను మోహించిన దనమాట నీవు వినియే యుందువు. మరియు నత్తరుణి పురూరవునితోం బెద్దకాలము పుడమింగాపురము సేయలేదా ? తిలోత్తమ రుచికుండను సుందరుని వరించిన కథ నీవు వినకపోవచ్చును. గంధర్వరాజపుత్రి యగు మహాశ్వేతయుం గాదంబరియు దేవతలలోం జక్కనివారే యైయుండినచోం బుండరికుని కొరకును జంద్రాపీడుని కొరకును నన్ని బాములేలం బడియెదరు. అశ్వముఖులగు కిన్నరలయందము గురించి విస్తరించి చెప్పనక్కరలేదు. మరియుం ద్రిలోకాధిపతియగు మహేంద్రునికన్న నధికుండు లేడని నీ వొప్పుకొనక తీరదుగదా? దేవకన్యక లందరు నతనికి వశవర్తినులై యుందురనుట యతిశయోక్తికాదు. అట్టి యింద్రుం డహల్యానిమిత్తము గౌతము పంచ కోటియై వేయిగన్నులం దెచ్చికొనిన గాథ నీవు నమ్మితివేని యిట్టి వెఱ్ఱిబూనకుందువు. తమ భార్యలకన్నం జక్కనిది కానిచో దమయంతిం బెండ్లియాడు తలంపుతో దిక్పతి ప్రముఖులు నలుగురు భువికేమిటికి వత్తురు ? దమయంతి యింద్రాది దిక్పతుల విడచి నలుని వరించినకథ దేవతలకన్న మనుష్యులే సుందరులని వేవోళ్ళజాటి చెప్పుచుండలేదా ? రాజపుత్రి, నీ వోపికతో వింటివేని నిట్టి నిదర్శనములు వేనవేలు సూపంగలను.

ఇంద్ర—(విస్మయముతో) ఓహో ! నీ యుపన్యాస మ్మతిలిహలమై

యున్నదిగదా! వినుము. మనవారు సుందరుల వర్ణించునప్పుడు కంతుడనియు వసంతుడనియు జయంతుఁడనియు నలకూబరుఁడనియుఁ బొగడుచుందు రేమిటికి ?

సరో—చెల్లీ ! వారియం దొకలోప మున్నది. నీవు గ్రహింపలేకున్నావు, వినుము. కంతు వసంత జయంతాదు లేనాఁటివారు ! అతి వృద్ధులు. వెండ్రుకలు పండకున్నను దంతము లూడకున్నను చూపులు సుడుతలు పడకున్నను జరకారము వారగుట నంతస్సారము చెడకమానదు. వారియందు నవనవోన్మేషము లేదు. ఎప్పుడు నొక్కరీతినే యుందురు. ఆ పురాణపురుషులు చూచుటకు వయసుకాండ్రవలెఁ గనంబడుదురు. కాని లోపల లొటార మేసుమీ! అని యయ్యువతీరత్నము యుక్తిప్రయుక్తులచే నింద్రదత్తకు వేల్పులయెడంగల గౌరవమంతయు బాయఁజేసినది. అవ్విషయమున నిరువురు పెద్దతడవు వాదప్రసంగముఁ గావించిరి. ఇంద్రదత్త యందును సరోజినికి నుత్తరముఁ జెప్పఁజాలక విద్యలలోఁ దనకు సాటిలేరని గలిగియున్న గర్వము విడిచి యప్పూర్వేందుముఖినిఁ దద్దయుం గౌరవింపుచు నోసీ! నీ యాకృతిఁ జూచి సామాన్యురాల వనుకొంటిని. అయ్యారే ? నీ సామర్థ్యమక్కజముఁ గలుగఁ జేయుచున్నది గదా ? నీ విన్నివిద్యలం జదివి బ్రాహ్మణతపసిలో నధికురాలనని చెప్పుకొనుచుంటి వేల ! సరస్వతి నీ యెదుట మాట్లాడగలదా ! ఆహా నీ వాగ్ధోరణి యెంత మాధుర్యముగా నున్నది ? అని పొగడుచుండ విని యయ్యోషానాగ యిట్లనియె.

అమ్మా ! ఆఁడుది యెంతఁజదివినను విద్వాంసురాలని చెప్పికొనఁగూడదు. ఏదియో వృత్తి గల్పించుకొని యుండవలయును. మగవారివలె సభలఁ కేగి వాదింతుమా యేమి ? యనుటయు నామెఁ నీవు పెండ్లి యాడితివా ! భర్త యెందున్న వాడు ? నీ కాపురమెచ్చట ? నీకుఁ దగినవేతన మిచ్చుచుందు నా యొద్దనుండి నీ విద్యల నేర్పెదవా ! యని యడిగిన సరోజిని యిట్లనియె.

బోటీ ! నా మాటలయందు నీకు విశ్వాసముఁ గలిగినదియా ! సౌందర్యమున బృందారకులు మానవులకన్న హీనులని యొప్పుకొనియెదవా ! అట్లయిన నీ యున్న సుందెవనని పలికిన నక్కలికి సంతసించుచుఁ గాంతా! నీతోఁ బంతములాడఁ బూనితి యేమి? పురాణములం జదువుటచే నామనసు వారియందు వ్యాపించినది. నీ మాటలచే నా యనుమానము వదలినది. అవును. దేవకన్యలు మానవుల వరించుటయు దిక్పతులు మానవ మానవతుల వరించుటయుం జూడ మనుష్యులే చక్కని వారని తోచుచున్నదని యుత్తరము జెప్పినది.

ఆ మాట విని సరోజిని అమ్మా ! యిప్పుడు నీ వుపదేశార్హురాలవైతివి. [illegible] గానలసిన విద్యల నేర్పెదనని పలుకుచు నీ చిత్రఫలకముఁ జూచితివా ? నీవేల్పు [illegible] పురుషునిం బొరయుదువేమో చూడుమని సుందరుని యా లేఖ్యముఁ జూపి [illegible] యిచ్చినది.

[illegible] పుష్పస్మిత యా చిత్రము నాశ్చర్యముగా జూచుచు నురముపైఁ జేర్చి యిడి

కాని యేమీ ! యిది నిజముగా ప్రతిరూపమే ! కాదు. ఊరక యూహించి వ్రాసితి నని తలంచెదను. బుడమి నిట్టిరూపవంతుడే కలిగినచో వేల్పు లందరు వీని పాదసేవఁ జేయఁదగినదియే ? సౌందర్యమన నిట్లుండవలయును. నీ వన్నియు దిద్ది వ్రాసితివి కావున నీ చిత్రమింత చిత్రముగా నున్నది. బ్రహ్మ సృష్టించునప్పుడు నిన్ను దగ్గిర నుంచుకొనినచో నిట్టి సుందరపురుషుల నిర్మించుచుండువుగదా ! యని పరిహాస మాడినది.

సరోజిని నవ్వుచుఁ దరుణీ ! నీవు విద్వాంసురాలవుగదా ! ప్రతి రూపమని చెప్పుచు నెక్కువ కల్పించి యెట్లు వ్రాయుదు ననుకొంటివి ? మనుష్యులలో నెంతెంత సుభగు లుండిరనుకొంటివి ? ఈ మహాపురుషుని చరిత్రము కడు నద్భుత మైనది. ఇట్టి దయాశాలి పుడమిలో లేడు. రూపంబునఁగాక పరాక్రమమున నితని నసన్య సామాన్యుఁడని చెప్పనోపునని పొగడుచు అమ్మా ! నేను బోయివచ్చెదను ననుజ్ఞయిమ్ము. కాలాతీతమైనది. సెలవైనచో మరల రేపు వత్తునని పలుకుటయు నింద్రదత్త యీ చిత్రఫలక మిందుండనిమ్ము. తప్పక రేపు రమ్ము. నీతోఁ గొంత ముచ్చటింపవలసిన పని యున్నదని పలికెను.

సుమతి యను వర్తకుని సత్రములో బసఁ జేసితిమనియు మరల వత్తు ననియుం జెప్పి సరోజిని యింటికివచ్చినది. ఘటదత్తుఁ డెదురువోయి పట్టీ ! ఏమి జరిగి నది ? కనంబడినదా. మాట్లాడితివా ? అని యడుగుటయు సరోజిని అన్నా ! తొందర పడియెద వేమిటికి ? కనంబడక యెక్కడికిఁ బోవగలదు. మాట్లాడక యేమి చేయుదు ? నీ వనినట్లు దాని రూపము త్రిలోకమోహజనకమై యున్నది. రెండుగడియలు సంభా షించి శిష్యురాలిగాఁ జేసి కొంటినని యచ్చట జరిగినకథ యంతయుం జెప్పినది.

అతండు ముప్పిరిగొను సంతోషముతో నెప్పుడు తెల్లవారు నప్పుడఁతి యప్పుడుపోవునని గడియ యుగముగా గడుపుచుండెను. మరునాఁడు మరల సరోజిని లాక్షి యింద్రదత్తయొద్ద కరిగినది. అప్పుడా చిన్నది యా చిత్రఫలకము పట్టుకొని చున్నది. సరోజినిం జూచి యెదురువచ్చి కరగ్రహణముఁ జేసి తోడ్కొని పోయి పీఠంబునం గూర్చుండఁబెట్టి బోటీ ! నాకీ మాటఁ జెప్పుము. నీ విత్రం జూచి వ్రాసితివా ! చూచిన వారు చెప్పగా వ్రాసితివా ? నా కింకను నిట్టి చక్కని పురుషుఁ డున్నాడని నమ్మ కము గలుగకున్నది. నీ వాలేఖ్య పాండిత్య మిందుఁ జూపితివని పరిహాస మాడితి. మందహాస భాసుర వదనారవిందమై యిట్లనియె.

ఇంద్రదత్తా ! నీ కెన్నిమారులు చెప్పవలయును ? అతఁడు నిజముగా నున్నాఁడు నా కవసర మేమి వచ్చినది ? అతం డీ యూరనే యున్నాఁడు. కావలసినం జూడవచ్చు. నావుడు మోమింత చేసి రెప్ప లల్లార్చుచు నీకంత నతనితో నేమైనను పరిచయము గలదా ? ఏ దేశపు రాజకుమారుండు ? వాని పేరేమి ? ఎట్లు సంపాదించితివి యత్యుత్సు కముతోఁ బలికినది. అతని కులశీల వృత్తాంతంబులు నా కింకఁగఁ దెలియవు. ఒక

యింటి నుండఁ జూచి వాని సొబగునకు మెచ్చుకొనుచు నీ చిత్రఫలకమును వ్రాసితిని. నీవు కోరితివేని దూతికాకృత్యమునిర్వర్తించుచు నీకు వానిం జూపించెదనని చెప్పినది. ఆ మాట విని యా పాటలగంధి యొక్కింత యాలోచించి సరోజినీ! నే నెల్లుండి శుక్రవారమునాఁడు సాయంకాలమున దుర్గాదేవి యాలయంబునకు నరుదెంచి నప్పటి కప్పురుషరత్నము నచ్చటికిం దీసికొని రాఁగలవా యని యడుగుటయు నవ్వెన్నె కొమ్మ ప్రయత్నించి చూచెదం గాక నాకును గ్రొత్త వాఁడు గదా యని కొంత యాసఁ గొలిపి సెలవంది యింటికివచ్చి యాతెరఁగంతయు ఘటదత్తున కెరింగించినది.

అతం డత్యంతోత్సాహముతో నా రెండు దివసంబులును గడిపి శుక్రవారము నాఁడు మనోహరముగా నలంకరించుకొని దుర్గాలయమునకుం బోయి యింద్రదత్త రాక కెదురు చూచుచుండెను. సరోజినియు నంతకుముందే రాజపుత్రికయొద్ద కరిగినది.

ఆ పురుషసింహుఁడు గనంబడెనా? మాటాడితివా? రమ్మని చెప్పితివా? యని యడిగిన నప్పడఁతియు అవ్వా! ఇందునిమిత్తమై గ్రామమంతయుఁ దిరిగి చాల శ్రమపడితిని. ఎట్టకే నతని వెదకి పట్టుకొంటిని. అతండు సామాన్యముగా నాతో మాట్లాడునా? మహావిద్వాంసుఁ డతనియొద్ద మర్మమువిచి చెప్పవలయునా? అతఁడొక మహేంద్రుని కుమారుఁడఁట. నీ యదృష్టము పండినదిలే. ఎట్లో యొప్పించితిని. నీ జవ్వనము నీ రూపము నీ విద్యలు గురించి పెద్దగాఁ గొనియాడి చేసితిని, లెమ్ము లెమ్ము. జాగుఁ జేసితివేని యతండు మఱియెక్కడకేని పోఁగలఁ డని సరోజిని చెప్పినది.

ఆ మాట విని యాబోటి సంభ్రమముతో నలంకారముల వ్యత్యాసముగా ధరించుచుఁ దెలిసికొని నవ్వుచు విస్మయము నవరించుకొనుచు నద్దముఁ జూచుకొని మఱియు నునుపు దిద్దుకొనుచుఁ జీరయు రవికెయుఁ బలుమారు మార్చిమార్చి కట్టి కట్టి యుద్దకే నౌకటినుసు సింగార మంగీకరించి జగన్మోహనాకారముతో నొయ్యారముమీర మెత్త మావ్వంబులఁ బూన్చిన యరదం బెక్కి సరోజినితోఁగూడ నక్కోవెల కరిగినది. అప్పుడు రాజభటులు అమ్మవారిసేవకై ధర్మద్వారికి వచ్చినది. పురుషు లవ్వల నుండుటఁగూడ దవ్వులకిఁ బొంతని కేకలు వైచుచు వెదకి వెదకి యందున్న వారినెల్ల వీధికి గెంటుకొనిపోయిరి.

ఘటదత్తుఁ డంతకమున్న యా యాపరణములోనున్న గర్భాలయముతలుపులఁ జేరవై చికొని విగ్రహమ్ముమోల పీఠికపైఁ గూర్చుండెను. ఇంద్రదత్తయు నాచారప్రకారము ప్రదక్షిణపూర్వకముగా గుడిలోఁ బ్రవేశించి స్తుతిపూర్వకముగా సమ్మననామార్చనఁ జేయుచుండెను. ఘటదత్తుఁడు కవాటరంధ్రమునుండి వ... ...ని ... నప్పద్మాక్షిఁ గాంచి ... ...

...త్తము నమ్మవారి సన్నిధిం బ్రసాదము స్వీకరించి ...

మొగముఁ జూచుచు నిక మనమేమి చేయుదమని యడుగుటయు నామె రాజపుత్రికకై దండఁగొని దేవీ! ఆవరణ దేవతా విశేషములం జూచివత్తము రారమ్మని పలుకుచుఁ దీసికొని పోయినది. అప్పు డర్చకులను గొందరు పరిచారకులును వెంటఁ బడుటయు రాజపుత్రి వారి కందరకు దలయొక పనిఁ గల్పించి యవ్వలకుం బంపినది.

అత్తరుణు లిరువురు దేవళము చుట్టును దిరిగి యందలి విశేషంబులు చూచు చుండిరి. అప్పుడు సరోజిని దేవీ! ఇది భైరవాలయమువలె నున్నది. ఇందు మహేశ్వరుని కుమారుం డున్నవాఁడు. ఈతని ప్రభావ మద్భుతమని లోకులు చెప్పుకొనచుందురు. ఈ బంగాలిం జూడక పోయితిమేని దలచినపని నెరవేరదు. చూతము రమ్మని పలుకుచు నక్కలికిచేయి పట్టుకొని గుడితలుపులు తెరచికొని లోపలికిఁ దీసికొని పోయినది. కంతు వసంత జయంతాదుల సోయగము మించి ప్రకాశించుచున్న యా వన్నెకానిం జూచి యా చిగురుబోణి సిగ్గున కగ్గమగు మనసుతో నిలువంబడి యేమి చేయుటకుం దోచక యపాంగ విలోకనముల నతనిం జూచుచు సాత్విక వికారంబులు మేనం బొడసూప మోహవివశయై యేదియో ధ్యానించు చుండెను.

అంతలో నామెను వెదకికొనుచు బరిచారిక లచ్చటికి వచ్చుచుండుటయు జూచి ద్వారదేశమున నిలువంబడి యున్న సరోజిని యింద్రదవిత్త కత్తెరగు సూచించినది. ఆమెయు నేమియు మాటాడక దేవునికై తెచ్చిన పుష్పదామం బా ఘటదత్తుని కంఠమునవైచి నమస్కరించుచు నీవలకు వచ్చినది. పరిజనులు అమ్మా! నేడింత జాగుచేసితి రేమిటికి! వేళ మిగిలినది. ఎఱుంగవా? పోవుదము రమ్మని పలుకుచు నరదము చెంతకుం బోయిరి.

రాజపుత్రిక స్యందన మెక్కుచు సరోజినీ! రేపు వేగము రావలయుం జుమీ! నీతోఁ బెక్కులు చెప్పవలసి యున్నవని పలుకుచు రథాధిరోహణముఁ గావించి యంతఃపురమున కరిగినది. సరోజినియుఁ దిరుగ భైరవాలయముదాపునకుం బోయి అన్నా! ఘటదత్త చీకటి పడుచున్నది. పోదము రమ్ము. రాజపుత్రిక యింటి కరుగునని పిలుచుటయు నతం డతికష్టమున నింద్రదర్శాయతమైన చిత్రమును మరల్చుకొని యా పలుకు వచ్చి చెల్లీ! తరువాత నా చిన్నది యేమన్నది? యనుపు తించినదియా? యని యడిగిన నమ్మగువ నవ్వుచు నేమన్నదియు నీ మనలోని పిపంత నడుగుము. అంతయు నదియే చెప్పఁ గలదని యుత్తరముఁ జెప్పినది. పరమ సంతోషముతో వారు నెలవునకుం బోయిరి. మరునాఁ డచ్చేడియ యుపవనమునకుం బోయి మేనంబులక లుప్పతిల్ల నా చిత్రఫలకమే చూచుచున్న రాచకన్నియం గాంచి వెరగుపాటుతో నెదుర నిలువం బడినది. పెద్దతడ వమ్ముద్దియ వచ్చినది యెఱుంగక రాజపుత్రి తన మనంబున నటించుచు నప్పటంబుఁ గౌగిటం జేర్చి ముద్దు పెట్టుకొను సరోజినిం గాంచి సిగ్గుపడుచు దిగునలేచి చిత్రపటము దాచి యోహో!

దొంగ లాగున నెప్పుడు వచ్చితివి? పల్కరించితివి కావేమని యడిగిన సరోజిని దేవీ! నీ వెద్దియో మందిడుకొని యభిలాషతోఁ జూచుచుంటివి. నీ యానందమున కంతరాయమగునని మాటాడితినికాను. మిగిలిన దేమియున్నదని పలుకుచు నవ్వినది.

రాజపుత్రీ! న న్నెక్కసము లాడుటకా? ఇట్లు వచ్చితివి. పోనిమ్ము నీవు సకలవిద్యా పారంగతురాలవు. నీ యాలోచన సమంజసమై యుండును ఈ పురుషసింహుఁడు నా కనుకూలుఁడని నీకుం దోచినదా? వీనిం బెండ్లియాడుమనియెదవా? కులము రూపము విద్యయు మా తను వెదకవలసియున్నది. ఈ మూఁడును వీనియం దసాధారణములై యున్నవని నీవ చెప్పితివిగదా? ధనముతో నాకు నిమిత్తము లేదు. మా తండ్రి రాజ్యమున కాతఁడే నేతయగు నేమి చెప్పెదవని యడిగిన నప్పఁడతి ముసిముసి నగవుతో నిట్లనియె.

తరుణీ! నన్నడిగితే నీ వాతని మెదలఁ పూవుదండ వైచితివా యేమి? చేసినపనికి వితర్కము లేమిటికి? ఇప్పుడు నే వలదన్న మానెదవా? ప్రత్యక్షముగా నాతనిం జూచితివిగదా? ఇప్పుడైన నా చిత్రితము సత్యమని యొప్పుకొనియెదవా? యని యడిగిన నయ్యువిద చేతులు జోడించి సరోజినీ! యిదిగో నీకు వందనము లర్పించుచున్న దాన. నీవు వ్రాసిన దంతయు యథార్థము. అచ్చుగుద్దినట్లే యున్నది. సంతోషమైనది. ఇఁక దాచనేల? తరువాతిపనిగూడ నీవే చేయవలసియున్నది. మా తల్లిదండ్రులతో నాకు నేనై చెప్పుట కులపాలికాధర్మము కాదుగదా? ఈ తూరి వారు నన్నుఁ బెండ్లికిఁ బ్రోత్సాహపరచినప్పు డితని వృత్తాంతముఁ జెప్పి యొప్పించెద నంతదనుక నా వీరుఁ డీయూరనుండునట్లు చేయుమిదియె నీవు నాకుఁ జేయదగిన యుపకారమని కోరినది.

సరోజిని దేవీ! నీ దృష్టిగళంబు నిలతసిపాదంబులకుఁ దగిలికొన్నవి. ఎక్కడికిఁ బోఁగలడు. ఇందే యుండునని యుత్తరము చెప్పి యింతలో వేళయగుటయు నామె యనుజ్ఞఁ బుచ్చికొని యింటికి వచ్చినది. మొగంబున విన్నదనంబుతోప నేదియో యాలోచించుచున్న ఘటదత్తునింజూచి అన్నా! నీ మొగ మిట్లున్న దేమి? నీకు వివాహము నిశ్చయించితిని. నీ కంటె రాజపుత్రిక కెక్కుడు తొందరగా నున్నది ఇఁక పదిదినములకు నీవే యా దేశమునకు రాజగుదువని పలుకుటయుం దలయూచుచు నతండు నిట్టూర్పు నిగుడించి యిట్లనియె.

చెలీ! మన కింకను మంచిదినములు రాలేదు. విధివ్యతిరేకుఁడై యుండ మన ప్రయత్నములు కొనసాగునా? వినుము. కాళిందీపురమునుండి మనల వెదకుచు వేగురు రాజభటు లీపట్టణమున కరుదెంచిరి. వేశ్యాపుత్రికం దీసికొని దొంగయొకఁడు పారిపోయి వచ్చెను. పట్టియిచ్చినవారికిఁ బారితోషిక మిప్పింతుమని వీధులఁ జాటింపుచున్నారు. నీవు వేశ్యపనియు నేనే దొంగననియు నీ యూరఁ దెలిసినచో మనగౌరవమునకుఁ భంగము కాగలదు. ఈ కళంక మెట్లు పాపికొందుమో

తెలిసినది. రాజపుత్రిక నీమాట తెలిసెనేని నీచులుగాఁ దలంపక మానదు. కావున మన ముపయశంబు వెల్లడి కాకమున్న యున్నగరమునుండి దాటిపోవుటయే కర్తము. ఇందులకు నీ వేమని యెదవని యడిగిన నప్పుడతఁడు ముక్కుపై వ్రేలిడికొని యోరీ! ఒట్టు పెట్టినట్టి రాజకింకరులు మనతోడన వచ్చి శుభకార్యములకు విఘ్నముఁ జేయుచున్నవారు అయ్యో! పదిదినములు దాటిన నీవు చక్రవర్తి వగుదువు. మనము చెప్పకయే యరిగితిమేని రాజపుత్రిక మిక్కిలి పరితపించగలదు. చెప్పిన సమ్మతింపదు. నిజముఁ జెప్పితిమేని గార్యమున కే హాని రాఁగలదు. ఎట్లయిన నిప్పుడిక్కడనుండి యెక్కడికేనిం బోవుటయే మేలు. రాజభటులకుఁ జిక్కితిమేని జిక్కు రాక మానదని పలికినది. అది తెరవని తలంచి యిరువురు నాటి వేకువజామున సుమతితో నైనఁ జెప్పక యప్పురము విడిచి యొక యడవిమార్గంబు నంబడి నడచుచుండిరి.

అప్పుడు ఘటదత్తుఁడు సరోజినీ! మనపురాకృతము కడు విపరీతమైనది సుమీ! ఇరువురకు సిద్ధమైన వివాహములు చెడిపోయినవి. ఆహా! కాలమహిమ. ఎంతకాల మిట్లు పారిపోవుచుందుము. మన విద్యామహిమలకు వినియోగ మేమి? భూచక్రమంతయు నేలుటకు నీ బుద్ధిబల మొక్కటి చాలదా? ఇట్టి దానవు నాతో నడవుల వెంబడి తిరుగుచు నిడుములం గుడుచుచుంటివి. ఇంతకన్న నద్భుత మేదియైనం గలదా? మఱియు బరదారలఁ దల్లులగతి బరద్రవ్యంబుం లోష్టముల చందంబునం జూచు నాకు దొంగయనియు జారుఁడనియు నిందఁ గలుగఁజేసిన భగవంతుని యెత్తికో లేమియో తెలియదు. వేగము వచ్చినను గృపాణపాణినై యెదురుకొని పరిభవింపఁగల బలము నాకుఁ గలిగియున్నను పిరికివానివలె వెఱచి పాఱిపోవుచుంటి. ఇది యేమి కర్మమో తెలియదని విచారించుటయు వారించుచు నమ్మించుబోణి యిట్లనియె.

అన్నా! నీవు ప్రాజ్ఞుండవయ్యుఁ గడగండ్లఁ బొందియున్న కతంబున వివేకము మరచితివి. మనమనగ నెంతవారము. హరిశ్చంద్రాదులు పడిన యిడుమలు లెవ్వరైనం గుడిచిరా? కాల మెల్లకాల మొకరీతి నుండదు. మంచిసమయము రాకపోదు. అని యూరడించినది. ఆ రీతిఁ బోయిపోయి వా రొకనాఁడు మిట్టమధ్యాహ్న మొక వటవృక్షమునీడఁ బండుకొని గమనాయాసము వాయ దమ చరిత్రమే చెప్పుకొనుచుండిరి. అప్పుడా మ్రానికొమ్మలపై దాగియున్న నూర్వురు వీరభటులు వారిమాటలు విని వీఁడే యా గజదొంగ వేశ్యాపుత్రికను వెంటఁ బెట్టుకొని తిరుగుచున్నాడు. పట్టుడు పట్టుడని పలుకుచు నేల కురికి నలుమూలలు నావరించిరి. అప్పు డతం డదరిపడి లేచి సరోజిని కపాయము రాకుండ నుపాయ పరచి నెట్లో యతిలాఘవంబున నయ్యంబుజనేత్ర నవ్వలకు దాటించి మించిన పౌరుషముతో దండజరుచును రండు రండు. మీ కంధరకుఁ గాలంబు మూడినది.

నిరపరాధుల మమ్ముఁ బట్టికొనఁబూనిరని పలుకుచు నెదురుకొనుటయు రాజభటు లిట్లనిరి.

తులువా ! నీవు రాజువలెవచ్చి భోగముదాని మచ్చ మాపుటయె కాక కూఁతుంగూడ నెత్తికొని పోయితివి నీకై మిక్కమై పురమి యెల్లరం గాలించుచున్నారము. మా యెకిమీఁడు నిన్నుఁ బట్టికొని తీసికొని వచ్చినవానికి మూఁడుగ్రామములు కట్టన మిత్తునని ప్రకటించియున్నాఁడు నీవు మా జాఁ బడితివి. పోనీయమని పలుకుచు నందఱు నొక్కట వచ్చి యతనిం జుట్టుకొనిరి.

నిరాయుధుండైనను హస్తపదతాడనంబుల నవ్వీరుండు వారిలో ముప్పది గుంద్రజమ్ముఁబోలి కనిపెను మిగిలినవారు పౌరుషము మీఱఁ గలియఁబడి యెట్టకే లతనిం బట్టికొని కరపాదంబులకు నిగళంబులు తగిలించి సరోజినికాని యేమియుం దెలిసికొనఁ గాలక నతనితోఁ గూడ గాళిందీపురాభిముఖులై యరుగుచుండిరి.

అని యెఱిగించువరకుఁ బ్రయాణసమయ మగుటయు జాలించి తదనంతర వృత్తాంత మా తపోధనుం డవ్వలిమజిలీయం దిట్లు చెప్పుచుండెను.

ఎనుబది ఎనమిదవ మజిలీ

ఇంద్రదత్త — సఖీ ! మురళీ ! సురకుమారులపై నా మనసు మరలినది. నేనొక సుక్షత్రపురుషుని వరించితిని. నీకు జెప్పకున్న గోపింతువు గదా ?

ముర — ఎట్టెట్టూ ? నీవు వరింపదగిన పుణ్యశాలి యెందుండి వచ్చెను. అతని పేరేమి ? ఎప్పుడు వరించితివి ? మాకు రవ్వంతయు దెలిసినది కాదే ! అతం డిపు డెం దున్నవాఁడు ?

ఇంద్ర – సరోజినియను లేఖకురాలీ సంబంధము మొన్ననే పొసగించినది. వానిపేరు ఘటదత్తుఁడు. ఇప్పుడీవీటనే యున్నాఁడు.

ముర – నెలవెరింగింతువేనిఁ బోయిచూచి యానందింతుముగా ?

ఇంద్ర — వానియునికి నాకుఁ దెలియదు. సరోజిని సుమతియను వర్తకునిసత్రములో బసచేసి యున్నది. దానిం గలసికొనిన నంతయుం జెప్పఁగలదు.

ముర – అతం డేదేశపు రాజకుమారుండో యడుగలేదా ? అట్టి యుదారుండు మనవీటిలో బసఁజేసిన వెల్లడి కాకుండునా ? వానిరూప మెట్లున్నది ?

ఇంద్ర — వాని చిత్రపట మిదిగో చూడుము. నీకునుం దెలియఁగలదు.

ముర-(నాశ్చర్యముగాఁజూచుచు) నిక్కముగా నిట్లున్నవాఁడా ?

ఇంద్ర – ఇంతకన్న నొకవన్నెవాసిగానే యున్నవాఁడు? సందియమున్నఁ బోయి చూచి రమ్ము.

ముర — ఈ కథనాత్త నిమ్మగా రెయఁగుదురా ?

ఇంద్ర — మొదట నెఱుఁగదు. తరువాతఁ జెప్పి యొప్పించితిని. ఈపాటి కయ్యగారితో మాట్లాడియే యుండును.

మురళి — జాగుసేయనేల ? నే నిప్పుడేపోయి చూచి వచ్చెదఁగాక. అని పలికి మురళి యప్పుడే సుమతిసత్రమున కరుదెంచి నలుమూలలు వెదకి వారిం గానక మరియు నగరమెల్ల గాలించి తెలిసికొన లేక విసిగికొనుచుఁ దిరుగ రాజపుత్రియొద్దకు వచ్చి యిట్లనియె

మచ్చెకంటీ ! నేనీ నాయనతిఁ బుచ్చుకొని యా సుమతిసత్రమునకరగితిని. ఆహా ! అది సత్రమువలెనే బహుజనాకీర్ణమై యొప్పుచున్నది. కొందరుమూటలు దింపుచుండిరి. కొందరు మూటలఁ గట్టి పయనమగుచుండిరి. కొందరు వంటఁ జేసికొనుచుండిరి. కొందరు భుజించు చుండిరి. ఆ సంఘములోనికిం బోయి నేను సరోజినియను చిన్నది యుండవలె నెందున్నదని యడిగితిని. ఆ మాట కెవ్వరును బ్రత్యుత్తరమీయలేదు పలుమారట్లు చీరి విసిగి ఘటదత్తుడను చిన్నవాఁ డిందుండెనాయని వెండియుం బిలిచితిని. అప్పుడును బ్రతివచనము వచ్చినది కాదు. అంతటఁ దెవ్వఁడో నా మాట విని ఘటదత్తుం బట్టుకొనిన వానికి మూఁడు గ్రామములు కానుకగా నిత్తునని కాళిందీపుర భర్త ప్రకటించియున్న వాఁడే ? అతం డిక్కడ నేమిటికుండు నని పలికెను.

పిమ్మట నేనా సుమతి యొద్దకరిగితిని. ఆ పుణ్యాత్ముండు కొందరకు స్వయంపాకము కల్పించుచుఁ గొందరకుఁ బాత్ర లర్పించుచుఁ గొందరకు విత్తమొసంగుచుఁ గడు సందడిలో నుండెను. పెద్దతడవందు వేచియుండి యవసరముఁ దెలిసికొని నమస్కరింపుచు మహాత్మా ! మీ సత్రంబున సరోజినియను చిన్నది రంగులు వేయునది బస జేసినదట. ఎందున్నదో యెఱుగుదురా ! యని యడిగిన నతండు నాకుఁ దెలియదు పోయి చూచికొమ్మని చెప్పెను.

సత్రమంతయు వెదకితిని. నా కెందును గనంబడలేదు. దానితో మన రాజపుత్రికకుఁ బని వచ్చినది. మిమ్మడిగి తెలిసికొని రమ్మన్నదని చెప్పిన పిమ్మట నతండు నా మాట శ్రద్ధగా విని పించుకొని గ్రమ్మఱఁదన పరిజనులచే నా సత్రమంతయు వెదకించెను. ఎందును లేదు పిమ్మట నేనీ వీటిలో బాటసారులు వసియించు చోటులన్నియుం జూచితిని. సరోజినీ ఘటదత్తులజాడ యించుకయుఁ దెలియలేదని చెప్పినది. ఆ మాట విని రాజపుత్రి యించుక ధ్యానించి మురళీ ! నీవు లెస్సగా విమర్శించి వచ్చితివికావు. అది యా సత్రమునందే యున్నది. దాని రూపము సామాన్యముగా నుండుటచే నలువురకుఁ దెలియఁబడదు. ఏ మూలనో యడఁగియుండి నీ కేక వినకపోవచ్చును. నాతోఁ దానందుండునని చెప్పి యింతలో నెక్కడికి బోఁగలదు. ఒకవేళ ఘటదత్తుని బస కరిగినదేమో ? అతని నెల వెందో యడుగుట మరచిపోయితిని గదా ? కాళిందీపుర భర్తకు నతనిం బట్టికొమ్మనుటకు గారణ మేమియో తెలియదు. అతండు వేఱొకఁడు కావచ్చును. మఱియుం బోయి చూచిరమ్మని పలికినఁ

గలికీ ! నా మాట నమ్మవుగదా ? సరోజిని స్వప్నములో నున్న దన్నమాట కల్ల. ఆతనిజాడ కలిగిన దేమో వెండియు విచారించెదంగాక యని పలికి నాలుగు దినంబు లావీ డంతయు గాలించి వారపురంబున లేరని రాజపుత్రికకు వచ్చి చెప్పినది.

అప్పు డప్పడఁతి మిక్కిలి పరితపించుచు అయ్యో ! యిదియేమి కర్మము ! ఉన్నదాన నుండక లేనిపోని గొడవఁ దెచ్చిపెట్టుకొంటినే ? నా కిది స్వప్నము కాదు గదా. అట్లయిన నీ చిత్రపటము నా చేతికేల వచ్చును ? సరోజిని నన్ను నమ్మించి రాకపోవునా ? పది దినములు నిలువుమని చెప్పితినిగదా ? ఇంతలోఁ దమగ్రామము పోయివత్తురేమోయని సమాధానముపడి వాని రూపము తలంచుకొనుచున్న సమయం బునఁ దల్లి శర్వాణి యరుదెంచి యిట్లనియె.

పట్టీ ! నీవు కోరినవరుని గురించి నీ తండ్రితో జెప్పితిని. ఆయన వాని పేరు విని విమర్శించి ఛీ ఛీ వాఁడు దొంగలఱేఁడు వానిబట్టి కొనుటకు నాలుగు దేశములు రాజభటులు తిరుగుచున్నారు. మాకుఁ గూడ సమాచార మిదివరకే వచ్చియున్నది మొన్న వాఁ డిక్కడికి వచ్చియున్నవాఁ డని తెలిసి కాళిందీపుర భర్త ప్రత్యేకముగా వేగుర వీరభటుల నీ యూరికంపెను. వాఁడు కనంబడ లేదు. దొంగతనములో నంత నేర్పరి లేడట. గడియ కొకవేషము వైచుచుండును. కాళిందీపురములో మిగుల భాగ్యవంతురాలగు నొక వెలయాలి యింటికి వెళ్ళి రాజపుత్రుఁడనని చెప్పి నలుగురు పరిజనులతో లోపలఁ బ్రవేశించి దానిరెక్కలు విరిచికట్టి సొమ్మంతయు దోచుకొనివచ్చెనఁట. మఱియు దానిపుత్రుఁగూడ తీసికొని పోయెనట. వాఁడు మన యింద్రదత్త కెట్లు కనంబడెను ? చక్రవర్తి కుమారుల దీసికొనివచ్చిన బసికివారని చెప్పినది కాదా ? ఆ ముచ్చు నెట్లు వరించినది ? పో పొమ్ము. ఎక్కడి వార్తయని పలుకుచు నలుకతో నన్నుఁ దూలనాడిరి.

అని చెప్పిన విని యవ్వనితామణి కన్నుల మూసికొని నిట్టూర్పు నిగుడించుచు నిట్లనియె. అమ్మా ! నేను బాల్యచాపల్యంబున విమర్శింపక తప్పుఁ జేసితిని. ఇప్పు డేమనుకొనినను ప్రయోజనము లేదు. ఇఁక నీ యొద్ద దాచనేల ? నేను వాని సోయగంబునకు వలచి భర్తగావరించితిని. సరోజినియే యావారకాంతపుత్రుఁడై యుండును. దాని మూలముననే నేనీ వలలోఁ బడితిని. అని తాను గావించిన కృత్య మంతయుఁ దల్లికెఱింగించినది. ఆ కథ విని రాజపత్ని అద్దిరా ? ఇంత మాత్రమునకే వాఁడు మగఁడయ్యెనా యేమి ? చాలుఁజాలు. దేవుని మెడలో బ్రాహ్మణుని మెడలోఁ బూవుదండలు వేయమా యేమి ? అదియు నట్లే తలంచి చేసినదని సవరించుకొనుమని బోధించిన విని యచ్చెల్వ యిట్లనియె.

అమ్మా ! సావిత్రి చరిత్ర మించుక తలంచుకొనరాదా ! త్రికరణములలో మనసు ప్రధానమైనది. మనసు చేత వరించుట కంటెఁ బ్రియ మెక్కుడా ? పోనిమ్ము నా [illegible] యగుగాక. దొంగ పెండ్లాము దొరసాని యనువాక్య మున్నది

గదా? నేను వేరొకనిం బెండ్లియాడను. వానిమెడలో భర్తయని తలంచి పూవుదండ వైచితిని ఇప్పుడు కాదనిన దప్పునా? నా ప్రారబ్ధము నాది నాలిఖితమునకు మీ రేమి చేయుదురు. ఇంద్రుని కొడుకో, కుబేరుని కొమరుఁడో వచ్చి పెండ్లి యాడునని యాసతో నున్నందులకు మంచిమగఁడే లభించెనని తలంచుచు వెక్కి వెక్కి యేడువఁ దొడంగినది

పుత్రికం గౌగలించుకొని శర్వాణియు తల్లీ! వగవకుము. వెఱ్ఱి పని చేసితివి. నాతో నింత చెప్పరాదా? ఆ మాయలమారి యెవ్వతెయో నిన్ను మోసముఁ జేసినది. నా మాట వినుము. సావిత్రి యరుంధతి వారి పోలికలు మన కేమిటికి? మన కథలు మనవి. నిత్యము వివాహవిపర్యాసము లెన్ని జరుగుచున్నవి. వానిలో నిది యొకటి. మంచి సంబంధమును గురించి వెదకించెద నూరడిల్లుమని బోధించిన నా చంచలాక్షి తల్లి నాక్షేపించుచు నప్పని కోడ బడినది కాదు. అప్పుడు తల్లి యేమియుం బలుకనేరక యవ్వలికి బోయి మనోహరుని కవ్విధం బెఱింగింప దరి నరయుచుండెను.

ఇంద్రదత్తయు మురళిం జేరి ప్రియసఖీ! నీ కంటె నా కాప్తులు లేరు. నాఁడు నీవు దాపున లేక పోవుటచే నిట్టి ప్రమాదము జరిగినది. అతండు దొంగల రాయఁడని చెప్పుచున్నారు కాని నా కంత నమ్మకము లేదు. ఎట్లయినను సరియే నీవు పోయి వారిని వెదకి తీసికొని రావలయును. అని ప్రతిమాలుటయు నా మురళి వారిగురుతు లన్నియుం దెలిసికొని నాఁడే బయలుదేరి ప్రతి గ్రామమునకుం బోవుచు వారి పేరులు సెప్పి వెదకుచుండెను. ఒక పల్లెటూరిలో నొక యింటి యొద్దఁ గూర్చుండి కథలఁ జెప్పుచున్న యొక చిన్న దానిం జూచి తపస్వీ! సరోజిని యను చిన్నదియు ఘటదత్తుఁడను చిన్నవాఁడు నీయూరు రాలేదు గద. అని వారిగురుతులం జెప్పి యడుగుటయు నా కథకురాలు వారియవసరము నీ కేమిటికి వచ్చినది? నీ దే యూరు? నీ పేరేమియని యడిగిన మురళి యిట్లనియె.

బోటీ! మాది కమలాపురము. నా పేరు మురళి యండ్రు. ఇంద్రదత్త యను రాజపుత్రిపంపునఁ దిరుగుచుంటిని. వారు మాకు మిత్రులగుట వెదకుచుంటినని చెప్పినది. వారిజాత నాకుఁ గొంచెము తెలియును. చెప్పెద నిటు రమ్ము అని నీ యేకాంతముగా నాకాంత యింద్రదత్త యెందు నిమిత్తమై వారిని వెదకుచున్నయది యడుగుటయు మఱేమిటికింగాదు వారి మేలుకొఱకే యని చెప్పినది.

అట్లయిన వినుము. ఘటదత్తుఁడు శత్రువులచేఁ జిక్కులు పెట్టఁబడుచుండెను. అతనినిమిత్తమే నేను దిరుగుచున్నాను. నీవు నాతో రమ్ము. సరోజిని వాని వరించినది యని యాపె చెప్పుటయు నప్పడఁతి యతండు ప్రముచ్చుండను మాట సత్యమే? వెలవెలి యిల్లుఁ గొల్లఁబెట్టెనట కాదా? దానిమూలముగా సరోజిని దానివెంటఁ బెట్టుకొని తిరుగుచున్నాడని వింటిమి. అట్టి యుత్తమునకు నీవ

కృత్యము లేమిటి కల్పినవి. ఈ కథ మా రాజపుత్రికకుఁ దెలిసి మిక్కిలి పరిత పించుచున్నది. అని యక్కడ జరిగిన తెరంగంతయుం జెప్పెను.

అప్పు డా చిన్నది చేయి పట్టుకొని దూరముగాఁ దీసికొనిపోయి నెచ్చెలీ! నీ వడిగితివి కావున నిజముఁ జెప్పుచుంటి వినుము. మా తండ్రి ఉత్తమకుల సంజా తుఁడు. సకలశాస్త్రములం జదివినవాఁడు వసుంధరుఁడను రాజు వానికి మంత్రిపద మిచ్చి యేమిటికో కోపముఁ జేయుటయు నతం డూరు విడిచి యడవికిం బోయెను. అందు దొంగలసహవాసముఁ జేయవలసి వచ్చినది. తన కిష్టము లేకున్నను వారితోఁ దిరుగుచు మా తల్లి - అనఁబోయి - కాళిందీపురంబున జంద్రవతి యింటిలో దూరిన మాట నిజము. ఆ క్రుచ్చిలి వలనఁ దేమియు గూసికొనినవాఁడు కాఁడు. నన్నుఁ బట్టి కొని అన బోయి - దాని కూఁతుం బట్టికొని దొంగలు బాధించుచుండ విడిపించెను. అని యతని కథ యంతయు నా మూలచూడముగాఁ జెప్పి యిందాతని తప్పేమి యున్నదో చెప్పుమనియడిగెను.

మురళి విస్మయముఁ జెందుచు అయ్యో! నిష్కారణము నతం డపనింద నొందుచున్నాఁడు. ఇంద్రదత్త యీ వార్తవిని మిక్కిలి దుఃఖించుచున్నది. నీవు అనఁబోయి ఆ సరోజినియే యీ కపటముఁ జేసినదని కుందుచున్నది. పాప మతం డే పాపము నెఱుఁగనిదే యింత దుఃఖము కలిగిన దేమి? కాళిందీపురము బోయి యీ మాటఁ జెప్పరాదా? సరోజిని యేమైనది? నిజముఁ జెప్పుము నా యొద్ద దాచ వలదని పలికిన నత్తన్వి యిట్లనియె.

ఇందుముఖీ! నీవు నాకు సఖురాలవైతివి. ఇఁక నీ యొద్ద నిజము దాతునా? ఆ సరోజిని నేనే వినుము. మా వీటినుండి మే మిరువురము బయలుదేరి యీ దారిం బడి పోవుచు నొకనాఁడు మట్టమధ్యాహ్నమున మఱ్ఱిచెట్టు క్రిందఁ బండుకొం టిమి. రాజభటులు మా నిమిత్తమై యడవులలోఁ గూడ వెదకుచుండిరి. కావున నా [illegible] కొమ్మలపై నుండి మా మాటలు విని యురికి మమ్ముఁ బట్టికొనిరి. [illegible] నతండు ముప్పదిమందిం గడతేర్చెను. చేత నాయుధ మున్నను మరి [illegible] వచ్చినను వాని నేమియుం జేయఁజాలరు. పదుగురతో నొకఁడు పోరుట [illegible] కాదా? వారికిఁ బెద్దతడవునకుఁ జిట్టువడియెను. సంకెళులు వైచి దీసికొని పోయిరి.

నేనా సందడిలో వారికిఁ గనంబడక తప్పించుకొని మాయరూపున వెనువెంటఁ [illegible] గ్రామమున నొక విహితునివలన నతండు విడిపింపఁబడుట కన్నులారఁ [illegible] వాని వారిం గలిసికొనలేక పోయితిని. నే నం దున్నట్లతం డెఱుఁగడు. [illegible] భావించి యతండు [illegible] అట [illegible] నేను [illegible] బయలుదేరి [illegible] వెదకికొనుచు [illegible] నీ [illegible] ఇప్పుడప్పుడు నాలుగుదేశముల త్రోవలో నుండుటచే నతం

దేదారిదైన నిటకరుదెంచునేమోయను నాసతోఁ దెలుపు యోగమునవున్న యా విప్ర గృహంబున వసియించి వారికి వినోదార్థము కథలఁ జెప్పుచుంటి. దైవవశంబున నిన్నుఁ గలసికొంటి. నే నీరహస్య మిదివర కెవ్వరికిం జెప్పి యుండలేదు. వేయు నేల ఘటదత్తుఁడు భూలోక మంతయు నేలదగిన బలశాలి. ధర్మరాజుకన్న నెక్కుడు గుణవంతుఁడు. అతని కింకను మంచిదినములు రాలేదని యావృత్తాంతమంతయుఁ జెప్పితిని. మఱియు సరోజినీ ఘటదత్తుఁడు ఇంద్రదత్తపై యనురాగముగలవాఁ డగుట నక్కడికే రాఁగలఁడు మన మా నగరికిఁ బోవుదము రమ్ము. ఇంద్రదత్త సత్యమైన మీ చరిత్రవిని హృదయపరితాపము విడువఁ గలదని పలికి యక్కలికి తోఁగూడఁ గొన్ని పయనంబుల కాపీడు చేరినది అని యెఱింగించి మణిసిద్ధుఁ డవ్వలికథ మరియు నిట్లవ్వలి మజిలీయందుఁ జెప్పదొడంగెను.

ఎనుబది తొమ్మిదవ మజిలీ

మంజరికథ

పాటలిక - ఓసీ ! మంజరికా ! ఇప్పుడు మహారాజు కౌముదియం దేమిటికో యలిగి యామె యంతఃపురమునకుఁ బోవుట లేదట. అందుల కామె పరితపించుచు మీ రెద్దియో కొండెములు సెప్పి మాసిపించిరని తలంచుచు నా కారణము గ్రహించి రమ్మని నన్నుఁ నియమించినది. మనలో మన కంతరము లేదు కదా ! నిజ మెరింగినని జెప్పెదవా ?

మంజరిక - అత్తా ! నీతోఁ జెప్పకుందునా ? నాఁడు మన ముంతొరులము చెప్పకొన రహస్యములకన్న నివి గూఢములా యేమి ? కౌముది తల్లి నీ కా బహుమానముఁ జేసినదా ?

పాట - లేదు. లేదు. తనపుత్రిక శిశువుఁగూడ గడతేరినది కాదా ? అందుఁను హెచ్చరిక లేక జరుపుచున్నది.

మంజ - కౌముదికిఁ బుట్టినది ఆడుశిశువా ? దాని నెట్లు మార్చితివి ?

పాట - నీవు చెప్పినట్లే చేసితిని. ప్రసవసమయమున దాపున నేనును నా పుత్రికయు మాత్రమే యుంటిమి. తల్లి దూరముగానున్నది. పిల్ల భూమిపైఁబడినం తోడనే తెచ్చియుంచిన మృతయంత్రశిశువు నందుంచి యా బాలికను వేడుపరుండఁ బట్టికొని నా కూఁతురు నొడిలోఁ బడవైచి యవ్వలికిఁ దీసికొని పొమ్మని పంపితిని.

మంజ - కౌముది చూడలేదుగదా ?

పాట - ప్రసవవేదనా వివశయై [illegible] నున్నదిగదా ?

మం - తరువాత.

పాట - చచ్చినదే పుట్టినదని యా పిల్లం జూపితిని, అంతగా విమర్శింపక

కౌముదితల్లి లోనికివచ్చి మిక్కిలి దుఃఖించుచుఁ గళావతికి గలుగు సంతతి నెట్లయిన గడతేర్చి రమ్మని మరల బోధించినది.

మంజ – నీ పుత్రిక యా బిడ్డ నేమి చేసినది ?

పాట – వినుమని యప్పుడే యిల్లు వెడలి నడివీధింబడి శ్మశాన భూమికిఁ దీసికొని పోవుచున్నదట.

మంజ – తరువాత.

పాట – నడివీధిలో నొక యాబోతు దానిందరుముకొని వచ్చినదట అప్పు డది జడియుచుఁ గాలికొలఁది పారుచుండ నొడిలోనున్న పిల్లజారి నేలబడినది.

మంజ – బళాబళి. తరువాత నేమి జరిగినది ?

పాట – ఆ శిశువును దీసికొనుట కవకాశము దొరికినదికాదట. దాని ప్రాణము దక్కించుకొని పారిపోయినది.

మంజ – పిమ్మట నా బాలిక నెవ్వరైనఁ గొనిపోయిరేమో చూచినదా ?

పాట – నా గూఁతురు కొంతసే పా ప్రాంతమున దాగికొని గోవల్లభంబు దూరము చనినపిదప మరల నచ్చటికి వచ్చి చూచిన నా పాప కనంబడలేదు.

మంజ – మరియేమైనది ?

పాట – సగము మేమే చంపితిమి. వృషభశకటోటిఘట్టనంబున మిగిలిన యసువు లూడినంత నా మృత శిశువుం దీసికొనిపోయి తలారులు కందకములోఁ బారవేసియుందురని చెప్పినది.

మంజ:–ఆ మాట సందియము గాని సత్యముగాదు.

పాట:– ఎట్లయినను మనము చేయవలసినపని చేసితిమిగదా! నీ వా బాలుఁ నేమి చేసితివి?

మంజ:– కళావతి మగశిశువుం గనినది. వానిని వెంటనే గొంతువునలిమి నా తల్లి చేతి కిచ్చితిని. అది కుండలో నిడికొని యర్ధరాత్రంబున శ్మశానభూమిమీదుగా నగత్రయొద్ద తిరుగుచుండఁ బిశాచము మీదఁ బడినదఁట. కుండ నేలఁ బారవైచి పారిపోయి వచ్చినది. తరువాత నా బాలుఁ డేమయ్యెనో తెలియదు.

పాట:– సరి. సరి. రెండుక్రియలు నొకరీతిగానే యున్నవి. కళానిలయ నీ కానుక లేమి చేసినది.

మంజ:– ఎట్టివారికిని మొదటనున్న యాసక్తి తరువాత నుండదు. ఆమెకును దనకూఁతురు సంతతి నిలిచి కౌముదిసంతతి నశింపవలయుననిగాదా యభిప్రాయము. అట్లు జరుగలేదు. ఇరువురకానుకలు సమముగాఁ బంచికొనవలయునని మన యిరువుర మాపసుల సాగించి యిరువురకు దుఃఖప్రదుల మైతిమి. ఇరువురును గానుకలు నున్నఁ బట్టిరి. ఈ సారి మాకుఁ గానుకలు రాఁగలవు. నీ యల్లుఁడు గ్రామాధికారి యగును.

పాట:– ఎట్లెట్లు? వేగము సెప్పుము.

మంజ:- మొన్న రాజుగారితోఁ గళావతితో నే నా ప్రోలికరిగి నప్పుడు కళావతి నన్నుఁజూచి కోపము సేయుచు నీతోఁ జెప్పినపని యొక్కటియుఁ గొనసాగింపవైతివి కావుగదా యని యాక్షేపించినది.

పాట:- ఏమీ, అప్పటిపని యెవ్వరియానతి నాచరించితివి. అది మరచిన దియా యేమి ?

మంజ:- ఆమాటయే నేను మొదలకించుచు అమ్మా! నీకతంబున శిశుహత్యఁ గావింపలేదా? దైవము మనకు నపకారముఁ గావించెను. దానంజేసి నీకు నా చేసిన యుపకారమేమియు నచ్చినదికాదు. అని పలికితిని.

పాట:- తరువాత.

మంజ:- ఆ మాట నే నెరుంగుదు. నీ తల్లియు నీవును గట్టినారలుగదా! కౌముదియందు రాజునకు విరోధము కలుగునట్లు చేయలేరాయని యడిగినది.

పాటలిక:-ఏమంటివి ?

మంజ:- అట్లుచేసిన మాకిత్తుమన్న గ్రామములు మూఁడును దయ చేయుదురా యని యడుగుటయు వసుంధరునకు కౌముదియందు బ్రణయవిరోధమును బుట్టించి దానింటికిఁ బోకుండఁ జేయుదురేని మీరు కోరిన గ్రామములు తప్పక వ్రాసి యిప్పించుచున్నాను. అని వాగ్దత్తముఁ జేసినది. ఆ మాట విని పరమసంతోషముఁ జెందుచు ఘటదత్తు జూచి కౌముది నవ్వెనని యనుమానముఁ జెంది వసుంధరుఁ డాసంగతి కౌముదిని దరచి తరచి యడిగిన కథ నేను వినియున్నదానఁ గావున నదియే యవకాశము జేసికొని యింటికి వచ్చిన మరునాఁడొక పత్రిక వ్రాసి యతఁడు పండుకొను మంచము తలయంపిఁ గ్రుచ్చితిని. ఆ పత్రికం జదివికొనియే యతండు ఘటదత్తు నూరనుండి లేవఁగొట్టి కౌముదిపై నలిగి యక్కడికిఁ బోవకున్నవాఁడు. నీవడిగితివి కావున రహస్యమైనను నిజము నీకుఁజెప్పితిని. కళావతి యాగొడవ యేమియు నెరుఁగదు. పదిదినములలోఁ గళావతియొద్దకుఁ బోయి కార్య మెరింగించి యా గ్రామములు నీయల్లునిపేర వ్రాయించి పుచ్చుకొనియెద మిదియే యదార్థమని చెప్పిన నా యా పాటలిక మిక్కిలి సంతసించుచు నిట్లనియె.

మంజరికా! మనము మొదటఁజేసిన కార్యములన్నియు నిష్ఫలములైనను నీకార్యము కొనసాగినది. నా యల్లునికి వచ్చుటచే నాకు వచ్చినట్లే సంతసించితిని. పోనిమ్ము. నీవైరము చల్లారకుంత వృద్ధిఁజేసి నీయుపకారము దామెనుఁ గల దయ సంబ్రదింపఁ జేసెదన లేయని తత్కాలోచితముగా సంభాషించు సమయంబున నెవ్వతెయో వచ్చి మంజరికా! నిన్నమ్మగారు రమ్మనుచున్నారు. వేగము రమ్ము అని పిలిచినది.

అప్పుడు మంజరి అత్తా! నీ వింక పొమ్ము. నేను కళావతియొద్ద కరుఁగవలయునని పలుకుచు లేచి మెల్లన నామె కడకుఁబోయినది. కళావతి మంజరికఁజూచి చేటీ! ఎవ్వరో మిత్తయింటిన వచ్చినదట. ఎదురు పోయి తీసికొనిరా వేగపో! అని

చెప్పిన మహాప్రసాదమని యర్ఘ్య పాద్యాదులం గొని యతి ద్వారదేశమున నెదురు వీథి యందు నిలిచియున్న యొక బ్రాహ్మణిని దర్శించి సబహుమానముగాఁ దీసికొని వచ్చి పీఠంబునం గూర్చుండఁ బెట్టినది.

పిమ్మటఁ గళావతి వచ్చి యామెకు నమస్కరింపుచు సాధ్వీ! మీ కాపుర మీ పుర మేనా? పేరేమి? భర్తగారు విద్వాంసులగుదురా? పిల్లలెందరు? పార్వతివలెనుంటిరి గదా? ఎన్నఁడును మా నగరికి వచ్చితిరి కావేమి? అని యతివినయముగా నడిగిన నా విప్రపత్ని యిట్లనియె.

దేవీ! నా పేరు శారద యండ్రు. మేము మీ పురమే యాశ్రయించుకొని కాపుర ముంటిమి నా భర్త కొంచెముగాఁ జదివికొని యున్నారు మీ యాస్థానమునకు వచ్చునంత సామర్థ్యము లేదు. నాకు లేక లేక యొక్కఁడే కొమరుండు కలిగెను. వానిని మీ భర్తగారే పెంచి పెద్దవానిం జేసిరి. వాఁడు మీగుణంబులు పొగడుచుండ బలుమారు వింటిని. కాబట్టియే యిట్టి యదృష్ట మనుభవించుచుండి మా వాఁడు కొన్ని దివసము లనుండి యింటికి వచ్చుటలేదు. ఎంతపని యున్నను రాత్రియైన వచ్చిచూచి పోవువాఁడు. అతనిజాడఁ దెలియక తండ్రి మిక్కిలి పరితపించుచుఁ దా నిక్కడకు రాలేక నన్నుఁ బోయి యడిగి రమ్మనిపంపిరి. అందులకై వచ్చితిని. దయయుంచి ఘటదత్తు నెచ్చట నుంచిరేమో నీ భర్తగారి నడిగి చెప్పవలయు నిందులకే నే నిచ్చటికి వచ్చితి నని యత్యంత దైన్యముతోఁ బ్రార్థించిన నాలించి యమ్మించుబోణి యబ్బురపాటుతో నిట్లనియె

ఏమీ! ఘటదత్తుఁడు నీ కుమారుఁడా! ఎంత పుణ్యము చేసికొంటివో గదా! అతండు నీ కడుపునం బుట్టెనా? పెంచుకొంటివా? నిక్కముఁజెప్పుమని యడిగిన నామె నా కడుపుననే పుట్టెనని చెప్పినది. ఆ మాటలో స్వరభేదమరసి యత్తరుణీరత్నము అమ్మా! నాకడ నసత్యము లాడనేమిటికి? సత్యమే చెప్పరాదా? ఘటదత్తుఁడు నీ కడుపునం బుట్ట లేదని నేను దాటి చెప్పఁగలను. అని పలికిన నులుకుచు శారద దేవీ! నీకా మాట యెవ్వరు సెప్పిరో చెప్పుము. తరువాత నిజము జెప్పెదను. ఔరా! ఈ రహస్యము నాకును నాభర్తకుఁగాక బ్రహ్మకుఁ దెలియ దనుకొనుచుంటిమి. నీకెట్లు తెలిసినదో చిత్రముగా నున్నదని లఘుహృదయయగు నా విప్రాంగన సూచించిన నవ్వుచుం గళావతి యిట్లనియె.

సాధ్వీ! నీవు నిజముఁ బేర్కొంటివేని పిమ్మట నాకుఁజెప్పిన వారిం జెప్పెద. [illegible] నీకుఁ దప్పేమి యున్నది! చెప్పుము చెప్పుమని యడిగిన నామె యాకథ యెఱిగి యున్నదని తలంచి దేవీ! ఎట్లయిన నాకు వచ్చిన కొదువలేదు. అతండు నాకుఁ బెంపుడు [illegible] మాటయే కాని కన్న వానియందైన నట్టి ప్రేమలేదు వినుండు. అని [illegible] గిరివలన మంత్రోపదేశమై యర్ధరాత్రమున స్మశానమున కరుగు[illegible]గుండ [illegible]స్వతి నా పద్మ[illegible]యు దానిం బెదిరించుట [illegible] [illegible]

లోనగు వృత్తాంత మంతయు వక్కాణించి దాననే యతనికి ఘటదత్తుఁడని పేరు పెట్టితిమని నుడివినది.

ఆ కథ విని యామధురవాణి విధుర హృదయయై మంజరిక మొగము జూచుచుఁ జేటీ! అప్పురుషరత్నముంగని పెంచిన భాగ్యశాలిని యీ ప్రోల నెవ్వతె యున్నది? అందులకుఁగారణమెయ్యదియై యుండును? ఈమె చెప్పినట్లు మత్తుఁడైన శిశువు యోగినీవరంబునఁ బతికెనా? ఊహింపుమని యడిగిన గద్గదికస్వరముతో అమ్మా! ఆ మాటయే సత్యము కావచ్చును. ఈమె యోగిని చెప్పినట్లు నియమము జరిపినది. దేవతా ప్రసాదంబున నా బాలుండు జీవించె. అందులకే యతండంత వాఁడయ్యెనని య త్తరముఁ జెప్పినది. ఆ మాట విని కళావతి అయినంగా వచ్చును. మరియు జగన్మోహనాకారంబుగల యా సుకుమారుఁగనిన సుందరి యెవ్వతియో దాని భర్త యెంతవాఁడో తెలిసికొనవలసి యున్నది! ఆ దివసం బీసతీమణి యెరింగించియే యున్నది గదా. నాఁడు మనయూరఁ బ్రసవమైన వారి పేరులు వ్రాయఁబడియే యుండును. నీవు పురములోని కరిగి యవ్విషయము విమర్శించి రమ్మని నియమించి, శారదతో సాధ్వీ! నే నీ రాత్రి నా భర్తగారి నడిగి జేపు మీకు వర్తమాన మంపెదను. మీ రందులకుఁ జింతింపవలసినపని లేదు. ఘటదత్తుఁడు భూ భర్తకుఁ బ్రాణమువంటి వాఁడు. భయము లేదిప్పటికి మీ రింటికిఁ బదుడని సవినయముగా నామెను బంపినది.

పిమ్మట మంజరిక అమ్మా! ఘటదత్తునిపై నయ్యగారికిఁ దగని కోపము వచ్చినది. మొన్న నూరు వెడలి పొమ్మనిరి. ఈ యుదంతము మీ తెలుంగరు కాబోలునని చెప్పిన నే మేమీ? ఘటదత్తుని మీదనే యయ్యగారు గినియుట. నే నా మాట నమ్మను. నీవు పరాకుగా వింటివేమో? అంత యపరాధ మతం డేమి కావించెను. అనుటయు మంజరిక యిట్లనియె.

అమ్మా! అది మొక్కటే కాదు. వేరొక విశేషము గూడ వినవలసి యున్నది. అయ్యగారు కౌముదియం దలిగి యామె మేడకు పోపుటలేదు. అని చెప్పినఁ గళావతి యదరిపడి వింతలు చెప్పుచుంటివే? ఆమె యేమియపరాధముఁ జేసినదని కోపగించిరి? విన్న తెరం గెరింగింపుమని యడలించిన నది వెరచుచు అమ్మా? నే నీ కథ యొరులవలన వింటి. అంత లెస్సగాఁ దెలియదు. మీరే యయ్యగారి నడుగుఁడు అని పలికినది.

కళావతి మరియొక రేయి భర్తతోఁ గలసికొని యపగత సుఖండును సంతోషవిముఖుండునై యుండుటఁ దిలకించి యులికి యులికి పలకరించుచుఁ జేతులు జోడించి మనోహరా! ఘటదత్తుని తల్లి మొన్న నా యొద్దకు వచ్చి తన కుమారుఁడు తమ యింటికి రాలేదని వగచుచు మీ రెక్కడికైనఁ బంపిరేమో యడుగుమని మిక్కిలి దైన్యముతోఁ బ్రార్థించినది వెనుక రీతి నతనిమాట మీరు ప్రస్తాపించుట మానివేసితి

రేమి? అతం డిప్పు డెందుండెను. అని యడిగిన నమ్మనోహరుం డొక్కింత తడవేమియు మాటాడక నిట్టూర్పులు నిగుడించుచు నామె మొగంబుఁ జూచుచు నిట్లనియె.

కళావతీ! నా హృదయంబున రవులుచున్న కోపాగ్ని నేల ప్రజ్వరిల్లఁ జేసెదవు? వాఁడేమయ్యెనో నాకుఁ దెలియదు. ఊఁకొనుమని పలికిన నవలక సమ్మదవతి యనునయించుచు నత్యంతశాంత స్వభావులైన మీ హృదయంబునఁ గోపజ్వలనం బుదయించుటకుఁ గారణము తెలియకున్నది. శీతకరుం డెన్నడైన వేఁడిఁ గలిగించునా? అకృత్య మెఱింగింపక విడుచుదానను గాను. కట్టినం దిట్టుదురుగాక యని యతని మనసు గరుఁగునట్లు ప్రార్థించిన నొక్కింత శాంతుండై యిట్లనియె.

పల్లవాధరలు చల్లని మాటలాడుచు పల్లఘనియల్లము లాగికొని మోసపుత్తురు. అట్టివారిని నమ్మిన మగవారిం బట్టుకొని జుట్టుకోయవలయును! వినుము కౌముది కడు నిల్లాలని నమ్మి నేను మోసపోయితిని. ఘటదత్తుండు కృతఘ్నుండని యెఱుంగక నాఁడు మీ యిరువురి యొద్దకుఁ దీసికొని పోయితినిగదా? వానిం జూచి యే మేమో వెఱ్ఱిచేష్టలఁ బ్రకటించి యడిగినంత నిర్భయముగా నుత్తరముఁ జెప్పినది. తరువాత మనమాయూరి కరిగినప్పుడు చేసిన చర్య లీపత్రికవలనం దెలియఁబడఁగలవు. చూచు కొమ్మని యా చీటి యాబోటి కందించెను.

ఆ కనకగాత్రి యా పత్రికం జదివికొని కనురెప్ప లస్వశించుచు నొక్కింత తడవు ధ్యానించి మనోహరా! మీరు విద్వాంసులయ్యుఁ గృతాకృతముల వితర్కింపకున్నారు గదా? కౌముది కడునుత్తమురాలు. ఏకళంకము నెఱుఁగదని నేను శపథముఁ జేయఁ గలను. మీ యెదుట నామె నుడివిన మాటలం బట్టి యనుమానించుచున్నారు. ఆ సతీమణి వీసమైన దోసము చేసినదియేని నిర్భయముగా నట్లు మీతో [illegible]చింపదు. అంతఃపురపరిచారిక లెవ్వరో యిట్టి ప్రథను బుట్టించినారు. ఒరుల కీ పత్రిక వ్రాసి మీ తల్పంబున నిడుట శక్యమా? ప్రతిరీతిం బరిశీలించి వారింబట్టి కొనియెదఁ జూడుఁడు. వెనుక భోజరాజు భార్య విషయమై శంకించు కొని కాళిదాసుం జంపుమని నిక్క మెఱింగిన పిమ్మట నెట్లు పశ్చాత్తాపము జెందెనో యెఱుంగరా! ఘటదత్తుని పైనట్లే యనుమానపడి మీ రూరక నలఁగుచున్నారు. అతం డుత్తమకుల సంజాతుండు. సుగుణ నిధానముగుట ద్రోహకృత్యములకుఁ దొరకొనఁడు. ఒప్పుగా విమర్శించి దోషారోపణము జేయవలయునని యా సాధ్వీమణి ఘటదత్తుని జన్మ వృత్తాంతముతో ననేక దృష్టాంతములు చెప్పి యా వసుంధరుని మనసు పశ్చాత్తాపముఁ జెందునట్లు గావించెను.

అప్పు డతం డెదద జాలివొడమ వడకి! తొందరపడి ఘటదత్తునిఁ దూలనాడి [illegible]? [illegible]ం డేహపడు నెఱుఁగనిదో నా మాటలను నెంత కల్లడిల్లెనో! అయ్యో! [illegible] పాప మట్లు లీగికొందును. క్రుద్ధుండు గురువైనఁ జంపునను [illegible] కట కటా! నోటికివాని దుర్భాషల నాడినంత మె నెల్ల నీరైపోవ

ప్రాణస్పది తెల్లబోయి చూచుచు సర్వలికిఁ బోయెంగదా! అవ్విధము తలంచుకొనిన నా గుండె పగిలిపోవుచున్నది. ఏమి చేయుదును? అతనిని దేశాంతరము పొమ్మని శాసించితిని. ఈ మాట వినినఁ దల్లిదండ్రు లెంత చింతింతురోయని పరితపించుచున్న వసుంధరు నూరడించుచుఁ గళావతి యిట్లనియె.

ప్రాణేశ్వరా? మీ హృదయము వెన్నకంటె మృదువైనది. ఇంత పరుసముఁ బొందుట చిత్రమే. కానిండు వాని వెదకి రప్పింపవచ్చును గతమునకు వగచుట యార్యలక్షణము కాదు. మిగిలినది యేమియును లేదు. అని బోధించి యతని వెత కొంత తగ్గించినది.

మంజరిక యాసంవాద మంతయు చాటున నుండి విని సంతాపముఁ జెందుచుఁ బాటలికయొద్ద కరిగి అక్కా! మనకొంప మునిఁగినది. మనరహస్యము లన్నియు వెల్లడి కాకమానవు. ఘటదత్తుఁడు కళావతి కుమారుఁడు. వానిపెంచుకొన్న తల్లి వచ్చి చెప్పినది. కానిచో వానికంత తేజ మెట్లు కలుగును. మరియు మొన్న వ్రాసిన పత్రిక నా చేతిలిపితో వ్రాసితిని. కళావతి యవ్విషయంబు వితర్కింపక మానదు. ఆ పత్రిక యామెచేత జిక్కినది దీనిం గురించి పెద్దగా వితర్కములు జరుగును. తీగ తీసిన డొంకఁగదలక మానదు. కావున మన మెందేనిఁ బారిపోవుట లెస్స. ఇందుండినఁ బరాభవము జరుగకమానదు. అని యుపదేశించుటయు నదియు భయపడినది. ఇరువురు నాలోచించుకొని యా రాత్రి యెవ్వరికిం జెప్పకుండ నా వీడు వెడలి బహుదేశములు దిరిగిరి. చివరకు గమలాపురంబుఁ జేరి యందు విజయదేవ భూపాలునిభార్య శర్వాణి నాశ్రయించి అమ్మా! మేము బర్బర దేశాధీశ్వరునిభార్య యిందుమతీదేవి పరిచారికలము. ఆమె స్వర్గస్థురాలైనంత జింతించుచు విరక్తిఁజెంది కాశీపురమున కరిగియుండుఁ గొన్నాళ్ళుండి వెండియు దేశమునకుఁ బోవుచున్నారము. తల్లిలేని పుట్టినిల్లుపోలె నుండనున్నది యా పురమున గడుగుటకు మా మనసు లొల్లకున్నవి. మే మంతఃపుర పరిచారికలము రాజభార్యలయొద్దను రాజపుత్రికయొద్దను సమ్మకముగా నుపచారములు సేయఁగలము. నీవు గడు దయాళువవని విని నీయొద్ద నూడిగములు సేయఁ దలంచుచుంటిమి. మమ్ము నీ బిడ్డల వలెం జూచికొని కాపాడుము. నీపుణ్యముఁ జెప్పి లేయుల్యాతఁ గావించుకొందుము. మీ పాదసేవయు భగవత్సేవారమ్ము తప్ప నొండెంటి మాకుఁ బనిలేదు. అని యత్యంత వినయ విశ్వాసముతోఁ బ్రార్థించిన నాలించి శర్వాణి మిక్కిలి జాలిగలదగుట వారి మాటలనమ్మి తమ్ముఁ బోషించిన యిందుమతీదేవి మరణమునకు విరక్తి జెందిన వారి సుగుణములు గొనియాడుచు వారి సేవకంగీకరించి యప్పుడే వారిద్దరఁ దనపుత్రిక యింద్రదత్త యొద్ద కనిపినది. ఇంద్రదత్తయును వారి మాటలు వారి వినయములు నమ్మికదగు నమ్మకమైన వారని నిశ్చయించి తన యొద్ద నుంచుకొని పనులకు నియోగించుచుండెను.

అని చెప్పి యప్పారికాంక్షి యేతత్కథాశేషం బవ్వలినవాస స్థానంబున నిట్లు చెప్పదొడంగెను.

తొంబదియవ మజిలీ

కవి కంఠకౌక్షేయుకుని కథ

రాజపుత్రా ! నీవు మంచి సమయమున వచ్చి నా కుపకారముఁ గావించితివి. నీ మేలెన్నటికిని మరువను. నాఁడు నన్ను వీండ్రు పట్టుకుందురా ? నా చెల్లెలు సరోజిని కపాయము వచ్చునని దాని దాటించుటఁ గాచికొనలేకఁ బోయితిని. ఈ కత్తియే నా చేత నుండినచో నెంతమంది వచ్చినను తీవ మడపక విడుతునా ? ఇఁక నీ కృపాణమే మరక కరంబునఁ దాల్చియుండెద. నీ రాజభటులెందరు వత్తురో చూతుముగాక. నీవు సరోజినిం జెండ్లియాడెదనని యొప్పుకొని మానితివిదా ? అట్టి బుద్ధిమంతురాలు గుణవంతురాలు రూపవంతురాలి పుడమిలోనున్నదియా? ఎవ్వరో భోగముదానయని చెప్పినంతనే నమ్మి యుపేక్షింతువా ? దాని పుట్టువను గురించి తెలిసికొనవలసి యున్నది. ఉత్తమవంశ సంజాతయని దాసిరూపమే చెప్పుచున్నది. అని పలుకుచు దన కథయు సరోజిని చరిత్రయు ఘటదత్తుఁడు సుముఖునితో నొక నాఁడు వక్కాణించెను.

ఆ మాట విని సుముఖుండు బావా ! నన్ను సుమేధుఁడు పెండ్లిగానం జెండ్లియాడఁ గూడదని యంకిలి చెప్పెను. మా కీ రహస్యము లన్నియు నెట్లు తెలియుఁగలవు. అట్లయినను నేను సరోజినీ గుణపాశబద్ధుండనై యింట నిలువక [illegible] నిమిత్తమై దేశాటనముఁ జేయుచుంటిని. కాళిందీపురమున కరిగి చంద్రవతి యుంటికింబోయి దానితో సంభాషించితిని. ఇంట నున్న విత్తమంతయుఁ బోవుటయే గాక సరోజినిని గూడ నెత్తుకొని పోయిరని మిక్కిలి దుఃఖించుచున్నది. ఆ చిన్నది యున్న వెండియుఁ వెండియుం జైదియుఁ సంపాదించుకొనఁ గలనని చెప్పుచున్నది. అది నీ కడుపునం బుట్టినదా యని నే నడిగితిని. మొదటఁ గొంత సేపట్లే చెప్పి చెప్పి చివురకది యట్టిది యయినచో నా చెంతకుఁ గ్రమ్మర రాకుండునా ? దానిం దెచ్చికొంటి నారండకు నిందుండి పోవలయుననియే యున్నది. అని యదార్థముఁ జెప్పినది.

అక్కడనుండి బయలుదేరి నే ననేక జనపదంబులు చూచుకొనుచు నిప్పటికి [illegible] నన్నుఁ గౌదగంటి. నీ వసహాయశూరుఁడవు. నిన్నర్థుపనితోఁ [illegible] [illegible] నిన్నం జెరుగని మూఁడు నిన్ను [illegible] నల్ల [illegible] [illegible] [illegible] చేతి సంకెలలు విప్పినందులకే నా యుక నట్ల విశ్వాసముఁ [illegible] [illegible] నీ సుగుణంబులే తన్మాత్రములే. ఇట [illegible] నేను నీ యాజ్ఞ

వడువున నడుచువాఁడ నిన్ను నా మంత్రిగా జేసికొనియెద. మా పురమునకు రమ్ము. సరోజిని యే కులము లలనయయినను పెండ్లి యాడెదనని శపథముఁ జేయుచున్నాను. అని తన హృదయాశయమంతయు సుముఖుఁడు తెలియఁ జేయుటయు ఘటదత్తుఁ డిట్లనియె.

నీవు కడు బుద్ధిమంతుండవని సరోజినియే చెప్పినది. మీ యిద్దరిం గూర్చి నప్పుడుగదా బ్రహ్మవిన్నాణియని పేరుపొందును. లెమ్ము లెమ్ము ఇంతకు నక్కాంత యేమైనదో చూడవలయును. ఒక్కరిత నక్కానలో విడిచి వచ్చితిని. తెలివిగల నగుటయెట్లో తప్పించుకొని జనపదంబులఁ జేరఁగలదు. క్రూరసత్వంబు లేవియయిన బ్రమాదము గావించిన వేమో? వడిగా బోవలెనని పలుకుచు నతనితోఁ గూడ రెండు దినములలో నా వట పాదము దాపునకుఁ బోయెను. అందు నలుమూలలు వెదకి యడుగుల చిహ్నముఁగాంచి దుఃఖించుచు ఘటదత్తుఁడు హా! ఇక నేమియున్నది? పదిదినములక్రిందట నిందు విడిచిపోయి నేఁడు వచ్చి వెదకుచుంటిమి. సరోజిని యెందుఁ గనంబడును? ఈ మహారణ్యములో దాని తెలివి యేమి యుపయోగించెడిని. కడుపు పగిలి మృతినొంది యుండును. అయ్యో! కళేబరమైనఁ గనంబడినఁ జూతుముగదా! కట్టా! నీ సుగుణములకు సంతసింపక విధి యింత క్రూరుఁడయ్యె నేమి? వారకాంతచేఁ బెంపబడిఁ దుర్గుణముల బోధింపఁబడియు దృఢవ్రతయై యుంటివి. తల్లీ? ఈ జన్మమునకుఁ నిన్నుఁ జూచు భాగ్యము నాకుఁ బట్టునా? ఇదిగో! నీ భర్త సుముఖుడు నీ నిమిత్తమై విచారించుచున్నవాఁడు. వీని బుద్ధికి మెచ్చుకొంటివిగదా? వారకాంత యనిసందున నెంతయో యభిమానముఁ జెందితిని. నిన్ను దగిన భర్తతోఁ గూర్తునని చేసిన శపథము రిత్త పుచ్చి పరలోకమున కరిగితివా? సుముఖుఁ డిప్పుడు నిన్నుఁ బెండ్లియాడుట కంగీకరించి యున్నాడు. వేగిరము కనంబడుము. అని యూరక యున్మత్తుండువోలె దుఃఖించుచుండ సుముఖుఁడును గన్నీరుఁ గార్చుచు నతని కిట్లనియె.

మిత్రమా! నీ విట్లు శోకించుచుండ నా డెందము వ్రీల్లుచున్నది. మన యరణ్యరోదనము వినువా రెవ్వరు? సరోజిని బ్రతికియున్న నిన్నిదినము లీయరణ్య మున నేట్లుండును? జనపదంబులకుఁ బోయి వెదకుదము. ప్రాంత గ్రామముల కరిగి యుండునేమో చూడఁ దగియున్నది. ఇట్లు దుఃఖించుట వీరధర్మము గాదని బోధించిన కన్నీరుఁ దుడిచికొనుచు నతండు దాని సుగుణములు తలఁచినంత వంత కలిగినది. స్నేహపాశము కడు చెడ్డదిగదా? పాప మా పూవుబోఁడి తల్లి ని విడిచి నన్నాశ్రయించి తిరుగుచు నా యింటికిఁ [illegible] నియ్యకొనినది. అట్టి దానికేమి యుపకారము చేయలేక పోయితిని? అయ్యో! ఇన్ని నాళ్ళెందేల యుండును? దాపుననున్న పల్లెల కరుగుదము. రమ్ము. అని పలుకుచు ధైర్యము

చెప్పికొని యా ప్రాంత గ్రామముల కరిగి వెదకిరి. ఆ పేరుగల చిన్నది వచ్చిన దెవ్వరును జెప్పలేదు.

అప్పు డతండు శోకప్రభంజన ప్రజ్వలిత కోపజ్వాలనుండై రౌద్రావేశముతో సుముఖా! శరణుఁ జొచ్చిన తరుణిం గాపాడలేకపోయితిని. ఇఁక నా జన్మ మేటికి? కాళిందీపురభర్త యెవ్వఁడో మాకుఁ బూర్వజన్మ విరోధి కావలయును. మాకుఁ బెంపుఁ గలుగునప్పుడెల్ల వాని భటులు వచ్చి విఘ్నములు గలుగఁజేసిరి. నేనును వాండ్రను వెఱచి దొంగవలెనే పారిపోవుచుంటి. యశమో మృత్యువో యొకటి యిఁక నాకుఁ బ్రాపింపనై యున్నది. కావున నిప్పుడుపోయి కాళిందీనగరాధీశ్వరుం బరిభవించి నాకసిఁ దీర్చుకొనియెదను. నీ విందులకు సహాయభూతుండవై చూచు చుండుమని పలికిన విని సుముఖుం డిట్లనియె.

మిత్రమా! ప్రజలు దొంగలచేఁ బీడింపబడినప్పుడు రాజులు వారిని గాపాడవలదా? అందులకు గోపించిన ప్రయోజన మేమి యున్నది? నీవు వోయి యాత్మ వృత్తాంతముఁ జెప్పికొని తప్పించుకొనుట లెస్స అదియుంగాక ఆ నృపతి యుదంతముఁ దెలిసికొని వచ్చితిని. వాని పేరు కీర్తిసేనుఁడట. నీవు చెప్పిన వసుంధరుని మామ కుముద్వంతునకు పినతండ్రి కుమారుండఁట. వారిబలగము చాల గొప్పది. వారితోఁ బోరుట కష్టము. శాంతిం బొంది సరోజినిని మరిమరి వెదకుదమని యుపదేశించిన నతండు అయ్యో! ఇంకెక్కడి సరోజిని. పరలోకమున సుఖించుచున్నది. మనకుఁ గనంబడదు. అని పలుకుచు నతని మాటలచే నూరటఁ జెందెను. అయ్యిరువురు క్రమంబున నయ్యంబుజాక్షి ననేక జనపదంబుల కరిగి యన్వేషించుచుండిరి. ఒక గ్రామమందు వసియించియున్న సేనలం గాంచి సుముఖుఁ డీసేనములెందుఁ బోవుచున్నవని యడిగిన నందొకం డిట్లనియె.

అయ్యో! ఘటదత్తుఁడను మహాతస్కరుఁడు గ్రామములలోఁ దిరుగుచున్నాఁడు. రెండుమూఁడు సారులు వాఁడు దొరికియుఁ దప్పించికొని పారిపోయెను. ఈ పౌలకీర్తిసేనుండను మహారాజుది. ఆ రేడు వానిం బట్టికొనక మరలి మరలి రావద్దని తనయొద్దనున్న వాహినులనన్నింటిం బంపి యున్నాఁడు. ఆ బలములు దేశమంతయుఁ దిరుగుచున్నవి. వానింబట్టికొనుటకే మేము బోవుచుంటిమని యా కథ యంతయుం జెప్పెను.

ఆ వార్త విని ఘటదత్తుఁ డత్యంతోత్సాహముతో నా సేనలోని యొక యశ్వమును లాగికొనిపోయి దానిపయి నెక్కి కృపాణియై తన పేరుఁ బ్రకటించుచు నా సేనల నడుమనుబడి మారి మసంగినట్లు శిరంబులు నరికియు బాహువులు [illegible] బసంబుల నేసియు నడుముల ఖండించియు ముహూర్తమాత్రములో నా [illegible] పెంటలఁ గావించెను. గోగ్రహణంబునఁ బాండవ మధ్యముండు

వోలెఁ బ్రచండభండనముఁ గావింపుచున్న యా ఘటదత్తుని ప్రేటులకు నిలువలేక హతశేషులు పారిపోయిరి.

అట్లు రెండు గదయలలోఁ జాలమందిని జయించిన యా మహావీరునిఁ జూచి సుముఖుఁ డుత్తరుడువోలె విస్మయాయత్తచిత్తుండై యతనిం గౌగలించుకొని మిత్రమా! నీవు మనుష్య మాత్రుఁడవుగావు. ఈశ్వరాంశ నీయందున్నది. నీ యభీష్టముఁ దీరినది. కనిదీర వారి సేనల మర్దించితివి గదా? ఇఁక మా పురమున కరుగుదము రమ్ము. నీకు మంత్రిత్వ మిప్పింతునని పలుకుటయు నతం డిట్లనియె.

రాజపుత్రా! సరోజినిజాడఁ దెలిసికొనక నెక్కడకురాను మఱియు మఱియు వెదకి చూచెద. నాతోఁ దిరిగి నీవు చాల నలసితివి. నీవు కడు సుకుమారుఁడవు. ఇంటికిఁబోయి సుఖింపుమనుటయు నతండు చాలఁ జాల. నేనందుల కనుట కాదు. నీ వధికార పదవిఁ బొంది గజాశ్వాందోళికాదులతోఁ దిరుగ వచ్చునని పలికితిని. నిన్ను విడచి పోవుదునా? లెమ్ము. లెమ్ము. ఆ కొమ్మను వెదకుమని తొందర పెట్టెను. తిరుగనప్పురుషశ్రేష్ఠు లిరువురు నత్తరుణీమణి నరయుచు వెదకుచుండి. ఒక గ్రామములో దేవాలయము గోపురపు ముఖకుడ్య భాగమున మూఁడు ప్రకటన పత్రికలు కనంబడినవి. వానిం జదువ నిట్లున్నది. మొదటిది ఘటదత్తుని బట్టికొని కట్టి తీసుకొని వచ్చినవారికి మూడు గ్రామములు కానుకగా నీయఁబడును. కాళిందీనగరభర్త కీర్తిసేనుఁడు రెండవది ఘటదత్తుడను బ్రాహ్మణ కుమారుని దీసికొని వచ్చినవారికి నపార పారితోషికము లీయఁబడును. కుముద్వతీ పురపాలకుఁడు వసుంధరుఁడు మూడవది ఘటదత్తుఁడను చిన్నవానిం దీసికొనివచ్చిన వానికి వేయి దీనారములు కట్నమీయ గలవాఁడను. ఇట్లు కమలాపురాధీశ్వరుఁడు విజయదేవ భూపాలుఁడు. ఈ మూడు పత్రికలం జదివికొని ఘటదత్తుడు సంతసించుచు, ఆహా! దైవము నాకిప్పుడింతుక నను కుఁడైనట్లు తోచుచున్నది. నాయందపత్యంతానుగ్రహమ్ముగ చిక్కఁజేసి నాగరుండు వసుంధరుఁడు నాకొక నభిలషించుచున్నాఁడు పోనిమ్ము. ఇదియు నాపకారమే. అయ్యో! ఇంద్రదత్త తండ్రి విజయదేవుఁడు కూఁతురు ప్రోత్సాహంబున నీ పత్రిక వ్రాసి యుండును. హా! సరోజినీ? అట్టి సంతోషము నీవుండగఁ గలిగినది కాదు. నీ బుద్ధి కౌశల్యమున నాయింతి స్వాంతము నన్ను గురించి కంతుసంతప్త మగునట్లు చేసితివి గదా? అని దుఃఖించుచు నోరా! కీర్తిసేనుఁడా నీ పగ పాముపగకన్న గొప్పదిగదా? నా నిమిత్తము మూఁడు గ్రామములు దానముఁ జేయుచుంటివి. బాపురే? నీ త్యాగము గొనియాడఁదగినదే గుణనికంబెను మామకంబెను నా నిమిత్త మెక్కువ కరుచు చేయుచుంటివి. అని దీరములాడుచు సుముఖునితో మిత్రమా! ఇప్పుడు నా నిమిత్తము మువ్వురు వార్తనంపిరి. ముందెవ్వరికిఁ బోవుదము?

ఎవ్వరి పని చక్కఁబెట్టి వచ్చెదము! ఒక వేళ మన సరోజిని తల్లియొద్ద కరిగిన దేమో! అది యుం జూడవచ్చును. తొలుతఁ గిరిసేనుని యభిలాషయే తీర్చి వత్తుమని పలుకుచు నా నగరమున కభిముఖముగాఁ గొన్ని పయనములు సాగించెను.

ఒకనాఁడొక యగ్రహారమునఁ బసఁజేసి బ్రాహ్మణులమని చెప్పి యొక విప్రగృహంబున భుజింపుచుండిరి. వారింటికి నాఁడు మఱికొందఱు బ్రాహ్మణులు వచ్చిరి. తరుచు భోజన సమయమున బ్రాహ్మణులు త్రిలోక వృత్తాంతములు ప్రసంగింతురను వాడుక యున్నది. సుముఖుం డాగేస్తుతో అయ్యా! ఈ భూసురులు మీ కెట్టి బంధువులు. వీరి కాపుర మెచ్చట యని ప్రస్తావనగా నడుగుటయు నతం డిట్లనియె.

వీరి కాపురము కాళిందీపురము. తత్పురాధీశ్వరుని యాస్థాన పండితులు. కీర్తిసేనుఁడను పేరుగల యా రాజు కృష్ణదేవరాయలువోలె బండితులపైనఁ జెవి కోసుకొనును. సంతతము పండిత గోష్ఠిఁ జేయుచుండును. అమ్మహారాజు దండయాత్ర వెడలి పోఁ బండితుల వెంటఁబెట్టుకొని తిరుగుచున్నాఁడు. ఈ యగ్రహారమునఁ బండిత వేదండకంఠీరవుం డనియు సూరిభైరవుం డనియు బిరుదములుగల యిరువురు విద్వాంసులు గలరు. వారికిని వారి యాస్థాన పండితులకును రేపిందుఁ బ్రసంగము జరుగును. గెలిచిన వారికి గొప్ప పారితోషిక మిత్తునని రాజుగారు చెప్పుచున్నారు. వీరి ప్రసంగమునకు మాధ్యస్థుఁ డెవ్వఁడును దగినవాడు దొరకలేదు. రాజుగారే యుందురని చెప్పుచున్నారు. అని యా కథ యంతయుఁ జెప్పుటయు సుముఖుం డిట్లనియె.

అయ్యో! అమ్మహారాజు దండయాత్ర వెడలెనని చెప్పితిరి. ఎవ్వరి మీఁదికో తెలియలేదు. వినిపింతురే యని యడిగిన నయ్యజమానుం డాస్థాన పండితుల నడిగెను. వారు ఘటదత్తుఁడను దొంగ మా పురమువచ్చి వేశ్యామందిరములోఁ బ్రవేశించి విత్తమంతయుఁ దస్కరించెను. వానిం బట్టికొనుటకుఁ బెక్కుసేనలం బంపెను. ఆ వీరుఁడు వారినందరను గాందిశీకులఁ గావించెను. మొన్నను పదివేల మందిని యొక్కరుఁడు పారఁదోలెనఁట. ఆ వార్తవిని మా భూభర్త స్వయముగా వానిం బట్టుకొనుటకు బయలుదేరెను. అని యా వృత్తాంతమును జెప్పిరి.

ఆ యింటి యజమానుఁడు అవును. ఘటదత్తుని పేరు వాడుకగానే వినుచున్నారము. వానికొఱకుఁ బెక్కండ్రు తిరుగుచున్నారని యుత్తరము జెప్పెను. రాజుగా రొక్కనికై యింత ప్రయత్నము చేయుట యాశ్చర్యమే. పండిత ప్రియుం డగుటచే దీర్ఘక్రోధుం డగుట కూడదని సుముఖుడు పలికెను. ఈ రీతి భుజించినంత సేపు నా కథయే చెప్పుకొనుచుండిరి. భోజనానంతరమున సుముఖుండు మధ్యవర్తి [illegible]తండు తగినవాఁడే. ఈయన పేరు కవికంఠ కౌశేయకుఁడు మీ [illegible]డని యుపదేశించెను.

ఆ మాట విని యాస్థాన పండితులు అయ్యా! తమ కాపురమెందని యడిగిన ఘటదత్తుడు కాశీపురమని యుత్తరముఁ జెప్పెను మీరు వారికి మధ్యస్థులై యుండఁగలరా? ఏమి విద్యలం జది తిరని యడుటయు నేటో కొంచెము పాండిత్యము కలిగియున్నది. అవసరమైన నప్పని కంగీకరింతునని చెప్పెను.

వారు పోయి రాజుగారితో నా మాటలు చెప్పిరి. అతండప్పుడే యా పండితుని దీసికొని రమ్మని దూతలం బంపెను. పండిత వేషములు వైచికొని యా యిరువురు రాజునొద్ద కరిగిరి. వారి రూపములు దేజములు చూచి కీర్తిసేనుఁడు మిక్కిలి వెరగుఁపడుచు మీలోఁ బెద్ద పండితుఁడెవ్వడని యడిగిన వారేమియు నుత్తరము జెప్పక యూరకొనిరి.

మీకు మాటలు రావా యేమి? మా పండితులు మిమ్ము గురించి పెద్దగా స్తుతి జేసిరి. మీలో మధ్యవర్తిగానుండుసన్న పండితుడెవ్వడు? చెప్పుడని యడిగిన ఘటదత్తుడు నేను నేను అని యుత్తరము జెప్పుచు అయ్యా! తమరింవాక నిట్లడిగిన సమాధానము జెప్పియే యుందుము. మాటలురాక మానివేయ లేదు. మీ ప్రశ్న సమంజసముగా లేదు అని యూరకొంటిమి. మా యిరువురిలో నేను గొప్పవాడనని చెప్పుకొనినచో రెండవవాని కవమానము కలుగును. ఆత్మస్తుతి దోషము పట్టును. అని యుక్తియుక్తముగా నుపన్యసించి యా వాక్యమునకు నూరు దోషములు పట్టినవని తెలియజేసెను. అతని యుపన్యాసము విని రాజు సంతోషాశ్చర్యములతో దమ పండితుల నామాటల బూర్వపక్షము జేయుమని నియోగించెను. వారు దమకు దోచిన యుక్తులచే బూర్వపక్షము జేసిరి. వాని నూరు విధముల ఖండించి తన వాదమును స్థిరపరచుచు దనకు బదునాలుగు విద్యలలోగల పాండిత్యము దెలియ జేసెను. అప్పుడా యాస్థాన పండితులు మెడకు వస్త్రములు చుట్టుకొని యతని పాదములం బడి మహాత్మా! నీవు సరస్వతి యవతారావతారమవు. మేముకాదు. భూలోకములో నేపండితుడును. నీతో బ్రసంగింపలేడు. వ్యాసుడో శంకరుడో నీతో వాదింప దగినవారని స్తుతించిరి.

కీర్తిసేనుడు తత్ప్రసంగమును వారి మాటలను విని సర్వేశ్వర మొందుచున్నప్పుడా యగ్రహారములోనున్న పండిత పంచసింహాని సూరిపురవుని రప్పించి కవికంఠ కౌశికునితో బ్రసంగించుమని యానతిచ్చెను అప్పుడా విద్వత్ప్రవరు లిద్దరు ప్రత్యేకము ప్రత్యేకము కవికంఠకౌశికునితో బ్రసంగించిరి. వారి కొక్కొక్క విద్యయందే పాండిత్యము కలిగియున్నది. ఘటదత్తునకు బదునాలుగు విద్యలయందు నసమానమైన ప్రజ్ఞ కలిగియున్నది అట్టివానితో వారెంతసేపు వాదము సేయగలరు. నాలుగైదు ప్రశ్నలడిగియే మాటల గాడనిపించి పాదాక్రాంతుల గావించెను.

ఆ ప్రసంగమంతయు శ్రద్ధతో విని కీర్తిసేను డపరిమిత కౌతుకము నొందుచు ఘటదత్తుం గౌగలించుకొని ఆహా! నేను మిక్కిలి పుణ్యము జేసికొనుటచే నేడు

నీవంటి పండితుని దర్శనము జేయగలిగితిని. నా ఉత్సాహము తీరినది. చాల సంతోషించితిని. నీ యభీష్ట మెద్దియో చెప్పుము. నీ కోరిక దీర్చి కృతకృత్యుడ నయ్యెదనని యత్యంతాసక్తితో ప్రార్థించిన సంతసించుచు ఘటదత్తు డిట్లనియె.

దేవా! నీ త్యాగము వెనుక నే పెద్దగా వింటిని. ఒక దొంగంబట్టికొనిన వానికి మూడు గ్రామములిత్తునని ప్రకటించితివి. ఇంతకన్న నుదారభావ మేదియైనం గలదా? ఇట్టి వదాన్యుడవు. నీవు సంతసించుటకంటె కామ్య మేమియున్నది? అయినను గోరుమంటివి కావున జెప్పుచుంటిని. నీవా ఘటదత్తునను చోరువిషయమై చేయుచున్న ప్రయత్నము మరలింపవలయు నిదియే నా కోరిక. ఊరక సేకలం వాని పరము చేయుచున్నావు. వాడు నీకు వశముగువాడు కాదు. నీ హితము కోరియే యీ కోరిక కోరితినని మిక్కిలి చాతుర్యముగా బలికిన విని యా రాజు తెల తెల్ల బోవుచు నిట్లనియె.

ఓహో! నీ కోరిక కడు చిత్రముగా నున్నది. ఆ ఘటదత్తుని నెరుగుదువా యేమి? వాడు చేసినపని సామాన్యమా? నా పాలనములోని యొకయాడుదాని సర్వస్వమును గ్రుచ్చిలించిన గ్రుచ్చును శిక్షింపక యుపేక్షింప పాడియా? వాని నిమిత్తమే నా పంతయాత్ర. వాని యందిట్టిదయ కలుగుటకు వానితో నీకుగల సంబంధ మెట్టిదో చెప్పుమని యడిగిన దేవా! నాకు వానియందేమియు దయలేదు. మీ సేన లన్నియు వ్యర్థముగా నాశన మగుచున్నవని చెప్పితిని. వానిని మీరు బట్టుకొనలేరు. మీరు వెనుకకు మరలుటయే శ్రేయమని నొక్కి వక్కాణించెను.

కాదు కాదు నీకేదియో విహితము గలదు. నీవు వాని నెరింగి యుందువు. లేకున్న నీ కోరిక నూని మఱియొక కోరిక కోరుము. దీనివలన నీకేమి లాభము యడిగిన నితండు దేవా! నేను పదిసారులు చెప్పినను గ్రహింప లేకున్నారు. నాకేదియు గోరిక లేదు. మీకు మంచి యగుటయే నా కోరిక. అని పలుకుచు నానరనాథు ననేక ప్రకారముల వేడి తుదకు తానే ఘటదత్తుడనని తెలియజేసెను.

ఆ మాట విని యా రాజు మరియు నద్భుతము నొందుచు ఏమీ? నీవు ఘటదత్తుడవా? అట్లయిన నిట్టి పాండిత్యము నిట్టి పరాక్రమము గలిగియు వార కాంత ధన మంతయు నేమిటికి దోచుకొనిపోయితివి. ప్రాజ్ఞుండవగు నీ వ్వీ పాపకృత్య ములు చేయవచ్చునా? యని యడిగిన నతం డేమియు నుత్తరము జెప్పలేదు. అప్పుడు సుమంతుం డందు దేవా? ఈతని చరిత్రము కడు విచిత్రమైనది వినుండు. పరస్త్రీపర ద్రవ్యములయం దిట్టి విరక్తు డెందును లేడు. వీనికిట్టి యపఖ్యాతి కలుగుటకు భార్య [illegible]. అని యతని వృత్తాంత మంతయుం జెప్పిన విని యా [illegible] నిట్లనియె.

ఓహో! నీ వృత్తాంతము దెలియక నిన్ను ఖేదపెట్టిన నా తప్పు

మన్నింపవలయును. వసుంధరుని మామ కుముద్వంతుండు నాకుఁ బినతండ్రి కుమారుండు. వసుంధరుని పాండిత్యప్రకర్షము మేము విని యుంటిమి. అతండు లోకప్రసిద్ధుండు, రామలింగ కవికుమారుఁడు వానిశిష్యుఁడఁవు. నీ వంతకంటె సభికుండ వైతివి. నీకుఁ గొన్ని యగ్రహారములీయఁ దలచికొంటి. నాయొద్దఁ బండితుఁడవుగా నుండుమని కోరికొనియెను.

అని వినిపించి యయ్యతి పంచాననుండు తరువాత చరిత్ర మవ్వల నున్న యుపకరియం దిట్లు చెప్పఁదొడంగెను.

తొంబది యొకటవ మజిలీ

మంజరికా ! ఈ సరోజిని కౌముది పోలికగా నున్నది చూచితివా ? ఈ చిన్నది యింద్రదత్త కేమి కావలయును ? ఒకవేళ నా బాలిక బ్రతికి యిక్కడికి రాలేదుగదయని పాటలిక చెప్పిన విని మంజరిక అవును నాకును సందియము కలుగుచున్నది. నడక యచ్చుగ నట్లే యున్నది. ఇప్పుడు రాజపుత్రిక యొద్దనే ముచ్చటింపుచున్నది. దాపునకుఁ బోయి యాకర్ణింతము రమ్ము. యని పలుకుచు మంజరికయుఁ బాటలికయు మాటునఁ గూర్చుండి వారి మాటలు వినుచుండిరి. అప్పుడు సరోజిని రాజపుత్రికతో నిట్లు చెప్పదుండెను.

దేవీ ! సేవించకయు నసత్యము లాడుదానఁ గాను. ఘటదత్తుఁడు తపసంశజాతుఁడు. వసుంధరుఁడను రాజునొద్దఁగొన్ని నాళ్ళుమంత్రి యైయుండి యాతని కేదియో కోపమునచ్చిన నందు నిలువక దేశాటనముఁ జేయుచు మహారణ్యమధ్యమునఁ బసియుండి యొకనాఁడు దొంగలచే రక్షింపఁబడెను. వాండ్రు తమవృత్తిఁ గైకొనమని నిర్బంధించిరి. ఇష్టము లేకున్నను వారితోఁ గొన్ని దినములు తిరిగెను. చంద్రవతి యను వేశ్య నన్నుఁ బెంచికొన్నది. నీకిదివరకే చెప్పితినిగదా ? నన్ను వేశ్యావృత్తికై బోధించినది. నే నంగీకరింపక యెదురాడుచుంటిని. ఘటదత్తునకు [illegible] వైచి యొసలుపుచు దొంగలు మాయింటికిఁ దీసికొనివచ్చిరి. [illegible] నన్నుఁ బెట్టకా నిర్బంధించి [illegible] బోధించి [illegible] దుఃఖించుచు [illegible] నా చిత్తవృత్తి వెల్లింగించితిని.

అతండు నన్నుఁ [illegible] దలంచి మన్నించెను. [illegible] తోపలికిపచ్చి [illegible] నన్ను బట్టికొని యొకదెత్తు కొనిపోయెను. [illegible] కాంతారమున నన్ను [illegible] చేయుచుండ నతండు వారిసంభరం [illegible] పెక్కులేల ? [illegible] పరాక్రమము చూచి తీరవలయును అని అతని [illegible] కథయుం జెప్పి రాజపుత్రీ ! మా చరిత్ర యింతయున్నది. సామాన్యముగా [illegible] యనియు నన్ను [illegible] దలంపక మానరు. సత్యము చూచిన [illegible] బలశాలియు గుణశాలియు [illegible] లేరు. అతఁడే నీకుఁ దగినవాఁడు. నీవు వానిఁ [illegible] నీవిషయమై చింతింపవలసిన పనిలేదని చాలసే పుపన్యసించినది.

ఆ యుపన్యాసము విని మంజరికయు, పాటలికయు, సురములమీఁద జేతులు వైచుకొని అమ్మయ్యో! మునుపటి దిక్కునకే వచ్చెనా. ఈ రాజపుత్రిక వాని వలచి నవసి తోఁచుచున్నది. అతండు రాజపుత్రుఁడని తెలిసిన మిక్కిలి సంతసింపఁ గలదు. చెప్పుదమా? చెప్పినచో మన ద్రోహము బయల్పడ గలదు. మన కంత యవసర మేల వచ్చినది? చెప్పరాదు. ఈ చిన్నదియు గౌముది[illegible] అయ్యారే? దైవఘటనము. ఇద్దరి నొక చోటికే చేరఁదీసెనుగదా? అని యిరువురు ముచ్చటించుకొనిరి.

అప్పుడు పాటలిక యోసీ! మంజరీ! ఈ వృత్తాంతము చెప్పవలయునని నా నాలుక గులగుల లాడుచున్నది. కడుపులో నిలుచునట్లు లేదు. దీని కింద్రదత్తకేమి లోపమున్నది? చెప్పుదును. అని యడిగిన వద్దు వద్దు అని వారించినది. అయ్యో! మనము వచ్చుచున్నట్లు రాజపుత్రికతో నావార్త చెప్పవలదని యెంతయు వినను నిలుపకున్నది. నే నేమి చేయుదును? ఎట్లు చెప్పవలయునో యుపాయము బోధింపు మనుటయు మంజరిక యిట్లనియె.

ఈ కథఁ జెప్పిన మనకు శిరచ్ఛేదము కాదా? మనము కావించిన పని సామాన్యమా! ఇరువురి శిశువులం జంప బూనితిమి. వారి జీవితములు దృఢమైనవి. కావునఁ జావరైరి. పైన దైవము లేదా? మన ప్రయత్నములు వ్యర్థలు. వృథలు. మన కించుకయు స్వతంత్రము లేదు. నాకీ ద్రోహకృత్యములు మొదటినుండియు నిష్టము లేదు. నీవును మా తల్లియు నంతఁ జేసిరి. మన చేసిన మోసము మనలనే కొట్టినది. స్థానభ్రష్టుల మైతిమిగదా? నిజ మెఱింగిన నీవుమాత్ర మిందుండ నిత్తురా? తిరిపె మెత్తుకొని తిరగవలసి వచ్చును. కావున మౌనము వహించి యుండుమని యెంతయో బోధించినది గాని స్త్రీ చాపల్యంబునం జేసి యోర్వనోపక పాటలిక యింద్రదత్తతో రహస్యముగా నిట్లనియె

రాజపుత్రీ! ఘటవత్తుని గురించి నీ పూర్వక విశేషంబు చిన్నవారు నడుగుచుండ వినుచుంటి. నా నెఱింగిన విషయ మితరులు పెరొక తెరవున కల్పించు కొనుచుండ నిజము చెప్పువరకు నెవ్వరికిం దోఁచదుగదా! అతని వృత్తాంతము నాకు సాంతముగాఁ దెలియును. వినుము అతండు కృష్ణదేవరాయల దౌహిత్రుండు వసుంధరుని కుమారుండు. అతండు పుట్టినప్పుడు దాది కపటమునఁ జేసి కందకములోఁ బారవేయఁ దీసికొని పోవుచుండ శారదయను బ్రాహ్మణపత్ని వానిం గైకొని పెంచుకొన్నది. అపకృత్య కడు గూఢమైనది. ఆ దాదివలన నాకుఁ [illegible] దెలిసినది. అతండును [illegible]నోపంత మించుకయు నెఱుంగఁడు. ఈ సరోజినియుఁ గౌముది పుత్రిక. ఈ [illegible] దాసి కపటకృత్యమునఁనే జరిగినది [illegible] [illegible] సంతోషించు[illegible] లిల్లోలములనో[illegible] [illegible] [illegible] సత్యమేయైనచో నావంటి ధన్యురాలు భువనములో లేదుగదా. ఎట్టిదా

మరియుఁ జెప్పెను. ఈతండు పుత్రుఁడని వసుంధరుఁడెరుఁగడు కాబోలు ! బాపురే ! ఎట్టివింత వినంబడినది. ఈ సరోజిని నిక్కముగాఁ దోషట్టువనియతం డెరుఁగడు. సరోజినికిం దెలియదు. ఈ పూర్వోదంత మంత్రియు మీకెట్లు తెల్లమైనది. అందులకే సరోజిని యిట్టిబుద్ధిశాలినియైనది. అని యడిగిన మాటయే యడుగుచు విన్న మాటయే వినుచుఁ బెద్దతడవు దానితో సంభాషించినది.

అట్టి సమయమున విజయదేవుఁ డా ఇంద్రదత్త యంతఃపురమునకు వచ్చి భార్యనుగూడరప్పించి సంతోషం బభినయించుచు మన ఇంద్రదత్త వరించిన ఘటదత్తుఁడు టెంగయని మన మదివర కనుమానపడి యెంచుచుంటిమి. అతండు బ్రాహ్మణుఁడట. భూలోకములో నతనివంటి పండితుఁడును పరాక్రమవంతుండును లేఁడట. మున్ను మన కతఁడు తస్కరుఁడని తెలియపరచిన కీర్తిసేనుఁడే క్రమ్మర నిప్పుడా వార్తఁ దెలియఁ జేసెను. వానికిఁ దన రాజ్యములో సగ మిచ్చివేసితినని తెలియఁ జేయుచున్నాఁడు. సుముఖుఁ డనువాఁడు మంత్రిత్వాధికారమిచ్చెనఁట. వాని కిప్పుడింత మేలవచ్చినది. నా రాజ్యమున కే యధికారిం జేయుచున్నానని తెలియఁ జేసెదను. సత్వరముగా రమ్మని యుత్తరము వ్రాయుచున్నానని తన యభిప్రాయము తెలియఁ బరచుటయు నెక్కుడు మురిపెముఁ జెందుచు నా రాజపుత్రి తండ్రి కిట్లనియె. తండ్రీ ! నీవు నీ యల్లుఁడు బ్రాహ్మణుఁడని వినినంతనే సంతసించుచుంటివి. అతని యథార్థ చరిత్రము వినిన నెంత యానందింతువో ! వినుము. ఆ వీరుఁడు కృష్ణదేవరాయల దౌహిత్రుండు తెనాలిరామలింగకవి పౌత్రుండు. వసుంధరుని పుత్రుండు. మనము భోగముదాన యని వినిన సరోజిని నిజముగా వాని చెల్లెలే. కుసుమద్వంతుని దౌహిత్రి [illegible] గ్రహచార దోషంబునఁ దల్లిదండ్రులనుఁ బాసి యిడుమలం గుడుచుచున్నారు. సరోజిని సౌందర్యమునను బుద్ధికౌశల్యమునను ననన్య సామాన్యమై యున్నది. ఆమె రాజపుత్రికయగుట కేమియు సందియములేదు. అని పాటలిక [illegible] కథ [illegible] వినిపించినది. మన భాగ్యమేమని [illegible] మహాత్ములతో సంబంధము [illegible] కొంటిమి. అని పలుకుచున్నప్పుడే [illegible] తీసికొని రమ్మనియు [illegible] దూతలం గొత్తి [illegible] పంపెను.

సరోజినియు మాటునుండి వారి మాటలువిని యచ్చెరువు [illegible] నీవు [illegible] వృత్తాంత మెట్లు తెలిసికొంటివి. నీకుఁ జెప్పిన దాది యెవ్వతెయ ? నీవును దానికిని నెట్టి సంబంధము కలిగియున్నది. అని వితర్క పూర్వకముగా నడిగిన నడిగిన నా చిన్నదానికి నమ్మకముఁ గలుగునట్లు చెప్పినది. సరోజిని యప్పుడే [illegible] ప్రత్యక్షముఁ గావించినది. [illegible] సంతోషము కలిగినది. [illegible] సరోజిని [illegible] నీవు నా కాడుబిడ్డ వైతివి. నీ కథ యెఱుఁగక నిన్నుఁ బాలనాడిన నా తప్పు మన్నింప వలయునని ప్రార్థించినది.

అట్లు వారు పరమసంతోషముతో నేపారుచుండ రెండు దినంబులకు రాజదూతలవలన సరోజినియందున్నదని విని ఘటదత్తుండును సుముఖుండును కీర్తిసేనుఁడును వారివారి వారమును గమలాపురంబునకరుదెంచిరి. విజయదేవ భూపాలుండు వారలంపరకుఁ బ్రత్యుత్థానాది సత్కారములఁ గావించి మిక్కిలి గౌరవింపుచు నానందింపఁ జేసెను.

అప్పుడు ఘటదత్తుఁడు సరోజినిం జూచు నుత్సుకముతో నంతఃపురమున కరిగెను. సరోజినియు నతని రాక విని యెదురు వచ్చి పాదములంబడి నమస్కరించుచు నశ్రుజల పూర్ణనయనయై డగ్గుత్తికతో వియోగ దుఃఖమును దెలిపెను.

ఘటదత్తుండును గ్రుచ్చియెత్తి చెల్లీ! నీ నిమిత్త మీదేశ మంతయుఁ దిరుగుచున్నాను. క్రూరసత్వంబుల కాహారమైతివని వగచితిని. నిన్ను మెండియుం జూతునని తలంచికొనలేదు. అని తాను పడిన యిడుమలన్నియుం జెప్పుకొనియెను. ఆ చిన్నదియుఁ దనకథ యెఱింగించి మొగంబున సంతోష మభినయించుచుఁ దండ్రీ! ప్రీతులకు బాహ్యోపాధులు కారణములు కావుసుమీ! అనిర్వాచ్యమైన హేతువేదియో పదార్థములను గూర్చుచుండును. నీకు నా యందింత యక్కటిక మేల కలిగినదో యూహింపవలయునని పలుకుచుండగ మంజరిక యేమిటికో యక్కడికి వచ్చినది.

దానిం జూచి గురుతుపట్టి ఘటదత్తుఁడు ఓసీ! నీవు మంజరికవు కావా? కళావతీసఖురాల విందేమిటికి వచ్చితివని యడిగిన ఘటదత్తుం జూచి యించుక వెరచుచు దేవా! మే మిప్పుడక్కడ పనిమానితిమి. కాశీకింబోయి వచ్చుచు నీ దివాణము నాశ్రయించితిమి. కూలివాండ్రకొకతావు నిత్యమా? యని విని పలికిన సరోజిని అన్నా వీరిని నీ వెరుంగుదువా? వీ రిందుమతీదేవి పరిచారికల మని చెప్పిరే? కళావతి నెట్లెరుగుదురని యడిగిన గళావతీ పరిచారిక లనియే చెప్పెను.

ఆ మాట దానిని ముద్దలకించినది. అదియొక మాటకు వేరొకమాట చెప్పినది. అంతకుముందే వారియం దనుమానముఁ జెందియున్న సరోజిని యప్పు డాపని వీరే చేసినవారని ధ్రువపరచినది.

తరువాత సరోజిని తమకథ యంతయు ఘటదత్తున కెఱింగించి నీవు కళావతి కుమారుఁడవట. నేను గౌముది పుత్రికనఁట. వసుంధరుఁడే మన తండ్రియట. ఈ వృత్తాంత మీ దాదులు చెప్పియున్నారు. ఈ కపటక్రియలు చేసినదియు వీరేసుఁడీ యని చెప్పి వాని నానంద సాగరమున దీర్థమాడించిరి.

విజయదేవభూపాలుండును ఘటదత్తుఁడు వసుంధరుని కుమారుఁడని కీర్తిసేనున కెఱింగించి తనకూతు రింద్రదత్త యతని వరించిన కథయుంజెప్పి యతనికి సంతసము గలుగఁ జేయుచు నతని యనుమతి నా చరిత్ర యంతయుఁ బత్రికలపై వ్రాయించి దూతలకిచ్చి వివాహశుభలేఖలతోఁ గూడ వసుంధరునొద్ద కనిపెను.

వసుంధరునివార్ల కళావతి మంజరికయుఁ జాటలికయుఁ బారిపోయినను

వార్త విని యంతఃపుర పరిచారికలనెల్ల రప్పించి తర్కించి యీ పత్రిక వ్రాసి రాజుగారి శయ్యపై నిడినవా రెవ్వరో చెప్పుడని యడిగిన వారందరు గమిగూడి దేవీ! మాకి తెరంగేమియు దెలియదు. పాటలిక కూతురు మాధవిక కంఠమం దెలియునని యేకవాక్యముగాఁ జెప్పిరి. అప్పుడు మాధవికను జేయవలసినంత తర్జనముఁ జేసి యడుగుటయు నది వెరచుచు మంజరికయు దన తల్లియు దొంగిలిన కానుకలు సమ ముగా బంచికొను తలంపుతో నిదుపురకుఁ బుట్టిన బిడ్డఁ దీసికొని పోయిరనియు ఘటవత్సుఁడు కళాపతి కుమారుఁ డనియు గళా లయ యంతఃపురంబున మంజరిక యట్టిచీటిని వ్రాసి పుష్పశయ్య క్రింద నిడినదనియు జరిగినకథ యంతయుఁ బూసఁ గ్రుచ్చి నట్లు వక్కాణించినది.

ఆ కథ విని వసుంధరుఁడు సంతోషశోక సంభ్రమములతో నప్పుడే వారిం బిలిపించి యా బాలిక వృత్తాంతమును గురించి యడుగుటయు నొక కుమ్మరిది వీథిలో నా పిల్ల నాకుఁ దొరికినది నేను నెలదినములు పెంచి సంతతి శూన్యురాలగు నా మేనత్త కూతునకిచ్చితిని. దాని కాపుర ప జ్జయినీపురము. అదియు మూఁడేండ్లు గారాబముగఁ బెంచి స్వర్గస్థురాలై నసట. తరువాత దాని బంధువు లెవ్వరో తీసికొని పోయిరని చెప్పినది.

అప్పటికి నా యుజ్జయినీపురమున కరిగి యా కులాల కులస్థులనెల్ల రప్పించి యా చిన్నదానివార్త నడిగినఁ బెంపుడుతల్లి చచ్చిన వెనుక నా పిల్లను తంతువాయ కులస్థుల కెవ్వరికో పెంచుకొన నిచ్చినట్లు తెల్లమైనది.

వారికులశీల నామంబులఁ దెలిసికొని యక్కడికిఁ బోయి యడిగిన జీవరకుఁ గాళిందీపురమునఁ జంద్రవతియను వేశ్యతీసికొనిపోయి పెంచుకొన్నదని తెలియవచ్చి నది. వసుంధరుఁడు తన యిద్దరి భార్యలతో నా పురమున కరిగి యా చంద్రవతి యింటికిఁబోయి నీవు పెంచుకొనిన కూఁతురేమైనదని యడిగిన నది గోలుగోలున యేడ్చుచు ఘటవత్సుఁడను చోరుఁడు నా యింటికి విటవేషముతో వచ్చి నా యిల్లంతయు బంగారముగాజేసి నా కూఁతుం దీసికొని పోయెనని చెప్పినది.

ఆ మాటవిని యతండు మిక్కిలి పరితపించుచు నా పురనాథుండు కీర్తిసేనుండు తనకుఁ బంధువుడగుట నతనికోటకుం బోయి విమర్శింప ఘటవత్సుఁ బట్టుకొను తలంపుతో నా దేశమునకుఁ బోయెనని చెప్పిరి. ఘటవత్సుండు సరోజిని తన చెల్లెలని యెఱుఁగక దానిం దీసికొనిపోయెనని మది విచారించుచు వసుంధరుఁడు వారినిమిత్తమె తిరుగుచుండ విజయదేవ భూపాలునిచేఁ బంపఁబడిన దూత లతనిని వెదకికొనుచు మార్గమధ్యంబునం గలసికొని యా పత్రికలిచ్చిరి.

ఆ పత్రికలం జదివికొని వసుంధరుఁడు పరమానందభరిత హృదయుండై తన భార్యలకుం జూపుచు వారు పడిన యిడుములకు వగచుచు వారి సుగుణములకు మెచ్చికొనుచు వారి కౌశల్యమునకు నానందించుచుఁ గతిపయ ప్రయాణములఁ గవిలా

పురమునఁ గరుదెంచెను. వారిరాక విని జయదేవుఁ డెదురువోయి సపరివారముగాఁ దోడ్తెచ్చి యనేక సత్కారములం గావింపుచుఁ దమ ప్రాసాదమున విడియఁ జేసెను.

భార్యలు సంతానముతోఁ గూడఁ దొందరపడుచుండఁ గర్వాణివారి నంతఃపురమునకుఁ దీసికొని పోయినది. వసుంధరయు మును దోసట చని తన కెదురువచ్చి నమస్కరింపుచున్న ఘటదత్తుఁ గ్రుచ్చి యెత్తి పుత్రా! నీ వృత్తాంతముఁ దెలియక నీ సుగుణములు పరిశీలింపక చేతికి దొరికిన రత్నమును శిలయని పారవైచినట్లు నిన్ను విరసాది యతికష్టంబులఁ బెట్టితినిగదా! నీ పరాక్రమము నీ సౌశీల్యము లోకములు కొనియాడుచున్నవి నిన్నుఁ గని ధన్యుఁడ నైతిని యనేక ప్రకారముల నగ్గించెను.

తరువాత నతం డిరువుర తల్లులయొద్దకుఁ బోయి నమస్కరించుటయు వారు గ్రుచ్చియెత్తి గారవించిరి. శీలావతి యతఁడు పడిన యిడుమలం దలంచి శోకించుచుఁ దండ్రీ! నీవు మహారాజకుమారుండవయ్యుఁ బుట్టినవాఁడుం గోలె నించుకయు సుఖపడక యడవులపాలై కడు నిడుములం గుడిచితివిగదా! నీవు దొంగవని పట్టుకొని సంకెలలు వైచినప్పుడు నీ వెంత చింతించితివో పట్టీ! నిన్నుఁ గనియు నీ ముద్దుముచ్చటలు చూచుభాగ్యము నాకు లేకపోయెంగదా యని కన్నీరు మున్నీరుగాఁ జింతించుచున్న తల్లి నూరడించుచు నతండు తన ముద్దుచెల్లెలు చేసిన పనులన్నియుఁ జెప్పుచు వారికి సంతోషముఁ గలుగఁజేసెను.

సరోజినియు నిద్దరితల్లులచేఁ గారవింపఁబడియున్న తన్నుఁ గాపాడిన విషయము చెప్పుచు నతని సుగుణంబులఁ గొనియాడినది. ఆ లోపలనే మంజరికయుఁ జాటలికయు వారిరాక విని యెక్కడికో పారిపోయిరి సావధానముగా గూర్చుండి ఘటదత్తుఁడు సరోజినియుఁ దల్లిదండ్రు లడుగుచుండఁ దాము పడిన యిడుమ లన్నియుం జెప్పుచు వారికి దుఃఖమును సంతోషమును విస్మయమును గలుగఁ జేసిరి.

అంతట విజయదేవభూపాలుండు ఘటదత్తుని సుగుణ విశేషము లగ్గించుచు వసుంధరయని యనుమతి వడసి బంధువుల నందరి రప్పించి శుభముహూర్త మందింద్రదత్తాఘటదత్తులకు దేవ వైభవములతో వివాహముఁ గావించెను.

వసుంధరయుఁడా వివాహపరివారము నంతయుఁ దమపురంబునకుఁ దీసికొని పోయి భూమి యంతయు మోగినట్లు సరోజినిని సుముఖునికి పెండ్లిఁగావించెను. ఘటదత్తుఁడు చంద్రవతికి ముచ్చిలింపఁబడిన ధన మంతయు నిప్పించి సంతోష పెట్టెను. తన్నుఁ బెంచినఁ దల్లిదండ్రులు శారదయు భర్తయుఁగన్న వారికన్న నెక్కుడు గారాబముగాఁ జూచుచుండ వారియెడ గృతజ్ఞుండై పితృభక్తిగలిగి యుత్తమగుణవంతులలో మొదటివాఁడుగా నెన్నుకొనఁ బడుచుండెను.

మనుమని చరిత్ర మంతయును విని కృష్ణదేవరాయలును రామలింగకవియు సపరివారముగా సౌగంధిక నగరమున కరుదెంచి వసుంధర మన్నించుచుఁ దమకు నమస్కరించుచున్న ఘటదత్తుం గ్రుచ్చి యెత్తి మిక్కిలి గారవించిరి. అప్పుడు రామ

లింగకవి వత్సా! నీ వృత్తాంతమంతయు వింటిని. బ్రాహ్మ్యక్షాత్ర తేజంబులు రెండును నీయందు పొలఁపొందుచున్నవి. నీ పరాక్రమమునకు క్షత్రియులును బాండిత్యమునకు విద్వాంసులును బొగడుచున్నారు. నీ కతంబున మా వంశంబు పవిత్రమైనది. అని కొనియాడుచుఁ గొన్ని గాత్రములయందుఁ బరీక్షించెను.

ఘటదత్తుఁడు యుక్తియుక్తముగా గంభీరవాగ్గుంభనలచే నుపన్యసించి రామలింగకవికి విస్మయముఁ గలుగఁజేసెను. కృష్ణదేవరాయలును బరమానంద భరితుండయ్యెను. అప్పుడు మంజరికయుఁ బాటలికము గావించిన ప్రకారకృత్యములవలన వీరికి యిక్కట్టు గలిగినదని విని రాయలు మిక్కిలి యాగ్రహించుచు వారింబట్టికొనికట్టి తీసుకొని రావలయునని కింకరుల కాజ్ఞాపించుటయు రామలింగకవి వారించుచు నది కేవలము వారి దోషముకాదు అందు మనవారును గలిసియుందురు. విమర్శింపం బనిలేదు. దైవనియోగమున కొకరి నన నేమిటికి? పోనిండు. రత్నమునకు రాచినకొలఁది వన్నెఁ గలుగునట్లు వీరి దేశసంచారముమూలమున శిల్పప్రభావముల తెల్లమైనవని సమాధానముఁ జెప్పెను. రామలింగకవియు సరోజినియు సుక్తియుక్తులతో నొకనాఁడు సంభాషించిరి. సరోజినీయుక్తియే పైనగుటయు రామలింగకవి సంతసించుచు నన్నిగతులం జిన్నఁ జనమందారపల్లి యని పిలువవచ్చును. గణికాధర్మము తిరుపురయందును వర్తించినది గదాయని పరిహసించుటయుఁ బండితులే పంగ్వంధబధిరభావము వహింప వారియాఁడువారు గణికలగుటయబ్బురమా యని సమాధానముఁ జెప్పినది. ఈ రీతిఁ గొన్ని దినంబు లందుండి వనుమలతో ముచ్చటించుచు రామలింగకవియుఁ గృష్ణ దేవరాయలును దమపురమున కరిగిరి. ఇంద్రదత్తా ఘటదత్తులును, సరోజినీసుముఖులును సర్వసౌఖ్యములు చెందుచుఁ బెద్దకాలము భూలోకమును బాలించిరి.

గోపా! యాకథ నీ వడిగిన ప్రశ్నమునకు సమాధానమైనదాయని పలుకుచు మణిసిద్ధుండు వానితోఁగూడి యా యవసథమున సుఖముగా వసియించెను.

కాశీమజిలీకథలు

ఆఱవ భాగము

తొంబది రెండవ మజిలీ

యతీంద్రా! ఇన్నగరంబు విపణిమార్గంబు నే నరుగుచుండ గొంతెవట్ట గొందఱు బ్రాహ్మణులు కూర్చుండి భోజుండను నరేంద్రుని కథలు చెప్పుకొను చుండిరి. కొంచెముసేపు నేనందు నిలువంబడి వింటిని. అయ్యారే! ఎంత చోద్యముగా నున్నది. మీ రెప్పుడు సమ్మహారాజు చరిత్రమునాకుఁ జెప్పితిరికారేమి? నేడు సుదినము. అప్పుణ్యాత్ముని వృత్తాంత మెఱిగించి నన్నుఁ గృతార్థుం జేయుఁడని ప్రార్థించుటయు మణిసిద్ధుండు క్రమక్రమ ప్రవర్ధమానంబగు శిష్యుని వివేకమున కానందించుచు రత్న మహిమఁ దదుదంతమంతయుం దెలిసికొని యిట్లు చెప్ప దొడంగెను.

ముంజుని కథ

ధరణీతలంబున కలంకారభూతంబగు ధారారాజ్యంబును సింధుఁడను రాజు పాలించుచుండెను. అతని మంత్రి బుద్ధిసాగరుండు. బుద్ధిసాగరుండె సకల రాజతంత్రంబుల స్వతంత్రముగాఁ జక్కపెట్టుచు జేసితలపూవు వాడకుండఁగాపాడు చుండెను. అతనికిఁ బెద్దకాలమున సంతతి లేకపోయినది. బుద్ధిసాగరుండు వృద్ధ పండితుల రప్పించి వారితో వితర్కించి తదనుమతి నృపతిచే బృహస్పతిసవ మను సవనంబు యథావిధి నాచరింపఁ జేసెను.

అయ్యజ్ఞంబున ననంతమణి కనకవిశేషంబున శేషభూదేవదేవతానికరంబులఁ దృప్తి వరచిన యతని విఖ్యాతి యనంత నంతయుఁ బెద్దగా వ్యాపించినది. అయ్యిష్టి ఫలంబున నతని యభీష్టము వడువున సుకళాప్రస్ఫుతతేజుండగు భోజుండను కుమారుం బడయించెను. ఆ బాలుని యాకారచిహ్నములఁ బరిశీలించి కంతు వసంతజయంతాదులలో నెవ్వఁడో యిట్లవతరించెనని విద్వాంసులు కొనియాడుచుండిరి.

ఆ డింభకుండె దేడుల ప్రాయమువాఁడై యున్నతరి నిరతిశయ జరాబంధురుండగు సింధులుండు బుద్ధిసాగరుం జీరి యేకాంతముగా నిట్లనియె. సుమతీ! నీ మహాసహాయంబునఁ బ్రభూత జరాపరిభూతుండనయ్యునింతవఱకు నీ రాజ్యభారంబు వహించుచుంటిని. ఇప్పు డింద్రియ పటుత్వంబు బొత్తిగ సురిగినది. ఇక నీ రాజ్యము పాలింపనోప. మదీయసోదరుండు ముంజుండు రాజ్యలక్ష్మీ భారధారణ సమర్థుండై యున్నవాఁడు. అట్టివాని విడిచి పుత్రునకే రాజ్యమిత్తునేని లోకులు [illegible] మానరు. మఱియును రాజ్యలోభంబునం జేసి ముంజుండు విషాది [illegible] బాలుండగు భోజుని జంపింపక మానఁడు. గాన బుద్ధిశాలివి యు

రాజ్యనాశనముఁ గూడఁ గాగలదు. లోభము సకలపాపములకు నెలవు. లోభ పిశాచ మగు నరుఁడు తల్లిదండ్రులనైన వధించును. లోభమునఁ గోపమును గ్రోధమున ద్రోహమును గలుగుచుండును. కావున నిప్పుడు కర్తవ్య మేమియని యడిగిన బుద్ధిసాగరుం డిట్లనియె.

దేవా ! సకలకళావిశారదుండగు మీ సోదరుండు మీ యందు బద్ధాదరుండై యున్నాఁడు. ఇంతవరకు ధర్మబుద్ధియనియే పొగడ దెక్కెను. అట్టివాఁడు పాపకృత్యములఁ జేయ నొల్లడు రాజ్యభారం బాయనమీఁదనే యుంచుడు. నేనుఁ జూచుకొని కాచుచుండెద నని యుపదేశించెను. అతని యాలోచన సమీచీనమని ౨
తలంచి సింధులుండు తప్పుడు ముంజుని రప్పించి తమ్ముఁడా ? వీఁడు నీకుమారుఁడే సుమా ? వీనిం బెంచి పెద్దవానిం జేసి విద్యాబుద్ధులు చెప్పించి రాజ్యపట్టభద్రుఁ జేయుము. అంతదనుక పూజ్యంబగు నీ రాజ్యంబు నీవ పాలింపుము. ధర్మంబే మురకుమని పలుకుచు భోజకుమారునితోఁగూడి రాజ్యంబతని యాధీనముఁ గావించెను.

కాలక్రమంబున సింధులుండు స్వర్గస్థుండైనంత ముంజుండు సింహాసన మెక్కి తన కుమారుండు జయంతుడను వానితో భోజకుమారుం జూచి చదివింపుచు నన్నపోలిక ధర్మంబునఁ గొంతకాలము రాజ్యమును గావించెను. ౩

ఒక నాఁడా యొడయనియోలగంబునకు జ్యోతిశ్శాస్త్రపారంగతుండగు నొక పండితుఁ గురుదెంచి యాశీర్వాదపురస్సరముగా నరేంద్రా ! నాకు సమస్తవిద్యలు కంఠస్థములై యున్నవి. నీవు నన్నుఁ బరీక్షింపుము అన్నియుం జెప్పఁగలనని సావలేపముగాఁ బలికిన నాలించి ముంజుండు మందహాసముఁ గావించుచుఁ బాబుఁడా ! నేను జన్మించినది మొదలు నేటి తుదదనుక జరిగిన చర్యలన్ని మాఁ జెప్పితివేని నిన్ను సర్వజ్ఞుండవని యొప్పుకొనియెదనని బలికెను.

ఆ మాట విని దైవజ్ఞుండు కాలము గణించి యంకెల గుణించి లగ్నముఁ గట్టి యంశలం బట్టి యతని వృత్తాంతమంత గుంభనముగ గుప్పిస్తలు మొదలు యిచ్చెను. గూఢాభిప్రాయములుగు నైనను వశ్యమొనరించిన యా కాలజ్ఞుని పాండిత్యమునకు మెచ్చి ౪
సంతసించుచు ముంజుండు లేచి యెదురువోయి యతని హస్తంబులు పట్టుకొంగ మొనగి సవరత్నఖచిత సింహాసనమునఁగూర్చుండఁ బెట్టి యుల్లసిల్లి. ఆహా ! మిమ్ముఁ జూచి సామాన్యుండవని యుపేక్షఁ జేసితిని. నీ విద్య యనన్యసామాన్యమైయున్నది. నీవు త్రిలోక పూజనీయుండవని కొనియాడుచు నుచితశ్రవంబునుబోలు పదియర్వములని సంతోషపరచెను.

అట్టి సమయంబున బుద్ధిసాగరుండు దేవా ! భోజకుమారుఁడు జన్మించినప్పటి కన్ని గ్రహస్థితిం జూచి ఫలములు నడుపఁగూడదా ? యని పలికిన విని ముంజుండు సంతసించుచు జననకాలమును జెప్పించి చూపించెను. దైవజ్ఞుండా పత్రికం జూచి యా

రాజపుత్రు నటకు రప్పింపుమని కోరిన నతండు పరిజనుల నంపి విద్యామందిరము నుండి భోజు నచ్చటికిఁ బిలిపించెను.

భూమి కరుదెంచిన మహేంద్రుఁడో యన రూపుఁ గైకొనిన మన్మథునిచందమున మూర్తీభవించిన సౌభాగ్యంబుకరణిఁ బ్రకాశించుచు భోజకుమారుఁ డా సభామంటపి కరుదెంచి రాజకుమారవర్గంబు సిగ్గుపడి చూచుచుండ రెండవ తండ్రివలె నొప్పుచున్న ముంజుని పాదంబులకు నమస్కరించుచు నుచితాసనాసీనుం డయ్యె నట్టి యెడ నా బ్రాహ్మణుఁడు తల్లక్షణంబు లన్నియు పరీక్షించి దేవా! ఈ కుమారుని భాగ్యోదయ మెఱింగింప విరించియుం జాలఁడననా బోటి కుక్షింభరి యేమి చెప్పఁ గలఁడు? అయినను నా బుద్ధికిఁదోచినరీతి నివేదించెద. నీ కుమారశేఖర నధ్యయనశాల కనుపుఁడని చెప్పుటయు నన్నరపతి యట్లుఁ గావించెను.

రాజా! భోజకుమారుం డవతారపురుషుండు నా జీవితములో నిట్టి యద్భుత భాగ్యోదయముగల జాతకముఁజూచి యెఱుంగ. వినుండు. ఏబదియైదుసంవత్సరముల యేడుమాసముల మూఁడుదినము లీగౌడదేశ మంతయు నేకచ్ఛత్రముగా నీ కుమారుండు పాలింపగలఁడు. అఱువదినాలుగువిద్యలు వీనికిఁ గరతలామలకముగా నుండును. శిబికర్ణదధీచుల మించిన దాతృత్వముఁగలిగి భూమండలమునఁ గలిగిన పండితుల నెల్లనాదరించుచు విజయశోవిసరంబుల దిగంతముల విరజిమ్మఁ గలఁడని యక్కజముగా వక్కాణించెను. ఆ కథవిని ముంజుండు చాతుర్యంబున సంతసించుచున్నట్టభినయించినను విచ్ఛాయవదనుండై యప్పటికిఁ దగిన కానుకలిచ్చి యాబాడబు నంపి యేకాంతగృహంబున కరిగి యిట్లు విచారించెను.

అయ్యో! ఈ రాజ్యలక్ష్మి భోజకుమారు నాశ్రయింపఁ గలదు. అప్పుడు నేను బ్రతికియున్నను జచ్చినవానితో సమానుండ నగుదును. ఇంద్రియములు బుద్ధియు మనసు మాటలు వెనుకటివేయైనను సిరి విడినవాఁడు మఱియొకఁడైపోవును. పూర్వము వాఁడు సంభాషించుటయే పండుగగాఁ దలంచువా రిప్పుడు పిలిచినను దాపునకు రారు. మన్నింపను నీ! కొన్నిదినంబు లైశ్వర్య మనుభవించి దరిద్రుఁడైనవాని జీవనముకన్న మృతియే శ్రేష్ఠము. కావున నిందుల కొక యోచన చేయవలసి యున్నది. రాఁబోవు ననర్థమునకు ముందుగనే ప్రతీకారము సేయవలయును. అతిదాక్షిణ్యము గలిగి పరాపవాదములకు వెఱచుచుఁ జేయఁదగిన కార్యంబులఁ జేయని వానికి సంపదలు దూరములై పోవును. చేయఁదగిన పనులవిషయమై జాగుసేయువాని సంపదలను గాలము మ్రింగివేయఁగలదు. అభిమానమునఁ [illegible] [illegible] [illegible] [illegible] ప్రాప్తించును. [illegible] యిందుకే మూర్ఖత. మతిమంతుఁడు స్వల్పవిషయమునకై గొప్ప [illegible] బోగొట్టుకొనఁడు. స్వల్పకార్యంబున నధిక కార్యంబు రక్షించుకొనుటయే

పాండిత్యము. శత్రువుని వ్యాధిని బుట్టినవెంటనే నాశనము నొందింపవలయును. లేనిచో వానివలననే వీనికి నాశనముఁ గలుగును.

ఆ ఫలములును దురంతమును సమప్రయయఫలములును నశక్యములు నగు కార్యంబులు చేయుటయు విద్వాంసుఁడెన్నఁడును బూనికొనడు. అని యాలోచించుచు నా రాత్రియెల్ల నిద్రఁబోక ముంజుండు వంగ దేశాధీశ్వరుండైన వత్సరాజును దీసికొని రమ్మని యంగరక్షకు నొకని నియమించెను. వాఁడు పోయి యా వృత్తాంత మెఱింగించుటయు నా దండనాథుండు రథ మెక్కి పరిపరిగతులఁ దలంచుచు వచ్చి పంజారమున నరదము దిగి యొక్కరుఁడ లోనికిఁ బోయి రాజదర్శనముఁ గావించి నమస్కరించెను.

ముంజుఁ డాసదనంబుఁ విజనంబుఁ గావించి యనునయించి వత్సరాజా! భృత్యులు ప్రభువులకుఁ బ్రాణము లర్పింతురు. ప్రభువులు భృత్యులు చేసినకార్యములరసి సంతసించుచుఁ దగునట్లు గౌరవింతురు. రాజ్యములు భృత్యమూలకములై యున్నవి. ఇప్పుడు నీ వలన జేయదగిన కార్యమొండు కలదు. వినుము. నీవు భోజకుమారుని దీసికొనిపోయి యడవిలో నున్న భువనేశ్వరీదేవి యాలయమున మోరిఁ బరిమార్చి తన్మస్తకంబుఁ దీసికొని రావలయును. ఇందులకే నిన్ను రప్పించితినని చెప్పిన విని యతండు తెల తెల్ల పోవుచు లేచి నిలువంబడి యిట్లనియె.

దేవా! మీ యాదేశముఁ గావించుటకు బద్ధులమైయుంటిమి మీలాలనావిశేషంబున నించుక చెప్పుచుంటి, నా మాటలు తప్పైనను మన్నింప వేడెదను. భోజకుమారుఁ డిప్పుడు చదువుకొనుచున్నాఁడు. మిక్కిలి గుణవంతుఁడు. ద్రవ్యముగాని సేవలుగాని వాని యాధీనములో లేవు మిమ్ముఁ దండ్రికంటె నెక్కుడు భక్తితోఁ జూచుచుండును. పరుషము లాడినవారి నించుకయు నిందింపక మృదుపూర్వముగా సంభాషించును. అపకారశతమైనను స్మరింపక యుపకార మొక్కటియైనను బెద్దగాఁ జెప్పుకొనుచుండును. జ్ఞానతపోవృద్ధులగు సజ్జనులతో ముచ్చటించుచుండును. గుప్తమంత్రుఁడు. ధర్మార్థకామంబుల నెఱింగిన ప్రోడ. సమస్తసద్గుణములకు నెలవగు నట్టికుమారుఁ జంపించుటకుఁ దగినకారణ మేమియని యడిగిన ముంజుండు ప్రొద్దుట సభయందు భోజునిగురించి దైవజ్ఞుండు చెప్పిన వృత్తాంత మంతయు నెఱింగించెను.

ఆ మాటవిని పక్కున నవ్వుచు వత్సరాజు దేవా! ఉదరపోషణార్థమై తిరిగెడు నొకపేదపారుని మాట నమ్మి మన్మథాకారుండగు కుమారునేలఁ జంపించెదవు? తొల్లి బ్రహ్మపుత్రుండగు వసిష్ఠుండు శ్రీరాముని పట్టాభిషేకము నిమిత్తము సుముహూర్త మిడఁడే? ఆ ముహూర్తమునకే కాదా రాముఁడు సీతతో నడవికిఁ బంపబడెను. అరణ్యమునందైనను సుఖముగ నుండిరా? సీతాపహరణమై శ్రీరాముఁడు పెక్కుబాములు

పడియెను. వశిష్ఠునిదైవజ్ఞత్వ మెట్లయినది. అంతకన్న నీ విప్రుండు ఘనుఁడా! అదియుఁగాక దైవజ్ఞులు గత మెరింగిన ట్లాగతముం జెప్పఁజాలరు. అది యట్లుండె. ప్రాజ్ఞుండేపని చేసినచో నిట్టి యుపకార మగును. చేయనిచో నిట్టి యపకార [illegible] యాలోచించి చేయుంగదా? ఉచితానుచితకార్యంబు లాచరించు నప్పుడు పండితునిచే దత్పలం బెంతయో యవధరింపవలయును. తొందరచేఁ గావించిన పసులయొక్క పరిపాకము హృదయశల్యమై చివురకు బాధింపక మానదు.

ఈ భోజకుమారుం జంపించిన వృద్ధరాజునం దభిమానముగల సైన్యంబులు తిరుగఁబడి అల్లకల్లోలముగాఁ బట్టణమును వ్యాకులము చేయక మానవు. నీవీ రాజ్యముఁ బాలించుచున్నను బ్రజలు భోజకుమారునే భర్తగాఁ దలంచుచుండిరి. మరియుఁ బుణ్యకార్యము లెన్నియో చేయుచున్నను దుర్నయకార్యకరణం బొందుచమురెంత యున్నను పెనుగాలి దీపశిఖ నార్పునట్లు సంపదల నశింపఁ జేయక మానదు. దేవా! పుత్రవధ యెన్నటికి హితమైనదికాదు. దేవర నా మాట మన్నించి యీ నియోగము మరలించుకొనుఁడని పలికిన నలుకమెయిం గన్నులెర్రఁ జేయుచు ముంజుం డిట్లనియె.

సేవకుఁడు తనయధికారమునకుఁ దగినమాటలే చెప్పవలయును. ఇంచుక చనువిచ్చిన భృత్యులు నెత్తియెక్కుదురుగదా? ఇప్పని కార్యాకార్యములగురించి నిన్నడిగి నప్పుడీ గొడవ యంతయుం జెప్పవలసినది. నా విధించిన శాసనమున కెదురాడుట ప్రభు తిరస్కారము కాదా? చెప్పినపని చేయని భృత్యుని పోషించుట జాగళకుచపోషణము వోలె నిరర్థకము సుమీ? అని కోపోద్దీపిత మానసుండై పలికిన విని వత్సరాజు కాలోచిత మాలోచింపవలయునని తలంచి మారుమాట పలుకక మహాప్రసాదమని యప్పని కొప్పుకొని యప్పుడే బయలువెడలెను.

ఉత్తుంగసౌధోత్సంగమునుండి వడి వడి దిగుచున్న యతనిగమనవేగముఁ జూచి సభాసదులు భయపడుచు నేమియో నెపములు పన్ని తమ నెలవులకుంబోయిరి. అప్పుడు వత్సరాజెవ్వరితో మాటాడక తన యరదమెక్కి పాఠశాలయొద్ద కరిగి వీధి నిలువంబడి యుపాధ్యాయుఁ దీసికొనిరమ్మని యొకభటు ననిపెను. సేవకుఁడు వోయి వత్సరాజు నిర్దేశ మెరింగించుటయు జడియుచు నా యొజ్జ లతిజవంబుల నచ్చటి కరుదెంచెను. వత్సరాజు నమస్కరించుచు తాతా! పండితప్రవర! ఇందు గూర్చుండుము జయంతకుమారుఁ డేమిచేయుచున్నవాఁడు. అని యడిగిన భోజకుమారునితోఁ గలసి యేదియో చదువుచున్నాఁడని చెప్పెను.

ఒక్కసారి యిచ్చటికి రప్పింపుమని చెప్పినవలం డు తన శిష్యునంపి పిలిపించెను. అట్లు వచ్చిన జయంతకుమారుని జూచి వత్సరాజు ఏదియో యడిగి పంపి భోజకుమారునిగూడ రప్పింపుమని చెప్పెను. అత్తెరంగు విని భోజుఁడు మిక్కిలి [illegible] నెప్పు త్తరజేయుచు నోరీ దుర్మతీ! నన్నిక్కడకు రప్పించు

టకు నీ వెవ్వఁడవు. రాజపుత్రుఁడనని యెఱుఁగవా? యని పలుకుచు వామచరణపాదుకం గైకొని తాలుదేశంబునం గొట్టెను.

అప్పు డాదండనాథుండు రాజపుత్రా ! నే నిట్లు పిలిపించలేదు. రాజశాసన మిదిగో చూడుము. భర్తృదారకుఁడవనియే గౌరవించితినని పలుకుచుండ భోజుండు శాసనముఁజూచి ముకుళితనయనాంభోజుండై యొక్కింత తడవుధ్యానించి మంచిదిపోవుదము. పదమని యానతిచ్చి యప్పుడే యా రథమెక్కెను. వత్సరాజు చేత ఖడ్గంబు ధరియించి యతనితోఁగూడ రథమెక్కి భువనేశ్వరీవిపినాభిముఖముగా రథముఁ దోలించెను. అప్పుడు ప్రజలు రాజ్యలోభంబునఁ జేసి పినతండ్రి భోజకుమారుఁ జంపింపఁ బంపుచున్నాఁడని కోలాహలముగా వీధులఁ జెప్పుకొన మొదలు పెట్టిరి. మఱియు రాజమార్గముల బౌరులు గుమిగూడి యేమి యేమని యడుగువారును ముంజున కింతదుర్ణయము కూడదనువారును ఉత్తమ గుణసంపన్నుండైన భోజకుమారుఁజంపించి ముంజుండు వెండియు రాజ్యముఁ జేయఁగలఁ డాయనువారును, ఇట్టిఘోరకృత్యము రాజు చేయుచుండఁ బ్రజ లూరకొన రనువారును, హాంకారములు చేయువారును, బరితాపములు పలుకువారునునై నలుదెసలకుఁ బరుగిడు చుండిరి. వీరభటులు గజశాలలకు వాజిశాలలకుంబోయి యల్లరి చేయుచుండిరి. సింధునిపై నభిమానముగల దాసదాసిజనంబు లూరక దుఃఖింపుచుండిరి.

భోజకుమారునితల్లి సావిత్రి దాసీముఖముగా నా వార్తవిని యురముఁ బాదుకొనుచు దండ్రీ ! నీవు నీ పినతండ్రి కేమి యపకారము జేసితివి ? నిష్కారణము నిన్నతం డేమిటికిఁజంపఁ బంపెను. నీ సుగుణంబు లతనికి విపరీతము లయ్యెనా ? అయ్యో ! నే నోచిననోము లన్నియు నిష్ఫలములగునని యెఱుంగను గదా ! నీ వెప్పుడో పట్టాభిషిక్తుండ వగుదువని దినములు లెక్కపెట్టుచుంటి. పుత్రా ! నీయాయు వింతలో నంతమైనదియా ? నీకుఁ జిక్కనిబ్బ నరయుచుంటినిగదా ! నాతోఁ జెప్పియైన బోయితివి కావేమి? నన్నును శత్రురాలిగాఁ దలంచితివా ? పట్టీ ! నీ తండ్రి నీపైఁ బ్రాణములు పెట్టికొనియే మృతి నొందిరిగదా ? నీ కిట్టిరట్లు గలుగునని కలలోనైనా దలంచనైతినని యనేక ప్రకారముల గురయుంటోలెవా పోవుచుండ వారించుచు నొకదాది అమ్మా ! ఆ మాట సత్యమో యసత్యమో యింకను విచారింపవలయును. ఊరక వీధులవెంబడి చెప్పుకొనుటయే కాని చూచినవారు లేరు. సత్య మెఱింగిన వారొక్కరును జెప్పరని పలుకుచు నూరడింపది. అప్పు డా యిల్లాలు తల్లీ ! చల్లనిమాటలు పలికితివి. నీ మాట సత్యమైనచో మంగ కానుక లిప్పింతునుగదా ! నీవు పోయి యందలి నిజానిజంబులం దెలిసికొనిరమ్ము. పొమ్ము. నీ రాక వేచియుందునని యాపరిచారిక నంపి దైవమున కనేక నమస్కారములు చేయుచున్నది.

అని యెఱింగించి యప్పటికథ ముగించి పై మజిలీయందు మరి యు నతం డిట్లు చెప్పెను.

తొంబది మూడవ మజిలీ

జయంతుని కథ

శోభావతి – ప్రాణేశ్వరా! మీ కుమారుఁడు జయంతుఁడు మిమ్మేదియో యడుగుటకు వచ్చి వెరచుచున్నాఁడు పిలువుఁడు.

ముంజుఁడు – వత్సా! రమ్ము. నా యొద్ద సంధియ మేమిటికి? నా కలిమియంతయు నీ నిమిత్తమేకాదా? నీ కేమి కావలయునో యడుగుము. ఇప్పుడే యిప్పించెదను.

జయంతుఁడు – (కన్నీరుఁ దుడిచికొనుచు) తండ్రీ! నా కేమియు నక్కర లేదు. మా యన్న భోజకుమారుని భువనేశ్వరీ కాంతారమునకుఁ జంప బంపితి రఁట. అతం డట్టి యపరాధ మేమి కావించెను?

ముంజుఁడు – పట్టీ! నీవు చిన్న వాఁడవు పెద్దప్రశ్నల నడుగరాదు. అప రాధి యగుటచే యట్టి శిక్ష విధించితిని.

జయంతుఁడు – పెద్దవారలు చిన్నవారలై కాని పనులు సేయుచుండఁ జిన్నవారలైన బెదరికము వహింపఁగూడదా? అతఁడు కావించిన యపరాధ మేదియో యించుక యెఱింగోరు చున్నవాఁడ. వివరింపుడు.

ముంజు – పట్టీ? నీవు వట్టి యమాయకుఁడవుగదా? ఆత్మోన్నత్వ మెరుం గక మాట్లాడుచుంటివి. నే నెవ్వరి నిమిత్త మిట్టిపనిఁ జేసితినో నీవే నన్నాక్షేపించు చుండఁ బెరవారి నన నేల?

జయ – నా నిమిత్తమా? సకలగుణజాలనిధియగు భోజకుమారుని జంపించి తిరి. అక్కటా? నే నెంత పాపాత్ముండ. అయ్యో! నేను బుట్టకపోయినను నా దయాశాలి జీవించునుగదా? (అనియురముఁ బాదుకొనుచు దుఃఖించు చున్నాఁడు.)

శోభావతి – జయంతా! వారికి వారియన్న బిడ్డయందు లేనిప్రీతి నీ కేటికి? మన మంతకంటె దూరమువారము కామా? ఊరడిల్లుము.

జయంతుఁడు – తల్లీ! వానిగుణంబుల నీవేమి యెరుంగుదువు. నన్నుఁ గన్నబిడ్డకన్న నెక్కుడు గారాబముగాఁ జూచు వాడుగదా? "మా తండ్రి నెరుఁ గను. ముంజుఁడే మా తండ్రియని" సంతసముతోఁ బల్కుచుండును. అట్టి పుణ్యాత్ముం జంపి రమ్మనుటకు నో రెట్లాడెనో తెలియదు. విను మొకనాఁడు మే మిరువురము నడవికి వేటకుఁ బోయి యందు దండుఁ దిరుగుచుండఁ బరిజన మించుక యెడమగుటయు నొక వరాహము వెనువెంట వచ్చి నా తొడ జీరి పారిపోయినది. అప్పుడు నా యంగమునుండి బొటబొట రక్తము కారినది. నా గాయముఁ జూచి యతఁ డు ... నెత్తుకొని యొకపాదపమునీడకుఁ దీసికొనిపోయెను. నడచునప్పుడు

నా భారమించుకయు లెక్క సేయం తమ్ముడా! ఎట్లున్నది ఎట్లున్నది. వెరువకుము. నీ ప్రాణము మాసిపించెదని పలుకుచు నెన్నియో యుపచారములు చేసి పసరు పిండి కట్టుకట్టి యయ్యాతఁ డతన్నుఁ జెందినట్లు బాధపడియె. ఇదిగో వ్రణ చిహ్నము చూడుము. దీనిఁ జూచిన వాని యుపచారము లన్నియు జ్ఞాపకము వచ్చుచున్నవి.

కోళావతి - అయ్యో తండ్రీ! నీ మాటలు చెప్పుచుంత నాకనుం గన్నీరు వచ్చుచున్నదిగదా? గతమునకు నిప్పుడేమి చేయఁగలము. బోటుఁడు మిగుల గుణవంతు డనిసే నేనును వినుచుంటిని.

జయంతు - తల్లీ! వానికి నా యందుగల యక్కటిక మే మని వక్కాణింతును. ఒకప్పుడు అన్నా! నీవు రాజైన వెనుక నా యందీ యనురాగముఁ జూపుదువా? అని యడిగితి నతండు నవ్వుచుఁ దమ్ముఁడా? ఈ రాజ్యము నీవే పాలించుచుండుము. నేను సంతతమూ విద్వాంసుల గోష్ఠిచేఁ గాలక్షేపము చేయుదు నని కృపారసపూరితములగు చూపులు నాపై వ్యాపింపఁ జేయుచు నాసటిచ్చె. ఆ మాటలు తలంచుగొన గుండెలు భిన్నము లగుచున్నవికదా?

కోళావతి - పుత్రా! మీ తండ్రి తెలియక దుష్కార్యముఁ జేసిరి. నీవే యట్లు రట్టుఁబెట్టిన బ్రజ లెంత నిందింతురు. కాలగతి యని తలంచి చిత్తము మరలించుకొనుము.

ముంజుఁడు - ప్రేయసీ! వాని మాటలు నమ్మి నీవును వేరొకరీతి బలకెద వేమిటికి? ఎట్టివానికిని రాజ్యము వచ్చిన తరువాత వెనుకటి మాటలు నిలుచునా? వానిదట్టి వాత్సల్య మేమిటికిఁ జూపెనో నీ వెరుంగునా? జాలిగుండెవాఁ డగుట నిట్లుఁ గుందుచున్నవాఁడు. పోనిమ్ము.

జయంతుఁడు - హా! త్రిలోకైకసుందరరూప! హా! మృదుమధుర గంభీరాలాప! హా! సుగుణ జలనిధీ! హా! దయానిధీ! హా! సుకుమారా! భోజకుమారా! అన్నా! నిన్నుంజూచి యెంతో కాలమైనట్లున్నదిగదా! నన్ను విడిచి గడియ మసలువాఁడవు కావు. ఇప్పుడెట్లు పోయితివి? నేను కృతఘ్నుఁడఁగదా? నీ వెంట రాలేకపోయితినని యనేకప్రకారముల విలపించుచు మూర్ఛాలంపవివశహృదయుండై పండుకొనియెను. తల్లి సేదదీర్చుచు దాపున నిలువంబడినది.

అట్టి సమయమున నాంతరంగిక పరిజను డొకఁడు వచ్చి నమస్కరింపుచు దేవా! బాహ్లీకనొద్దనుండి నలువురు బ్రాహ్మణులువచ్చి దేవరదర్శన మరయుచున్నారు. మీతో మాట్లాడుటకు సుముహూర్తము మిగిలిపోవుచున్నదఁట. సభకు విచ్చేయుదురేయని చెప్పిన నతండేమియుం దోచక యోలగంబున కరిగె

అప్పుడాబాడబులు స్వస్తివాచక పూర్వకముగా నాశీర్వదింపుచుదాము తెచ్చిన శుభలేఖ లానృపతి కందిచ్చిరి. అమాత్యుఁడు గైగొని యిట్లు చదువుచున్నాడు.

స్వస్తిశ్రీ ముంజ మహారాజువారి సన్నిధికి బాహ్లీకుఁడు వ్రాయు శుభ లేఖార్థములు. మీ రంపిన మీ పుత్రుని చిత్ర ఫలకముఁ జూచి మిక్కిలి యానందించితిమి. మదీయ పుత్రిక లీలావతిని మీకుమారున కిచ్చుట కనుమోదించితిని. ముహూర్తము నిశ్చయించి తరలి రావలయు నిదియే పదివేల శుభ లేఖార్థములు—బాహ్లీకుఁడు.

ఆ వార్త విని సభాసదు లందరు పుత్రుం డనఁ భోజుఁడా! జయంతుఁడా! యను సందేహ మందుచుండిరి. భోజుఁడనియే నిరూపించి వారు కన్నీరు విడువఁ దొడంగిరి. ముంజుఁడునుతిడోలాయిత మనస్కుఁడై యొక్కింత తడవు విచారించి మీ రంపిన చిత్రఫలిక మందినదని వ్రాయుచున్నాఁడు. వీనికి నేను చిత్రపట మెవ్వరిది పంపితినో యించుకయు జ్ఞాపకము లేదు. బాహ్లీకుని కూతురు లీలావతి కడు రూపవతియని వినియుంటిమి. భోజుఁడు వరించి తనయా లేఖ్యమునంపి యుండును. ఏమైనను ఇందు నీ పుత్రుఁడనియే వాని పేరు వ్రాయఁబడి యుండలేదు గదా? జయంతునకే యా కన్యను వివాహముఁ జేసికొందుగాక. బాహ్లీకుఁడు మా కన్నఁ బది మడుఁగు లెక్కువ వాఁడు. వాని సంబంధ మన్నివిధముల నుచితముగానున్నదని తలంచుచు నాభూసురుల వలన లీలావతిచిత్రపట మందుకొని యేదియో ముహూర్త మప్పుడే నిశ్చయింపఁజేసి యాపారులకుఁ గానుకలిచ్చి యంపెను.

పిమ్మట నా చిత్రపటముఁ గైకొని భార్యయొద్దకు వచ్చి ప్రేయసీ! ఈ యువతిం జూచితివా? బాహ్లీకుని కూఁతురు. దీని పేరు లీలావతి. త్రిభువనాశ్చర్యకర సౌందర్యమున విరాజిల్లు చున్నది. దీని వరించి భోజుండు తన చిత్రపటంబుఁ బంపియున్నాఁడు. బాహ్లీకు డల్లునకు మున్నూరు గ్రామములు కట్నమిచ్చునఁట. మన జయంతున కాకాంతం జేసికొనుటకు నిశ్చయించితిని. ముహూర్తము నిరూపితమైనదని పలికిన విని యామె యిట్లనియె. నాథా! భోజకుమారుని జంపితిరని నగరమంతయు నల్లకల్లోలముగాఁ జెప్పుకొనుచున్నారఁట. ఇంతలో నీ శుభముహూర్తము నిశ్చయించిన విని ప్రజలూరకుందురా? మొగము మీఁదనే యనకమానరు. అదియునుంగాక మీ [illegible] తమ్ముని నిమిత్తము మిక్కిలి దుఃఖించుచున్నాఁడు. ఇప్పుడీ పెండ్లికి సమ్మతించునా? మఱికొన్ని దినములు గడువనీయుఁడని యుపదేశించినది. అంతలో సాయంకాలమైనది. అప్పుడు వత్సరాజు రత్న కుండల సముజ్జ్వలమగు భోజకుమారుని శిరంబుఁ జేత నిడికొని రాజమందిరమున కరుదెంచి మహారాజా! దేవరయానతి వడువున భోజుని భువనేశ్వరీ కాంతారమునకుఁ దీసికొని పోయి చంపితిని. ఇదిగో! వాని శిరంబుఁ జూచికొనుమని పలికెను.

అప్పుడు ముంజుఁడు వత్సరాజు నగ్గించుచు మిత్రమా! నీవు భోజు నెట్లు [illegible]. ఎవ్వరైన దారిలోఁ గనంబడిరా? వానితో నేమని చెప్పితివి. [illegible] నాదేమయిన మాటలం జెప్పెనా? సవిస్తరముగా నెఱింగింపు [illegible] కిట్లనియె.

దేవా! నేను దేవరయనుజ్ఞఁగొని యరదముతోఁ బాతకాల కరిగితిని. పిలిచి నంతనే యా రాజకుమారుఁడు నన్నుఁ బాదరక్షతో దవడ మీఁద గొట్టెను. పిమ్మట సరద్యామునకుఁ దీసికొని పోమ్మని యున్న మీ శాసన పత్రికం జూపితిని. అప్పు డతంఁడు శాసనమునకు బద్ధుండై రథమెక్కి నాతోవచ్చెను. ఈవార్త పురమంతయు నంతలోనే వ్యాపించినది పౌరులు పెక్కండ్రు నా రథమున కడ్డము వచ్చి యాట కంముఁ జేయుచు రాజకుమారు నిందు దింపి పొమ్మని యదలించిరి. నా భటులచే వారి నెల్లఁ బలాయితులం గావించితిని. మరికొంత దూర మరిగిన తరువాత వీరభటులు కొంద రాయుధపాణులై వచ్చి యా రథము చుట్టు ముట్టడించిరి. అప్పుడు భోజకుమా రుఁడు సానునయముగా వారిని వారించుచు రాజ శాసన మెవ్వరును మీఱరాదు. మంచి చెడ్డలు విమర్శింపఁ బ్రజల కధి కారములేదు అట్లైయున రాజ్యము సేయుటయే సాగదు. అని యే మేమో బోధించుచు వారి యాటంకము మానిపించెను.

కొంత ప్రొద్దు పోయిన తరువాత నయ్యడవి కరిగితిమి. నన్నేమిటి కిట్లు తీసికొనివచ్చితిరి? రాజ శాసనము నా కేమిశిక్ష విధించుచున్నది. అని యడిగిన నేను జెప్పలేక చివురకు నిన్ను జంపుటకే యిక్కడికిఁ బంపిరని రెండవ శాసనము జూపితిని. అప్పుడతం డించుకయు విచారింపక నవ్వు మొగముతో నోహో! దీనికంత చింత పడనేమిటికి? హరిశ్చంద్రుఁడును నలుఁడును శ్రీరాముఁడును నెట్టి సామర్థ్యము గలవారు అట్టివారు రాజ్యభ్రష్టులై యెన్ని బాములంబడిరి. ఎల్లవారును గాలవశంబునఁ జెడిపోవుచుందురు. అట్టి వారిని రక్షించువారెవ్వరు! మంచి వార్తఁ జెప్పితిరి. పిన తండ్రికిష్టము చేయుట నా కెంతయు సంతోషము. వేగ మీ పని కానిచ్చుకొనుఁడు. చీకటిలో నింటికిఁ బోలేకని యత్యంత శాంతస్వాంతముతోఁ బలికిన మే మెంతయు నివ్వెరఁ జెందితిమి. మృతియన నతని కించుకయు వెరపులేదు గదా. శిరంబు నరకుఁడు. నరకుఁడని వంచుటయుఁ గతులెత్తి "మీ తల్లికిగానిఁ పిన తండ్రి గాని చెప్పవలసిన మాట లేమైనం గలవా? చెప్పు" మని యడిగితిమి.

అప్పుడతండు పొదఁ జీరి పటపత్రపటంబున రక్తంబుఁ జేర్చి యా యాకు లపై నేవియో వ్రాసెను. ఒకటి సీసను నొకండు జయంతునికిని నిమ్మని చెప్పెను. తరువాత నాకుమార శేఖరుఁడు హరిస్మరణ చేయుచుఁ గన్నులు మూసికొని మోడ్పు చేతులతో శిరంబు వంచిన నిర్దయులమై నరికి తీసికొనివచ్చితి మిదియే వృత్తాంత మని చెప్పి యాపత్రికలిచ్చి వత్సరాజు పరివారములతోఁ బని యుండిరి చూచిరి.

అప్పుడు మంత్రుఁడు జయంతుని కిచ్చిన పద్యమును గొందఱుగా నిట్లు చదివెను.

గీ. తమ్ముఁడ! నిన్ను నాకొక మాట మొక్కఁ దఱిఁ బరోపకార
వ్రత మున్నది చెప్ప లేమరకుమా? ధరసుజనకోటితోడ స
ఖ్య మ్మునవిందుమా? ఖలులగాఁ దలపోయకుమా? గురు స్వా
మి సన్నుతఁ బూర్వకర్మ మరితంబిది నాకు భరింపగాఁ దగున్.

ఆ పద్యమును విని యించుక పరితాపంబు మనంబునం జనింపఁగ నతఁడు వ్రాసిన పద్యము నిట్లు చదువుచున్నాఁడు.

శ్లో. మాంధాతాచ మహీపతిః కృతయుగాలంకార భూతోగతః
సేతు ర్యేన మహోదధౌ విరచితః క్వాసౌ దశాస్యాంతకః
అన్యేచాపి యుధిష్ఠిరప్రభృతయో యాతా దివం భూపతే
నైకేనాపి సమంగతా వసుమతీ నూనం త్వయా యాస్యతి.

కృతయుగమున కలంకార భూతుండగు మాంధాతయు త్రేతాయుగంబునఁ గొంతల నీటిమీఁదఁ దేలించిన శ్రీరాముఁడును ద్వాపరయుగంబున రాజ్యము నిమిత్తము జ్ఞాతులనెల్లఁ బరిమార్చిన యుధిష్ఠిరుఁడు లోనగు మహారాజు లందరు పెద్దకాల మీ భూమి పాలించియు నీ వసుమతి నిక్కడ విడిచియే లోకాంతమున కరిగిరి. పినతండ్రీ ! నీవు మాత్ర మీ భూమి నెందు విడిచిపోఁజాలవు. వెంటఁ బెట్టుకొనియే పోయెదవు. అంతయాస లేకున్న క్షణభంగురమైన శరీరమును నమ్మి నిరపరాధియైన యన్న కొడుకు నేల జంపఁ బంపుదువు ?

అట్టి యర్థముగల పద్యమును జదివికొని యా ముంజుండు తత్కాల జనిత వైరాగ్యవృత్తిచేఁ బశ్చాత్తాపముఁ జెందుచు విగత చేతనుండై నేలంబడియెను. అప్పుడు భార్యవచ్చి లేవఁదీసి సేదఁ దీర్చుటయు నతండు నన్ను ముట్టకుము. నేను జంపాలుఁడను. పుత్రుం జంపించితిని. హా ! భోజకుమారా ! సుగుణసాగరా ! పూర్వకృతమని పలికితి. యించుకయు నిందింపవైతివి. నీ యట్టి శాంతస్వాంతుఁ బరిమార్చిన నాపాపమున కు మేర కలదా ? నీ తండ్రి నిన్ను నా చేతఁ బెట్టి నీకొడుకువలెనే చూడు మని చెప్పినమాట యించుకయు సాగింపలేక పోయితిని. నాకు నిష్కృతి గలదా యని యూరక దుఃఖించుచుండ నతని భార్య జయంతునితో వత్సా ! మీ తండ్రి కిప్పటికి భోజుని నిమిత్తము పశ్చాత్తాపము కలిగినది. మీ రేదియో పద్యము వ్రాసి పంపెనట. దానిం జూచి దుఃఖించుచున్నారని చెప్పుటయు జయంతుఁ డప్పటికి వచ్చె.

పుత్రా ! నీ పాటి ధర్మవంతుఁడు నాకు లేక పోయినవాఁడ. నిష్కారణము మన్మథాకారుఁడైన కుమారుని జంపించితిని. వాఁడు నీ కొక పద్యమును వ్రాసి పంపెను. చూడుమని యా పద్యపత్రిక నిచ్చెను. దానిఁ జదివికొని జయంతుఁ డురము బాదికొనుచుఁ బెద్దగా విలపింపఁ దొడంగెను.

అప్పుడు ముంజుండు దౌవారికుల నంపి పండితుల రప్పించి పుత్రఘాతకున కు నిష్కృతి యేమని యడిగిన వారందరు ప్రాయశ్చిత్తము లేదని యా శాస్త్రములు చూచి చెప్పిరి. అప్పుడు నే నగ్ని ప్రవేశము సేయుటకు నిశ్చయించుకొంటిని.

అని యెఱింగించి తదనంతర కథా వృత్తాంతము మణిసిద్ధుం డవ్వలిమజిలీ యందిట్లుఁ జెప్పం దొడంగెను.

తొంబది మూడవ మజిలీ

లీలావతి కథ

సఖీ! చెప్పుము. చెప్పుము. సంశయించెద వేమిటికి? నీ వక్కడి కెప్పటికిఁ బోయితివి? ఎవ్వరు గనంబడిరి. ఆవార్త యెవ్వరుచెప్పిరి. సవిస్తరముగా నెఱిగింపుమని నాగపురంబున బాహ్లికుని కూఁతురు లీలావతి చామంతిక యనుతనసఖురాలి నడుగుటయు నా పొలఁతి యిట్లనియె.

పడఁతీ నీ యాజ్ఞ శిరంబునఁబూని ధారానగరంబున కరిగితిని. పట్టణ మంతయు నేదియో విచారముతోఁ గుందుచున్నట్లుఁ గనంబడినది. పదుగు రొక చోటఁ గూర్చుండి భోజకుమారుని గురించి దైన్యాలాపముల నాడుకొనుచుండిరి. నేను మెల్లగా వారి దాపునకుఁ బోయి అయ్యా! భోజకుమారుని నెల వెందున్నదని యడిగితిని. వారిలో నొకడు అయ్యో! ఎక్కడి భోజుఁడు. అతని నెలవు నాక మందున్నది. మాపీడు విడిచి మూడు దినము లైనదని చెప్పెను. అప్పుడు నేను గుండెలు కొట్టికొని అయ్యా! ఎప్పుడు స్వర్గస్థుడయ్యెను. ఇంతలో నేమి వ్యాధి మూడినది సత్యముచెప్పుడు అని వినయముతో నడిగిన నాయన పినతండ్రిచే బలవన్మరణము నొందెను. అని చెప్పఁ బోవుటయు మరి యొకఁడు వారించుచు నా సంగతి మాకుఁ దెలియదు. చావునకు గారణము కావలయునా? ఎట్లో సమసినమాట సత్యమని చెప్పెను.

అప్పుడు నేను మఱియొక చోటికిఁ బోయి విమర్శింప నతని పినతండ్రి రాజ్యలోభంబునం జేసి భువనేశ్వరీ[illegible]సమునకుఁ బంపి చంపించెనని తెలిసినది. ఆ మాట విని వికలమనస్క[illegible]యింటో[illegible] ఇక్కడికి వచ్చితి[illegible]. ఇదియే యక్కడికథ యని చెప్పిన [illegible] ప్రాణప్రాణిక అ? [illegible]? [illegible] యంటిని. హరవిధీ! ఎంత [illegible] ధ్యానించుచుండెను.

అంతలోఁ దల్లి [illegible]వచ్చి చామంతికా! [illegible] యెందున్నది. అది కోరినవానికే తండ్రి పెండ్లి నిశ్చయించి [illegible]. బ్రాహ్మణులు ధారానగరమునకరిగి సుముహూర్త నిశ్చయముఁ జేసి[illegible]. [illegible] యెందున్నదని యడిగినఁ జామంతి[illegible] గల్లఁ బోయి చూచుచు నా పీఠముపైఁ [illegible] చెప్పినది.

ఆ మాటవిని లీలావతి [illegible] మీరంటిరి? పెండ్లి యెవ్వరికి నిశ్చయించిరి? నేను గోరినవా[illegible] [illegible]నట. నీ మాట వింతగా నున్నదని చెప్పిన ఛీ ఛీ! అశ్లీలవాక్యము[illegible] యాడెదవు? ఇంతకుఁ బూర్వమే పంపిన

భూసురులు వచ్చిరని చెప్పిరి. శుభలేఖలు కూడఁ దెచ్చిరని దెలుపుటయు లీలావతి నమ్మక యా లేఖ లిటులెమ్మని యడిగినది. అపుడు నొక పరిచారికను భర్తయొద్ద కనిపి యా పత్రికఁ దెప్పించినది.

అందు నా కుమారునకు మీ కూఁతురు లీలావతిని వివాహము చేసికొనుట కంగీకరించితిని. ఈ లేఖలో వ్రాసిన సుముహూర్తమునకుఁ బెండ్లికి వచ్చుచున్నాము ముంజుఁడు అని యున్న యర్థమును విమర్శించియు. భోజకుమారునకని వ్రాయక పోవుట సందియముగా నున్నది. ఆన కుమారుఁడు మరియొకఁ డున్నాఁడేమో? వాని నిమిత్తమె యంగీకరించెనేమో తెలిసికొనవలయును నేను కోరినవాఁడు భోజుఁడు ఇదిగో! వాని చిత్రఫలకము. చూడుము. అని చూపుచుఁ జామంతిక పోయివచ్చి చెప్పినమాట లన్నియు నెఱింగించినది.

పో, పొమ్ము. ఎక్కడిదానవు అమంగళపు మాటలాడెద వేమిటికి? మరియొకని వెదకి పెండ్లి చేయవచ్చును. వానిజోలి నీ కేలయని మందలించిన తల్లికి లీలావతి అమ్మా! బ్రతికియున్నచో భోజకుమారుని బెండ్లియాడెద. లేనిచో నిట్లే బ్రహ్మచారిణినై యుండెదగాని యొరుని వరింపనని పలికినది. అవ్విషయమిరువురు పెద్దతడవు తగవులాడిరి. ఎంతచెప్పినను లీలావతి యంగీకరించినదికాదు. అవ్వార్త యామె భర్త కెఱిగించినది. బాహ్లీకుండు వార్తాహరులఁ గొందర ధారానగరమునకు బోయి భోజుని వృత్తాంతమును దెలిసికొని రమ్మని పంపెను.

ఆ భటులు పటురయంబున ఘోటకము లెక్కిపోయి వచ్చి దేవా! భోజకుమారుని జంపించి ముంజుఁడు పశ్చాత్తాపముఁ జెందుచు నగ్నిఁజొచ్చుటకు సిద్ధముగా నున్నాఁడు. మనము గొడవ తలపెట్టవలసిన పనిలేదు. వేరొకయోచన సేయుఁడని వ్రాఁకుచ్చిరి. ఆ కథ విని యా రాజుమిక్కిలి వెఱగుపడుచు మంత్రులతో నాలోచించి పుత్రికకుఁ జెప్పకయే వేరొక సంబంధము నిశ్చయించి యాముహూర్తముననే పెండ్లిచేయు నట్లేర్పరచెను.

ఆ వార్త దాసీముఖముగా విని లీలావతి యొరుని బెండ్లియాడుట యిష్టములేని దగుట వివాహముహూర్తము రెండు మూడు దివసములున్నదనఁగా నెవ్వరికిం దెలియనీయక వేకువజామున లేచి కోట దాటి చుఱుకుగల యొక తురగము నెక్కి యొక యరణ్యమార్గమునఁ బోవఁ దొడంగినది.

దృఢనిశ్చయులగు తరుణుల చిత్తము మరలింప విరించితరముగాదు. ఆ చిన్నది యశ్వారోహణమందును, ఆయుధ ధారణము నందును, బాల్యమునందె లెస్సగా శిక్షింపబడి యున్నదగుటఁ జేతఁ గౌక్షేయకము [illegible] యతి వేగముగా గుఱ్ఱమును నడుపుచుండెను. ఆమె వేషము చూడఁ బురుషుడో స్త్రీయో తెలిసికొను దుర్ఘటముగా నున్నది. అల [illegible] బరతల మధ్యవర్తి [illegible] నేకరీతి నట్లు పోవుచుండ నొక [illegible] దప్పి గుఱ్ఱమును [illegible] తోవ లాగినది. కొంత దవ్వరిగి

నంత గంటకలతాతరు సాంద్రంబై తెరవు దొరకినది కాదు. అప్పుడప్పుడతి శక్తిని మెల్లగా నడిపించుచుఁ దెసపి గనంబడి దెసకుఁ బోవుచు గంతెలం దాటుచు దొరియల నతిక్రమించుచు వచ్చిన దారియుఁ బోవలసిన తెరవునుం దెలియక తిరిగినచోటె తిరుగుచు నమ్మహారణ్యము లోఁ జిక్కులు పడుచుండెను.

ఒకచోటఁ దురగమును నిలిపి సమున్నతాగ్రతంబగు నొకయనోకహ మెక్కి నలుదెసలు పారఁ జూచుటయు నొకపూల సరతి దూరములో జలాశయ మున్నట్లు పొడగట్టినది. ఆ దిక్కు గురుతుఁ జూచుకొని యా చిగురుబోణి క్రమ్మర వారువ మెక్కి యక్కడకుఁ బోయినది. అందుఁ గుముద కైరవ మండితమైన పద్మాకర మొండు కన్నుల పండువ గావించినది.

తత్కాసారశీకరాసార చోదకములగు కుమార సమీరములు మార్గాయాస మపనయింపఁ దత్తీరధారిణి వారువమును దిగి జలములఁ ద్రాగించి యొక చెట్టునీడం గట్టిపెట్టినది. మరియు నత్తరుణీరత్నం బత్తటాకం సొంపువిలోకింపుచుండ నొక దండఁ గోవెలయొకటి కనంబడినది. ఇవ్విజనారణ్యమం దీ దేవళ ముండుటకుఁ గతంబేమని యాలోచించుచు నందు జనులుందురను తలంపుతో నా గుడి దాపునకుఁ బోయినది. ఆ వేల్పు టింటికిఁ గవాటములైన లేవు భైరవ విగ్రహ మొకటి యొప్పుచున్నది. ఆ దేవతకు నిత్య పూజోత్సవములు చేయుచున్నట్లు కనంబడలేదు. అప్పుడప్పు డెవ్వరో పూజించుచున్నటి చిహ్నములు కొన్ని యున్నవి. అచ్చట విశేషము లన్నియుఁ జూచుచు నా కలకంఠి క్రమ్మర వెనుకటి నెలవునకు వచ్చి కటారి నొక తరుశాఖం దగిలించి పుట్టంబులు విప్పి గట్టుసం బెట్టి దివాకర కిరణ ప్రకాపిత సంతాపము వాయ హాయిగా నా సరసీపయః పూరంబునం దిగి తీర్థము లాడఁ దొడంగినది.

అట్టి సమయంబున నొక సార్థవాహుఁ డా తీరమునకుఁ బారివచ్చి యందున్న యశ్వంబునుం గాంచి జను లెవ్వరో యున్నారని తలంచి నలుమూలలు చూచుచు పెద్దయెలుంగున ఓ పుణ్యాత్ములారా! నేను ధాన్యనగరవాసిని. వర్తకుఁడ. దారి తప్పి యీ యడవిం బడితిని. దొంగలు తరుముకొని వచ్చిరి. నన్ను రక్షింపుడు. రక్షింపుడు. అని కేకలు వైచుచు నటు నిటు తిరుగుచుండెను. వాని యార్తధ్వని విని లీలావతి జాలిపడియు దిగంబరయై యున్న కతంబున నేమి చేయుటకు వీలులేక తన్నొరులు చూతురను సంకోచముతోఁ గంఠదఘ్నంబగు జలంబున వసించి తన మొగ మొక పద్మపత్రము వలెఁ గనంబడునట్లు వెలయించు చుండెను.

అంతలో నా వేషం ధరించికొని వచ్చిన చోరు లచ్చటికివచ్చి నలుమూలలు వెదకి లీలావతి విప్పిపెట్టిన పుట్టంబులనెల్ల గైకొని యవ్వలకుఁ బోయిరి. లీలావతి యవ్విధం బరసి అయ్యో! ఇఁక నేనేమి చేయుదును? నా కట్టు పుట్టంబు లెత్తికొని పోయిరి. ఇందు నే రొకచేల మెట్టుదొరక కలదు. కట్టా! పుట్టములు విప్పి

దిగంబరనై జలకమాడు సలవాటు బోటుల కెల్ల గలిగియున్నది. ఇది కడు ముప్పు దెచ్చినది. దేస మెటులతో నెక్కడికిఁ బోవుదును ? అయ్యో ! తలంచుకొన నా సంకల్ప మున్నత క్రియాకల్పమైనది. ఒరునిం బెండ్లి యాడ నిష్టము లేదని చెప్పిన బలవంత మునఁ గట్టిపెట్టుదురా యేమి? నే నీ సాహస మేమిటికిఁ జేయవలయును ? నా కీ యడవిలో మరణము విధి విధించెఁ గాబోలు ! హరిహర హిరణ్య గర్భులకైనను నొసటి వ్రాతఁ దప్పింప శక్యము కాదుగదా? బోఁజుండు హతుండయ్యెనని వినియు నక్కడికిఁ బోవలయునను ప్రయత్న మేమిటికో తెలియదు. నా బుద్ధి యంతయు మొద్దు వారినది. ఈ నీడలో నుండి పైకెట్లు పోవుదును. పోయియు నెట్లు మసలుదును. దైవమా ! నా కీ యాపద యేమిటికిఁ దెచ్చితివి. నీ భక్తురాలి నిన్ని చిక్కులు పెట్టెదవా ? అని పరమేశ్వరుని ధ్యానించుచు నొక యుపాయ మాలోచించి పద్మ పత్రంబులన్నియు మేనికిఁ జుట్టుకొని తూండ్లచే బిగియించుకొని యల్లన తీరముఁ జేరి యొక భూరుహ మూలమునఁ గూర్చుండి కర్తవ్యముఁ దెలియక ధ్యానించు చుండెను. అంతలోఁ బద్మినీ కాంతుండు పశ్చిమగిరి శిఖర మలంకరించెను. అట్టి సమయమున గంధర్వకన్యకలు గొంద రా తటాకమున జలక్రీడలాడ నరుదెంచి చేలములు విప్పి దూలమున నిడియొలలంచు నీటంబడి యీదులాడ మొదలు పెట్టిరి.

ఆ వాలుగంటుల వారి విహారములుసూచి లీలావతి ఔరా ? వీరు సౌరాంగనలై యుందురు జలకమాడువేళ మానవ మానవతుల పోలిక వీరును చేలములు విప్పుదురు. కానిమ్ము. నన్నుఁ జెందిన కుందు వీరికో నొకసుందరిం జెందుగాక. ఒకదానికొక కట్టికొని పోయెద నీ యాపద నీ రీతి భగవంతుండు దాటించెనని తలంచుచు మృగము వోలెఁ బ్రాకి యా కోకలవరి కరిగి మేలైన యొక చేలము సంగ్రహించుకొని మెల్ల మెల్లన బ్రాకుచు దన కటారిఁ దీసికొని తొంకలమాటుగా భైరవాలయమున కరిగి యందాచీర ధరించి కృపాణంబు బాణిమరించుకొని యా భైరవ విగ్రహముచాటున గూర్చుండెను.

అంతలోఁ జీఁకటిపడినది. కొంతసేపటికి ఘంటానాద మొండు వినం బడినది. అది యేమియని యాలోచించుచుండ నొక కాపాలికుఁడా గుడిలోనికివచ్చి విగ్రహము ప్రోలనగ్ని వేల్చి హోమముఁ జేయుచుండ నా కుండమునుండి యొక దేవత బయలువెడలి కాపాలికా ! నీ కామితమేమి యెరింగింపుమని యడిగిన నతండు చేతులు మోడించి యిట్లనియె.

స్వామీ ! ఆరునెలలనుండి నేను నీ మంత్ర మిందుఁ బునశ్చరణఁ జేయ నగుటి నేటికిఁ నీ యనుగ్రహము కలిగినది. నా కోరిక వినుము. చిత్రాంగదుని కూతురు చంద్రముఖియను చిన్నదాని నిచ్చటికిఁ దీసికొని రావలయును. దాని నొకరాజు పుత్రు పెండ్లియాడ నిశ్చయింపబడియున్నది. అక్కాంతం బెండ్లి యాడు తలంపుతో నిన్నా

రాధించితినని కోరిన సత్త్వైరవ్యం దప్పదపోయి రెండు గడియలలో నా చేడియం దీసికొని వచ్చి యా కాపాలికుని మ్రోల నిడిచి యంతర్హితుం డయ్యెను.

అప్పు డా కాపాలికుం డగ్గి ప్రజ్వరిల్లం జేసి యా చిగురుబోణి కరంబుఁ బట్టికొని "తరుణీమణీ! నన్ను గురుతు పట్టితివాఁ నాఁడు మీ యింటి కరుదెంచిన కాపాలికుండ. నా యభిలాష వెల్లడించిన భటులచే ద్రోయించితివి కావా? ఇప్పు డేమి చేయుదువు? నా చేతం జిక్కితివి. నా మహిమ యెఱుగక పరిభవించితివి ఇకఁ నిష్టముతో నన్నుఁ బెండ్లి యాడుము. కన్నులెత్తి చూడుము. ఇది మీ గృహము కాదు. మహారణ్య మధ్యమునందలి భైరవాలయము" అని పలుకుటయు నాకలికి యులికిపడి యోరీ! దురాత్మా! నా యంతరముఁ దెలియ కేల బలవంత పెట్టెదవు. ప్రాణమైన విడుతునుగాని నిన్నుఁ బెండ్లి యాడనని యా చేడియ ప్రత్యుత్తరముఁ జెప్పుచుండెను. "ఇప్పుడు నీతో బలవంతమునఁ గ్రీడించెద నెవ్వ రడ్డమో చూతుముగాక" యని బెదరించుచు నా కాపాలికుండా పైదలిచేయి విడలించుటయు నచ్చేడియ పెద్ద ఱొబ్బుంగున నేడువఁ దొడంగినది.

అప్పుడు విగ్రహముచాటున నున్న లీలావతి యంతయుంజూచుచు సమయము వేచి వేచి కరవాలం బుంకించుచు నోరీ! కాపాలికా! అక్రమంబున మంత్రబద్ధం జేసి యీ చిగురాకుబోణిని రప్పించి వేధించు చుంటివి. నిన్నుఁ జంపిన దోషంబులేదని పలుకుచుఁ జటాలున వచ్చి కటారి వాని శిరంబు ఖండించి భైరవునికి నైవేద్యముఁ బెట్టినది.

అంతలో భైరవుఁడు ప్రత్యక్షమై మచ్చకంటీ! నీ సాహసమునకు మెచ్చుకొంటిని. నీ వేదియైనఁ గోరికొను మిచ్చెదనని పలికిన విని లీలావతి యేమియుం గోరక మహాత్మా! ఈ సుందరి నెందుండి తీసికొనివచ్చితివో యచ్చటికిఁ దీసికొనిపోయి విడిచి రమ్ము. ఇదియే నాకుఁ బ్రియమని పలికెను.

ఆ వేల్పు పూవుబోణి నప్పుడు భుజముపై నిడికొని ముహూర్త కాలములో వెనుకటి మందిరమున శయ్యాపైఁ బరుండబెట్టి వచ్చెను. అంతలోఁ దెల్లవారినది. అప్పుడు లీలావతి మెల్లన గుడి వెడలి దేవతా నిస్వలంకార నరయుచు నా ప్రాంతభాగముఁ దిరిగినది. వారెందును గనంబడలేదు. క్రమ్మర గుడిమున్న తావునకు వచ్చి తన్నుఁ జూచి సకిలించెడు ఘోటకమును దువ్వుచు నా జవ్వని రివ్వుననెక్కి యత్తురగము నొకదెసకు నడిపించుచుండెను.

కొంతదూరము పోవువరకు నొకచోట నాపాటచ్చరులా వర్తకుని బట్టికొని మొరపెట్టుచుండ మూటఁ జూపుమని చెట్టునకుఁ గట్టి కొట్టుచున్నారు. లీలావతి యావేల నచ్చటికిఁ బోయి తస్కరులఁ బారఁదోలి యాసార్థవాహుని విడిపించినది. అతండా లీలావతినిఁ బురుషుఁడనుకొని మహాత్మా! నీవు నాకు ప్రాణదానముఁ

గాపించితివి. లేకున్న నీపాటికి నన్ను వీండ్రు కడతేర్చియుందురు. నన్ను వెనువెంటఁ దీసికొనిపోయి జనపదంబుఁ జేర్చుమని పలికిన నక్కలికి యిట్లనియె.

నీ వెవ్వరవు ? ఎందుఁబోవుచుంటివి ? నీయొద్ద నేమియు లేదుగదా ? నిన్ను వీండ్రేమిటికి పీడించుచుండిరని యడిగిన నా వర్తకుం డిట్లనియె. అయ్యా ! నా కాపురము ధారాపురము. నేను రత్నవర్తకుఁడ. నా పేరు రత్నపాలుఁ డందురు. రత్నములు మూటఁగట్టికొని గుఱ్ఱముపై నెక్కి యలకాపురంబున కరుగుచు దారి దెలియక నీ యడవిలోఁ బడితి. ఇందు ముచ్చులు నన్నుగాంచి యడ్డగించిరి. అప్పుడు నేనొక యుపాయముఁ జేసి గుఱ్ఱమునందు విడిచి పారి వచ్చి వారికిఁ దెలియకుండ నా మూటనొక వృక్షమూలమునఁ బాతిపెట్టితిని. ఆ గుఱ్ఱముపైనున్న మూటలో నేమియు లేకుండుట విమర్శించి నన్నుఁ బట్టుకొనుటకుఁ దరిమికొని వచ్చిరి. నేనంతకుమున్నె యామూల్లె దాచితిని కావునఁ బట్టువడినది కాదు. నన్నా మూటఁజూపుమని నిర్బంధించుచున్నారు. ప్రాణములైన విడువ సాహసించితిని గాని మూటజాడఁ జెప్పితిని కాను. ఇంతలో మీరు వచ్చి విడిపించితిరి. ఇదియే నా వృత్తాంతమని చెప్పెను.

అప్పుడు లీలావతి నవ్వుచు వర్తకుల లక్షణము లిట్టి యుండును. ఆ మూట యెందున్నదో నీవు చెప్పఁగలవాయని యడిగినఁ జెప్పఁగలను అక్కడికి బోవుదము రమ్ము. మీ చెంతనున్న నాకు దొంగల భయము లేదని పలుకుచు నొక చెట్టు మొదటికిఁ దీసికొనిపోయి యందుఁ బాతిపెట్టించిన రత్నముల మూటఁ దీసి చూపుచు నిఁక బోవుదము లెమ్మని పలికెను. లీలావతి యా మూట నందుకొని హయముపైఁ బెట్టికొని యతండు తనతో నడచుచుండ నా కత్తలాని మెల్లగా దోలుచు వర్తకుఁడా ! నీవు ధారానగరము బయలుదేరి యెన్ని దినములైనది. మీ రాజు కుశలియై యున్నవాఁడా ? యని యడిగిన నతం డిట్లనియె.

అయ్యా ! నే నిల్లు వెడలి యిరువది దినములైనది. ఇప్పటి మా రాజు కడు క్రూరుడు. అన్నకుమారుని భోజునను వానిని రాజ్యలోభంబునఁ జంపించి పిమ్మటఁ బశ్చాత్తాపముఁ జెందుచు నగ్నిఁ జొచ్చుటకు సిద్ధపడియెను. ఎవ్వడో సిద్ధుఁడు వచ్చి భోజకుమారు నాయనెలలోఁ బ్రతికించి తీసికొనివత్తునని చెప్పుటచేఁ జావక నా యాసతో నుండెను. తరచు నేను దేశములు తిరుగుచుండుటచేఁ బురవిశేషములు నాకంతగా దెలియవని చెప్పెను. అమృత బిందువులవలె నా పలుకు చెవులకు సోకినయాకోకస్తని యుబ్బుచు నావర్తకుని బాంధవు డామాటయే యనుచుండెను.

అట్లు వారు మాట్లాడికొనుచు నాటి సాయంకాలమునకు నొకపల్లె జేరి, ... నొకానొక గడ్డి వారొక యింటిలోఁ బండుకొనిరి. మరునాఁడు లేచిచూడ ... గుఱ్ఱము కనంబడలేదు. ఎవ్వరో తోలికొని పోయిరని నిశ్చయించి పిమ్మట

నెట్లు పోవలయునని యాలోచించుచుండఁగా నిరువురు కూలివాండ్రు వచ్చి అయ్యా! మేము పేదవాండ్రము మూటలు మోచికొని మీ వెంబడి వత్తుము. బత్తెము పెట్టినఁ జాలని యడిగిరి.

ఆ మాటలు సత్యములని నమ్మి వారిరువురు మాకు మూటలు లేవు. దారిఁ జూపినం జాలు. మీకుఁ దగిన పారితోషిక మిత్తుమని చెప్పిరి. అందులకు వాండ్రంగీకరించి యతిపిసయమునఁ జూపుచు ముందు నడచుచు గండకములు నేరుచు నేర్పరితనంబున గొంతదూరముఁ దీసికొనిపోయి యొక మహారణ్యములోఁ బ్రవేశ పెట్టిరి. లీలావతి పురుషవేషముతో నడుము బిగియించి కరంబునఁ గరవాలము గ్రాల సింహగమనంబున వారి వెంట నడచుచుండెను. అమ్మహారణ్యంబున నొకలోయలోఁ గొందరు కోయవాండ్రెదురై నిలునిలుండని వారినదలించిరి. అప్పుడు లీలావతి ముందు నిలిచి మమ్మేటికి నాటంక పెట్టితిరి? మీ యభిప్రాయ మేమని వాండ్రు మీ యొద్ద సొమ్ములున్నవి. అందుఁబెట్టి పొండని పలికిరి. ఆ కలికి తమవెంట వచ్చిన కూలివాండ్రు వారితో మాటాడుటఁ జూచి కోపావేశముతో నా యిరువుర శిరములు ముందుగ నఱికి లేళ్ళగమికురుకు సింగంబు చందంబున నా యాటవికులపైఁబడి నరకుటయు యథాయథలై యా యథములు అందరుఁ బారిపోయిరి. ఆమె పౌరుషముఁ జూచి యా వర్తకుఁడు వెరఁగుపడుచు వెనువెంటఁ దియగంపోచ్చెను. అట్లడ్డుపచ్చిన ముచ్చులనెల్ల, గడతేర్చి యాపడఁతి తెరవుగానక నలుమూలలు సూచుచు గమ్యస్థానము గురించి విచారించుచుండెను.

అని వచియించిన మణిసిద్ధుండు తత్కథాశేష మనంతరావసథమ్మున నిట్లు చెప్పదొడంగెను.

తొంబదినాలుగవ మజిలీ.

ఘోటకుమారుని కథ

రాజపుత్రా! చిత్తగించుము. నీ తండ్రి [illegible] నా చెప్పినట్లు చేయుట సంగతియెంతేని. సజ్జనులు [illegible] గోటిసుతన్ని మన్నించినట్లు సంతసింతురు. ప్రాణాపాయంబున [illegible] విరోధమనె [illegible] ఈ [illegible] మాలోచించెను. నీవు [illegible] వరిజనులతోఁ [illegible] సమయము [illegible] చెప్పెదను. [illegible] నీ పినతండ్రి యనుభవింపఁగలడా? [illegible] విరోధము కలుగఁజేసి దేశమున గలతలు పుట్టించెదను. [illegible] నుపాయము [illegible] తెలియఁజేసెద. [illegible] [illegible] భోజసమాయన కుపదేశించుటయుఁ బదసుమతి నపసరించి

యా రాజపుత్రుఁడు తురగారూఢుండై నాటి వేకువజామున ననుచరులతోఁగూడ నొక యడవి మార్గంబునంబడి నడువఁ దొడంగెను.

అల్లంత ప్రొద్దెక్కువరకుఁ దురగమునుఁ జురుకుగా నడిపించి యా రాకుమారుఁడు చండభాను కిరణంబులు సోఁకి చరణంబులు తచ్ఛాయాచరణంబు నభిలషింప ననుచరులలో నొకని! అలకాపురమునకు మార్గము మీరెఱుంగుదురా? ఎంత దూరమున్నది? పోయినకొలంది యరణ్యాగమ్యముగాఁ గనంబడుచున్న దేమి? ఒకచోటఁ గొంతసేపు విశ్రమించి యేగవలయును. నాకీ పయనము చాల బడలికగా నున్నది. హూటాహూటి నడలచేఁ బెద్దదూరము వచ్చితిమని పలికిన నాకింకరు లిట్లనిరి.

రాజపుత్రా! మమ్ముల కాపురముఁ గ్రొత్తదారిం దీసికొని పొమ్మని ప్రధాని నియమించెను. ఈ త్రోవ తరచు జనులు నడచుచున్నది. కాదు. పది దినములకుగాని మన మలకాపురముఁ జేరలేము. ఆహార పదార్థములు తెచ్చితిమి. నీరుగల తావున నిలిచి భుజింతురుగాక. విశ్రాంతి వహించియే పోవచ్చును. తొందర యేల? మీ రతిసుకుమారులు గదా? అని పలుకుచు నొక చెట్టునీడ నా భోజుని విశ్రమింపఁజేసి ప్రాంతభాగముల కరిగి జలముఁదెచ్చి యుచితాహారమున నతనిం దృప్తుఁగావించిరి. అతండు విశ్రాంతిఁజెందిన పిమ్మటఁ గ్రమ్మర బయలుదేరి రాత్రికే కొండపల్లి నైనఁ జేరవలయునని తలంచిరి కాని యట్టికొట్టిక యెద్దియునాఁడు గనంబడినదికాదు. చీకటి పడకమున్న యొక పొదరిల్లు బాగుఁజేసి పల్లవశయ్యఁ గల్పించి రాజపుత్రునందుఁ బరుండఁజేసి పరిచారకు లిరువురు నాయుధహస్తులై కాచికొని యుండిరి.

భోజుండారాత్రియెల్లఁ దనతండ్రి చూపించిన దుర్నయమును గురించి విచారించుచు నెట్టకేల దెల్లవార్చెను. సూర్యోదయంబుఁ గాల్యకరణీయంబులు తీర్చికొని బయలుదేరిరి. ఆ మార్గమొక కొండలోయను దీసికొని పోయినది. మార్గముఁ దప్పితిమని యా సేవకులనుకొని తొట్రుపడఁజొచ్చిరి. ఒక కొండ కాల్వదరిని మధ్యాహ్న కృత్యంబులు నిర్వర్తింపం జేసిరి. నాటి సాయంకాలమున కాయడవి దాటక పోయితిమేని క్రూర సత్వంబులవలని ప్రమాదము గలుగక మానదని తలంచుచు వెంటనే బయలుదేరి యతివేగముగాఁ బయనము సాగించుచుండిరి. కొంతదూరము పోయినంత నొకవటపాదపంబు శాఖాసమూహముచే నలుదెసల నావరించి దిక్పతుల నగరంబుల కరుగ నమరించిన రాజమార్గమోయన నొప్పిల్లుచున్నది. శీతలసాంద్రచ్ఛాయాభిరామంబగు నా వృక్షమ్ముక్రింద భోజుండనుచరులతోఁ గూడఁ గొంతసేపు విశ్రమించి ప్రయాణంబునకై [illegible] కింకరులతో [illegible].

ఇది మహారణ్యము. ఇందు మనుష్య సంచారము లేదు. ఇంతలోఁ జీకటి [illegible]. పోయినకొలఁది తరులతాగుల్మములు [illegible]చున్నవి.

ఇందు మన సత్వమునకు మిగిలిన సత్వంబు లుండవచ్చును. నేటి రాత్రి యీధాత్రీజము శాఖాంతరమున వసించి గడుపవలయును. ఇకఁబైనము సాగింపవలదని నియమించిన నాకింకరులంగీకరించి విశాలమగు నొక శాఖాంతరాళమున శయ్యా నమరించి యతండు పండుకొని నిద్రించుచుండ నిరువురు మేల్కొని కాచుచుండిరి. అట్టి సమయమున మీద కొమ్మలసందున నేదియో యద్భుతమైన వెలుంగుగనంబడినది. ఆ కాంతి చూచి యా భటులలో నొకఁడు—

ఒకఁడు — ఓరీ! ఆ కాంతి చూచితివా? ఇందుఁ గొరవిదయ్యము లున్నవి సుమీ?

రెండవవాడు—అమ్మయ్యో! ఆ మాట నాకేల చెప్పితివి? నాకు దయ్యమనిన గడు భయము. నే నటు చూడలేను. అది యేమి చేయుచున్నది?

ఒకడు—ఆహా! నీవెంత పిరికివాడవు? ఈ కత్తి చేతిలో నుండగా నా దయ్యము మనల నేమి చేయగలదు?

రెండవవాడు—కత్తులతో వానినేమి చేయగలము? వానికి రూపము లేదు. కనంబడకుండ వచ్చి మీదబడి ప్రాణములు లాగునని చెప్పుదురు.

ఒకడు—ఆలాగునా? ఆ మాట నే నెఱుగను. అయ్యో! ఇది మీదబడి మనల జంపును గాబోలు!

రెండవవాడు—ఇదిగో! నాకప్పుడే యావేశ మగుచున్నది. ఒడలు వణకు చున్నది చూడుము.

ఒకడు—అక్కటా! బుద్ధిసాగరుఁ డీరాజపుత్రుని బదిలముగా నేనమామ యిల్లుఁ జేర్చితిమేని మంచికానుక లిప్పింతునని చెప్పుటచే నాస పడి వచ్చితిమి. చచ్చిన తరువాత నీ కానుక కేమి చేయుదుము? ముంజుకా! పాపాత్ముడా! నీ మూలమునననే యీ యిక్కట్టు మాకు సంప్రాప్తించినది.

రెండవవాఁడు—తమ్ముఁడా! నాకు నోటినుండి మాట రాకున్నది. ఆ దయ్యము మీదఁబడి కుతుకఁ బట్టుకొన్నది. [illegible] నా రాజపుత్రుల గాపాడుచుండవలయును జుమీ?

ఒకఁడు—[illegible] యున్నది. అప్పుడే మీదఁబడినదని చెప్పుచుంటివేల? నీకంటె నేనే కొంచెము ధైర్యవంతుఁడఁగదా! ఈ రాజపుత్రుని లేపుదునా?

రెండవవాఁడు — (గద్గదస్వరముతో) లేపు. లేపు. [illegible] ప్రయోగ [illegible] ?

ఒకఁడు — రాజపుత్రా! రాజపుత్రా! (అని వికృతస్వరముతో పిలుచుచున్నాడు)

భోజుఁడు - (అదరిపడి లేచి) ఏమిరా! నన్ను మంచిస్వప్నాంతరమున లేపితిరి. ఆకల మంగళాభిముఖమైనది గదా.

రెండవవాఁడు—మీకు మంగళాభిముఖముగానే యున్నది. మా కమంగళాభిముఖ మగుచున్నది. చూడుము.

భోజుఁడు—అట్లు వికృతముగా మాట్లాడుచున్నావేమి? ఏమి యుపద్రవము వచ్చినది?

ఒకఁడు - కొరవిదయ్యము కొరవిదయ్యము.

భోజుఁడు - ఎక్కడ? ఎక్కడ?

ఒకఁడు - అదిగో? ఆ కొమ్మలసందున.

భోజుఁడు - (చూచి వెరఁగుపాటుతో) మూర్ఖులారా! అది కొరవిదయ్యమని యెట్లు నిశ్చయించితిరి?

ఒకఁడు - కానిచో నా కాంతి యెట్లు వచ్చినది?

భోజుఁడు — ఆ తేజము కడు మనోహరముగా నున్నది. కొరవిదయ్యము కాదు.

ఒకఁడు — అప్పుడే వీని కంఠముఁ బట్టుకొన్నదని వీఁడు మొఱ పెట్టుచున్నాఁడే?

భోజుఁడు — భ్రాంతి యట్లు చేయును. వెరవకుఁడు. అది పిశాచము కాదు.

రెండవవాఁడు — అమ్మయ్యా! ఇప్పుడు నాకుఁ గొంచెము మాట వచ్చుచున్నది.

ఒకఁడు - చెడుగా, ఇందాక దయ్యము నా పని పట్టుచున్నదని పిల్లల నా కప్పగించితివి కాదా! ఇంతలో నెక్కడికిఁ బోయినదిరా?

రెండవవాఁడు - రాజపుత్రుఁ డది దయ్యము కాదని చెప్పువరకు నా శరీరము నే నెరుఁగను. అది యేమో నాకుఁదెలియదు. నీవు మాత్రము వెరవ లేదేమి?

అని వారిద్దరు పంతము లాడుకొనుచుండ నవ్వుచు భోజుఁడు మూర్ఖులారా? పిశాచ మనునది యొకటిలేదు. అది భీతిపరులను భ్రాంతివశమున బాధించుచున్నట్లు కనబడును. ఇందుల కొక యితి హాసముగల దాకర్ణింపుఁడు!

సులోచనకథ

కాళిందీనదీతీరంబునఁ గుంజికయను గ్రామంబునఁ బ్రజ్ఞావంతుఁడను బ్రాహ్మణుఁడు సులోచన యను భార్యతోఁ గాపురముఁ జేయుచుండెను. విద్యాగంధరహితుఁడైన యతని పేరు నేతిబీరకాయవలె నిరర్థకమై యున్నది. అతనిభార్య సులోచన మనోహర రూపసంపన్న యగుట జూచువారి కా దాంపత్యము వికటముగా నున్నదని తోఁచక మానదు. సులోచన భర్తయందనురాగము లేనిదైనను నక్కపట మొరులకుఁదెలియనీయక విధిలేక నతనితోఁ గాపురము చేయుచుండెను.

ఒకనాఁడు ప్రొద్దుట నా ముద్దులగుమ్మ బిందె తీసికొని నీటికై యేటి కరిగినది. అప్పుడు మిగుల భాగ్యవంతుఁడును రూపసంపన్నుఁడగు నొకవర్తకుఁ డెండేనిం బోవుచు దంతధావనమునకై తానెక్కివచ్చిన గుఱ్ఱమును తీరమున నిలిపి రేవులోనికిం బోయెను అప్పుడు దైవికముగా సులోచన యొక్కరితయే యా రేవులో నున్నది. ఆ చిన్నదాని రూపము సార్థవాహుని హృదయము నాకర్షించినది. ఆ సొగసుగానిం జూచి యా చిగురుబోఁడి డెందము వికారము నొందినది.

ఇరువుర చూపులను ద్రాక్కుఁ జేసి కందర్పుఁడు వారి చిత్తములకు ముడి వైచెను. లజ్జాభయసంభ్రమములతో నిద్దరుఁ దొట్రుపాటుఁ జెందిరి. అప్పుడు వర్తకుఁడు సాహసించి చిగురుబోఁడీ! నీ వెవ్వని భార్యవు? నీ పేరేమి? నీ తల్లిదండ్రు లెవరు? కుసుమకోమలివైన నిన్నిట్లు కష్టపెట్టుచున్న నీ మగఁ డెంత కఠినుఁడో కదా? నేనమైనచో నీ వంటి యందకత్తెను బూవులలోఁ బెట్టుకొని కాపాడక పోవుదునా? యని పలికిన నగ్గరితసిగ్గు విడిచి లేతనవ్వుతో మేము బ్రాహ్మణులము. నా వల్లభుఁడు మంగళసూత్రమును గట్టుటచే దేహమునకే వల్లభుఁడు. మనోవల్లభుఁడు కాఁడు. పురాకృత మనుభవింపక దీరదుగదా? నాకును మీ వంటి భర్త దొరికిన నెట్టి వేషమైన వేయగలనని పలికినది. ఆ వర్తకుఁడు బోఁటీ! స్వకృతముల నిందింపక పూర్వకృతములని ప్రజ్ఞాహీనులు చెప్పుచుందురు. ఇప్పుడు నీవు నా వెంటరమ్ము. నీ పూర్వకృతమేమి చేయునో చూతము. తెలియక దైవముమీఁదఁ ద్రోయుచుందురు. మందమతులు సుఖపడ నేరకఁ బ్రారబ్ధమని పలుకుదురు. అట్టివాని నే నేమియు విశ్వసింపను. నన్ను నీవుఁ బెండ్లియాడిన రాజభోగములందఁ గలవు. నీ పూర్వకృతమంతయు బటాపంచలై పోఁగలదు. అందులకు సమ్మతింపక పోవుటయే పూర్వకృతమని చెప్పిన నప్పుఁడఁతి యిట్లనియె.

అందులకు నా కేమియు సందియము లేదు. ఇప్పుడు చెప్పిన మాటలు తరువాత నిలువవు. నీ కిష్టమైన నీ భార్యకిష్టమగునా? నా కేల యాసఁ జూపెదవు. నీ దారిని నీవు పొమ్మని యుత్తరముఁ జెప్పిన నతండు తలోదరీ! నా భార్య చని పోయినది. క్రొమ్మఱఁ బెండ్లియాడుటకుఁ దగిన కన్య నరయుటకే పోయితిని.

ఎందునుం దగినయువతి దొరకినది కాదు. ఈ గంగ సాక్షిగానిన్ను భార్యగాఁ గైకొని నీ వలనం గలిగిన సంతతికే నా యైశ్వర్యమంతయు నిచ్చెద. నా వెంట రమ్మని పలికిన నక్కలికి యుబ్బుచు ననుమోదించినది.

అప్పుడా యొప్పులకుప్పను వర్తకుఁడు తన గృహమునుపైఁ గూర్చుండఁ బెట్టికొని తనదేశంబునకుఁ బోయెను. మర్యాదకులోబడక స్త్రీలు విజృంభించిరేని నాపువాఁడెవ్వఁడు? వా రేగినగడియ కెవ్వఁడో వచ్చి రేవులో బిందెనుమాత్రము జూచి యెవ్వతెయో నీటిలోఁబడి మునిఁగినదని కేకలు వైచెను. ఆ కేకలు విని పెక్కండ్రు ప్రోగుపడిరి. ఎవ్వరెవ్వరని యడలుచు నిండ్లలోనుండి కొందరు పరుగిడివచ్చిరి. బిందె యెవ్వరిదని పరీక్షించి చూడఁ దొడంగిరి. గృహములయం దాడువాండ్రను వెదకుచుఁ జీకటి గ్రామస్థులందరు తొందరగాఁ దిరుగుచుండిరి. అప్పుడు ప్రజ్ఞావంతుం డింటను భార్యం గానక పరితపించుచు నేటిదరి కరిగి బిందెం జూచి తనదే యని తెలిసికొని యురముఁ బాదికొనుచుఁ దనభార్య యిందుఁ బడినది వెదకుఁడని యాప్తులతో మొరవెట్టుకొనియెను. కొందరు గెడలఁబూని నీటిలో దిగి వెదకిరి. ఏ జాడయు దొరికినదికాదు.

రత్నమువంటి వాల్గంటి యట్టి నిర్భాగ్యునికిఁ దక్కునా యనువారును నీసితోఁ గాపురము చేయనేరక బలవంతమున నందుఁదిగిన దేమోయను వారును మంచిగుణవంతు రాలనువారును ప్రజలు గుంపులుగాఁ గూడికొని యా చిన్నదానిం గురించి చెప్పుకొనఁ దొడంగిరి. పిమ్మటఁ బ్రజ్ఞావంతుని బంధువులు వచ్చి విరక్తివచనంబు లుపదేశించి శోకము వాయఁజేసిరి. కొన్నిదినములకుఁ బ్రజ్ఞావంతుఁడు మరియొక కన్నెకం బెండ్లియాడెను. ఆ చిన్నది వేగమే కాపురమునకు వచ్చినది. ఆ యిల్లాలు చూలాలై యొకనాఁడు లేకి వచ్చినంతఁ బొరిగింటి యామె వచ్చి అయ్యో! నీ సవతి బలవన్మరణము నొంది పిశాచమైనది. దాని భయంబున గర్భవతులు యమునకుఁ బోవుటకు వెరచుచున్నారు. పెక్కండ్రం బట్టికొని పీడించుచున్నది. గర్భములు చెడఁ గొట్టుచున్నది. ఇంటఁ బెద్దవారలెవ్వరును లేరు. సోదెకుఁ బోయి యేమి కావలయునో యడిగి పీడఁ గట్టుము. ఈ జ్వరము గాలిలక్షణముకాని మరియొకటి కాదని చెప్పినది.

ఆ మాట విని రాధిక మేను ఝల్లుమన నీ వన్నమాట నిజమే. మొన్న నెండవేళ నీటికిఁ బోయితిని. అప్పుడేదియో యావేశించినట్లయినది. నా భర్త నా మాట వినిపించుకొనఁడు. ఇరుగువారు పొరుగువారే నాకుఁ దల్లిదండ్రులు. కనుక మనసకుఁ బొమ్మని చెప్పుమని ప్రతిమాలి కొనినది. అంతలోఁ బ్రజ్ఞావంతుఁడు వీధి నుండి యింటికి వచ్చెను అతనిం జూచి రాధిక వెక్కి వెక్కి యేడువఁ దొడంగినది. [illegible] యడుగులయుఁ బొరుగింటియామె యాతని నాక్షేపించుచు, దొలిచూలు [illegible] నొంటిగా నుండుట నీకుఁ దగునా? ఒక్కరితయ మొన్న నీటి కరి

గినదట. గాలిసోకి లేకి వచ్చినది. సోదెకుఁ బోయిరక్షరేకుఁ గట్టింపుము లేకున్న గర్భమునకు మోసము రాగలదని చెప్పినది.

అతండు భయపడుచు అత్తా ! నీవు నాకు సహాయము రావలయును. ఇట్టి గొడవ లేమియు నాకుఁ దెలియవని కోరిన నామె యంగీకరించినది అప్పుడే యీ యిరువురు సోదె చెప్పు దాని యింటికిం బోయి సాంబ్రాణిని పొగవైచి రాధికకు జ్వర మేమిటికి వచ్చెనో పెద్దలో పేరంటాండ్రో కనంబడి కావలసినవాని నడిగి పెట్టించుకొనుడు ఊరక గర్భిణీ స్త్రీని బాధింపకుడు. అని పలుకుచు నామె శకున మడిగినది. ఆ సోది కత్తెయు నాపె మాటలు గ్రహించి యావేశములో తాను సులోచననియు సవతి యౌన్నత్యము చూడలేక పట్టికొంటిననియు గర్భము చెడగొట్టెద ననియు దనకు దిగదుడుపు పెట్టి పుట్టెడు పట్టికి దనపేర పెట్టినచో తొలంగుదు ననియు నేమేమో వాకుచ్చినది. అప్పుడు ప్రజ్ఞావంతుడు కన్నీరు గార్చుచు దన భార్య నిజముగా వచ్చి యెదుర నిలిచినట్లు భావించుచు దా నా పై విషయమై పడిన దుఃఖమును ప్రకటించుచు గోరినదానికి నిబ్బడిగా నిత్తునని చెప్పి ప్రార్థించెను. దైవజ్ఞయు వారికిం జెప్పవలసిన విధు లన్నియు జెప్పినది

ఇంటికి వచ్చి ప్రజ్ఞావంతుడు రాధికతో నావృత్తాంత మంతయు జెప్పి మీదు గట్టి తీర్పవలసిన క్రియలన్నియు దీర్చెను. దైవికముగా నా రాధిక ప్రసవమైన వెంటనే యా శిశువు సమసినది. అప్పుడు రాధిక మిక్కిలి దుఃఖించుచు సవతిం దిట్టుచు సవతిబంధువుల నెత్తి పొడుచు నవ్విషయమై మగనితో దగవులాడ దొడంగినది. అప్పు డప్పుడు సులోచన రాధిక కావేశమై రాధికను బ్రతకనీయను. నా లోకమునకు దీసికొనిపోయెదనని ప్రేలించుచుండెను. జపములు చేయించి హోమములు గావించి రక్షరేకులు గట్టించి ప్రజ్ఞావంతుడు భార్య విషయమై పెక్కు చిక్కులు పడుచుండెను.

రాధిక క్రమ్మర గర్భవతియైనది. అప్పుడా ప్రజ్ఞావంతుడు మంత్రశాస్త్రజ్ఞుల సన్న్యాసుల బైరాగులు నాశ్రయించి రక్షరేకలు విభూతులు నెన్నియేని గట్టించెను. చివరకు రాధికకు గర్భస్రావమైనది. సులోచన రాధిక కావేశమై సంతతము విడువక ప్రేలింపుచుండెను. ఎక్కడికి బోయి శకున మడిగినను సులోచనయే గద్దెకు వచ్చి తాను రాధికను బ్రతుక నీయనని చెప్పుచుండెను. రాధికకు నిద్రాహారములు తగ్గినవి. రక్తమాంసములు కృశించినవి. అవయవము లన్నియు రక్షరేకులతో నిండియున్నవి తుద కెక్కడనో సోదెలో సులోచన గనంబడి సేతుస్నానము జేసినంగాని విడువనని చెప్పినది. ఆ మాట విని ప్రజ్ఞావంతుండు కొంతసొమ్మప్పు దీసికొని భార్యతో గూడ సేతుయాత్రలకు బయలుదేరి పోవుచు నొకనాడు సాయంకాలమునకుఁ గుంభకోణమ్ము జేరెను.

ఆ రాత్రి సత్రములో భుజించి పండుకొనిరి. దొంగ లెవ్వరో వారి మూట దొంగిలించుకొని పోయిరి. మరునాఁడు లేచి చూచుకొని ప్రజ్ఞావంతుండు తన యవస్థ యంతయుం దలంచుకొని దుఃఖించుచు నందున్న వారితోఁ జెప్పికొనియెను. ఈ యూర విత్రకర్మయను వర్తకుఁడు గలఁడు. ఆతఁడు మిగుల ధర్మాత్ముఁడు. యాత్రాపరులకు ధనసహాయముఁ జేయుచుండును. అతని భార్య [illegible] గడు దయావతి. వారియొద్దకుఁ బోయి నీయిక్కట్టు చెప్పుకొనుము. రామేశ్వరము నకు బోకపోకలకైన సొమ్మియ్యఁ గలడని కొందరతని కుపదేశించిరి.

అప్పుడు ప్రజ్ఞావంతుఁడు తన భార్యను వెంటఁ బెట్టుకొని యా భాగ్యవంతుని యింటికరిగెను. అతని యిల్లు దేవేంద్ర భవనము వలె నొప్పుచున్నది. వాకిలిలోఁ దాను గూర్చుండి పెరటిదారిని భార్యను లోనికిఁబంపి యావర్తకుని భార్యతో మన యవస్థఁ దెలిపి సహాయము చేయుమని యడుగుమని చెప్పెను.

రాధికయు మెల్లన లోనికిఁబోయి అమ్మగారెక్కడ నున్నారని పరిజనుల నడుగుటయు మేడక్రింద గదిలో భర్తతో నేదియో సంభాషించు చున్నదని చెప్పిరి. అల్లన నాగది ప్రాంతమునకుఁ బోయినది. రాధికకు చిన్నఁ మెత్తయిన బంగారము లేదు. పాదములకును దండలకు పసుపును ప్రేళ్ళకును రాగి రేకులును రక్షరేకులును తాటియాకు చుట్టలును తాయెత్తులును విస్తారముగా నున్నవి. ఆమె వేషముఁ జూచి వర్తకునిపత్ని వెరగు పడుచు దాపునకుఁ బిలిచి అమ్మా! నీ వెవ్వతవు? ఇక్కడి కేమిటికి వచ్చితివి. మేనంతయు రక్ష రేకులు కట్టికొంటివేల? నీ వృత్తాంతముఁ జెప్పుమని యడిగిన రాధిక యిట్లనియె.

రాధిక: మాది యుత్తరదేశము. పుండరీకయను స్త్రగహారము మా కాపురము. నా భర్తకు నేను ద్వితీయ భార్యను. సులోచనయను నా సవతి యమునలోఁ బడిమృతి నొంది పిశాచమై నన్ను మిగుల బాధించుచున్నది. రెండు కాన్పులు మాపినది. అన్న మురుగ నీయదు. నిద్ర పోనీయదు. మాసొమ్మంతయు మాంత్రికులకును దాంత్రికులకును సరిపోయినది. చివరకు రామేశ్వరమున కరిగి సేతుస్నానముఁ జేసినచో నది విడిచి పోవునని యొకసోదెలో గనంబడి చెప్పినది. అందులకై ఋణము చేసి మా యాత్రకుఁ బోవుచున్నారము. నిన్నరాత్రి సత్రములో మా మూట దొంగిలించుకొని పోయిరి. చేతఁ గాసైనలేదు. మీరు కరుణాత్ములని వింటిమి. మమ్ము రామేశ్వరముఁ బంపిరేని మీరు కోటియజ్ఞములు చేసిన సుకృతమును బొందుదురు. సిద్ధయాత్రకుఁ జేసిన సహాయము కోటిగుణితము. ఇన్ని యౌషధులు ధరించినను [illegible] తగినది కాదు. మమ్ము రక్షింపుఁడని యనేక స్తోత్రములు చేసినది.

[illegible] వర్తకుని భార్య నవ్వుచు నవ్వుచు భర్తం జేరి యీ వింత వింటిరా? [illegible] పిశాచము బట్టుకొని యెట్లు పీడించుచున్నదియో చూచితిరా? యని [illegible] చెప్పినది. ఆ వార్తవిని యావర్తకుఁడు రాధికతో నీ భర్త

యెందున్నవాఁడు? ఇటకుఁ దీసికొని రమ్మని చెప్పెను. రాధిక పోయి ప్రజ్ఞావంతు నచ్చటికిఁ దీసికొని వచ్చెను. ఆ వర్తకుఁడు దంపతుల పీఠములపైఁ గూర్చుండ నియోగించెను. వర్తకుఁడడుగఁ బ్రజ్ఞావంతుండు తన వృత్తాంత మంతయు నెఱింగించెను. అప్పుడు వర్తకునిభార్య నగలన్నియుఁ దీసివైచి ప్రజ్ఞావంతు నెదుటకు వచ్చి నమస్కరించుచు నే నెవ్వతెనో యెఱుఁగుదురా? యని యడుగుటయు నా బ్రాహ్మణుఁ డెగదిగఁజూచి తెల్లతెల్ల పోవుచు నేమియుం బలుకుటకు మాటరాక దిక్కులు చూచుచుండెను.

అప్పుడు వర్తకుఁడు బ్రాహ్మణుఁడా! వెరవకుము. ఎఱింగినఁ జెప్పుము తప్పులేదు. అని పలికిన విని ప్రజ్ఞావంతుఁడు ఈమె నా భార్య సులోచనలాగే యున్నదని జడియుచుఁ జెప్పెను. వర్తకుఁడు నవ్వుచు సులోచనయా! సులోచనలాగున్నదియా? చెప్పుమని తర్కించి మరిమరి యడిగిన సులోచనయే యని మెల్లగాఁ జెప్పెను.

సరిసరి. మంచివాడవే. మాటవరసకుఁ జూడుమనిన నీ భార్యయేయని చెప్పుచున్నావే. నీ భార్య పిశాచమైనదికాదా? ఇక్కడికెట్లు వచ్చునని యడిగినఁ బ్రజ్ఞావంతుఁ డేమియు మాటాడ నేరక భ్రాంతుండై చూచుచుండెను. అప్పుడామె బ్రాహ్మణుఁడా! నేను నీ భార్య సులోచననే. లలాటలిఖిత దోషంబున నా వర్తకుఁడు దారిం బోవుచు రేవులోఁ దారసిల్లుటయు వెంటంబడి వచ్చితిని. నే నిట్టియైశ్వర్య మనుభవించుచున్నను మనసున నాకళంకము బాధించుచునే యున్నది. ప్రారబ్ధమెంత వారి కిని ననుభవింపక తీరదు. మీరు కనంబడిరి చాలా సంతోషమైనది. నన్ను నరకమునకుఁ బోవకుండ దీవింపుఁడు. మీకుఁ గావలసినంత ద్రవ్య మిప్పించెదను. ఈమెకు శరీరమున బుట్టినరోగమును పిశాచమనియుఁ బ్రయోగమనియు భ్రాంతిపడి వైద్యచికిత్సలం జేయుచున్నారు. సోదెకత్తెయలు వచ్చిన వారి యభిప్రాయముల ననుసరించి చెప్పుచుందురు. నేనును బ్రతికి యుంటిగదా యామె నెట్లు పట్టుకొంటిని? ఇప్పటికైన నీ భ్రాంతి వదిలినదియా? పుడమి నాడు వాండ్ర కంపరిరి నీ వెఱిఁగియున్నది. నిజానిజంబులు విమర్శింపక వీరు ప్రయోగము సేసిరనియు వాండ్రు [illegible] బాధించుచుండిరనియు నిందించుచు నూరక వాచాదోషముల నొందుచుందురు. ఇక మీ రెక్కడికిని బోవలదు. ఇక్కడనే యుండుఁడు. మీ భార్యకు మందు నిప్పించి రోగము మాన్పింపఁ జేసెదనని తన వృత్తాంత మంతయుం జెప్పినది. ప్రజ్ఞావంతుఁడు విభ్రాంతుఁడై చూచుచుండెను. రాధికయు విస్మయముఁ జెందుచు అక్కా! నన్ను నిందించినందులకు నాతప్పు మన్నింపుము. ఎక్కడికిఁ బోయినను నీ వసతి బాధించు చున్నదనియే చెప్పుచుందురు. ఇసిరో పిశాచమనునదేమ కాదోయి! భ్రాంతియే యిట్లు బాధించుచున్నదియా యని పలికినను

అప్పుడు చిత్రవర్మ ప్రజ్ఞావంతునకి సవిషాదముఁ జెప్పుకొని యొకదివ్య నౌషధము వసింప నిచ్చెను. రాధికను భ్రాంతి వదలినంతఁబది దినములకే యారోగ్యమంతయు వదలినది. భార్యామూలమునఁ బ్రజ్ఞావంతుఁడును రాకిరియు రాజభోగము లనుభవింపుచుండిరి. కావునఁ బిశాచ భ్రాంతి మనోజన్యమఁ దృఢచిత్తుని బాధింప నేరదు. ఆ తేజము పిశాచముకాదు. మీకు వెరపు గలిగినఁ బండుకొనుఁడు. నేనుఁ గాచికొని యుండెదను. అనిచెప్పి వాఁడు నిద్రించుచుండ రాజపుత్రుండు ఖడ్గపాణియై యా తేజముగురించి వితర్కించుచు మేల్కొనియుండెను. అంతలోఁ దెల్లవారినది. అప్పుడు భోజుం డాతేజము గనంబడిన కొమ్మదాపునకుం బోయి పరికించి చూచెను. జటావటలపరివేష్టిత శిరస్కుండై యొక కొమ్మనందు తల క్రిందుగాఁ దపము జేయుచున్న యొక తపస్వి యతనికిఁ గన్నులపండువు గావించెను. కరకమలంబులు మోడించి నమస్కరింపుచు నోహో! తపఃప్రభావంబున నీ తాపసోత్తముని దేహంబున దివ్యతేజంబు బయలు వెడలినది. ఈ తేజంబుఁ జూచి మతిహీనులు కొఱవిదయ్యమని శంకించుకొనిరి. ఈ ముముక్షువు నాతో మాటాడిన నావంటి ధన్యుఁ డెందును లేఁడు నేను మిగుల ధన్యుఁడనని తలంచుచున్నంతలో నాజటివరుండు కన్నులం దెరచి యంతర్దృష్టి మాని యందు నిలువంబడి యెదుర వినమ్రుఁడై యున్న భోజకుమారుం జూచి యోహో! నీవెవ్వఁడవు. ఈ దుర్గమ కాంతారమున కేల వచ్చితివి? నీ వృత్తాంతం బెఱింగింపుమని యడిగిన భోజుం డిట్లనియె.

మహాత్మా! నేను ధారానగరాధీశ్వరుండైన సింధులభూపాలుని కుమారుండ. నాపేరు భోజుఁ డందురు. నా బాల్యంబున మా రాజ్యంబు మాతండ్రి ముంజుఁడను తన తమ్మున కధీనముఁ జేసి స్వర్గస్థుం డయ్యెను. మా పినతండ్రి రాజ్యలోభంబున నన్ను జంపుమని యడవికిఁ బుత్తెంచెను. సదయహృదయులై కింకరులు నన్నుఁ జంపక యెక్కడికేని బోయి బ్రతుకుమని విడిచిపెట్టిరి. జీవులకు ప్రాణాశకన్న ప్రియమగు మఱియొకటి లేదుగదా? నేను నగరము విడిచి ప్రాణభయంబున నెంజేసిం బారిపోవుచు మార్గముఁ దప్పి యీమహారణ్యములలోఁ బడితిని. ఒకొక్కప్పుడు కీడు మేలునకే కారణమగునని చెప్పిన యార్యోక్తి సత్యమైనది గదా. మా పినతండ్రి గావించిన యపకారము నా కుపకారమైనది. ఇందు దేవర దర్శనమైనది. నా పూర్వకృత దురితములన్నియు బటాపంచలైనవి. సుకృతములు ఫలించినవి. ఏనింక నెక్కడికిం బోఁజాలను. మీ పాదముల నాశ్రయించుకొని యుండెదను. నాకు ముక్తిమార్గముపదేశింపుము. బాలఖిల్యాది మహర్షులవలె వృక్షశాఖ నవలంబించి తపము జేయుచున్న మీ నామాక్షరముల వినఁ గుతూహలమగుచున్నది. గోప్యము [illegible] వక్కాణింపుమని యత్యంత వినయ [illegible] నాబాలకుఁ డిట్లనియె.

తపస్వి: నీ యాకార చిహ్నంబులు నీ సుగుణ గౌరవములఁ బ్రక
టించుచున్నవి. [illegible] చెప్పినట్లు నీవు మహాత్మభావముతోఁ [illegible] బాలింపఁగలవు.

నీకుఁ దపంబున కిది యవసరముగాదు. నాపేరు సర్వసిద్ధి యండ్రు. మోక్షేచ్ఛ నిందుఁ దపం బొనరించుచున్నాఁడ. నాకు నీయం దనుగ్రహము గలిగినది. నీ వినయమునకు మెచ్చుకొంటిని. నీకు ధూమవేదియను "సిద్ధి" నుపదేశింతు. నొక యౌషధి దీపముపై వైచితివేని యా వెలుగు తగిలిన లోహంబు లన్నియుఁ గాంచనమగును. మరియు నీ సిద్ధివలన లోకవిఖ్యాతి వడయుదువు అని పలుకుచు నా సిద్ధప్రవరుండా సిద్ధి నతని కుపదేశించి తత్ప్రభావసంజనితములైన పదార్థములచే భోజుం దృప్తుం జేసి పొమ్మని యానతిచ్చి యత్తాపసుండు వెండియుఁ దపంబు జేయఁ దొడంగెను.

భోజుండును గ్రమ్మర భూజము మూలమున కరుదెంచి యత్తేజమ్మొక యౌషధీ విశేష మని కింకరుల కెరింగించి తురగారూఢుండై వారితోఁగూడ బయలు వెడలి వడిగాఁబోవుచు నా సిద్ధివలన లోకంబున దరిద్రులు లేకుండఁ జేయుదునని సంకల్పించుచుండెను. అట్లు గొంతదూరము పోయి మార్గాన్వేషణము గావింపుచున్న సమయంబున నొకకొండ దాపున మమ్మీయడవివాండ్రు చంపుచున్నారు. పుణ్యాత్ములెవరైన వచ్చి రక్షింపరే ? యని యొక యార్తనాదము వినంబడినది. ఆ ధ్వని విని భోజకుమారుండు త్వరయంబున హయంబు నా దెసకు నడిపించుచుఁ గింకరులతోఁ గూడ ముహూర్తకాలములో నావిపన్నుల యొద్ద కరిగెను.

అందొక కొండదేవత గుడి యెదుట నొక పురుషుని స్త్రీని మెడకు నింబ పల్లవములఁ గట్టి బలి యిచ్చుటకుఁ గొందఱు వాండ్రు ప్రయత్నించుచుండిరి. పురుషుఁడు గిలగిలఁ గొట్టుకొనుచుఁ గేకలు వైచుచుండెను. స్త్రీ దుర్గకు సాష్టాంగ మొనఁగి మోడ్పు చేతులతో వివశయై పడియుండెను. అట్టి సమయమున నాయుధహస్తులై యరుదెంచిన యా వీరపురుషుల మువ్వురం గాంచి యయ్యాటవికులు వెఱచి తలయొక దెసకుం బాఱిపోయిరి. అప్పుడు భోజకుమారుండు కింకరులచే నా పురుషుని కట్లు విప్పించి యోయీ ! మీ రెవ్వరు ? ఈ మహారణ్యమున కేమిటికి వచ్చితిరి ? ఈ చిన్నది నీకేమి గావలయును ? మీ వృత్తాంతముఁ జెప్పుమని యడిగిన నతండు కటకటఘటితాంజలి పుటుండై యిట్లనియె.

మహాత్మా ! మీరు శమనలోకాతిథులమైన మమ్ము వెనుకకు లాగికొని వచ్చితిరి, ప్రాణదానముఁ గావించిరి. నా కాపురము ధారానగరము. నేనొక వర్తకుఁడను. నిప్పడతి యెవ్వతియో నాకుఁ దెలియదు. రాచకుమార్తెయని యూహించుచున్నాను. పురుషవేషము వైచికొని యరణ్యాంతరమున నెక్కడికో పోవుచు మార్గమధ్యమునఁ బోయలఁ జిక్కి యుండఁ బరిమార్చి నా యిక్కట్టుఁ దాపినది. నేనామెను బురుషుఁడనియే

తలంచితిని. ఇరువురము గలసి వచ్చుచున్నప్పు డామె మా నగరప్రభువగు భోజకుమారుని వృత్తాంత మడుగుచు నాయన పినతండ్రిచే జంపఁబడెనను వార్తవిని మిక్కిలి పరితపించినది. ఆయన కెద్దియో బంధుత్వము గలిగి యున్నదని తలంపవచ్చును. ఒక పల్లెలో నామె గుఱ్ఱమును దొంగలు తీసికొనిపోయిరి. అప్పుడు మేము పాదచారులమై పోవుచుండఁ గొండవాండ్రు కొంచరక్తమై మమ్ము బెదరించిరి. వారి నెల్ల నీ వారి జాల్మి కౌక్షేయకధార కాపాలికిఁ గావించినది.

అప్పుడీయదవివాండ్రెల్ల నాలోచించికొని మాకుఁ దెలియకుండ వెను వెంట వచ్చి యామె చేతనున్న కత్తిలాగికొనిరి. పిమ్మట మూర్గురు వచ్చి ముట్టడించి మమ్ముఁ బట్టికొని కట్టి యీ కొండదేవతకు బలియిచ్చుటకుఁ దీసికొనివచ్చిరి. అప్పుడీమె యాఁడదని తెలిసినది. ఈమె చేత గటారియే యున్నచో నెందరు వచ్చినను లక్ష్య పెట్టక పోవునని తన వృత్తాంత మంతయు నా వర్తకుఁ దెలిగించెను.

ఆ వృత్తాంతము విని భోజుం డాశ్చర్యమందుచు నయ్యిందువదన గట్టిన చీరను విలోకించుచున్నంత నక్కాంతారత్నము కన్నులు మూసికొని హా! భోజనరేంద్రా! నేనుగూడ వచ్చి యింద్రలోకములో నిన్నుఁ గలసికొనియెద. నన్నుఁ గురించి యించుకఁ దాళుము. అని పలవరించుటయు నతండు ఔరా! ఇత్తలోదరి నన్నిట్లు స్మరించుటకుఁ గతం బేమొకో? నా పరిచయ మెచ్చట గలిగినది. తలంచికొన నెన్నఁడును నీ యన్ను మిన్నం గన్నది విన్నదియుఁ గూడ జ్ఞాపకము లేదు. ఈమె వలననే నిజముగాఁ దెలిసికొనియెదంగాక యని నిశ్చయించి యామెం బ్రబోధింపుమని యా వర్తకుని నియమించెను.

రత్నపాలుండు అమ్మా! లెమ్ము లెమ్ము మనయిక్కట్టు లన్నియు నీ పుణ్యాత్ముడు వచ్చి విచ్ఛిన్నముఁ గావించెను. శత్రువులు కాందిశీకులైరని లేపిన నాపికవాణి యల్లన లేచి యెదుట నవమదనుండో యననొప్పుచున్న భోజకుమారుం గాంచి లజ్జాభయ సంభ్రమములతో నించుకతొలఁగి తల వంచుకొనియీతం డెవ్వఁడొకో యని యాలోచించుచున్న సమయంబున భోజుం డిట్లనియె

సాధ్వీ! నీ తల్లిదండ్రు లెవ్వరు? నీ పేరేమి? ఎందుబోవుచుంటివి? భోజుని స్మరించితి వతఁడు నీ కేమికావలయును? నీ వృత్తాంత మెరింగించి మా సందియములఁ బోకార్పుమని పలికిన నక్కలికి యొక్కింత చింతించియపాంగవిలోకనముల నతనిం జూచుచు నతనిరూప మెప్పుడో చూచినట్లు తలంచుచు నిట్లనియె.

మహాత్మా! ఆపత్కాలంబున వచ్చి ప్రాణదానముఁ గావించిన నీ వంటి యాప్తుండు మా కెవ్వరును లేరు నీ యొద్ద నిక్కము దాచిన పాతకము గదా? నేను [illegible] కూఁతుర నా పేరు లీలావతి యందురు. మా తండ్రి నాకు వివాహప్రయత్నముఁ జేయుచు ధరణియందు సుందరమునఁ బేరు వొందిన నృపనందనుల చిత్రఫలకము లన్నియుఁ దెప్పించి నాకుఁ జూపెను. ఎవ్వరిని వరింపక నేను ధారానగరా

భీష్మవంతుడగు భోజకుమారుని వరించితిని. మా తండ్రి నన్నా నరవాహనున కిచ్చి వివాహముం జేయుటకు నిశ్చయించి శుభలేఖలు వ్రాయునంతలో నాయన పిన తండ్రి రాజ్యలోభంబున నతనిం జంపించెనని వార్తవచ్చినది. అప్పుడు మా తండ్రి మరియొక రాజపట్టి కిచ్చుటకు నిశ్చయించెను. నా వార్త విని నేనొరు లెఱుంగకుండం బురుష వేషముతో బురముదాటిం తురగ యానంబున బయలుదేరి వచ్చితిని. మనోహరుండు స్వర్గస్థుం డయ్యెనని యెఱింగినను నా మనం బాపురి కరుగుటకు లాగికొని వచ్చినది. నా సంకల్పముం దలంచికొనిన నాకే వింత యగుచున్నది. ఈ వర్తకుండు చెప్పిన మాటల వినుటచే నతండు బ్రతికియున్నాడేమో యనునాస జనించినది. మార్గము దప్పి మేమీ యరణ్యములోం బడితిమి. ఆటవికులం గొందరం జంపుటచేం బగం బూని పెక్కండ్రు వచ్చి మమ్మమ్మవారికి బలి యియ్య నిశ్చయించిరి. ఇంతలో దేవర వచ్చి విడిపించితిరి. ఇమ్మహారణ్య మధ్యమునకు హటాత్తుగా నరుదెంచి మాకుం బ్రాణము లొసంగిన దేవర కులశీల నామంబులు వినంగోరుచుంటిమి. మీ బేసు రతనంపు పేరు వలె సంతతము నెడంద నిడుకొని యానందింతుమని యుక్త యుక్తముగాం బలికిన విని భోజుండు, ఆహా! యేమి యీ వింత? నా చిత్రపట మీ కలికి తండ్రియొద్ద కనిపినవా రెవ్వరు? బుద్ధి సాగరుండు కావలయును. అన్నన్నా! ఈ చిన్నది యెంత సాహసముం జేసినది. నా నిమిత్తమెట్టి చిక్కులంబడినది. ఔరా! దైవనియోగము. ఈ యోషామణిని బట్టమహిషినిగాం జేసికొననేని నరకముపాలై పోవకుందునా? ఇట్టి పతివ్రత భార్యయయ్యెనేని మదీయ వంశ మంతయుం బవిత్రమగునని తలంచుచు నతండు మరియు నిట్లనియె.

తరుణీ! మా కాపురము ధారాపురమే. భోజకుమారుని వార్త నేనును విని యుంటిని. పినతండ్రిచేం జంపంబడెనని చెప్పుకొనిరి. అట్టి వానిం బెండ్లి యాడక మాటలచే నిశ్చయింపంబడిన నీకు మరియొకనిం బెండ్లి యాడుట దోషము కాదు. మీ తండ్రిమాట నతిక్రమించి వచ్చుటయే దోషము అని చెప్పిన విని యప్పడంతి యిట్లనియె.

ఆర్యా! మనోవాక్కాయ కర్మంబులలో మనస్సే ప్రధానమని పెద్దలు చెప్పుదురు. మనసుచే నిశ్చయింపంబడిన వరుని విడిచి మరియొకనిం బెండ్లియాడుట తప్పని సావిత్రి చరిత్రమే చెప్పుచున్నది. మీది ధారానగరమంటిరి. భోజకుమారుండు నిక్కముగాం జంపంబడెనా? ప్రధానులు వేరొక తెరవేదియు నాలోచింపలేదా? అతం డట్టి యక్రమ కార్యముం జేయుచుండ సామంతులేల యూరకొనిరి? పిమ్మట నా సూంజుండు పశ్చాత్తాపముం జెందెనని వింటిమే? తరువాత నేమి జరిగినదియో మీకుం దెలియదా? యని యడిగిన నతండు చిఱునగవుతో నేను మొదటి వార్త మాత్రమే వింటిని. పిమ్మట నేమయ్యెనో నాకుం దెలియదు. కృత కార్యానంతరము పశ్చాత్తాపము వలనం బ్రయోజన మేమి? యని యుత్తర మిచ్చెను.

అప్పుడా వర్తకుఁడు అయ్యా! తమ కాపురము ధారానగరమా? మీ పేరేమిటి? ఎవ్వని కుమారులు? ఎక్కడికిఁ బోవుచున్నారని యడిగిన నతండు విని పించుకొనక వేరెద్దియో ప్రస్తావముఁ జెప్పెను. అప్పుడు లీలావతి వర్తకుఁడా! వారి యభిఖ్య దాచినను నభిఖ్య దాఁగదుగదా? ఎవరైన మనకేమి? మన ప్రాణములఁ గాపాడిరి కావున మనకుఁ బ్రాణబంధువులు. మన మాయనకు సేవకులము. వారెక్కడికిఁ బోయిన మన మక్కడికిఁ బోవుదము. ఆయనకు మనల నూరిదారికిఁ జేర్పక తీరదు అని యతఁడే భోజకుమారుఁడని నిశ్చయించి యా సుందరి వాక్రుచ్చినది.

అవ్విషయ మతండు గ్రహించి రత్నపాలా! మనము సాయంతనము కాకమున్న యీ యడవిదాటి పోవలయును. ఇత్తరుణికిఁ దురగమెక్కు పాటవము గలదుగదా? మనము మగవారము నడువఁ గలము నా గుఱ్ఱము నీమె నెక్కుమనుమని పలికిన నక్కలికి యందుల కియ్యకొనినదికాదు. అందరు పాదచారులై పోవఁ దొడంగిరి. కింకరుఁడొకడు గుఱ్ఱమును వెంటఁ దీసికొని వచ్చుచుండెను. సాయంకాలము కాకమున్న వెనుకటిపల్లె కరిగిరి. అందలివారు వీరింగాంచి తమ్ముఁబట్టుకొనుటకై వచ్చిరని తలంచి యూరువిడిచి పారిపోయిరి. లీలావతియెక్కి వచ్చిన వెక్కిరింత యందే యున్నది. ఆ రేయి వారందు వసించిరి. మరునాఁడుదయకాలంబున భోజుం డయ్యంభోజముఖితో బోటీ! మేము వేరొక చోటికిఁ బోవుచుంటిమి. నీవీ గుఱ్ఱమెక్కి మీ పుట్టినింటి కరుగుము తోడు పంపెద నన నవ్వనిత వినతాననయై జనమనోహరా! శరణాగతుల విడిచిపోవుట యుచితమా? పుట్టినింటి కరుగుదాననైతినేని బొలుతనే యిల్లు వెడలక పోవుదును, నాకు మీతోడిదగతి. మిమ్మే భగవంతునిగాఁ జూచుకొందు. కపటము విడిచి మాట్లాడుడని కోరినది. అతఁడు నవ్వుచుఁ బువ్వుఁబోడీ! నీ మాటలు వింతలుగా నున్నవి. చలచిత్తురాలవా యేమి? భోజకుమారుని గురించి బయలుదేరితినని చెప్పితివి. ఇప్పుడు నీ వేగతియని నాతోఁ బలికితి వేమిటికి? స్త్రీ చాపల్య మిదియేనా? అని యొక సక్కెము లాడెను. ఆ యువతి దేవా! మీరు ధారానగర వాస్తవ్యులుగదా? మీకును వారికిని సంబంధము గలిగి యుండకపోదు. మీరే వారని తలంచి యనుసరించి తిరుగుచుంటినని యేమేమో యుపన్యసించెను. ఆ సతీమణి యుక్తివచనములకు సంతసించుచు భోజుండు అంభోజముఖీ? నీవు నా నిమిత్తముఁ గడునిడుములఁ గుడిచితివి. ఇఁక నిన్ను బరితపింపఁ జేయుట పాడిగాదు. నేనే భోజుండ నీవు గ్రహించి యుంటివని తెలిసికొంటి. నిన్నుఁ బత్నిగా స్వీకరింతు. నీ విప్పు డింటికిఁ బొమ్ము. నేను [illegible] కరుగుచుంటిని [illegible]

[illegible]

[illegible] సౌం [illegible] చూచి

యొక సన్యాసి మా తల్లితోఁ జెప్పుచుండ వింటిని. అట్టి లక్షణములన్నియు మీ యందుఁ గలిగి యున్నవని లోకులవలన నెరింగి మీరు నాకు భర్తలగుదురని నిశ్చయముతో మా తండ్రి నిశ్చయించిన వరుని నిరసించి యిల్లు వెడలి వచ్చితిని. మంత్రులు మిమ్మెట్లో దాటింతురని నాకు దృఢమైన నమ్మకము గలిగియున్నది. అందులకే భువనేశ్వరీదేవి యరణ్యమున దిరుగుటకు నిశ్చయించుకొంటి. నేటికి నా నోములు పూర్తి యయినవి. తపంబు ఫలియించినది. మిమ్ము విడచి యిక యరనిమిషము మరియొకచోట వసియింపను. నన్నుఁగూడ మీ తోడ దీసికొనిపొండు. అని కోరికొనుటయు నతం డంగీకరించెను. ఇరువురు నెరియొక గుఱ్ఱమెక్కి పరిజనులతో గూడ నలకాపురాభిముఖులై యరిగిరి.

అని మణిసిద్ధుండు వెండియు నిట్లు చెప్పఁ దొడంగెను.

తొంబది యైదవ మజిలీ

చంద్రముఖి కథ

అమ్మా! అదికలగాదు. నిక్కువమే. నా కన్నులార నా సన్యాసిం గంటి. వాఁడు నాఁడు మన యింటికి భిక్షకు వచ్చి నన్నుఁ బెండ్లి యాడుమని కోరిన నీచుఁడే. నేను భటులచేఁ ద్రోయించితినని యప్పు డుగ్గడించెను. ఆ పాపుఁడు నన్ను నిర్బంధించుచుండ నెవ్వఁడో పుణ్యాత్ముఁ డొకఁడు విగ్రహము చాటుననుండి వచ్చి కత్తిచే వాని కుత్తుక నఱికివైచెను. ఆ సుందరుని మోము చందమామ యనియె భ్రమఁ జెందితిని. అప్పు డవ్వఁడో వేల్పువచ్చి నీ కేమి కావలయునని యడిగిన నా సేమముకోరి మీకన్నెమిన్న నింటికిఁ బంపుమని యతండు ప్రార్థించెను. కన్ను దెఱచిచూడ మనయింటిలో నుంటి. ఇంతయు రెండు గడియలలో జరిగినది. నన్ను రక్షించువాని మొగము చిత్తరువు వ్రాయఁగలను. వాని పోలిక యంతయు మనంబు నం బట్టియున్నది. అని కేయూరపురంబునఁ జిత్రాంగదుని కూఁతురు చంద్రముఖి యను చిన్నది ముచ్చటించుచుండఁ దల్లి యిట్లనియె పుత్రీ! నీ వింత వెఱ్ఱిదాన వేమే? కొన్ని కలలు యదార్థముగా జరిగినట్లే యుండును. కలలోఁ జూచిన వారిని చిత్రపటంబున వ్రాయవచ్చును. అదియొక యచ్చెరువుకాదు. స్వప్నఫలమును గురించి విచారింపవలసియున్నది. కలలోఁ బర్విబాలకుండు కనంబడ రాచంద్రుడు. ఎట్లయిన నెవ్వరోవచ్చి విడిపించిరని చెప్పితివి కావునఁ జివరకు మంచిదియే అని చెప్పినఁ దల్లి నాక్షేపించుచు. చంద్రముఖి అమ్మా! నిజముగా జరిగినదని చెప్పుచుండ ఫలము లాలోచించెద వేమిటికి? నే నా గుడిలోఁ జూచిన వాని వెదకి తెప్పించెద నేని వానిఁ బెండ్లియాడెద. లేకున్న నిట్లేయుండెదనని పలికినది.

అమె నవ్వుచు నీ మాట వినినంత బాణునికూఁతురు శిక్షాకన్య జ్ఞాపకము

వచ్చుచున్నది. చిత్రలేఖవంటి సఖురాలు గలిగియున్న నీవు సూచిన వానింటేసికొని రాఁగలదు. అని పరిహాసముఁ జేయుచు రెండు గడియలలో నెక్కడికో పోయి వచ్చితి నని చెప్పిన నెవ్వరు విశ్వసింతురు. కలగాదు నిజమనిన నీ మాట వెఱ్ఱి కుదిరినది. రోకలి తలకుఁ జుట్టుము. అని నట్లున్నది. నీ తండ్రి నీ నిమిత్తమె స్వయంవరము చాటించిరి. పేరు నొందిన రాజపుత్రులలో నెవ్వఁ డెక్కుడు బంగారముఁ దీసికొనివచ్చునో వానికి నిన్ను బెండ్లి చేయుదురట. సంపదలతో నన్ని లక్షణములు గలిగియుండును అని చెప్పినది. చంద్రముఖి తల్లి కేమియు సమాధానము చెప్పక యప్పుడే తండ్రికొక యుత్తరమిట్లు వ్రాసినది. జనకా! కనకమున కాసఁ జెందిన వరునివిద్యా గుణంబులు పరీక్షింపక యెట్టి నీచునకైన నన్నిచ్చుటకు బ్రయత్నించు చుంటివి. ఇది యాభిజాత్య లక్షణముగాదు. స్వయంవరమున కిది యాచారము గాదు. ఉత్తములైన రాజపుత్రుల రప్పించుము. నేనొక ప్రశ్నము నడిగెదను. నా మాట కుత్తర మిచ్చిన వానినే పెండ్లియాడెద నిదియే నా శపథమని వ్రాసిన కమ్మం జదివికొని చిత్రాంగదుడు సంతసించి క్రమ్మర నిట్లు వ్రాసెను.

తల్లీ! నే నంత యెఱుఁగనివాఁడను కాను. ఊరక స్వయంవరము చాటించితినేని గొఱమాలిన వారందరువచ్చి సభలో జోటులేకుండ జేయుదురు. పది శకటముల బంగారమునకు దక్కువ తెచ్చినవాని నా సభకు రానీయను. అట్లు తెచ్చిన వానినే నీ ప్రశ్నమడుగుము. నీ యిష్టము వచ్చినవాని నేరికొనుము. కన్నెకలు కేవలము రూపమున కాసపడి సిరిలేనివారిని వరించి పిమ్మట నిడుమలం గుడువగలరు. కావున నీ విందులకు జింతింప వలసినపని లేదని ప్రత్యుత్తరము వ్రాసెను.

అందుల కా సుందరియు సంతోషించి తానెయ్యది దలచికొన్న ప్రశ్నము శ్లోకరూపముగా రచియించి సమయమునకై యెదురు చూచుచుండెను. ఇంతలో నా చంద్రముఖిని వరించియున్న రాజపుత్రులందరు తమతమసామర్థ్యము ననుసరించి బండ్లపై బంగారము వైచికొని యా పట్టణమున కరుదెంచియుండిరి. సామాన్యముగా నా రాజపుత్రులలో నూరుబండ్ల బంగారము దెచ్చినవా డరుదుగ నున్నాడు. ప్రధానులు వారు తెచ్చినబంగార మంతయు లెక్కలు వ్రాసి యప్పగించుకొని విలాసములతో గోశాగారంబుల బడవైచి వాని వాని నామములు వ్రాసి చిత్రాంగదునియొద్ద నునుపుచుండిరి.

భోజకుమారుండును లీలావతియు నలకాపురమున కరుగుచు మార్గవశంబున నా పురంబున కరిగిరి. భోజుం డా వార్తవిని లీలావతితో ప్రేయసీ! ఎల్లుండి యిచ్చట చంద్రముఖియను రాజపుత్రికకు స్వయంవర మహోత్సవము జరుగునట. నానా దేశములనుండి రాజపుత్రులు పెక్కండ్రు వచ్చుచున్నారు. ఆ వింతచూచి పోవుదమా ? యని యడిగిన నప్పడతి చిఱునగవుతో దేవర కిష్టమేని యట్లు

చూడవలసినది. అప్పటియు మిమ్ము వరింపవలసినదే. సందియము లేదని పలికినది.

అతండు సంతోషించుచు యోషామణీ! మంచివేషము వేసికొని వచ్చుట గూఢ్యుండగుట గాదు. పంచబాణువుల కాంచనమునకు దక్కువ తీసికొని వచ్చిన వాని నా సభకు రానీయను పోనీ, ఎక్కుడైయిన వెరవు దీసికొని పోవుదమన్నను మనల నెరిగినవారలేరు. తీసికొని వెళ్ళినను నేదియో ప్రశ్న మడుగునట. అందులకు సదుత్తర మిచ్చిన వాని వరించునట. ఎన్ని నిబంధన లున్నవియో చూచితివా? స్త్రీల ప్రభావ మింత యద్భుతముగా నున్నదని చెప్పిన నా యుప్పుకప్పు అయ్యో! ఇది యెక్కడి స్వయంవరము? బంగార మేమిటికని పరిహాసించినది పోనిండు. మా పుట్టినింటికరిగి బంగారము తీసికొని రావచ్చును. మీరి యిమ్మని కోరుదు ప్రశ్నమున కుత్తరము మీరు చెప్పఁబోలేరు. నేను గూడ సభకు రావచ్చునా? యని యడిగిన బోటుండు వికసిత ముఖాంబోజుండై అంబోజముఖీ! నీ చిత్తమరయు తలంపుతో నడిగితిని. నీ సాహసగుణమునకు సంతసించితిని. కావలసినంత కాంచనము దెప్పించెద జూడుమని చెప్పి యప్పుడే యినుపకొట్ల యొద్దకరిగి నిలువయున్న లోహమంతయు జట్టికి వేసికొని యొకచోట రాసిగా వేయించి సర్పటి యిచ్చిన ధూమవేది ప్రభావంబున నాలోహవస్తువులన్నియు గనకవికారములు గావించెను.

పిమ్మట నా వీటనున్న శకటములన్నిటిని దెప్పించి కోశాగారము నొద్ద కా బంగారమంతయు గొలిపించె. గుణపములు గొడ్డళ్ళు పారలు లోనగు వస్తువులన్నియు గాంచన వికారములై వచ్చుచుండుట దిలకించి మంత్రులు వెఱగుపడుచు నీ రాజకుమారు డెవ్వడో మైంద్రజాలికుడువలె గనంబడుచున్నాడు ఈ వస్తువులు కోశాగారములలో బట్టవు. ఈ బహ్మ కంకణము గనంబడదు. కోట యంతయు నిండుచున్నట్లున్నది వీని కేమి లెక్కలు వ్రాయగలము అని యాలోచించుకొని యా కథ చిత్రాంగదున కెఱింగించిరి. అతండును ఆ బంగారువస్తువుల జూచి విస్మయము జెందుచు నీ ధర్మము బంపువాఁ డెవ్వడో చూడవలయునని [illegible] కొని బోటుసహాయము యువపవణంబున వరిగెను. ఆ రాజపుత్రుడు [illegible] యెదు రేగి తగురీతి సత్కరించెను.

చిత్రాంగదుఁ డా బోటునెఁ [illegible] చి తదీయరూపవైభవంబున కచ్చెరుపడి యెందుచు నోహో! యితండు ఖేచరుఁడు కాని భూచరుఁడు కాడు. ఈ స్వరూపం పర మేమిటికి? ఇతఁడు కోరిన చంద్రముఖిని బెండ్లి జేయకుందురా? అని తలంచుచు స్వాగత మడిగి సాదరముగా రాజపుత్రా! మీరు పాలించు ధాత్రి యెద్ది? మీ యిల్లుఁ గన్న తల్లిదండ్రు లెవ్వరు? మీ యభిఖ్యా వర్ణంబు లెట్టివి? నను ధన్యుం జేయ నరుదెంచు [illegible] నెంచుచుంటిని. మనుష్యమాత్రున కింత బంగారముఁ దెచ్చు సామర్థ్యము [illegible] యని స్తుతిపూర్వకముగా నడిగిన బోటుండు [illegible] బంగా

రము భూమినే జనించుచున్నది. ఖనిజమగుట దేవతలు సిక్కడనుండియే కనక మును దీసికొని పోవుచుందురు. మేరుగిరిని గనకాద్రి యండ్రుగాని యందలి పుత్తడి యిత్తడివంటిది. ఖనిజమే శ్రేష్ఠమైనది. మా దేశములో గనులు పెక్కులు గలవు. అందుమూలమున నింతగాఁ దీసికొని వచ్చితినని యతనిమాటల కేవియో ప్రత్యుత్తర ములు చెప్పి సగౌరవముగా నంపెను. భోజునికి బండ్లు దొరకక నొక తోటను జూచు చాలక యొకతోటను బంగారము రాసులుగాఁ బడి యున్నది. అంతట స్వయం వర ముహూర్త మాసన్నమైనంత భోజుండు లీలావతితోఁగూడ నా సభకరిగెను. లీలా వతి వెనుకటి రీతిని స్త్రీ పుం వివక్షత తెలియని వేషముతో భోజుని పజ్జఁ గూర్చుండెను.

భోజకుమారుని జూచి యందున్న రాజపుత్రు లందరు చంద్రముఖి యత నినే వరించునని నిశ్చయించుకొని యుండిరి. సఖీపరివృతయై చంద్రముఖి పుష్పదా మంబు చేతంబూని సింహాసన శ్రేణుల నడుమఁ దిరుగుచు నీ క్రిందిశ్లోకము పత్రికపై వ్రాయించి వారికి జూపుచుండునది.

శ్లో॥ యది జనాసి బ్రూహి త్వం కి మాసీ ద్భైరవాలయే.

భైరవాలయమున నేమి జరిగినదియో నీ వెరింగి యుంటివేని చెప్పుము — అని యున్న శ్లోకమును జదివికొని యేమి జరిగినదియో యెరుగని వారగుట రాజ పుత్రులు తెల్ల తెల్లపోవుచు నూరకుండిరి. కొందరు తమకుఁ దోచిన విషయము లేవియో వ్రాసి యిచ్చిరి. అట్లు రాజపుత్రులఁ బరీక్షించుకొనుచు వచ్చి వచ్చి యచ్చిగురు బోణి తనూలున భోజకుమారుం జూచినది. మోహావేశముతో అయ్యో! నే నీ నియమ మేటికిఁ బెట్టితినోకదా? ఈ యంకిలి లేనిచో నిప్పుడే యిప్పూవదండ వీని మెడలోనే వేయుభాగ్యము పట్టును. అయ్యారే! ఈ రాజపుత్రులలో నితఁ డొకఁడే నా మదికి నచ్చియున్నవాఁడు. సౌందర్య మంత విస్తరించవలయును. [illegible] యవయవము లన్నియు మొలచినట్లు పోసినట్లు దిద్దినట్లున్నవికదా? ప్రాయమునకుఁదగిన రూపము రూపమునకుఁ దగిన తేజము వీనియందు చొప్పడియున్నవిఁ ఈతఁడే మన్మథు డైనచో రతివల్లభుని దాసుఁగా నేలక పోవుదునా? అట్టివా [illegible] పుట్టెడు. నా ప్రశ్న మితని కెట్లు తెలియగలదు? ఇప్పుడు ముచ్చికొనిన లోకాపవాదము [illegible] మనని తలంచుచు జేటికచే దన ప్రశ్న శ్లోకమతని కిప్పించినది.

[illegible] దా పద్యముఁ జదివికొని [illegible] మున్న లీలావతివలన [illegible] కథ [illegible] కావున నిట్లు ప్రత్యుత్తరము వ్రాసెను.

శ్లో॥ లీలావత్యా వధూరత్న చోరః కాపాలికో హతః

లీలావతియను చిన్నదానిచే స్త్రీ రత్నమును దొంగిలించుకొని వచ్చిన కాపాలికుడు చంపబడెను. అని వ్రాసి యతం డాచీటి చేటిక కందిచ్చునంతలో జంద్రముఖి యా ప్రాంతమందున్న లీలావతి జూచి గురుతుపట్టి యట్టె బోయి యొహో ? నా ప్రాణరక్షకు డిక్కడ నున్నాడు. చూడక పోయితినిగదా ? ఎవ్వని నిమిత్తంబిట్టి ప్రశ్నయని కట్టడి చేసితినో యట్టి మహాత్మునకు పూవుదండ వేయఁ బోయినంత బోజుండు నిలునిలు మని వారించుచు నిట్లనియె

పూబోణీ ! నీవు నాకుఁ బ్రశ్న యిచ్చితివి. నా యుత్తరము చూడక వేరొకరి మెడలో దామము వైచుచుంటివేమిటికి? ఇది యెక్కడి ధర్మమో సమాధానము జెప్పుమని యడిగెను. అప్పుడు చంద్రముఖి కొంకల మందుచు వారిచ్చిన యుత్తర మేదియని చేటిక నడిగి పుచ్చుకొని చదివి నివ్వరపాటుతో నేమింటోచక యిట్లు తలంచెను.

ఆహా ! దైవకారము కడువిపరీతమైనదిగదా ? నేను మొదటనే యాతని జూచితినయేని యీ సందియములు కలుగకపోవును. ఇతండు నా ప్రశ్నమునకు సదుత్తరమిచ్చెను. ఆతనిమున్నే భర్తయని నిరూపించి కొనియుంటిని. ఇప్పుడెవ్వని భర్తగావరింపవలయునో తెలియకున్నది. ధర్మసూక్ష్మము తెలియక వరించితినేని వ్యభిచారిణినగుదు. ఉభయలోకములకునుం జెడుదునని డోలాయిత మనస్కయై యాలోచించుచుండెను.

భోజుం డామె యిచ్చిన ప్రశ్నమునకుఁ దగినయుత్తర మిచ్చెనని యెల్లరకుం దెలిసినది ? ఆమె యుల్లము లీలావతియందుఁ గలుగుటకొన్నదని స్పష్టపడినది. ఆమె యందేసుఁ జెందియున్న రాజపుత్రు లందరాదించుయుఁ జలసికొని యొక్కనొక్కని బోరాడుటకు సన్నద్ధులైయుండిరి.

అప్పుడు చంద్రముఖి వినయవినమితోత్తమాంగయై కరములు ముకుళించి భోజునుద్దేశించి మహాత్మా ! నీవు దివ్యరూప సంపన్నుఁడవు. నిన్ను వరింపుట కింత భాగ్యములేదు. ఆతండు మున్నొక నాటి రేయి భైరవాలయములోఁ గాపాలికుం బరిమార్చి నా ప్రాణములు గాపాడెను. అప్పటినుండియు నతఁడే భర్తయని తలంచియుంటిని. అందులకే నా ప్రశ్నను వైచితిని. ఇది మీ రెట్లు గ్రహించి

తిరో చింత్యమైయున్నది. దమయంతి దేవతల యనుజ్ఞఁ గైకొని నలుని వరించినట్లు మీ యానతి నే నాయనను వరించెద ననుజ్ఞయిందని కోరుకొనినది.

రాజపుత్రు లెల్లరులేచి యట్లు చేయరాదు. ధర్మవిరుద్ధము ధర్మవిరుద్ధ మని యల్లరిఁ జేయఁదొడంగిరి. భోజుండు వారి సందడి వారించుచు లేచి నిలువం బడి యా రాచపట్టిని వృథవ్రత యని చెప్పనోపు. సత్యసంపన్నుల వ్రతములు దైవమే కాపాడుచుండును. ఇపుడు ధర్మవిరుద్ధమేమియు జరుగలేదు. ఆది పురుషుఁ డనుకొని భ్రాంతి పడుచున్నది. కళత్రోపార్జితంబైన విత్తంబు ననుభవించుటకు భర్తకధికారము గలదు. కావున నీ చిన్నది యెట్లయినను నాకుఁ గళత్రమైనదని యుక్తిగా నుపన్యసించి రాజపుత్రుల నెల్ల నిరుత్తరులం గావించెను.

ఆ కథ విని చంద్రముఖి పరమసంతోషముతో భోజుని మెడలో దామంబు వైచినది. మంగళగీతములు మ్రోయించిరి. చిత్రాంగదుఁడు ప్రహర్షజల రాశి మునుఁగుచు వారి నందలముపై నెక్కించి యూరేగించుచుఁ గోటలోనికిఁ దీసికొని పోయెను.

అప్పుడు రాజపుత్రులందరు నేకమై భోజుని పరాక్రమముఁ దెలియక సేనలం గూర్చుకొని యల్లునితోఁ గూడుకొని సంగరమునకు రమ్మని చిత్రాంగదునకు రాయబారముఁబంపిరి. అప్పుడు చిత్రాంగదుడు భోజుని కెఱింగించి యతని ననుమతిఁ దనబలముల నెల్ల నాయత్తము సేయించి శత్రువుల నెదుర్కొనియెను. అప్పుడు రెండు సైన్యములకు సంకులయుద్ధము జరిగినది. అంగరాజు బలము లల్పము లగుట రిపుభటతాడనముల కోడి పాఱఁ దొడంగినవి. అప్పుడుభోజుండు తురగారూఢుండై పెక్కు సాధనంబుల ధరించి యాయోధనగరంబున కేగి విచిత్ర గమన ప్రహారంబుల సంగరపాటవంబు తేటపడ రెండుగడియలలోఁ జతురంగబలములతోఁ గూడ రాజపుత్రుల నెల్లఁ గాందిశీకులం గావించెను.

అవక్రవిక్రమంబున ముహూర్తమాత్రములో శత్రువుల నెల్లఁ బారదోలిన యాభూపాలునందనుని గాంచి చిత్రాంగదుండు కౌగలించుకొని తనపూర్వపుణ్యఫలం బసారమైనదని యగ్గించుకొనుచు నప్పుడే వివాహప్రయత్నముఁ గావించెను. భోజుండు శుభముహూర్తమునఁ జంపకముఖిం పెండ్లి యాడి యిరువురి తరుణులతోఁ గొన్ని దినంబులందు వసించి పిమ్మట గదలి లీలావతి వెంటరా నలకాపురంబున కరిగెను.

అంతకుమున్నె భోజునితల్లి సావిత్రి బుద్ధిసాగరునిచేఁ బుట్టినింటి కనుపఁ బడి భోజునిరాక కెదురుచూచుచుండెను. భోజుండు నగరికరిగి తొలుతనే తల్లియొద్ద కరిగి నమస్కరించెను. పుత్రుఁ గౌగలించుకొని కన్నీటిధారచే శిరంబుఁ దడుపుచు వియోగదుఃఖము వెల్లడించెను.

భోజుండు తల్లి నూరడించుచు దాను బయలుదేరినది మొదలు జరిగిన కథ యంతయుఁ జెప్పి లీలావతిం జూపి యిదియే నీ పెద్దకోడలని చెప్పెను. సావిత్రి నమస్కరించుచున్న లీలావతిం దీవించుచుఁ గ్రుచ్చియెత్తి తండ్రీ! నీ మేనమామకూతురు పద్మావతియు రూపవతియు యౌవనవతియునై యున్నది. మా సోదరుఁడు నీ నిమిత్త మెదురు చూచుచున్నాఁడు. నలుమూలలకు దూతలఁ బంపెను. పద్మావతియు అత్తా! నీ కొడుకెప్పుడిక్కడికి వచ్చును. చెప్పుము చెప్పుమని నిత్యము నన్ను నిర్బంధించుచున్నది. నీ వప్పుడే యిద్దరిం బెండ్లియాడి వచ్చితివి. పద్మావతిని గూడ బెండ్లి యాడక తీరదని చెప్పిన విని తల్లిమాట మన్నించుచు భోజుండు పద్మావతిం గూడ బెండ్లిఁ జేసికొనియెను. అంతలో బుద్ధిసాగరునిచేఁ బంపబడిన దూతలు కొంద రక్కడికి వచ్చి యేదియో పత్రికయిచ్చిరి.

భోజకుమారా! నీ పినతండ్రి నీవు వ్రాసిన శ్లోకమును విని పశ్చాత్తాపముఁ జెంది మరణకృతనిశ్చయుడైనంత మే మెక బైరాగినిరప్పించి చచ్చినవానిం బ్రతికించెదనని వానిచేఁ జెప్పించితిమి. ముంజుండు నిన్ను బ్రతికింపుమని వాని బ్రార్థించుటయు నతండు హోమములు చేయుచు నారు మాసములలో రప్పింతునని చెప్పె. ఆ యాసతో నతండు మరణోద్యోగము మానుకొనియెను. ఆ మితి కావచ్చినది. కావున స్యందనారూఢుండవై విచ్చేయుమని నా పత్రికలో నున్నది.

బుద్ధిసాగరుని మతి కౌశల్యమునకును స్వామికార్యభక్తికిని మెచ్చుకొనుచు భోజుండుఁ మువ్వురు భార్యలతోఁ దల్లితోఁ జతురంగబలములతో వెండియు ధారానగరమును బ్రవేశించెను.

అని మరియు దక్కథాశేషం బాశేముషీవంతుఁ డవ్వలి నివాసదేశం బున నిట్లు చెప్పుచుండెను.

తొంబది యారవ మజిలీ

కమలకథ

అమ్మా ! నేనీ నడుమ సఖులతోఁ బదమికరిగి భైరవసరస్సులో జలక మాడుచుండ గట్టునఁ బెట్టిన నా పుట్ట మెవ్వరో యెత్తుకొనిపోయిరి. ఎంత వెదకినను వస్త్రచోరుడు కనంబడలేదు. నా సఖురాండ్రందరు నన్నుజూచి నీ చీరఁ దీసికొని పోయినవానికి నీవు భార్యవై యుండవలసివచ్చును. ఇంక నీవు భూలోకవాసినివే. దేవలోకము నీకుఁ బ్రాప్తిలేదని పరిహాస మాడుచు నన్ను మిక్కిలి పరితపింపఁ జేసిరి.

నేను దిగంబర నగుట నందు గదలక వేరొక పుట్టముఁ దెచ్చి పెట్టుదని యనేక విధంబుల బ్రతిమాలుకొంటిని. వారిలో నొక మచ్చెకంటి నా కంటికి నీరు దెప్పించి యెట్టకే దనపుట్టము సగము చీరి యిచ్చినది. ఆ వస్త్రఖండముఁ గట్టికొని యిక్కడికి వచ్చితిని. వారు సెప్పినట్లు జరుగదుగదా ? యని కన్నీరుఁ గార్చుచు గమలయను గంధర్వకన్యక ప్రజ్ఞావతి యను తన తల్లితోఁ జెప్పుకొని విచారించినది.

ఆ మాట విని ప్రజ్ఞావతి అయ్యో ! ఎంతమోసము జరిగినది. వా రన్న మాట వట్టిదికాదు సత్యమైనదే ! నీ వివాహము నిమిత్తమై యెంతో ప్రయత్నము చేయుచుంటి. నా మనోరథము తీరదు గాబోలు. నేడు మహాలక్ష్మి సేవ నిమిత్తమై వైకుంఠమున కరుగవలసి యున్నది. నీవు గూడ నాతో రమ్ము. అమ్మహాదేవినడిగి యీ సంశయముఁ దీర్చుకొందము ఆమె పేరే నీకు బెట్టితిని. సేవకులయం దామెకు మంచి యనురాగము గలిగియున్నది. అని చెప్పుటయుఁ గమల సంతసించుచు నాడు చక్కగా నలంకరించుకొని తల్లితోఁగూడ వైకుంఠమునఁ కరిగినది.

ప్రజ్ఞావతియుఁ దనకు నియామకమైన చామరగ్రహణ సేవ గావించి యామెం బ్రసన్నురాలిం జేసికొని తనపుత్రిక నామె పాదమూలమునఁ బడవైచి దేవీ ! ఇది నీ దాసురాలు కమల. దీనికిం దగిన వరుఁడెవ్వడును గనంబడకున్నాడు. గంధర్వకుమారు లెందరు వచ్చి యడిగినను సమ్మతించినదికాదు. అది యట్లుండ నెన్నడు భూలోకమున కరిగి జలక్రీడల సందడిని పుట్ట మెట్లు పోయినదో తెలిసికొన లేకపోయినది. ఆ వస్త్రచోరునికే భార్యయై యుండవలసి వచ్చునని కొందరు చెప్పు

చున్నారు. దాసురాలిపై కృపఁజేసి యందలి నిజం బెఱింగింపుము. మఱియు దీని నెవ్వనికిఁ బెండ్లి చేయవలయునో నిరూపింపుము. సకలలోక చక్రవర్తినివి నీ వెఱుంగనిది లేదని స్తుతిపూర్వకముగాఁ బ్రార్థించిన మందహాసముఁ గావించుచు నిందిర యిట్లనియె.

కమలా ! నీకుఁ దగినవరుఁడు గంధర్వులలో లేకపోయె నేమి? మంచిది. నీ నిమిత్తమై బ్రహ్మతోఁ జెప్పి యొక చక్కనివాని సృష్టింపఁ జేసెదనులేయని పరిహాస మాడుచు నొక్కింతధ్యానించి మఱియు నిట్లనియె.

ప్రజ్ఞావతీ ! నీ కూతునకు మంచిపని జరిగినది. చీర దాచినవాఁడే భర్త యగునను వాడుక సత్యమైనదే. మనుష్యునికిఁ బత్నియగునని పలికిన నులుకుచుఁ బ్రజ్ఞావతి అమ్మా ! నీ భక్తురాలి కీ యాపద దాటింపలేవా ? క్షణయౌవనులైన మనుష్యుల కేమిసుఖము గలదు. రక్షింపుము రక్షింపుమని దైన్యముతోఁ బ్రార్థించినది.

అప్పుడు మహాలక్ష్మి చిఱునగవుతో నోసీ ! ఇందులకు నీవు చింతింపకుము. నేను జెప్పఁ దలఁచుకొనిన వానియొద్దనే నీ పుత్రిక చీరయున్నది. అతండు దేవాంశ సంభూతుండు. వినుము. సరస్వతీశాపంబున బృహస్పతి వసుమతిపై జనియించి యున్నవాఁడు. అతడు నిరతిశయవిద్యారూప వైభవములతోఁ బ్రకాశించుచున్నాఁడు. నీ కూతు నాతనికిఁ బెండ్లి చేయుము. చక్కఁదనము వన్నెకెక్కఁగలదు. కోక చేరుటచే మునుపే బ్రహ్మ విధియించినట్లు తోచుచున్నది. పో, పొమ్మని యానతిచ్చిన విని ప్రజ్ఞావతి యిట్లనియె.

దేవీ ! మహానుభావుండైన సురగురుండు శాపప్రాప్తుం డగుటకుఁ గారణంబేమి ? వాగ్దేవికట్టి కోప మేమిటికి వచ్చినది. ఆ కథ యెఱింగింపుమని యడిగిన యిందిర యిట్లనియె.

మహేంద్రుఁ డొకనాఁడు బృహస్పతి పురస్సరముగా ముప్పదిమూఁడు కోటులు వేల్పులు సేవింప దిక్పాలురతో గూడికొని హిరణ్యగర్భునియోలగంబున కరిగెను. వాణీధవుండు వేల్పుల రెల్లఁ బ్రసన్నుండై యాదరించుచు వారినుచితాసనములఁ గూర్చుండ నియమించెను. దిక్పాలురును బృహస్పతియు బ్రహ్మకు దాపుననున్న పీఠము లలంకరించిరి. లోకేశుండు స్వాగతపూర్వకముగా దేవతల క్షేమ సమాచారముల దెలిసికొనుచుండెను.

అట్టి సమయంబున శారద శారదుఁడను తన వీణావాహకునిచేఁ దనవీణ మ్రోయించుకొని యాసభకరుదెంచినది. అప్పుడు దిక్పాలురును దేవతలును సిద్ధులు లోనగువారెల్ల పీఠములనుండి లేచి యద్దేవికి వందనంబులాచరించిరి బృహస్పతి పీఠమునుండి లేవకయే యద్దేవి నభినందించెను. అప్పుడు వాగ్దేవి నిరతిశయరోషారుణ కటాక్షవీచియై చురుకుచూపులం జూచుచు నోరీ! దేవతాపురోహితా! నీవును నీ పెల్లలును మా యింటికి వచ్చి మెతుకు పెట్టని గడియలేదు. మాకు దాసానదాసుండవైన యిందుడియింటఁ బాచకుండవైన నీవు నన్నిట్లవమానపరతువా? ఈ లేచినవారెల్ల నీ మాత్రము బుద్ధిలేనివారు కాఁబోలు! లేచినంత నే నీ గౌరవమునకు హాని వాటిల్లిన దేమి? నీవు దేవలోకంబున నుండినట్టుండవు గావు పుడమిజనింపుము. తాపత్రయ పీడితుండవైనచో బుద్ధి రాఁగలదు అని శపించినది. అప్పుడు బృహస్పతి పీఠముపై నిలువంబడి క్రోధానలజ్వాలలచేఁ మోము జేవురింప నోహో? వ్యాపారస్వరూపిణీ? పితామహునిపత్ని వైనంతనే యింతకన్నుఁ గానకుండుదా? పిన్న పెద్ద తారతమ్యము కొంచెమైన విచారింపవలదా? పూజ్యులమైన బ్రాహ్మణులము. నీకు లేచి వందనములు చేయవలయు నేమి? ఈ మర్యాదలు మాకు దెలియవు. లక్ష్మియుఁ బార్వతియుఁ నిట్లనినఁ జెల్లును కాని నీకీ మాట చెల్లదు. నీ కిప్పుడు నేను ప్రతిశాపమిచ్చుచున్నవాఁడ జూచికొనుము. నీవును మనుష్యయోని జనియింపుమని పలుకుచు శాపోదకము హస్తంబునఁ దాల్చినంత బ్రహ్మ[illegible] [illegible]చేయి పట్టుకొని ఋషభా! నీకది తగునా? ఆఁడువాండ్రు పది తప్పులు నన్నింపఁ బాత్రలని విని యుండలేదా? భారతిదేవి వెనుక ముందు విచారింపక [illegible] శపించినది. కానిమ్ము నీవు పుడమి జనించినను మహేంద్రునికన్న నెక్కుడు వైభవ మనుభవింపఁ గలవు. నీ విఖ్యాతి భూతలమంతయు [illegible] రాకకంబై విరాజిల్లఁ గలదు. నీ శాప ముపసంహరింపుమని శాంతి పలుకఁ బృహస్పతి విగత క్రోధుండై యిట్లనియె.

దేవా! నే నీ యానతి నతిక్రమింపఁజాలనా? నా శాప మమోఘము. [illegible] ఫలించుటకు వేరొకరిని జూపుము వారిపై వ్యాపింపఁ జేయుదు ననుటయు నలుమొగం[illegible] నలుదెసలఁ జూచుచుండెను. అప్పుడు వీణావాహకుఁడు శారదుఁడు [illegible] దేవా! నా దేవి శాపంబు నేను వహించెద. నాపై బ్రయోగింపుఁడని పలి[illegible] బ్రహ్మ సురగురునట్లు చేయుమని యుపదేశించెను. బృహస్పతి [illegible] శారదుపై జల్లెను. అప్పుడు పరమేష్ఠి శారదుఁ జూచి వాఁడా! నీ

విందులకు జింతిల్లకుము. నీవు బుధమి జనియించి మహాకవి వైలోకాతీతమైన ప్రఖ్యాతి నొందఁ గలవు. మీ యిరువురు నొక చోటనే వసింతురు. ఏక కాలమందే శాపవిముక్తి వడయుదురు. అని యనేకవరంబు లిచ్చి యచ్చతురాననుండు వెల్పులనెల్ల ననునయిం చుచు వారి నివాసదేశముల కనిపెను.

తత్కారణంబునం జేసి సురపురోహితుఁడు భూమండలమున జనియించి ధారా రాజ్యంబున భోజుండను నామంబున విరాజిల్లుచున్న వాఁడు. అతఁడే నీ పుత్రిక కనుకూలుండగు నాధుండు. అని మహాలక్ష్మి యానతిచ్చిన విని ప్రజ్ఞావతి సంతసిం చుచు అమ్మా ! నీ యక్కటికమ్ము నట్లే కాఁదెంచెద. మంచివార్త యెఱింగించితివి. శారద వీణావాహకుఁడు శారదుఁ డెవ్వఁడై పుట్టెనో తెలుపవైతివి. నావుడు నవ్వుచు హరిపత్ని యోసీ ! అదియు వినవలయునా ? అతండు కాళిదాసను పేరుతో నమ్మహా రాజు నా స్థానకవి యగుచున్న వాఁడని యెఱింగించినది.

అప్పుడు ప్రజ్ఞావతి భార్గవీదేవియనుజ్ఞగైకొని పుత్రికతో గూడ భూతలం బున కరుదెంచినది. భోజకుమారునితో సంబంధ మెట్లుగలుగు నొందునని యాలోచిం చుచు ధారానగర ప్రాంత భూభాగముల సంచరించుచు నొకనాఁ డొకయుద్యాన వన మునకుఁ బోయి కుసుమకిసలయ ఫలద్రుమములతో మనోహరమగు నయ్యుపవనరా మణీయకమున కచ్చెరువందుచు నందున్న వనపాలురం జీరి యీ తోఁటయెవ్వరిది ? ఇప్పుడు క్రొత్తగా నలంకరించుచున్నా రేల యని యడిగిన వారిట్లనిరి.

అమ్మా ! ఈ తోట భోజమహారాజుగారిది. వారిప్పుడు భార్యలతో విహ రింప నివ్వనంబున కరుదెంచుచున్నవారు. అందులకై యలంకరించుచున్నార మని చెప్పిరి. ఆ మాటవిని ప్రజ్ఞావతి యించుక యాలోచించి భోజమహారాజుగారికి భార్య లెందరు ? పట్టాభిషిక్తుఁడై యెంతకాల మైనది ? ఆయన యెన్ని యేండ్ల వాఁడు. తల్లిదం డ్రులెవరుఁ జెప్పుఁడని యడిగిన వారిట్లనిరి.

రాజ్యలోభంబునఁ బినతండ్రి చంపఁబంపిన చివరకుఁ బుణ్యాత్ముఁడు బ్ర దికెను. బ్రాహ్మణోపదిష్టంబగుటయు నా రాజు ముప్పుర భార్యలం బెండ్లియాడి సహమనే నగరమున కరుదెంచెను. పిన్నతండ్రియైన ముంజుఁడు యోగీశ్వరు మంత్ర మహాత్మ్యంబున నతండు జీవించి వచ్చెనని సంతసించుచు వెంటనే యతనికిఁ బట్టముఁ గట్టి తపోవనంబున కరిగెను. కొలదికాలము క్రిందటనే భోజుండు సింహాసన మెక్కెను. ఆయన ప్రాయమునందు చిన్నది. ఆ ముగ్గురు భార్యలతో వచ్చి కొన్నిదినము లిందు

విహరింతు రిదియే వారి వృత్తాంతము. అని చెప్పి మీ రెవ్వరు? ఎందుబోవుచున్నా రని యడిగిరి.

మేము బాటసారులు మని చెప్పి ప్రజ్ఞావతి పుత్రిక మొగముఁ జూచినది. కమల సిగ్గు విడిచి ఇఁక మనయింటికిఁ బోవుదము. లెమ్ము. ఆయనకు ముగ్గురు భార్య లుండిరి. ఇఁక నే నేమిటికి? నా కేమియు నిష్టము లేదు. ఇట్లె యుండెద నెవ్వరినిఁ బెండ్లి యాడనని పలికిన విని ప్రజ్ఞావతి యిట్లనియె.

భక్తపరతంత్రురాలగు నిందిరాదేవి స్వయముగా నానతిచ్చిన విషయముల రసత్యదాత్వమేల కలిగెనని? ఇంతకుమున్న ముగ్గురు భార్యలు కలిగినరాజు నిన్నెక్కుడుగాఁ బ్రేమించునా? ఈ రెండు విషయములు శంకాస్పదము లగుచున్నవి. అయినను వాని సౌందర్య మెట్లున్నదో చూచి పోవుదముగాక. ఇంతలోఁ దొందరయేమి యని పలికినది. చూడ నక్కఱలేదు. చరిత్రయే చెప్పుచున్నది. నేనుఁ బోయెద. నీవు చూచిరమ్మని కమల నొడివిన ప్రజ్ఞావతి నవ్వుచుఁ గమలా! నీ యిష్టము వచ్చినట్లే చేయుదువుగాక. ఇంతదూరము రానే వచ్చితిమిగదా? వాని భార్యలను గాంచిపిమ్మటఁ బోవుదము. అని యెట్టకే నొప్పించినది.

ఇరువురు తిరస్కరిణీవిద్యచేఁ దిరోహితులై యా తోటలో విహరించుచుండిరి. అంతట భోజుఁడు తురగారూఢుండై ముగ్గురు భార్యలు చతురంతయానముల నెక్కి తోడరా నింద్రవైభవముతో విచ్చేసి యందున్న సౌధంబునఁ బ్రవేశించెను.

సాయంకాలమున లీలావతియుఁ జంద్రముఖియుఁ బద్మావతియు సఖులతో నా తోటలో విహరించుచుండిరి. వారి సోయగములు చూచి కమల తల్లితో అమ్మా! మనుష్యకాంతలును ఇక్కగనే యుందురు సుమీ! ఈ పూవుబోణులం జూచితివా? అయ్యారే లావణ్యము! బాపురే తారుణ్యము! ఏమీ సోయగము? అని బోనబోణుల వెనువెంటఁ దిరుగుచు అదిగో నా చీర. ఆ నాతీమణి కట్టికొన్నది. తల్లీ! చూచితివా? ఈ రాజకుమారుఁ డక్కడికివచ్చి యెత్తికొని పోయెం గాఁబోలు. తన భార్యకిచ్చె నాహా! లోకప్రవాదము తప్పదు. ఈ పుట్టముకతంబున సీతని భార్య నగుదునాయేమి? యిట్టి భార్యావల్లభు బెండ్లి యాడిన సుఖ ముండనేరదు దైవసంకల్ప మెట్లున్నదో యూ తెలియదని యాలోచించుచున్నది.

అంతలో భోజుండు [illegible] నొప్పుచున్న నప్పడతు [illegible]దలంచెను.

శా. ఆలోలాక్షులఁ గూడి భోజనృపవర్యాక్షుండు మేల్తాగు టు
య్యాలల్ తీగెలనూగఁ బుష్పములఁ గోయం బుష్ప వాపీపయః
కేళిం దేలు మనోజ్ఞనాదముల సంగీతంబుల బాడగా
నాలించు నృపహాళంగులం గెరలి క్రీడాయత్త చిత్తంబులోన్.

ఇట్లు తరుణీ రత్నములం గూడి వేడుకలతో వనవిహారము సేయుచున్న యన్నరనాథపుంగవు ననంగ రూపుంగాంచి విస్మయాంచిత స్వాంతయై యక్కాంతారత్నంబు తన తెరగంటితనము సార్థకముగాఁగఁ జూచి చూచి తల యూచుచు మెచ్చుకొనుచుఁ బొగడుచు నక్కుమార శేఖరునియందు బద్ధదృష్టియై యొండెరుగక విహామానసయై యుండెను.

అట్టియెడఁ బ్రజ్ఞావతి పుత్రీ! కళత్రయుక్తముగా నాథాత్రీపతిం జూచితివి. ఇఁకఁ బోవుదము రమ్ము. అని పిలుచుటయు నక్కమలేక్షణ యక్షీణ మోహావేశముతోఁ దల్లీ! సకల బ్రహ్మాండనాయకురాలగు నయ్యిందిరాదేవి గతాగతములఁ దెలియక మనల నిందుఁ బొమ్మని యేల యానతిచ్చెదివి. సురగరుడోరగ విద్యాధరాది ఖేచరులయం దిట్టి సుందరుఁడు లేడని ప్రతిన పట్టి చెప్పగలను. అమ్మక చెల్లా! భార్గవి చెప్పిన నేమోయనుకొంటిని. నా మనము వీనియందు లగ్నమైయున్నది. ఇటనుండి రాఁ జాలను. నన్ను వీనికే పెండ్లి చేయుము. ఈ క్రీడా విశేషంబులం జూడ నీతఁడు దక్షిణనాయకుండని తెల్లమగుచున్నది. పెక్కులేల? ఒక్క నిమిష మా వయసుకానితోఁ గూడి సుఖించిన యువతికి బ్రహ్మాండాధిపత్య మేమిటికి? అని తన యభిలాష సూచించినది.

అప్పుడు ప్రజ్ఞావతి యుపాయమాలోచించి యా తోటదాపునబాటలోనిలిచి అక్కటా! తెక్కలికాండ్రు మమ్ము బాధించుచున్నారు. పుణ్యాత్ములారా! వచ్చి రక్షింపుఁడు రక్షింపుఁడని యఱచినది. ఆ యార్తధ్వని భోజుండు చెవియొగ్గి విని బాటసారులఁ బాటచ్చరులు గాసి పెట్టుచున్నవారు కాబోలు పోయిపట్టెద నిందుండు నని తొందరగాఁ బలుకుచు ఖడ్గపాణియై వెరవకుఁడు. వెరవకుఁడు. నేనిదే వచ్చుచున్నానని కేకలు వైచుచు నా దెసకుఁ బరుగెత్తికొని పోయెను.

అతని రాకఁజూచి కమల కేగంటిచూపుల నవ్వీపులాధిపతిం జూచుచుండెను. ప్రజ్ఞావతి యెదురువోయి నమస్కరించుచు అయ్యా! తమ రెవ్వరో పరోపకార పారీణులు. మా యాపద దాటించిరి. మీ రాకజూచి దొంగలు పారిపోయిరి. మీకుఁ

కృతజ్ఞులమై యుండెదమని స్తుతిఁ జేయుటయు భోజుండక్కమలంగాంచి యబ్బురముఁ బొందుడెందముతో బ్రజ్ఞావతి కిట్లనియె.

అవ్వా! మీ రెవ్వరు? ఎందుఁ బోవుచున్నారు. ఆ చిన్నది నీ కేమి కావలయును. సహాయములేక యొంటరిగా దెబ వేమిటికి నడచుచుండిరి? అని యడిగిన నా ప్రజ్ఞావతి దేవా! అది నా కూతురు. దానిపేరు కమలయందురు. దానికి వివాహముఁ జేయుతలంపుతోఁ దగినవరు నరయుచు దేశములు తిరుగుచుంటిని. ఇందు దొంగలడ్డము వచ్చిరి. మీ కృపవలన నా యిక్కట్టు దాటితిమి. ఇక్కడికి గ్రామ మెంత దూరమున్నది? మా కకారణ బంధువులైన మీ కులశీల నామముల వినఁ గోరుచున్నదాన నని యడిగెను. అంతలోఁ గమల చక్కచూపు లా భూపతిపై వ్యాపింపజేసినది. అతని ధైర్యము మట్టు మాసినది. చేష్టలు మారినవి. ఆ చపలనేత్ర చూపులకు భోజునిచూపు లెదురుకొని పెనవైచినవి. మనసిజుం డా విలోకనములనే సాధనములుగాఁ జేసికొని నరనాథుని హృదయమును వేధింపఁ దొడంగెను.

అప్పుడయ్యోధయం దొక్కింత తెరపిఁ జేసికొని యేమంటివి? ఆ వాల్గంటి నీ కూఁతురా? వరునికొరకుఁ దిరుగుచుంటివా? ఇది కడు వింత. రత్నమును వెదకుదురు గాని రత్నము వెదకువారిని వెదుకరుగదా? ఆ చకోరకుకోరిన నేభూపతి యంగీకరింపఁడు? నా పేరు భోజుండందురు. మా కాపురము ధారాపురము. ఈ రాజ్యమునకు నేన యధిపతి. మీరు మా దేశమున కతిథులుగా వచ్చిరి. కావున సత్కరింపవలయును. మా యింటికి రండు అని పలికినఁ బ్రజ్ఞావతి వినయ మభినయించుచు నిట్లనియె.

ఓహో! భోజకుమారులు మీరేనా? మీ యభిఖ్య త్రిజగద్విఖ్యాతమైనది. కడు ధన్యులమైతిమి. మృగ్యమైన రత్నము చేతికిఁ దగిలినది. అడఁబోయిన తీర్థ మెదురు వచ్చినదని పొగడుచు మీ యొద్ద దాచనేల? ఈ కన్యను భరింప మీర సమర్థులు దీనిం బత్నిగాఁ గైకొందురేని మీ యాతిథ్య మందెదము. లేకున్న మా దారిం బోయెదమని పలికిన నా నృపతిలకుఁడు మొగమున లేతన వ్వొలయనిట్లనియె.

ఇందులకింత మనవియేల? సిరిరా మోకా లొడ్డువాఁడుండునా? (రత్న హారీతు పార్థివః) మంచివస్తువులను రాజే భరించును. అను సామెత యుండలేదా? నీ మాట వడువున నీ బోటిం బరిగ్రహించెద. యింటికి రండని సాదరముగాఁ బలికిన విని కమల మందహాస చంద్రికలు వెలయ జననీ! నీ వింత వెఱ్ఱిదానవేమి? భూ

వల్లభులు బహువల్లభులని వినియుండలేదా ఇంటికిం బోయిన మన పరిగణన యెప్పటికే యని యర్థోక్తిగాఁ బికస్వర వికస్వరరవంబునఁ దెలిపినది.

భోజుండు పెచ్చు పెరుగుతమి నింత యేల బాలా! నీ కేలిటు తెమ్ము. గాంధర్వంబునఁ బరిగ్రహింతుఁ గంతుఁడే మనకు బురోహితుండని పలికిన విని ప్రభావతి సంతసించుచు దేవా! ఇది దేవచోదితము. నీ నిమిత్తమే మేమిక్కడికి వచ్చితిమి. మేము గంధర్వులము. హరిపత్నిచే మాకీ యుపదేశము చేయఁబడిన దని యా వృత్తాంతమంతయుఁ జెప్పినది. అప్పుడా భోజనరేంద్రుండు పరమానంద కందళిత హృదయారవిందుండై యయ్యరవిందగంధిం గాంధర్వ వివాహంబునఁ బత్నిగాఁ గైకొని కేలుఁ గేలం గీలించి యుద్యానవన సౌధంబునకుం దీసికొనిపోయి తన భార్యలకు జూపుచు నక్కాంతామణి వృత్తాంత మంతయు నెఱింగించెను.

అక్కురంగనయనలును గమలను జెల్లెలిగా నెంచి గారవించిరి. లీలావతి తాను గట్టుకొనిన చీర కమలదని విని విధిఘటితమును గురించి పెద్దగా నుపన్యసించి నది. అట్లు భోజనరేంద్రుండు లోకైకసుందరులఁ నలువుర బెండ్లియాడి మహేంద్ర వైభవంబున రాజ్యంబు సేయుచుండెనని యెఱింగించి యయ్యతి పంచాననుండు తత్కథా శేషంబు తదనంతర నివాసదేశమునఁ జెప్పఁ దొడంగెను.

తొంబదియేడవ మజిలీ

భోజుని రాజ్యపాలనము కథ

పతంగకులంబులు కులాయంబులనుండి వెలువడి కలకల ధ్వనులతో నలు దెసలకు బారుచున్నవి. చిగురించిన రసాలతరు శాఖలవసించి పికని కరంబులు మధురస్వరంబులఁ గూయుచున్నవి. నర్మదా నదీసీకర చోదరములగు మందమారుత పోతంబులు హాయిగా వీచుచుండెను. కుసుమకిసలయ ఫల మనోహరములైన తరు లతా షండంబులు కన్నుల పండువుఁ గావించుచుండెను. ఒకనాఁ డట్టి సమయంబున భోజనరేంద్రుఁడు క్రీడావశంబున కరుగుచుండ రాజమార్గంబున నొక పండితుండతని కెదురుపడి కన్నులు మూసికొని నడువఁ దొడంగెను. భోజుండందు నిలువంబడి యా విప్రు నుద్దేశించి పాఱుఁడా! నీ యాకారముఁ జూడ విద్వాంసుండవని తెలియఁబడు చుండెను. నన్నుఁ జూచి యాశీర్వదింపక విశేషించి కన్నులు మూసికొని యరుగ

చుంటి వేమిటికి ? ఇది యెక్కడి సాంప్రదాయమో యెఱింగింపుమని యడిగిన నతం డందు నిలువంబడి యిట్లనియె.

దేవా ! నీవు విష్ణుభక్తుండ వగుట బ్రాహ్మణుల కుపద్రవము సేయ నేరవు గదా ? దానంజేసి నీవలన నా కేమియు భయములేదు. మరియు నీవు లోభా విష్టుండవై యెవ్వరి కేమియు నీయకపోవుట నీ యాశ్రమము వలన నాకేమి లాభము వచ్చెడిని ? అందువలన నాశీర్వదింపనైతి. ప్రాతఃకాలమున తొలుత నే కృపణుని మొగముఁ జూచెనేని నాఁ డేమియు లాభముగలుగదని లోకోక్తి గలదు. దాని ననుసరించి కన్నులు మూసి కొంటిని. వినుము. ఎవని యనుగ్రహము నిష్ఫలమో యెవని కోపము నిరర్థకమో యట్టిరాజును స్త్రీలు నపుంసకునింబోలె లక్ష్యము సేయరు. లోభివాని ధనము ప్రగల్భములేనివాని విద్యయుఁ బిఱికి వానిబలము వ్యర్థములగుచున్నవి. మరియు మా తండ్రి వృద్ధుండై కాశీపురంబున కరుగుచుండ నతనికి నమస్కరించి జనకా ! నేనేమి సేయఁదగినది. ఏ వృత్తి నవలంబింపఁ దగినది. మంచిమాట లుపదేశింపుమని ప్రార్థించిన నతం డిట్లనియె. పుత్రా ! నీ కెట్టి యాపదవచ్చినను అధునాంతపు దుర్మంత్రులును విటులును జెప్పు మాటలకుఁ జెవియొగ్గు నృపతి నెన్నడు నాశ్రయింప వద్దుసుమీ ? దాన ముప్పురాక మానదు. దుస్సచివుడగు రాజును అట్టి వాని నాశ్రయించు వాఁడును మహాపాతకుఁ లనఁబడుదురు.

వివేకహీనుండగు రాజు గుణవంతులగు మంత్రులు చెప్పు మాటలు విన నొల్లఁడు. దుర్జనసంఘము బలిసియున్న కడ సజ్జనుల యవసరమేమిటికిఁ గావలయును ? సుగుణములుగల రాజు ధనహీనుడైనను సేవింపఁ దగినది. కాలాంతర మందైన నతనివలన లాభముఁ గలుగక మానదు. దాత గాని వానికి దాక్షిణ్యమేమియు నుండదు. అని చెప్పిన మా తండ్రి వాక్యముల ననుసరించి తిరుగుచుంటి.

అది యట్లుండె. నీవు సకల విద్యా సంపన్నుఁడ వని లోక విఖ్యాతి యున్నది. బాల్యమునాఁటి నీ సుగుణంబుల నక్కజముగాఁ జెప్పికొనుచుందురు. అట్టి నీవు పట్టాభిషిక్తుండవై దానశీలత్వ మించుకయుఁ బ్రకటింప వైతివి. పండితుల నాదరింప వైతివి. స్త్రీలోలుండవై తృతీయ పురుషార్థమును సార్థకము నొందించుచుంటివి. పూర్వము శిబికర్ణదధీచి విక్రమ ప్రభృతులగు నృపతులు పగలోసమలంకరించి పెద్దకాలమైనను నిజదాన సముజ్జృంభితంబులగు సుగుణ పిలుపంబుల ధరణీ మండలంబునం దిరంబులై యొప్పుచున్నవిఁ దెలియదా ?

తడితరన్నపతులం పేరొక్కండియైన నిలిచినదియా ? క్షణభంగురమగు శరీరమును రక్షించిన ప్రయోజనమేమి యున్నది ? కీర్తియొక్కటియే రక్షింపం దగినది. మృతుండైనను నరుండు యశఃకాయంబున జీవించి యుండును.

పండితునందును మూఢునందును దుర్బలునందు బలవంతునందు మహారాజు నందును దరిద్రునందును మృత్యువు సమముగా వర్తించును. మత్యుదేవతకుం బక్షపాతము లేదు. నీ వయసు క్రమంబున నడచుచుండునుగాని నిముష మాత్రమైన నిలిచియుండదు. కావున దేహముల నిత్యములని యెఱింగి కేవలము కీర్తినే యుపార్జింపం దగినది జ్ఞాన విక్రమత్యాగభోగరహితంబగు జీవనము విఫలమని యెరుంగునది. అని యుపన్యసించెను.

ఆ మాటలు విని భోజుండమృతహ్రదంబున మునింగినట్లుం బరబ్రహ్మ యందు లీనమైనట్లు కన్నుల నానంద బాష్పములు విడుచుచు నత్యంత సంతోషముతో నా భూసురుం గౌంగిలించుకొని మహాత్మా ! ఇచ్ఛానుకూలముగాం బ్రతిధ్వనులవలెం బలికెడువారు పెక్కండ్రు గలరు. అప్రియములును బథ్యములునగు మాటల నుపదేశించు హితులు దొరుకుట దుర్ఘటము. నిర్భయముగా నాకు హితోపదేశముం గావించితివి. భవదీయవచనోపన్యాసంబు విని నా చిత్తము కలకందీరినది. ఇది మొదలు పండిత గోష్ఠితోం గాలక్షేపముం జేసెదను. ఈ మాటలే నిత్యము వచ్చి నాకుపదేశింపుచుండుము. మనసు కడు చంచలమైనది. దుర్వ్యసనలాలసమై యుండును. మీ పేరేమి ? కాపుర మెందు ? అని పలికిన నప్పండితుండు తన పేరు గోవిందకవి యని వ్రాసి చూపెను. తానా గ్రామ వాసినే యని చెప్పెను.

అప్పుడు భోజుండా కవివరుని వెంటంబెట్టుకొని యా స్థానమునకువచ్చి మంత్రులనెల్ల రప్పించి యిట్లనియె. అమాత్యులారా ! రాజ్యమదము విపరీతమైన మైకమును గలుగంజేయు ననుమాట సత్యము. పట్టాభిషిక్తుండనైన పిమ్మట నేంజేసిన సుకృతకార్య మొక్కటియు లేదు. నా తమ్ముండు జయంతుండు రాజకీయ వ్యవహారముల జక్కపెట్టుచుంత నేను బండితగోష్ఠి నుందునని మొదట సంకల్పించుకొని యుంటి. అప్పియం బోయినది. దుర్వ్యసనములపాలై తిరుగుచుండ నొక్కరుండును దెలుపరైరి. నేండీ బ్రాహ్మణుండు నాకు మంచి యుపదేశముం గావించెను. ఇది మొదలు విద్వాంసులు గవీంద్రులును మన యాస్థానమునకు వచ్చునట్లు చాటం బంపుండు. మహా కవికి లక్షయు విద్వాంసున కర్ధలక్షయు సామాన్య పండితునకుం

బాపలక్షయు యాచకునకుఁ దదర్ధము నీయవలయును. అట్లిచ్చుటకు నా శాసన మవసరము లేదు. లుబ్ధుఁ డగునుద్యోగి నాసభలో నుండఁదగదు. అని యాజ్ఞాపించెను.

అట్టి ప్రకటన పత్రికల నాలుగు దేశములకుఁ బంపించెను. ఆ వార్తవిని భూమండలమునఁ గలపండితులు తండోపతండములుగా వచ్చి భోజునిపయి శ్లోకములు రచించి గజాశ్వాందోళికాది పారితోషికము లందిపోవుచుండిరి. భోజుండు కవిత్వ ప్రియుండనియు దాతయనియు నచిరకాలములో నతనియశము భూలోక మంతయు వ్యాపించినది. నిత్యము వేలకొలది కవీశ్వరులువచ్చి రాజదర్శనముఁ జేయుచుండు టచే భోజునకు రాజ్యాంగ విషయముల విమర్శింప సమయము లేకపోయినది.

అప్పుడు బుద్ధిసాగరుం డాలోచించియప్పటి యాస్థాన కవులలోఁ బ్రసిద్ధులై యున్న దండి భవభూతి శంకరులను సుప్రసిద్ధ కవీశ్వరులఁ బరీక్షకులుగా నియమించి వారు సమర్థులని చెప్పినవారే రాజదర్శనము చేయఁదగినది. ఇతరులకుఁ దగిన కానుకలు మేమే యిచ్చి యంపుచుందుము. అని నిబంధన మేర్పరిచి రాజుగారిచేత నంగీకరింపఁ జేసెను. తరచు పండితు లితరుల గొప్పవారని యొప్పుకొనరు. దండి భవభూతి శంకరు లెట్టివారిని విద్వాంసులని పిలుచుటకే సమ్మతింపరు. అట్టివారు పరీక్షకులైనచో పండితులగతి యేమగునో యూహింపఁదగియున్నది. ఎట్టి పండితులు వచ్చినను రాజదర్శనముఁ గానీయక చిక్కులు పెట్టుచు సామాన్యులని మంత్రులకుఁ జెప్పి తగుమాత్రము కానుక లిప్పించి యంపుచుందురు. దానఁజేసి భోజునొద్దకు వచ్చు పండితుల సందడి కొంతఁ దగ్గినది.

ఒకనాఁడు భోజుండు దండి భవభూతి శంకరులం జూచి అయ్యలారా! మంచి విద్వాంసుఁ డెవ్వఁడును రాకున్నవాఁడేమి? మన ప్రకటనలు దేశము లన్నియు వ్యాపించినవియా? పండితులు లేరా? యని యడిగిన వారు దేవా! దేవరదాన సముద్రములో మునిఁగి యాచకులు బలచఁబడిరి. అని చమత్కరించుచు మమ్ము మించిన పండితుఁ డెవ్వఁడు పుడమిలేడని గర్వముతోఁ బలికిరి.

ఆ మాటలు విని భోజుండు కానిండు. పుడమియంత గొడ్డువోయినదా? [illegible]కి నెవ్వనినైన మంచి విద్వాంసునిఁ దీసికొని రండని యాజ్ఞాపించెను. వారును సమ్మతించి పోయి యట్టివాఁ డెవ్వడని యాలోచించుచుండగా నా మరునాఁడు దైవికముగా [illegible] కొరకు పురుషుఁ డరుదెంచి రాజ దర్శనముఁ జేయింపుఁడని కోరి [illegible]

కాళిదాసు కథ

విశాల నేత్రములు నాజానుబాహువులు వెడదయురము చక్కని ముఖము గలిగి దివ్యతేజస్సంపన్నుఁడైన యా పురుషునింజూచి వారు నీవేమి చదివి కొంటివి? రాజదర్శనముఁ జేసి యేమి యాచించెదవు? కవిత్వ మేమైనఁ జెప్పఁగలవా? యని యడిగిన వారి కతం డిట్లనియె. నే నేమియుం జదివికొనలేదు. ఆయనపై శ్లోకము రచించితిని వినుండు.

శ్లో. అస్తివద్బకవచ్చైవ చల్లవ ద్వెల్లకుక్కవత్
రాజతే భోజ! తేకీర్తిః పునస్సన్యాసి దంతవత్.

ఓ భోజుఁడా! నీ కీర్తి యెముకలాగున కొంగవలె చల్లరీతివల్లకుక్క చందమున సన్యాసి దంతములట్లు తెల్లనై ప్రకాశించుచున్నది అని చదివెను.

ఆ శ్లోకమువిని వారు నవ్వుచు బాపురే! వీనింవప్పక రాజునొద్దకుఁ దీసికొని పోవుదము. ఈ పద్యమునకు రాజు మిగుల సంతసింపఁగలఁడు. ఇంత కన్న మంచి పండితుఁడు లేడని చెప్పుదమని యాలోచించుకొని నాఁడు వాని రాజ సభకుఁ దీసికొనిపోయి దేవా! ఈతం డాశుకవిత్వమునందు మంచి నేర్పరి. వీని కవితా ధోరణికి ఫణీంద్రుడు జడిసి పాతాళ లోకమున నడఁగి యుండెను. చెప్ప నేల? వీని మించిన కవి పుడమిలో మఱిలేడని పరిహాసముగా వానిం బొగడిరి.

ఆ పొగడ్త రాజు సత్యమే యని నమ్మి యా పురుషునకు దర్శన మిచ్చెను. అప్పుడా కవి యీ క్రింది శ్లోకము పఠించెను.

శ్లో. మహారాజ! శ్రీమాన్ జగతి యశసా తే ధవళితే
పయః పారావారం పరమ పురుషోయం మృగయతే
కపర్దీ కైలాసం కరివరమభౌమం కులిశభృత్
కళానాథం రాహుః కమలభవనో హంస మధునా.

ఓ మహారాజా! నీ కీర్తిచే జగం బంతయుఁ దెల్ల బడినది. అప్పుడు సముద్రములు పర్వతములు మృగములు పక్షులులోనగు నవి యన్నియు దెల్లనై పోయినవి, అప్పుడు పాలసముద్ర మేదియో తెలియక విష్ణుండును, వెండికొండ యేదియో తెలియక శివుండును, హంస యేదియో తెలియక బ్రహ్మయుఁ దెల్ల యేనుగు యేదియో తెలియక యింద్రుండును జంద్రుఁ డెవ్వడో తెలియక రాహు

వున, వెదకుచుఁ బొర్లుటు పడుచుండిరి. అట్టి యద్భుత కల్పనగల శ్లోకమును విని భోజుం డపరిమితానందముఁ జెందుచుఁ తూర్పు దిక్కుముఖంబు మాని దక్షిణ దిశకుఁ దిరిగెను. అప్పుడతండు క్రమ్మర నీశ్లోకముఁ జదివెను.

శ్లో. నీరక్షీ రేగృహీత్వానిఖిలఖగతతీర్యాతి నాళీక జన్మా
తక్రంధౌత్వాతు సర్వానటతి జలనిధీన్ చక్రపాణి ర్ముకుందః
ర్వ్యానుత్తుంగ శైలాన్ దహతి పశుపతిః ఫాలనేత్రేణ పశ్యన్
వ్యాప్తాత్వత్కీర్తికాంతా త్రిజగతి నృపతేః భోజరాజక్షితీంద్ర.

అట్లు నీ కీర్తికాంత మూడు లోకములలో వ్యాపించి యందలి వస్తువు లన్నియుఁ దెలుపుఁ జేయుటయు దుగ్ధోదకములఁ గలిపి బ్రహ్మవక్షుల వెంబడి తిరుగు చుండెను. ఫాలాగ్ని ప్రజ్వరిల్లఁజేసి శంకరుఁడు గిరి బృందముల నరయుచుండెను. చల్లఁ దీసికొని వెన్నుండు సముద్రముల కరుగుచుండెను. అట్లు తిరిగి త్రిమూర్తులు తమతమ వస్తు వాహనములం దెలిసికొనిరి—

ఆ శ్లోకము విని భోజుండు పశ్చిమ ముఖముగాఁ దిరిగెను. అప్పుడా కవి యీ శ్లోకము పఠించెను.

శ్లో. స్వర్గాద్గోపాల! కుత్రవ్రజసిసురమునేధ! భూతలే కామధేనో
ర్వత్సస్యానేతుకామ స్తృణచయ మధునాముగ్ధ! దుగ్ధంనతుస్యాః
శ్రుత్వా శ్రీభోజరాజ ప్రచురవితరణం వ్రీడయాష్క స్తనీస్యాత్
వ్యర్థోహిస్యాత్ప్రియాసస్తదపితరిభిశ్చర్విતం సర్వముర్వ్యాం.

నారదునకును గొల్లవానికిని సంవాద రూపముగా నీ శ్లోకము రచించెను.

నారదుఁడు—గోపాలా! స్వర్గమునుండి యెక్కడికిఁ బోవుచుంటివి?

గోపాలుఁడు.—సుర మునీంద్రా? కామధేనువు దూడకు గడ్డి మేయుటకు భూతలంబున కరుగుచున్నాను.

నార—ముగ్ధుఁడా! వింతమాటలు చెప్పుచుంటివా? ఎల్లవారి కోర్కెలు దీర్చెడు కామధేనువునకుఁ బాలు లేవా యేమి?

గోపా—లేకయే గడ్డికొరకరుగుచున్నాను. భూమియందెవ్వడో భోజ రాజను మహాదాత గలఁడట. వాని దాతృత్వము విని కామధేనువు సిగ్గుపడి దానిపొదుగునఁ బాలు కొంతయు నెండిపోయినది.

నార — (నవ్వుచు) అట్లయిన నీ ప్రయాణ ప్రయాసము వ్యర్థమే. భూతలంబున నెక్కడను గడ్డిపర కన్నమాట లేదు.

గోప — మరియేమైనది ?

నార—ఆ భోజుని శత్రువులు సంగరమున నోట గడ్డి గరచితి మని యట్లుచేయుచు శరణుఁజొచ్చుటచే నాకసవంతయు నైపోయినది. మందునకైనను గరికిపరక దొరకదు. ఆ శ్లోకము విని భోజుండుత్తర దిశకుఁ దిరిగెను. వెండియు నా కవి శ్లోకముఁ జదువుచున్నాఁడు.

శ్లో. విద్వద్రాజశిఖామణే! తులయితుం ధాతా త్వదీయం యశః
కైలాసంచ నిరీక్ష్యతత్ర లఘుతాం నిక్షిప్తవాన్ పూర్తయే
ఉక్షాణం తదుపర్యుమాసహచరం తన్మూర్ధ్ని గంగాధురం
తస్యాగ్రే ఫణిపుంగవం తదుపరి స్ఫారం సుధాదీధితిం.

ఓ భోజమహారాజా! నీకీర్తితూచెడు తలంపుతో బ్రహ్మ త్రాసు లోసంచి రెండవపెడఁ గైలాసము వైచెను. బరువు చాలినది కాదు. క్రమంబున దానిపై వృషభ మును, దానిపై శంకరుని, అతనిపై గంగను, జంద్రుని, ముందర ఫణిరాజును వైచెను. లోకమునఁ దూచునప్పుడు దూనిక పూర్తికిఁ జిన్న చిన్న వస్తువులు వేయుట వాడుకయున్నది. అందువలనే కైలాసము మొదలైన తెల్లవస్తువు లన్నియు మీదు మీదుగానున్నవని యుత్ప్రేక్షించెను. అపూర్వ కల్పనా చాతుర్యంబున నొప్పుచున్న యా నాలుగు శ్లోకములకుఁ దనదేశములో నాలుగుదిక్కుల ధారవోసి భోజుం డపారసంతోషముతో దిగ్గునలేచి యతని పాదంబులకు నమస్కరింపుచు మహాత్మా! నీకు రాజ్య మంతయు నిచ్చివేసితిని. నే నడవికిఁ బోవుచున్నాను. నీవు పాలించుకొమ్మని పలుకు చుండ నా పండిత ప్రవరుం డిట్లనియె.

రాజా! నేను రాజ్యమున కాసపడి నీ యొద్దకు రాలేదు రాజ్యము పాలించు సామర్థ్యమే మాయొద్దలేదు. నీవయేలు కొమ్ము. నాపై నక్కటికము నుంచినం జాలునని పలికెను. అప్పుడు బుద్ధిసాగరుండు రాజు చేసిన ప్రమాదమునకు వెఱచుచు నా రాజ్యమా కవివలన ధారాపూర్వకముగా వెండియుంగైకొని యత్తెఱంగు నృపతి కెఱింగించెను. అప్పుడు భోజుండు కవీంద్రా! నీ పేరేమి? ఎందుండి వచ్చితివి? ఇది మొదలు మఱియాస్థానకవిగా నుండుము. నీకుఁ గావలసినంత ధనముఁ దీసికొని పోవుచుండుమని చెప్పెను. ఆ కవి తన పేరు "కాళిదాసు" అని వ్రాసి చూపెను.

అట్టి సమయమున దండి భవభూతి శంకరులు భోజునితో మహారాజా! తేతం డీశ్లోకములు రచించెనని నమ్మి మీరు మిగుల సంతసించుచుండిరి. మీరునిన్నఁ గొత్తపండితుం దీసుకొనిరండని చెప్పినకతనంబున వీని కీ శ్లోకములు రచియించియిచ్చి మీపద్దఁ జదువుమని చెప్పితిమి. అతండట్లు చేసెను. వీని కేమియు విద్యరాదు. ఉన్మత్తుఁడు. దేవర పరీక్షింపవచ్చును పరిహాసమునకై వీఁడు గొప్పవాఁడని మీతోఁజెప్పితిమి. ఆ మాటయేనమ్మి యీ కంత నంపల మెచ్చికొంచుచున్నారని యాసూయాగ్రస్త చిత్తులై పలియించిరి. దండి యేకసంతగ్రాహి భవభూతి ద్విసంతగ్రాహి. శంకరుఁడు త్రిసంతగ్రాహియగుట వారాశ్లోకములు పఠించి తామే రచియించితి మని చెప్పిరి.

శంకాకళంకిత స్వాంతుండై భోజుం డీ విషయమురేపు విమర్శించెదగాక నిప్పుడు దయచేయుఁడని చెప్పి యంతఃపురమున కరిగెను. దండి భవభూతి శంకరులు కాళిదాసుతోఁగూడ నటఁ గదలి నెలవులకుం బోవుచు నోయీ! మాతో నొకమాటఁజెప్పి యందు వేరొకరీతి స్తుతిఁ జేసితివేమిటికి? ఈ శ్లోకములు నీ కెవ్వరు రచియించి యిచ్చిరి? నిజముఁ జెప్పుమని యడిగిన వెర్రివానుంబోలె నవ్వుచు నేమియు సమాధానముఁ జెప్పఁ డయ్యెను.

సరే. కానిమ్ము. నీవు మా చెప్పినట్లు నడిచెదవేని నిన్ను వెండియు సభకుఁ దీసికొనిపోయి కానుక లిప్పింతుము. ఈ శ్లోకములు వీరే రచియించి యిచ్చిరని చెప్పవలయును. ఆ రాజు మామాట గైకొనక నొరులకు గుడ్డిగవ్వయిన నీయఁడు సుమీ? నీకుఁ దెలియకున్న నొరుల నడిగి తెలిసికొమ్ము. అట్లుఁ జెప్పెదవా? యని యడిగిన నతం డంగీకారము సూచించెను. మరునాఁడు ప్రాతఃకాలమున నందరు రాజసభ కరిగిరి. భోజుండును నియమితకాలమునకు వచ్చి సింహాసన మలంకరించెను.

అప్పుడా ముగ్వురు పండితులు దేవా నిన్నటి శ్లోకములు మేము రచియించి యిచ్చినవి కావేమో వీనినేయడిగి తెలిసికొనుఁడు. నిజముఁ జెప్పఁగలఁ డని పలికిన నన్నరేంద్రు డావిషయము విమర్శించెదఁగాక నిప్పుడు నేనొకసమస్య నిచ్చెద. మీ ప్రజ్ఞఁజూతము. పూర్తిఁజేయుఁడని పలికి యీ క్రింది సమస్య నిచ్చెను.

"అప్రతిపత్తిమూఢ మనసా ద్విత్రాస్స్మితా నాడిరః"

దండి భవభూతిశంకరుల కా శ్లోక మేమియు నర్థమైనది కాదు. మేనం జెమ్మటలుగ్రమ్మ నాకశమువంకఁ జూచుచుండిరి. అప్పుడు కాళిదాసు క్రిందిరీతిఁ బూర్తిం జేసెను.

శ్లో. స్నాతా తిష్ఠతి కుంతలేశ్వరసుతా వారాంగరాజస్వసుః
ద్యూతే రాత్రి రియం జితా కమలయా దేవీప్రసాద్యాధునా
ఇత్యంతఃపురసుందరీ జనగుణే న్యూనాధికం ధ్యాయతా
దేవేనాప్రతిపత్తిమూఢ మనసా ద్విత్రాస్థ్సితా నాడికాః.

కుంతలేశ్వరుని కూఁతురు పద్మావతి మూఁడవ భార్య ఋతుస్నాతయై యున్నది. అంగరాజ పుత్రిక చంద్రముఖి రెండవభార్య యింటికి వెళ్ళవలసిన వంతు దినము. భోజుండు కమలతో జూదమాడి నాటి రాత్రియే పణముగాఁ జేసి యోడి పోయెను. కావునఁ గమలయింటికిని బోవలసియున్నది. పెద్ద భార్య లీలావతి దైవ జ్ఞులచే సుముహూర్త ముంచుకొని నాఁడురమ్మని చేటిని పంపినది. ఇట్లు నలువురు భార్యల కడకు నాడు పోవలసిన యగత్యము వచ్చినంత భోజుండు రెండుగడియ లేమియుం దోచక నాలోచించి యెక్కడకుం బోక యింటిలోఁ బండుకొని నిద్రవోయెను.

అయ్యర్థమే సభలో సమస్యగానిచ్చి నంత నితరు లేమియు దెలిసికొన జాలరైరి. కాళిదాసు నిశ్శంకముగా నా కథ పూర్తిఁజేసెను. ఆ శ్లోకమువిని భోజ భూపాలుం డాశ్చర్య సంతోషములతో నతనిం గౌఁగలించుకొని నా రాజ్య మంతయు నిచ్చినను నీ శ్లోకమునకు సరిపడదు. ఏమియు నీయఁ జాలక నాలింగనముఁ జేయు చున్నాను. ఇది మొదలు నీవు నాకు సఖుండవై గురుండవై మంత్రివై పండితుండవై కవివై మఱియా స్థాన మలంకరించి యుండవలయును. నీకుఁగావలసినంత ధనము నీ యిష్టము వచ్చినప్పుడెల్ల తీసికొని పోవుచుండుము. నీవ నేను నారాజ్యమునీది. నిన్నుఁ బోలిన పండితుఁ డీపుడమిలో లేడు. దండి భవభూతి శంకరులు నీవు రచించిన శ్లోకములు తామే రచించితిమని బొంకిరి. వారు నీ సామర్థ్య మెఱుంగరు. అని యనేక విధంబుల నక్కవిపుంగవుని స్తుతియించెను.

దండి భవభూతి శంకరులు తదీయ కవితాధోరణికి సిగ్గుపడి తలలు వంచు కొని యసూయలతో నిండ్లకుం బోయిరి. అది మొదలు భోజకాళిదాసు లన్యోన్య స్నేహపాశబద్ధులై యేకదేహ మట్ల మెలంగుచుండిరి. కాళిదాసు భోజసంస్కారభూతుండై దండి భవభూతి శంకరులవలెగాక రాజదర్శనముఁ జేయింపుమని తన్నాశ్రయించెడు యాచకుల మహాపండితు లనిచెప్పి గొప్పకానుక లిప్పించుచుండును. కాళిదాసు భార్య పుత్రాదులు లేనివాఁడగుట సంతతము విలాసవతియను వేశ్యయింటిలో నుండును.

ఒకనాఁడు కుంభుఁడను వంటబ్రాహ్మణుఁడు విలాసవతి నాశ్రయించి కాళిదాసు నిద్రించుచుండ నతనికి హాయిగాఁ బాదసంవాహనముఁ గావించెను. కాళిదాసు కొంతసేపటికి నిద్ర మేల్కొని తనయడుగు లొత్తుచున్న యాపాచకుంజూచి యనుగ్రహముఁ గలిగి నీ వెవ్వఁడవు? అకారణముగా నా పాదము లొత్తుచున్నా వేమి? నీ కేమి కావలెనని యడిగినఁ గుంభుండు నమస్కరించుచు నిట్లనియె.

ఆర్యా! నే నతిదరిద్రుండ. పదుగురు పిల్లలు కలరు. నాకు విద్య యేమియును రాదు. వంటజేసి బ్రతుకుచున్నాను. నీళ్ళు మోయుచుండ నా భుజములు కాయలు కాచినవి. అట్లయినను గుటుంబపోషణము జరుగ కున్నది. ఏమియుం జేయ నేరక బలవంతమునఁ జావవలయునని ప్రయత్నముఁ జేయుచుండఁగా నొకమిత్రుఁడు మీ పేరు సెప్పి యాశ్రయింపుమని యుపదేశించెను. మహాత్మా! నీ విదివరకు నా వంటి పంటలకుఁ బెక్కండ్రకుఁ జాలయుపకారముఁ జేసితివని వింటిని. భోజునికన్న నీ యౌదార్యమునకుఁ బెద్దగాఁ జెప్పుకొనుచున్నారు. నీవెద్దియేని యుపకారముఁ జేయుదువా బ్రతికెదను. లేకున్న పిల్లలతోఁ గూడ బలవన్మరణము నొందెద ననిపలుకుచు నతని యడుగులే విడువఁ డయ్యెను.

కాళిదాసు నవ్వుచు నీ వేమియుం జదువలేవని చెప్పుచుంటివి. కవిత్వముఁ జెప్పు విద్వాంసునికిఁగాని రాజు దర్శనమీయఁడు. నీ దీనాలాపములు విన విచారమగుచున్నది. కానిమ్ము. నీయదృష్ట మెట్లున్నదో నాకుఁ దోచినసహాయముఁ జేసెదనని పలుకుచు విలాసవతితోఁ జెప్పి యతనికిం గట్ట మంచి పుట్టము లిప్పించి నాఁడు సాయంకాలమున సభకుఁ దనతో దీసికొనిపోయెను.

హజారమున నిలిచి యే వేని ఫలములఁ గొనిరమ్మని రెండు కాసు లతని కిచ్చెను. కుంభుం డంగడికిఁబోయి ఫలము లేమియు లేమి పోవుటచే జానెడు పొడవుగల చెఱుకుముక్కలఁ గొని తీసికొనిపోయెను. వానిం జూచి కాళిదాసు నవ్వుచు నింతకన్న నీ కేమియుం దొరకలేదా? మేలు మేలు. ఇట్టివాని రాజదర్శనముఁ జేయునప్పుడెవ్వరును దీసికొనిపోలేదు. కానిమ్ము చూతముగదా? నీ వీ చావడిలోఁ గూర్చుండుము. నేను నీకు వర్తమానముఁ జేయునప్పుడు రమ్ము. అని చెప్పి లోపలకుఁ బోయెను.

ఆ రేయిఁ బెద్దతడవుదనుక భోజునితో నతని తెఱ కెరింగించుట కవకాశము దొరికినది కాదు. కాళిదాసు సమయమరసి దేవా? నేఁడొక మహావిద్వాంసుండు మీ దర్శనమునకై వచ్చియున్నాఁడు. నేనింతకు మునుపిట్టి పండితునిఁ జూచి యెరుం

గను. ఆ కపివరుండు సంవత్సరము నుండి మౌనవ్రతముఁ బూనియున్నవాఁడు. సత్కరింపఁదగిన పాత్రుఁడని చెప్పినవిని భోజుండు అయ్యో ! ఇంత సేపేమిటికిఁ జెప్పితివి కావు. వేగము రప్పింపుమని యానతిచ్చెను.

అప్పుడు ద్వారపాలురతో నాదావశిలో నున్న వానిని పిలువుఁడని చెప్పెను. వారుపోయి యతనిం గేకలు వైచిరి. కుంభుండు తద వగుటయుఁ గూర్చుండలేక యా చెరకు ముక్కలకట్టఁ దల క్రింద నిడుకొని పండుకొని నిద్రపోయెను. అక్కడఁ దిరిగెడు కూలివాం డ్రెవ్వరో యతని తల క్రిందమూట యేదియో యనుకొని సగముకాలి యందందుఁ బడియున్నఁ జిదుకుల నేరితెచ్చి యవి మూటగట్టి యతని తల క్రింద నిడి యాయిక్షు ఖండముల లాగికొనిరి. ఆ వ్యత్యాస మేమియు నతండు గ్రహింపక ద్వారపాలరు పిలిచినతోడనే కన్నులు నులిమి కొనుచు లేచి యా సభలోని కరిగెను.

ఆ కుంభుం జూచి రాజు గొప్ప పండితుఁ డితఁడేనా యని యడిగెను. కాళిదాసు అవును అనిపలికి అయ్యా ! తమ రందుఁ గూర్చుండుఁడు అని సంజ్ఞజేసెనుఁ. కుంభుండు తాను దెచ్చిన మూటవిప్పి యా చితుగులు బల్లమీద నిడియె. ఆ కట్టె ముక్కలుఁ జూచి భోజుండిది యెక్కడి సాంప్రదాయమో తెలియదు! ఇందుల కేమి చెప్పునో యని యాలోచించుచుండెను. కుంభుండా బొగ్గు కట్టెలం జూచి యవి యెట్లు వచ్చెనో తెలియక యింక తనపని పట్టుదురని పరితపించుచుండెను. కాళిదాసు వానిం జూచివీఁడిబొగ్గులఁ దెచ్చెనేమి పాపము ? దీనికెట్లు సమాధానము చెప్పుదపని వితర్కించుచుండెను.

అప్పుడు భోజుండు కాళిదాసుతో కవీంద్రా ! మీ పండితుండు బొగ్గులను దెచ్చె. నిది యెక్కడి యాచారము అని యడిగినఁ గాళిదాసు ఇది చాలా గూఢాభిప్రాయము. మహాకవుల కల్పనలు దురవగాహములు కదా. ఇతండీ బొగ్గుసరకుఁ దెచ్చిన కారణమెఱింగించెద వినుండు. అని యీ క్రింది శ్లోకమును జదివెను.

శ్లో. దగ్ధం ఖాండవ మర్జునేనచ వృధా దివ్యద్రుమైర్భూషితం
దగ్ధా వాయుసుతేన హేమరచితా లంకా వృధా స్వర్గభూః
దగ్ధ సర్వసుఖాస్పదశ్చమదనో హా! హా! వృధా శంభునా
దారిద్ర్యం జనతాపకం భువి పునః కేనాపి నోదహ్యతే.

అర్జునుండు దివ్యవృక్షములతో నొప్పుచున్న ఖాండవవనమును, హనుమంతుండు స్వర్గతుల్యమైన లంకాపురమును, శంకరుఁడు సర్వజన సుఖాస్పదుండగు మన్మథుని దహింపఁజేసిరి. సర్వజనతాపకమైన చంద్ర దేవత నెవ్వఁడును గాల్పలేక పోయెను కావున దేవా! నీవు నా దారిద్ర్యమును నీ కట్టెలతోఁ గాల్చివేయుమని తెల్పుటకై యిట్టి కట్టెలం దెచ్చెను. అని కాళిదాసు సవరించి చెప్పెను. భోజుం డాతని సమయస్ఫూర్తికి సంతసించుచుఁ గాళిదాసుం గౌగలించుకొని కవీంద్రా! యాతని యభిప్రాయ మేమియో నాకుఁ దెలియదు. కాని నీవట్లు సవరించినందులకుఁ జాల సంతసించితిని అని పలుకుచు నా శ్లోకమున కక్షరలక్షలు కానుకగా నిచ్చెను. కాళిదాసా విత్తమంతయుఁ గుంభున కిచ్చి నీ విట్టి బొగ్గులం దెచ్చితి వేమిటికి? నా కప్పటి కా యుక్తి స్ఫురింపక పోయినచో జాలయవమానము వచ్చుంగదా. పో పొమ్ము. ఈ సొమ్ముతో సుఖముగా జీవించుమని చెప్పి యావిప్రు నంపివేసెను.

కాళిదాసు అట్టివాండ్రకు భోజేంద్ర కుపకారములు చేయుచు సర్వకల్పభూజ మను శోభనికిన్న నెక్కుడు వాడుక వడసెను.

అని చెప్పి మణిసిద్ధుం డవ్వలిమజిలీ యం దిట్లు చెప్పఁదొడంగెను.

తొంబది యొనుబదవ మజిలీ

యజ్ఞశర్మ కథ

ఈ నిప్పచ్చరము నేను భరింపలేకుంటి నెన్నినాళ్లిట్లుండి పడుచుందును. అయ్యా! మీతోడివారెల్ల రాజదర్శనముఁ జేయుచు గజాశ్వాందోళికాదుల సంపాదించుకొని పచ్చి మిద్దెలను మేడలను గట్టికొని భార్యాపుత్రులతో సుఖించుచున్నారు. చదివికొనియు సభకుఁ బోవుట కింత సిగ్గేతన మేమిటికి? భోజుం డర్థిదేవభూజుండై యుండ మనము లిక్కడ నీ వీటిలోఁ బేదరిక మనుభవించు పనులు లేవు. ఎన్నిసారులు చెప్పినను వినిపించుకొనకున్నారు. నేఁడు వండుట కేమియును లేదు. నాయావచ్ఛక్తిని బొరుగింటివారి నడిగితిని తవ్వెఁడుబియ్య మెవ్వరును బదు లిచ్చిరికారు. నూకలు నిమిత్తము తిరిగినను దొరికినవికావు. పిల్లలు మలమల మాడుచున్నారు. మీరు సర్వదా అగ్నిని శరణముగా నాశ్రయించుకొని యుందురు. నేఁడు వోయి రాజుగారిం జూచి వచ్చిన సన్న మున్నది. లేకున్న హరివాసరమే యని పలుకుచు ధారానగరంబున సోమిదేవి యను బ్రాహ్మణి తన భర్తతో నొకనాఁడు ప్రాతఃకాలమున సంభాషించినది.

యజ్ఞశర్మ యను పేరుగల యా తపస్వి భార్యమాటలు విని అయ్యో! నీ [illegible]కావు. సకల ధర్మముల నెరింగిన నామానస మకార్య కరణంబునకు

దొరకున్నది. నే నేమి చేయుదును? క్షణభంగురమైన శరీరమును బోషించుకొనుటకై దుష్టమార్గము నవలంబింపనా? రాజు విత్తములు క్రూరక్రియార్జితములు. పాపద్రవ్య పరిగ్రహణంబున మిగుల పాతకమని శాస్త్రములు ఘోషించుచున్నవి. అట్టి రాజద్రవ్యము పరిగ్రహించి యస్థిరమైన నీ శరీరమును బోషించుకొని స్థిరపదవిని బోగొట్టుకొనజాలను. ఎట్లో కన్నులు మూసికొనిన నాలుగుదినములు గడువకపోవు. ఇన్ని దినములు జీవింపిన భగవంతుఁడు పిమ్మట మాత్ర మేల మనుపకుండెను. దైవమే యున్నాఁడు. నన్ను రాజునొద్దకుఁ బొమ్మని వేధింపకు మని బ్రతిమాలిన నా యిల్లాలిట్లనియె.

ఆగు నగు. నేను బ్రతిదినము పెక్కుచిక్కులు పడి యిల్లుగడుపుచుండ భగవంతుఁడు గడుపుచున్నాఁడని చెప్పుచున్నారా? చాలుఁజాలు. రాజద్రవ్యముఁ దెచ్చుకొనువా రెల్ల నరకమునకుఁ బోవువారేనా? అట్లయినఁ గొత్తనరక మొకటి కట్టింపవలయును. మనరాజునొద్ద ద్రవ్యమును గ్రహింపనివారు లేరు. అప్రయోజకులిట్లే చెప్పుచుందురు. రాజులు యజ్ఞయాగములు చేసి బ్రాహ్మణులకు ధనము పంచిపెట్టిరని పురాణములలో నున్నది. వారందరు దోషులేనా? మీమాట లేమియు నుచితముగా లేవు. ఎక్కడనో తెచ్చి పెట్టుచుండ నింటిలోఁ గూర్చుండి నీతు లెన్నియేనిఁ జెప్ప వచ్చును. ఇంత వేదాంతము గలవారు పెండ్లి యాడఁ గూడదు. పిల్లలఁగన గూడదు. సంసారముఁ జేయుచున్నప్పుడు భార్యాపుత్రులఁ బోషింపలేనివాఁడు మహాపాపుఁడని యున్నది. నేనిట్లే పండుకొని యుండెద. మీ దైవ మెట్లు తెచ్చి పెట్టునో చూచెదం గాకయని యా సోమిదేవి ప్రొయి రాజవేయక యూరక పండుకొన్నది.

అప్పుడు యజ్ఞశర్మ మిక్కిలి పరితపించుచు వోసి నిర్భాగ్యురాలా! నన్ను రక్కసివలెఁ బీడించుచుంటివికదా? ఆ పెట్టెలో శాలువ యున్నది. అది తెమ్ము. పోయి వచ్చెదనని పంతములు కొరుకుచుఁ బలికిన నామె లేచి యా శాలువఁ దెచ్చియిచ్చినది. అది యజ్ఞశర్మ ముత్తాతది. వేయిచ్ఛిద్రములు కలిగి యున్నది. ఎన్ని యతుకులు పెట్టినను దుప్టి గప్పఁబడినదికాదు. దానినే భుజముపై వైచికొని విభూతిరేఖ లవ్వెల్ల మెఱయుచుండ బ్రహ్మతేజమున నొప్పుచు విధిలేక యట్టికే భోజనసేం దని యా ప్రాజ్ఞ పంచ కరిగెను.

దోఁ చేటు లగఁగఁ గట్టిన గుడ్డయుఁ గప్పిన పుట్టమునుం జూచి పనివారు నవ్వుచు నా విప్రునియెడ భోజన కెఱింగించి తదానతి నతని నృపతి ముందఱకుఁ దీసికొనిపోయిరి. ఆ విప్రముఖభావముఁ జూచి భోజుండు విస్మయముతో నమస్కరించి అయ్యా! మీదే గ్రామము? ఏ విద్యలం జదివితిరి. మీ కట్టిన పుట్టంబులఁ జూడ కడు దరిద్రులవలెఁ గనంబడుచున్నారు. మీ దేశమున వదాన్యులు లేరా? యని యడిగిన నా భూసురుఁ డాశీర్వచన పురస్సరముగా నిట్లనియె.

దేవా! నా కాపుర మీ పురమే. నే నెన్నడును రాజదర్శనముఁ జేసి యుండ లేదు. నేను దరిద్రుఁడనే. విద్య లన్నియుఁ బూర్తిఁ జేసితిని. అగ్నిష్టోమముఁ జేసితిని. అగ్నిగృహము నాశ్రయించుకొని యుందు నింతకన్న వేరొక వృత్తిలేదని చెప్పుచుండ యోజించి చెవులు మూసికొని శివశివా! యెంతమాట వినఁబడినది. మావీట దారిద్ర్య పీడితుండగు భూసురుం డుండెనేని నాకపఖ్యాతి కాదా? ఇన్ని దినములను నా యొద్ద కేమిటికి వచ్చితిరి కారు? మిమ్మెవరైన రానీయ రైరా? హరహర! ఈ దారిద్ర్యమెట్లు గడుపుచున్నారు. మీ మాటలు వినఁగడు నిడుములు కుడుచుచున్నట్లు తోచుచున్న దని పరితపించుచుఁ గోశాధికారిం జీరి యాపారునకుఁ గోరినంత ధన మిమ్మని నియోగించెను.

అతండా బ్రాహ్మణుని రమ్మని పిలిచినంత నత్తపస్వి దేవా! నా విన్నప మొండు వినవలయును. నేనింతకాలము మీ చెంతకు నాకపోవుటకుఁ గారణ మిదియే మీ కష్టార్జితమైన ద్రవ్య మేమైనఁ గలిగియున్న నాకీయుఁడు. ఇతరమైనది నేను భరింప జాల. అల్ప మిచ్చినను సంతోషింతునని వినయముతోఁ బ్రార్థించిన విని యారేఁ డాలోచించి యోహో! యితండు కష్టార్జితమిమ్మని యడిగెను. అట్టి ధనము నాయొద్ద నేమియున్నది? ఉన్న దంతయు రాజకీయమే. అని యాలోచించి యావిప్రున కిట్లనియె.

అనఘా! నీవు నన్నుఁ బరీక్షించుటకై యిట్లంటివి కాబోలు! నా యొద్దఁ గష్టార్జిత మేమియునులేదు. రాజ్యము మదీయ మగుట నందలి ధనము నాదికాదా? నీకు గావలసినంత ద్రవ్యము దీసికొని పొమ్ము. ఊరక బాధింపకుము. అని వేడుకొనిన నతండిట్లనియె.

రాజా! నేనుపవాసములైనఁ జేయుదునుగాని పాపద్రవ్యము బరిగ్రహింప నోప. అట్టిది లేకున్న నాకనుజ్ఞ యిమ్ము పోయి వచ్చెద. వేరొకప్పుడు సత్కరింతురుగాక యని లేచి యింటికి బోవ యత్నించుటయు భోజుండు సవిస్వరపాటుతో అయ్యో! ఇంతకు మున్నే పండితుండును నన్ను యాచించి సఫలమనోరథుడై ప్రమ్మర పోలేదు. ఈతండతి దరిద్రుడయ్యు బ్రతిగ్రహమునకుఁ వెరచుచు ద్రవ్యశోధనఁ జేయు చున్నాడు. ఇట్టి మహాత్ముని సంతోషపరచలేని నాజన్మ మేమిటికి? అక్కటా! మీ దరిద్ర మెట్లు పోగొట్టుదును? నాకష్టార్జిత ద్రవ్యం బెది గలదు? అని చింతించుచు అయ్యా! మీరు రేపీవేళకు నిక్కడికి దయచేయుడు. ఏదియో చూచి యిచ్చెదనని చెప్పి యుప్పించియంపెను.

అతండరిగినది మొదలు కష్టపడి ధన మెట్లు సంపాదింతునని యాలోచించు చుండ సాయంకాలమైనది. రాత్రియెక్కడికైన బోయి ప్రచ్ఛన్నముగా గూలి పని చేసి యావచ్చిన సొమ్ము విప్రున కీయదలంచెను.

[illegible] ప్రచ్ఛన్న [illegible] దాటి చాలి [illegible]
[illegible] యుండెను. అప్పుడు కొందరు [illegible]

కొనుచు నెక్కడికో పోవుచుండిరి. వారింజూచి మీరెందు బోవుచున్నారు? ఈ రాత్రి నాకేదియేని పని చెప్పింతురా? యని యడిగిన వారు మేము లోహకారుల కరుగుచున్నాము. రాత్రులందు బని చేయుదుము. నీవు సమ్మెటం గొట్టెదవేని తీసికొని పోయెదము. ఆ పనివాడు నేడు రాలేదని చెప్పిరి.

ఆ మాట విని రాజు రాత్రియెల్లఁ బనిచేసిన నాకేమి యిప్పింతురని యడిగిన పదారుకాసుల నిత్తుమని చెప్పెను. నాఁ డా పనివాఁడు రాలేదు కావున వారికి వానితో నవసరముఁగలిగి నాలుగణా లిత్తుమని యొప్పించి తీసికొనిపోయిరి. వారందరు నొక లోహకారకుని యింటికిఁ బోయిరి. లోహకారకుడు సమ్మెట గొట్టుట రాజునకు నియమించెను. తన మృదుహస్తములతో బరువైనసమ్మెట నెత్తి కొట్టుచుండెను. పెదదెబ్బలు కొట్టునప్పు డొకటి రెండుసారులు నిదానముగా వేయుమని లోహకారకుఁడు మందలించెను. వెండియు నట్లే వేయుచుంత వానికిఁ గోపమువచ్చి కాలిన కాచుతోఁ గాల్పబోయెను. అందుల కతండు తప్పించుకొని నే నెప్పుడు నీ పనిచేసి యెరుంగను. దానంజేసి నాకుఁ జక్కఁగాఁ దెలియకున్నది. కోపము సేయకుడు అని బ్రతిమాలికొనుచుండెను.

అతని వక్రఘాతలకు సంతత మా లోహకారకుఁడు తిట్టుచునే యుండెను. వాని ప్రలాపము లన్నియు సైరించుచు భూపాలుండు సూర్యోదయమగునక సమ్మెట బాదుచుండెను. చేతులు రెండును పుండ్లుపడి రక్తము స్రవింపుచుండెను.

ఓరీ పశువా! ఇంత చేతగానివాఁడవీపని కేమిటికి రావలయును? నీ కతంబు నా పనియంతయుఁ జెడిపోయినదికదా! పో, పొమ్ము. ఇక నెన్నడును మా కొలుపు రాకుము. తెలియక నిన్నుఁబెట్టికొంటినని నిందించుచుఁ బదాను రాగిడబ్బులు వానికిచ్చి పంపివేసెను. రక్త స్రవణపూరితములై కరతలంబులు బాధింపుచుంత నా భోజనంబాడబ్బుల మూటఁ గట్టికొని యిందేమియు పట్టఁజాలక అక్కటా! నాకు లోకులు పడెడు నిడుమలం దెలిసికొనుటకై కష్టార్జిత ద్రవ్యం బెట్టిదియో యా విప్రుం డడిగెనా? అయ్యో! పాపము కూలివాండ్రను స్వల్పవిత్తములకై యెంతపాటు పడుచుందురో కదా. నేనీ స్వల్పద్రవ్యము నిమిత్తమింత కష్టపడితిని. దీని వలన నా బ్రాహ్మణున కొక పూటయయినఁ గడవదు. ఆహా! కష్టార్జిత ద్రవ్యంబున నా వ్రతపువర్తిప మెట్లు బాపువాడను. ఒకరాత్రికే నా పని యుడుకుట్టినది. మరియొక రాత్రి యిది గసంబడదు. ఇంతకన్న నాకు శక్యముకాదని యా యసతోఁ జెప్పవలసి వచ్చినది. అని యనేక ప్రకారముల దలపోయుచు నా నృపతి గూఢమూర్తి [illegible] నింటికిం [illegible] [illegible] బపమంచిరమునఁ [illegible] యా విప్రుని [illegible] [illegible] [illegible] భూసురకు [illegible] [illegible] [illegible] [illegible] బలంకరించెను.

నమస్కరింపుచు భోజుండు తన రెండు కరంబులు చూపి మహాత్మా! నీవు నన్నిట్లు బాధపెట్టుటకిట్టి కోరిక కోరితివి. కష్టపడి నేనెంత ద్రవ్యము సంపాదింపగలను? రాత్రి యెల్ల సమ్మెట బాదితిని. పదారు దబ్బులనిచ్చిరి. అత్యల్పమైన యీ ద్రవ్యము మీ కిచ్చుటకు సిగ్గగుచున్నది. మీ కిది యొక పూటకైన జాలదు. మీరు నన్నాశ్రయించియు దరిద్రపీడితులై యున్నారని నా మనసు మిక్కిలి పరితపించుచున్నది. మీకుఁ బెక్కులు వందనములు చేయుదును. ఈ కట్టడి విడిచి రాజకీయ ద్రవ్యము తీసికొని పొందుఁడు. దాన యావజ్జీవము సుఖింపుదురు గాక అని సానునయముగాఁ బ్రార్థించిన నా విప్రుఁ డిట్లనియె.

దేవా! నాకు సగముకాలము గతించినది. ఇప్పటికిఁ బ్రతిగ్రహము జేసి యెఱుఁగను. భార్యాపుత్రుల యిబ్బందిమూలమున నిందులకు సిద్ధపడవలసి వచ్చినది. అదియే నాకుఁ బదివేలు. పాపద్రవ్య పరిగ్రహణము సేయజాలను. నా నిమిత్తము మీరు చాల శ్రమపడితిరి. అయ్యో! కిసలయ కోమలములగు మీ కరతలములు దారుణ వ్రణాంకితములై యున్నవి. ఈ పాడు పొట్టకై మిమ్మింత కష్టపెట్టిన నా పాతకమున కంతముఁ గలదా? సీ! నేను వట్టి మూర్ఖుఁడ. నే నిన్నాళ్ళుఁ గడపి యిప్పుడువచ్చి నిర్బంధింపవలయునా! పాపము! మీరు రాత్రి యెల్ల నిద్ర మాని పడరాని మాటలం బడుచుఁ గూలిపని చేసితిరిగదా! అయ్యారే! మీ యౌదార్యము వేనోళ్ళ గొనియాడఁ దగియున్నది. దీన మీకు నధిక పుణ్యము కలదు. నాకు మహా పాతకము కలదు. అని విచారించుచున్న యా జన్నిగట్టు సూరడింపుచు భోజనృపాలుం డా దబ్బులిచ్చి సాష్టాంగ నమస్కారములు గావించెను. యజ్ఞశర్మ నిర్మలమైన మనసుతో నా వసుమతీపతి నాశీర్వదించుచు నా రొక్కము మూటఁ గట్టికొని తన యింటికిం బోయెను.

సోమిదేవియు భర్త కెదురువోయి బండ్లా! గుఱ్ఱములా! యేనుగులా! దేనిమీద ద్రవ్యముఁ దెచ్చుచున్నారు. ఎంత సొమ్మిచ్చెనని యడిగిన నవ్వుచు నా పాఱుఁడు ఆ పాడుద్రవ్యము నేను భరింపలేను. రాజునకుఁ దన కష్టార్జితమైన రొక్కమిచ్చె. నిదిగో పుచ్చుకొనుమని మూట విప్పి యా దబ్బులు భార్యచేతిలో వైచెను.

ఆమె వానిం జూచికొని కోపముతో నగ్నిహోత్రగృహములోఁ బాఱవైచె—

ఉ. అక్షరలక్షలిచ్చి ప్రియమారఁ గవీంద్రులకెల్ల దేవతా
వృక్షమనంగఁ గోర్కె లొదవించుచు నర్థులఁ బ్రోచునట్టి భో
జక్షితినేత మీ కకట! చాలినవిత్త మొసంగలేక యీ
[illegible] మీ పనఁ గుభేరునిచేసె నబ్బునే సిరుల్.

అని నిందించుటయు యజ్ఞశర్మ యో సౌమ్యా. నే నింతకన్న సంపాదింప లేను. చెడుదానములం గ్రహించి సంపదలచేఁ గులుకుచు నానక యమునిసమ్మెట పోటు లెవ్వరు పడగలరు? నీ యిష్టము వచ్చినట్లు చేయుము. నా కగ్నిదేవతయే శరణమని పలుకుచు స్నానముఁజేసి దేవతార్చన గావించిన పిమ్మట వైశ్వదేవమునకై ధాన్యమును నగ్గికుండమును సవరించెను.

అంతకుమున్న సోమిదేవిచే విసరి పారవైచిన పదారుదబ్బులు నా ధాన్యములోఁ బడినవి. ఆ ధాన్యమున నగ్గి వెలువరించు సమయంబున నందున్న రాగి నాణెములు అంగారక భ్రాంతిఁ గలుగఁ జేయుచు బంగారు ముద్రలై మెరయుచున్నయవి. ఆ జన్నిగట్టు వానిం బట్టిగొని చూచి లెక్కింప యోహో! ఈ బంగారు ముద్రల నిందెవ్వరిడిరి? ఇది కడుచోద్యము. నాకు భోజుండిచ్చిన దబ్బు లిట్లయిన వియా? అవును సత్యమే లెక్కింపఁ బదారే యున్నవి. ఔరా! శ్రోత్రియద్రవ్యము సత్పాత్రయం దుపయోగింపఁబడిన సుక్షేత్రంబున నాటిన మంచి విత్తనమువలె బంగారమై ఫలించునని శాస్త్రములు చెప్పుచున్నవి. ఆహా! ఆ మహారాజు నా నిమిత్తమై కూలిపనిచేసి సంపాదించి తెచ్చిన విత్తమూరక పోవునా? భళిరా! ద్రవ్యశుద్ధి అని యుబ్బుచు నా శ్రోత్రియుండు కళత్రమును బిలిచి యా చక్కనముద్రికలం జేతి కందిచ్చి యివి యేమియో చెప్పుకొనుమని యడిగెను.

ఆవిడ వానింజూచి తలయూచుచు భోజుఁడు మీ కిచ్చిన పీసం దాచి తెచ్చి తీరి కాటోలు. ఇవి మీ చేతఁ బడి లోష్టములుగాక యట్లే యున్నవేమి? అని పరిహసించిన నా భూసురుండు నవ్వుచు నిట్లనియె. సోమిదేవీ! నీవు మంచి చెడ్డలు విమర్శింపక నన్నూరక నిందించుచున్నావు నీ మాటలు విని నేను జెడ్డత్రోవం బోవలసినదియా? దుష్ప్రతిగ్రహార్జితంబైన విత్తం బనల్పమైనను చిరకాలము నిలువనేరదు. సన్మార్గంబున లభించిన సొమ్ము అలంతియైనను నక్షయంబై యుండును. దానమునకు ద్రవ్యశుద్ధియుఁ బాత్రశుద్ధియుఁ గలిగినేని నణువుమేరువై ప్రకాశించును. ఇవి యిందాక నేఁ జెప్పినవియే. దాతృప్రతిగ్రహీతల నైర్మల్యంబునంజేసి రాగినాణెములు కనకము లైనవి. చూచుకొమ్మని చెప్పిన నమ్మక యా యిల్లాలు బాపురే! నన్నెంత మోసము చేయుచుండిరి. దాటుగ పీసం దెచ్చి ధాన్యములోఁ గక్కి వెక్కిరించుచున్నారా? పోనిండు ఎట్లయిననేమి? కొన్నిదినములు కాలముఁ గడుపుకొనవచ్చునని చెప్పి వానిం బుచ్చుకొని వానిలో నొకముద్రిక నంకించి కొంచెము కాంచనం బమ్మి కావలసిన పదార్థములఁ దెప్పించుకొని నాఁడు సుఖముగాఁ గడిపినది. మరునాఁ డేదియో కావలసి యా కాంచన ముద్రికలలోఁ దొలినాఁడు ఖండితమైన ముద్రికయేది యని వెదకగా నవ్వియు నేరగీతిగానే యున్నవి లెక్కకు సరిపడినవి.

అప్పుడు సోమిదేవి యబ్బురపాటుతో భర్తయొద్ద కరిగి నాథా! మీ రన్న మాట నిక్కువమే సుడీ? ఏమో యనుకొంటి. నిన్న వీనిలో నొకదానినరికి యమ్మితిని. అది యెప్పటియట్లయెప్పుచున్నది. ఇవి అక్షయములు గాబోలునని చెప్పిన నా బ్రాహ్మణుండును వానిం గ్రమ్మరఁ బరీక్షించి యట్లగుట చూచి వింత పడుచు రాజుగారి కష్టార్జితమైన ద్రవ్యశక్తి యెట్టిదో చూచితివా యని భార్యకుం జెప్పుచు దత్తృభావముఁ బెక్కు తెరంగుల స్తోత్రముఁ గావించెను. వారు క్రమంబున నా కళికల ఖండించుచు నా కాంచనము విక్రయించి దాన వచ్చిన ద్రవ్యంబున మేడలు గట్టి భూములు సంపాదించి తోటలపైని యధికవైభవముతో నొప్పుచుండిరి.

ఒకనాఁడు భోజుండు తురగారూఢుండై రాజమార్గంబున బోవుచునద్భుతాలంకార శోభితములైన సౌధంబులంగాంచి యివి యెవ్వరి వని యడిగిన యజ్ఞశర్మయను బ్రాహ్మణోత్తముని వని చెప్పిరి.

అతని పేరువిని యోహో! యజ్ఞశర్మ కడు పేదవాఁడే యింత భాగ్యమెట్లు వచ్చినది? తాను మిగుల భాగ్యవంతుండై కపటముగా నా యొద్దకువచ్చి యట్లు యాచించెనా? నిష్కారణముగ నన్ను గూలిపని చేయించెం గదాయని యాలోచించుచు వీధి నిలువంబడి యా బ్రాహ్మణునిఁ బిలిపించెను.

యజ్ఞశర్మ వాకిటికి వచ్చి భోజుం గాంచి వినయ మభినయించుచు దేవా! లోపలికి దయచేయుఁడు నేను మీ యాశ్రితుఁడ యజ్ఞశర్మనని చెప్పుటయు రాజు విస్మయముఁ జెంది నీ కీసంపద యెట్లుగలిగినది. కష్టార్జితముగాని స్వీకరింపవుగదా? ఒరులవలన ద్రవ్యము సంపాదించి నాతో నప్రతిగ్రహీతనని చెప్పి నన్నుఁ గష్టపెట్టితివిగదా? ఇదియా నీ వృత్తియని యాక్షేపించిన నాక్షితిసురుం డిట్లనియె.

దేవా! నా ఐశ్వర్య మంతయు దేవర దానముఁగావించిన ద్రవ్యమువలన వచ్చినదే! ఇతరులకడ కెన్నఁడును నేను పోయి యెరుంగ. ద్రవ్యశుద్ధియుఁ బాత్రశుద్ధియుం గలసి యక్షయమైనదని చెప్పిన నమ్మక భోజుం డాపాత్రుని బరిహాసము లాడఁ దొడంగెను.

అప్పుడు యజ్ఞశర్మ భోజ నరేంద్రుని లోపలకుఁ దీసికొని పోయి ధార్యములో (అగ్ని దాచుకుండములో) నున్న బంగారు ముద్రలఁ జూపించి వానియెదుటనే ఖండించి దానిలోఁ గప్పి యెత్తి యెప్పటియట్ల యొప్పుచుండుటం జూపించి యావృత్తాంత మంతయుం జెప్పి యతని నాశ్చర్యసాగరంబున మునుఁగఁ జేసెను.

అప్పుడు భోజుండు ఆహా! దానమునకు ద్రవ్యశుద్ధి కావలసియున్నది నేను లక్షలాది ధనము పంచిపెట్టుచున్నను దానిఫలమంతయు నీ దబ్బుల నిచ్చిన

ఫలమునకు సరిపడదు. పాత్రశుద్ధియు నట్టిదే యని మెచ్చుకొనుచు నా విప్రుని వలన నా మంత్రణము వడసి యింటికిఁ జనుచు మార్గమధ్యమున నున్న శివాలయములోని కరిగి ప్రదక్షిణముఁ జేయుచుండఁ బ్రాక్కనున్న మంటపములో నొక యోగిని యొకబాలుని ముద్దాడుచుండెను.

దుర్గకథ

భోజుం డందు నిలువంబడి యోహో ? ఈ యోగిని సంగముల విడిచియు నీ డింభకునియం దిట్టి ప్రీతి యేమిటికిఁ జెందవలయును ? బ్రహ్మచారిణికిఁ బుత్రుం డెట్లు జనియించెనని శంకించుకొనుచు దాపునకుం బోయి దేవీ ! నీకీ శిశు వేమి కావలయునని యడుగుటయు నా యోగిని యిట్లనియె.

దేవా ! నాకీ బాలుండు సోదరుఁడు. మేనల్లుఁడు. పౌత్రుఁడు. మామ కొడుకు. పినతండ్రి మరది యగునని చెప్పినది. ఆ మాట విని యతండు నెవ్వెర పాటుతో నిన్ని వావు లెట్లు కలిగినవియో చెప్పుమనుటయు నా యోగిని నేను చెప్పఁ జాలను దైవమే చెప్పవలయునని యుత్తరముఁ జెప్పినది.

అప్పుడు భోజుం డింటికిం బోయి మరునాఁడు సభలోఁ బండితుల నందరను రప్పించి యిట్లు చదివెను.

శ్లో. భ్రాతః ! భ్రాతృవ్య ! పౌత్ర ! శ్వశుర ! సుత ! పితృ వ్యేతితం దేవరేతి.

అనియొక పాదముఁ జదివెను. కవీంద్రులందరు దిక్కులు చూచుచుండిరి. అప్పుడు కవిసార్వభౌముఁడు కాళిదాసు ఇట్లు పూర్తి గావించెను.

శ్లో. జారోత్పన్నా విసృష్టా తనయదుహితరోదంపతీదైవయోగాత్ ।
యోగినాగహిన్‌తాసాతదనుగమన శాద్యోగినీత్వం ప్రపెదె ।
పశ్చాద్భార్యాకృతాంబాజినితమథశిశుంలాలయంత్యబ్రవీత్సా ।
భ్రాతర్భ్రాతృవ్య పౌత్రశ్వశురసుతపితృ వ్యేతితందేవరేతి.

ఒక గ్రామమున దుర్గయను వెలఁది గలదు అది జారిణియై తొలిప్రాయమునసే భర్తను విడిచి మరియొక గ్రామమునకుఁబోయి యుపపతితోఁ గాపురము జేయుచుండ నందుఁ దను కొమరుం డుదయించెను. ఆ శిశువుం బెంచినచోఁ దన యౌవనమునకు భంగము గలుగునని యా దుర్గయు పాపను విడిచి మరియొక గ్రామమునకుఁబోయి యంతట

నసేతోఁ గాపురము చేయుచుండెను. కొంతకాలమునకు గర్భవతియై యొక యాఁడు బిడ్డఁ గని వెనుకటిరీతి నా బాలికను సందువిడిచి యుంచెను. పట్టణమునకుఁబోయి వేశ్యలతోఁ గలిసి వర్తించుచుండె

దాని కొడుకు నొకఁడును గూతు నొకఁడును పెంచికొని తెలియక యా యిద్దరికే వివాహము గావించిరి. ఒకనాఁడు త్రికాలవేదినియైన యోగిని వారి గ్రామమునకు వచ్చుటయుఁ బెంచుకొనిన తల్లిదండ్రులు వధూవరుల నామె కడకుఁ దీసికొనిపోయి వీరి యదృష్ట మెట్టిదో చెప్పుమని యడిగిరి. అప్పు డాయోగిని దివ్యదృష్టిచే వారి సంబంధము దెలిసికొని సీ ! సీ ! ఈ మిధునము గూర్చి దగినది కాదు. అన్నా చెల్లెండ్రు అని వారి వృత్తాంతము చెప్పినది. ఆ కథ విని యా బాలిక వివేకముతో సన్యాసమవలంబించి కాషాయవస్త్రము ధరించి కపర్దిని యని పేరు పెట్టికొని యా యోగినికి శిష్యురాలై యామెతోఁ దిరుగుచుండెను.

దుర్గకొడుకు మాతృదోషంబున దుర్వ్యసనములపాలై యౌవన గర్వమున గన్ను గానక తిరుగుచు నెఱుఁగక యొకచోట వేశ్యా ధర్మమున వర్తించు దల్లిలోఁ గలిసికొనియెను. వానివలన దుర్గకు మగశిశువు జనియించెను. దుర్గ వెనుకటి కారణము ననే యా శిశువును వీధిలోఁ బారవేయించినది. ఉప్పరవాండ్రు ఏడ్చుచున్న యాబింఘను దీసికొని కావడిలో నిడికొని యెక్కడికో పోవుచుండిరి. దైవికముగా యోగియై తిరుగుచున్న కపర్దిని యా బాలుంజూచి దివ్యదృష్టిచే గ్రహించి తొడ నిడుకొని యట్లు నుద్దుండెను. పిత్కరించి చూడ నా బాలునం దన్నిపావులు గలిగియున్నవి.

తన తల్లి కొడుకు కావున – సోదరుఁడయ్యెను.

తన యన్నకొడుకు కావున మేనల్లుఁడు.

భర్తకు భార్యయైన తల్లి తనకు సవతి అయినది. అట్టి సవతికొడుకు ... కొడుకయ్యెను. వాని కొడుకగుట – మనుమఁడు.

భర్తకు తల్లియైన తనతల్లి తన కత్త అయినది. అత్త మగనికి తమ్ము – మామ.

... కొడుకగుట–సుతుఁడు.

... గల్లికి మగని తమ్ముఁడగుట–పినగండ్రు.

... తమ్ముఁడగుట మరఁది.

... యంతయు ... లో ... యొకింగించిన కా

... చెప్పుటకు ... యైన ... కావని

... ... సహించు కవులకు సిగ్గువచ్చు

... అని ...

గోపాలా! భోజభూపాలుండట్లు కాళిదాసాది మహాకవులతో విద్యాగోష్ఠిఁ గాలక్షేపము జేయుచు నింద్రవైభవములతోఁ బెద్దకాలము రాజ్యము గావించె. నీ యుపాఖ్యానము వినిన నిహపరసాధనమైనదని చెప్పుటయు శిష్యుండ పరమానందము నొందుచు గురునితో నవ్వలి మజిలీ చేరెను.

క. మంగళమగు గోబ్రాహ్మణ
పుంగవులకు సర్వసస్యపూర్ణతయు
ప్పొంగాల ధాత్రి ప్రజలు
ప్పొంగుచు దనరారుదురు బ్రపూర్ణసుఖములన్.

గీ. ఋతుహుతాశన వసుతార కేశకలిత
సంఖ్య నొప్పారు వరశాలిశకమునందు
దనరు నానందనామ వత్సరమునందు
దీని రచియించి ప్రకటించితిని ధరిత్రి.

గద్య. ఇది శ్రీమద్విశ్వనాథ సదనుకంపాసంపాదితకవితావిచిత్రాత్రేయ
హాసిసుత్రామ గోత్రపవిత్రమధిరకులకలశజలనిధిరాకాకుముద
మిత్ర లక్ష్మీనారాయణపౌత్రకొండయార్యపుత్రసోమి
దేవి గర్భశుక్తిముక్తాఫల విబుధజనాభిరక్షిత
సుబ్బనదీక్షితకవివిరచితంబగు కాశీయా
త్రావసథ చరిత్రమున నాఱవ
భాగము సమాప్తము.

శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

శ్రీ విశ్వనాథార్పణమస్తు.

